అ

అంకుడు చెట్టు
అంగ మర్దన
అంగారవల్లరీ
అంగీ
అంజీరపండు
అంజీరపండు (ఎండినది)
అంజూరపండు
అంతరతామర
అందలము
అందుగ చెట్టు
అందుగ పినుసు
అంబరు
అంబలి
అంబాళపుచెట్టు
అకాలనిద్ర
అకాల స్నానాంతర ధూపము
అక్కలకర్ర
అక్కుళ్ళు ధాన్యము
అక్రోటు
అగరు; అగరుతైలము
అగరుశొంఠి
అగ్ని కాపడము
అగ్నివేంద్రపుచెట్టు
అజామోదచెట్టు
అజూమోద◌త్తులు
అటుకమా◌డి
ఆటుకులు
అటుకులుచద్ది◌
అటుకులు నేతిలోవేయించిన◌
అటుకులు పాలలో వేసిన◌
అట్లు (పెసర◌)
అట్లు (◌నప◌)
అట్లు(మెంతి◌)
అడ◌ అరటిచెట్టు
అడ◌ అల్లము
అడ◌ ఉలవలు
అడ◌ కంద
అడ◌ కాకరకాయ
అడ◌ కోడి

అడ◌ గగ్గెర
అడ◌ గోధుమలు
అడ◌చమ్మ
అడ◌ చెరుకు
అడ◌ జీలకర్ర
అడ◌ తులసిచెట్టు
అడ◌ ద్రాక్ష
అడ◌ నాభి
అడ◌ నిమ్మ
అడ◌ నీలి
అడ◌ నువ్వులు
అడ◌ పంది
అడ◌పంది నెయ్యి
అడ◌ పసుప
అడ◌పావురము
అడ◌పిచ్చుక
అడ◌పొన్న
అడ◌పెసలు
అడ◌పొట్ల
అడ◌పోక
అడ◌బాతు
అడ◌మల్లి
అడ◌ మాదిఫలము
అడ◌ మా◌ుడి
అడ◌ మునక్కాయ
అడ◌ మెంతులు
అడ◌ మృగముల మాంసము
అడ◌మొల్ల
అడ◌వాయింట
అడ◌ఓమము
అడ◌వుల్లి
అడ◌శనగచెట్టు
అడ◌ సదాప
అడ్డసరము
అతి తాంబూలగుణము
అతిమధురము
అతివస
అత్తపత్రిచెట్టు
అత్తిచెట్టు
అత్తెసరన్నము
అత్యుష్టాన్నము

అనపచిక్కుడుకాయ
అనాసపండు
అనాసపువ్వు
అనుగుతప్పెట చెట్టు
అనుములు
అనూప జలము
అనూరాధ వర్షోదకము
అన్న భేది, దీని భస్మము, సింధూరము
అన్నము లేని గుణము
అన్నము
అపిని
అప్పడములు
అప్పాలు
అభ్యంగనము
అభ్రకభస్మము
అమరశిలగంధకము
అమృతపాణిఅరటిపండ్లు
అమృతఫలము
అమృాదుపండ
అయస్కాంత పాత్రలో భోజనము
అయస్కాంత పాత్రలోని పాలు
అయస్కాంత భస్మము లేక సింధూరము
అయిలారము
అరటికాయ (లేతది)
అరటికాయ (ముదిరినది)
అరటికాయ పెద్దగింజలుండేది
అరటిచెట్టు
అరటిచెట్టు నీడ
అరటిదూట పచ్చడి
అరటి పండ్లు సధారణ గుణము
అరటిపండ్ల పచ్చడి
అరటిపువ్వు
అరటిపువ్వు వడియములు
అరటిమొవ్వు పాన్పు
అరటియాకులో భోజనము
అరపూస
అరిసెలు
అరోరూటు పిండి
అలచందకాయలు ంనిపప్పు
అల్లనేరేడుపండు
అల్లపుగడ్డి

అ

అంకుడు చెట్టు :- **A species of Echites Andysentericum** సం*కృకుటజ, దీనిని చిట్టి అంకుడు, తెడ్లపాల, కొండజెముడనిన్ని అందురు. పాలకొడిసె కాయలవలె దీని కాయలును రెండేసి కాయల గుత్తిగనుండి వానిచివరలు ఒక దానితోనొకటి గలసి యుండును. దీని పువ్వులు తెల్లగ నుండును. దీని ఆకులు, పాలు ◌క్కిలి వెగటుగ, కారముగ నుండును; ◌క్కిలి కాకజేయును, దీని ఆకులు కుష్టు, దద్దురు, తామర, మొలగజ్జి మొదలగు చర్మరోగములు మానును.

దీని ఆకులు 1 లేక 2 తో 3 లేక 5 ◌రియములు కలిపి పొద్దుటపూటను పరగడుపున న◌లి ◌్రంగ వలెను. యిటుల వ్యాధి బలమును బట్టి 10,15, 20 లేక 40 దినములు పుచ్చుకొనిన వాతములు శ్వాసకాసలు హరించును.

అంగ మర్దన :- **Champooing or Rubbing** హీనతను గలుగజేసి దేహమును శుష్కింపజేయును.

అంగారవల్లరీ:- కానుగ చెట్టు చూడుడు.

అంగీ:- **Long jocket or Gown** దీనిని తొడుగుకొనుటవల్ల శ్లేష్మ వాతముల నణచును; రోమపుష్టి జేయును. సర్వాంగములకు ఉష్ణమునిచ్చి కాపాడును. కాంతి, మృదుత్వము, బలము ◌ని నిచ్చును. దుమ్ము, గాలి ఎండ ◌ని బాధల నొందకుండ జేసి ఆరోగ్యము నిచ్చును.

అంజీరపండు:- **Ficus Carica. Eng. Figs fresh.** సం* మంజుల అంజీర. హిం * అంజీర్ అనగా సీమమేడిపండు. దీనిని అంజూరు పండనియు నందురు. వేడి చేసి నీరు పెంచును; మృదువు

పరచును; గుండెలకు, గొంతుకకు, ధాతువులకు, కార్జము (lever)కు, హృదయము (Heart)కు, బలంఇచ్చును. క్షయ, దగ్గు, అజీర్ణము, కఫము, ంకారము, ంనిని పోగొట్టును.

ర్యవృద్ధి, దేహపుష్టి జేయును. బలమునిచ్చును; మంచి రక్తమును బుట్టించును; చెమట బుట్టించును. ంటిగుంజులో సిరకాను పంచదారను కలిపి యిచ్చిన బిడ్డల వగర్పుగల దగ్గు(bronchitis) నిమ్మళించును.

పెద్దవారికి వగర్పు దగ్గులనున్ను పోగొట్టును. ంటిని పిసికి గెడ్డెలకు కట్టిన త్వరగా చీముపట్టి పగులును. దీని ఆకులు పసరును శ్వేతకుష్టును ప్రథమ దశలో పూసిన నయమగును. ంటిని అంంతముగ దినిన పండ్లకు జబ్బుచేయును. దీనికి ంరుగుడు షికంజిబీను.

అంజీరపండు (ఎండినది):- (Figs dried) చలవ జేసి ఆర్చును. దేహపుష్టి, బలము, ర్యవృద్ధి ంని నిచ్చును. అన్నమును జీర్ణము గాంంచును. గుండెలనార్చెడి రోగమును బోగొట్టును. కంఠమునకు, తెల్లదొబ్బ(lungs)కు, మేలుజేయును; శుభ్రపరచును. ధాతువులకు, సమస్తేంద్రియములకు బలము జేయును. మూర్ఛ, పక్షవాత రోగములకు మేలుజేయును. వేడిని, దాహమును అణచును; చెమట బుట్టించును;

పొట్టను మృదువు పరచును; పొట్టలోని శ్లేష్మమును వెడలించును; ంరేచనము గాంంచును. 40 దినములు ంనిని పెద్దజీలకర్ర (రూంజీరా)తో తినిన హృదయమును చల్ల బరచును; ంచారమును పోగొట్టును; సంతోషంఇచ్చును. వగర్పు, దగ్గు, గుండెలలో నొప్పి, గుండెలలో పుట్టెడు యితర వ్యాధులు ంనిని హరించును.

కార్జము(liver)నకు బలము జేయును; సుద్ధను తీసివేయును; నల్లదొబ్బ (spleen) యొక్క వుబ్బును, మూలవ్యాధిని పోగొట్టును. గురదాల(kidneys)నిస్సత్తువను, మూత్రబద్ధము ంనిని హరించును. బాదంపప్పు, పిస్తాపప్పు ంనితో తినిన నీరసపడ్డ దేహులకు బలము జేయును; బుద్ధి హెచ్చించును; మెదడుకు సత్తువజేయును. అక్రోటుతో తినిన ంషమును హరించును.

అక్రోటుతో 40 దినములు తినిన పుంసత్వమును హెచ్చించును; నడుమునొప్పిని పోగొట్టును. వట్టి అంజీరపండ్లు తినినను పుంసత్వమును హెచ్చించును. ంనిని పరగడుపున తినవలెను. తరచు తినుచుండిన మలబద్ధప్రకృతి మారును. అంంతముగ తినిన పండ్లకు జబ్బుచేయును. దీనికి ంరుగుళ్ళు 1 అక్రోటు, 2 పెద్దజీలకర్ర. ంని మోతాదు 60 డ్రాంలు.

అంజూరపండు:- అంజీరపండు చూడుడు.

అంతరతామర :- Pisita Stratiotes & Casaytha (A water plant without any root to the ground swimming upon the surface of the lakes & C) సం*కుంభికా, వారిపర్ణి. హిం*జల్‌కుంభి. దీని యాకు రసము లేక కషాయము చప్పదనముగ కొద్ది తీపి గలిగియుండును. వాతపైత్యమును, పైత్యమును, దగ్గును, కాకను, ఉబ్బసము నణచును, ర్యవృద్ధిని,

ఆరోగ్యమునిచ్చును, మృదువు పరచును; పొట్టకు బల[illegible]చ్చును; అతిసారము, పురాణ [illegible]రేచనములు గ్రహణి, మూత్రకృఛ్రము [illegible]నిని నివృత్తించును.

మేహశాంతియు చలువ జేయును. రసము యొక్క మోతాదు పూటకు 2,3 తులముల యెత్తు కషాయపు మోతాదు పూటకు 3,4 తులముల యెత్తు చొప్పున దినమునకు రెండుపూటల నివ్వవలెను. దీని యాకును నేతిలో వెచ్చజేసి గుదస్థానమందు గట్టిన మూలవ్యాధిబాధ శ[illegible]ంచును. దీనిని కాల్చి చేసిన బూడెదను నీళ్ళలో గలిపి పూసిన తామర నయమగును.

అందలము:- **palanquin.** అనగా పల్లకీ, దీనినెక్కిన నేత్రములకు చలువజేయును, దేహపుష్టి, ఆప్యాయత, కాంతి [illegible]ని నిచ్చును; త్రిదోశముల శ[illegible]ంపజేయును. శ్రేయస్కరమైనది; కొద్దిగ బడలిక జేయును. యిందుకు పరిహారము అంగమర్దన.

అందుగ చెట్టు:- **Boswellia Serrata. Eng. Indian olibanum** సం*శల్లకీ, కుందురుకీ హిం*శలూయీ. దీనియొక్క జిగురును అందుగపిసును యనిన్ని, ఫిరంగిసాంబ్రాణి యనిన్ని, కుందురుష్క మనిన్ని యందురు. దీని చెక్క ఒగరుగ నుడును. చలవజేయును.

కఫము, పైత్యప్రకోపము, జ్వరము, ఉన్మాదము, తాపము [illegible]నిని హరించును. [illegible]ర్యవృద్ధిజేయును. దీని కాయ లేతది, చేదుగనుండును. శ్లేష్మమును హరించును. పైత్యము జేయును. చూర్ణపు మోతాదు అణా మొదలు బేడ యెత్తువరకు, కషాయపు మోతాదు 2 మొదలు 4 తులములవరకు.

అందుగ పిసుసు :- ఫిరంగి సాంబ్రాణి చూడుడు.

అంబరు:- **Ambra Grsea Eng. Amarsris Ambergris** సం*అంబరు సుగంధ. హిం*అంబర్, యిది తి[illegible]ంగలము **(sherm whale)** అను చేపకడుపులో బుట్టు ఒక[illegible]ధమైన పదార్థము. ఒక ముద్ద ఆకారముగ ఎర్రసముద్రము **(red sea)**లోనూ ఆఫ్రికా మొదలగు సముద్రముల వడ్డులకు కొట్టుకువచ్చును.

ఇది నలుపు, ఎరుపు కలిసినరంగు **(darkish brown)**గాను యితర రంగులు కలసిన రంగులుగాను యుండును. అదొక [illegible]చిత్రమైన సువాసనగలిగి కస్తూరి వాసనను బోలియుండును. ఏ [illegible]ధమైన రుచి యుండదు**(tasteless).** వేడినీళ్ళలోను, క్రొవ్వు నూనెలు వేడి సారాయి **(Alcohol)**లోను కరుగును. వేడిచేయును.

వాత శ్లేష్మములను, మూర్చ అపస్మారము, యీడ్పులు, నరముల బలహీనత, [illegible]షమ జ్వరము, జ్వరాధిక్యము వలన స్మారకము లేకపోవు సన్నిపాత జ్వరములు, నిరాశ చేసిన కలరా, ప్లేగు మొదలగు అంటువ్యాధులయందును గొప్పగా పనిజేయును. హృదయమునకు బలము [illegible]ర్యవృద్ధినిచ్చును.

దీనిని కస్తూరివలె చిన్న మోతాదులుగా వాడవలయును. మోతాదు 1 మొదలు 4 గురిగింజల ఎత్తు వరకు. తి[illegible]ంగలము, చేపమాయను అంబరని కొందరి అభిప్రాయము, మరియు ఒక జాతి చెట్టు జిగురునకు

అంబరందురు. యిది చాలా సుగంధము గలిగియుండును. దీనితో అత్తరువులు, అగరవత్తులు మొదలగునవి చేయుదురు.

అంబలి:- Ragi gruel. చోడపిండితో చేయబడినది. చిక్కగ, మృదువుగ నుండును. మేహ పైత్య రోగముల నణచును. కఫము, చలవజేయును; పైత్యశూలలను పోగొట్టును; రుచిబుట్టించును; ఆకలిదప్పికల నణచును; విరేచనము జేయును; రక్తపైత్యమును పోగొట్టును.

మూత్రము నెక్కువ జేయును, మేహశాంతిజేయును; పలచగా జేయబడిన అంబలి మజ్జిగ చేర్చిగాని, చేర్చక గాని ఉదయపు పూటలను కాఫీకి బదులుగా సేవించిన పైత్యము హరించి ఆరోగ్యముగనుండును. ఈ అంబలి పలచగా కాచి పాలుగాని, మజ్జిగగాని చేర్చిగాని, చేర్చకగాని రోగులకు ఆహారముగ నివ్వనగును.

అంబాళపుచెట్టు:- Spondious Mangifera. Eng. Hogplum wind mango సం* ఆమ్రాతక, కపిచూత, తనుక్షీరి హిం* అంబాడా, దీనిని పుల్లమామిడి అనియు, ఆమడమామి డనియు నందురు. ఇది పర్వత ప్రాంతములయందు అడవులలో పెరుగును. దొడ్లలోగూడ వేసి పెంచుదురు.

దీని కాయలు గుత్తులుగుత్తులుగా గుండ్రముగ కోలగానుండును. మలబద్ధము జేయును; రుచి బుట్టించును; వీర్యవృద్ధి జేయును. దీని ఆకురసము, చెక్కరసము, గ్రహణి, అతిసారములను కట్టును. పైన పట్టువేసిన చెంపోటు నయమగును, దీనిపండ్లు సుమారు కోడిగ్రుడ్లంత వురవు, ఆకారము గలిగి యుండును, గిల్లిన పాలుగారును, కొద్దిగ తీపి, పులుపు, వగరు రుచిగలిగి యుడును.

చలవజేయును; రుచి బుట్టించును. జఠర దీప్తినిచ్చును; వీర్యవృద్ధి, రక్తవృద్ధి, బలముజేయును. వాతపైత్యములను శమింపజేయును. కండ్లయెరుపులను పోగొట్టును
పచ్చికాయగాని, ఎండుకాయగాని తినిన బాణము గ్రుచ్చుకొనిన విషము, గాయము మాన్పును. కఫము, గురుత్వము జేయును. దీనికి విరుగుడు శొంఠి చూర్ణము గలిపిన ప్రాచినీళ్ళు.

అకాలనిద్ర:-Untimely Sleep దీనివలన మేహము, జ్వరము, పీనస, శిరోరోగము, వాపు, ఎక్కిళ్ళు, చెవులు వినబడకపోవుట, అగ్ని మాంద్యము గలుగును.

అకాల స్నానాంతర ధూపము:- Fumigation after untimely bathing అకాలమందు అనగా సాయంకాలము లేక రాత్రివేళ స్నానము చేసినప్పుడు కృష్ణాగరు లేక సాంబ్రాణి ధూపము ఒంటికి, శిరస్సుకు పట్టినచో శిరోరోగము, పడిసెము మొదలగు వానిని రాకుండ జేయును; సౌఖ్యముగనుండును.

అక్కలకర్ర:-Anocylus Pyrethrum - Pyrethrum Redise Eng. pollitoryroot. సం* ఆకారకరభ, ఆకల్లక, హిం* అకర్కరా, ఇదియొక చెట్టు వేరు, కారముగ నుండును, నాలుకను చిమచిమలాడ జేయును. దీని చూర్ణము లేక కషాయము, అరుచి, శీతపైత్యము, త్రిదోషములు, ఉబ్బు, పాండురోగము, దగ్గు, వగర్పుగల దగ్గు(bronchtisi), విదాహము వీనిని బోగొట్టును.

దీపనకారి (stimulant)నరములకు సత్తువజేయును, చెమట బుట్టించును, గుండెలను శుభ్రపరచును; హృదయమునకు, బుద్ధికి బల◌ుచ్చును. పక్షవాతము, మూతి వంకర పోవడము, తలనొప్పి, పార్శ్వపు నొప్పి(hemicrania), మూర్ఛ, మరిడిజాడ్యము (Cholera),వాత, మేహవాత నొప్పులు, మలుగునొప్పి(sciatice), ఉదరరోగము ◌ినిని హరించును. అజీర్ణముగల అగ్నిమాంద్యమును పోగొట్టును.

కడుపులోని వాతమును వెడలించును. దేహములోని దుష్టకూట◌ుని కరగించును; మూత్రము గా◌ంచును, ◌రేచనము జేయును, ◌ిర్యవృద్ధి జేయును; ఋతురక్తమును జారీచేయును. దీనిని న◌ులిన నోటివెంట నీరూరజెయును. తన్మూలమున పంటినొప్పి, తలనొప్పి, రుద్రవాతము(apoplexy), పురాణ శిరోవాతములు, నేత్ర రోగములు, ముఖరోగములు, నొప్పులు ◌ినిని పోగగొట్టును.

అక్కలకర్ర, సన్నరాష్ట్రము, శొంఠి ◌ిని తేలిక కషాయ◌ుచ్చిన పక్షవాతము, దోషజ్వరము (Typhus fever), సన్నిపాత జ్వరము, ◌ినిలో పుట్టెడు మాంద్యము మమత, నీరసము ◌ినిని పోగొట్టును.

ప్రాణామునకు సత్తువనిచ్చును, దీపనము గలిగించును. గెడ్డలకు దీని గంధము వేసిన వాని నణగగొట్టును లేదా చీముపట్టి పగుల జేయును. దీనిగంధము ఒంటిపైని బూసిన మంటబుట్టి చర్మమును యర్రబడజేయును. దీనిగంధము నుదుటకు లేక నొప్పిగల ప్రక్కకు పూసిన తలనొప్పి, పార్శ్వపునొప్పి మానును. దీని కషాయము పుక్కిలించిన దంతరోగములు, గొంతుక రోగములు, నాలుక మొదట నుండు రెండు మాంసగ్రంధుల రొగము నివారణమగును.

దీని చూర్ణము ఆలివు(Olive)నూనెతో కలిపి ఒంటికి పూసిన అధికమైన చెమట పుట్టించి జ్వరమును రాకుండ జేయును; లేదా తగ్గించును, నొప్పి పన్ను లేక పుప్పిపన్ను పైన దీనిని నూరిపెట్టిన లేక చూర్ణము పెట్టిన వెంటనే నొప్పి నయమగును. దీని కషాయ◌ుచ్చిన పురాణ వగర్పు దగ్గులు(bronchitls)నిమ్మళించును.

శ్లేష్మమును పలచన జేయును, వెడలించును. దీనిని చిలుకకు తినిపించిన త్వరగా మాట్లాడును. చూర్ణపుమోతాదు 2 దాంగులు, ◌రేచనము అవుటకు యిచ్చే మోతాదు 90 గోధుమగింజల యెత్తు. తేలిక కషాయపు మోతాదు 2 మొదలు 4 తులముల యెత్తువరకు.

ఆ

ఆట్రగడా, సన్నాట్రగడా ధాన్యములు
ఆడాలు లేక ఆణ్యాలు
ఆదిపచ్చఘానా
ఆదొండకాయ కూర
ఆదొండకాయ వరుగు
ఆదొండచెట్టు
ఆనబఆకులు
ఆనబకాయ
ఆముదము కాయలు
ఆముదపు చెట్టు
ఆముదము
ఆముదము పుచ్చుకొన కూడనివారు
ఆమ్లవేతనము
ఆమ్లంశేషము
ఆరికలు
ఆరుకణపుల క్రానుగు
ఆరుగంట్ల కచోరము
ఆరుద్ర పురుగులు
ఆరెచెట్టు, పెద్ద ఆరె చెట్టు
ఆరెపువ్వు
ఆలుగు మాంసము
ఆలుదుంపలు
ఆలబఖారా
ఆలుబాలు అనే పండ్లు
ఆవకాయ
ఆవఆకుకూర
ఆవనూనె
ఆవపిండి
ఆవాలపిండి
ఆవాలు
ఆవుచల్ల
ఆవునెయ్యి
ఆవుపాలు
ఆవుపాలు రంగులను, ఈతలను, మేతలను బట్టి గుణములు
తెల్లావుపాలు
నల్లావుపాలు
ఎర్రావుపాలు
చారావుపాలు
కపిలావుపాలు
నిడుపుకొమ్ము లావుపాలు
బోడిఆవుపాలు

తెలకపిండి మేసిన ఆవుపాలు
ప్రత్తిగింజలు మేసిన ఆవుపాలు
ఎండుగడ్డి మేసిన ఆవుపాలు
పచ్చగడ్డి మేసిన ఆవుపాలు
కుడితి త్రాగిన ఆవుపాలు
తొలి యీతావు పాలు
రెండవ యీతావు పాలు
మూడవ యీతావు పాలు
నాల్గవ యీతావు పాలు
అంతకంటే యెక్కువ ఈతలీనిన ఆవుపాలు
లేగడి ఆవుపాలు
తరిపి ఆవుపాలు
ఆవు పెరుగు
ఆవు పేడ
ఆవుమాంసము
ఆవుమూత్రము
ఆవురుగడ్డి
ఆవువెన్న
ఆళ్ళు
ఆక్షికమద్యము

ఆకాశగరుడ:- **Bryomia Epigoea.** దీనిని నాగదొండయని, మురుదొండయని, రాకాసిగడ్డయని అందురు. తీగెబ్రాకును; దీని పండ్లు యెర్రగ, జంటగనుండును. గబ్బువాసన గలిగియుండును; ఆకు చేదుగనుండును. దుంప చేదు, పులుపు, రుచులు గలిగి, జిగటగనుండును.

దీనిని వ్రేలాడగట్టిన దీనిలో నుండి మొక్కలులేచును; ◌రేచనము జేయును; క్రి◌ని హరించును, తత్వమును మంచికి మార్చును; దేహములోని మలముల వెడలించును; పురాణ సుఖవ్యాధుల అనగా సవాయివ్యాధులు, రక్తగ్రహణి, సర్ప◌షము ◌నిని హరించును. వ్యాధులకు దీనిచూర్ణము లోపలికిచ్చెడు మోతాదు వరహాయెత్తు (40 గురిగింజలయెత్తు) 24 గంటలలో కొద్దికొద్దిగ నియ్యతగియుండును.

ఈవరుసను వారము లేక పదిదినములియ్యవలెను; 1 - 2 ◌రేచనముల లేయును. సర్ప◌షములకు దీనిదుంప నీళ్ళతో గంధముతీసి అరతులము యెత్తుకు లోపుగ లోపలికిచ్చి కొంత కరచినచోట పూసిన ◌షము◌రుగును. తేలు◌షమునకు కుట్టినచోట దీనిగంధము పూసి నిప్పుతో కాచిన ◌షము హరించును.

పచ్చిదుంపను జీలకర్ర, నీరుల్లిపాయలు వేసి నూరి ఆముదములో కలిపి మర్దనచేసిన పురాణ వాత మేహవాత నొప్పులు ముడుచుకొని పోయినకీళ్ళు(**Contracted joints**) ఇ◌ బాగగును. మంచి తిథివారనక్షత్రములయందుతీసిన దీనిదుంప పిశాచబాధను తొలగించును.

ఆకుచెముడు చెట్టు:- **Euphorbia Nerifolia** సం*శ్వాసజిహ్వ, సుఖరేచన, దళస్నుహీ. హిం* తొహర్. దీని ఆకురసము కారముగ వెగటుగ నుండును; ◌క్కిలి వేడిచేయును; కఫవాతము, ప్లీహ,

గుల్మము, మూలవ్యాధి, రక్తవాతము బాలపాపచిన్నె లనెడు రోగము ిినిని హరించును; మూత్రమును జారీచేయును; గాఢం రేచనకారి; ఉదరము, కఫము, శ్లేష్మము ిినిని హరించును;

పురాణ అహిక జ్వరమువలన గలిగిన ఉబ్బు, ఉదరము, కడుపు, పొత్తికడుపు, ిినిలోకూడియుండి వెడలని దుష్ట ద్రవ్యములను లేక మలములను వెడలించును. మోతాదు అరవరహాయెత్తు మొదలు తులమెత్తువరకు వట్టిదికాని, సమముగ తేనె గలిపిగాని యియ్యనగును.

దీని ఆకురసములో వేపనూనె గలిపి దానితో మర్దనచేసిన వాతముచేత కాళ్ళు, చేతులు, కీళ్ళు బిగదీసుకొనుట (contracted limbs or joints) నయమగును. దీని వేరుచెక్కను బియ్యపుకడుగు, అరాకు (arrack) సారాయిన్ని కలిపి అందులో వేసి కాచి దానిని లోపలికిచ్చిన ఉబ్బు, ఉదరరోగములు నివృత్తించును.

మోతాదు పూటకు 1 -2 తులములయెత్తు దీని మానుపోలు 1 -2 చుక్కలు ఏడు లేక యెనిమిది తులములయెత్తు చల్లలోవేసి కాచి వడియకట్టి యిచ్చిన రేచనములగును. దీని ఆకురసము, వేరురసము లేక పాలు మోతాదెక్కువైన, ప్రేగులకు నష్టము, అతికాక, పైత్యము జేయును.

దారుణం రేచనములు జేయును; కారము పుట్టును. దీనికి రుగుళ్ళు చెముడుచెట్టు చూడుడు. దీని ఆకురసము మొదలగునం, చెముడుచెట్టు పాలు మొదలగు వానివలెనే జాగ్రత్తగ వాడతగియుండును.

ఆకుపత్రికము:- Cassia Lignea& cinnamoumum Tamala leaves of సం*

తేజపత్ర, పాకరంజన, పత్ర, హిం* తేజపాత్. యిది ముద్దదాల్చిని చెట్టుఆకు ిని చూర్ణము లేక కషాయము వగరుగ, తీపిగ, సువాసనగ నుండును; వేడిచేసి ఆర్చును, త్రిదోషములు, ద్వంద్వరోగములు, మలమూత్రబద్ధము శూల, షూచి, ఎక్కిళ్ళు, అతిసారము, జ్వరములు, పైత్యపుమంటలు, దురద, శ్వాసకాసలు, పొత్తికడుపు, శిరస్సు, నోరు ినియందు జనించెడు రోగములు ిని నన్నిటిని హరించును;

తేలికను, జఠరదీప్తిని యిచ్చును; ప్రాణమును, శరీరములో నుండు రక్తము, ఇంద్రియము మొదలగు ధాతువులను కాపాడును; అధిక సంతోషమును, బలమును యిచ్చును; కడుపులోని వాతమును వెడలించును; పొట్టను శుభ్రపరచును;

మూత్రము గాంచును; ఋతురక్తమును జారీచేయును; స్త్రీలకు పాలుపడజేయును; చెమట బుట్టించును; భయము, పిరికితనము, నపుంసకత్వము ిినిని పోగొట్టును; శరీరములోనుండు అన్ని అవయవములకును సత్తువజేయును; నోటివెంట అధికముగ నీరూరడము కట్టును; వాయువు (గాలి) లోనుండు దుర్గంధమును, షవాయువువల్ల గలిగెడు రోగములు తీసివేయును;

హృదయము, కార్జము, పొట్ట, ప్రేగులు ినిలో బుట్టు నొప్పులను హరించును; ఉబ్బురోగమును పోగొట్టును; మూత్రపుసంచిలోని రాళ్ళను తీసివేయును; శీఘ్రప్రసవము గాంచును; మేహమును, కడుపులోను, పొత్తికడుపులోను అయ్యెడు వ్రణములను మాన్పును; దీనిని యెల్లప్పుడు నోటిలో నుంచుకొనిన నత్తిమానును;

టోపీలలోను, బుట్టలలోను ిినినుంచిన పురుగులు వానిని కొట్టవు; నల్లదబ్బకు, నష్టముజేయును. ఇందుకు ిరుగుడు రూింమస్తకి. మూత్రపుసంచికి నష్టముజేయును; దీనికి ిరుగుడు బేదనాగింజల పానకము, చూర్ణపు మోతాదు పూటకు 2 - 5 చిన్నముల యెత్తు వరకు;

కషాయపుమోతాదు పూటకు 3 - 5 తులముల యెత్తు వరకు యీచెక్కను ముద్ద దాల్చిన చక్కయందురు. సంతజ్; దాల్చినచక్క గుణములు గలిగి యుండును. దానికన్న కొంచెము తక్కువగుణము జేయును.

ఆకుకూరల సామాన్యగుణము:- శాకసామాన్యగుణము చూడుడు.

ఆకుకూరలు, కాయకూరలు, దుంపలు తినగూడనివారు:- Those who should avoid vegetable curries. శూల, గుల్మము, ఉదరము, ప్లీహ (కడుపులోబల్ల), క్రిిం, కుష్టు, అతిసారము, మూలవ్యాధి, గ్రహణి, ఉబ్బు, మేహవాతము, నేత్రరోగము, జ్వరము, అగ్నిమాంద్యము, ఈరోగములు గలవారు సామాన్యముగ శాకజాతములను వర్జించవలయును.

ఆగాకర:- Momordica Dioca. సం * మహజాలి, ిషఘ్నీ, కర్కోటకీ, హిం* తోరయీ. దీని ఆకుకూర కఫపైత్యములను, మూలవ్యాధిని హరించును. జఠరదీప్తి, కాంతిని యిచ్చిను; సర్వింషములను హరించును. దీని పువ్వులు కిలాసకుష్టువు (అనగా మచ్చమచ్చలుగావుండే కుష్టువు) అరుచి ిినిని పోగొట్టును.

ఆగాకరకాయలు:- Fruits of do-curry of. ిని కూర కొంచెము చిరుచేదుగానుండును; త్రిదోషహారమైనది; ిక్కిలి అగ్నిదీప్తినిచ్చును; నేత్రములకు మంచిది; మూలవ్యాధి, ఎక్కిళ్ళు, గుల్మము, కాసస్వాసలు, క్రిిం, కుష్టు, ప్రమేహము ిని నణచును; దేహపుష్టినిచ్చును;

తేలికగ జీర్ణమగును; క్షయ, గుల్మ, వ్రణ, గళ రోగులకును, సమస్తరోగులకును ిక్కిలి పథ్యమాయ్నది. ఈ కాయలను రెండేసి ముక్కలుగకోసి నువ్వులనూనెలోవేసి కొన్నిదినములవరకు నూనె యెర్రబడువరకు యెండలోనుంచి తీసి ఆ నూనెలో దూది తడిపి గాయములపైన వేసిన శీఘ్రముగ మానును.

ఆగాకరదుంప, ఆకు :- Root, Leaves.ిని చూర్ణము లేక కషాయము లేక ినిరసము చేదుగనుండును; కఫము, దగ్గు, వగర్పు, గుల్మము, హృద్రోగము, జ్వరము, క్రిిం, కుష్టు, తలనొప్పి ిినిని హరించును; వ్రణములను, గాయములను మాన్పును.

పైత్యమును, కాకజేయును; దీనిదుంపతో చేసిన లేహ్యము రక్తముపడు మూలవ్యాధి, రక్త ిరేచనములు, అతిసారము ిినిని కట్టును. చూర్ణపుమోతాదు పూటకు 2 మొదలు 4 చిన్నముల యెత్తు వరకు, కషాయపు మోతాదు 3- 4 తులముల యెత్తు. రసపు మోతాదు 2 - 3 తులముల యెత్తు.

లేహ్యపు మోతాదు పూటకు 1/2 మొదలు తులమెత్తువరకు. దీని సమూలపు కషాయము 4 - 5 తులములయెత్తుగాని దీని ఆకు ఉడికించినది 1 -2 తులముల యెత్తుగాని ప్రసవ స్త్రీలకిచ్చిన మైలరక్తము వెడలించును. ఆగ్నేయదిక్కుగాలి- అష్టదిక్కులగాలి చూడుడు.

ఆట్రగడా, సన్నాట్రగడా ధాన్యములు:-A sort of paddy. యీ రెండు ధాన్యములు బియ్యము చాలమంచిఁ. మంచి బలమైనఁ. జీర్ణకారి ఆరోగ్యకరమైనఁ. మరియు ధాన్యములు చూడుడు.

ఆడాలు లేక ఆణ్యాలు:-Lepidium Sativam. Eng. Common Crees.సం*

చంద్రశూర, చర్మహంత్రి. హిం* హాలీమ్. ఇఁ పెద్ద ఆవాలంత ఉరువుగ, గుండ్రముగ, ఎర్రగనుండును; పొట్టకు బలము జేయును; జీర్ణశక్తినిచ్చును; సౌమ్య మైన కాకజేయును; గర్భినీ స్త్రీలకధికముగ నిచ్చిన గర్భస్రావము గలిగించును.

ఁనిని నిమ్మపండ్ల రసముతో గాని పాలతోగాని నూరి కవుకు దెబ్బతగిలిన చోట పట్టువేసిన నొప్పిని హరించును; నిమ్మపండ్ల రసముతో గాని, నీళ్ళతోగాని నూరి శరీరమునకు నలుగుపెట్టిన చర్మరోగములు నశించి శరీరకాంతి కలుగును.

ఁని చూర్ణము, బెల్లము పాకముబట్టి అందులోబోసి కలిపిదించి గుండెలు మొదలగుచోట దెబ్బ తగిలిన వారికిచ్చిన నొప్పులు నివృత్తించును; లోపలరక్తము గడ్డకట్టి యుండినదానిని కరుగ గొట్టును. మోతాదు పూటకు తులమెత్తుచొప్పున రెండు పూటలను 3 - 4 దినము లియ్యనగును.

ఇ

ఇ

ఇంగిలాలనెడు చేపలు :--**Thorni Eels.** ◌ీని మాంసము చమురు గలిగి రుచిగా నుండును; బలమును ◌ీర్యపుష్టిని యిచ్చును; మూత్రరోగమును, క్రి◌ు రోగమును బోగొట్టును; ◌రేచనము గా◌ంచును; పైత్యము నణచును; కఫ పైత్యములను హెచ్చించును; గురుత్వము, మందాగ్ని జేయును. దీనికి ◌రుగుళ్ళు చేపలు చూడుడు.

ఇంగిలికము, దీని భస్మము:---**Hydragyri Sulphuret tum Eng mercuric Sulphide or Cinn abar & uts calx.** సం హింగుళ, దరద , హిం సింగరఫ్.

క్రమముగా శుద్ధిజేసిన ఇంగిలికము లేక క్రమముగ జేసిన ఇంగిలీక భస్మము క్రమమయిన మోతాదులుగ నిచ్చిన సమస్తరోగములను పోగొట్టును; జఠరదీప్తిని, ఆయుర్వృద్ధిని యిచ్చును; కఫమును వాతమును హరించును; ◌క్కిలి ◌ీర్యవృద్ధి చేయును; సమస్త దోషజ్వరములు, గుల్మము, అతిసారము, వాతపైత్యములు, సూతికవాతములు, ◌షదోషములు, ఇడ్పురోగములు, సవాయిరోగములు, చర్మరోగములు, కుష్టురోగము ◌ీనిని జయించును.

ఇంగిలికపు పోగ బట్టిన సవయి రోగము మానును. క్రమముగ శుద్ధిగాని ఇంగిలీకము దినిన కిళ్ళనొప్పులు మొదలగుననేక రోగములు బుట్టును. దీనికి ◌రుగుళ్ళు 1. చనుబాలు, 2 పాలు సుగంధీ కషాయము, 3 ఫిరంగిచెక్క, 4 ◌రియపు చూర్ణము గలిసిన నెయ్యి 10-12 దినములు పుచ్చుకొనవలెను.

ఇంగిలీకముగాని దీని భస్మముగాని సే◌ంచునపుడు జాగ్రత్తగా పథ్యము చేయని యెడల కాళ్ళు చేతుల కీళ్ళలో నొప్పులు, వాపులు గలుగును, లేదా పడిపోవును, అనగా పట్లుతప్పును ఇంగిలీకముగాని ఇంగిలీక భస్మముగాని లోపలికిచ్చు మోతాదు 1 మెదలు 4 గుంజల యెత్తువరకు.

ఇంగువ :--- **Ferula Assoafoetida & F. Foetida Alliacea. Eng. Assafoetida** సం హింగు, బాహ్లికం, రామకం, హిం హంగ్. ఇదియొక గుట్టుజిగురు. ◌క్కిలి వేడి జేసి ఆర్చును; కారు వాసన, వెగటు, కారము గలది, మలమూత్ర ద్వారములయందు బుట్టెడు శూల, పడిసెము,

వాతము, సూతికా వాతము, గుల్మము, శూల, క్రిిరోగము, హృద్రోగము, పార్శ్వ వాతము, ిషవాయువు ిినిని హరించును;

జఠరదీప్తి, ిర్యపుష్టి జేయును; శ్వాస నణచును; ిరేచనముజేయును; జీర్ణముజేయును; ప్రసవ స్త్రీల దుష్టరక్తమును వెడలించును; అజీర్ణము, ఈడ్పురోగము, కన్ను, ముక్కు, చేిి, నోరు, గొంతుక, గుండెలు, పొట్ట, కార్జము (Liver)ిినిలో బుట్టెడు జలుబురోగము, వాతపు నజ్జ పాండురోగము ిినిని హరించును.

మూలవ్యాధి సంబంధమగు రక్తమును ఆపుజేయును; ప్రసవానంతరము స్త్రీలకు పిండోత్పత్తి స్థానమునకు మేలు జేయును; ఆగి యాగి వచ్చుకడుపు నొప్పిని, అజిర్ణపు కడుపు నొప్పిని, అజీర్ణముతో కూడిన అగ్ని మాంద్యమును (Dys pepsua), స్మృతి తిప్పడమును (fainting), అపస్మారమును (H ysteria), బిడ్డల ఈడ్పులను(Convulsion), బిడ్డల దగ్గులు, ఉక్కిసదగ్గు (Hooping cough)ను, పెద్దవాండ్ర పురాణ వగర్పుదగ్గు (bronchits) ను, ఉబ్బసము (asthma)ను పోగొట్టును; కడుపులోని ఏలిక పాములను చంపును.

నారి కడుపులోని పురుగులను చంపును; పైన పూసిన నుదురు నొప్పి నిమ్మళించును; నరముల అదురును పోగొట్టును; నల్ల మందు మొదలగు ిష వస్తువులను తినినప్పుడు వానిని కక్కించుటకు దీని లోపలి ముక్కులో బోసిన ఆ నొప్పి నిమ్మళించును. నల్లమందులో నలిపి పిప్పి పంటిలో బెట్టినను లేక రెంటిని నీళ్ళలోగలిపి ఆ పంటి రంధ్రములో బోసినను నొప్పి నిమ్మళించును.

ఇంగువ, నల్లమందు, ఆర్తి కర్పూరము, ిరియాలునూరి మాత్రలు కట్టి మరిడి జాడ్యమునకు ఆరంభ మందు యిచ్చిన నిమ్మళించును. పప్పు జాతులు ఆజిర్ణమును పోగొట్టును. దీని అరఖును (tincture) అప్పుడు తగిలిన గాయములు పైన వేసిన రక్తప్రవాహము కట్టును. శ్లేష్మము, పైత్యము కాక జేయును; గర్భిణీ స్త్రీలు దినిన గర్భస్రావము గలిగించును. పిండమును జంపును.

దీనికి ిరుగుళ్ళు 1 మంచి గంధము, 2 ధానిమ్మకాయ, 3 బాదాం జిగురు, దీన్ని మాత్రలు చేసిగాని, నీళ్ళతో గలిపిగాని, అంఖు (tincture) చేసిగాని వాడనగును ప్రసవ స్త్రీలకు తప్ప తక్కినవారికి యిచ్చే మోతాదు 5 మొదలు 15 గోధుమ గింజల యెత్తువరకు , ఇంగువ నీళ్ళు (mixture) చేయు ిధము:

3 తులముల యెత్తు వేడినీళ్ళలో 5 గ్రాములు (అనగా 1-2/3 తులములయెత్తు) ఇంగువ గలిపిన నగును. దీని మోతాదు 120 చుక్కలు (tea - spoonful), ఈ చొప్పున దగ్గు వగర్పులకు, అపస్మారము మొదలుగు వానికి దినమునకు 4-5 సార్లు ఇయ్యనగును. అరఖు (tincture) మోతాదు 30 మొదలు 120 చుక్కలవరకు.

ఇండుపకాయలకూర: ---- clearing nuts-curry of. లేత కాయల కూర చేదుగ నుండును; కఫపైత్యములను హరించును; క్షయను రక్తపైత్యమును, శిింప జేయను; ిరేచన బద్ధము, వాతమును మేహము, ప్రమేహము, నషము, దాహము, నేత్ర రోగము ిినిని జయించును. దీనితో ఊరగాయ చేయుదురు. ముదిరిన కాయల చూర్ణము సుమారు 1 అణా యెత్తు తినిన వమనము జేయును.

ఇండుప గింజలు :---Strychnos Potatornui.Engg. Clearing nuts. సం కతక, అంబుప్రసాది. హిం నిర్మలి. అనగా చిల్లగింజలు. జిగటనుండును. మేహశాంతి, ీర్యపుష్టి జేయును; గ్రహణిరోగము వానిని జయించును; కండ్లయెరును మాన్పును, నీళ్ళలోని బురదను ంరుచును. ఈ గింజలు సమముగ ముక్కలు చేసినం అరతులము, గిద్దెడు ఆవుపాలలో రాత్రి నాన వేసి ఉదయముననే దానిని తినవలేను; ఈ చొప్పున 11 దినములు తినిన , ఇంద్రియనష్టము కట్టును. మేహశాంతి పదార్థములు దీనికి పద్యముగ నుండును.

ఇందుప్పు:--- సైంధవలవణము.

ఇంద్రభోగపురుగు:--- ఆరుద్ర పురుగులు చూడుడు.

ఇడ్డేనుకుడుములు:---A sort of cakes. ంనపప్పుతో ంరియాలు, జిలకర్ర వేసి వాసేనంద వండినం మృదువుగా రుచిగా నుండును; మేహశాంతి, దేహపుష్టి జేయును, ంర్యవృద్ధి నిచ్చును; మనోహరముగ నుండును; కఫ పైత్యములను జేయును. దీనికి ంరుగుడు తేనే.

ఇత్తడి పాత్రలో వండిన అన్నము :--Rice cooked in a brass vessel. ఇత్తడి పాత్రతో వండినయన్నము ంవర్ణత నొంది, మృదుత్వము లేక రుచి తక్కువగును; ంక్కిలి గురుత్వముగ నుండును; పైత్యము. కాకజేయును. ప్రమేహము, అతి మూత్రము, ప్రణములు, మూలవ్యాధి, మూర్చ, గుద రోగము, శుక్ర క్షయము, బలహీనము, తలత్రిప్పు మొదలగుననేక మేహపైత్యరోగముల బుట్టించును ; అనారోగ్యకరముగ నుండును.

ఇత్తడి పాత్రలో భోజనము:--- Taking food in a brass dish. మనోంకాసత నిచ్చును. పాండువు, చర్మరోగము, క్రిం, వాతము ంనిని గొట్టును, ంరేచనము గాంంచును. కాక, పైత్యముజేయును.

ఇత్తడి భస్మము:-- Calx of brass. సం. రీతి, సువర్ణ క, హిం పితల్, దోషరహితమైన ఇత్తడి భస్మము సమస్తవాత జనిత రోగములు, జంతువాతము, క్రిం వాతము, గుదరోగము, సంగ్రహణీ, పాండువు, శ్వాస, కాంల, ందాజము, పైత్యము, బల్లలు, జ్వరము, కఫము, రక్త పైత్యము ంనిని బోగొట్టును. మోతాదు పూటకు 2 మొదలు 4 గురిగింజలయెత్తువరకు, జబ్బు ఇత్తడిభస్మసేవ వలన భ్రమ, గుదరోగము, ప్రమేహము, జ్వరము, మొదలగు ననేక రోగములు, మృత్యువు ంనిని గలగజేయును.

ఇనుపచిట్టము, దీనిభస్మము సింధూరము:--- మాండూరము చూడుడు.

ఇనుపత్రుప్పు:--Rust of iron. దీనిని మొదట గోమూత్రతోను, రెండు త్రిఫలకషాయముతోను, ధానిమ్మ పండ్ల రసముతో మట్టిమూకుడులో వండి ఆ మూకడుపైన మరియొక మూకుతో మూససీల మన్ను యిచ్చి తగుమాత్రము పిడకలతో పుటములు వేసిన భస్మముగాని శుద్ధిచేసిన దీనిచూర్ణముగాని చాతుర్జాతము యొక్క చూర్ణముతోగలిపి దానిలో తేనె గలిపి యిచ్చిన మేహపాండూ రోగములు, కాంల ంనిని హరించును.

బలము జేయును; నీరసమును పోగొట్టు ఋతురక్తమును జారీచేయును, పుట్ట వ్రణములకు (cancers) లోపలికిచ్చి, దీనిని పైన కూడా వేయుచుండిన మానును. మోతాదు పూతకు 3 మొదలు 6 గోధుమ గింజలయెత్తు చొప్పున దినమునకు రెండుపూటల నియ్యనగును.

అనుపాన చూర్ణము వంతుకు యెండలో 15 లేక 20 దినములు ఉంచి ఆవెనుక దానిని వాడిన పైగునముల జేయును, దీనిని సేవించుకాలములో లోహ భస్మసేవ యందు జెప్ప బడిన పథ్యములు గమనించ వలయును, లోహభస్మము చూడుడు.

ఇనుము లేక ఉక్కు రా పొడి : -- Ferrun (Iron & steel fillings) సం లోహ, కృష్ణలోహక, ినిలో దేని రాండియైనను వెగటు, చేదు, పులుపు రుచులు గలిగి స్వాదుగ నుండును.

కండ్లకు చలవ జేయును; బుద్ధి ికాసత నిచ్చును; క్రిిు, కఫపైత్యము, పాండురోగమును హరించును; రక్తపుష్టి, ఆయుర్వృద్ధి, బలము జేయును; అంతర్గత జ్వరమును బోగొట్టును; మంచి రక్తమును బుట్టించును; కాక జేయును; ఆగ్నిమాంద్యమును, ఉబ్బు రోగమును వర్తించును.

మోతాదు పూటకు 3 మొదలు 6 గోధుమగింజలు యెత్తివరకు ఇయ్యనగును. ినిని శొంఠి, లవంగాలు, దాల్చిన చెక్క, ిరియాలు ినిలో దేని చూర్ణము వంతుకు 2 వంతు లధికముగ నుండవలెను. ఇనుములో ప్రాత గుర్రపునాడు రావడి బేడి యెత్తు ప్రొద్దుటి భోజన కాలమందు మొదటికి బళముతో పుచ్చుకొని తరువాత అన్నము తినేది. పథ్యము కందిపప్పు, మేక మాంసము, ఆవు నెయ్యి; మరియేిియు దినకుండదు.

ఈ ప్రకారము పది దినములు సేవించిన ఉబ్బులు హరించును; జఠరదీప్తి గలుగును;ిక్కిలి ిర్యవృద్ధి, ధాతు పుష్టి గలుగును. పైపద్యము 10 దినములు చేయలేను.

ఇనుప భస్మము, సింధూరము:--- Calx & Reddened calx of iron . సం.

ముండం, కృషిలోహం. హిం. ముండలోహం. క్రమముగ శుద్ధి చేయబడిన పాతది యగు ఇనుప భస్మము లేక దీని సింధూరము వగరుగ, కారముగ నుండును; ఆకలి బుట్టించును; కాిల, పాండువు, ఉబ్బు, కఫము, వాతము, శూల, మూలవ్యాధి, ప్రమేహము, గుల్మము, కుష్టు మొదలగు అనేక రోగముల బోనణచును; నేత్రములకు మేలుజేయును; మరియు దీనికి లోహ భస్మముయొక్క గుణములు గలిగి యుండును.

మోతాదు పూటకు 2 మొదలు 4 గురిగింజల యెత్తు వరకు తాళిశ చూర్ణము లేక చాతుర్జాతచూర్ణము అనుపానముగా నుంచుకొనవచ్చును. లోహభస్మ సేవయందు ిద్యు క్తమగు పథ్యములు ిని సేవయందును గమనించవలయును లోహధర్మము చూడుడు.

ఈ

ఈడెపండు

ఈతకల్ల

ఈత చెట్టు, దీని పళ్ళు

ఈత మొవ్వు

ఈతసారాయి

ఈడెపండు:---A sort of Kamala orange- సం. పారేవత, తిందుక, ఇది కమలాఫలపుచెట్టులో భేదము. కాయచిన్నది, చెట్టుంతయు కమలాఫలపుచెట్టును బోలియుండును.

దీనినే కచ్చడి పండని యందురు. దీనిపండు కొంచెము పుల్లగా, తియ్యగా నుండును; రుచి బుట్టించును; చలవజేయును; పైత్యశాంతి, మేహశాంతి, ీర్యపుష్టి జేయును; రక్త పైత్యమణచును; అగ్నిమాంద్యము, మలబద్ధము, శ్లేష్మము ీనిని గలుగ జేయును. దీనికి ిరుగుళ్ళు నారింజపండు చూడుడు.

ఈతకల్లు:-- Wild Date Today. మధురముగా, చిరుచేదుగా, పలచగా, కొంచము చిక్కగా నుండును, మత్తు, చలవజేయును; మేహ వాతుపునొప్పులు, కాకదగ్గులు, పైత్యము, కఫము ీనిని హరించును. ీర్యవృద్ధి, బలము, పుష్టినిచ్చును, మూత్రమును జారిజేయును; క్రొత్తగ ననగా గీత ప్రారంభమందు దీసిన కల్లు ిక్కిలి వాతము జేసి యనేక రోగములు ఘుట్టించును.

దీనికి ిరుగుళ్ళు కల్లుచూడుడు ఈతకల్లుకు తాటికల్లు గుణములన్నియూ కలిగియుండును, తాటికల్లు కంటె యెక్కువ జీర్ణశక్తిని మేహశాంతిని యిచ్చును మూత్రములో పంచదార (sugar)పోయెడి రోగమునకు ిక్కిలి మేలు చేయును.

ఈత చెట్టు, దీని పళ్ళు :--Wild date flower. ఖర్జూరపుపువ్వు చూడుడు.

ఈత మొవ్వ :---Tender of the white & smooth part of wild date. అనగా యీ చెట్టుయొక్క మొవ్వ లోపలి తెల్లని దవ్వ.తియ్యగా, వగరగనుండును, వాతము జేయును, కీళ్ళలోని పట్టుడ గొట్టును; కొందరికి మోర్లుకట్టును. దీనిని నలుగగొట్టి వరబీజమునకు కట్టిన తగ్గిపోవును. నలి పుక్కిటబట్టిన నోటిపూత మానును.

ఈతసారాయి:-- Liquor made of wild date toddy. కారముగ ఘాటుగనుండును. మత్తును నిషాను గలుగ జేయును. కఫరోగము నణచును, జ్వరము,
మూలవ్యధి అజీర్ణము మొదలగు రోగములను బోగొట్టును, పైత్యముజేయును. దీనికి ిరుగుళ్ళు 1 నీళ్ళు కలిపిన తేనె, 2 వసకషాయము.

ఈలకూరు:-- Certain spreading plant of saltish taste. ఇది సముద్రతీరమందు లేచును. ఉప్పగనుండును; ఇద అపథ్యకరమైన దిన్ని, దోషములను బుట్టించునది గనుక వుపయోగార్హ మైనదికాదు

ఈశాన్యదిక్కుగాలి:---- అష్టదిక్కులగాలి చూడుడు.

ఈశ్వారపతులు:--- A sort of paddy. ఇం ఒక జాతి ధాన్యము, ీని యున్నము రుచిగానుండును; ీర్యవృద్ధి జేయును; లఘువుగానుండును; అగ్ని దీప్తి, కాంతి నిచ్చును; కఫవాతములు నణచును; సమస్త ధాతువులకు బలముజేయును. మరియు ధాన్యములు చూడుడు.

ఈశ్వరి చెట్టు:---Aristolochia indica Eng.indian Girth wort. సం* నాగదముని, ిసర్పిణి, గంధనాకులి, హిం* ఈశ్వరి అని రెండు ిధములు, తెల్లనిది శ్రేష్ఠము; ీని వేరు, కాడలు, ఆకులు, చేదుగ వెగటుగ నుండును; కాక జేయును; వాతము, సర్పవృశ్చక ిషములు, శ్వేతకుష్టు, గ్రహణి, కుష్టు, ిసర్పి, జ్వరము, దద్దుర్లు, వ్రణములు ీనిని హరించును; ిరేచనము జేయును; ీని కషాయము దేహములోని మలముల వెడలించును; గట్టిపడిన దుష్టపదార్థ కూటమును ిప్పును; బిడ్డలకయ్యేడు అజీర్ణ ిరేచనములు కట్టును.

వేరుకషాయము ఋతురక్తమును జారీజేయును; ఆమవాతవు నొప్పులు (Gout), కీళ్ళనొప్పులు, ప్రేగుల లోపల పుట్టెడు వ్యాధి, జ్వరము, ఆహిక జ్వరము, ఇతర రోగములు ీనిని పోగొట్టును; బలము జేయును; గర్భస్రావమును గలిగించును; వేరు గంధము కంటికొలికియొద్ద నయ్యేడు లూతమను వ్రణమును మాన్పును.

వేరు గంధముగాని లోపలికిచ్చి కాటుపైన లేక కుట్టిన చోట నంటించిన సర్ప, వృశ్చిక ిషములను హరించును; ఆకురసము పాము, తేలు ిషముల ిరుచును: ఋతురక్తమును జారీ చేయును; గర్భస్రావము గలిగించును కషాయపు మోతాదు 2 మొదలు 5 తులముయెత్తు చూర్ణపు మోతాదు 2 మొదలు 4 చిన్నముల యెత్తువరకు గంధపు మోతాదు పావలాయెత్తు మొదలు తులమెత్తువరకు.

ఆకు రసపు మోతాదు 6 అణాలయెత్తు మొదలు 12 అణాల యెత్తువరకు. ఉదరమునకు, ఉబ్బురోగములకు దీని వేరు లేక సమూల కషాయిచ్చి ిరేచనము జేయించిన బాగుగ పనిచేయును. వేరు చూర్ణము తేనెతో నిచ్చిన శ్వేతకుష్టు నివారణమగును. ఆకు లోపలికిచ్చిన జ్వరములు హరించును. మోతాదు పూటకు 1-2 ఆకులు చొప్పున నియ్యనగును.

ఉ

ఉదకము పుచ్చుకొనెడి క్రమము
ఉదకము దోషయుక్తమయినప్పుడు పుచ్చుకొనెడు క్రమము

ఉదకము ఎండను కాగినది
ఉదశ్వితమను చల్ల
ఉప్పి చెట్టు
ఉప్పు చేప
ఉప్పుద్రావకము
ఉప్పునూతి నీళ్ళు
ఉప్పు (సముద్రపు నీటితో పండించునది)
ఉమ్మెత్త చెట్టు, తెల్లపువ్వులది, పసుపు పచ్చ పువ్వులది

ఉమ్మెత్త నల్లనిది
ఉయ్యాల
ఉరిసిపాల
ఉర్లకోడి మాంసము
ఉర్లగడ్డలు
ఉలవ కట్టు
ఉలవగండి
ఉలవపప్పు నీళ్ళను వండినది
ఉలవ పులగము
ఉలవలు
ఉలి ు చెట్టు
ఉల్లంచేప
ఉల్లిపాయలు
ఉల్లియాకు కూర
ఉవ్వకాయ
ఉష్ణోదక పానము
ఉష్ణోదకపానము వర్జింప వలసిన వారు
ఉష్ణోదకము కాపు ాశేషమును బట్టి గుణములు

ఉష్ణోదక స్నానము
ఉసిరిక చెట్టు
ఉసిరిక పచ్చడి
ఉసిరిక వడియాలు
ఉసిరికాయ
ఉస్తికాయలు
ఉస్తికూర
ఉస్తితీగె
ఉస్తివేరు
ఉస్తి పువ్వు

ఉంౘ్రములు, ఉంౘ్రాళ్లు :- Balls of rice flour boiled in water. నీళ్ళ ఆఁరివలన వండిన వరిపిండి ఉండలు (కుడుములు) రుచిగా నుండును; శరీర పుష్టి, బలము జేయును; ఆకలి నణచును. శ్లేష్మవాతములు బెంచును. అగ్నిమాంద్యము జేయును; దీనికి ఁరుగుళ్ళు 1 జీలక్ర్ర, 2 పుదీనా, 3 ఉప్పువేసినకలి.

ఉంౘ్రాళ్లు పాలలోవేసినఁ:- do. boiled in milk.మధురముగ నుండును; ఆకలినిదీర్చును, బలము, ఁర్యవృద్ధి, దేహపుష్టి చేయును; దాహమును బుట్టించును; పైత్యము నణచును, గురుత్వముగ నుండును. దీనికి ఁరుగుళ్ళు 1 పెసలు వేసి మరిగించిన నీళ్ళు, 2 మజ్జిగ.

ఉంౘ్రాళ్ళు పూర్ణము బెట్టినఁ:- Balls of rice flour with dhell or jaggery. వుడక బెట్టినఁ శనగపప్పు బెల్లము గాని, కొబ్బరి బెల్లము జీర్ణమగును. బలము, పుష్టినిచ్చును, అఁతముగ దినిన అజీర్ణము చేయును. దీనికి ఁరుగుడు పిండివంటలు చూడుడు.

ఉక్కు భస్మము, సింధూరము :- Calx and reddened calx of steel. అనగా తీక్షణ లోహము, క్రమముగ శుద్ధిజేసి చేయబడినఁ రక్తమును శుభ్రపరచును; క్రొత్తరక్తమును బుట్టించును; పొట్టకు బలఁచ్చును;

జఠరదీప్తినిచ్చును; కాకజేయును, జంతుఁకారము, పాండువు, మూలవ్యాధి, గ్రహణి, జ్వరము, కఫము, దగ్గు, శ్వాస, ఉబ్బు, ప్రమేహము, గుల్మము, ప్లీహ, ఁషము, క్షీణత్వము, శరీర స్థౌల్యము, ముదిఁ, నేత్రరోగము, ఆమవాతము, కుష్ఠువులు, శ్వేతకుష్ఠువు, రక్తఁకారము, వలీఫలితములు మొదలగు ననేక రోగములను హరించి ఆయుర్వృద్ధి, బలము, ఁర్యము, కాంతి ఁనిని గలుగ జేయుటయే గాక సంభోగ శక్తిని గలుగ జేయును.

మోతాదు పూటకు గుంజెత్తు మొదలు 2-3 గుంజల యెత్తు వరకు. దీనిని సేఁంచు దినములలో స్త్రీ సాంగత్యము, అతివ్యాయామము, ఎండను తిరగడము, చింత, అఁతబుద్ధి ప్రయాస (mental work), పులుసు ఁనిని వర్జింపవలయును.

ఉక్కెర:- Maccaroons sugar cake.పాలు, పొయిఁద పెట్టి కాగుచున్నప్పుడు, గోధుమపిండిగాని బియ్యపుపిండిగాని కొద్దికొద్దిగా చేర్చుచూ కలిపిన తరువాత బెల్లముగాని పంచదారగాని చేర్చి తగుమాత్రము నెయ్యివేసి కలియబెట్టి దింపినది వుక్కెర అందురు.

ఇందు కొద్దిగా యాలుక్కాయలు చూర్ణమున్నూ, కిసిఁసి పండ్లును చేర్చుకునవచ్చును రుచిగ నుండును, దేహపుష్టి, బలము, ఁర్యవృద్ధి జేయును. చక్కని ఆహారముగా నుండును.

ఉంచితతీగె:- ఉస్తి, ఉస్తితీగె చూడుడు.

ఉడుతమాంసము :- Squirrel-flesh of. మలమూత్రములను గాఁంచును; కార్శ్యరోగమును, శ్లేష్మహరముగ నుండును.

ఉడుము మాంసము :- Guana- flesh of.రుచిగానుండి తేలికగ జీర్ణమగును, రుచి బుట్టించును; శ్రమను, పైత్యవాతమును, శూలలను, కఫమును హరించును; ఒక్కిలి దేహపుష్టి, ీర్యవృద్ధి యిచ్చును; నడుముకు సత్తువజేయును; జఠర దీప్తినిచ్చును;

రక్తమును శుభ్రపరచును, సుఖవ్యాధులను హరించును. యెండించిన మాంసముతో కొన్ని ఔషధవస్తువులను చేర్చి చేయబడిన లేహ్యము క్షయ నివారణమగునందురు. దీని అజీర్ణమునకు ఒరుగుడు నువ్వులనూనె.

ఉత్తరదిక్కు గాలి :- అష్టదిక్కులగాలి చూడుడు.

ఉత్తరేణి చెట్టు:- A chyranthes Aspera & A Bidentata. Eng. Prickly chaff-flower. సం. అపామార్గా, ఖరమంజరీ, హిం., చిర్ చిరా, ఓంగా. దీనిని దుచ్చెన చెట్టందురు. దీణి సమూల రసము లేక కషాయము, వెగటుగ, చేదుగ నుండును;

గురదాల (Kidneys)పైని పనిజేయును;త్రిదోషములను, జిహ్వాదోషము, పైత్యము , కఫము, ఉబ్బు, ఉదరము, రక్తమూలము, శూల, పొక్కులు, గజ్జి, కుష్టు ినిని జయించును; ిరేచనము జేయును; మూత్రమును పాలతో వండి పుచ్చుకొనిన పరిణామశూలను పోగొట్టును; దేహపుష్టి జేయును; పుంసత్వమును పోగొట్టును. దీని సమూలమును కాల్చి చేసిన భస్మము అజీర్ణము శూలను బోగొట్టును.

ఈ భస్మమును గంజి (Rice cunjee) తో గాని శొంఠి కషాయముతో గాని యిచ్చిన ఉబ్బు, ఉదరరోగము నివృత్తించును. దీని ిత్తులను నీళ్ళతోనూరి గాని చూర్ణము చేసి నీళ్ళతో గాని యిచ్చిన వెర్రికుక్క ిషసంధి (Hydrophobia), సర్పిషము, నేత్రరోగములు, చర్మరోగములు మానును.

దీని పూతవెన్నులను కొద్దిగ పంచదార వేసి నూరి మాత్రలుగ చేసి వెర్రికుక్క కరచినవారికిచ్చిన దాని ిషము హరించును; పూటకు గచ్చకాయంత మాత్రచొప్పున దినమునకు రెండుపూటలను 3-4 దినములు యియ్యవలెను.

దీని ఆకులుగాని పూతవెన్నులుగాని నూరి తేలు, జెర్రి కుట్టినచోట పాము కరచిన చోట దళసరిగ పట్టించిన, బాధమంట ిషము హరించును, సమూల భస్మమును తేనెతో కలిపియిచ్చిన, దగ్గులు, ఉబ్బసము హరించును.

మోతాదు 2 మొదలు 6 గింజల ఎత్తు వరకు. సమూల భస్మములో హరిదళము వేసి నూరి నూనె గలిపి పూసిన వ్రణములు. పులిపిరి కాయలు హరించును; నూనెలో ఆ భస్మము గలిపి చెిలో బోసిన కర్ణరోగములు నివృత్తించును.

సమూల రసములో దూదితడిపి పుప్పిపంటిలో బెట్టిన నొప్పి మానును; దీని ిత్తులు గాని ఆకుగాని నూరి కట్టిన గెడ్డలమంట, ప్రక్కనొప్పి (PLEURITIC)నివారణ మగును.

దీని ఆకురసము లోపలికిచ్చిన సర్పిషము హరించును; దీని యెండిన ఆకులపొగ బుచ్చుకొనిన ఉబ్బసదగ్గు శిమించును; ిని చూర్ణము పుచ్చుకొనిన ఉబ్బురోగము మానును; రక్త గ్రహణి కట్టును, ఆకు చూర్ణము మూత్రమును జారిచేయునట్టియు, బలము చేయునట్టియు ఇతరమందు దినుసలలో ిశేషముగ చేర్చవచ్చును.

దీని పచ్చిఆకులలో కొద్దిగ ిరియములు కొద్దిగ వెల్లుల్లిపాయలు చేర్చి నూరి గచ్చకాయలంతేసి మాత్రలు చేసి చలిజ్వరము రాకపూర్వము, ఇచ్చుచుండిన చలిజ్వరము, వరుసజ్వరము నివృత్తించును.

సమూల కషాయము యిచ్చిన ఉబ్బు. ఉదరరోగములు నివారణమగును ఆకునీళ్ళతోపలచగా నూరి వంటికి పూసిన కందిరీగలు, తేనెటీగలు, మొదలయిన పురుగులు కుట్టినందున గలిగెడు మంట మొదలగు బాధలు నివృత్తించును;

చాపుగలచోట పూసిననది హరించును; దీని లేత అకులు నూరి అందులో పటిక పంచదార, వెన్న కలిపి యిచ్చిన రక్తగ్రహణి కట్టును.

పై మూడును కలిపినది పూటకు గచ్చకాయంత ముద్ద పుచ్చుకొననగును. దీని సారము ఉబ్బురోగమును, సవాయి రోగమును మాన్పును.

ిత్తులు కాచిన గంజి యిచ్చిన అింతముగ నుండు ఆకలిగణగును. దీని వేరు 5 గోధుమగింజలయెత్తు, ిరియలు 5 గోధుమగింజలయెత్తు కలిపి మాత్రజేసి యిచ్చిన వరుస జ్వరము, చలిజ్వరమును కట్టును. దీని ఆకురసములో కొద్దిగ నల్లమందు గలిపి యెండలో కొంతసేపు ఇగరనిచ్చి పూసిన సవాయి పుండ్లు మానును. దీని కషాయమును ఉబ్బు, సెగరోగులకు యిచ్చిన మూత్రమును వెడలించి మేలుజేయును.

చూర్ణపు మోతాదు పూటకు 4 మొదలు 12 గోధుమ గింజల యెత్తు వరకు సమూల కషాయము చేయు ిధము. దీని వేరు, కాడలు, ఆకులు, పువ్వు వెన్నులు, రెండున్నర తులముల యెత్తు 25 తులముల యెత్తు నీళ్ళతో వేసి ఆ కుండపైన మూతవేసి పావుగంట వరకు కాచి దించెది.

మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు చొప్పున దినమునకు 2-3 సార్లు ఇచ్చేది; ఉబ్బు, ఉదరవ్యాధులకు పైన జెప్పిన నీరు మూడోవంతుగాని సగముగాని యిగరగాచి పైన చెప్పిన మోతాదు హెచ్చించి నియ్యనగును.

ఊ

ఊ

ఊడికూర:- A pot herb.దీని కూర లేక ఆకురసము గ్రహణి, గుల్మము, ిద్రధి, కఫరోగము ిని నణచును; అగ్నిదీప్తినిచ్చును; రసము యొక్క మోతాదు 2-3 తులములయెత్తు.

ఊడుగ చెట్టు:-Alangium Decapetalum, A. Hexapetalum A. Lamarckl i, Eng. Sage leaved Alangium.సం. అంకోల, నికోచక, హిం. ఠేరా, ఢేరా.

దీని వేరు చెక్క నూరినదిగాని చూర్ణము గాని, ెక్కిలి చేదుగ, వెగటుగ, కారముగ నుండును; వేడిజేయును; రక్తాతిసారము, క్రిిరోగము, కుష్టు, వ్రణములు, సవాయి, యితర చర్మరోగములు, జ్వరము, ిడువని జ్వరము, ఉబ్బు, ఉదరరోగము, సర్పిషము, వెర్రికుక్క, వెర్రినక్క, ఎలుక మొదలగు ిషజంతువుల యొక్క ిషము, కడుపునొప్పి ీనిని పోగొట్టును;

ికార పెట్టును; చెమట బుట్టించును; వమనము, ిరేచనముగూడ చేయును. శరీరతత్వమును మార్చును; బలము చేయును. కురుపులు, కుష్టు, సవాయి మొదలగు మొండి చర్మవ్యాధులకు దీని చూర్ణమును ఇచ్చునపుడు రోగి యొక్క బలమును బట్టి చాలినన్ని యెక్కువ దినములు నియ్యవలెను.

ఏ వ్యాధులకు ఇపికాకునా (Ipecacuna) ఉపయోగించునో యావ్యాధులలో రక్తగ్రహణి తప్ప తక్కిన అన్ని వ్యాధులకు ఇపికాకునాకు మారుగ దీనిని వాడతగి యుండును. వాంతులు కాపడమునకు ఇచ్చెడు మోతాదు 40 మొదలు 50 గోధుమ గింజల యెత్తువరకు, త్రాచుపాము ిషమునకు ఇచ్చెడు మోతాదు 40 గోధుమ గింజల యెత్తు మాత్రగ చేసి యియ్య నగును, తత్వమును మార్చి బలిచ్చుటకిచ్చు మోతాదు 2 మొదలు 5 గోధుమగింజలయెత్తు.

తక్కిన వ్యాధులకిచ్చు మోతాదు 5 మొదలు 10 గోధుమ గింజల యెత్తువరకు. కుష్టురోగమునకు జాజికాయ, జాపత్రి, లవంగములు దీని వేరు చూర్ణము సమపాళ్ళుగ గలిపి యియ్యనగును.

ఊడుగ చెట్టు నలుపు, ఎరుపు, తెలుపు రంగుల పువ్వులు పూసెడు మూడుజాతుల చెట్లుండును. ఇందులో ఎరుపు పువ్వులు చెట్టు వేరు చెక్క సర్పిషమునకు ఎక్కువ పనిచేయును. దీని యాకులు దంచి ఆముదముతో వెచ్చజేసి కట్టుకట్టిన వాత మేహవాతపు నొప్పులు హరించును.

దీని వేరు చెక్క చూర్ణము వలన గలిగిన అధిక వమనమునకు ిరుగుడు కరక్కాయ చూర్ణము. ఊడుగనూనె అనగా ిత్తుల తైలము వంటికి బూసిన చర్మరోగములను, లోపలికిచ్చిన కఫవాతములను, కుష్టును బోగొట్టును, వేరు చెక్కతో చేసిన తైలము మర్దన చేసిన వాత మేహవాతపు నొప్పునిచ్చును;

దేహపుష్టి, బలము జేయును; చలువ జేయును; రక్తవాతము దేహపు మంటలు, క్షయ, రక్తముపడు మూలవ్యాధి ీనిని జయించును. ిరేచనము కట్టును. శ్లేష్మమును బెంచును. దీనికి ిరుగుడు తేనె, లేక సజ్జా క్షారము.

ఊరపిచ్చుక మాంసము:- Sparrow flesh of. పైత్యమును, క్షయ, జ్వరమును బోగొట్టును; ీర్యవృద్ధి జేయును; జఠరదీప్తి నిచ్చును; మొగపిచ్చుక మాంసము రక్త పైత్యము, వాత పైత్యమును బోగొట్టును; శుక్లవృద్ధిని, పుంసత్వమును ఇచ్చును; వాతమును, బోగొట్టును, పథ్యమైనది.

ఊరిపిచ్చుక గ్రుడ్లు:- Eggs of sparrow. వేడి జేయును; నరముల యొక్కజబ్బును హరించును; ఉబ్బును, పార్శ్వవాతమును పోగొట్టును; కాకతత్వముగలవారికి జబ్బు జేయును; దీనికి ిరుగుడు పులుపు.

ఊరపంది మాంసము:- Country hog-flesh of. చమురు గలిగి రుచిగా నుండును; ిరేచనము గాంించును; బలము జేయును; పైత్యము మూలవ్యాధిని అణచును. గురుత్వము, అగ్నిమాంద్యము, కఫము జేయును. అపథ్య మైనది.

దీనికి ిరుగుళ్ళు 1 కలి, 2 తుమ్మ చెక్క రసము లేక కషాయము, 3 యన క్షారము, 4 చల్ల, 5 తరువాణి. దీని చమురు (క్రొవ్వు) ఆగాకరదుంప చూర్ణముతో నిచ్చిన మూలవ్యాధి నివారణమగును, మోతాదు పూటకు చమురు అరతులమెత్తు మొదలు తులమెత్తువరకు.

దుంప చూర్ణము 2 చిన్నముల యెత్తు మొదలు 4 చిన్నముల యెత్తు చొప్పున దినమునకు రెండుపూటలను 8-10 దినము లియ్యనగును. దీని కొవ్వుతో పలాస్త్రీ జేసి వేసిన వ్రణములు మానును.

ఊరుబిండి:- Pickle made of oil cake. తెలగ పిండి చూడుడు.

ఊసర వెల్లి, తొండ:- Chameleon & Blood sucker flesh of. ీని మాంసము కఫవాతములను హరించును. పైనవేసి కట్టిన దుష్ట వ్రణములను, భగంధరమును బోగొట్టును.

ీని మెదడు నూరి లింగముపైని వేసి కట్టిన దాని నరములలో పుట్టిన దోషమును హరించును. ముదిరిన తొండను నూనెలోవేసి కాచి ఆ నూనె లింగమునకు లేపనము చేసిన లింగదోషము హరించును.

ఋ

ఋద్ధి :- రుద్ధి చూడుడు.

ఋషభకము:- రుషభకము చూడుడు.

ఎండ్రకాయలు
ఎద్దునాలుక చెట్టు
ఎద్దుమాంసము
ఎరడాపు ధాన్యము
ఎఱ్ఱ అనుములు
ఎఱ్ఱకలువ దుంప
ఎఱ్ఱకలువ పువ్వు
ఎఱ్ఱగన్నేరు
ఎఱ్ఱగల్జేరు
ఎఱ్ఱగుమ్మడి కాయ
ఎఱ్ఱగోంగూర
ఎఱ్ఱచిరతలి చెట్టు
ఎఱ్ఱచిత్ర మూలము
ఎఱ్ఱజొన్నలు
ఎఱ్ఱతుమ్మకూర
ఎఱ్ఱతెగడ
ఎఱ్ఱతోటకూర చెట్టు
ఎఱ్ఱనివస్త్రము
ఎఱ్ఱ నేలములక్కాయ
ఎఱ్ఱపల్లేరు
ఎఱ్ఱపెండలము
ఎఱ్ఱబచ్చలి
ఎఱ్ఱబనాతు పచ్చడము
ఎఱ్ఱరాజనాలను ధాన్యము
ఎఱ్ఱలొద్దుగ
ఎఱ్ఱసురుగుడు
ఎఱ్ఱవడచెట్టు
ఎఱ్ఱావుపాలు
ఎలుక చెవి కూర
ఎలుక మాంసము
ఎలుకబంటి మాంసము

ఎండ :- Sun-shine. అనగా యెండ విస్తారముగ తగులుట వలన దాహమును బుట్టించును; పైత్యమును ప్రకోపింప జేయును; మూర్ఛ, శ్రమ, చెమట యినిని గలుగజేయును; దేహకాంతిని, బలమును బోగొట్టును.

ఎండినపోక:- Unboiled dried betel nut. అనగా వండనిది వగరుగా, స్వాదుగా నుండును; కంఠరోగమును గొట్టును; రుచి బుట్టించును; జీర్ణము జేయును; విరేచనము గావించును; పైత్యమును, ఉబ్బును, పాండురోగమును బుట్టించును.

ఎండుగడ్డిమేసిన ఆవుపాలు :- Milk of a cow feed on hay.ఆవుపాలు చూడుడు.

ఎండుచేపలు :-Dried fish. ఉప్పు వేసిన, వేయక యెండిన చేపలు, కాక జేయును; వాతమును గొట్టును; మేధస్సు, మేహము, మూత్రకృచ్ఛ్రము, అతిమూత్రము నణచును; అగ్నిదీప్తినిచ్చును;

ీర్యమునకు హాని జేయును; స్థూలదేహమును శుష్కింపజేయును; ఒంటినీరు దీయును; ిరేచనము గాంచును; రుచి బుట్టించును; శ్వాసకాసలను నణచును.

ఎండు మాంసము :- మాంసము యెండించినది చూడుడు.

ఎండ్రకాయలు :- పీతలు చూడుడు.

ఎద్దునాలుక చెట్టు :- అనగా గౌజబాన్, గెజబాన్ చూడుడు.

ఎద్దుమాంసము :-Beef.అనగాగొడ్డు మాంసము. చమురుగలిగి రుచిగా నుండును. గురుత్వము జేయును. దేహపుష్టి, బలమును జేయును. వాత పైత్యముల నణచును. ఆవు, దూడ ీని మాంసముల కివేగుణములు.

ఎరడాపుధాన్యము :- Black paddy.ఇ నల్లగ నుండు ఒకజాతి ధాన్యము. దీని యన్నము ఎర్రగా రుచిగానుండును. త్రిదోషహరమైనది; పథ్యమైనది; పాండు, మేహరోగములను, జ్వరమును బోగొట్టును; బలము నిచ్చును; ీర్యమునకు చలువ జేయును, గురుత్వముగ నుండును; మదమును బుట్టించును;

మలమూత్రబద్ధము జేయును. దీనికి ిరుగుళ్ళు అన్నము చూడుడు. మరియు ధాన్యములు చూడుడు.

ఎర్ర అనుములు :- అనుములు చూడుడు.

ఎర్రకలువదుంప :- Nymphoea Rubra-tuber of . Eng. Red water lily-tuber of. సం. రక్తోత్పల, కోకసద, దీని రసము, లేక చూర్ణము, లేక కషాయము, స్వాదుగా వెగటుగా నుండును. గురుత్వము జేయును. పైత్యశ్లేష్మ జ్వరములను గొట్టును. గర్భము నిలుపును; ెక్కిలి మేహశాంతి జేయును.

పైత్యము, ిసర్పి, చర్ది, ిదాహము, రక్త గ్రహణి, అతిసారము, రక్త కుసుమ, కుసుమ రోగములు, ఋతురక్తస్రావము, ిషము ీనిని జయించును. వాతము జేయును. రసము యొక్క మోతాదు పూటకు 3-4 తులముల యెత్తు. చూర్ణపు మోతాదు పూటకు 3 మొదలు 10 చిన్నముల యెత్తువరకు. కషాయపు మోతాదు 3 మొదలు 5 తులముల యెత్తు వరకు.

ఎఱ్ఱకలువ పువ్వు :-Flowers of do. సం. కక్తోత్పల, రాజీవ. దీని పువ్వులు మనోహరముగా నుండును. ీని రసము లేక కషాయము పైత్య ంకారము హరించును. కండ్లకు చలువ జేయును. దాహము, తాపము, కాస ీనిని శంంపజేయును.

ంక్కిలి చలువ జేయును. తెల్ల కలువకున్నూ యివే గుణములు. ఎఱ్ఱకలువ శ్రేష్ఠము. తెల్ల కలువ తెల్లకుసుమలకు పనిచేయును. పై మోతాదులే.

ఎఱ్ఱగన్నేరు :- తెల్లగన్నేరు చూడుడు.

ఎఱ్ఱగల్జేరు :- తెల్లగల్జేరు చూడుడు.

ఎఱ్ఱగుమ్మడికాయ :-Red pumpkin, a gourd.దీనిని సూర్యగుమ్మడికాయ అనియు నందురు, శీత పైత్యము, వాతము జేయును, అపథ్య మైనది. దీనికి ంరుగుళ్ళు 1 బెల్లము, 2 పులుసు.

దీనిని చక్రములుగ కోసి అరికాళ్ళకు, అరిచేతులకు కట్టిన జ్వరములో కాళ్ళు చేతులు మంటలు నిమ్మళించును. దీని గుంజు (Pulp)పిసికి లేక దంచి కట్టిన గెడ్డలు, రాచపుండు పక్వమై పగిలి మానును.

ఎఱ్ఱగోంగూర :- గోంగూర చూడుడు.

ఎఱ్ఱచిరతలి చెట్టు :-A medicinal plant.దీని చెక్క వెగటుగా, కారముగా నుండును, వాతమును, శూలను హరించును. రసపు మోతాదు 1-2 తులముల యెత్తు.

ఎఱ్ఱచిత్రమూలము :- చిత్రమూలము చూడుడు.

ఎఱ్ఱజొన్నలు :- Cholum red. జొన్నలు చూడుడు.

ఎఱ్ఱతుంమ్మకూర :-తుంమ్మకూర చూడుడు.

ఎఱ్ఱతెగడ :- తెల్ల తెగడ చూడుడు.

ఎఱ్ఱతోటకూర చెట్టు :- Amaranthus Tristis. Red variety. ఇది ఎఱ్ఱని ఆకుగలది. దీని కూర స్వాదుగా రుచిగా నుండును; వాతము, చలువ జేయును; అపథ్యమయినది.

ఎఱ్ఱనివస్త్రము:-Wearing red or crimson coloured cloth. దీనిని ధరించుట వలన కాకను, పైత్యమును వృద్ధిజేయును; వాతము, శ్లేష్మల నణచును; ీర్యమునకు వేడిని, పుష్టిని యిచ్చును. దేహకాక నిలుపును. వర్ష, శీతకాలముల యందు అనుకూలముగ నుండును. దేహసౌఖ్యము నిచ్చును.

ఎఱ్ఱ నేలములక్కాయ :- నేలములక చూడుడు.

ఎర్రపల్లేరు :-చిన్నపల్లేరు చూడుడు.

ఎర్రపెండలము :-పెండలము చూడుడు.

ఎర్రబచ్చలి :- బచ్చలి చూడుడు.

ఎర్రబనాతుపచ్చడము :-Red woollen blanket.దీని ధారణ కాంతినిచ్చును, కఫవాతముల నణచును; జఠరాగ్ని వృద్ధిబొందించును; చలిని బోగొట్టును.

ఎర్రరాజనాలను ధాన్యము :-A sort of paddy.దీని యన్నము చమురు గలిగి రుచిగానుండును. వెక్కిలి వీర్యవృద్ధి, చలువ జేయును; తేలికగ నుండును, త్రిదోషహరమైనది; పాండువు, మేహము, తాపము, విదాహము, మేధోరోగము, విషము దీని నణచును; మూత్రము గావించును, బుద్ధికి బలమిచ్చును. అన్ని ధన్యములలో శ్రేష్ఠమైనది. పథ్యమైనది, మరియు ధాన్యములు చూడుడు.

ఎర్రలొద్దుగ :- లొద్దుగ చూడుడు.

ఎర్రసురుగుడు :- సురుగుడు చూడుడు.

ఎర్రవడచెట్టు :-A medicinalplant. దీని వేరు, అకురసము, కషాయము లేక చూర్ణము జ్వరము, శ్వాస, కాస, ఊపిరిగొట్టునొప్పి, అరుచి, ఉబ్బు, పాండువు, విషము, శోష, సర్పవిషము, ఎలుక విషము, వమనము దీనిని హరించును.

రసము మోతాదు 2-3 తులముల యెత్తు. కషాయపు మోతాదు 2 మొదలు 5 తులముల యెత్తు. చూర్ణపు మోతాదు 2 మొదలు 4 చిన్నముల యెత్తువరకు.

ఎర్రావుపాలు :-Milk of brown cow.ఆవుపాలు చూడుడు.

ఎలుక చెవి కూర :-Salvinia Cucullata. సం. ద్రవంతీ, మూషి, కాపర్ణి. హిం. మూసాకానీ. దీని సమూలము యొక్క రసము, లేక సమూలమును నూరిన ముద్ద చేదుగ, వగరుగ నుండును, చలువ జేయును;

పైత్యము, పాండువు, క్రిమి, భగంధరము, రసదోషము, శ్వాస, కాస, కఫము, ఎలుక విషము, బహుమూత్రము, ఉదరము, వాతము, దీనిని హరించును. కడుపుబ్బు, శూల, జ్వరము, సుఖవ్యాధి, ప్రమేహము, సెగరోగము దీనిని బోగొట్టును.

రసపు మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు. నూరినముద్ద మోతాదు 1/2 మొదలు 1 తు॥ మెత్తువరకు. దీని ఆకుకూర పై వ్యాధులకు పథ్యముగ నుండును.

ఎలుక మాంసము :-**Rat-flesh of.**మల◌సర్జన, ◌ీర్యపుష్టి, బలము జేయును; గుదరోగము కఫ పైత్యములను హరించును; పథ్యమయినది.

ఎలుకబంటి మాంసము :- **Bear-flesh of.**◌ీర్యపుష్టి జేయును. రుచిబుట్టించును; దేహ పుష్టి, బలమును యిచ్చును, నేత్రరోగము, ఉబ్బు, మలమూత్రబద్ధము, గ్రహణి ◌ీనిని బోగొట్టును.

దీని శిశ్నమును యెండించి కొన్ని ◌ీర్యస్థంబన ◌ీర్యవృద్ధికి వుపయోగపడు లేహ్యములు మొదలగు వానిలో కలిపి వాడుదురు. గొప్ప ◌ీర్యస్థంబన ◌ీర్యవృద్ధులను చేయు గొప్ప వస్తువు.

ఏ

ఏ

ఏకభుక్తము:- Taking meals once a day.అనగా రోజునకు ఒక్కేసారి భోజనము చేయుట, ఈ పద్ధతి శరీరం కష్టపడు వారికి వుపయోగపడదు. గాని జ్ఞానాభివృద్ధి, భగవత్ భక్తి, వైరాగ్య దృష్టిలో నుండువారికి ఒక్కలి అనుకూలించును. మంచి ఆరోగ్యము, బుద్ధిబలములు గలుగజేయును, ఆయురారోగ్యములను వృద్ధిపరచును.

ఏగీశ చెట్టు:-వేంగిస చెట్టు చూడుడు.

ఏటినీళ్ళు, యీకాలువనీళ్ళు :-Water of a river-let or canal.చలువ జేయును; అగ్నిదీప్తిని, జీర్ణశక్తిని యిచ్చును. మేహము, కుష్టు, దాహము, తాపము, జ్వరము, కాస, దురద, నేత్రరోగములు ంని నణచును.

ఏటి చేపలు :- River fish.క్రొంవ్వ, రుచిగా యుండును; వాతము, శ్లేష్మము, రక్త పైత్యము నణచును. ఒక్కలి ంర్యవృద్ధి, బలము, కాంతి నిచ్చును; కండ్లకు మంచిది, పథ్యమైనది.

ఏట్రింత మాంసము :-King crow flesh of.చమురు గలిగియుండును; వాతము జేయును; కఫమును హెచ్చించును. దీనికి ంరుగుళ్ళు 1 సిరకా, 2 ఆవాల చూర్ణము, 3 పులుసు.

ఏడాకుల పొన్న :- Aistonia scholaris-Echites. S.Eng. Detabark.సం. సప్తవర్ణ, సప్తచ్ఛద, ంశాలత్వక్, హిం., దత్యూని, సతవన్. ఇది పెద్దవృక్షము, బూరుగాకులనుపోలి ఏడేసి ఆకులు కలిసి యుండును. చెట్టును గీసినను ఆకు తుంపినను ంస్తారము పాలు గారును;

దీని పువ్వులు తెల్లగా చిన్నంగా గుత్తులు గుత్తులుగా కొద్ది సువాసన గలిగి యుండును. దీని పాలు ంరేచనము జేయును. దీని చెక్క ఆకురసము, కషాయము లేక చూర్ణము వగరుగ చేదుగా నుండును;

ఉష్ణంర్యముగలం. ంరేచనము జేయును. శరీర మందుగల మలములను కరిగించి వెడలించును. అగ్నిదీప్తినిచ్చును, కాస, శ్వాస, శ్లేష్మము, గుల్మము, క్రిములు, వ్రణములు, కుష్టు, రక్తదోషమును, త్రిదోషములను హరించును. వాత మేహవాత నొప్పులు అండవృద్ధి, శూల, వాతరక్తము, జ్వరము, చలిజ్వరము, జీర్ణజ్వరము, గ్రహణి, అతిసారము, చెముడు ంనిని హరించును.

రసపు మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు, చూర్ణపు మోతాదు బేడెత్తు మొదలు పావలా యెత్తువరకు, కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు. దీని వేరు, ప్రత్తిగింజలనూనెలో కాచిపోసిన చెముడు హరించును.

ఏదుపంది:- Porcupine-flesh of. దీని మాంసము కాకజేయును; జ్వరము, ఆమరోగమును, శ్వాస కాసలను హరించును. దీని పొట్టలో పొట్టు ెక్కిలి వేడిజేయును; వాతమును, సూతికా వాతమును, అజీర్ణమును జయించును.

ఏనుగు కాలాకుచెట్టు :-A medicinal plant. దీని సమూలము యొక్క కషాయము. మూత్రబద్ధము, మూత్రకృచ్ఛ్రము ంనిని నివారించును. మోతాదు 4-5 తులముల యెత్తు. దీని ఆకు నూరి వేసిన గాయములు మానును.

ఏనుగు చల్ల :- Butter milk of an elephant.పుల్లగా, స్వాదుగా నుండును; కఫవాతములను, రక్త పైత్యమును జయించును.

ఏనుగు చెం చేమ చెట్టు:- Arum Macrorhizon. సం. హస్తికర్ణి. దీనిని బలురక్కసి చెట్టందురు. అరవములో వెర్రుంగు అనిపేరు. దీని ఆకులు ఏనుగు చెవులవలె పెద్దంగ దళసరిగ చేమాకుల వలె నుండును. యిది తెలుపు, నలుపు రెండుజాతులు, దీని దుంపను నూనెలోవేసి కాచి ఆ నూనెను తలకు రుద్దిన వరుస జ్వరములు నివృత్తించును.

దీని దుంపలు పొడవుగ నుండును. బీదలు కరువులలో ంనిని తిందురు. దీని ఆకును ఆముదము పూసి వెచ్చజేసి ప్రసవస్త్రీల పొత్తికడుపున కట్టిన మైలరక్తము వెడలును. ఆ కట్టు రెండుగంటల కంటె అధిక కాల ముంచకూడదు. దీని దుంపను మెత్తగానూరి వుడికించి గెడ్డలకు కట్టిన హరించును, లేక పగులగొట్టును.

ఏనుగుతుమ్మ:- తుమ్మకూర చూడుడు.

ఏనుగు నెక్కడము:- Elephant riding. వేడిజేయును, బలము పుష్టి, దేహదార్ఢ్యము, ఆయువు, జఠరదీప్తి ంనినిచ్చును; మేధోరోగమును, కఫమును అణచును; దేహమునకు నొప్పులు జేయును.

ఏనుగు నెయ్యి :-Elephant ghee. చేదుగ, వగరుగ, లఘువుగ నుండును, దేహమునకు పుష్టిని యిచ్చును. వాత పైత్యముల నణచును; శ్లేష్మము జేయును; ఁషమును గొట్టును. కుష్టు, క్రిఁని హరించును, మలమూత్రబద్ధము జేయును.

ఏనుగు చర్మము :-Elephant skin.దీనిపొగ వేయుచుండిన మూలవ్యాధి బాధ శఁంపజేయును. దీనిని కాల్చి మసిజేసి నువ్వుల నూనెలో గలిపి లేపనము చేసిన శ్వేత, కుష్టు నివారణమగును.

ఏనుగు దంతము :- Elephant bone.దీని పొట్టను మసిచేసి దానితో సమానము రసాజనము కలిపి నూరి నీళ్ళలో కలిపి రాయుచుండిన ఇంద్రులుప్తము పోవును. వెంట్రుకలు వచ్చును.

ఏనుగుపల్లేరు :- పెద్దపల్లేరు చూడుడు.

ఏనుగు పాలు:- Elephant milk.వెగటుగ, ఉప్పగా, గురుత్వముగా నుండును; ీర్యపుష్టిని ఇచ్చును, మేహవాతమును, కఫమును అణుచును; కండ్లకు చలువ జేయును; కాళ్ళకు చేతులకు వ్యాపించెడు వాతమును హరించును.

ఏనుగు పెరుగు :- Elephant curd.వగరుగ నుండును; పుష్టినిచ్చును; వాతపిత్తలను హరించును; శ్లేష్మము బెంచును; గురుత్వముగ నుండును.

ఏనుగు పెసలు :-లంకలు చూడుడు.

ఏనుగుబీర :-A medicinal plant. దీని వేరు రసము, ఆకులరసము జిగటగ నుండును; కడుపుబ్బరము, వాతము ీనిని హరించును; ీర్యవృద్ధి జేయును; వ్రణములనార్చును, మోతాదు 2-3 తులముల యెత్తు.

ఏనుగు మాంసము :- Elephant flesh of.ీర్యమునకు వేడిని, దేహమునకు స్థిరత్వమును యిచ్చును; గురుత్వము జేయును. దీనికి ిరుగుళ్ళు 1 సిరకా, 2 అవాల చూర్ణము 3 సూక్తము; దీనిని ఆవనూనెలోవేసి కాచి ఆ నూనె మర్దన జేసిన యేనుగు కాలిరోగము మానును.

ఏనుగు మూత్రము:-Urine of elephant.చేదుగ, ఉప్పగానుండును. ిరేచనము జేయును. బలమును ఇచ్చును. కుష్టు, ఉబ్బు, వాతపు పట్లు ీనిని హరించును. ఏనుగుమూత్ర క్షారము మండల కుష్టు హరించును.

ఏనుగులద్దె :-Elephant dung.దీనిని పాదములయందు నలపు కొనిన ముండ్లును అనికాయలును హరించును. అరికాళ్ళకు కట్టిన కాళ్ళ తిమ్మెరలు మంటలు హరించును.

ఏనుగు వెన్న :- Elephant butter.చేదుగ, వగరుగ, గురుత్వముగ నుండును. ీర్యవృద్ధిని, బలమును ఇచ్చును. శీత పైత్యమును, వాతమును గొట్టును, శ్లేష్మము జేయును.

ఏపిచెట్టు:- Shorea Robusta-Eng.the Sal-tree.సం. సాల, సర్జ, అశ్వకర్ణిక, హిం. సాల్, సాలవ. ఇది పెద్దవృక్షము. దీని చెక్కఆకురసము లేక కషాయము వగరుగ నుండును; ఆమ పైత్యము, మేహము, ప్రదరమనెడు యోనిరోగము, కుష్టు, దురద, క్రిుు, శ్లేష్మము, వాతము, రక్త పైత్యము ీనిని జయించును.

రసపు మోతాదు 2-3 తులముల యెత్తు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు వరకు యీ చెక్క కషాయము కాచి, వడియపోసి మరల దగ్గరగా చిక్కపడు వరకు కాచిన కంిరిలాగునయగును. దీనిని కంిరికి బదులుగా వాడుదురు. కంిరి యొక్క గుణము దీనియందు గలదు. వగరుగా నుండును, యీ చెట్లకు నాట్లువేసిన జిగురువచ్చును. దానిని సర్జరసమందురు, సర్జరసము చూడుడు.

ఏపిజిగురు అనగా సర్జ రసము :- సర్జ రసము చూడుడు.

ఏపిపండ్లు :-Fruits of do.తియ్యగా నుండును; శీతవీర్యము, గలది, దప్పి, తాపము, పైత్యము, రక్తదోషము, శూల, క్షతక్షయము వీనిని హరించును; మలబద్ధము జేయును.

ఏపిలుపండు :- అమృత ఫలము చూడుడు.

ఏరుపిపిని చెట్టు:- A medicinal tree.యిది సముద్రపు ప్రాంతముల యందు దొరకును. దీని ఆకు నూరిపోసిన పశువుల వాతరోగములు నయమగును.

ఏలకుల అరఖు :-Tincture of Cardamoms. చలవ, మేహశాంతి, పైత్యశాంతి జేయును; మనోల్లాసము నిచ్చును; మేహపైత్యము, మేహశూల, అజీర్ణము, అరుచి, వమనము, రక్త పైత్యము వీనిని హరించును. జీర్ణము జేయును. ఆకలి బుట్టించును. మోతాదు 30 మొదలు 60 చుక్కలవరకు.

ఏలకులు పెద్దవి, చిన్నవి :-Alpina Cardmomum & Elettraria. C.Eng. cardamoms large and small.సం. ఏలా, హిమా, గాంధాలీగర్భ. హిం., యిలాయిచి. కొద్ది తీపి, కారము, చిరిచేదు, సువాసన గలిగియుండును; మేహశాంతి జేయును;

అరుచి, చర్ది, పైత్యము వలన బుట్టెడు ఎక్కిళ్ళు, మేహము, పైత్యము, వ్రణము, పొత్తికడుపున బుట్టెడు రోగములు, దాహము, ముఖరోగము, శిరోరోగము, శూల, రక్తాతిసారము, మూత్రకృచ్ఛ్రము, ప్రమేహము, ప్రదరమనెడు యోనిరోగము (కుసుమ) జ్వరము, కాక, కఫము, దురద, శ్వాస, కాస, మూలవ్యాధి, నేత్రరోగములు వీనిని హరించును; బలము, వీర్యవృద్ధి జేయును;

చామ కూర :- Curry of the leaves of Colocasia Antiquorum. చామ ఆకుకాడలకూర మూలవ్యాధి, మూత్రకృచ్ఛ్రము, అగ్నిమాంద్యము ◌ని నణచును. మూత్రపురీషబద్ధమును ◌ప్పును. గురుత్వముగ నుండును; కఫ వాతముల జేయును. దీనికి ◌రుగుళ్ళు 1 పులుసు, 2 చంద్రచెక్క చూర్ణము, 3 పులుసుతో వండడము. నల్లచామకూర గూడ యించు◌ంచు యివేగుణములు.

చామ చెట్టు:- Colocasia Antiquorum. Arum Colocasia. Eng Coces. సం. కచు, ◌తండ, హిం. కచు. దీని ఆకు, కాడలు రక్త స్రావమును, రక్తనాడులనుండి పారెడు రక్తప్రవాహమును కట్టును. దీని కాడలు నూరివేసి కట్టిన గాయములు అతిత్వరగా మానును.

కాడలరసము చె◌లో బోసిన చె◌ నొప్పి మానును. రసి, చీము కారుట కట్టును. నల్ల చామకాడల రసములో ఉప్పు గలిపి పూసిన బోలునరములు లేక గవదల వాపు పుండు (Inflamed glands), అడ్డగర్రలు హరించును. నల్లచామదుంప రసము పూసిన వెండ్రుకలు రాలిపోవడము మానును.

లోపలికిచ్చిన ◌రేచనము జేయును. మూలవ్యాధి, కార్జములోని ద్వారముగ నుండెడు రక్తనాడి గట్టిపడిపోవడము (Conjestion of portal system) కుదురును.

పైన పూసిన కందిరీగలు మొదలగు పురుగులకాటు ◌షము హరించును అప్పుడు తగిలిన గాయములు, నరుకులు ◌ినికి ఈ దుంప రసము వేసినను లేక దుంప నూరి వేసినను ఒక గంటలో తమంతట తామె కలుసుకొని త్వరగా మానును.

చామదుంపలు:- Curry of roots of do. ◌ిని కూర చలవ జేయును. రుచిబుట్టించును; ◌ిర్యపుష్టి నిచ్చును; రక్తమును వృద్ధిజేయును; గురదాలకు (kidneys) అనగా మూత్రము పుట్టెడు అవయవములకు బల◌ిచ్చును; ◌రేచనబద్ధము, అజీర్ణము జేయును;

క్రి◌ిరోగము, వాతము, కఫము ◌ినిని బుట్టించును. దీనికి ◌రుగుళ్ళు నీళ్ళతో బాగుగ కడగడము, పులుసు పెట్టడము. నల్ల చామ దుంపలకు యివే గుణములు.

చామరము:- A fly brush or chowri. దీనిని ◌ింజామరమనియు నందురు. దీని గాలి శ్రమ, చెమట, భ్రమ ◌ినిని హరించును. సంతోషము నిచ్చును.

చాములు నల్లటి◌ి:- Panicum Frumentaceum. సం. శ్యామాక హిం. సమా, సావా. దీని అన్నము శ్లేష్మమును హరించును. గురుత్వముగ నుండును; రక్త పైత్యము, వాతము, సంగ్రహణి ◌ిని నణచును;

◌ిక్కిలి ఉష్ణము జేసి దేహమును శోషింప జేయును; దీనికి ◌రుగుడు మందము అనగా సేలపిండి, నెయ్యి, బెల్లము, దానిమ్మపండ్ల రసము, ఇ◌ి చేర్చి పుచ్చుకొనవలెను.

చామరొట్టె:- Bread of do. సమధాతువు జేయును, రుచిగ నుండును; దేహ పుష్టి, బలము జేయును. యెక్కువగ తినిన కడుపులో నొప్పి, గ్రహణిని బుట్టించును. దీనికి ◌రుగుడు సికింజిబీను.

చారు:- చింతపండు పాతది చూడుడు.

చాల్ మొగరాయిలు :- నీరుడు◌ిత్తులు చూడుడు.

చించలము:- Turks cap. అనగా కోడిజుట్టు చెట్టు. ఇది ఎర్రతోట కూర చెట్టువలె నుండును; దీని ◌ిత్తులు లేక వేరు చూర్ణము, లేక కషాయము లోపలికిచ్చిన జఠరాగ్నిని, ◌ిర్యమును వృద్ధిజేయును; దగ్గును, గ్రంధివాతమును, ఉబ్బురోగమును హ్రించును.

దీని ఆకు నూరి యుడికించి కట్టిన వ్రణముల శోధించి మాన్పును. దీని ఆకుకూర త్రుచు పుచ్చుకొనిన గ్రహణి మొదలగు దోషములను పుట్టించును. దీనికి ◌రుగుళ్ళు 1
పులుసు, 2 చంద్ర చెక్క పొడి, చూర్ణపు మోతాదు పూటకు 2-3 చిన్నములయెత్తు. కషాయపు మోతాదు పూటకు 3-4 తులముల యెత్తు.

చింతకాయ:- Green tamarind fruit.పుల్లగ రుచిగా నుండును. ◌రేచనము జేయును; వాతమును గొట్టును; రక్త పైత్యమును, ఆమ పైత్యమును, నీరసమును, ఉష్ణమును జేయును; జఠరదీప్తి

నిచ్చును; రక్తమును ిరుచును; పైత్యము జేయును; చక్కగా ఉడికిన కఫవాతములను జయించును. దీనికి ిరుగుళ్ళు 1 ఉప్పు, 2 అల్లము, 3 ిరియాలు, 4 పసుపు.

చింతగింజలు:- Tamarind seeds. ఇి వగరుగ నుండును. కఫము, క్రిిరోగము, గ్రహణి, ఇంద్రియ నష్టము, రక్త ిరేచనములను కట్టును; బలము జేయును. స్త్రీల అిత రక్త స్రవమును కట్టును;

ఇంద్రియమును గట్టిపడ జేయును. దీనిని నీళ్ళతో గంధము తీసిగాని, లేహ్యముగా చేసిగని ఇయ్యవచ్చును. గంధపు మోతాదు పూతకు 2 వరహాల యెత్తు చొప్పున, దినమునకు రెండుపూటల నియ్యనగును.

చింతచిగురు:- Tender leaves or shoots of tamarind tree. పుల్లగా, రుచిగ నుండును; మేహశాంతి జేయును. పొత్తికడుపును శుభ్రపరచును, వాతము, మొలకలుగల మూలవ్యాధి, గుల్మము, క్రిి, దురద, కఫము ిని నణచును, వ్రణములను మాన్పును. ిర్యమునకు వేడి బుట్టించును.

నీరసమును బోగొట్టును. రుచి బుట్టించును. మేధస్సును పెంచును. పథ్యమైనది. కొద్దిగ శ్లేష్మము, పైత్యము చేయును. దీనికి ిరుగుళ్ళు 1 అల్లము, 2 ిరియాలు, 3 ఉప్పు.

చింతచెట్టు:- Tamarindus Indica. Eng. The Tamarind tree. సం. తిన్త్రిణీ, వృక్షామ్ల, ఫలామ్లక, హిం. అంిల్ల. దీని ఆకు రసము గాని, ఈనెలు, బెరుడు చెక్క ిని కషాయము గాని వాడుదురు. చర్దిని అణచును; దుష్టరక్తమును ిరుచును; పైత్యమును గొట్టును; రుచి బుట్టించును;

ిక్కిలి అగ్నిదీప్తినిచ్చును; ఉష్ణము జేయును; కఫమును, వాతమును, క్రిిని, హృద్రోగమును, గుల్మమును, శ్లేష్మ వాతమును పోగొట్టును. దీని బెరుడు ముళ్ళు అనగా గ్రంధులు ిని కషాయము ిక్కిలి ఉష్ణము జేయును; కఫ వాతమును గొట్టును.

మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు. చింతాకును బియ్యపుకడుగు లేక కలిలో వేసి కాచి వేడిగానున్నప్పుడు ఆయాకును గుడ్డలో వేసి దానితో కాపడము (formentation) పెట్టిన కవుకు దెబ్బ, గాయము, ిని నొప్పి, పోటు నిమ్మళించును.

చింతబెరడు భస్మము ఉబ్బును, శూలను హరించును. మోతాదు చిన్నమెత్తు మొదలు 2 చిన్నముల యెత్తువరకు వెన్నలో పొదిగిగాని, తేనెలో గలిపిగాని యియ్యనగును. చింతకట్టెలయొక్క లేక చింతబెరడు యొక్క నిప్పులతో ఆముదపు పలుకులు (గింజలలోని పప్పు) సమముగ గలిపి మెత్తగనూరి బిళ్ళవలెచేసి గడ్డలకు గాని, రాచపండ్లకుగాని, వ్రణములకుగాని నాభిలో లేచెడి ిద్రధి వ్రణములకుగాని పైనజేసి దినమునకు రెండు సార్లు కట్టుగట్టుచుండిన అి హరించును.

లేదా వానిని పగుల చేయును; శుభ్రపరచును; మాన్పును. దీని ఆకులరసము లోపలికిచ్చిన కాిలరోగమును పోగొట్టును; కార్జమును బాగుచేయును. మోతాదు పైన వ్రాసిన ప్రకారము.

చింత చెట్టునీడ:- shade of do. చల్లగ నుండును; వతమును హరించును. జఠరదీప్తి నిచ్చును. వాతరోగులకు, ఉబ్బురోగులకు అనుకూలముగ నుండును.

చింతపండు (క్రొత్తది):- **Tamarind new.** తియ్యగ, పుల్లగ, రుచిగా నుండును; ిరేచనము జేయును; వాతము నణచును; శ్లేష్మమును పెంచును. రోగులకు అపథ్య మైనది.

చింతపండు (ప్రాతది):-**Tamarind old.** ఇది చలువ జేయును. రోగులు సంవత్సరమునాటి చింతపండు పుచ్చుకొనదగి యుండును. వాత పైత్య శ్లేష్మ రోగములను శాంతింప జేయును. అభిఘాత జ్వరము అనగా బడలిక వలన గలిగిన జ్వరము నణచును. ీర్యపుష్టి జేయును. సమస్త రోగములను శ◌ంప జేయును. పథ్య మైనది, హృదయమునకు బలము జేయును.

మేహశాంతి జేయును; ిరేచనకారి; జబ్బుపడిన లేక నీరసపడిన వారి పొట్టకు సత్తువ జేయును. ికారము నణచును; పైత్యవమనమును కట్టును; చింతపండు పులుసులో కాటుక గింజల చూర్ణము పావలాయెత్తు మొదలు అర్ధ రూపాయి యెత్తువరకు కలిపి పుచ్చుకొనిన సుఖిరేచనములు గాించును. చిక్కని పులుసు కొద్దికొద్దిగా నాకుచుండిన
గొంతుకపుండు రోగమును మాన్పును.

మోతాదు అరఔన్సు మొదలు 1 ఔన్సు వరకు. రక్తము యొక్క ిస్తారమును, తాపమును హరించును, వేడిచేత గలిగిన మతిచాంఛల్యమునణచును; దాహము నణచును; ఉష్ణము చేత పుట్టిన గజ్జిని పైత్యజీర్ణమును పోగొట్టును. ఇందుకు చింతపండు నీళ్ళలో నాన వేసి బాగుగా నానిన వెనుక పిసుకకుండ త్రిప్పి దానిలో తుక్కుతీసి వేసి వడియ గట్టి పుచ్చుకొనవలెను.

మోతాదు 3 మొదలు 5 తులముల యెత్తువరకు, రక్తమును శుభ్రపరచును; దీనిని అ◌తముగ పుచ్చుకొనకూడదు; దగ్గును, సుద్ధను పుట్టించును; నల్లదబ్బ (**Spleen**)కు, గుండెలకు నష్టము జేయును; అజీర్ణ రోగులకు, ప్లీహరోగులకు, నష్టము జేయును దీనికి ిరుగుళ్ళు 1 బాదము జిగురు, 2 గసగసాలు, 3 పటికి బెల్లం, 4 పంచదార, 5 తేనె.

దీనిలో అనేక సంబారములు చేర్చినన్నీ అనేక కాయకూరలు చేర్చి పులుసు క్రిందను, ప్రత్యేకముగ పలచని చారు క్రిందను అనేక ిధములగ తయారుచేసి ప్రతిదినము ఆహారముతో పుచ్చుకొనుట ఆచారమైయున్నది. ఇది ◌క్కిలి వుపయోగకరమైనట్టి ఆహార పదార్థము.

చింతపండు పానకము :- **Sherbeth made of Tamarind juice, & c.** చింత పండు పులుసు, దానిమ్మపండ్ల రసము, శర్కర పానకములో కలిపి అందులో శొంఠి, పిప్పలి, ◌రియాల పొడి కలిపి, క్రొత్త కుండలో ఉంచి వడపోసి కొద్దిగా పచ్చకర్పూరము లేక హారతి కర్పూరము కలిపి పుచ్చుకొనిన వాత శ్లేష్మములను గొట్టును; ీర్యపుష్టి నిచ్చును; జఠరాగ్నిని వృద్ధిబొందించును; బలము జేయును, వెంటనే దాహము నణచును.

చింత పువ్వు :- **Tamarind flowers.** పుల్లగా, వగరు, తేలికగ నుండును. కాంతి నిచ్చును. వాతమును గొట్టును. రుచి బుట్టించును. శ్లేష్మమును, రక్తాతిసారము, పైత్యము నణచును. అగ్నిదీప్తినిచ్చును. దీనితో చేసిన లేహ్యము కార్జము (**Liver**)లో పుట్టు కురుపులు, దుష్టద్రవకూట◌ని కరిగించును.

పైన జెప్పిన అన్ని రోగములకు దీని చూర్ణములో సమముగ పటికిపంచదార చూర్ణము గలిపి పుచ్చుకొనవచ్చును. పువ్వు చూర్ణపు మోతాదు 3 మొదలు 10 చిన్నముల యెత్తువరకు.

చింతపొట్టు:- Dried tender leaves of tamarind tree. ఇది చింత చెట్టు యొక్క ముదురు చిగురును ఎండబెట్టిన వరుగు. ంగుల పథ్యకారిగ నుండును; దీని చారు పైత్యంకారమును అణచును. సాధారణముగా అన్నిరోగములకు పథ్యముగ నుండును, శ్రమ, భ్రమ, దప్పి, బడలిక ంనిని హరించును; హృదయమునకు మేలు జేయును.

చింత:- Sorrow or melancholia. అనగా ంచారము; శ్లేష్మమును వృద్ధిజేయును; సమస్తేంద్రియములను, ధాతువులను, రక్తమాంసములను క్షీణింప జేయును; బుద్ధిబలమును తగ్గించును; రుద్ర వాతము, పక్షవాతము, క్షయ మొదలగు దారుణరోగములను గలుగ జేయును. వేగముగనాయుక్షీణము జేయును.

చిక్కుడు కాయకూర :- Curry of the beans called Dolichos Lablab.చలవ జేసి నీరుబెట్టును; రుచిగ నుండును; ఆదువాంద్రకు పాలు గలిగించును. మూత్రము గాంచును; సుద్ధను బుట్టించును; గుండెలకు, తెల్ల దబ్బ (Lungs)ను శుభ్రపరచును;

సత్తువ జేయును; పుంసత్వమును హెచ్చించును; ంరేచన బద్ధము, గురుత్వము, అజీర్ణము, కడుపు నొప్పి దెచ్చును; ందాహమును పుట్టించును. శ్లేష్మమును బెంచును. పైత్యమును హెచ్చించును దీనికి ంరుగుళ్ళు చిక్కుడుగింజలు చూడుడు.

చిక్కుడుగింజలు: -Seeds of do. కమ్మగ, రుచిగ నుండును. నేత్ర రోగము, క్షయ, ందాహము, కడుపుబ్బు, అపానవాయువును ంనిని బుట్టించును. పైత్యము జేయును. దీనికి ంరుగుళ్ళు 1 తెల్లయుత్తరేణి క్షారము, 2 ఓమము, 3 శొంఠి, కరక్కాయపిందెలు, ఉప్పు ఈమూటి చూర్ణము, 4 నీళ్ళతో వండి పారపంచడము, 5 పుదీనా, లవంగములు మొదలగు మసాలావస్తువులు వేసి వండడము.

చిట్టాముదపు చెట్టు:- Ricinus Communis-smaller variety of castor oil plant.సం. ఏరండ, గంధర్వహస్త, హిం. చోటా ఏరండ్. దీని వేరు కషాయము వాతమును, శ్లేష్మమును, హృద్రోగమును పోగొట్టును. దీని వేరు, ఎండు ంరపకాయలు, పొగాకు వేసి నూరిన ముద్ద నిమ్మకాయంత తినిపించిన గుల్మమునకు వచ్చు కడుపు నొప్పి హరించును.

దీని ఆకులకు ఆముదము చరిం వెచ్చజేసి ప్రసవ స్త్రీల చన్నులు పైనివేసి 12, లేక 24 గంటల సేపు ఉంచిన తప్పక పాలు చేపువచ్చును. ఆయాకులను పొత్తికడుపున వేసియుంచిన బుతురక్తమును జారీచేయును. దీని ఆకులను 3-4 మాడపట్టున ఉంచి అందుపైన తలరుమాలుగాని టోపిగాని యుంచుకొనిన శిరోవాతము, తల నొప్పి అణగును; మెదడులోని వేడి నణచును.

చిట్టాముదము:- Oil of the seed of do. దీనిని లోపలికి పుచ్చుకొనిన వాతములను హరించును. దేహ పుష్టినిచ్చును. పంచగుల్మలను, రసదోషమును, అన్నిశూలలను, శిరోవాతములను బోగొట్టును; ంరేచనము జేయును; దీనిని శిరస్సుకు మర్దన చేసుకొని శీకాయతో రుద్దుకొని స్నానము జేయుచుండిన మెదడు నందు వేడిని శంంపజేసి నేత్రరోగములు హరించును.

దీనికిని ఆముదము (పెద్దఆముదాల ఆముదము) యొక్క గుణములు గలిగి యుండును; దానికంటెనిది యెక్కువ పనిజేయును. ఆముదము చూడుడు. మోతాదు 1 మొదలు 4 తులముల యెత్తువరకు.

చిట్టీత పండ్లు :- Phoenix Farinifera. Eng. Fruit of wild date, smaller variety. సం. పరూషక, పండిన పండ్లు తియ్యగ రుచిగా నుండును. వత పైత్యములను గొట్టును.

చిట్టుడుకు నీళ్ళు:- తేటగంజి చూడుడు.

చిట్టెలుక మాంసము :- Flesh of a sort of rat. రుచిగా, లఘువుగా నుండును; ీర్యవృద్ధి చేయును. నేత్రములకు, వెంద్రుకలకు బలంిచ్చును. రక్తవాతమును శంంప జేయును. మలమూత్రములను ండిపించును. మూలవ్యాధి, కాస, శ్వాస ంనిని హరించును.

చిత్రమూలము:- Plumbago Zeylanicum, P. Rosea. P. Capensis Eng. Ceylon Leadwart. చిత్రక, దహన, వహ్నిమూల హిం. చిత్రక్, చీతా. ఇది తెలుపు, ఎరుపు, నలుపు రంగు పుష్పములు గల మూడుజాతులు. ఈమూతిలోను ఎరుపు పువ్వులు గలది శ్రేష్ఠము. ఎక్కువ పని జేయును. ఇం కారముగ నుండును. ంని వేరుయొక్క రసము, లేక కషాయము,

చూర్ణము జ్వరములు, సర్వ వాతములు. ద్వంద్వరోగములు, కడుపులోని బల్లలు. ఉదర రోగము, మూలవ్యాధి, గ్రహణి, కఫము, వాతపు నొప్పులు, పక్ష వాతము, ఉబ్బురోగము, క్రిం రోగము, దురద, వ్రణములు, కుష్టు, శ్వాస, శూల ంనిని హరించును; ంషమజ్వరము, అజీర్ణజ్వరము, అగ్నిమాంద్యము, పురాణ జ్వరము ంనిని బోగొట్టును; ఆకలి బుట్టించును; గర్భస్రావమును గలిగించును.

దీనిని ఇతర మందులతో నూరి లోపలి కియ్యనగును. గాని వట్టిదే లోపలికియ్యకూడదు; ఇచ్చిన కడుపులో పుండగును. దీని వేరు పైచెక్క బియ్యపు గంజితో నూరి క్రొత్తగా లేచిన గెడ్డలకు అడ్డగర్రలకు (Buboes) పైన పట్టువేసిన అం హరించును, వట్టిదినూ దేహమునందెక్కడ వేసినను పుండగును;

కొన్నితీరని వాతపు నొప్పులకు నొప్పిగల చోటను, పక్షవాతమునకు పడిపోయిన అవయవము యొక్క కీళ్ళుందను, కుదరని రక్తం రేచనజాడ్యములకు నాభిచుట్టును సుమారు చిటికెన వ్రేలి వెడల్పున నంటించిన ఆప్రదేశమున పుండై ఆవ్యాధులను నివృత్తించును. దీని వేరు చెక్క నూరి కొబ్బరి నూనెలో గాని, నువ్వుల నూనెలోగాని వేసి కాచి మర్దన చేసిన వాతపు నొప్పులు, పక్షవాతము, ధనుర్వాతము నివారణ మగును.

దీని ఆకు నూరి అడ్డగర్రింుదను, చీముపట్టిన గడ్డలంుదను పెట్టిన నం హరించును; వేరు నూరి పంటినొప్పిగల చోట పైన (topically)బెట్టిన బాధ నివృత్తించును. దీని లేతఆకులకూర కాక చేయును; అగ్నిదీప్తినిచ్చును; క్రింురోగమును, వాత శ్లేష్మరోగములను హరించును.

చిత్రవర్ణముగల పచ్చడము:- Woolen cloth (cloak) of different colours. కాంతిని, దేహోష్ణమును ఇచ్చును; పైత్యమును హెచ్చించును; హేమంత శిశిర ఋతువలయం లనుకూలముగ నుండును; వాతమును శ్లేష్మమును అణచును.

చినరణ భేరి :-భూతాంకుశపు చెట్టు చూడుడు.

చిన్నదూలగొండ:- Hedysarum Alhagi & Alhagi Maurorum. Eng. Cameli thorn.సం. దురాలభా, ధన్వయాస, యవాస, హిం. జవాసా. యిం రెండు జాతులు గలవు. మొదటిది చిన్న పొదవలె వేచి తామ్రవర్ణగల తీగెలుండును. ఆకులు పొడవుగా ంరపాకువలె నుండి చెట్టంతయూ నూగు గలిగియుండును. యీ నూగు శరీరమునకు తగిలిన ంస్తారము దురద గలుగును.

యిది ంస్తారముగ రేగటిభూములలో లేచుటవలన రేగటిదూలగొండ యందురు. రెండ పదికూడ పొదవలె లేచునుగాని చిన్నంయగు గుండ్రని యాకులు గలిగి చెట్టంతయు నూగుగలిగి యుండును. శరీరమునకు తగిలిన ంస్తారము దురద బెట్టును. యిది ంస్తారముగ గరువు భూములలో లేచును.

యితర భూములలోగూడ లేవవచ్చును. దీనిని దూలగో వలెయని, తీటకసింందయిన యందురు. యీ రెండు జాతులను సమానగుణము గలిగి యుండును. దీని వేరు రసము లేక కషాయము , తీపి, చేదు, వగరు రుచులు గలిగియుండును. శీతంర్యము గలది, చెమట బుట్టించును. రక్తమును శుభ్రపరచును. తత్వమును మంచికి మార్చును.

మేహము, సుఖవ్యాధులు గలవారి తత్వమును మార్చి బాగుచేయును, మూత్రమును జారీచేయును. పైత్యము, తాపము, దాహము, చర్ది, మేహజ్వరము, తీవ్రమైనజ్వరము, సన్నిపాతము, ంషమ జ్వరములను హరించును. అపస్మారమును బాగుచేయును. రక్త పైత్యమును కట్టును. ఋతురక్తమును జారీచేయును. ంర్యవృద్ధి నిచ్చును.

మేతవాత నొప్పులు, కీళ్ళనొప్పులు, ఆమవాతపు నొప్పులు (Gout) ంనిని పోగొట్టును. అగ్నిమాంద్యమును హరించును, రసపు మోతాదు 2-3 తులముల యెత్తు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల ఎత్తువరకు. దీనిని సమూలము సన్నముగతిరిగి నీడను ఎండించి పొగబుచ్చుకొనిన శ్వాస, కాసల శంంప జేయును.

దీని వేరు రసముగ గాని, కషాయము గాని రజస్సు అయిన దినము మొదలు 15 దినములవరకు ఉదయం సాయంకాలములయందు పుచ్చుకొనుచుండిన వంధ్యత్వదోషము పోయి సంతాన యోగ్యత కలుగును, నష్టసంతానముగల స్త్రీలకు యిది అమృతతుల్యముగ పనిజేయును.

చిన్నపల్లేరు:- Tribulus Terrestris, Eng, Small Caltrops. సం.గోక్షుర, ఇక్షుగంధా. హిం. గోఖురు, గోఖ్రూ. ఇది నేలపల్లికవలె ప్రాకెడు సన్ననియాకులగల తీగ, పసుపుపచ్చని పువ్వులు పూచి చెట్టంతటను ముండ్లుగల కాయలు కాయును. దీని సమూల కషాయము గాని, కాయల కషాయము గాని, చూర్ణము గాని చలవ జేయును. మూత్రమును జారీచేయును.

ంర్యవృద్ధి, బలము నిచ్చును. ఇంద్రియనష్టము, మూత్రము వెంటపోవు ఇంద్రియమును, గురదాలలోని రోగమును పోగొట్టును. ఋతుశూల, మూత్రకృఛ్రము, ఉబ్బురోగము, సర్వ మేహములు హరించును. ఇంద్రియమును ఘట్టి పడజేయును. పుంసత్వమును హెచ్చించును. దీని కాడల కషాయము ఇచ్చిన సెగరోగము హరించును. దీని సమూల రసము పుచ్చుకొనిన నపుంసకత్వము నివారణమగును.

కషాయపు మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు వరకు. రసపు మోతాదు 2 మొదలు 4 తులముల యెత్తువరకు చూర్ణపు మోతాదు 2 మొదలు అణాలయెత్తువరకు ఇందులోని యెరుపుజాతికూడ యివే గుణములు.

చిన్నముత్తువ పులగము :- Acalypha Betulina. ఇది పాలచెట్టువంటి యొక చెట్టు, అడవులలో వుండును. దీని యాకులు కోలగ సువాసనగ నుండును. ీని తేలిక కషాయము, అగ్నిమాంద్యము (dyspepsia)ను పోగొట్టును.

మరిడిజాఢ్యము (Cholera)తగిలిన వారికి యిచ్చిన వారి పొట్టకు బలము జేయును. శరీరతత్వమును మంచికి మార్చును. దుష్టపదార్థకూటంుని (గుల్మము) కరిగించి ండగొట్టును. దీని తేలిక కషాయము మోతాదు 3 మొదలు 5 తులములయెత్తు.

చిన్ని పువ్వు తేనె:- Honey & sugar of the flowers of do. ఇది చిన్ని చెట్ల పువ్వులలో నుండి తీయబడినది మేహశాంతి జేయును అరుచిని, చర్దిరోగమును అణచును; మధుమేహమును పోగొట్టును.

ఈ తేనెపట్టులలో నుండు శర్కర మధురముగ నుండును. పై గుణములేకాక జ్వరము, ఉన్మాదము, వాతము, గ్రహణి ీనిని పోగొట్టును రక్త పైత్యమును శంుంప జేయును. ీర్యవృద్ధి, బలము గలిగించును.

చిప్పగడ్డి:- A kind of grass.కారముగ, చేదుగ వుండును. శ్లేష్మము, వాతము, క్రిు, హృద్రోగము, జంతు వాతము ీనిని హరించును. రసము యొక్క మోతాదు 2 తులములు.

చిప్పల మాంసము :- Flesh of cockie shells. అనగా ఆలచిప్పలు గుల్లచిప్పలు ీని మాంసము. ీని లోని మాంసము మూత్రపురీషములను గాంంచును. పైత్యమును గొట్టును. కండ్లకు చలవ జేయును. ీర్యపుష్టి, వేడిజేయును.

చిప్పసున్నము:- Lime of do. జఠరాగ్ని వృద్ధిజేయును. గుల్మము శూల, క్రిు, అరుచి, కఫము, వాతము ీనిని హరించును.

చింుడిన అన్నము :- Over boiled rice. అనారోగ్యమైనది, గురుత్వముగ నుండి అగ్నిమాంద్యము చేయును. అపథ్యమైనది. దీనికి ంరుగుళ్ళు అన్నము చూడుడు.

చింుమిలి:- Sweet meat made of gingily seed dhall and jaggery. బెల్లము, నువ్వుపప్పు వేసి త్రొక్కి చేసినది రుచిగ నుండును. బలమును, ీర్యవృద్ధిని యిచ్చును. అగ్నిమాంద్యము, కఫము జేయును. దీనికి ంరుగుడు మంచినీళ్ళు.

చిరకా:- Vinegar. కల్లుపులుసు చూడుడు.

చిరగడదుంపలు (ఎరుపు◌, తెలుపు◌):- Dioscorea Purpurea.సం. రక్తపిండాలు, రక్తాలు, హిం. పిండాల్. ◌నిని మాదేఫలపు దుంపలనియు; గెనుసుగడ్డలనియు నందురు. ఇ◌ కోలగ గుం(డముగా నుండును. ◌నిని కూరగను, ఉడగబెట్టియు, కాల్చుకొనిన్ని తిందురు.

కమ్మగ, తియ్యగ, రుచిగ నుండును, ఆకలిని శ◌ంప జేయును. ఆహారముగ నుపయోగింతురు. చలవ జేయును. రక్తమును వృద్ధిజేయును. కడుపులోని వాతమును బంధించును. వాతము, గురుత్వము, శ్లేష్మము, పైత్యము జేయును. ◌నికి ◌రుగుళ్ళు 1 పంచదార, 2 మోదుగ చక్కరసము, 3 ఉప్పు.

చిరుతపులి మాంసము :- Leopard flesh of. రుచిగా, తేలికగా నుండును. ◌ర్యపుష్టి నిచ్చును. కండ్లకు చలవ జేయును. రక్త పైత్యము; రక్త వాతము ◌నికినుకూలముగ నుండును; మలమూత్ర ◌సర్జన గా◌ంచును; మూర్ఛరోగము, కాస,శ్వాస, మూలవ్యాధి ◌నిని హరించును. దీని అజీర్ణమునకు ◌రుగుడు నువ్వులనూనె.

చిరింజి పప్పు :- సారపప్పు చూడుడు.

చిరికందులు:- కందులు చూడుడు.

చిరికలిగొట్టు:- Flowers of a sort of Bignonia Stereos hermum. సుగంధము గలిగి, అతిమనోహరముగా నుండును. కఫ వాత దోషములను బోగొట్టును. నీటి కలుషమును ◌రుచును.

చిరినెల్లి కూర :- నెల్లికూర చూడుడు.

చిరువేరు చెట్టు:- శిరివేరు చూడుడు.

చిరివేరు రంగు బట్ట:- శిరివేరు రంగుబట్ట చూడుడు.

చిరి సెనగలు:- శనగలు చూడుడు.

చి(రికూర చెట్టు:- Amaranthus Campestria. సం. తండుల, (గంధిల, పథ్యశాక, హిం. చౌలాయి. దీని సమూలపు కషాయము లేక రసము లేక వేరు రసము, (తిదోషములను, చెడురక్తమును బోగొట్టును; అగ్నిదీప్తినిచ్చును; కండ్లకు మంచిది; మేధస్సును, రక్త పైత్యమును, ◌షమును, వాతమును హరించును.

గుండెలను శు(భపరచును. దీని వేరు కషాయము లేక చూర్ణము తత్వమును సౌమ్యపరచును. మూ(తబద్ధమును ◌ప్పును. రసదోషమును, నాభి◌షమును హరించును.

కషాయపు మోతాదు పూటకు 2 మొదలు 5 తులముల యెత్తు వరకు. రసము యొక్క మోతాదు పూటకు 1 మొదలు 4 తులములయెత్తువరకు. దీని ఆకుకూర రుచిగానుండును. వేడి చేయును. తేలికగ జీర్ణమగును, పథ్యకరమైనది.

చిరుపాల చెట్టు:- పిన్నపాల చెట్టు చూడుడు.

చిరుబొద్ది:- పాఠ చెట్టు చూడుడు.

చిలుకకూర చెట్టు:- **Hingtaha Repens.** సం. హిలమోచికా జలబ్రహ్మి, హిం. హార్‌కుంచ్. ఇది నీళ్ళువార లేచెడు చిన్న మొక్క సరస్వతి చెట్టును బోలియుండును, చిన్న చిన్న నల్లని పువ్వులు పూయును.

దీని సమూల రసము లేక కషాయము చేదుగ నుండును. కఫ పైత్యమును, క్రి◌ురోగమును పోగొట్టును, మేధస్సును బెంచును. అగ్నిదీప్తి, బలము జేయును. సర్వ దోషములను హరించును. కాంతినిచ్చును. బుద్ధిని హెచ్చించును. కడుపులోని బల్లను, జ్వరము, గ్రహణి, మూలవ్యాధి, ఉబ్బు ◌నిని పోగొట్టును.

తెల్లచిలుక కూరకును ఇవే గుణములు. రసము యొక్క మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు. కషాయపు మోతాదు 3 మొదలు 5 తులముల యెత్తు వరకు. దీని ఆకుకూర పైరోగులకు పథ్యముగ నుండును.

చిలుకతోట కూర:- **A species of garden herb.** దీనిని దొగ్గలి కూర యందురు. ఇది తోట కూరలో భేదము. పెరటిదొడ్లలోను పొలములలోను పెరుగును. దీని కూర వండుకొని తిందురు. దీని కూర సమూల రసము లేక కషాయము తేలిక నిచ్చును. త్రిదోషముల నణచును.

అగ్నిదీప్తినిచ్చును. రక్త దోషము, క్రి◌ు రోగము, పాము◌షము, అసృగ్దరమను కుసుమరోగము ◌నిని బోగొట్టును. కొద్దిగ వేడి జేయును. పైత్య శ్లేష్మములను హరించును. రసము యొక్క మోతాదు పూటకు 2 1/2 -4 తులముల యెత్తువరకు. దీని ఆకుకూర పైరోగులకు పథ్యముగ నుండును.

చిలుక మాంసము:- **Parrot flesh of.** దోషయుక్తమయినది. గురుత్వము జేయును. మూత్రమును ◌ప్పును. అగ్నిమాంద్యమును, వాతమును జేయును.

చిలుక రెక్కలగంధకము:- గంధకము చూడుడు.

చిల్లగింజలు :- ఇండుపగింజాలు చూడుడు.

చివుకు వెలుగు చెట్టు:- వెలమసంధి చూడుడు.

చీకటిమ్రాను:- తమాలవృక్షము చూడుడు.

చీనాపంచదార, తెల్లపంచదార, చక్కెపంచదార:- **Sugar.** ఇ◌ చలవ జేయును. రుచి బుట్టించును.

◌ర్యవృద్ధి, బలము జేయును. మూర్ఛ, సర్వప్రమేహములు, దాహము, ముఖశోష, జ్వరము, బడలిక, శ్వాస, వాంతి, ధాతుక్షయము, మందాగ్ని, దుర్బలము, క్షయ, రక్త పైత్యము, చర్ది, ఎక్కిళ్ళు, మేహాతిసారము, మూత్రకృఛ్రము, పైత్య◌కారము, ఉన్మాదము, కామర్లు, మదము, తాపము, తల త్రిప్పు స్మృతితప్పడము, పాండురోగము, ప్రదరమును యోనిరోగము ◌నిని శ◌ంప జేయును.

ద్వంద్వరోగములకు అనుపానముగ నియ్యతగియుండును. నరుకులను, దెబ్బలను మాన్పును. గొంతుకను, రొమ్ము (గుండెలు) లోని రోగములకు, తెల్లదెబ్బ (Lungs)కు మేలు జేయును; వేగముగ దేహమంతట వ్యాపించును; ప్రాణమును కాపాడును; కడుపులోని వాతమును వెడలించును;

మంచి రక్తమును పుట్టించును; నరములకు, ఎముకలకు, కార్జము(Liver)నకు సత్తువ జేయును; ముసలి తనమును వేగముగ రాకుండ నాపును; ఔషధమున కనుపానముగ నిచ్చిన దానిని త్వరగ దేహమునకు వ్యాపింప జేయును; కడుపు నొప్పిని శ఼ంప జేయును. 20 దినముల (సుమారు 6 తులముల యెత్తు) మోతాదుగ నిచ్చిన రక్తమును శుభ్రపరచును; తత్వమును మృదువుపర్చును;

దేహమందు గట్టిపడిన దుష్టపదార్థకూట఼ని కరిగించును. నీరు జేయును; కుళ్ళు నాపును; చీనా పంచదార తెల్లగ పిండి వలె నుండును. తెల్ల పంచదార ఇసుకవలె తెల్లగ శుభ్రముగ నుండును; చక్కీపంచదార ఇసుకవలె నుండును గాని కొంచెము ఎర్రగ నుండును.

ఈ మూటిగుణము ఇంచు఼ంచు నొకటిగ నుండును గాని మొదటి దాని కంటె తక్కిన రెండును ఒక దాని కంటె ఒకటి తక్కువ చలవ, వేడి అధికము గలవై యున్న఼ పరగడుపున ప్రొద్దుటపంచదార వట్టిదే తినినను, అధికముగ దినినను ఆకలి మందగించును; అజీర్ణము జేయును;

దీనికి ఀరుగుళ్ళు 1 తుంగముస్తల చూర్ణము, 2 బాదముపప్పు, 3 పచ్చిపాలు, 4 పులుపు పదార్థములు. దీనికి సాధారణపు మోతాదు పావుతులము మొదలు తులమెత్తువరకు, వట్టిదే పంచదర తిని నీళ్ళు త్రాగకూడదు. అలాగు త్రా఼న జలుబు, వాతము, శ్లేష్మము జేయును, జ్వరము దెచ్చును; అగ్నిమాంద్యమును జేయును.

చీరమాను :- A small variety of fish. ఇది నదులలో క్రొత్తనీరు వచ్చినప్పుడు వచ్చును. ఇది ఀక్కిలి చిన్న఼గనుండెడు చేపలు. దీని కూర రుచిగా నుండును. బలము జేయును. ఀర్యవృద్ధి నిచ్చును; హెచ్చుగ తినిన గురుత్వముగ నుండును వాతము జేయును. దీనికి ఀరుగుళ్ళు చేపలు చూడుడు.

చుంచు మాంసము:-Flesh of a musk rat, mouse. దీనిని చుంచెలక యందురు. ఇది గబ్బువాసన గలిగియుండును; దీని మాంసము కఫ పైత్యములను, కుష్టు రోగములను బోగొట్టును. దీని మాంసము ఎండించి చూర్ణము జేసి పుచ్చుకొని నశ్యము చేయించిన పాము఼షము హరించును.

చుక్కకూర:- Rumex Vesicarius Eng. Bladderedack. సం. చుక్రికా, పత్రామ్ల, హిం. చూకాశాక్, దీని కూర పుల్లగ రుచిగ నుండును; పైత్యమును, కఫమును వృద్ధిపరచును. వాతమును హరించును; రుచిబుట్టించును; చులకనగా జీర్ణమగును; వంకాయలో కలిపి వండి తినిన బహురుచికరముగా నుండును; అగ్నిదీప్తినిచ్చును.

వేడి జేయును పథ్యమైనది; శూలను, గుల్మమును, అగ్నిమాంద్యమును, హృదయ వేదనను, మలబద్ధమును, ఆమవాతమును ఀనిని హరించును; వమనమును, దాహమును కట్టును; ఈ కూర మాంసాదులలో వేసి వండి తిందురు.

డుట్ట:- Cigar. పుగాకు చూడుడు.

చెక్కిపంచదార:- చీనా పంచదార చూడుడు.

చెంబేలి పుష్పము:- A sort of flower. ఇది సువాసన గలది; వేడి జేసి ఆర్చును; మెదడుకు బలమిచ్చును, వాతమును హరించును; ఈ పుష్పములతో చేసిన నూనెకును పైనజెప్పిన గుణములు గలిగి యుండును.

చెట్టు సంపెంగ:- Michelia Chempaka- a sort of. యీ చెట్టు పెద్దవృక్షమగును; దీని పుష్పము పసుపుపచ్చగ తెల్లగా నుండెడి రెండు జాతులు గలవు. మృదువుగ మిక్కిలి సువాసన గలిగి యుండును.

మనస్సుకు సంతోషమును, ఆనందమును బుట్టించును, పైత్యశాంతి, మేహశాంతి జేయును. ఈ పుష్పములతో షర్బతుకూడ చేసివాడుదురు.

చెప్పులు:- పాదరక్షల గుణము చూడుడు.

చెప్పుచెముడు:- నాగజెముడు చూడుడు.

చెప్పుతట్టాకు చెట్టు:- The Asarabacca plant. సం. చర్మార, కాకాండ. దీని వేరు మిక్కిలి ఉష్ణము జేయును, వాతమును, సన్నిపాతమును, వాతజ్వరములను పోగొట్టును, వెర్రికుక్క విషమును హరించును. దీని రసపు మోతాదు 1-2 తులముల యెత్తు వరకు.

చెముడు చెట్టు:- Euphorbia Tirucalli. Eng. Milk Hedge. సం. స్నుహి. హిం. తూహర్, అనగా కాడ చెముడు. దీని మ్రాను చెక్క లేక కాడలు, వీని రసము లేక కషాయము మిక్కిలి వేడి జేయును; కడుపులోని బల్లలు, అష్టోదరములు, గుల్మము, శ్వాస, కఫము, గ్రంధివాతము, అగ్నిమాంద్యము, అన్ని శూలలు, పాండు రోగము, ఉబ్బు రోగము, కర్ణ వాతము వీనిని బోగొట్టును.

మోతాదు పూటకు పావలా యెత్తు మొదలు తులమెత్తు వరకు. దీని పాలను అరచుక్క మొదలు 2 చుక్కలవరకు తులమెత్తు మొదలు 2 తులముల యెత్తువరకు వెన్నతో లేక నేతిలో నిచ్చిన విరేచనములగును. దీని కంఠముదిగువనుండు గుంటలో దీని పాలు అంటించి దాని పైన పసుపుజల్లిన దగ్గులు నిమ్మళించును.

పండుకాడలు వెచ్చజేసి రసముదీసి చెవిలో బోసిన చెవిపోటు నిమ్మళించును. రాచపుండు లేచిన తోడనే దీని మ్రానుపాలు దట్టముగా దానిపై పూసి దానిపైన గుడ్డ అంటించి ప్రతి దినము దాని పైన పాలు అంటించు చుండిన ఆ పుండు హరించును.

దీని మ్రాను కాడలు పాలు కీళ్ళ నొప్పులకు నొప్పిగల చోటను, పురాణ కుక్షిరోగులకు నాభికిని పట్టువేసిన అవి నివారణమగును. దీని కాడలు, కొమ్మలు యెండించి కాల్చి చేసిన భస్మము తేనెతో గాని, పంచదార పానకముతో గాని లోపలికిచ్చిన దగ్గులు, శూలలు హరించును.

వాతమును గొట్టును; ఉష్ణము జేయును; మోతాదు గుంజయెత్తు మొదలు 4 గుంజలయెత్తువరకు. దీని పాలు శరీరము మీదపడిన పొక్కును. లోపలికి మోతాదెక్కువైన దారుణ విరేచనములు గావించును; ప్రేగులకు

ఎక్కిలి నష్టము జేయును. దీనికి విరుగుళ్ళు 1 తంగేడు చిగుళ్ళరసము, 2 నీరుల్లిపాయలరసము, 3 వెన్న, 4 చల్లని నీళ్ళలో కలకండ కలిపి చేసిన పానకము, 5 పొక్కిన చోట చింతాకు నీళ్ళలో నూరి పూయవలెను; వెన్న యైనను పూయవలెను;

దీని చెక్క, కాడలు, వీని రసము లేక పాలు లోపలి కిచ్చునపుడు రోగి దేహదారుఢ్యము మొదలగునవి గమనించి స్వల్పపు మోతాదులతో నారంభించి క్రమముగ హెచ్చించుచు జాగ్రత్తతో వాడనగును; సుకుమారులగు రోగులకు వానిని లోపలి కియ్యంజనదు.

చెముడు కాకి మాంసము:- Flesh of king crow. వేడి జేసి ఆర్చును; జ్ఞాపక శక్తి నిచ్చును; వాత రోగమును, మూర్ఛను, పక్షవాతమును హరించును. దీని చేదుకట్టును మ్రింగించిన మూర్ఛరోగము నయమగును. దీని మాంసము తినిన చెముడు తగ్గును.

చెరుకు కొన, మొదలు, కణుపులు:- Both ends and joints of a sugar cane. చెరుకు కొన అనగా దవ్వ ఉప్పగా, చప్పగా నుండును మొదలు పుప్పి, ఇసుక మొదలయినవి గలిగి ఉప్పగా కణుపులు చప్పగా నుండును; ఇవి దాహమును గలుగ జేయును; గురుత్వముగ నుండును; విరేచన బద్ధము, వాతము, శ్లేష్మము జేయును గాని వీనిని పరిహరించవలెయును.

చెరుకు:- Saccharum Officinarum, Eng. Sugar cane. సం. ఇక్షు, మధుతృణ హిం. ఈఖ్, గన్నా. ఇవి బంగారుతీగె చెరుకు. మొగలి చెరుకు, నామాల చెరుకు, ఎఱ్ఱచెరుకు, నల్ల చెరుకు, తెల్ల చెరుకు, అడవి చెరుకు మొదలగు ననేక జాతులు గలవు. బంగారు తీగెచెరుకు నమలి రసము పీల్చి తినుటకు మృదువుగానుండును.

బాగా ముదిరిన చెరుకు మొదలు ముక్క కణుపులు, చివర దవ్వ విసర్జించి మిగిలినది చర్మము తీసి నమలి రసము పీల్చుకొని తినిన తియ్యగా మనోహరముగ నుండును. ఆకలి దప్పికలను శాంతింప జేయును. చలవ జేయును.

రక్తమును శుభ్రపరచును, పైత్యము, రక్త పైత్యము, నీరుచురుకు, గుండెలలో మంట వీనిని బోగొట్టును, మలమూత్రముల గావించును; వీర్యపుష్టి నిచ్చును; కంఠమును పొట్టను శుభ్రపరచును; నోటిచేదు నణచును; బలము, పుష్టి నిచ్చును; బుద్ధిని హెచ్చించును; భోజనానంతరము మితముగ దినుచుండిన జీర్ణశక్తిని వృద్ధి పరచును; చెరుకులన్నియు యించుమించు సమానగుణము గలిగి యుండును.

శ్లేష్మము, వాతము జేయును. దీనికి విరుగుళ్ళు 1 సోపు, 2 అల్లము చెరుకు తరుచు భోజనాత్పరమందు బుచ్చుకొనదగినది; పంచదారకు ఉండు గుణములు దీనికిని గలవు. దీని వేళ్ళు కాంజినముతో కాచియిచ్చిన స్త్రీలకు పాలు వృద్ధిపరచును.

చెరుకు తేనె లేక పాకము:- Treacle. అనగా చెరుకురసము తేనె పాకముబట్టి యుంచినది. తియ్యగ, రుచిగానుండును, పైత్యవాతములను హరించును. విరేచన బద్ధము జేయును. శ్లేష్మమును బెంచును. గురుత్వము, చలవ జేయును.

దీనికి విరుగుళ్ళు చెరుకు రసము చూడుడు. దీనిని మినపగారెలు, ఇడ్డెనులు వగయిరాలలో ముంచుకుని తినిన ఎక్కిలి రుచిగ, ఆరోగ్యముగ నుండును.

చెరుకు తినకూడనివారు:- Those who should not eat sugar cane. కుష్టు, ప్రమేహము, అగ్నిమాంద్యము, ఉదరము, పీనస, కఫము, దవడతీపు. నులి పురుగులు, అరుచి, గుల్మము, జ్వరము, ఉబ్బు, భగందరము, శ్లేష్మప్రకోపము ఈ రోగములు గలవారును పుచ్చుకొనగూడదు.

చెరుకు పాయసము:- Rice boiled in sugar cane juice.చెరుకు రసముతో వండిన అన్నము ిక్కిలి మధురముగ నుండును; పైత్యమును హెచ్చించును; ీర్యవృద్ధి, శ్లేష్మము , గురుత్వము జేయును. దీనికి ిరుగుళ్ళు చెరుకు రసము చూడుడు.

చెరుకు రసము:- Juice of sugar cane. గానుగనాడి తీసిన చెరుకు రసము మధురముగ నుండును; వేడి జేసి చలవ జేయును; మూత్రమును గాించును; కఫము, వాతము, రక్త పైత్యము ీనిని హరించును; రుచి బుట్టించును; ీర్యపుష్టి, కాంతి, బలము, పుష్టి, వాచలత్వము ీని నిచ్చును; పొట్టను శుభ్రపరచును;

శీత పైత్యమును; ిదాహమును, క్రిిని బుట్టించును; ిరేచన బద్ధము జేయును; ఝామికంటె ఎక్కువ కాలము నిలువయుంచిన రసము ిక్కిలి గురుత్వము జేయును; త్రిదోషములను హెచ్చించును. దీనికి ిరుగుళ్ళు 1 అల్లము, 2 మోదుగ క్షారము, 3 సోపు.

చెరుకు రసము నమలి పీల్చినది:- చెరుకు చూడుడు.

చెరువు చేపలు:- కొలనుీను చూడుడు.

చెరువు నీళ్ళు:- Tank water.(ఈ చెరువునకు మరుగొమ్ము లుండిన దీని నీరు ిక్కిలి ఆరోగ్యకరము) చెరువు నీరు రుచిగా నుండును; పైత్యము నణచును. ప్రాణప్రదమయి యుండును; శ్రమను పోగొట్టును; రుచిని బుట్టించును; దేహ పుష్టి, ీర్యపుష్టి జేయును; కఫవాతములను జేయును. దీనికి ిరుగుళ్ళు ఉదకము చూడుడు.

చెలమ నీళ్ళు:- Water of a pit in river or tank.రుచి, తేలిక, స్వచ్ఛత గలిగి యుండును; ీర్యవృద్ధి జేయును; సుఖిచ్చును; పైత్యమును, కఫమును, వాతమును అణచును; ఆప్యాయతను అగ్నిదీప్తినిచ్చును; దప్పికను, తాపమును అణచును.

చెవుల పిల్లి:- కుందేలు చూడుడు.

చెవ్యము:- Piper Chaba.P.Officinarum. సం. చవ్యం, హిం. చవ్య, ఇది గజపిప్పయొక్క తీగె. దీని ఫలముననే గజపిప్పళ్ళందురు. యీ తీగెను వాసనగా నుండును. దీని కషాయము అగ్నిదీప్తినిచ్చును;

కఫము, వాతము, మూలవ్యాధి, క్రిి రోగము, పాండువు, ఉబ్బు, శూల, కుష్టు, హృద్రోగము, అగ్నిమాంద్యము, అతిసారము సర్వ జ్వరములు ీనిని బోగొట్టును; ీర్యవృద్ధి జేయును; వాత పైత్యమును శింప జేయును ; బల్మి జేయును. మోతాదు పూటకు 3 మొదలు 5 తులముల యెత్తు వరకు.

చేకొణితి చెట్టు:- A medicinal plant.యిది యొక తీగెచెట్ల ంద ప్రాకును. దీని వేరు, ఆకు రసము వాతరోగమును, జ్వరమును బోగొట్టును. రసపు మోతాదు 2-3 తులములు.

దీని ఆకు రసము, వాంలాకు రసము, వాతనారాయణాకు రసము నువ్వులనూనె సమభాగముగా చేర్చి కాచిన తైలము, వాతములు, పక్షవాతములు, మేహహిత నొప్పులు నయమగును.

చేదలాసి కూర:- చాదరాసికూర చూడుడు.

చేదు ఆనబ చెట్టు:- Bitter gourd plant. సం. కటుతుంబి. దీని ఆకుపసరు చేదు, వగరు గలిగియుండును; వమనముల జేయును; కాస, శ్వాస, జ్వరము, అగ్నిమాంద్యము, స్థావర జంగమ షములు, పాండువు, కుష్ఠు, ఉబ్బురోగములు నిని జయించును. మోతాదు 1-2 తులముల యెత్తు వరకు.

చేదుజీలకర్ర:-అడ జీలకర్ర చూడుడు.

చేదు దొండ:- దొండ చూడుడు.

చేదు గుణము:- Properties of bitter things.అనగా చేదుగా నుండు వస్తువుల సమాన్య గుణము. క్రి, కుష్ఠు, పైత్యము, జ్వరము, దగ్గు, దాహము, అరుచి, నీరసము, అగ్నిమాంద్యము నిని బోగొట్టును.

వేడి జేయును రక్తమును, చర్మరోగములను హరించును. క్కిలి గాఢమైన చేదుపదార్థముల నంతముగ సేంచిన రాజయక్ష్మ, మూలవ్యాధిని బుట్టించును.

చేదు దోస కాయ:- Cucumis Melo-bitter variety, Eng Bitter cucumber. సం. తిక్తకర్కటి, శశాండులీ హిం. కడ. క్రి రోగమును, పైత్త్యోద్రేకమును నివారించును; వాంతి బుట్టించును; వాతము జేయును.

చేదుపొట్ల తీగె:- Trichosanthes Cucumerina, T. Dioica Eng, Wild snake gourd. సం. పటోల, జ్యోత్స్ని హిం. కడవేపల్వాల్, బాన్‌పటోల్. ఇది డొంకలంద తీగెప్రాకును. దీని కాడలు, ఆకులు, కాయలు పచ్చిగాని, యెండు గాని క్కిలి చేదుగ నుండును.

ని కషాయము వాత, పిత్త శ్లేష్మ జ్వరములు, శీతజ్వరము, పురాణ జ్వరములు, మన్యపు జ్వరము, అన్ని జ్వరములు, క్రిరోగము, త్రిదోషములు, అరుచి, కుష్ఠు, మేహము, నేత్రరోగములు, వ్రణములు, పాండువు, ఉబ్బు, మందాగ్ని, కాల నిని జయించును. దీని త్తనములు కుక్షిరోగములను పోగొట్టును;

దీని చిగుళ్ళు. ఎండుకాయ తొక్కలు రేచనము జేయును; ని తేలిక కషాయము చేసి పుచ్చుకొన వచ్చును. ని కషాయములో పంచదార వేసి పుచ్చుకొనిన ఆహారమును జీర్ణము జేయును. దీని పచ్చి ఆకుల రసము వాంతి జేయును. దీని వేరు రసము 4-5 తులముల యెత్తు పుచ్చుకొనిన రేచనములగును.

దీని కాడలు కషాయము శ్లేష్మమును వెడలించును. దీని సమూల కషాయము దేహమునకు బలము జేయును; దీని పచ్చికాయల కూర, ఆకుకూర చేదుగ నుండును; పైన జెప్పిన రోగములు గలవారికి ఒక్కిలి పథ్యముగ నుండును;

ఆరోగ్యముల నణచును. దీని ఆకు రసమును పేనుకొరికిన చోట 4-5 దినములు రాసిన మరల వెంట్రుకలు వచ్చును. రసము యొక్క మోతాదు 2-3 తులముల యెత్తు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు.

చేదుబీరకాయ:- **Luffa Amara-green fruit of.** చేదుగ నుండును; వాతమును, కఫమును గొట్టును; అగ్నిదీప్తినిచ్చును; లేత కాయ నిప్పుల మీద నుడికించి రసముతీసి కణతలకు పట్టించిన తలనొప్పి నిమ్మళించును.

చేదుబీరతీగ:- **Luffa Amara, E. Pluketiana.** సం. కృత వేతస, ఇక్తకోశాతకీ, హిం. కడంతురాయి. దీని సమూల రసము లేక కషాయము చేదుగ నుండును; ఉష్ణము జేయును; మూత్రము గాంంచును; కడుపులోని బల్ల, పాండువు, మూలవ్యాధి, గుల్మము, ఉబ్బు, కుష్టు, శ్వాస, కాస, సర్పంషము మీనిని జయించును;

బలము చేయును; వమనము జేయును; అన్నివాతములను, సన్నిపాతమును హరించును; పెట్టుమందును కక్కించుట కుపయోగించును. చేదు బీరకాయలు పలచగ చక్రములు కోసి కొద్దిగ ఆముదము మంగళములో వేసి అందులో ఆ ముక్కలు వేసి వేయించి వానిని వెచ్చ వెచ్చగ నుండగ గుడ్డలోపోసి తలకు కట్టిన సన్నిపాతము మానును.

మూడుపూటలు కట్టవలెను. దీని గింజల చమురు నేతిలోగాని, నూనెలోగాని, ఆముదములో గాని కలిపి తలకు మర్దన చేసిన శిరోవాతము హరించును. ఆముదములో గలిపి మర్దన చేసిన వాతము మేహవాతనొప్పులు హరించును, నరములకు సత్తువ జేయును; పడిపోయిన కాళ్లు చేతుల బాగగును.

వట్టి చమురు తలకు పట్టించిన సన్నిపాతము హరించును. దీని పచ్చికాడల తేలిక కషాయములో **Nitro Hydro Chloric Acid.** అను పులుసు గలిపి 1 మొదలు 2 ఔన్సుల చొప్పున దినమునకు 3-4 సార్లు ఇచ్చిన మన్యపు జ్వరము వలన గలిగిన నల్లదబ్బ పెరగడము (**Enlargement of spleen)** ను, కార్జమునకు గలిగిన ఉబ్బు (**Dropsy)** నివారణమగును.

తేలిక కషాయము కాచు ంధమును 50 తులములు మరుగు నీళ్ళలో 20 చిన్నముల యెత్తు కాడలు పచ్చింవేసి దింపిన తేలిక కషాయము అగును. రసము యొక్క మోతాదు 2-3 తులముల యెత్తు, కషాయపు మోతాదు 3 మొదలు 5 తులముల యెత్తు వరకు.

చేదు పుచ్చకాయ:- వెర్రిపుచ్చకాయ చూడుడు.

చేదు బాదము:-**Bitter Almonds.** ఇం చేదుగ నుండును. మీనిని లోపలికియ్యవచ్చును; మీటిని నీళ్ళతో నూరి పైనవేసిన శుభ్రపరచును; నీరు జేయును; కరిగించును; దృష్టికి బలంచ్చును.

మూత్రపు సంచి, ఉలవ కాయలు (Bladder and kidneys) ◌ినిలోని రాళ్ళను కరిగించును, మూత్రము గా◌ంచును; కార్జము (Liver) నల్ల దబ్బ (Spleen) ◌ినిలోని అభ్యంతరములను, జబ్బులను తీసి వేయును, నిద్రదెచ్చును; ఋతురక్తమును జారీచేయును.

◌ినిని సిరకాతో నూరి పట్టువేసిన నరముల నొప్పి (Neuralgia) ని పోగొట్టును. ◌ినిని నీళ్ళతోనూరి తలకు రుద్దిన పేలు చచ్చును; ఒంటికి పూసిన కురుపులు, చిడుము మొదలగు చర్మరోగములు నివృత్తించును. దీని పప్పుతో అత్తిపండ్లు కలిపి యిచ్చిన ◌రేచనము చేయును, ప్రేగులలో నొప్పి శ◌ంచును. దీని వేరు గడ్డలకు కరిగించును; శరీర తత్వమును మంచికి మార్చును.

చేప నెయ్యి:- Fish oil. అనగా చేపచమురు. ◌ిర్యవృద్ధి, దేహపుష్టి నిచ్చును. క్షయదగ్గు, కార్శ్యము ◌ినిని బోగొట్టును. పైత్యము కాక జేయును.

చేపలు పుచ్చుకొనకూడని◌:- Fish unfit for consumption. ఉబ్బిన◌, కుళ్ళిన◌, యెండిపోయిన◌, దానికది చచ్చి నీటిపైన తేలిన◌ పుచ్చుకొనగూడదు.

చేపల సామాన్య గుణము:- Fish generally. వేడి జేసి ఆర్చును. అప్పుడు పట్టిన చేపలు రుచిగా, ఆరోగ్యముగా నుండును. పైత్య వాతములను గొట్టును. తేలికగ జీర్ణమగును, బలమును, దేహపుష్టి, ◌ిర్యపుష్టి జేయును. ఉష్ణశరీరులకు, కష్టము చేసెడు వారికి అనుకూలముగ నుండును.

చేపను చమురులో వేపుటకంటె నిప్పు సెగ◌ిద కాల్చిన మంచిది. త్వరగా జీర్ణమగును, ధాతువులకు సత్తువజేయును. దేహఅధితిని హాయిగా నుండును. దేహపుష్టి, ధాతుపుష్టి జేయును. స్త్రీలకు పాలుబడజేయును. గురదాల (Kidneys)పైన క్రొవ్వుబుట్టించును. ధాతు పుష్టి జేయును.

లింగమునకు బలము జేయును. గుండెలను శుభ్రపరచును. క్షయ, ఉబ్బసములకు మేలు జేయును. మహాధిక్యము వలన హృదయము (heart)నకు. కార్జము (Liver)నకు గలిగిన నీరసమును తీసి వేయును. మంచి◌ తాజాచేపలు గ్రహణి ◌రేచనములను కట్టును.

అప్పుడు పట్టిన చేపలు నీరుల్లిపాయలు వేసి నేతిలో వేపించిన◌ తిని సారాయి మోతాదుగా బుచ్చుకొనిన ◌క్కిలి ధాతుపుష్టి జేయును. చేపలు గడిగిన నీరు పుచ్చుకొనిన సర్ప◌షమునకు, అన్నములో కలిపి పెట్టిన ◌షమునకు మేలుజేయును. నరములలో వాతమున్న వారు.

జలదరము గలవారును ఏ చేపలను తినగూడదు, హెచ్చుగ దినిన శ్లేష్మము, అజీర్ణము, వాతము జేయును, దగ్గును హెచ్చించును. దీనికి ◌రుగుళ్ళు 1 నెయ్యి, 2 బాదమునూనె, 3 తేనె, 4 నువ్వులనూనె, 5 అల్లపుమురబ్బా, 6 సిరకా వేయించిన ◌ిను కాల్చిన ◌ిను మొదలగున◌ చూడుడు.

చేపలు వేసి వండిన యన్నము అనగా దానిలో రసవర్గములు చేర్చినది ◌రేచన బద్ధము చేయును, పొత్తికడుపును శుభ్రపరచునుగాని అనారోగ్యకరమైనది.

చేపలు ఋతువులనుబట్టి పుచ్చుకొనెడు క్రమము:- Preferable according to seasons. హేమంత ఋతువునందు నూతిచేపలును, శిశిర ఋతువునందు కొలను చేపలను, వసంత ఋతువులందు నదిలోని చేపలను, శరదృతువునందు సముద్రములోని చేపలను.

గ్రీష్మఋతువునందు బావులలోని చేపలును, వర్షఋతువునందు చెరువులలోని చేపలను అనుకూలముగ నుండి దేహసౌఖ్య ియిచ్చును.

చేపసెన అనగా గ్రుడ్లు:- Flesh Spawn or eggs. దీనిని నీళ్ళలో నుడికించి తీసి ఉప్పు, కారము మొదలగు రసవర్గముల కూర్చి నేతిలోగాని నూనెలోగాని వేయించి పుచ్చుకొనిన రుచిగా నుండును;

బలము నిచ్చును; పుంసత్వమును హెచ్చించును; లింగమునకు బలియిచ్చును; క్రొవ్వును, కఫమును బెంచును; ిరేచనము గాించును; వాతము జేయును; పొట్టకు నష్టము జేయును. దీనికి ిరుగుళ్ళు జీర్ణౌషధములు.

చొక్కా:- అంగీ చూడుడు.

చొరచేప:- సొరచేప చూడుడు.

చోడిజావ:-అంబలి చూడుడు.

చోళ్ళు, తిందెలు:- Elusine Coracana. Eng. Ragi. సం. రాజిక, హిం. రాగి. దీనిని రొట్టెగాను, తోపగాను, అంబలిగాను వాడిన ీర్యవృద్ధి, దేహపుష్టి, బలము జేయును, మంచి ఆహారపదార్థము. సాధారణముగా, దీనిని అంబలిగాను జావగాను పుచ్చుకుందురు. మేహశాంతి, పైత్యశాంతి జేయును. వెంద్రుకలకు బలము జేయును, అంబలి చూడుడు.

జ

జాజిపువ్వులు

జాపత్రి

జాపత్రిరఖు

జా◌ు చెట్టు

జా◌ు పండు

జా◌ు పువ్వు

జావ

జింక

జిడ్డుఉస్తి

జిన్ను

జిబిలిక తీగ

జిరికి ◌త్తులు

జిలమలను ధాన్యము

జిలబీలు

జిల్లేడాకు ◌స్తరి

జిల్లేడు చెట్టు

జిల్లేడుదూది పరుపు

జిల్లేడుపాలు

జిల్లేడు పువ్వులు

జీడిగింజలు

జీడినూనె

జీడిపండు

జీడిమా◌ుడి చెట్టు

జీడిమా◌ుడి పండు

జీడిమా◌ుడి పప్పు

జీలకర్ర

జీలకర్ర సన్నాలను ధాన్యము

జీలుగు చెట్టు, దీనికల్లు

జీవం జీవమను పక్షి

జీవకము

జీవనాక్య పంచమూలములు

జాంటితేనె

జుట్టుగ చెట్టు

జున్ను

జున్ను

జు◌్వ, రా◌, మర్రిచెట్లనీడ

జు◌్వఆకు ◌స్తరి

జు◌్వ చెట్టు

జేగురు రాయి

జొన్నంగి పిట్ట మాంసము

జొన్న బెల్లము

జ

జంగాలి పచ్చ :- Acetate of copper or Verdigris. ఇది రాగియొక్క కిలము. దీనిని సాధారణముగ లోపలికియ్యరు. దుష్టవ్రణములు, కుళ్ళువ్రణములు ిని పైన వేసిన వానిని శుభ్రపరచి మాన్పును. లోపలికిచ్చిన వెంటనే వమనము జేయును. మోతాదు 1 మొదలు 3 గోధుమ గింజల యెత్తువరకు. వెంటనే వమనము చేయించవలసిన నప్పుడు పైప్రకారము లోపలి కియ్యనగును.

జంగిలీహల్దా:- అనగా కరక్కాయ పిందెలు. కరక్కాయ పిందెలు చూడుడు.

జంతికలు:- A kind of sweet meat.వరిపిండి కుడుములు వండి వానిని యంత్రములో నుంచి యదిఁన సన్నముగ దారమువలె పడును; బెల్లపు పాకములో వేయుదురు. ఇః మృదువుగ రుచిగ నుండును; బలఁచ్చును; పైత్యము నణచును; శ్లేష్మవాతములను బెంచును.

దీనికి ఁరుగుళ్ళు 1 వేడినీళ్ళు, 2 ఉప్పు వేసిన కలి, 3 జీలకర్ర, 4 పుదీనా. జంతికలను పేరుతో మరియొక ఁధముగా చేయుదురు. చక్కిలములు చూడుడు.

జటామాంసి:- Valeriana Jatamansi, Nardostachys J. Eng. Indian Spikenard, Sambai. సం. జటామాంసి, భూతజటా, హిం. జటామాన్శి, బాల్ఛడ్. ఇది ఒక గ్రంధి దినుసు. వాసనకలిగి మనోహరముగ నుండును; తీపి, వగరు, చేదురుచులు గలిగి యుండును. శీతఁర్యముగలది.

మేహశాంతి జేయును. శ్లేష్మము, పైత్య శ్లేష్మము, రక్త పైత్యము, ఁషము, జ్వరము, మూర్ఛ, అపస్మారము (hysteria) తాపము, అతిసారము, మేహరోగములు, ఈడ్పురోగములు ిని నణచును. రక్తమును శుభ్రపరచును. పొట్టకు, శ్వాసకోశమునకు, హృదయమునకు, నరములకు సత్తువ జేయును బలము జేయును. దేహము లోని మలముల వెడలించును.

మూత్రము గాఁంచును. ఋతురక్తమును వెడలించును. గుండెదడ (palpitation of the heart), అజీర్ణము, మరిడిజాడ్యములోని నరముల ఈడ్పు. ినిని కట్టును, మోతాదు పూటకు 10 మొదలు 20 గోధుమగింజల యెత్తువరకు.

జనప చెట్టు:- Crotolaria Juncea. Eng. Indian Hemp plant. సం. శణ, మాల్యపుష్ప, హిం. సన్. దీని ఆకురసము లేక కషాయము చేదుగ నుండును. వమనమును, పైత్యమును గొట్టును. ఁర్యవృద్ధి జేయును. రక్తస్రావము, ఉబ్బు, కఫము, రాజయక్ష్మ, రక్త పైత్యము, పాండురోగము ినిని శఁంప జేయును.

రసము యొక్క మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు.

జనప పువ్వు :- Flower of do. దీని రసము, కషాయము లేక చూర్ణము చేదుగా నుండును. పైత్యము జేయును. అగ్నిదీప్తి నిచ్చును. రుచి బుట్టించును. వతాతిసారమును బోగొట్టును. గర్భమును హరించును. రసపు మోతాదు 2-3 తులముల యెత్తు. కషాయపు మోతాదు 3-4 తులముల యెత్తు. చూర్ణము యొక్క మోతాదు 3 మొదలు 6 చిన్నముల యెత్తువరకు.

జనప ిత్తులు:- Seeds of do. చలవ, గురుత్వము, మలబద్ధము జేయును.

జిమ్మ చెట్టు:- Acacia suma, Mimosa Suma. సం. శమి, కేశహంత్రీ, హిం. చికురా, శాన్. దీని యాకు లేక చెక్కరసము లేక కషాయము వెగుటగ, కారముగ నుండును. వేడిజేయును వెంట్రుకలూడు జేయును.

శ్వాస, కుష్టు, మూలవ్యాధి, కఫము ిినిని హరించును. దీని చెక్క దంతరోగములను పోగొట్టును. రసము యొక్క మోతాదు పూటకు 2-3 తులముల యెత్తువరకు.

జల్ల:- A kind of fish. నల్లజల్ల చేపలు రుచిగానుండును. దేహపుష్టి, బలము జేయును. క్రిిని, మూత్రరోగమును బోగొట్టును. రక్త పైత్యము, వాతమును శిింపజేయును. శ్లేష్మవృద్ధిజేయును. దీనికి ిరుగుడు చేపలు చూడుడు.

జవ్వాది:- An odurus secretion of a kind of cinet cat. ఇది యొక పిల్లిజాతి మృగము యొక్క మదము. చేదుగా, నుప్పగా నుండును; సువాసన గలిగి ిక్కిలి మనోహరముగా నుండును; త్రిదోషహరమైనది; ఉష్ణము జేయును; ిర్యమునకు వేడినిచ్చును; మదమును గలుగ జేయును;

దురద, కఫము, వాతము, కుష్టు, మతిహీనత, పైత్యము, నేత్ర రోగము, భ్రమ, దుర్గంధము, చెమట ిినిని బోగొట్టును; బుద్ధిని హెచ్చించును. దీని ధూపము భూతప్రేత పిశాచములను దోలును; దేహారోగ్యము నిచ్చును.

జాజికాయ:- Myristica Fragrans, M. Officinalis, Eng Nutmeg. సం. జాతిఫల, హిం. జాయిఫల్, జాఫల్. ఇది వేడిజేసి ఆర్చును. కొద్ది వగరు, కారముగల రుచులు గలిగి చమురు గలిగి సువాసనగ యుండును. పైత్యము, వాతము, కఫము, చర్ది, దాహము, గ్రహణి, జ్వరాతిసారము, అరుచి, శూల, ప్రమేహము, క్రిిరోగము, నోటి దుర్గంధము, నోటిపూత, ఉబ్బు, పార్శ్వవాతము ిినిని హరించును.

ిక్కిలి ిర్యవృద్ధి నిచ్చును; మత్తు జేయును; బుద్ధికి బలిిచ్చును; సంతోషిిచ్చును; శుభ్రపరచును; రుచిబుట్టించును; బలము జేయును; రతిసౌఖ్యమునిచ్చును; రక్త పుష్టి జేయును; మలబద్ధము గాించును. మెదడు గట్టిపడురోగమును పోగొట్టును; ఆకలి దప్పికలవలన గలిగిన దోషముల నణచును కంఠమునకు, పొట్టకు బలిిచ్చును; దేహపు కాకనిలుపును; లింగిక్షీణించి (సన్న మైపోయి) దుర్బలమగుదానిని చక్కజేయును;

కామెర్లు, పాండువు, దేహము యొక్క ంవర్ణత, మచ్చలు, వాంతి ంరేచనములు, ంకారము, జలోదరము, అగ్నిమాంద్యము, జలుబు ంనిని హరించును. దేహమునకు కాంతినిచ్చును; బిడ్డల దుర్బలత్వమును పోగొట్టును; హృదయమునకు, రొమ్మునకు, కార్జమునకు సత్తువ జేయును; వాతతత్వములు గలవారికి ధాతుపుష్టి జేయును. రుద్రవాతము (Apoplexy)రాతగిన తత్వముగలవారికి ఇయ్యకూడదు.

ఉష్ణతత్వము గలవారికి తలనొప్పి గలుగ జేయును. అంతముగ దినిన మత్తు, మమత, కునికిపాట్లు, గలుగ జేయును. ంక్కిలి ఉష్ణము జేయును. దీనికి ంరుగుళ్ళు 1 (ముఖ్యముగ తలనొప్పికి) ధనియాలు లేక కొత్తింరి, 2 ముఖ్యముగ తెల్లదెబ్బ (lungs) నొప్పికి తేనె, 3 సముద్రపు నురుగు, 4 గులాబిపువ్వు.

చూర్ణపు మోతాదు 3 మొదలు 10 గోధుమగింజల యెత్తు వరకు. దీని కషాయము 2-3 తులముల యెత్తు లోపలి కిచ్చిన నిద్రపట్టని వారికి నిద్రదెచ్చును. దీనిని నేతిలో దోరగ వేయించి కొద్దిగ నల్లమందు వేసి నూరి మాత్రలు చేసి యిచ్చిన బిడ్డలకు, పెద్దవాండ్రకు గ్రహణి, రక్తగ్రహణి కట్టును దీనిని నీళ్ళతో నూరిగాని పట్టువేసిన తలనొప్పి, పక్షవాతము మొదలైనం నివారణమగును;

కంటికి చుట్టు పట్టు వేసిన దృష్టికి బలంచ్చును. జాజికాయ నీళ్ళతోనూరి పట్టించిన కర్ణికలు (చెంవెనుక లేచెడు వాపు బిళ్ళలు), గవదబిళ్ళలు మొదలగు బోలునరముల వాపులు (Glandular swellings) నిమ్మళించును. జాజికాయ నూనెతోగాని ఆముదముతో గాని నూరి మర్దన జేసిన మరిడిజాడ్యము, లోపలి అవయవములు గట్టిపడడము (Congestion.) నివారణమగును.

జాజికాయ, నెయ్యి, పంచదారతో చేసిన లేహ్యము లేక ంతాయి బిడ్డల గ్రహణి కట్టును. జాజికాయ, సర్వుచెట్టుకాయ; నూరిపెట్టిన పుప్పిపంటి నొప్పి హరించును. దీనిని నీళ్ళతో వరగ దీసి పట్టు వేసిన జలుబు, తలనొప్పి, శిరోవాతము హరించును. దీనిని నీళ్ళతోనూరి ఆ రసమును పోసిన చెంనొప్పి, కండ్లనొప్పి నివారించును.

పచ్చికాయల రసము నీళ్ళలోగలిపి కండ్లలో వేసిన నేత్రరోగములు హరించును. దీనిని లోపలికిచ్చునప్పుడు వయస్సు, దేహదారుఢ్యము మొదలగునం గమనించి జాగరూకతతో వాడనగును.

జాజి కయ నూనె:- Nutmeg oil. అనగా దీనిలో నుండి తీసిన చమురు. అగ్నిమాంద్యమును, అజీర్ణమును, నపుంసకత్వమును పోగొట్టును. దేహబలింని, బుద్ధిబలింని యిచ్చును. వాతాతిసారమును హరించును. నరములకు సత్తువనిచ్చును సంతోషము గలుగజేయును.

మోతాదు 2 మొదలు 5 చుక్కలవరకు. దీనిని పైన పూసిన మేహవాతము, పక్షవాతపు నొప్పులు నయమగును, మరియు దీనికి జాజికాయయొక్క గుణములు కలిగియుండును.

జాజిపువ్వుల తీగ :- Jasminum Grandiflorum. Eng. The Spanish Jasmine. దీని వేరు చూర్ణము లేక దీనివేరు కషాయము లేక ఆకురసము చేదుగా, వెగుటగా నుండును. వాత పైత్యము, కఫము, రక్త కఫము, ముఖరోగము, దంతరోగము, నరుకులు, వ్రణములు, శిరోరోగము ంనిని హరించును. చూర్ణపు మోతాదు పూటకు 2 మొదలు 3 చిన్నముల యెత్తువరకు.

కషాయపు మోతాదు పూటకు 2 మొదలు 5 తులముల యెత్తువరకు, ఆకురసపు మోతాదు 2-3 తులములయెత్తు. నరుకులకు, వ్రణములకు దీని ఆకునూరి కట్టనగును. దీనిఆకు శిరోవాతములకు కట్టుకట్టిన నయమగును. దీని వేరు చూర్ణముతో పండ్లు తోుచిన దంతరోగములు హరించును.

జాజిపువ్వులు: -Flowers of do. సం. జాతీ, సురభిగంధా, త్రిదోషములను, శరీరము యొక్క తాపమును హరించును. సుఖము నిచ్చును. మనోహరముగ నుండును, నేత్ర రోగమును పోగొట్టును.

జాపత్రి:- Myristica Fragrans, M. Officinalis Eng. Mace. సం. జాతిపత్రీ, జాతికోశ, హిం. జాయపత్రి, జాంత్రి, చిరుచేదుగా, కొద్దివగరుగ, స్వాదుగ నుండును. వేడి జేసి ఆర్చును. మనోల్లాసమును గలిగించును. త్రిదోషహరమైనది. ఆరోగ్యమిచ్చును. పొట్టకు, ధాతువులకు బలమిచ్చును. మదమును బుట్టించును. జఠరాగ్నిని హెచ్చించును. బుద్ధికి బలమిచ్చును.

ఇంద్రియపుష్టి, రేతస్తంభన జేయును. శ్వాస, హృద్రోగము, శూల, కాస, క్షయ, మూత్రదోషము, అతిసారము వీనిని బోగొట్టును. లింగమునకు బలమిచ్చును. నోటికి సుగంధము దెచ్చును. దేహములోని అన్ని మార్గములను విప్పును. ప్రసవస్త్రీల మైలరక్తమును వెడలించును. నడుము నొప్పి, లోజ్వరము, ఉబ్బసదగ్గు వీనిని పోగొట్టును. వాతమును హరించును. నిద్రపట్టనివారికి నిద్రదెచ్చును.

విరేచనము కట్టును. దీని చూర్ణపు మోతాదు 8 మొదలు 12 గోధుమగింజల యెత్తువరకు. కొన్ని వేళలలో 30 గోధుమగింజల యెత్తువరకు ఇయ్యవచ్చును. కషాయపు మోతాదు 2 మొదలు 4 తులముల యెత్తువరకు. గుండెలకు, కార్జమునకు నష్టము జేయును. దీనికి విరుగుళ్ళు 1 తుమ్మజిగురు, 2 గులాబిపువ్వు, 3 సముద్రపునురుగు, 4 (తలనొప్పికి) పన్నీరు.

జాపత్రిరఖు:- Mace Oil. అనగా జాపత్రిలో నుండి తీసిన చమురు. వీర్యపుష్టి జేయును; బలకరమయినది; పుంసత్వము నిచ్చును; వాతగుల్మమును హరించును; మదమును బుట్టించును; పైత్యము జేయును, మోతాదు జాజికాయ అరఖువలెనే యియ్యతగి యుండును.

జామి చెట్టు:- Psidium Guyava, P. Pomiferum, Eng. Guava tree. సం. పేరుకం. హిం. లాల్‌సఫరీ, స్పేద్‌సఫరీ, అమ్రూద్. దీని వేరు లేక ఆకులు లేతవిగాని ముదిరినవిగాని వీని కషాయము పురాణ నీళ్ళ విరేచనములు కట్టును; అగ్నిమాంద్యము నణచును; దీని ఆకుల కషాయము మరిడిజాడ్యము (Cholera) లోని విరేచనములను, వాంతిని కట్టును;

పుక్కిళించిన పండ్లనొప్పులు, చిగుళ్ళవాపు హరించును. పచ్చికాయల నమలి మ్రింగినను లేక వీని కషాయము పుచ్చుకొనినను నీళ్ళవిరేచనములు కట్టును, మలబద్ధము జేయును. దీని పచ్చిఆకు నూరికట్టిన వ్రణములు మానును. ఆకులు నమలి మ్రింగిన లేక వీని కషాయము పుచ్చుకొనిన గంజాయి మత్తును, వికారమును పోగొట్టును. జామి చెట్టు ఎరుపు, తెలుపు రెండుజాతులు.

మొదటిదానియందు వగరు గుణము అధికము. వేరు లేక ఆకుయొక్క కషాయపు మోతాదు పూటకు 2 మొదలు 5 తులముల యెత్తు వరకు.

జాంి పండు :- Guava fruit.దీనినే అమ్రూదుపండందురు. బాగుగ పండినపండు రుచిగ నుండును. జీర్ణము జేయును. లఘువుగా నుండును. ఎక్కిళ్ళను పోగొట్టును. సంతోషంిచ్చును. పొట్టను మృదువు పరచును, మూత్రము గాంంచును. ఉష్ణతత్వము గలవారి హృదయము (heart)నకు, పొట్టకు బలంిచ్చును. ంరేచనము గాంంచునుగాని పొట్టకు జబ్బుచేయును.

వాతతత్వముగలవారి కడుపునందును తలయందును నొప్పి పుట్టించును. ముక్కు వెంట నీరు దెచ్చును. వాతమును హెచ్చించును. కడుపులో చిటపటలాడ జేయును. జ్వరము దెచ్చును. కడుపు బిగబట్టును. జాంిపండులోని ంత్తులు, చర్మము గురుత్వముగ నుండును. మూలవ్యాధిని బుట్టించును, కుళ్ళినపండు ంక్కిలి అనారోగ్యకరమైనది. పండు యొక్క దుర్గుణములకు ంరుగుడు సోపు.

జాంి పువ్వు :- Flowers of do. సుగంధము గలిగి మనోహరముగ నుండును. త్రిదోషములను హరించును. సమస్త రోగములను శంంప జేయును. నేత్రరోగముల నణచును.

జావ:- బియ్యపునూకల జావ, గోధుమజావ చూడుడు.

జింక:- Flesh of antelope.సం. హరిణ, చారోలోచన, సారంగ. అనగా లేడి దీని మాంసము రుచిగా, తేలికగా నుండును. త్రిదోషములను గొట్టును. జఠరదీప్తి నిచ్చును; మేహశాంతి జేయును; బలము, ంర్యవృద్ధి, ఆరోగ్యమును యిచ్చును.

జిడ్డుఉస్తి:- A species of Eolanum Trilobatum. దీనిని కాసీవుస్తి యందురు. దీని చెట్టు వంగ చెట్టువలె నుండును. కాయలు ఉసిరి కాయలకన్న పెద్దంగానుండును. దానికన్న గుణము తక్కువ, శ్లేష్మమును హరించును. శిశువుల
దగ్గులకును, అగ్ని మాంద్యమునకును నేతిలో గాచి పట్టుదురు. ంరేచనము గాంంచును.

జిన్ను:- Gin.ఈసారాయి మూత్రమును అధికపరచును; దగ్గు శంంపజేయును; సెగరోగుల కనుకూలముగ నుండును; మరియు దీనికి బ్రాంది గుణములు గలిగి యుండును.

జిబిలిక తీగ :- నాగముత్తవ పులగము చూడుడు.

జిరికి ంత్తులు:- కాటుక గింజలు చూడుడు.

జిలమలను ధాన్యము:- బుడమలను ధాన్యము చూడుడు.

జిలబీలు:- A kind of sweet meat. ఇది ఒక ంధమైన ంఠాయి. ంనప పిండితో చేయబడినం శ్రేష్టము, వేడిజేసి చలవ జేయును; దేహ పుష్టి, బలము, అరోగ్యము ంనినిచ్చును. అనుకూలముగ జీర్ణమగును; గురదాలకు బలంిచ్చును; ంనిని వేడినీళ్ళలో గలిపి పుచ్చుకొనిన గ్రహణి, నీళ్ళంరేచనములను కట్టును.

ఒక్కిలి దినిన శీత పైత్యము జేయును; మూత్రములో సుద్ధ బుట్టించును. దీనికి విరుగుళ్ళు 1 దానిమ్మపండు, 2 వేపగింజల రసము, 3 లవంగముల కషాయము , 4 జీర్ణౌషధములు.

జిల్లేడాకు విస్తరి :- Platter of the leaves of Asclepias Gigantea. దీనిలో భోజనము ఒక్కిలి వేడి జేయును; పీనస, క్రిమిరోగము, శూల, విషము వీనిని హరించును; సర్వాంగముల యొక్క అతివృద్ధి నణచును; తేలిక పరచును; సమస్త దోషములను హరించును.

జిల్లేడు చెట్టు:- Asciepias Gigantea & Caloatropis G. Eng Gigantic Swallow wort. సం. అర్క, క్షీరవృక్ష, హిం. మదార్, ఆక్. దీని వేరు చెక్క చూర్ణము లేక కషాయము లేక తేలిక కషాయము చేదుగ వెగటుగ నుండును; ఒక్కిలి ఉష్ణము జేయును; విరేచనము జేయును;

త్రిదోషములను, వ్రణములు, సవాయి రోగము, పొక్కులు, దురదలు, చర్మ రోగములు, కుష్టు, వాతము, గుల్మము, ఉదరము, పక్షవాతము, మూర్ఛ, పాము, తేలు విషము, క్రిమి, అభిఘాతజ్వరము, సన్నిపాతము, జీర్ణజ్వరము, వరుస జ్వరము, దగ్గు, ఒగర్పు, క్షయ, వాతపు నొప్పులు, గ్రంథులు వీనిని హరించును; నరములకు సత్తువ జేయును; శరీరతత్వమును మార్చును;

ఏనుగు కాలిరోగము, ఎగుపులు (spasms)వీనిని పోగొట్టును; దేహము లోని మలముల వెడలించును; ఋతురక్తమును జారీచేయును; నాడాపామును (Tapeworm)చంపును. ప్రసవానంతరము స్త్రీలకుండెడు వాపు(ఉబ్బు)ను నివృత్తించును. వేరు చెక్క చూర్ణపు మోతాదు పూటకు 3 మొదలు 12 గోధుమగింజల యెత్తు చొప్పున దినమునకు రెండు లేక 3 సార్లు ఇయ్యనగును. క్రమక్రమముగా మోతాదెక్కువ చేయనగును.

వేరు చెక్క చూర్ణము కంటె ఎండించిన దీని పాల చూర్ణ మెక్కువ పనిజేయును. వేరు చెక్క యొక్క తేలిక కషాయపు మోతాదు పూటకు 1 మొదలు 3 తులముల యెత్తు చొప్పున, కషాయపు మోతాదు పూటకు అరతులము మొదలు 2 తులముల యెత్తు చొప్పున దినమునకు రెండుపూటలను గాని ఒకపూట (ప్రొద్దుటపూట) ను గాని యియ్యనగును.

ఏనుగు కాలి రోగము(Elephantiasis) నకు సగము గోధుమగింజ యెత్తు రసభస్మము (Calomel) 3 గోధుమగింజల యెత్తు సురమారాయి భస్మము (Antimonial powder), 6 మొదలు 10 గోధుమగింజల యెత్తువరకు జిల్లేడువేరు చూర్ణము కలిపి 1 మాత్రజేసి 8 గంటల కొకమాత్రచొప్పున కొన్నిదినములిచ్చిన నివారణమగును.

ఆకులపైన నుండెడు తెల్లని పిండివంటిది గీచి ప్రోగుచేసి జిల్లేడు పాలలో కలిపి సుమారు గచ్చకాయలవలె మాత్రలు జేసి పాము కరిచిన మనిషికి ఒక మాత్ర తమలపాకులో చుట్టి నమిలించి మ్రింగించవలెను; ఒంటికి తిమ్మిరి పుట్టువరకు అరగంటకొకసారి ఒక మాత్ర చొప్పున ఇయ్యవలెను. ఆ వెనుక మోతాదు తగ్గించి గంటకొకసారి యియ్యవలెను. ఎట్టిస్థితిలో నయినను బాగగుటకు 9 మోతాదులకంటె ఎక్కువ నియ్యనక్కర్లేదు.

పాము కరిచిన మనిషి స్మృతి తప్పి మాత్ర ఁంగుటకు శక్తి లేక పోయిన యెడల ఆ మాత్రను నీళ్ళలో గలిపి త్రాగించ వలెను. ఁషము హరించిన వెనుక ఁరేచనౌషధఁచ్చి తేలిక ఆహార ఁయ్యవలెను. కొన్ని దినముల వరకు మత్తు ద్రవ్యములు (Stimulants) ఇయ్య కూడదు.

మాత్ర ఁంగిన వెనుక వమనమైనయెడల శీఘ్రముగ నయమగును. పాముకరచిన వెంటనే 2-3 జిల్లేడాకులు నమలి ఁంగినను. దీని వేరు నీళ్ళతో నరగదీసిన గంధము కరచినచోట పూసి, కలికము వేసి, సుమారు తులమెత్తు గంధము లోపలికిచ్చినను ఁషహారమగును. ఆకులకు ఆముదము చరిఁ వెచ్చజేసికట్టినను లేక గుప్పెడు ఆకులు గట్టిగ కట్టగట్టి మధ్యకు కోసి కోతపైన ఆముదము పూసి వెచ్చజేసి దానితో కాపడము పెట్టినను వాత మేహవాతపు నొప్పులు, ఆమవాతపు నొప్పులు (Gout), వాతగ్రంథులు కీళ్ళ నొప్పులు, సన్నిపాతము, పక్షవాతము నివారణమగును.

దీని వేరు చూర్ణమును వేపనూనెలో గలిపి ఆ నూనెలో మర్దనజేసిన వాత మేహవాతపు నొప్పులు నయమగును. పండుజిల్లేడాకులు వెచ్చజేసి రసము దీసి చెఁలో బోసిన చెఁనొప్పి, చీముకారడము కట్టును. ఆకులకు ఆముదము పూసి వెచ్చజేసి గుదస్థానమందు కట్టిన మూలవ్యాధి మెలుకలు హరించును.

జిల్లేడు కాయల చూర్ణము 12 గోధుమ గింజల యెత్తు. 12 ఁరియములు ఈ రెండు గలిపి చూర్ణించి యిచ్చిన పాండు రోగము నివర్తించును, ప్రొద్దుట సాయంకాలము ఇయ్యవలెను. మరియు నీరోగికి ప్రతిదినము అర్ధశేరు (తవ్వెడు) పాలఁరుగునీళ్ళు (Whey milk)లో తులం పావు నల్లఉప్పు గలిపి యియ్యవలెను.

వారము దినములలో నయమగును. జిల్లేడు చెట్లు తెల్లపువ్వులది శ్రేష్ఠము. దీని ప్రయోగమున గలిగెడు దారుణపువేడి మొదలగు ఁకారములకు ఁరుగుళ్ళు కొరకు జిల్లేడు పాలు చూడుడు.

జిల్లేడుదూది పరుపు :- Bed of cotton of do. వాత శ్లేష్మములను బోగొట్టును. వసంత ఋతువునందనుకూలముగ నుండును.

జిల్లేడుపాలు:- Milk of do. చిక్కగ, ఉప్పగ నుండును. శ్లేష్మోద్రేకమును, సమస్త వాతములను హరించును. పచ్చిపాలు ఉప్పుతో గలిపి పైన పూసిన స్వల్పగాయములు, ఇరుకు నొప్పులు, వెర్రికుక్క నక్కల ఁషములు హరించును. పంటిలో బెట్టిన పంటి నొప్పి మానును. వాత నొప్పులు ఇతర నొప్పులు ఉన్నచోట పూసిన నొప్పులు హరించును. కొత్తగ లేచెడు గడ్డలపైన పూసిననఁ హరించును.

వానిని పగుల జేయును. ఈ పాలు ఎండించి చేసిన చూర్ణము కుష్ఠు, సవాయి పొక్కులు, పల్లికలు, ఉబ్బు, ఉదరము, వాత నొప్పులు, ఁడువని జ్వరము, వరుస జ్వరము, దోషజ్వరము (Typhus fever), అన్ని చర్మరోగములు ఁనిని పోగొట్టును. దేహతత్వమును మంచికి మాడును. ఁరేచనము జేయును.

మోతాదు పూటకు 2 మొదలు 8 గోధుమ గింజల యెత్తు చొప్పున దినమునకు రెండుపూటలను కొన్ని వారము లియ్యవలెను, దేహదార్ఢ్యము మొదలగునఁ యోచించి క్రమక్రమముగ మోతాదెక్కువ జేయనగును. ఎండించిన పాలు జిగురుగల నీళ్ళ(In water with mucilage)పైనవేసి యిచ్చిన పురాణవాత మేహవాతపు నొప్పులు నయమగును.

మోతాదు 10 గోధుమగింజల యెత్తు చొప్పున దినమునకు మూడుపూటల నియ్యనగును. జిల్లేడు పాల వలన గలిగెడు అ౦త ౦రేచనములు మొదలగు ౦కారములకు ౦రుగుళ్ళు 1 నీలి ఆకు రసము, 2 చల్లనీళ్ళతోజేసిన కలకండ పానకము, 3 నీళ్ళతో నూరి తీసిన చింతాకు రసము, మరియు జిల్లేడుపాలు, వేరు చూర్ణము, కషాయము, పువ్వులు మొదలగువాని సేవవలన కొందరికి ౦కారము, వాంతి బుట్టును. అప్పుడు ఆముదము (Castor oil)ఒక మోతాదు లోపలికిచ్చిన న౦ నివారణమగును.

జిల్లేడు పువ్వులు:- Flowers of do. వెగటుగ నుండును. కఫము గుల్మము, మూలవ్యాధి, శూల, దగ్గు, రక్త క్షయ ెనిని హరించును. పుంసత్వమును బోగొట్టును. పచ్చి (యెండిన) పువ్వులు, ఇందుకు సమభాగము ౦రియములు నూరి మాత్రలుజేసి యిచ్చిన ఉబ్బసము (Asthma)అపస్మారము (Hysteria), మూర్ఛ(Epilepsy) ఇ౦ నివృత్తించును.

ఆయురారోగ్యవృద్ధి నిచ్చును. దీని సమూలముగాని, పుష్పములుగాని. చెక్క ఆకుగాని, వేరుగాని వాడదగియుండును. రసపు మోతాదు 1-2 తులముల యెత్తు; కషాయపు మోతాదు 2-3 తులముల యెత్తు. దీని పుష్పములకు గూడ నివే గుణములు.

తీగదురిముడి చెట్టు:- A medicinal plant. దీని రసము శీతజ్వరము, కడుపులో బల్లలు, మేహవ్రణములు ంనిని పోగొట్టును. మోతాదు 2-3 తులముల యెత్తు.

తీగెముషిణి చెట్టు:- Tiliacorn Acuminata. దీనికి కప్పతీగె అని పేరు; దీని సమూలమును నూరి నీళ్ళలో గలిపి త్రాగించిన సర్ప ంషము, ఏనుగకాలి రోగము నివృత్తించును. ఆకుల కషాయముతో కడుగు చుండిన వ్రణములు, చీముపొక్కులు మానును. రసపు మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు.

తీగెవంకాయ :- A kind of brinjal. సం. వల్లీవార్తాక, పథ్యమైనది, రుచిగ నుండును; అగ్నిదీప్తినిచ్చును. పైత్యము జేయును.

తీతుపిట్ట:- The francoline partridge. దీని మాంసము చమురు గలిగి రుచిగ యుండును, మేధస్సు, జఠరదీప్తి , కఫము, శుక్లము ీనిని వృద్ధి బొందించును; గ్రహణి, వాతము, పైత్యము , సన్నిపాతము ీనిని జయించును. దేహపుష్టి నిచ్చును.

తీపి గుణము:- Properties of sweetness. అనగా తీపిగల పదార్థములు సామాన్యముగ రుచిబుట్టించును. త్రిదోషహరమైనది. నోటిలో నీళ్లు ఁశేషముగ నూరును. వంటినీరు నీడ్చును.

జీర్ణము, బలము జేయును. అఁుతముగ పుచ్చుకొనిన ఁదాహము, క్రిఁుని బుట్టించును. ఁరేచనబద్ధము, అగ్నిమాంద్యము జేయును. దీనికి ఁరుగుళ్ళు 1 వేపగింజల రసము, 2 లవంగములు లేక ీని కషాయము, 3 కరక్కాయ బెరడు.

తుంగకోడి:- ఉల్లకోడి చూడుడు.

తుంగచాప:- A mat of buirush grass. సౌఖ్యముగ నుండును.
కఫవాతముల నణచును వర్షకాల, అన్ని కాలములయందు అనుకూలముగ నుండును. సన్న తుంగ చాప వేసఁ కాలమునందు ఁక్కిలి అనుకూలముగ నుండును.

తుంగభద్రోదకము:- Water of the Tungabhadra river.చల్లగ, నిర్మలముగ, ఆరోగ్యముగ నుండును. ీర్యవృద్ధిని, బలము నిచ్చును. త్రిదోషహరమై పథ్యముగ నుండును.

తుంగముస్తలు:- Cyperus. Rotundus, Eng.nut grass. సం. ముస్తక, హిం. మోథా.
తుగముస్తలు, భద్రముస్తలు, నగరముస్తలు, కైవర్తముస్తలు అని నాలుగు జాతులు. యిఁ గడ్డిజాతి లోనిఁ. ీని దుంపలను వుపయోగింతురు, తుంగముముస్తలు పొడవుగా, కొద్దిగ లావుగా, కొన్ని గుండ్రముగ, నల్లగా, పీచుగలిగి లోపల తెల్లగ, కొన్ని గౌరవర్ణముగ నుండి, సువాసన గలిగియుండును.

భద్రముస్తలు చిన్నఁగా, కొద్దిగ పొడవుగా, నల్లగా, పీచుగలిగి సువాసనగా నుండును. యీ రెండు జాతులును మెట్టప్రదేశములలోను, తడిగల భూములలోను, ఁస్తారముగ లేచును. నాగరముస్తలు నీటిలోను, పూటప్రదేశములలోను లేచును. యీ తీగ పెద్దఁగా, పొడవైన ఆకులు గలిగి మధ్య మూడు పలకలు గలిగిన కాడ లేచును.

ీని దుంపలు శొంఠి యాకారముగా పలవలు గలిగియుండును. కైవర్త ముస్తలు నీటిప్రదేశములలో బయలు దేరును. దీని దుంపలు చిన్నఁగా పీచులేక నల్లగా, నున్నగా ఒక దానితోనొకటి తీగెలు దూరముగా కలిసియుండును. తుంగముస్తలన్నియు, వగరు, చేదురుచులు గలిగి శీతీర్యము గలిగియుండును.

ీనిని శుద్ధిచేసి వాడు పద్ధతులు గలవు. యీదుంపలను చితుక గొట్టి, నీళ్ళతో నూరి తీసిన రసముగాని, కషాయముగాని యిచ్చిన పైత్యము, కఫమును పోగొట్టును. చెమట బుట్టించును.

జఠరదీప్తి నిచ్చును. దేహకార్శ్యము, రక్త పైత్యము, పైత్యజ్వరములు, ఁరేచనములు, గ్రహణి, అతిసారము, జ్వరాతిసారం, ఁసర్పి, కుష్టు, దురద, ఁషము, ఁదాహము, ప్రమేహము, క్రిఁురోగము, దంత రోగములు, జ్వరము, ఉబ్బు రోగము ీనిని హరించును.

మూత్రమును బాగుగ వెడలించును. స్త్రీలు బహిష్టుయగు ధాతువును శుభ్రపరచును. మూత్రపుసంచిలో పుట్టు రాళ్ళను హరించును. రక్తనాడులను ఁప్పును. సెగ రోగమును మాన్పును.

దుర్గంధ పదార్థముల వలన గలుగు రోగముల బోగొట్టును. బుద్ధిని హెచ్చించును. జలుబు, తలనొప్పి, పీనస రోగమును, మూలవ్యాధిని హరించును. ముఖకాంతి నిచ్చును, హృద్రోగమును, పాండురోగమును అణచును. పొట్టకు బలఁచ్చును. జీర్ణము చేయును. దీని దుంపలను నీళ్ళతోనూరి స్థనములకు పట్టించు చుండిన పాలను వృద్ధిపొందించును.

ఎండించిన చూర్ణము కురుపులను మాన్పును; దీని చూర్ణము, కస్తూరి పసుపు చూర్ణము పెసర పిండిలో కలిపి శరీరమునకు రాసుకొనుచుండిన లేక నలుగు పెట్టుకొనుచుండిన శరీరమునకు మృదుత్వము, కాంతి నిచ్చుటయే గాక చర్మరోగములను హరించును. తుంగముస్తలు, రక్తచందనము, వట్టివేళ్ళు, పర్పాటకము, ముత్తువ పులగము, శొంఠి ఁని కషాయము ఇచ్చుచుండిన పైత్యజ్వరములు, దాహము తగ్గును.

తలలోని నరములకు సత్తువ జేయును. ధాతుపుష్టి నిచ్చును. ఆకలి బుట్టించును. కడుపులోని గడ్డలను, వాపును హరించును. స్వరమును జెరచును. దీనికి ఁరుగుడు శర్కర, మోతాదు 2 మొదలు 4 అణాల యెత్తువరకు. దీనిని ధూపద్రవ్యముగను వాడుదురు.

తుంబురులు:- Zanthoxylum Alatum Z. Hostile. సం. తుంబురు, సౌరభ, మహాముని హిం. తుంబురు. ఁని రసము లేక కషాయము కారముగ, చేదుగ నుండును. వాతము, కఫము, శూల, కడుపుబ్బు, ఉదరరోగము, బల్లలు, క్రిఁరోగము ఁనిని హరించును. జఠరాగ్నిని వృద్ధిబొందించును.

రసపు మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు. కషాయపు మోతాదు 2 మొదలు 5 తులముల యెత్తు వరకు. యీ ఁత్తుల చూర్ణముతో పండ్లు తోముకొనిన పండ్లుసలుపు, పోటు, వాపు, రక్తముపడుట మొదలగు దంతరోగములను హరించును.

తుత్తనాగము, దీని భస్మము:- Sulphate of Zinc. ఇది గనులలో పుట్టు సన్న కళ్ళసత్తు. దీనిని రంగమనియు నందురు. క్రమముగ శుద్ధిచేసి చేసిన దీని భస్మము మేహశాంతి, పైత్యశాంతి జేయును.

ప్రమేహము, సెగరోగము, ఇంద్రియ స్థలనము వలన గలిగిన నీరసము, కుసుమ రోగము, మూర్ఛ, ఆహిక జ్వరము, రక్త మూలము, మాంసపు కండల ఈడ్పు. పీకడము, పోటు, ఉక్కిసదగ్గు అనగా కోరింతదగ్గు (Hooping cough)ఁనిని పోగొట్టును. తుత్తనాగము యొక్క చూర్ణము లేక దీనితో చేసిన పలాస్త్రీ చర్మము ఊడిపోవడము, రసి కారు వ్రణములు.

చర్మము పైన పుండుకావడము (Superficial inflammation) ఁనిని మాన్పును. దీనితో చేసిన కాటుక నేత్రరోగముల బోనణచును. భస్మము యొక్క మోతాదు పూటకు 1-2 గోధుమగింజలయెత్తు. అపరిశుద్ధతుత్తనాగ భస్మ సేవవలన మేహ పైత్యరోగములు జయించును.

తుత్తరి బెండ చెట్టు:- Malya Rotandifolia & Sida Rhombifolia, Eng, Mallow tree. సం. అతిబలా, వాట్యపుష్పికా, ఘుటా, హిం. కొంగయి, కంఘి. దీనిని ముద్రబెండ అనియు దువ్వెన చెట్టనియు వాడుదురు.

దీని ఆకులు, మృదువుగ, జిగటగలిగియుండును; మృదువు పరచును; మేహశాంతి జేయును. దేహములోని మలములను వెడలించును; శుభ్రపరచును. దీని యాకు నూరికట్టిన గాయమును మాన్పును; గడ్డలను మెత్తగచేసి పక్వ పరచును; వ్రణములకు శుభ్రపరచి మాన్పును.

ఆకు రసము లోపలికిచ్చిన సెగరోగము నివారణమగును. మోతాదు పూటకు 2-3 తు॥ల ఎత్తు చొప్పున 5-6 దినములు పుచ్చుకొనవలెను. దీని వేరు యొక్క కషాయము మూత్రమును జారీ చేయును.

మేహ పైత్యముల నివృత్తించును; దేహపుష్టి, ీర్యవృద్ధి జేయును. దీని ిత్తనములు మేహశాంతి, ీర్యపుష్టి, దేహపుష్టి జేయును; ఆవు పాలను కళాయిపాత్రలోగాని, కుండలోగాని పోసి పొయిీదనుంచి దీని ముదురు పచ్చివేరుతో త్రిప్పుచుండిన, క్రమముగ పాలు గట్టిపడి చూర్ణమగును.

దానిని సేించిన ిక్కిలి దేహపుష్టి, ీర్యపుష్టి, మేహశాంతి జేయును. కొద్దిగ శర్కర గలిపి ఆవుపాలతో పుచ్చుకొన నగును. మోతాదు పూటకు బేడెత్తు మొదలు పావలా యెత్తు వరకు. దీని సమూలము యొక్క కషాయము కొన్ని దినములు ిడువకుండ పుచ్చుకొనిన సమస్తరోగములు నివృత్తించును.

మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు. దీని యాకు ఆముదముతో మంగలమున వెచ్చజేసి గడ్డలకు, గాయములకు, దెబ్బలకు కాపడిిచ్చిన మృదువు పరచును; నొప్పి తీయును.

తుికికాయ: -Embryopteris Glutinifera, Diospyros Embryopteris, Eng Wild mangosteen. సం. తిందుక. హిం. తిందు, గాబ్. దీనిని తునికి చెట్టని, తుిమ్మెదచానచెట్టని అందురు. ఇది యొక వృక్షము. చిన్న పెద్ద రెండు జాతులు. చిన్న నిమ్మకాయల బోలిన కాయలు పండ్లు వుండును.

దీని పండ్లు, గింజలు, చెక్కయు వాడుదురు. ీని రసము గాని, కషాయము గాని వగరు, చేదురుచులు గలిగియుండును. ఇి వ్రణము, వాతము, పైత్యరోగము ీనిని హరించును. రసము యొక్క మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు చొప్పున, కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు వరకు.

తుికి పండు:- Fruit of do.తీపి, చేదు, వగరు, రుచులు గలిగి యుండును; గ్రహణి, మేహము, కఫము, పైత్యము ీనిని హరించును; చలవ జేయును; బుద్ధి బలము నిచ్చును; వాత శరీరులకు జబ్బుచేయును; దీనికి ిరుగుళ్ళు 1 గరమసాల, 2పొగడపండు.

తుమ్మ చెట్టు:- నల్ల తుమ్మ చెట్టు చూడుడు.

తుిమ్మకూర:- Phlomis Indica, P. Zeylanica. సం. ద్రోణపుష్పి హిం. గూమా. ఇది ఏటేటా లేచెడు చిన్నమొక్క, తెల్లని ఎఱ్ఱని చిన్నపువ్వులుండు రెండుజాతులు గలవు. దీని ఆకుపసరు లేక సమూల కషాయము చేదుగ, వగరుగ నుండును; వేడి జేయును; నులి పురుగులు. గుల్మము, కఫము, మూలవ్యాధి, సర్ప ిషము, వాతము, దద్దుర్లు ీనిని పోగొట్టును.

దీని ఆకుకూర వండి పుచ్చుకొందురు, గ్రహణి రోగికిని, పైన చెప్పిన రోగములు గలవారికి పథ్యముగ నుండును ఆకుపసరు మోతాదు 3-4 తులముల యెత్తు. కషాయపు మోతాదు 3 మొదలు 5 తులముల యెత్తువరకు. దీనిలో పెద్దజాతికి యేనుగతుిమ్మ అందురు పైగుణములే కలిగి యుండును.

తుమ్మెద గూటిమన్ను:- **Earth of the nest of black bee.** దీనిని పైన పూసిన వాతగ్రంధులు, కంటి రెప్పల ీుద అగు కురుపులు మానును.

తుమ్మెదమాఁిడి చెట్టు:- **Mangnifera Sylvatica.** సం. కోశామ్ర, వనామ్ర, జంతుపాదప, హిం. కెశోడా. ఇది మాఁిడి చెట్టును పోలియుండును ఆకులు, కాయలు చిన్నఁగనుండును. దీని తొక్కలో తుమ్మెదవంటి యొక పురుగుండును.

దీని చెక్క, కాయపండు, టెంక వుపయోగింతురు, దీని మాను చెక్క యొక్క రసము గాని, కషాయము గాని కుష్ఠు, శోభి, రక్త పిత్తము, శ్లేష్మము, వ్రణములను కుసుమరోగము బోగొట్టును. దీని పచ్చికాయ పుల్లగ నుండును. పైత్యకరము, వాతము హరించును. దీని పండు తియ్యగనుండును.

కఫవాతములను హరించును. జఠరదీప్తి నిచ్చును. టెంకలోని పప్పు వగరుగ నుండును. జఠరదీప్తి నిచ్చును. పైత్యవాతములను హరించును. దీని పప్పునుండి తీసిన తైలము శరీరమున వేగముగ వ్యాపించును; క్రిఁిరోగము, కుష్టు, వ్రణములను, చర్మరోగములను హరించును; రసపు మోతాదు 2-3 తులములు. కషాయపు మోతాదు 3-4 తులముల యెత్తు వరకు.

తురక వేప చెట్టు:- **Melia Azadirachta- variety of , Eng. The Perisian Lilac.** సం. భూతిక. దీని మ్రానుపట్ట, కాయ, ఆకులు పువ్వులు వేడి జేసి ఆర్చును; చేదుగ నుండును; పైత్యమును హరించును; దేహములోని మలముల వెడలించును; కుళ్ళునాపును; గడ్డల కరిగించును, ిషమును ిరుచును.

దీని పువ్వులు, ఆకులు తలకు కట్టిన తలనొప్పి (**Nervous head-ache**) నిమ్మళించును. ఆకుల రసము లోపలికిచ్చిన క్రిఁి హరించును; మూత్రములో రాతిని హరించును; మలమూత్రములు గాఁించును; ఋతురక్తమును జారీ చేయును; ఋతుశూలను కట్టును; వాతపు ఉబ్బును, సుఖజాడ్యము, జ్వరమును మాన్పును.

దీని ఆకుల కషాయము అపస్మారము (**Hysteria**)ను పోగొట్టును; ిరేచనమును కట్టును; పొట్టకు బలము జేయును; ఆకులు, పట్ట ీని రసము కుష్టు, గండమాల రోగములు పోగొట్టును. ీనిని లోపలి కియ్యవచ్చును. పైన పూయనగును. పువ్వులు నూరి కట్టిన వ్రణములలోని పురుగులు చచ్చును;

వంటికి పూసిన చర్మవ్యాధులు నిమ్మళించును. పండు ిషము గలదిగాని కుష్టు, గండమాల రోగములు పోగొట్టును. పండ్లను మెడలో కట్టిన అటువ్యాధులు తగల నేరవు, దీని ిత్తులను నూరి పూసిన వాత, మేహవాతపు నొప్పులు నిమ్మళించును.

దీని పండు ిత్తులను దండలుగ గుచ్చి గుమ్మములలోను, వసారాలలోను కట్టిన మరిడి జాడ్యము మొదలగు ిషవాయువు వలన వచ్చెడు రోగములు (**Epidemics**) రాకుండ నాపును. దీని ిత్తుల నూనెకు వేపనూనెకు గల గుణములు గలవు. దీని జిగురు ప్లీహరోగము (**Enlargement of spleen**)ను హరించును. వేరు చెక్క క్రిఁిని హరించును.

దీని మ్రానులో వేపకల్లువంటి కల్లు పుట్టును. దానికిని వేపకల్లు గుణములు గలిగియుండును. ఆకు రసము యొక్క మోతాదు 3-4 తులముల యెత్తు. కషాయపు మోతాదు పూటకు 21/2 మొదలు 5 తులముల యెత్తువరకు.

స్త్రీ బహిష్టు అయిన నాలుగు దినములలో ప్రొద్దుట పూట్లను పూటకు 5-6 తులముల యెత్తు ఆకు రసముతో కొద్దిగ ిరియములు చూర్ణము గలిపి యిచ్చిన ఋతుశూల కట్టును. పప్పు, నెయ్యి, అన్నము, పాలు, పథ్యము.

ఆ నాలుగు దినములు చేయవలెను. మరియు ిరియాలు చూర్ణము అరతులము, నేలవుసిరిక ఆకు అరతులం, తురక వేపఆకు 1 తు॥ తురక వేప ఆకు రసముతో మెత్తగనూరి కుంకుడు గింజలవలె మాత్రలు కట్టి పూటకు 2 మాత్రలు చొప్పున బహిష్టురైయెన 3 దినములున్ను, వుదయము సాయంకాలముల యందు మంచినీళ్ళతో సేంచి పాలు అన్నముగాని, గంజన్నముగాని వుప్పులేకుండ భోజనము తినిన కఠిన ఋతుశూలలు మానును.

తురుష్కము:- Actineia Eseceisa, Liquidamber Orientalis. Eng. Liquid storax. సం. సిల్హక, తురుష్క, ధూమ్రవర్ణ, హిం. సిరలాస్. ఇది తురుష్క దేశమున బుట్టు అందుగ చెట్టుజిగురు.

దీనిని శిలారసమనియు, మడ్డిపాలనియునందురు; సువాసనగా, చేదుగా జిగటగా నుండును; వేడి చేయును; వాతము, నీరసము, జలోదరము, కుష్టు ంనిని హరించును; దేవతా ప్రియమైనది.

దగ్గులు, ఊపిరితిత్తుల యొక్క జబ్బులను హరించును. జ్వరములు, శరీరముమంట, చిడుమును హరించును. దీని ధూపము ిక్కిలి సువాసనగ నుండును; ిక్కిలి ఆరోగ్యకరమైనది.

తులసి:- Ocimum Vilosum. Eng. Sacred basil. సం. స్వేత తులసి, సితార్జక, హిం. సాదాతులసి. అనగా లక్ష్మీతులసి; దీని ఆకు రసము లేక కషాయము లేక వేరు కషాయము కొంచెము చేదుగా, కారముగా నుండును; ఊష్ణము జేయును; జ్వరమును, కఫవాతములను, శ్లేష్మము, దగ్గు, క్రిిరోగమును గొట్టును; రుచిబుట్టించును; బుద్ధిని హెచ్చించును, జఠరదీప్తి నిచ్చును; రసమును, రసదోషమును, ిరచును.

రసము యొక్క మోతాదు పూటకు 1-2 తులముల యెత్తు కషాయపు మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు వరకు మరియు దీనికిని కృష్ణతులసి గుణములు గలిగి యుండునుగాని కృష్ణతులసి ఎక్కువబలముగ పనిజేయును.

కృష్ణ తులసి చూడుడు తులసిని దొడ్లలో వేసి పెంచుచుండిన దానిగాలి వలన ిశూచి మొదలగు అంటువ్యాధులను రాకుండ జేయును. ప్రతి దినము 5 తులసి దళములను ఉదయము పూటను సేించు చుండిన త్రిదోషములను హరించి ఆరోగ్యము నిచ్చును.

తువరిమన్ను:- Silicate of Alumina Saurashtra mrittika. సం. సౌరాష్ట్రిక సురమృత్తిక, కాంక్షి, హిం. గోపిచందన్. ఇది సౌరాష్ట్రదేశము (Surat)

నందు పుట్టిన పసుపుపచ్చని మట్టి, పచ్చని కణికలువలె వచ్చును. దీనిని గోపిచందన మందురు. కొందరు తిరుమణిగా ధరింతురు.

యిది ఉపరసములలో నొకటి, వగరుగ నుండును; లోపలి అవయవముల రక్త స్రావనము కట్టును. కంఠరోగము, దురద, కుష్టు, సర్పి, దుష్టవ్రణములు, నాడీవ్రణములు, లూతమనెడు కంటికొలికిలో బుట్టెడు వ్రణము, అపస్మారము, ప్రదరము, ిషము, వాత పైత్య దోషములను హరించును.

దీనిని పైన పూయనగును, లోపలికిని యియ్యవచ్చును. గర్భపాతమునకు తులసియాకు రసముతో ఇచ్చిన గర్భము నిలుపును, గర్భములో పిండము తిరుగకుండినపుడు దీని నిచ్చిన పిండమునకు చలనము కలుగును. మోతాదు పూటకు 2 మొదలు 4 చిన్నముల యెత్తువరకు.

తూటికూర:- Pistia Stratiotes A.certain herb that grows in tanks. సం. కుంభికా, వారిపర్ణీ, హిం. జల్‌కుంభి. దీని యాకు చేదుగా, కారముగా, తియ్యగ నుండును.

శీత ీర్యము గలది. కుష్టు, రక్తదోషము, జ్వరము, దురదలను బోగొట్టును. గురుత్వము, వాతము, శ్లేష్మము జేయును. రుచిబుట్టించును. అండవృద్ధి నణచును. రక్త పైత్యమును హరించును. దీని ఆకులు కూరగా వండి తిందురు.

తూతికపళ్ళు:- Morus Indica, M. Alba Eng Indian Mulberries. తూల, హిం. షహతుత్. ీనిని పూతికపండ్లనియు, కంబలి చెట్టు పండ్లనియు నందురు, ఇ బాగుగ పండిని నల్లగను, తియ్యగ, పుల్లగ నుండును. బాగుగ పండిని ఎర్రగను పుల్లగ నుండును.

ఈ పండ్లు ఉష్ణముజేసి చలవ జేయును. శుభ్రమయిన రక్తమును బుట్టించును. గుండెలకు, తెల్లదబ్బకు, గురదాలకు; (ఉలవకాయ (kidneys)మేలు జేయును. పొట్టకు బలిచ్చును. తాపమును హరించును. రుచి బుట్టించును.

తూనీవృక్షము:- నందివృక్షము చూడుడు.

తూర్పు గాలి గుణము:- అష్టదిక్కుల గాలి చూడుడు.

తృణధాన్యము:- A sort of wild paddy.అనగా గురుగులు, దిసకలు మొదలగు గడ్డిధాన్యము. ీని అన్నము తేలికగా నుండును. వాతమును హరించును. కఫపైత్యములను గొట్టును. మనోికాసత నిచ్చును.

తృణ పంచమూలములు:- Compound of five drugs. దర్భ, కుందురెల్లు, తిప్పరెల్లు, రెల్లు, కిక్కసగడ్డి. ీని వేళ్ళ కషాయము పైత్యము జ్వరము, ఎక్కిళ్ళు, శ్వాస ీనిని హరించును. మూత్రము జారీచేయును.

తెక్కలి చెట్టు:- నెల్లి, చిరునెల్లి చెట్టు చూడుడు.

తెగడ:- ఇది తెల్లతెగడ, యఱ్ఱతెగడ, నల్ల తెగడ యను మూడు జాతులు. ఇందు తెల్లతెగడ శ్రేష్ఠము. తెల్లతెగడ చూడుడు.

తెలగ పిండి:- Oil cake of Gingily Seeds. దీని కూర రుచిగ నుండును. చలవను గొట్టును. వంటి నీరు దీయును. రక్తమునకు వేడి బుట్టించును. స్త్రీలకు పాలుబడజేయును. గుదరోగమును, ఉబ్బురోగమును హరించును. మేహపైత్య రోగములను హెచ్చించును.

ఉష్ణత్వముగలవారికి నష్టము జేయును. తెలగపిండి భోజనముతో పుచ్చుకొనిన పైగుణముల నిచ్చుటయేగాక బలము జేయును. వాతమును హరించును. జఠరాగ్నిని మండగింపజేయును.

దీనికి ౘరుగుళ్ళు 1 నూనె, 2 కలినీళ్ళు. తెలగపిండిని వూరుపిండిగా చేసికొనిన అనగా తెలగపిండి దంచి ఉప్పు, కారము, జీలకఱ్ఱ మొదలగు రసవర్గములు గలిపి నీటిలో వూరబెట్టి పొగిచినది రుచిగానుండును. దీనికిన్నీ పైన చెప్పిన సుగుణ దుర్గుణములే యుండును. దీనినే వడియములుగా పెట్టి యెండించి పుచ్చుకొందురు. అపథ్యమైనది.

తెలకపిండి తినిన ఆవుపాలు:- Milk of cow fed on oil cake. ఆవుపాలు చూడుడు.

తెలగ పిండి ఆకుకూర:- పిండికొండ చూడుడు.

తెల్లఉమ్మెత్త:- White Dhatura. ఉమ్మెత్త చూడుడు.

తెల్లఉలవలు:- Horse gram white variety. ఉలవలు చూడుడు.

తెల్లఎలుక మాంసము:- Flesh of the white Rat. త్రిదోషములను హరించును. రుచిగ నుండును. ౘరేచనము జేయును. తేలిక నిచ్చును. పథ్యమైనది.

తెల్లకంబళి: -White cumbly. వేడి నిచ్చును. చలవను, కఫమును, సమస్త వాతములను అణచును. పైత్యమును హెచ్చించును. శీతకాలమున అనుకూలముగ నుండును.

తెల్లకలిగొట్టు:- కలిగొట్టు చూడుడు.

తెల్లకలువ, నల్లకలువ, ఎఱ్ఱకలువ, తెల్లతామర, ఎఱ్ఱతామర, ౕని కేసరములు అనగా కింజల్కములు, కర్ణిక, బీజములు, నాళములు, ౕని సామాన్యగుణము:- Anthers, seed vessels, stalks or films of water lily, white, blue, red and lotus white and red. కొద్ది తీపి వగరురుచులు గలిగియుండును. పైత్యశ్లేష్మజ్వరములను బోగొట్టును, గర్భమును నిలుపును, చర్ది, ౘదాహము, అతిసారము, ప్రదరమను యోనిరోగము ౕనిని హరించును. చలవ, మేహశాంతి జేయును. కండ్లకు చలవ జేయును.

తెల్లకలువగడ్డ:- **Nymphoea Lotus-white water lily tuber of .** సం. కుముద, ధవళోత్పల హిం. కుయీా, కుముద్. దీని రసము కషాయము లేక చూర్ణము వెగటుగా, రుచిగా నుండును. పైత్య శ్లేష్మములను హరించును. ిక్కిలి మేహహరమైనది. తెల్ల కుసుమను పోగొట్టును.

రసము యొక్క మోతాదు పూటకు 4-5 తులముల యెత్తు. కషాయపు మోతాదు 3 మొదలు 6 తులముల యెత్తు వరకు. చూర్ణపు మోతాదు బేడెత్తు మొదలు పావలాయెత్తువరకు.

తెల్లకాకరకాయ (పెద్దది):- కామంచిపూరి చూడుడు.

తెల్లకామంచి పూరి:- కామంచి పూరి చూడుడు.

తెల్లకూర వేరు:- **Lavendula Carnasa white variety.** శీత పైత్యము, తాపము, వాంతి ినిని హరించును. పైత్యజ్వరము వలన బుట్టిన ిదాహమును, తాపమును బోగొట్టును.

తెల్లకోడి మాంసము:- **Flesh of white fowl.** చమురు గలిగి రుచిగ నుండును. జఠరదీప్తిని, ిక్కిలి ిర్యవృద్ధిని, దేహపుష్టి, బలమును యిచ్చును. ఉష్ణము జేయును.

తెల్లగన్నేరు, ఎఱ్ఱగన్నేరు, వాడగన్నేరు:- **Nerium Odorum. Eng Sweet scented oleander white and red variety.** సం, కరిర, హయమారక, చండాతక హిం.

ఇి సన్నపాటి ఆకులు గలిగి తెల్లని లేక యెఱ్ఱని పువ్వులు బూయును. ఇి ఈ జాతి పువ్వులనియు పూజార్హ మైనిి. ిని వేరు నూరి నేతిలోగాని, నూనెలోగాని, ఉడికించినది గాని, వేరుగంధము గాని, నూరినదిగాని పైనపూయుటవలన కఠినమగు కుష్టులు, దురదలు, చర్మముపైన పొలుసులువలె కాపడము, దద్దుర్లు, పొక్కులు, జంతుిషము, వంటి ిద చీరపేలు, పురుగులు.

బొొట్టు పెట్టుకొనుచోట పుట్టెడు దురద, పుండు, గజ్జి, చిడుము మొదలగు చర్మరోగములు బోగొట్టును. వేరును నేతిలో వేయించి ఆ నెయ్యి లింగమునకు బూసిన ిర్యస్థంభన. లింగమునకు బలమును గలుగును. దీని వేరు చెక్క లేక ఆకు నూరి కట్టిన గడ్డలు, కంతులు, తామర హరించును.

ఆకుల కషాయము వెచ్చనిది పైనపోయుటవలన వాపులు హరించును. వేరు రసము కండ్లలో వేసిన కండ్లవెంట నీరుకారు నేత్రరోగము మానును. దీని వేరు, పువ్వులు తినిన దారుణ ిషమై చంపును. దీని ిషచిహ్నములు నరముల బలహీనత, ముంతగుండె (heart) పని నిలిచిపోవడము అనగా నాడి కనపడకుండడము గలుగును.

దీనికి ిరుగుళ్ళు 1 నీళ్ళతోనూరి తీసిన కరక్కాయల రసము లేక కషాయము, 2 కుంకుడు కాయలు కొట్టి నీళ్ళు పోసి పిసికి తీసిన రసము. తెల్లగన్నేరు, ఎఱ్ఱగన్నేరు చెట్లు ఒంటి రేక పువ్వులు పూచును.

ఎఱ్ఱగన్నేరులో ఎఱ్ఱని పువ్వులు పూచునిి; గులాబి, ఊదారంగు పువ్వులుపూచునిి రెండుజాతులు. వాడగన్నేరు చెట్టు గులాబిపువ్వుల రంగుగల ముద్దుపువ్వులు పూయును. ఇది అన్నియు ఒకజాతిచెట్లు, ిని గుణములు సమానము గావున యేజాతి చెట్టు అయినను పైన వ్రాయబడిన పనుల కుపయోగించనగును.

ఈ పుష్పధారణము వలన, తలదురద, రక్త దోషమును హరించును. తలవెంట్రుకలకు బలమిచ్చును. పేనుకొరకడము మొదలగు దోషములను బోనణచును.

తెల్లగఱిక:- గరిక చూడుడు.

తెల్లగల్జేరు, ఎఱ్ఱగల్జేరు, నల్లగల్జేరు:- Boerhavia Diffusa-white red and black varieties. B. Repens.

సం. పునర్నవ, శోభఘ్ని. హిం. విషఖపరా. యీ మూడుజాతులలో తెల్లగల్జేరు శ్రేష్టము. దీని వేళ్ళు లేక ఆకురసము లేక సమూల కషాయము, చూర్ణము చిరుచేదు, వగరుగ నుండును.

వేడి జేసి ఆర్చును. వాతము, కాస, శ్వాస, ఉదరరోగము, మూలవ్యాధి, ఉబ్బు, కామిల, జ్వరము, గుల్మము, పాండువు, హృద్రోగము, క్షయ, కార్జము. తెల్లదబ్బ దీనిలో పుండగురోగము, మందాగ్ని దీనిని హరించును. విరేచనము జేయును.

హృదయము (heart) యొక్క బలహీనత వల్ల వచ్చిన ఉబ్బును, మూత్రపిండములను (kidneys) బాగు చేసి మూత్రము అధిక పరచును. ఉబ్బును హరించును. విషమును హరించును.

దీని ముదురు వేళ్ళను పాలమిరియ దవంచి చూర్ణము జేసి ప్రాతః కాలమందు బెల్లము, నెయ్యి గలిపి పుచ్చుకొనిన మూలవ్యాధి, ఋతురక్తబంధమును, పాండురోగము, ఉదరము శ్వాస, కఫము, వాతము, అరుచి, గుల్మము, అష్టశూలలు, ఉబ్బు దీనిని బోగొట్టును.

ఒక మాసము సేవించిన కుష్టురోగమును పోగొట్టును. మిక్కిలి ఆయుర్వృద్ధిని అరోగ్యమును ఇచ్చును. దీని వేరు ఆనునేతిలో నరగదీసి కండ్లకు అంజనము వేసిన పువ్వులను, తేనెతో నరగ దీసి వేసిన కండ్లదురదలు, నీళ్ళు కారుట, ఎరుపులు బోవును, దీని వేరు నీళ్ళలోగాని, గోమయరసముతో గాని అరగదీసి కండ్లకు బెట్టిన తిమిరము, రేజీకటి నయమగును.

దీని యాకురసము సుమారు 1 తులము పెరుగులో గలిపి ఉదయం, సాయంకాలములు పుచ్చుకుని పెరుగు అన్నము వుప్పులేకుండ తినిన కామిలరోగము హరించును. యిటుల 3 దినములు చేయవలెను. దీని వేరు గంధము, మిరియం గంధము తీసి కండ్లకు కలికం వేసిన స్త్రీసంగమ దోషము హరించును.

దీని ఆకు దంచి వెచ్చజేసి కట్టిన వృషణముల వాపును తగ్గించును. దీని ఆకు కూరవండి నేతిలో పొగిచి పుచ్చుకొనిన ఉబ్బు మొదలగు పైనజెప్పిన రోగముల నణచును; ఆ రోగులకు పథ్యముగ నుండును.

గల్జేరు సమూల రసములో ఘాటు సారాయి (brandy)కలిపి పుచ్చుకొనిన కాళ్ళుచేతుల ఉబ్బులు, నొప్పులు, కడుపు నొప్పి, విషము, వ్రణము దీనిని హరించును. చెడిపోయిన శ్లేష్మమును, పైత్యమును, రక్తమును బాగుపరచును. పొట్టను మృదువు పరచును. దీని ఆకు కూరకును, సరాయి వలె కాచితీసిన దీని అరఖునకును ఇవే గుణములు.

దీనిని యెక్కువ దినములు సేవించిన గొంతుకనొప్పి దెచ్చును. దీనికి విరుగుడు కాహు, సమూల రసపు మోతాదు పూటకు 2 మొదలు 4 తులముల యెత్తు వరకు. కషాయపు మోతాదు పూటకు 3 మొదలు 6

తులముల యెత్తు వరకు. సమూల చూర్ణపు మోతాదు బేడెత్తు మొదలు పావలా యెత్తు చొప్పున దినమునకు రెండుపూటల నియ్యనగును.

ఎర్రగన్నేరు, నల్ల గన్నేరునకును ఇవే గుణములు గాని తెల్లగన్నేరునకు గుణమధికము. దీని ఆకులతో రసవర్గములు వేసి పెట్టిన వడియములు నేతిలో వేపుకుని తినిన గుల్మము, కఫము, కుష్టు, వుబ్బు, కా◌ల రోగాలకు పథ్యముగ నుండును.

తెల్లగురి◌ంద చెట్టు:- గులి◌ంద చెట్టు చూడుడు.

తెల్లగులాబి పువ్వు:- గులాబీ పువ్వులు చూడుడు.

తెల్లచంద్ర చెట్టు:- చంద్ర చెట్టు చూడుడు.

తెల్లచక్ర కేళీ పండు:- చక్ర కేళీ అరటి పండు చూడుడు.

తెల్లచేమకూర:- **Colocasia Antiquorum- White variety.** రుచిగా నుండును. జఠరదీప్తి నిచ్చును. మేధస్సు నణచును. క్రి◌రోగములను, మూలవ్యాధిని, అరుచిని బోగొట్టును. ◌ర్యమునకు చలవ జేయును. మలమూత్రములను ◌డిపించును.

తెల్ల చిలక కూర:- చిలక కూర చూడుడు.

తెల్ల చెరుకు:- **White sugarcane.** చెరుకు చూడుడు.

తెల్లజిల్లేడు:- **Asclepias Gigantea-white flowers of.**సం. రాజార్క, శ్వేతార్క, హిం.సఫేద్ ఆక్, సఫేద్ మదార్. జిల్లేడు చెట్టును, తెల్ల జిల్లేడు చెట్టును సమాన గుణములు గల◌.

అయినను తెల్ల జిల్లేడు చెట్టు శ్రేష్ఠము, బలముగ పనిజేయును. కావున సాధ్యమయిన యెడల తెల్ల జిల్లేడు చెట్టు నుపయోగించనగును. దీని నుపయోగించు ◌ధములు, మోతాదులు, ◌రుగుళ్ళు గూర్చి జిల్లేడు చెట్టు, జిల్లెడు పాలు, జిల్లేడు పువ్వులు చూడుడు.

తెల్లజొన్నలు:- **Cholum white.** జొన్నలు చూడుడు.

తెల్ల తామర పువ్వు:- **Nelum biunc Speciosum- Eng. white lotus.** సం. పుండరక, శ్వేతపద్మం, హిం. సఫేద్ కమల. దీనిని ప్రపౌండరీక మందురు. దీని రసము లేక కషాయము తీపి, వగరు చేదు రుచులు గలిగియుండును. చలువ మేహశాంతి జేయును.

కర్ణ, నేత్రరోగములను శాంతి పరచును. రక్త దోషము, రక్త పైత్యము, కఫము, పైత్యము, శ్రమ, శరీరతాపము, దాహము, జ్వరము ◌నిని హరించును. వ్రణములను మాన్పును. స్ఫోటములను శాంతి పరచును.

రసపు మోతాదు 1-2 తులముల యెత్తు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు వరకు. నాళములు, కింజల్కములు, బీజముల యొక్క గుణము తెల్లకలువ చూడుడు.

తెల్లతామర, కింజల్కములు, నాళములు, బీజములు:- Anthers, films & seed of white Lotus. నాళములను సంస్కృతమున మృణాళ, పద్మనాళ, నళినీరుహాయనియు, బీజములను, పదబీజ, పద్మకర్కట, ఁకతిందుక అనియు నందురు. తెల్ల కలువ చూడుడు.

తెల్లతుమ్మ చెట్టు:- Rusty Memosa. దీని చెక్క, మద్దిచెక్క, శొంఠి ఁని కషాయము 4-5 దినములు పుక్కిలించిన, కదిలిన పండ్లు, దంతములు ఘట్టిపడును. తెల్లతుమ్మ చెక్క నీళ్ళతోనూరిన రసముదీసి పంచదార కలిపి యిచ్చిన కుసుమ రోగములు మానును. పూటకు 2-3 తులములు.

తెల్ల తెగడ:- Convolulus Turpethum. Ipomaea T. Eng. Indian jalap, China jalap.సం. త్రిపుట, త్రివృత్, హిం. నిశోత్, తిర్బత్. ఇది తెలుపు, ఎరుపు, నలుపు 3 జాతులు.

తెలుపు శ్రేష్ఠము. దీని వేరు శుభ్రముగా కడిగి చితుకగొట్టి లోపలి లోపలి వేరు తీసివైచి పై చక్కను పాలు ఆఁర్పైన వుడకబెట్టి యెండించి వుపయోగించవలెను. ఇది కొద్ది తీపి, చేదు రుచులు గలిగియుండును. దీని చూర్ణము గాని, కషాయము గాని ఁరేచనకారి, ఁరేచనయౌషధముగా వాడుదురు.

మలదోషమును పోగొట్టును. క్రిఁు రోగము, శ్లేష్మము, వాతము, ఉదర రోగము, కఫ పైత్యము, వాత పైత్యము, బల్లలు, గుల్మము, అష్టశూలలు, ఉబ్బు, పాండువు ఁనిని హరించును; సుఖఁరేచనములు గాఁంచును. ఁక్కిలి ఉష్ణము పైత్యము జేయును. దీనికి ఁరుగుడు తుమ్మచెక్క రసము లేక కషాయము.

నల్ల తెగడ, ఎర్రతెగడలకు ఇవే గుణములు. తెల్ల తెగడ శ్రేష్ఠము. మోతాదు 3 మొదలు 6 చిన్నముల యెత్తువరకు. కషాయపు మోతాదు 2-1/2 మొదలు 5 తులముల యెత్తు. ఁరేచనౌషధముగ పుచ్చుకొను మోతాదు 2 అII మొదలు 4 అII యెత్తు వరకు. ఁరేచనములు అధికమైన చిన్నమెత్తు తుమ్మజిగురు చూర్ణము నీళ్ళతో యిచ్చేది.

సీమ తెగడ యనుచైనా దేశపు తెగడ యొకటి కలదు. దీనికిని పై గుణములు కలిగియుండును. గాని యిది సౌమ్యముగ పనిచేయును. ఎర్రతెగడకు యివే గుణములుగాని తెల్లతెగడ శ్రేష్ఠము.

తెల్లదింతిన:- దింతిన చూడుడు.

తెల్లదబ్బకూర:- మేక తెల్లదబ్బ చూడుడు. (Lungs of gout)

తెల్ల నేలములక:- నేలములకు చూడుడు.

తెల్లపంచదార:- చీనా పంచదార చూడుడు.

తెల్లపురుగుడు:- Fluggea Leucopyrus. సం. రాజపర్ణీ, కాంభోజీ. హిం. కాంబోయీ. దీని పండ్లు తెల్లగ నుండును. దీని వేరు చెక్క, లేక ఆకురసము, లేక కషాయము చేదుగా, వగరుగ నుండును;

రక్త గ్రహణి, రక్తస్రావము ీనిని కట్టును, మేహము నణచును; వయస్సును నిలుపును; ీర్యమునకు బలఃచ్చును; కండ్లకలకలను బోగొట్టును. దీని వేరు చూర్ణము ారేచనములను కట్టును.

దీని పచ్చిపుల్లతో 40 దినములు ఃడువకుండ దంతధావనము జేసిన ఇంద్రియ నష్టమును కట్టును. రసము యొక్క మోతాదు పూటకు 2 మొదలు 3 తులముల యెత్తువరకు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు. చూర్ణపు మోతాదు బేడెత్తు మొదలు 3 అణాల యెత్తువరకు.

తెల్లబాడిదపు చెట్టు:- బాడిదపు చెట్టు చూడుడు.

తెల్ల బరివెంక:- Srophis Aspera, Streblus Aspera- white variety. దీని ఆకుల కషాయము లో నూనె కలిపి పూసిన వ్రణములు మానును. దీని వేరు చెక్క కషాయముతో కండ్లు కడిగిన నేత్రరోగములు మానును; పుక్కిళించిన చిగుళ్ళకు బలము జేయును; లోపలికి పుచ్చుకొనిన మూత్రమును జారీ చేయును.

మోతాదు 3-4 తులముల యెత్తు. ఈ కషాయములో నూనెగలిపి చెఁలో బోసిన కర్ణ వ్రణములు, చెముడు నిమ్మళించును. వేరు చెక్క ప్రమానుచెక్క నీళ్ళలోవేసి కాచి స్నానముచేసిన కుష్టురోగము నిమ్మళించును; ఆ నీళ్ళతో కడిగిన కళ్ళు చేతులు నొప్పులు నయమగును.

తెల్ల బోడతరము:- Sphoranthus Indicus-white variety. సం. శ్రావణి, భిక్షు, ముండి, హిం. సఫేద్ ముండి. దీనికిని యితర బోడతరముల సుగుణములు గలవుగాని యిది ఃక్కిలి శ్రేష్ఠము. దీని ాత్తనములు అనుదినము ప్రాత:కాలమందు 4-5 తులముల యెత్తు చొప్పున సమభాగము శర్కరలో ఒక సంవత్సరము పుచ్చుకొనిన యౌవనము గలుగును; తెల్లవెంట్రుకలు నల్లనగును; దినదినము శరీరబలము హెచ్చును.

మరియు నీ చెట్టు పువ్వులు పూచినపుడు తెచ్చి నీడను ఎండించి చూర్ణించి ఉదయమున గోధుమ పిండిలో గలిపి రొట్టె చేసి కాల్చి దానిని ఆవు నేతితోడను, పంచదారతోడను ఒక సంవత్సరము తినినను, లేదా యీ చెట్టు వేళ్ళను గుంటకలగర వేళ్ళను నీడను యెండించి చూర్ణించి అందులో సమముగ పంచదార గలిపి ీనిని ఆవునేతిలో గలిపి యొక సంవత్సరము పుచ్చుకొనినను తెల్లని వెంట్రుకలు నల్లబడును.

ఃక్కిలి ీర్యవృద్ధి, బలము గలుగును. దీనిని సేఁంచిన వానితో సంగమము జేసిన స్త్రీలకు అతిసౌఖ్యము గాని దీనిని సేఁంచు కలమున నీమములో వుండి నూనె, పులుసు, ఆవ, బచ్చలి స్త్రీ సంభోగము మొదలు వర్జించి పక్షస్నానపానములలో నీమముగ నుండవలెను.

గోధుమ, పాలు, పండ్లు సేఁంచ వచ్చును. సంతోషము గలుగును. దీనితో తామ్రము సువర్ణమగు నందురు. బోడతరము చూడుడు.

తెల్ల మద్ది చెట్టు:- Pentaptera Arjuna & Terminalia Glabra, సం. అర్జున, కకుభ, పార్థా హిం. సఫేద్‌కోహ్, సఫేద్ అర్జున్. దీని మ్రాను చెక్క చూర్ణము లేక కషాయము చలవ, మేహశాంతి జేయును; వ్రణములు, ాదాహము, గుందపహృద్రోగము, జ్వరము నోటిపూత, పుండు నివృత్తించును.

లేత ఆకురసము చెంలో పిండిన చెం నొప్పి హరించును. దీని కాయలు దేహములోని మలముల వెడలించును; ఋతురక్తమును జారీచేయును. ఆకురసము పూసిన ఆమవాతపు (Rheumatism) నొప్పులు హరించును; గాయములు, వ్రణములు శీఘ్రముగ మానును.

దీని ఆకుల భస్మము మానని మొండి వ్రణములను మాన్పును. చూర్ణపు మోతాదు పూటకు 2 మొదలు 4 అణాల యెత్తువరకు. కషాయపు మోతాదు పూటకు 2 మొదలు 5 తులముల యెత్తువరకు. చెక్కభస్మము తాంబూలములో సున్నమునకు మారుగ వాడిన కఫమును, గుల్మమును హరించును. యీ చెక్కతో అర్జునారిష్టము తయారుచేయుదురు.

తెల్లంరియములు:- Piper Album. Eng. white pepper. సం. శ్వేతమరీచ, సితవల్లిజ, హిం. సఫేద్‌మరిచ. ఇం నల్ల ంరియములు నీళ్ళలో నానబెట్టి పైపొట్టు లేక పొర తీసినం; కారముగ నుండును. ఉష్ణము జేయును.

పొట్టకు బలము జేయును. ంషమును హరించును. మూత్రమును జారీచేయును. ఆయురారోగ్యాభివృద్ధి నిచ్చును. ంనికిని నల్ల ంరియముల గుణములు గలిగియుండును గాని వానికంటెనిం సౌఖ్యముగ పనిజేయును.

తెల్లములక:- నేలములక చూడుడు.

తెల్లమేకపాలు:- Milk of white Goat. కఫము జేయును. వాతమును హరించును. అపథ్యమైనది. దీనికి ంరుగుడు మేకపాలు చూడుడు.

తెల్లలొద్దుగ:- లొద్దుగ చూడుడు.

తెల్లవట్టి వేళ్ళు:- వట్టివేళ్ళు చూడుడు.

తెల్లని వస్త్రము:- White cloth. శుచిగా, ఆరోగ్యముగ మనోహరముగ నుండును. సమస్తదోషములను బోగొట్టును, సమశీతోష్ణము నిచ్చును.

తెల్లవాకుడు:- వాకుడు చూడుడు.

తెల్లవాంలి:- వాంలి చూడుడు.

తెల్లవుప్పి చెట్టు:- ఉప్పిచెట్టు చూడుడు.

తెల్ల వెంపలి చెట్టు:- వెంపలి చూడుడు.

తెల్లసెనగలు:- **White Bengal gram.** ీర్యము యొక్క వేడిని అణచును. అనగా పుంసత్వమును తగ్గించును వాతమును వృద్ధిజేయును. రక్తమును బెంచును. కఫమును, పైత్యజ్వరమును హరించును.

తెల్లావుపాలు:- **Milk of a white cow.** ఆవుపాలు చూడుడు.

తెల్లావాలు:- **White Mustard.** సం. రాజసర్షప, సిద్ధార్థ, హిం. సఫేద్ రాయి. ఆవాలు చూడుడు.

తేగలు:- తాటితేగలు చూడుడు.

తేటగంజి:- **Cunjee taken out while rice is undergoing boiling.** అనగా చిట్టుడుకునీళ్ళు అన్నముడుకు చుండగ తీసిన గంజి మనోహరముగ, జీవాధారముగా నుండును. అనులోమ వాతమును, అగ్నిమాంద్యమును బోగొట్టును, జఠరదీప్తి నిచ్చును. రుచి బుట్టించును. ిరేచనము గాంచును.

తక్షణమే చెమట బుట్టించును. చెవులు గడియలు పడియుండడమును నివర్తింప జేయును. ధాతువులకు బలమిచ్చును. శ్రమ, బడలిక, ిదాహము, దోషజ్వరము ిని నణచును; కండ్లకు మంచిది; క్రిమిని హరించును; చలవ, కఫము జేయును. దీనికి ిరుగుళ్ళు 1 పుదీనా, 2 గులకందు.

తేనె:- **Honey.** సం. మాక్షిక, మధు. పుష్పరస, హిం. శహత్, శాస్త్రములలో తేనె అనేక నామములతోను, అనేక ిధములైన పుష్పములనుండి, అనేక రకముల తేనెటీగల వలన పట్టినమి, రంగుభేదము, రుచిభేదము, గుణభేదములు, చిక్కన, పలచన భేదములతో ివరింపబడినమి, గాని పుష్పములను బట్టి రుచి, వర్ణము గుణభేదములు గలిగియుండును.

అనగా వేపపువ్వువలన పట్టిన తేనె చిరుచేదుగ నుండి పైత్యశాంతి, మేహశాంతి జేయును. చింతపువ్వు నుండి పట్టిన తేనెవేడిజేయును. వాతహరముగ నుండును. అడవులలో అనేక ిధములగ పుష్పములనుండి పట్టిన తేనె త్రిదోషహరముగ నుండును. ఈ తేనెలు, చిన్న పట్టు తేనె, పెద్దపట్టుతేనె, తొర్రతేనె, పుట్టతేనె అను 4 ిధములు.

చిన్నపట్టుతేనె శ్రేష్ఠము. పెద్దపట్టుతేనె కూడ మంచిదిగానే యుండును. తేనెను కాచకుండ వుపయోగించకూడదు. కాచి దానిలోనుండు మైనము, మలినములు తీసిన గాని నిర్మలముగ నుండును. నిలువ నుండును.

తేనెకాయుమివరము :- తేనె 8 పాళ్ళు. నీళ్ళు 1 పాలు చేర్చి కాగుచున్నప్పుడు ిశకు 15 అణాలయెత్తు పసపుగుండగాని నేలవేముగాని చేర్చి, దానినుండి తెట్టెమైనము, జల్లి 1 గరిటెతో తీసివేయుచు నీరు యిగురువరకును కాచి, తేనె పాకము చూచుకొని దింపుకొన వలెను.

చల్లారిన వెనుక సన్నని శుభ్రమైన గుడ్డతో వొడబోసి. సీసాలో జాగ్రత్తపెట్టిన నిలవ యుండును. గుణదోషముండదు.

తేనె, సామాన్య గుణము:- Honey generally. తియ్యగా కొద్ది పులుపు రుచులు గలిగియుండును. వేడిజేసి ఆర్చును. త్రిదోషహరమైనది; ిరేచనకారి; బలము జేయును; పైత్యము సన్నిపాతములు, కడుపు నొప్పి, ఎక్కిళ్ళు, వమనము, మూర్ఛ, క్రిిరోగము, అనేక ిధములగు గొప్ప ిషదోషములు,

దప్పి, చర్ది, రక్త పైత్యము, కుష్టు, ఊపిరిగొట్టునొప్పి, వాతము, శ్లేష్మము , దగ్గు, వగర్పులు, మేహము, అతిసారము, శీత పైత్యము, కఫము, పక్షవాతము ీనిని హరించును. నరముల యొక్క మార్గములను ిప్పును; దేహములోని దుష్టవస్తువులను దీసివేయును; శుభ్రపరచును; మూత్రరోగమును, నేత్రరోగములను అణచును;

మూత్రపు సంచిలోని రాతిని కరిగించును; పొట్టకు, హృదయమునకు సత్తువ జేయును; వ్రణముల మాన్పును; ఉష్ణశరీరులకు తలనొప్పి బుట్టించును; ిక్కిలి ఉష్ణము జేయును. దీనికి ిరుగుళ్ళు 1 నెయ్యి, 2 నీళ్ళు, 3 దానిమ్మకాయ, 4 నిమ్మకాయ, 5 నారింజకాయ, 6 ధనియములు.

మోతాదు 4 మొదలు 8 అణాలయెత్తువరకు. తేనె, నెయ్యి సమముగ గలిపి త్రాగిన ిషమయి చంపును. దీనికి ిరుగుడు బట్టకాల్చిన మసి గలిపిన నీళ్ళు. తేనె కొద్దిగ బుచ్చుకొనిన ిరేచనము కట్టును; అధికముగ బుచ్చుకొనిన ిరేచనము జేయును. సుమారు తులమెత్తు తేనెను 3-4 తులముల యెత్తు నీళ్ళలో కలిపి పుచ్చుకొనిన శీతదాహమణగును.

ఇటుల వేసికాలపు ఉదయపు పూటల బుచ్చుకొనిన ిక్కిలి సౌఖ్యముగ నుండును. పైనవ్రాసిన భాగముల వరుసను తేనెను వేడినీళ్ళలో కలిపి పుచ్చుకొనిన గుండెలనొప్పి, ికారము, ఊపిరిగొట్టునొప్పి, తాంబూలము ్రింగినప్పుడు గలుగు గుండెనొప్పి (డెక్కుపట్టుట) శీఘ్రముగ హరించును.

పక్షవాతము వచ్చిన వెంటనే సుమారు సోలెడుచొప్పున ప్రశస్తమైన తేనె 2-3 పర్యాయములు త్రాగించిన పక్షవాతమును ఆపును, తగ్గును.

తేనెక్రొత్తది:- Honey new. మధురముగ నుండును; ఉష్ణము, పైత్యము జేయును. కొద్దిగ శ్లేష్మమును హరించును. దేహపుష్టి; ీర్యపుష్టి నిచ్చును. కాచినగాని ఔషధోపయోగముగాదు.

తేనెతెట్టు:- Beehive. సం. మధుజ, మధూలిత. అనగా తేనెపట్టు. ఇది మృదువుగ, జిగటగ నుండును; వ్రణముల మాన్పును; ిరిగిన ఎముకల నతుకుకొన జేయును; వాతము, కుష్టు, ిసర్పి, రక్త దోషము ీనిని బోగొట్టును; దీనిని పైన పూయతగియుండును. దీని ధూపము పిశాచబాధను తొలిగించును.

తేనె తొనలను భక్ష్యములు:- A sort of sweet meat. తేనె,పిండి పంచదార గలిపి చేసిన ఒక ిధమైన భక్ష్యము. శ్లేష్మమును హరించును; పైత్యము జేయును, ీర్యపుష్టిని, దేహపుష్టిని యిచ్చును.

తేనెతో చేసిన మద్యము:- Liquor prepared from honey. ీర్యవృద్ధి, రక్త వృద్ధి చేయును. వేడి జేయును, కుష్టు, ిషము, మేహము ీనిని హరించును. జఠరదీప్తి నిచ్చును. ఆరోగ్యమైనది.

తేనె పంచదార కలిపిన గుణము:- Honey mixed with sugar. తేనె పంచదార కలిపి పుచ్చుకొనిన అన్నిరోగములకును అనుకూలముగ నుండును. దాహమణచును. అతిసార రోగమును కట్టును. ీర్యవృద్ధి నిచ్చును. శ్రమను బోగొట్టును. ఔషధములకు అనుపానముగ వాడవచ్చును.

తేనె పాతది:- Honey old. మేధస్సును, శ్లేష్మమును, ఆమమును, త్రిదోషములను హరించును. మనోంకాసత నిచ్చును. భోజనాత్పర బుచ్చుకొనిన దేహపుష్టి జేయును. భోజనాత్పూర్వమందు బుచ్చుకొనిన దేహమును శుష్కింపజేయును. సామాన్య ఉష్ణమును బోగొట్టును. చర్దికిని, జ్వరమునకును అనుకూలించదు.

తేనె పుచ్చుకొనగూడని వారు:- Those who should not take honey. నూతనజ్వరము, ఉష్ణము, పైత్యమేహము వలన గలిగిన వమనము, ాదాహము, మతిభ్రమ, శిరోరోగము ీనియందు తేనెపుచ్చుకొనదగదు.

తేయాకు:- Camelia Theifera. Eng. Tea Plant. సం. చాహా, హిం. ఛాయ్, ఛా. దీనితో చేయబడిన తేలిక కషాయములో పాలు పంచదార కలిపినది ఉష్ణముజేసి ఆర్చును. దీనిని ితముగ బుచ్చుకొనిన ఆకలి బుట్టించును. జీర్ణము జేయును. చెమట బుట్టించును.

నరములకు సత్తువ జేయును. కాళ్లు చేతులు వణకెడు రోగమును హరించును. నిద్రబడలికను పోగొట్టును. బుద్ధికి, పుంసత్వమునకు, పొట్టకు, ప్రాణమునకు బలిచ్చును. సంతోషము కలుగ జేయును. దేహమునకు బలము జేయును; బడలికను పోగొట్టును; మూత్రము గాంచును.

ాదాహము నణచును. జలుబు, తలనొప్పి నణచును. పొట్టలోని చెడ్డ కాకను తగ్గించును. వాత అజీర్ణమును అణచును. శరీరపు రంగును బాగు చేయును. ఔషధమును బాగుగ శరీరమునకు వ్యాపింప జేయును. మనోంకాసత నిచ్చును. నోటి దుర్గంధమును పోగొట్టును. హృద్రోగము, ముసలితనము, వణకురోగము ీనిని దూర్పరచును.

ిచారమును, బద్ధకమును పోగొట్టును. పాండురోగము, కాిర్లు, ఉబ్బు, మూలవ్యాధి, మూత్రబద్ధము, గురదాల నీరసము ీనిని పోగొట్టును. మార్గాయాసము నొందినవారు. ిడువని జ్వరితులు, యెల్లప్పుడు దేహప్రయాస బుద్ధిప్రయాస నొంది అలసిన వారికిని మేలుజేయును. మనోహరముగ నుండును, రక్తములోని వేడిని తీసివేయును.

ఎండిపోయిన లేక ఆరీపోయిన దేహము చెమటపట్టి మృదువుపడును. పోయిన బలము తిరిగి వచ్చును. నీడను కూర్చుని పనిచేయువారికి, తీర్పులు వ్రాయువారికి, కీశ్వరులకు బుద్ధిసూక్ష్మత, ఊహపోహలు బాగుగ కలుగును. దీని అితసేవవలన నిద్రపట్టక యుండును. నరముల చలనము (Nervous agitation) గలుగ జేయును.

దీనిని పరగడుపును బుచ్చుకొనిన జబ్బు చేయును. ఉష్ణరోగమును బుట్టించును. గనుక భోజనాత్పరమందే పుచ్చుకొనతగియుండునని కొందరి మతము. మరియు కొందరు ఘనమైన ఆంగ్లేయ వైద్యుల అభిప్రాయ ప్రకారం తేయాకు అితముగ బుచ్చుకొనిన వారికి నరముల సంబంధమైన చేతులు, కాళ్ళు, దేహము ీనియందు వణకు, దడ పుట్టునందురు.

జీర్ణశక్తి. పుంసత్వము తగ్గును. ప్రాణమునకు నిస్త్రాణ గలుగును. ిషమజ్వరము (Typhus fever), ఉదరరోగము, పాండురోగము, ఉబ్బురోగము, ిరేచనబద్ధము గలుగును. చలవ ప్రదేశములలో పుట్టినవారికిని, నివసించువారికిని, వాత శ్లేష్మ తత్వములుగల వారికిని తేయాకు అనుకూలించును.

ఉష్ణప్రదేశములలో పుట్టినవారికిని, నివసించువారికిని, ఉష్ణ పైత్య తత్వములు గలవారికిని ప్రతికూలించును. అసౌఖ్యముగ నుండును. తేయాకు తెలుపు, ఆకు పచ్చ, పొగరంగు, నల్లరంగు గల ి నాలుగు ిధములు. ీనిలో తెల్లరంగుగలది శ్రేష్టమనికొందరి మతము. నల్లనిది శ్రేష్ఠమని కొందరి మతము.

మోతాదు సమారు 10 తులముల యెత్తు (4 ఔన్సులు) వేడినీళ్ళలో 2 అణాలయెత్తు తేయాకువేసి తీసిన తేలిక కషాయము, పాలు, పంచదార కలిపి ఒకసారిగాని రెండుసార్లుగాని పుచ్చుకొనదగి యుండును. దీని వలన గలిగెడు దుర్గుణములకు ిరుగుళ్ళు 1 సోపు, 2 పాలు, 3 పంచదార.

తేలుమణి చెట్టు:- Heliotropium Indicum. Eng. Indian turnsole, Heliotrope. సం. హస్తిశుండి. దీనిని గురుగు చెట్టు అనియు అందురు. దీని వేరు లేక ఆకు రసము లేక వేరు కషాయము శీతజ్వరము, తేలు ిషము, వాతము, ఉబ్బురోగము, ిదాహము, దగ్గు, మధుమేహము ీని నణచును. చిగుళ్ళనొప్పి.

ముఖముీది బొటిమలు ీనిని పోగొట్టును. కంటి రెప్పలు పుండగుదానిని, లేక పొక్కులు లేచెడు దానిని పైనపూయుటవలన మాన్పును. తెగి ిడిపోయిన గాయముపైన వేసిన కలుసుకొని మానును. ఆకును ఆముదములో వేసి కాచి లేక వుడికించి అ యాముదమును తేలు కుట్టిన చోట పూసి రుద్దిన ిషము ిరుగును.

పిచ్చికుక్క కాటుపైన వేసిన ిషము హరించి మానును. రసపు మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు. కషాయపు మోతాదు 2 1/2- 5 తులముల యెత్తు.

తేలుమణి రాయి:- Bezour Oriental.ఇది మేకజాతి మృగముల పొట్టలోగాని; ఎద్దు, ఒంటె, అడిపంది, కోతి మొదలగు కొన్ని మృగముల పొట్టలోగాని, చేదుతిత్తిలోగాని పుట్టును. చెమట బుట్టించును.

ిషమును, అంటురోగమును నివృత్తించును. లోపలికిచ్చు మోతాదు 3 మొదలు 6 గోధుమగింజలయెత్తు. ఈ రాతిని పైన అంటించిన సర్పిషము, తేలు ిషము హరించును. దీనిని ిరియముల చూర్ణముతో నిచ్చిన మరిడిజాడ్యము నివృత్తించును.

తైలగండూషము:- Gingelly oil-gargle of. ఉదయమున దంతధావనానంతరమందు మంచి నువ్వులనూనె నోటిలో కొంతసేపు వుంచి పుక్కిళించడము వలన ముఖరోగములు, మద్యపానము మొదలగు వాని వలన గలిగిన దుర్గంధము, నోటిపూత, దంతముల చిగుళ్ళ వెంట రక్తము పడడము ీనిని పోగొట్టును.

దంతములకు పటుత్వమునిచ్చును. క్రిిని, అరుచిని, కుష్టును హరించును. కదలిన పండ్లు గట్టిపడును. జఠరదీప్తి నిచ్చును; రుచి బుట్టించును.

త్రైలాన్నము (అనగా అన్నములో నువ్వుల నూనె కలుపుకుని తినుట):- (Bolied rice mixed with gingelly oil), నూనె గలిపిన అన్నము దేహోష్ణమును వృద్ధిజేయును. వాతమును హరించును. దేహము యొక్క అతి బలుపును దీనివైచి గట్టిపరచును. క్రొవ్వును గొట్టును.

కాంతి నిచ్చును. మలబద్ధము జేయును. చర్మరోగమును బుట్టించును. పైత్యము, ఉష్ణము జేయును. మేహకారక శరీరులకు హానిజేయును. దీనికి ిరుగుడు కలినీళ్ళు.

త్రైలాభ్యంగనము:- అభ్యంగనము చూడుడు.

తొండమాంసము:- ఊసర వెల్లి మాంసము చూడుడు.

తొగర చెట్టు:- Marenda Umbellata. సం. ప్రసాదిని, అంబుదఫల. దీనిని మూలుగ చెట్టని, మోలుగు చెట్టని అందురు. దీని చెక్క లేక ఆకురసము లేక కషాయము లేక ిని చూర్ణము కఫము, వాతము, సర్పి, కుష్టు, మేహము, వ్రణము ినిని హరించును.

అజీర్ణ ిరేచనముల కట్టును. కషాయపు మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు. రసము 2-3 తులముల యెత్తు. చూర్ణము 2 మొదలు 4 చిన్నముల యెత్తువరకు. దీని పండురసము, కషాయము దేహములోని మలములను వెడలించును. ఋతుబద్ధమును ిప్పును.

మూత్రకృఛ్రమునకు ిని కషాయములో కొద్దిగ నూరేకారము గలిపి యియ్యవలయును. కషాయపు మోతాదు 21/2 మొదలు 5 తులముల యెత్తువరకు, దీని కాయకూర , కఫము, వాతము, ిసర్పి, గుల్మము, కుష్ఠు, మేహము, మూత్రకృఛ్రము ినిని శింప జేయును.

అగ్నిమాంద్యము జేయును. దీని ఆకులు ిస్తరిలో భోజనము మేహమును, కఫమును, వాతమును శింప జేయును, ిసర్పి మొదలగు చర్మరోగముల హరించును.

తొలిచూలు ఆవుపాలు:- ఆవుపాలు చూడుడు.

తోకిరియములు:- చలవ ిరియములు చూడుడు.

తోటకూర:- కొయ్యతోటకూర, పెరుగుతోటకూర, ఎర్రతోటకూర, చిలకతోటకూర చూడుడు.

తోటలోని చప్పరము:- A canopy or pendal of mango leaves. లేతమాిడి ఆకులతో వేయబడిన చప్పరము ిక్కిలి చలవ జేయును. పైత్యమును హరించును. ఆహ్లాదకరముగ నుండును.

తోడేలు మాంసము:- Wolf's flesh. ఉబ్బు, మూత్రబద్ధము. గ్రహణి ినికి పథ్యముగ నుండును. కఫమును హరించును. బలము నిచ్చును. వాతమును హరించును. అగ్నిదీప్తి నిచ్చును. దీని మాంసము తిని, దీని చమురు మర్దన చేసిన పక్షవాతము హరించును. ిక్కిలి ఉష్ణము జేయును. దీనికి ిరుగుడు బూరుగబంక లేక బూరుగ ఆకు.

తోపుచీరె:- Red black tint coloured cloth. అనగా ఎరుపు నలుపు కలిసిన రంగు వస్త్రము వాతమును, కఫమును హరించును. హేమంత శిశిర ఋతువులయందనుకూలముగ నుండును.

తోయపిప్పలి:- బొక్కెన చెట్టు చూడుడు.

తోరమల్లి భస్మము:- Calx of false diamonds. ారేచనము జేయును. వాతము, శూలలు, త్రిదోషముల వలన బుట్టిన రోగములను హరించును. మోతాదు 1-2 గురిగింజల యెత్తు వరకు.

త్రికటుకము:- Pepper, dry ginger and long pepper. అనగ శొంఠి, పిప్పలి, ుిరియములు. ీనిని త్రియూషమని యందురు. ుిరియములు 1 పాలు, శొంఠి 2 పాళ్ళు.

పిప్పళ్ళు 3 పాళ్ళు ఈమూటి చూర్ణము కఫము, క్రొవ్వు అనగా స్థౌల్యము, శ్వాస, కాస, గుల్మము, కుష్ఠు, గళరోగము, శ్లీపదమనగా ఏనుగు కాలురోగము, పీనస, జలుబు ీనిని హరించును. జఠరదీప్తి నిచ్చును. ఉష్ణము జేయును. మోతాదు పూటకు 1 మొదలు 2 చిన్నముల యెత్తువరకు. ీటిని సమాన భాగముగ జేర్చి వాడవచ్చును.

త్రిజాతము:- Cardamoms, Cloves, leaves of Cassia Lignea or Cinnamon. అనగా ఏలకులు, లవంగములు, ఆకుపత్రికము లేక దాల్చిన చెక్క ీని చూర్ణము దేహోష్ణము, జఠరదీప్తి ీని నిచ్చును. జీర్ణము జేయును. పైత్యశాంతి, మేహశాంతి జేయును. శ్లేష్మము నణచును. అరుచిని బోగొట్టును. మోతాదు పూటకు 1-2 అణాలయెత్తు.

త్రిఫలము:- Chebulic, Belleric and Emblic Myrobalans.అనగా కరక్కాయ, తాడికాయ, ఉసిరికాయ, కరక్కాయ 1 పాలు, తాడికాయలు 2 పాళ్ళు. ఉసిరికపప్పు 4 పాళ్ళు.

ీని చూర్ణము సేించిన నేత్రములను బాగుచేయును. శుక్లవృద్ధినిచ్చును. కఫ పైత్యములను, కుష్ఠులను, జలుబును, శిరోరోగములను, మధుమేహము, ప్రమేహము, మూలవ్యాధిని, మేహమును బోగొట్టును, మరియు నేతితో గాని, తేనెతోగాని, పంచదారతో గాని, బెల్లము, నూనె సమముగా కలిపిగాని, ప్రాత:కాలమందు బుచ్చుకొనిన సమస్త రోగములను హరించును.

మోతాదు పూటకు 2 మొదలు 4 అణాల యెత్తు వరకు. ీనిని సమాన భాగములుగను వాడుచున్నారు ఈ మూడు వస్తువులను ిడిిడిగా చూర్ణించి తూచుకొని కలుపుకొనవలెను. త్రిఫలముల నీళ్ళతో నూరి రసము దీని కషాయము, తేనె గలిపి సేించిన కాిల రోగము మానును.

పూటకు 2-3 తులములు పుచ్చుకొనవలెను. మొదట వ్రాసిన పాళ్ళప్రకారం తయారుచేసిన త్రిఫల చూర్ణము రాత్రి పరుండ బోవునపుడు నిత్యము శూల, మధుమేహ, ప్రమేహరోగులకు కొద్దిగ తేనె, 4 ఔన్సుల నీళ్ళు కలిపిన్నీ, కృశులకు తేనె, నెయ్యి కలిపిన్నీ సేించు చుండిన ారేచనబద్ధమును లేకుండ చేసి ఆరోగ్యము నిచ్చుచుండును.

త్రియూషకము:- త్రికటుకము చూడుడు.

త్రిసమము:- Compound of Chebulic Myrobalans. Dry ginger and jaggery. అనగా కరక్కాయ, శొంఠి, బెల్లము ◌ినిని సమముగ కలిపి ప్రాత:కాలమందు సే◌ంచిన అగ్నిమాంద్యము, వాతము, భ్రమ, పైత్యము, కఫము ◌ినిని బోగొట్టుటయే గాక కాయసిద్ధి నిచ్చును. మోతాదు 4 మొదలు 6 అణాల యెత్తువరకు.

త్రిసుగంధములు:- Compound of Cardamoms. Mace and Cinnamon. ఏలకలు, జాపత్రి, దాల్చిన చెక్క ◌ిని సముదాయ చూర్ణము మేహశాంతి, పైత్యశాంతి జేయును. జఠరదీప్తి, ◌ిర్యవృద్ధి నిచ్చును. వాంతి, ◌కారముల నణచును. నోటికి అరోగ్యముగ నుండును. మోతాదు 2-3 అణాల యెత్తు.

ద

దండా హతమను చల్ల

దంత దావనము

దంత ధావనమున కనుకూలించెడు పుడకలు

దంత ధావనము చేయకూడని వారు

దధ్యన్నము, లేక దధ్యోదనము

దర్భ

దవనము, పెద్దదవనము

దశమూలి

దశ మూలములు

దక్షిణ దిక్కు గాలి

దానిమ్మ చెట్టు

దానిమ్మపండు

దానిమ్మపండు తియ్యనిది

దానిమ్మపండు పుల్లనిది

దాల్చిని అరఖు

దాల్చిన చెక్క

దా◌ులింత కూర

దాసానిచెట్టు

దాసాని పుష్పము

దింతెన

దినసరి ధాన్యము

దిరిసెన చెట్టు

దీపము గుణము

దుందిలపు చెట్టు

దుంప రాష్ట్రము

దుంపలు సామాన్య గుణము

దుచ్చెన చెట్టు

దున్నపోతు మాంసము

దుప్పి మాంసము
దుప్పికొమ్ము
దువ్వెన చెట్టు
దుష్టపుతీగె
దూదిపరుపు (ప్రత్తిదూది)
దూలగొండి తీగ
దూలగోంల చెట్టు
దూసరతీగ
దేవకాంచన వృక్షము
దేవచంద్ర
దేవదాళితీగ
దేవదారుచెట్టు
దేవదారు దీని తైలము
దేశవాళి గోంగూర
దొండతీగ దీనికాయ
దొండపండు
దొంతర గన్నేరు పుష్పములు
దొగ్గలికూర
దొననీళ్ళు
దోసకాయ
దోసపండు
దోసంత్తులు
దోసాకుకూర
దోసెలు
ద్రాక్షా చెట్టునీడ
ద్రాక్షాపండ్లు (యెండినం)
ద్రాక్షా పండ్లుపచ్చిం, నల్లనిం
ద్రాక్షాపండ్ల సిరకా
ద్రాక్షాసారాయి

ద

దండాహతమను చల్ల :- చల్ల చూడుడు.

దంతదావనము:- Cleaning teeth and washing face. ప్రాతఃకాలమందె దంతధావనము చేయుటవలన పైత్య శ్లేష్మములను హరించును. నోటికి రుచి బుట్టించును. పరిశుభ్రపరచును. నేత్రములకు చలవ జేయును. దంతములకు నిర్మలత, దార్ఢ్యము గలిగించును. ముఖ శిరోరక్తనాడుల ననుకూలస్థితియందుంచును.

దంతధావనమున కనుకూలించెడుపుడకలు:- Sticks fit to be used in cleaning teeth.

పాలు, ముండ్లు, చేదు, వగరు గలిగిన పుడకలు అనుకూలముగ నుండును. ◌నిలో ఉత్తరేణి, రా◌, మర్రి, జు◌్వి, చండ్ర, అంకుడు, మద్ది, కానుగ, గిరిమల్లిక, బ్రరెంక, వేప, కడి◌, మారేడు, మేడి, మా◌డి, దానిమ్మ, జాజి, దిరిసెన, సంపెంగ, వా◌లి, నేపాళము, నేరేడు, ఊడుగ, తక్కోలము ◌ని పుల్లలతో దంతధావనము చేయుటవలన దంతదార్ఢ్యము గలుగును.

దంత రోగములను హరించును. రుచి బుట్టించును. సౌఖ్యము నిచ్చును. తుమ్మ, చింత, కంది మొదలగు ఇతర ములయిన వానితో దంతధావనము చేయుటవలన. దంత వక్త్రరోగములు పుట్టును. అసౌఖ్యముగ నుండును.

దంత ధావనము చేయకూడని వారు :- Those who should not clean teeth with stick.

దంతములు, దవడలు, చిగుళ్ళు, పెదవులు ◌ని యందు వాపు పొక్కులు, నొప్పి గలవారును, ఎక్కిళ్ళు, వాంతి, తలనొప్పి, మూర్ఛ, శోష ఇ◌ గలవారును దంతధావనము చేయగూడదు. అనగా పుల్లతో పండ్లు తోమకూడదు. చూర్ణములతో చేయవచ్చును.

దధ్యన్నము, లేక దధ్యోదనము:- Boiled rice soaked in curd & seasoned.

అనగా అన్నము అల్లము, ◌రియములు, జీలకర్ర, ఇంగువ మొదలగు సంబారముతో పొగిచిన పెరుగులో కలిపినది.

స్వాదుగా రుచిగానుండును కఫమును, పైత్యమును శ◌ంప జేయును. ◌ర్యవృద్ధి, బలము జేయును. దేహపుష్టి నిచ్చును; నిద్రదెచ్చును. జ్వరమున్నప్పుడు పుచ్చుకొనగూడదు.

దర్భ:- Poa Cynosuraides. Eng. Sacrificial grass.

సం. కుశ, దర్భ, యజ్ఞభూషణా హిం. కుకా, దాభ. తెల్లదర్భ. నీలి వర్ణము నుండు దర్భ, రెండు జాతులు. ◌ని వేళ్ళు, లేక ఆకుల రేకులు గడ్డి రసము లేక కషాయము వగరు, తీపి రుచులు గలిగియుండును. బిగదీయును(Astringent); వేళ్ళరసము లేక కషాయము దుష్ట ◌ర్యమును పోగొట్టును;

పైత్య శ్లేష్మము వలన బుట్టిన రోగములు హరించును; సవాయి రోగముల నివృత్తించును; మూత్రమును జారీచేయును. వేరు చలి కషాయము రక్తము పడు మూలవ్యాధిని. శిశ్నము, యోని ◌ని లోని మంట, దురద మొదలగు వానిని పోగొట్టును; వేరు నూరి పెరుగుతో నిచ్చిన, యోని, శిశ్నము ◌ని వెంట కారు సెగ సంకటపు రసి (Gleet) కట్టును;

ఆకు రసము గాని, నూరిన ముద్ద గాని, క్రొత్తగాయములకు, నరకులకు, వేసిన రక్తము కట్టి మానును. లోపలికిచ్చిన మూత్రమును జారీచేయును; ఉబ్బు (Dropsy), పురాణ నీళ్ళ◌రేచనములు, రక్త గ్రహణి, రక్త వమనము, రక్త స్రావము, వరుసజ్వరము ◌నిని పోగొట్టును. ఆకు రసము కండ్లలో పోసిన నీళ్ళుకారుట కట్టును.

ఒంటికి పూసిన గజ్జి, చిడుము మానును; ముక్కులో పోసిన ముక్కు వెంట రక్తము పడుట కట్టును. వేరు, ఆకు ◌ని రసము యొక్క మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు వరకు. చలి కషాయపు మోతాదును అలాగునే

యియ్యవచ్చును. దీనిని పాలతో నియ్యవచ్చును. సెగరోగమునకు వేరు యిచ్చెడు మోతాదు 1 తులము యెత్తువరకు.

దవనము, పెద్దదవనము:- Artemisia Vulgaris, A.Sieversiana Eng. Southern wood. larger variety.సం. దమన, గంధోత్కట, హిం. దౌన్, దవనా, సువాసనగా, మనోహరముగ నుండును, చేదుగ, వగరుగ నుండును; శీతవీర్యముగలది; విషదోషమును పోగొట్టును;

భూత భయమును నివర్తింప జేయును; త్రిదోషహరమైనది; దురద, కుష్ఠు, కఫవాతములు, రక్త దోషము, అపస్మారము, విస్ఫోటము, విసర్పి, పాండురోగము, హృద్రోగము వీనిని హరించును. దీని చూర్ణమును నూనెలో గలిపి స్నానానంతరము ఒంటికి బూసుకొనిన సువాసనగా, ఆరోగ్యముగ నుండును. వీర్యవృద్ధి నిచ్చును, దీనిని స్త్రీలు శిరస్సున ధరించుటవలన సువాసనగ మనోహరముగ నుండును. అంటువ్యాధుల దూరపరచును.

దశమూలి:- Daedalacanthus Koscus. దీని వేరును పాలలో వేసి ఆపాలు ఇచ్చిన కుసుమరోగము నివృత్తించును. చూలుతో నున్న పశువులకు దీనిని తినిపించిన కడుపులోని దూడ బాగుగ వృద్ధి బొందును.

దశమూలములు:- Compound of ten roots. అనగా మారేడు, దుందిలము, గుమ్ముడు, కలిగొట్టు, నెల్లి. ముయ్యాకుపొన్న, కోలపొన్న, వాకుడు, ములక, పల్లేరు అనునవి. వీని సముదాయ కషాయము సర్వజ్వరములు, సన్నిపాతము, శ్వాకాసలు, వాత, పిత్త, శ్లేష్మదోషములు, శిరోరోగము, ఉబ్బు, అనాహాము, అరుచి, పక్షవాతము, భ్రమ, దాహము, క్రిమి, వాతశ్లేష్మ దోషములతో గూడిన విషమజ్వరములను హరించును.

దశమూల కషాయములో సైంధవలవణము, యవా క్షారము కలిపి సేవించిన శ్వాసకాసలు హృద్రోగము, గుల్మము, శూల హరించును కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు వరకు.

దక్షిణదిక్కు గాలి :- అష్టదిక్కులగాలి చూడుడు.

దానిమ్మ చెట్టు:- Punica Granatum. Eng. Pomegranate tree.సం. దాడిమ, దంతబీజ, శుకవల్లభ, హిం. అనార్, దాడిమ, దాలీమ్. దీని మ్రాను చెక్క, వేరు చెక్క, ఆకు, మొగ్గ, పువ్వు, లేతకాయ, ముదురుకాయ, తొక్క వీని రసము, చూర్ణము లేక కషాయము వగరుగ నుండును; బిగదీయును; గ్రహణి, రక్తగ్రహణి, నీళ్ళవిరేచనములు వీనిని కట్టును, వేరు చెక్క కషాయము క్రిమిని, ఏలిక పాములను, నాడాపామును చంపును; ప్రసవానంతరము యోనిని సంకుచితపరచును;

గ్రహణిని, రక్త గ్రహణిని, నీళ్ళవిరేచనములను కట్టును; పుక్కిళించిన నోటిపూత నిమ్మళించును. ఆకురసము లేక లేతకాయల రసము గ్రహణిని, రక్త గ్రహణిని కట్టును. పువ్వుల రసము లేక లేత అకుల రసము 3-4 చుక్కలు ముక్కులో బోసిన ముక్కువెంట రక్తము పడుట కట్టును.

లేత ఆకులు గుప్పెడు తెచ్చి నూరి అందులో గచ్చకాయంత వెన్న, గచ్చకాయలకంటె ఉరవుగా మాత్రలు చేసి పూటకొకటి చొప్పున సుమారు తులమెత్తు పెరుగు, పెరుగుతో దినమునకు 3 పూటల చొప్పున

పుచ్చుకొనిన గ్రహణి, రక్తగ్రహణి కట్టును. కాయల తొక్కలు 5 తులముల యెత్తు ముప్పావుశేరు పాలలో వేసి నాల్గవవంతుగ ఇగరగాచి పుచ్చుకొనిన పురాణ రక్త గ్రహణి కట్టును. మొగ్గల చూర్ణము దగ్గు, గ్రహణి, నీళ్ళ ిరేచనములు కట్టును.

పచ్చిపువ్వులు నూరి పండ్లకు పూసిన చిగుళ్ళ వెంటరక్తము పడుట కట్టును. రసము యొక్క మోతాదు పూటకు 1 మొదలు 2 1/2 తులముల యెత్తువరకు. కషాయపు మోతాదు 2-3 తులముల యెత్తు.

చూర్ణపు మోతాదు 2 మొదలు 4 అణాల యెత్తువరకు. 100 తులముల యెత్తు నీళ్ళలో 5-6 తులముల యెత్తు పచ్చి వేరు చెక్క వేసి సుమారు 50 తులముల నీళ్ళు యుండు వరకు యిగరగాచి దానిని ఉదయము మొదలు అరగంట కొకసారి 2 తులముల యెత్తు కషాయము చొప్పున అది అంతయు సరిపోవువరకు పుచ్చుకొనిన నాడాపాము దానంతట అదే పడిపోవును. లేదా మరునాడు ఉదయమున 2-3 తులముల యెత్తు ఆముదము. పుచ్చుకొనిన అది చచ్చి పడిపోవును.

దానిమ్మకాయలపై చర్మము పచ్చిదిగాని, యెండించిగాని, రసముగాని, కషాయము గాని, యెండించిన దాని చూర్ణము గాని, జఠరదీప్తి నిచ్చును. అరుచి, గుల్మము, శూల, ప్రమేహము, గ్రహణి, అతిసారము, రక్తముపడు మూలవ్యాధి, పైత్యము, ిదాహము ిని నణచును. ిర్యవృద్ధి చేయును. చూర్ణపు మోతాదు 1-2 అణా యెత్తు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు. రసపు మోతాదు 1-2 తులములు.

దానిమ్మపండు:- Pomegranate fruit-generally. సామాన్య గుణములు; వాతమును, పైత్యమును, కఫమును, దుష్టరక్తమును హరించును; త్రిదోషహరమైనది; పొట్టకు బలము జేయును; ఆకలి బుట్టించును, తేలిక నిచ్చును; శ్లేష్మతత్వము గలవారికి జబ్బుజేయును; జ్వరములో పుట్టిన ిదాహము నణచును; నిక్కాక దేహులకు దీని రసములో కుంకుమపువ్వుగాని, పసుపుగాని కలిపి యిచ్చిన మేలు జేయును.

దానిమ్మపండుతియ్యనిది:- Pomegranate, fruit sweet. చలవ జేసి నీరుపెంచును; గుండెలకు బలిచ్చును; జీర్ణము గాిించును; రుచి బుట్టించును, మేహమును గొట్టును; పైత్యశాంతి జేయును; రక్తగ్రహణి నణచును; పొట్టకు, హృదయమునకు బలము జేయును; గుండెలలో ికారమును, నొప్పిని, దగ్గును
హరించును; ఉష్ణతత్వము గలవారి పుంసత్వమునకు బలిచ్చును;

కంఠస్వరమును బాగు చేయును; దేహపుష్టి, రక్తపుష్టి నిచ్చును; రక్తము శుభ్రపరచి కాంతినిచ్చును; భోజనాత్పరమందు బుచ్చుకొనిన అన్నమును జీర్ణము జేయును; జ్వరరోగులు పథ్యముపుచ్చుకొనిన తరువాత ితముగ పుచ్చుకొనుచుండిన ిక్కిలి ఆరోగ్యముగ నుండును.

దానిమ్మపండు పుల్లనిది:-Pomegranate fruit acid or sour. చలవ జేసి వేడిజేయును; పొత్తికడుపుకు బలిచ్చును; రుచి బుట్టించును; రక్త పైత్యమును హరించును. రక్తాతిసారమును, మేహమును గొట్టును. ఉష్ణదేహులకు అనుకూలముగ నుండును. ిరేచన బద్ధము జేయును. ఈ పుల్లని గింజలు ితముగ పుచ్చుకొనుచుండిన ఆరోగ్యము నిచ్చును.

దాల్చినిఅరఖు:- Cinnamomum Zeylanicum-oil extracted of(Cinnamon oil).

ఇది ిక్కిలి కారముగ, తియ్యగ నుండును. ీర్యపుష్టి జేయును. వాతము, క్రిింరోగము, శ్లేష్మము, దగ్గు, కడుపుబ్బు, అజీర్ణము, మందాగ్ని, శూల, ఎక్కిళ్ళు, చర్ది, దంతశూలలు. చిగుళ్ళవాపు ీని నణచును. పొట్టలోని వాతమును వెడలించును.

మరియు దీనికి దాల్చిన చెక్కయొక్క సుగుణములు గలిగియుండును, మోతాదు 1-2 చుక్కలు తమలపాకుీద వేసి నమలి ్రింగవచ్చును. లేదా నీళ్ళలో వేసి పుచ్చుకొనవచ్చును. పుప్పి పంటికి దూదిని తడిపి పంటిపైన బెట్టవచ్చును. చిగుళ్ళవాపు నొప్పిని పైన బూయనగును. లేదా తమలపాకుపైన దీనిని పూసి ఆయాకు నమలి దానిని నొప్పిగల చిగుళ్ళపైబెట్టి యుంచినను నొప్పి, వాపు నయమగును.

దాల్చినచెక్క:- Cinnamomum Zeylanicum Eng. Cinnamon bark.

సం. గుడత్వక్, వరాంగక, హిం. దాల్చిన్. దీని చూర్ణము, కషాయము నీళ్ళతో నూరి తీసినరసము సువాసనగలిగి వగరు, తీపి, కారపు రుచులు గలది. వేడిజేసి ఆర్చును. మేహశాంతి జేయును. పొట్టలోని వాతమును వెడలించును. బిగదీయును.

అజీర్ణము, కఫము, వాతము, పైత్యము, చర్ది, గుల్మము, శూల, దగ్గు, గ్రహణి, సంగ్రహణి, నీళ్ళింరేచనములు ీనిని కట్టును. రక్త వమనము కట్టును దేహము యొక్క అన్ని మార్గములను ిప్పును. దేహములోని దుష్టవస్తుకూటమును కరిగించును. అన్ని ిషముల ిరుచును. శిరస్సు, హృదయము (heart)కార్జము (Liver). ీని శక్తుల కాపాడును. కండ్లకు కాంతినిచ్చును. శిరోవాతము, ఉబ్బు (నజ్జు) ీని నణచును.

మూత్రమును, రజోరక్తమును శుభ్రపరచును. జారీచేయును, శీఘ్రప్రసవము గాించును. ధాతుపుష్టి, బలము చేయును. పొట్ట, హృదయము, బుద్ధి (Brain)ీనికి వాతముచేత గలిగిన నీరసమును పోగొట్టును. బలము జేయును. గొంతుకలో గురగురమను శబ్దమును హరించును. గుండెలను శుభ్రపరచును. జీర్ణము జేయును. జలుబు, తలనొప్పికి, నరముల సంబంధపు తలనొప్పి (Neuralgic headache)కి.

కణతలకు దీనిని నీళ్ళతో గంధము తీసిగాని పట్టువేసిన నయమగును, పావుశేరు గుమ్మపాలలో పావుతులము దీని చూర్ణము వేసి కలిపి ఉదయపు పూటలను 15 దినములు పుచ్చుకొనిన ీర్యవృద్ధి జేయును. పుంసత్వమును హెచ్చించును. దాల్చిన చెక్క అప్పుడప్పుడు నమలి ద్రవము ్రింగుచుండినను, దీని నూనె కొద్దికొద్దిగ తమలపాకుీద వేసి ఆకుతో నమలి తినుచుండిన ఋతుబద్ధము మానును.

దాల్చినచెక్కను నీళ్ళతోనూరి రసముతీసి గరిబలో నుడికించి గట్టిపడునప్పుడు అందులో కొద్దిగ ఆవునెయ్యి వేసి కలిపి దింపి పూటకు గోలీకాయంత చొప్పున దినమునకు రెండు పూటలను 2-3 దినములు పుచ్చుకొనిన గ్రహణి, రక్త గ్రహణి కట్టును. ఎరుపు గలిగి పలచనగ చుట్టచుట్టుకొనియందు దాల్చిన చెక్క శ్రేష్ఠము. ఇది ఉష్ణతత్వము గలవారికిని, మూత్రపు సంచికిని, నడుమునకును నష్టము జేయును.

దీనికి ిరుగుళ్ళు 1 పంచదార, 2 బాదము జిగురు. చూర్ణపు మోతాదు 1 అ॥ మొదలు 2 అ॥ యొత్తువరకు. దీనిని నీళ్ళతో నూరి తీసిన రసము గాని కషాయము గాని పైరోగములకు పనిచేయును. రసపు మోతాదు 1-2 తు॥ కషాయపు మోతాదు 2 1/2- 5 తులములు దీనిని లవంగపట్టయని వాడుకలో అందురు గాని లవంగాల చెట్టు చక్కకాదు.

దా౦లింతకూర:- Curry of the leaves of a garden herb. దీని ఆకుకూర సంగ్రహణి, పైత్యము , ప్రమేహము ిని నణచును జఠరదీప్తి నిచ్చును.

దాసానిచెట్టు: - మందారచెట్టు చూడుడు.

దాసానిపుష్పము:- A sort of paddy. ినిని గరికసన్నాలందురు. యి౦ రెండవపంట ధాన్యమగుటవలన ిని యన్నము రుచి, బలము తక్కువగానుండును. తేలికగా జీర్ణమగును. ఆరోగ్యము తక్కువగా నుండును. మరియు ధాన్యములు చూడుడు.

దింతిన:- Clitorea Ternatea (white & black)సం. గిరికర్ణిక. అపరాజిత, హిం. కోయల్. దీనిని దింతెనయని, గంటెనయని యందురు. ఇదియొకతీగ, తెలుపు, నలుపు (వూదా) రెండుజాతులు. తెలుపు శ్రేష్ఠము. దీని వేరు, గింజలు వుపయోగింతురు. దీని వేరు శారము, చేదు, వగరు రుచులు గలిగియుండును. దీని వేరురసము, కషాయము లేక చూర్ణము, ౦రేచనము జేయును.

వాతమును హరించును. పైత్యము, కఫము, కుష్టు, శ్వేతకుష్టు, ఆమదోషము, గుల్మము, ఉదరము, శూల, ఉబ్బురోగము, క్రి౦ ినిని హరించును. జఠరదీప్తి నిచ్చును. శ్లేష్మవాతము, ఉన్మాదము, కాసశ్వాసలు, క్షయ ినియందు బాగుగా పనిచేయును. దీని పుష్పముల రసము కండ్లలో పిండిన నేత్రరోగములు హరించును. దీని వేరు గంధమును పాముకరచినచోట మర్దనచేసి కండ్లలోపిండి నూరినముద్ద సుమారు గచ్చకాయంత ౖ౦ంగించిన పాము౦షము హరించును.

దీని గింజలు మెత్తగా నీళ్ళతో నూరి పైప్రకార ముపయోగించిన పాము౦షము హరించును. దీని చూర్ణము 2 అణాలయెత్తు 5 తులముల ఆవుపాలలో గలిపి ఉదయపు పూటల నిచ్చుచుండిన దారుణమగు ఉబ్బురోగమును, ఉదరరోగములను, నివృత్తించును. ౦క్కిలి పథ్యముగా నుండవలెను. రసపుమోతాదు 1-2 తులములు, కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులములు ఎత్తువరకు.

చూర్ణపు మోతాదు 1 మొదలు 4 అణాల ఎత్తువరకు. దీని వేరు చూర్ణము చనుబాలలో గలిపిగాని. వేరురసము గాని లోపలికిచ్చిన బిడ్డలకు వాతము లేక అడువువాతము (Crouh)న ౦కారపెట్టి వమనము జేసి శ్లేష్మము పడిపోయి వ్యాధి నయమగును. 2-3 ఏండ్ల బిడ్డలకిచ్చు మోతాదు 5 చిన్నముల యెత్తు. వమనమునకు ౦రుగుడు పుల్లనిచల్ల.

దినసరిధాన్యము:- A kind of paddy. అనగా మూడున్నర మాసములకు పండు ధాన్యము. ిని అన్నము చమురు గలిగి రుచిగా నుండును. వాత పైత్యములను జయించును. మలమూత్రము గా౦ంచును. ిర్యపుష్టి, బలము, మరియు ధాన్యములు చూడుడు.

దిరిసెన చెట్టు:- Mimosa Sirissa, Albizzia Lebbek, Acacia Speciosa, Eng, Sirissa Tree.సం. శిరీష, మృదుపుష్ప హిం. శిరిస్. దీని చెక్క, ఆకురసము చేదు, కొద్ది కారపు రుచి గలిగి యుండును. ిని రసము లేక కషాయము వేడిజేయును. ౦షదోషము, స్త్రీ సాంగత్య దోషము, చర్మరోగము, కుష్టు, దురద, శ్వాస, కాస, రక్త శ్లేష్మము ినిని హరించును.

తాళక, మణిశిలల దోషమును హరించును. దీని ిత్తులు మూలవ్యాధిని, నీళ్ళ ిరేచనములను హరించును. దీని పువ్వులు గడ్డలను, పొక్కులను, వాపును, ిషములను హరించును. ఆకులు నేత్రరోగములను హరించును. మ్రానుపట్ట కషాయము లోపలికిచ్చుచూ దీనిగంధము కరిచినచోట వ్రాయుచుండిన ఎలుక, కందిరీగ జెర్రి, తేలు, తేనెటీగ, తుమ్మెద, పాము ిషములను హరించును.

ఎండించిన చక్క చూర్ణముతో పండ్లు తోముకొనిన వాపు, సలుపు, రక్తము, చీమువచ్చుట, పిప్పిపన్ను మొదలగు దంతరోగములను నివారణజేయును. వ్రణములపైన యీ చూర్ణము జల్లుచుండిన అందుండెడి క్రిములను జంపి మాన్పును. ిత్తుల తైలము లోపలికి పుచ్చుకొనిన శ్వేతకుష్ఠు హరించును.

మోతాదు అరతులమెత్తు మొదలు తులమెత్తువరకు. రసపు మోతాదు 1-2 తులములు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు.

దీపము గుణము :- **Lamp Light.** చీకటిని పోగొట్టును. లక్ష్మీకరమై, మనోహరముగ నుండును. కాంతినిచ్చును. వాతమునణచును, పైత్యమును హెచ్చించును. భయమును పోగొట్టును.

దుందిలపు చెట్టు:- **Bignonia Indica, Colosanthes Indica & Oroxylum Indicum.** సం. శ్యోనాక, అరలు, హిం. అర్లు. సోనాపాట. దీని వేరు, చెక్క కషాయము, చేదుగ, కొద్ది వగరుగ, కరముగ నుండును.

ఇది దశమూలములలో నొకటి, జఠరాగ్నిని వృద్ధి బొందించును. జ్వరము, గుల్మము, మూలవ్యాధి, పొత్తికడుపున బుట్టెడు రోగములను, ఆమవాతము, క్రిి, సన్నిపాతము, ఆమవాతనొప్పులు, పిత్తము, శ్లేష్మము, అతిసారము, శ్వాస, కాస, అరుచిని జయించును. రసము యొక్క మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు.

కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు. దీని వేరు చూర్ణము ఆవునేతితో కలిపి యిచ్చుచుండిన స్త్రీలకు పాలుబడ జేయును. మోతాదు 2 మొదలు 4 అణాల యెత్తువరకు. దీని లేత కాయల కూర చిగుళ్ళకు రుచిబుట్టించును. పైరోగములలో పథ్యముగ నుండును. దీని లేత కాయలకూర పైనజెప్పిన రోగముల ీద పనిజేయును. ఆరోగములకు పథ్యముగ నుండును.

దుంపరాష్ట్రము:-**Vanda Roxburghii & Cymbidium Tessaloides- larger variety. Eng. Galangal greater.** సం. రాస్నా, గంధనాకులీ, హిం. రాస్నా. ఇది దుంపరాష్ట్రమని. సన్నదుంపరాష్ట్రమని, కళింగ రాష్ట్రమని అందురు. యీ కళింగ రాష్ట్రమునకు గుణమధికము. చేదు, కారము గలిగియుండును. వేడి జేయును.

జ్వరము, శ్లేష్మము, శ్వాస, కాస, వాతము, జ్వరములు, సన్నిపాతము, ఆమవాతము, వాత మేహవాత నొప్పులు, ఉబ్బు, ఉదరము, మూలవ్యాధి, గుల్మము, ిద్రధియను నాభియందు బుట్టెడు వ్రణము ీనిని జయించును. ిరేచనము గాించును. కంఠస్వరమును బాగు చేయును. సమస్త వాతరోగములను పోగొట్టును. ిషమును హరించును. అగ్నిమాంద్యమును పోగొట్టును.

ీర్యపుష్టి జేయును. నరములకు సత్తువ జేయును. దీని చూర్ణము గాని, కషాయము గాని తేనెతోగాని, నీళ్ళలోగాని తీసిన గంధముగాని వాడనగును. చూర్ణపు మోతాదు 1 మొదలు 2 అణాల యెత్తువరకు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు. గంధము 1-2 అణాల యెత్తువరకు.

దీని దుంపయు, కాల్చిన లవంగ మొగ్గలు, అక్కలకర్ర, యుష్టిమధుకం యిం తేనెతో గాని, తమలపాకుల రసము, తేనెగలిపి గాని అరగదీసి యిచ్చిన చంటిబిడ్డల దగ్గు, శ్లేష్మము, డొక్కలుయెగర వేయుట మొదలగు వాత శ్లేష్మరోగములను హరించును. ీనిని పెద్దలకున్ను వాడదగియుండును. మరిన్నీ దీనితో వాత శ్లేష్మహరమైన యౌషధములు నరగ దీసి యిచ్చిన అమోఘముగ పనిజేయును.

దుంపలు సామాన్యగుణము:- Roots, edible generally. రుచిగ నుండును. దేహపుష్టి, బలము, ీర్యవృద్ధి జేయును. క్షుత్తును నివారించును. గురుత్వముగ నుండును. శూల బుట్టించును. వాతము, శ్లేష్మము జేయును. ీనికి ిరుగుళ్ళు 1 నెయ్యి, 2 బెల్లము, 3 పులుసు, 4 తమలపాకులు, 5 చంద్రచెక్కపొడి లేక కషాయము , 6 నువ్వు చెట్టుకాల్చి చేసిన క్షారము.

దుచ్చేన చెట్టు:-ఉత్తరేణి చెట్టు చూడుడు.

దున్నపోతు మాంసము :-Flesh of he-buffalo.ిక్కిలి గురుత్వముగ నుండును. దేహపుష్టి, ీర్యపుష్టి నిచ్చును. శిరో పైత్యమును, రక్త పైత్యమును హరించును.

దుప్పి మాంసము :- Spotted deer-flesh of. చమురు గలిగి, మృదువుగ, రుచిగా నుండును. కొద్దిగ వేడిజేయును. దేహపుష్టి, ీర్యపుష్టి, బలము, అగ్నిదీప్తి, ఆయుర్వృద్ధి ీనిని నిచ్చును. ముదిిని బోగొట్టును. గుల్మరోగము, ిద్రధియను నాభివ్రణము, శూల, వాతపిత్తములు, కఫము ీని నణచును. శీఘ్రముగ జీర్ణమగును. దీని తోకకు ిషముండును.

దుప్పికొమ్ము:- Spotted Deer horn. దుప్పికొమ్ము గంధము తీసి పట్టువేసిననూ, యీగంధము, మంచిగంధము, రక్తచందనము, తవ్వగంధము అరగదీసి పట్టువేసిన వాత, మేహవాత నొప్పులు, వాపులు, బాధలు హరించును. దుప్పికొమ్మును భస్మము చేసి వాడుదురు. దీనినిశృంగి భస్మమందురు. శృంగిభస్మము చూడుడు.

దువ్వేన చెట్టు:- తుత్తరిబెండ చూడుడు.

దుష్టపుతీగె:- Odina Wedier. Rhus odina. O.Pinnata.సం. జింగినీ, పయశ్యయగ్మఫలా. హిం. జింగన్, జింగినీ దీనిని జుట్టుగ తీగనియు నందురు. పాలుండును. దీని వేరు, ఆకు లేక సమూల రసము లేక కషాయము, ిక్కిలి ఉష్ణము జేయును. గాఢిరేచనములు జేయును.

ఆకలి బుట్టించును. పక్షవాతము, రుద్రవాతము (Apoplexy) మొదలగు ఘోరమైన వాతములు, ఉబ్బు, పాండువు, క్రిిరోగము, యోనిశూల, చలిజ్వరము, వరుసజ్వరము, సర్పి, వృశ్చికిషములు, ఉబ్బుసపు దగ్గు ీనిని హరించును. దీని ఆకు రసము 60 మొదలు 180 చుక్కల వరకు ఇచ్చిన బిడ్డల క్రిిని, శ్లేష్మమును హరించును. దీని వేరు నూరి లోపలికిచ్చిన ిక్కిలి ఉష్ణము, గాఢ ిరేచనము జేయును.

దారుణ రుద్రవాత, బిడ్డలకు వచ్చు బాలపాప చిన్ని (Combalsions)అను రోగము, పక్షవాతముల కియ్యదగు యుండును. దీని మోతాదు 2 మొదలు 4 అణాల యెత్తు వరకు. దీని వేరు గాని, ఆకుగాని సమూలముగాని నూరి వట్టిదిగాని నూనెలో ఉడికించిగాని కట్టిన దుష్టవ్రణములను, గాయములను శుభ్రపరచి మాన్పును. దీని వేరు రసముగాని ఆకురసముగాని లోపలికిచ్చిన గర్భస్రావమును గలుగజేయును.

దీని ఆకురసము 1-2 తులముల యెత్తులో నువ్వుల నూనె 5-7 లేక 9 చుక్కలు వేసి ఉదయము పూటలను 3 లేక 4 దినములిచ్చిన చలిజ్వరము, వరుసజ్వరము కట్టును. సుమారు 2 తులముల నూనెలో, 1 లేక 1 1/2 తులముల ఎత్తు ఆకురసము కలిపినది ఒక మోతాదు చొప్పున 5 లేక 7 ఉదయపు పూటల నిచ్చిన ఉబ్బు, పాండురోగములు నివర్తించును; సమూల కషాయము ఇచ్చినను ిటిని నివర్తించును;

దీని వేరు గంధముతీసి నేయి కలిపి పూటకు అరతులము యెత్తు చొప్పున స్త్రీలు బహిష్టమైన 4 దినములు ప్రొద్దుటిపూటల నిచ్చి పెరుగన్నము పథ్యము పెట్టిన సంతానము లేనివారికి సంతానము గలుగును. దీని వేరు నీళ్ళతో గంధముతీసి కలికము వేసి కొద్దిగ (అరతులమెత్తుకు లోపుగ) లోపలికిచ్చిన సర్పంషమునకు, కుట్టిన చోట గంధము వేసిన వృశ్చిక ంషమును హరించును.

దీని ఆకు పసరులో సున్నముగలిపి పైనపూసిన ఉబ్బు వాపు హరించును. దీని వేరు లేక ఆకురసము లోపలికిచ్చునపుడు రోగి దేహబలము రోగబలము యోచించి జాగ్రత్తగ వాడతగియుండును. దీని కాయల కూర చిరిచేదుగ నుండును, వేడి జేయును; జఠరదీప్తి నిచ్చును; క్రిు, మూలవ్యాధి, గుల్మము, పాండువు ినికి పథ్యముగ నుండును.

దూదిపరుపు (ప్రత్తిదూది):- Bed made of cotton. సౌఖ్యముగ నుండును; దేహోష్ణమును నిలుపును. వాతమును పోగొట్టును; వర్షకాల, శీతకాలములయందు అనుకూలముగ నుండును.

దూలగొండితీగ: -పెద్దదూలగొండి చూడుడు.

దూలగోంల చెట్టు:- చిన్నదూలగొండి చూడుడు.

దూసరతీగ :- Coceulus Villosus, Marsilea Quadr folia.సం. వత్సాదనీ, పాతాళగరుడ, హిం. చిరహటా. దీనిని దుయ్యతీగ అనియు అందురు. దీని సమూల రసము లేక కషాయము పంచదారగాని, ఆవునెయ్యిగాని, చేర్చియిచ్చిన, వున్మాదము చిత్తభ్రమ తగ్గును. తీవ్రమైన పైత్యము, మూత్రకృఛ్రము, శగరోగము, మేహము హరించి దేహపుష్టినిచ్చును, చమట బుట్టించును. ంరేచనకారి, చలవజేయును.

రసపు మోతాదు 2-3 తులములు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులములు. దీని సమూల కషాయముతో ఆవుపాలు గలిపి పుచ్చుకొనుచుండిన మధుమేహమును హరించును. దీని సమూల కషాయములో తగుమాత్రము ంరియాల చూర్ణము మేక పాలలో గలిపి (సుమారు 20 తు।। యెత్తు) వుదయపు పూటలను పుచ్చుకొనుచుండిన వాత మేహవాత నొప్పులు హరించును.

సుమారు 2-3 తు।। యెత్తు దీని ఆకురసము 10 తు।। యెత్తు నీళ్ళలో వేసిన గడ్డకట్టును. ఈ గడ్డ తీసి తగుమాత్రము పటికిబెల్లము చూర్ణముతో పుచ్చుకొను చుండిన వెంటనే శగరోగము యొక్క బాధను

నివారించి పోగొట్టును. దీని ఆకులకూర వండుకుతినిన మేహశాంతి, పైత్యశాంతి చేయును. పై రోగములకు పథ్యముగ నుండును.

దేవకాంచన వృక్షము :- కాంచన వృక్షము చూడుడు.

దేవచంద్ర:- చంద్ర చూడుడు.

దేవదాళితీగ:- Andropogon serratus. సం. దేవదాలి, జిమూతక, హిం. దేతారా, బందాల. దీనిని డావరడంగి యందురు. దీని వేరు కషాయము లేక దీని వేరు రసము జ్వరము, కాస, శ్వాస, ఊపిరిగొట్టు నొప్పి, అరుచి ీనిని జయించును; ఉబ్బు, పాండువు, సర్ప ిషము, ిషప్రయోగము, వమనము ీనిని హరించును. కషాయపు మోతాదు 3-4 తులముల యెత్తు. రసము యొక్క మోతాదు 1-2 తులముల యెత్తు.

దేవదారుచెట్టు:- A medicinal Small tree available in forests. సం. చంద్రదారు. ఇది యొక చిన్న చెట్టు. దీని ఆకులు గోరింటాకులవలె చిన్న ిగను. దీని పండ్లు పగడములవలెను వుండును. దీని చెక్క, ఆకురసము లేక కషాయము చేదుగ నుండును; శీత పైత్య జ్వరము, శ్లేష్మవాతము, ఆమదోషము, క్రిిని గొట్టును; ప్రమేహము, కుసుమరోగములు, ీనిని జయించును. దీని లేత ఆకులు, చిగుళ్ళు, చలవ, మేహశాంతి జేయును.

ీనిని నలియగొట్టి నూనెలో వేసి కాచి ఆ నూనెలో తల యంటుకొనిన కండ్లకు చలవ జేయును. దీని మ్రానుచెక్క తేలిక కషాయము జ్వరమును బోగొట్టును; రసముయొక్క మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు, కషాయపు మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు నియ్యనగును.

దేవదారు దీని తైలము :- సరళ దేవదారు చూడుడు.

దేశవాళి గోంగూర :- గోంగూర చూడుడు.

దొండతీగ దీనికాయ :- Coccinia Indica, Momordica Monodelpha, cephalandra Indica.సం. రక్తఫలా, తుండికేరీ, కుందురుకే, పమా, హిం. కుందురు, కండారీ. యీతీగె తోటలలోను, కట్టవలిద లేచును. తెల్లనిపువ్వులు పూయును. దీని కాయలు పొడువుగానుండి సారలుండును; చేదుగా నుండును; పండిన ఎర్రగానుండును.

దీనిని చేదుదొండ కాయ అందురు; దీని ఆకురసము పైత్యము, ఉబ్బు, పాండువు, క్షయ, మూలవ్యాధి ీనిని హరించును; దీని యాకునూరి పైనవేసి కట్టిన లేక పూసిన మానను. ఏ ిషజంతువు యొక్క కాటువలన గలిగిన పుండునైనను, వ్రణమునైనను శీఘ్రముగ మాన్పును. ీనికాయలు పచ్చి ి చేదుగానుండును పండిన తియ్యగానుండును; కాయకూర చలవ, మందము, గురుత్వము జేయును;

పైత్యము, రక్తస్రావము, వాతరోగము, శోభ, పాండువు, అపానవాతము, క్రిిరోగము ీనిని హరించును; కఫము నణచును; వమనము జేయును; దీనికి ిరుగుళ్ళు గులకందు ఉష్ణౌషధములు.

దీని పచ్చికాయలు కుమ్ములో బెట్టి వుడికించి రసముతీసి ఆరసములో ముత్యం, పగడం, అక్కలకర్ర, సముద్రపుకొబ్బరి, చంగల్వ కోష్టు, యష్టిమధుకం, శీతాంశురసం, సైంధవలవణం, అరగ దీని సన్నిపాతములో జిహ్వాదోషమునకు 2 పర్యాయములు రాసి బంగారపుతీగెతో నాలుక గీసినయెడల జిహ్వాదోషము హరించును.

దొండపండు:- Fruit of do. గురుత్వము, శ్లేష్మము జేయును; కాస, శ్వాస, వమనము, వాత పైత్యములు, రక్త పైత్యము, కాంల ని నణచును; అగ్నిమాంద్యము జేయును.

దొంతర గన్నేరు పుష్పములు:- Nerium Odorum-flowers of Oleander. ని ధారణవలన శోష, దురద, కఫ వాతములు ని నణచును; తలత్రిప్పు మొదలగు శిరోరోగములను బోగొట్టును.

దొగ్గలికూర:- చిలకతోటకూర చూడుడు.

దొననీళ్ళు:- Fountain or Spring water. అనగా ధారనీరు నిర్మలముగ, లఘువుగ, రుచిగ, చల్లగ నుండును; ర్యవృద్ధి, జఠరదీప్తి నిచ్చును; సౌఖ్యమును, తృప్తిని కలుగ జేయును; వాతపిత్తకఫములు నణచును; చలవ జేయును, గాని యీ నీరు పుట్టుస్థలమును బట్టి గుణభేదములుండును; మన్యప్రదేశములు. లోయలలో పుట్టినం జబ్బుచేయును. గనుక కాచి వడబోసుకుని వుపయోగించవలెను.

దోసకాయ:- Cucumis Sativus, Eng. Common Cucumber. సం. కర్కటి, త్రపుషా, హిం. ఖరా, గురుత్వముగ నుండును; మూత్రమును డిపించును; రేచనబద్ధము జేయును; మూత్రకృఛ్రము, మూత్రాశ్మరి, మూలవ్యాధి, దాహము, రక్త పైత్యము నిని శంంప జేయును;

చలవ , వాతము, అజీర్ణము, శ్లేష్మము, శూల నిని బుట్టించును. దీనికి రుగుళ్ళు 1 శొంఠి, 2 సోపు, 3 ఉప్పు, 4 తేనె, 5 పొంగించిన కానుగంత్తులరసము, 6 వెర్రిపుచ్చవేరు రసము, 7 రియముల చూర్ణము. లేతకాయ పైత్యమును హరించును, బలము, ర్యమునకు చలవ జేయును. ముదురుకాయ పైత్యము జేయును.

దోసపండు:- Fruit of do.చలువ జేయును; మూత్రమును వెడలించును; శ్లేష్మవాతములను బుట్టించును; గురుత్వముగ నుండును; రేచనము గాంచును. దీనికి రుగుడు గోధుమపిండి మరియు దోసకాయ చూడుడు.

దోసంత్తులు:- Seeds of do. ని చూర్ణము రుచిగ నుండును; మేహశాంతి, పైత్యశాంతి, బలము, ర్యవృద్ధి జేయును; మూత్రకృఛ్రమును, కడుపులో పుండగు జ్వరము (Typhus fever)ను, అతిమూత్రమును అణచును. ని నూనెకును పైగుణములు కలిగియుండును; మోతాదు పూటకు 2 మొదలు 8 అణాల యెత్తువరకు; పంచదార చూర్ణమునకు సమానముగ గలిపి పుచ్చుకొనవచ్చును.

దోసాకుకూర:- Curry of the leaves of do. రుచిగ నుండును; పైత్యమును హరించును మూత్రమును జారీచేయును.

దోసెలు:- అట్లు చూడుడు.

ద్రాక్షా చెట్టునీడ:- Shade of Grapes tree. మనోహరముగ, హితవుగ నుండును; ీర్యవృద్ధిని, కాంతిని, బలమును ఇచ్చును.

ద్రాక్షా పండ్లు (యెండినం):- Vitis Vinifera, Eng. Grapes.సం ద్రాక్షా, మధుఫలా, హిం. అంగూర్, దాఖ్. ీనిని అంగూర్ పండ్లనికూడ అందురు. చలవ, మేహశాంతి జేయును. తియ్యగ, పుల్లగ, వగరుగ, రుచిగ నుండును; రుచిని బుట్టించును; రక్త పైత్యము, జ్వరము, శ్వాస, దాహము, దోషజ్వరము, వాత పైత్యము, శ్లేష్మవాతము, శోష ీనిని పోగొట్టును. మండమును బుట్టించును.

చర్ది, అరుచి నణచును. రక్తవృద్ధి, శుక్లవృద్ధి నిచ్చును. నేత్రములకు మేలు జేయును. మలమూత్రబద్ధమును ంప్పును. అతిమూత్రమును బోగొట్టును. శుభ్రమైన రక్తము బుట్టించును. పొట్టను మృదువు పరచును. ఇతర ఫలహారములలో నన్నిటికంటె శ్రేష్ఠమైనది. రక్తమును శుభ్రపరచును. మంచి ఆరోగ్యము నిచ్చును.

గుండెలకు, గురదాలకు బలము జేయును. గింజలతో తినిన ప్రేగులు, పొట్ట, మూత్రపుసంచి ీనిలో పుట్టిన నొప్పిని అణచును. త్వరగా జీర్ణము గాంంచును. అంంతముగ దినిన వాతమును, కడుపులో నొప్పి బుట్టించును. అగ్నిమాంద్యము, గురుత్వము, శ్లేష్మము జేయును.

దీనికి ంరుగుళ్ళు 1 సోపు, 2 తుంగముస్తలు. ఈ పండ్లతో ద్రాక్షారిష్ఠము, ద్రాక్షాసవము తయారు చేయుదురు. ఇం ంక్కిలి ఔషధోపయోగమైనం. చక్కగ పనిచేయును.

ద్రాక్షా పండ్లుపచ్చిం, నల్లనిం :- Green, black or unripe grapes. పచ్చనిం పులుపు హెచ్చుగనుండును. నల్లనం తియ్యగా నుండును. తియ్యనిం త్వరగజీర్ణమగును. శరీరమునకు బలము పుష్టినిచ్చును. శుభ్రమైన రక్తమును బుట్టించును పుల్లనిం రుచి బుట్టించును.

అగ్నిమాంద్యమును హరించును. బలము జేయును. జబ్బుపడి లేచినవారికి ంక్కిలి హితకరముగ పథ్యముగ నుండును. పైత్యమును, కఫమును గలుగ జేయును. దీనికి ంరుగుళ్ళు 1 జీలకర్ర, 2 కురంజి ఓమము, 3 సోపు, 4సికింజిబీను.

ద్రాక్షా పండ్ల సిరకా :- Grapes vinegar. పుల్లగ, రుచిగ నుండును, చలవ జేయును. పైత్యమును, వాతమును హరించును. కార్జముకు, పొట్టకు బలంచ్చును. నీరస దేహులకు మెదడుకు, తెల్లదబ్బకు నష్టము జేయును. దీనికి ంరుగుళ్ళు 1 జీలకర్ర, 2 సోపు.

ద్రాక్షా సారాయి:- Wine. అనగా ద్రాక్షాపండ్లతో దీసిన సారాయము. రుచిగ, మనోహరముగ నుండును. బుద్ధిని హెచ్చించును. కొంచెము మత్తుజేయును. మనోంకాసత నిచ్చును. కొద్దిగ వేడిని, కొద్దిగ పైత్యమును జేయును. హిద్మ అనగా ఊపిరిగొట్టునొప్పి, మూలవ్యాధి, వాతము, పాండురోగము, మేహము ీనిని శంంప జేయును.

శరీరపుష్టి, రక్తపుష్టి అగ్నిదీప్తి ీనిని నిచ్చును. పొట్టకు బలము, హృదయమునకు మేలును జేయును, సంతోషమును, దేహసౌఖ్యమును యిచ్చును. బడలిక, నిస్త్రాణపడ్డవారికి మేలు జేయును. జ్వరితులకు మంచిది కాదు. కార్జము (Liver)లో పుండయినవారికి ిషతుల్యముగ నుండును.

ధ

ధ

ధనాసారోగోంగూర:-గోంగూర చూడుడు.

ధనియాలు:- Coriandrum Sativum-seeds of Eng. Coriander seeds.సం. ధన్యాక, కుసుంబరీ.హిం. ధనియ, చలవ జేసి ఆర్చును. తీపి, వగరు రుచులు గలిగి స్వాదుగా నుండును. ీని రసము, చూర్ణము లేక కషాయము తలత్రిప్పు, పైత్యంకారము, చర్ది, ఎక్కిళ్ళు, అరుచి, క్రిు, ిదాహము, జ్వరము, మేహము, అత్యుష్ణము, తరుణ జ్వరము, కడుపులోమంట, తాపము ీనిని హరించును. సంతోషిుచ్చును. చెమట బుట్టించును.

పొట్టలోని వాతమును తలకెక్కనియ్యదు. ఆకలి బుట్టించును. ఉష్ణముచేత హృదయము(heart)న బుట్టిన జబ్బును తీసివేయును. ిరేచనమును కట్టును. పొట్టకు బలిుచ్చును. నిద్రదెచ్చును. మూత్రమువెంటపడెడు ఇంద్రియమును కట్టును. ీనిని నీళ్ళతో నూరి పట్టువేసిన కాక, తలనొప్పి నణచును. వట్టిి ిస్తరించి పుచ్చుకొనిన ీర్యమునకు నష్టము జేయును.

ఉబ్బస రోగమును, బుద్ధిమాంద్యమును, పరాకును దెచ్చును. మూత్రమెక్కువ జేయును. దీనికి ిరుగుళ్ళు 1 దాల్చిన చెక్క, 2 వేపిన కోడి గ్రుడ్డు, 3 తేనె, 4 లవంగములు. దీనిరసపు (నీళ్ళుపోసి నూరి తీసినది) మోతాదు 2-3 తులముల యెత్తు వరకు. చూర్ణపు మోతాదు 2 మొదలు 4 అణాల యెత్తువరకు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు.

వట్టిి తినెడు మోతాదు బేడెత్తు మొదలు పావలాయెత్తు వరకు. మరియు పచ్చి ధనియములు చేదుగ, మధురముగ నుండును. మూత్రమును అధికపరచును. పైత్యమును హరించును. ధనియాలు నేతిలోగాని, నూనెలోగాని వేసి అందు తగుమాత్రము కారము ఉప్పు కలిపి పొడుముచేసి వుంచుకొని అన్నములో కలిపి

పుచ్చుకొనుచుండిన అజీర్ణము, అజీర్ణం రేచనములు కట్టును; జ్వరపడి లేచినవారు, ప్రసవస్త్రీలును వాడిన అనుకూలముగ నుండును.

ధాన్యములు:- Paddy. అనగా వరిపంట ధాన్యములు లేక వడ్లు; ఇం సాధారణముగా తెలుపుగలిసిన పసుపురంగుగా నుండును; కొన్ని ఎరుపు వాటుగను, కొన్ని నలుపువాటుగ నుండును; కొన్ని సన్నముగ, లావుగా, పొడవుగా, పొట్టిగనుండు అనేకంధములైన ధాన్యములు వేరు వేరు పేర్లు గలిగియున్నం; ంనిలో కొండలంంపదను,

కొండలోయలలో పండించునం, ఏటి కాలువల వలన సాగుచేసి పండించునం. నదులకు ఆనకట్టలుకట్టి ఆ నీటి కాలువల వలన సాగుచేసి పడించునం గలవు. యీ ధాన్యములు 8 ంధములుగ ంభజించడమైనది. 1.కొండల ంపదను, కొండప్రాంతములు, కొండ లోయలలోను ఎదచల్లి పండించు ధాన్యములు ంక్కిలి సన్నముగ నుండును; ంని బియ్యముతో వండిన యన్నము చమురుగలిగి, రుచిగానుండును;

సున్నిత దేహులకు అనుకూలముగ నుండును; యీ ధాన్యము ంక్కిలి శ్రేష్ఠము. 2.మెరక లేక మెట్టభూములయందు ఎదచల్లి పండించు బుడము, జిలను ఎరడాము మొదలగు ధాన్యములు చమురుగలిగి రుచిగా నుండును. గాని కొంచము మోటుగ నుండును; బలమైన పనులు జేయువారికి అనుకూలముగ నుండును. యీ ధాన్యములుకూడ శ్రేష్ఠమైనం, బలము, పుష్టి, ఆరోగ్యకరము.

3. చెరువులక్రింద, వాగులు లేక ఏటికాలువల ఆధారమున పండించు ధాన్యములు. సంవత్సరమునకు ఒకేపంట యగుటవలన రుచికరముగ బలకరముగ నుండును గనుక శ్రేష్టముగానే యుండును.

4. డెల్టా భూములలో సంవత్సరమునకు ఒకేపంట; బలమైన భూములతో పండించు ధాన్యములు బలకరముగ, రుచికరముగ నుండునుగాని పైవానికి పోలవు.

5.కాలువలక్రింద బలమైన భూములలో పండించు ధాన్యములు. యీ భూములలో

రెండవపంట పండించెదురు గనుక పైవానియంత బలకరము, రుచికరముగ నుండవు.

6. కాలువలక్రింద భూములలో సముద్రమునకు దగ్గరగా నుండు భూములు, పఱ్రలలో పండించు ధాన్యములు రుచి, బలము తక్కువగా నుండి గుణహీనముగ నుండును.

7. 3-4 మాసములకు పండించు, రసంగి, బసంగి, రెండవపంట పండించు ధాళాధాన్యము (గరికిసన్నములు) కూడా రుచి, బలము తక్కువగా నుండును గనుక గుణము, రుచి తక్కువగా నుండును.

8. బాసుమతీ మొదలగు వడ్లు పొట్టింగా నుండును. ఈ జాతులలో కొన్ని సన్నముగ పొడవుగా నుండును. యీ జాతుల బియ్యము, అన్నముకూడ సువాసనగలిగి యుండును. యీ బియ్యముతో పులావులు, క్షీరాన్నము, కేసరీబాతు, శర్కరపొంగలి

మొదలగునం చేయుదురు. మంచి సువాసన, ంక్కిలి రుచిగ, మనోహరముగ నుండి బలము, పుష్టి, ంర్యవృద్ధి నిచ్చుటయేగాక మంచి అరోగ్యముగ నుండును. మనదేశములోని ధాన్యములు ముదుగులు, సన్నములు, ంక్కిలి సన్నములు అనేక రకములు గలవు. ముదుగులు, అక్కుళ్ళు కొణామణి, బుడమ, జిలమ, ఎరడాము మొదలగునం.

సన్నములు కిచిడి, కృష్ణకాటుకలు, ఆట్రగడ, సన్నాట్రగడ మొదలగునవి. ఒక్కిలి సన్నములు- జీలకఱ్ఱసన్నాలు, ఢిల్లీభోగాలు, జయపూరుసన్నాలు, వంకసన్నాలు, రాజనాలు, బాసుమతి మొదలగు ధాన్యములు అనేక రకములు గలవు. ముదుగులు ఆలశ్యముగ జీర్ణమగును.

పండిన భూములనుబట్టి గుణము గలిగియుండును. ప్రతివారియొక్క శరీరతత్వము, బలాబలములు, దేహారోగ్యము, జీర్ణశక్తి ననుసరించి పైనవ్రాసిన ధాన్యముల యొక్క బియ్యముల నుండి భుజించుట శ్రేయస్కరము, పండిన 4 మాసములయిన తరువాత నుపయోగించిన జబ్బుచేయకుండ వుండును.

సంవత్సరమైన తర్వాత ఆ బియ్యము రోగులకు, జబ్బుపడి లేచినవారికి, బాలింతులకు ఉపయోగించ వచ్చును. దంపిన బియ్యము తెల్లగకాక కొంచెము తవుడు రేఖగలిగినవి నుపయోగించుట ఆరోగ్యకరము. మిల్లులలో నాడించు బియ్యము అంత ఆరోగ్యముగా నుండవు.

ధారాగృహము:- Remaining in a house containing artificial springs or jets of water. దీనిలో నుండిన చలవ, మేహశాంతి జేయును. నిద్రదెచ్చును. ఎండకాలములో ననుకూలముగ నుండును, మేహఉష్ణ శరీరులకు మాత్రము సరిపడును.

ధారోదకము:- దొననీళ్ళు చూడుడు.

ధారోష్ణాలు:- Cow milk just drawn. అనగా గోవృష్ణధారలు. (అప్పుడు పితికిన గుమ్మపాలు) అమృతతుల్యముగ నుండును. గర్భములోని తపమణచును. వీర్యపుష్టి జేయును. వాతమును, పైత్యమును శమింప జేయును. శరీరము ఎండిన లేక శుష్కించినవాండ్రకు దేహపుష్టి, బలము జేయును.

పాండువు, కామల రోగములను మాన్పును. సర్వేంద్రియములకు బలమిచ్చును. రక్త పుష్టి జేయును. జఠరాగ్నిని వృద్ధిబొందించును. మూత్రకృఛ్రము, పురాణ జ్వరము, మేహ పైత్యము, మేహ రోగములను, రక్త పైత్యము, దేహము, పాదములు, చేతులు, కండ్లు వీనియందుండెడు తాపమును అణచును.

మిరియపు పొడి, శర్కర గలిపి పుచ్చుకొన దగియుండును. ఉష్ణధారలు చల్లారిన వెనుక బుచ్చుకొనిన త్రిదోషముల జేయును. చతుర్విధ ధారోష్ణాలు చూడుడు.

ధావళీ గుణము :- A coarse woollen cloth- wearing of. దీనిని ధరించుటవలన వాతమును బోగొట్టును పైత్యమును వృద్ధి బొందించును. చెమట బుట్టించును. కొద్దిగ దాహమును పుట్టించును. శ్వాస, శూల వీనిని శమింప జేయును; సదా శుచిగా నుండును.

ధూపదవృక్షము దీనిజిగురు అనగా అరపూస:- Veteria Indica. V. Malabarica-white dammer, Indian cohel tree-its resin.హిం. సఫేద్‌డామర్. ఇది యెల్లప్పుడు పచ్చగనుండెడి పెద్ద వృక్షము. యీ చెట్టుకు నాట్లు వేసిన జిగురు వచ్చును. దీనిని అరపూస యందురు. దీనితో వార్నీసులు చేయుదురు. యీ జిగురు వెలిగించిన దీపమువలె వెలుగును.

సువాసన గలిగి కొద్ది పొగ మాత్రము వచ్చును. దీని నూనెలో కలిపి వండి పలాస్త్రీలు తయారుచేసి వేసిన కురుపులు, వ్రణములు మానును. దీని పండ్ల నుండి తీసిన తైలము రాసిన వాత మేహవాతనొప్పులు,

శరీరమందు పోట్లు నయమగును. అరపూస మెత్తగానూరి దెబ్బతగిలిన గాయములో వేసి దానిపైద కొంచము కిరసనాయిలు వేసిన రక్తము కట్టును. గాయమును చీముపట్టకుండ మానును.

ధూమము:- Inhalling incense or smoke of offering by fire. దేవతా ప్రీతికొరకు జేసెడు హోమధూమము, సాంబ్రాణి, గుగ్గిలము మొదలగు వాని ధూపధూమము ఆరోగ్యమును, ఆయుర్వృద్ధి నిచ్చును. ఈ ధూమమువలన స్ఫోటకము, పొంగులు, యితర దర్గంధ స్థలములయందు వేయుచుండిన దోషములను నివృత్తించును. మరియు దోమలు మొదలగు క్రిములను చంపును.

రానివ్వకుండ జేయును. తదితరములైన ధూమముల అనగా గోళ్ళు, వెంట్రుకలు, శవములు మొదలగువాని ధూమములు కాసరోగమును, నేత్ర రోగమును ప్రకోపింప జేయును. ఆయుక్షీణము గలిగించి అనారోగ్యముగ నుండును.

న

నల్లచిత్ర మూలము
నల్ల చేమకూర
నల్లచేమ దుంప
నల్ల చెరుకు
నల్ల జీడు గింజలు
నల్ల జీలకర్ర
నల్లతాచు కూసము
నల్లతుమ్మ చెట్టు
నల్లతెగడ
నల్లదింతిన
నల్లనువ్వుల నూనె
నల్లపుట్ట కొక్కు
నల్లపురుగుడు
నల్ల పెసర పప్పు
నల్లబనాతు పచ్చడము
నల్లమందు
నల్లమద్ది
నల్లవంకాయ
నల్లవాంలి
నల్లవుప్పి చెట్టు
నల్ల వుమ్మెత్తచెట్టు
నల్ల ఉలవలు, దీని కట్టు
నల్లావాలు
నల్లావుపాలు
నల్లేరు
నవనీతము
నవా సాగరము
నళద్వయము
నాగ కేసరములు
నాగజెముడు
నాగదొండ చెట్టు
నాగభస్మము
నాగమల్లి చెట్టు
నాగముత్తువ పులగము
నాగముషిణి చెట్టు
నాగముస్తలు
నాగార్జుని
నానుబాలు
నాభి
నామదుంపలు
నారచీర

నారజెల్ల
నారదబ్బ కాయ, పండు
నారదబ్బ పండు ఊరినది
నారదబ్బకాయ పచ్చడి
నారదబ్బ పువ్వు
నారింజ పండు తియ్యనిది, పుల్లనిది
నారింజ పండు తొక్కలు
నాలుక చేప
నాలుగు లేక అంతకంటె ఎక్కువ ఈతల ఆవుపాలు

నిడుపు కొమ్ముల ఆవుపాలు
నిద్రగన్నిక
నిద్రగుణము
నిద్రలేని గుణము
నిద్రాభంగ గుణము
నిమ్మకాయ
నిమ్మ గడ్డి
నిమ్మపండు
నిమ్మ, దబ్బ, నారింజ, మొదలగు ఈ జాతి చెట్లనీడ

నిర్విష
నివాతము
నివ్వరి ధాన్యపు బియ్యము
నీటిపిప్పలి
నీటి ప్రబ్బలి చెట్టు
నీటివుత్తరేణి
నీడగుణము
నీరుకాయి వస్త్రము
నీరుకొంగ మాంసము
నీరు కోడి మాంసము
నీరుగొబ్బి చెట్టు
నీరుడింత్తులు దీని తైలము (చాల్ మొగ రాయిలు)

నీరుల్లి పాయలు
నీరుల్లి యాకుకాళ్ళ కూర
నీరువాంలి చెట్టు
నీల కంఠమను పక్షిమాంసము
నీలభస్మము
నీలాంజనము
నీలి చెట్టు
నీలిమందు

నీళ్ళలో వేసిన అన్నము
నీళ్ళు కొద్దిగ పుచ్చుకొనదగిన రోగులు
నీళ్ళు సామాన్య గుణము
నులక మంచము
నులిదడ చెట్టు
నులివేడి వంటకము
నువ్వు చెట్టు
నువ్వుపప్పు
నువ్వుపువ్వు
నువ్వు వుండలు
నువ్వుల పచ్చడి
నువ్వులపొడి
నువ్వుల వడియాలు
నువ్వులు
నూకలజావ
నూగు తోటకూర
నూగు దోసకాయ
నూతిచేపలు
నూతినీరు
నూనె పిండి వంటలు
నూనె నువ్వులది
నూనెను వండిన అటుకులు
నూనెకూడనిది
నూనె పుచ్చుకొన గూడని వారు
నెత్తళ్ళు పచ్చి◌
నెత్తళ్ళు ఎండు◌
నెమలడుగు చెట్టు
నెమలికుంచె ◌సనక్ర
నెమలి మాంసము
నె◌్మ చెట్టు
నెయ్యి అప్పుడు వెన్న కాచినది
నెయ్యి పుచ్చుకొనగూడని వారు
నెయ్యి షడ్రుతువుల యందు పుచ్చుకొనెడు క్రమము, గుణము
నెయ్యి సామాన్య గుణము
నెరసి
నెల్లి, చిరినెల్లి చెట్టు
నెల్లికూర, చిరినెల్లి కూర
నేతి తలయంటు
నేతి దొండకాయ
నేతిపిండి వంటలు

న

నంది వర్ధనము :- **Tabernaemontana Coronaria-Ceylon jasmine.** సం. నంద్యావర్త, నందివర్ధన, తగం హిం. తగర్, ఛడ్ని. యీ చెట్లను దొడ్లలోను, పుష్ప వనములలోను పెంచుదురు. యి◌ రెండు జాతులు, ముద్దపుష్పము, రేక పుష్పములు పూయును. మంచి సువాసన గలిగి యుండును. పూజార్హ మైన◌. వంటి రేక పువ్వులను గరుడవర్ధనమని యందురు.

దీని యాకు కట్టిన రక్తదోషము, శిరోరోగము, నేత్రరోగము ◌నిని హరించును. కఫవాతముల జేయును. దీని పండుటాకుల రసమును కండ్లలో వేసిన కలకలు మానును. దీని పువ్వులను కండ్లకద్దుకొనిన చలవ జేయును. యీ పువ్వుల రసము కండ్లలో వేసిన లేక రాత్రి పరుండ బోవునపుడు కండ్లకువేసి కట్టినను కండ్లకలకలు, ఎఱ్రబడుట, కండ్లమంటలు మొదలగున◌ మానును. మేలు జేయును.

నంది వృక్షము :- **Cetrela Toona, Eng Indian Mahagamy tree.**సం. నందివృక్ష, తూణీ, హిం. తూన్, తూన. ఇది యొక పెద్ద వృక్షము, హిమాలయా ప్రాంతములలో పెరుగును. దీని ఆకు

నిమ్మ ఆకులబోలి తెలుపురంగు చిన్నపువ్వులు పూయును. దీని కర్ర గట్టిది. దీనితో చేర్చిన సామానులు గట్టిగా, నునుపుగా అందముగా నుండును.

ఇది తిక్త, కటు, కషాయ రసములు గలది. దీని చెక్క రసము లేక కషాయము తేలికనిచ్చును. ఉష్ణము జేయును. ిషమును హరించును. వాతపిత్త శ్లేష్మముల ప్రకోపము నణచును. శుక్లవృద్ధి చేయును.

దురద, కుష్టు, శ్వేతకుష్టు ీనిని బోగొట్టును. రక్త దోషము, చర్మరోగములను, స్త్రీ సంగమదోషము గ్రహణిని హరించును. రసము యొక్క మోతాదు 2-4 తులముల యెత్తు. కషాయపు మోతాదు 2 1/2 - 5 తులముల యెత్తు.

నకచినిని:- ముక్కుతుిమ్మడితీగె చూడుడు.

నక్కదోస దీని కాయ :- **Cucumis Utilissimus, C. melo. Eng. A smaller variety of Cucumber largely cultivated in Krishna and Guntur Districts.** సం. కర్కటి, లోమశీ. హిం. కకిడీ. ఈ దోసకాయ చిన్నదిగను, పుల్లగ నుండును. ఇది పథ్యకరమైనది. జ్వరము మొదలగు కారణాముల చేత గలుగెడి అరుచిని పోగొట్టును.

చలవ జేయును. ిరేచనము, మూత్రము గాించును. శ్లేష్మ వాతముల ప్రకోపింప జేయును. గురుత్వముగ నుండును. దీనికి ిరుగుళ్ళు దోసకాయ చూడుడు. ఈ కాయలు ఊరుగాయలుగ పెట్టుకోని ఉపయోగింతురు. పైత్యము, గుల్మము, ఉదరము, శ్లేష్మము, క్రిి, కుష్టు, జ్వరము హరించును. రసము యొక్క మోతాదు 2 మొదలు 4 తులముల వరకు.

నక్కపుట్ట చెట్టు:- **Justica Procumbens.** దీనిని నక్కపీతిరి చెట్టు అనియు అందురు. ఈ చెట్టు 2-3 అడుగులకంటె ఎక్కువ యెదుగురు. దీని పువ్వులు గులాబిరంగు గలిగియుండును. దీని ఆకులరసము కండ్లలో పిండిన కండ్లకలకలు మానును.

నక్క పెంటికచెట్టు:- **A medicinal plant.** ఇది భూిి నంటియుండును; చెట్టుమొదట కంతులవలె లేచును. దీనిని నక్కపీటాకు అందురు. దీని సమూలము ఎండించి కాల్చి వెన్నలోగాని, నూనెలో గాని కలిపి పట్టించిన బిడ్డలకు కాళ్ళుీదను, చేతులీదను అగు కరపాణికురుపులు, గజ్జికురుపులు మానును.

నక్క మాంసము :- **Jakal-flesh of.** కారముగ నుండును; త్రిదోషహరమైనది; వాతమును గంధర్వ రోగమును క్షయ, పోగొట్టును; దేహపుష్టి, బలము జేయును; ఉబ్బు, మలమూత్రబద్ధము, మూలవ్యాధి, గ్రహణి ీనికి పథ్యముగ నుండును.

దీని చర్మధూపము పిశాచబాధను నివర్తింప జేయును; దీని మాంసము వలన గలిగిన అజీర్ణమునకు ిరుగుడు నువ్వులనూనె. దీని మాంసమును నూనెలో వేసి వండి ఆ నూనె నడుమునకు బూసిన రక్తముపడెడు మూలవ్యాధి నిమ్మళించును.

నక్కిరిగిపండు:- **Fruit of certain jungle tree.** వెగటుగ, రుచిగ గురుత్వముగా నుండును; వేడి జేయును. పైత్యమును, మేహమును సంగ్రహణి రోగమును బుట్టించును. దీనికి ిరుగుడు సజ్జా క్షారము.

నక్కెర చెట్టు:- Cardia Myxa & C. Lalifolia-Eng. Sebesten tree.సం. శ్లేష్మాంతక, శేలు, హిం. లభేరా, ◌సోడా. దీని పండు తీపి, పులుపు, వగరు రుచులు గలిగియుండును. దీనిని బంకనక్కెరని, పెద్దనక్కెరని, ◌రిగిచెట్టని యందురు. దీని ఎండిన పండ్ల చూర్ణము లేక నీళ్ళతో ◌ీనిని నూరి తీసిన రసము చలవ, మేహశాంతి, ◌ీర్యవృద్ధి జేయును; తత్వమును సౌమ్యపరచును; దాహమును కట్టును.

గుండెలలోని వ్యాధులను, సుద్ధపడెడు మూత్రవ్యాధులను అణచును. గొంతుకకు, గుండెలకు మేలుజేయును. ఉష్ణజ్వరముల పోగొట్టును. చూర్ణపు మోతాదు పూటకు బేడెత్తు మొదలు పావలా యెత్తు వరకు. రసపు మోతాదు 2-3 తులముల యెత్తు. పండ్లగుంజు 4-5 తులముల యెత్తు బుచ్చుకొనిన సౌమ్యముగ ◌రేచనము గా◌ంచును.

దీని చెక్క, ఆకురసము, కషాయము స్వాదుగా నుండును. ◌ీర్యమునకు వేడిజేయును; రక్త పిత్తము, పరిణామశూలలను, జ్వరమును హరించును; కండ్లకు చలవ జేయును. మోతాదు పూటకు 4-5 తులముల యెత్తు. ◌త్తుల చూర్ణము నూనెలో గలిపి పూసిన తామర నిమ్మళించును.

దీని గింజలలోని పప్పు రుచిగ నుండును. ◌ీర్యవృద్ధి, బలము చేయును. నక్కెరాసకూర అగ్నిదీప్తి కాంతినిచ్చును. పైత్యవాతమును హరించును. ◌రేచన బద్ధము జేయును. శ్లేష్మము నణచును.

నఖము చిప్పలు:- Unguis Odaratus. సం. సఖ, వ్యాఘ్రసఖ, చక్రకారక, హిం. సఖీ. ◌ీనిని వ్యాఘ్రనఖమని, శంఖనఖమని యందురు. ఔషధములకు సువాసన గలుగ జేయు వస్తువు. యి◌ సముద్రములోను నదులలోను బుట్టు ఒక ◌ధమగు జంతువుల యొక్క చిప్పల పైభాగము.

గోరునుబోలి చవరముగా ఆలువు చిప్పలను బోలియుండును. రేగాంత, కలువరేకంత, గుర్రపుడెక్కంత, ఏనుగు బెలియంత, పంది చె◌లంత వుండు ◌ధములు గలవు. ఆఖరను వ్రాసిన దానిని వుపయోగించరు. గుర్రపుడెక్కంత వురవుగల చిప్పలను ఔషధాదులయం. దుపయోగించుట శ్రేష్టము, సుగంధముగా నుండును. గాన తైలాదులయం దుపయోగింతురు.

యి◌ కారము, తీపి, రుచులు గలిగి ఉష్ణ◌ీర్యము గల◌గానుండును; వేడి జేయును. శ్లేష్మవాతములను హరించును. ప్రమేహము, జ్వరము, క్రి◌, వాతరక్తము, కుష్టు, దురద, చర్మరోగములు, రక్తదోషము, ◌షము ◌ీనిని హరింపజేయును. వ్రణములు, ◌ద్రధి, శూల, కఫము ◌ీనిని హరించును. బలము, పుష్టి, కాంతి, ◌ీర్యవృద్ధి నిచ్చును.

◌ీని ధూపము గ్రహబాధలను శ◌ంపజేయును. తైలములతో కాచి వుపయోగించిన శిరోరోగములు, నేత్రరోగములు మానును. ◌ీనిని శుద్ధిచేసి వాడవలయును. పంచపల్లవముల కషాయము, కరక్కాయ కషాయము, బెల్లపు నీళ్ళు, చింతాకురసము, ఆవు పేడ రసము ◌ీనితో నుడక బెట్టిగాని, డోలాయంత్రమున వండినగాని శుద్ధియగును.

యీ చిప్పలను జిల్లేడు పాలతోగాని, హంసపాదియాకు రసముతో గాని నూరి పుటము బెట్టిన భస్మమగును. యీ భస్మమును పైరోగములకు అనుపానభేదములుగ నిచ్చిన నయమగును.

యీ భస్మము కొబ్బరినూనెలో గాని, వేప నూనెలో గాని, కలిపి రాసిన దురద, కుష్టు చర్మరోగములు నివారణమగును. వ్రణమును మాన్పును. వ్రణముల ◌ీద యీ భస్మమును చల్లుచుండిన మాన్పును. మోతాదు 1-2 అణాల యెత్తు.

నత్తలు:- **A kind of shells-flesh of.** సం. జలశుక్తి, శంబూక, అనగా గుండ్రముగ నుండు నత్తగుల్లలు ిని మాంసము మలమూత్రముల గా◌ించును; మదము నిచ్చును;

పైత్య రోగము, రక్త పైత్యము, గుల్మము, వాతము, మూలవ్యాధి ినిని పోగొట్టును; ిర్యపుష్టిని, వేడిని యిచ్చును; కఫము జేయును. దీనికి ◌రుగుళ్ళు 1 సిరకా, 2 వేడినీళ్ళు. నత్తగుల్లలు 40 దినములు తినిన మూలవ్యాధి నయమగును.

నమ్మెదుంప:- **Scirpus kysoor.** సం. కశేరుకం, స్వల్పకంద, హిం. కసేరు. దీనిని గొట్టుగడ్డ అనియు, నెమ్ముటమలనియు, నె◌్మటాయి యనియు అందురు. చలవ జేయును; తియ్యగ, వగరుగ నుండును;

మలమును బంధించును; వాతము, కఫము, అరుచి ినిని గలిగించును; స్త్రీలకు స్థన్యవృద్ధి గలుగ జేయును; పిత్తము, రక్త ◌కారము, దాహము, నేత్ర రోగము ినిని నశింప జేయును.

నరమా◌డి చెట్టు:- **Teranthera Monopetala.** దీనిని నర్రమా◌డి యందురు. దీని మ్రాను చెక్క చూర్ణము లేక రసము లోపలికిచ్చిన నీళ్ళ ◌రేచనములను, అజీర్ణ ◌రేచనములను కట్టును;

యీ చెక్కను మేక పాలతో లేక ఆవుపాలతో నూరి పట్టువేసిన మేహవాతనొప్పులు, వాతపు నొప్పులు, గుండె, పక్క శూలలు నివృత్తించును. చూర్ణపు మోతాదు పూటకు 2-3 చిన్నముల యెత్తు. రసపు మోతాదు పూటకు 1-2 తులముల యెత్తు.

నరమూత్రము:- **Human Urine. 5** సం॥ దాటిన మొదలు పిల్లలు (ఆరోగ్యమైన) మూత్రమును వుపయోగించవలెను. ఉప్పు, చేదు, వగరు గలిగి యుండును; పైత్యము జేయును; తాత్కాలికములగు నరుకులకు, కల్పులకు దీనిని వేసిన, వాతము చీము మొదలగున◌ పుట్టనియ్యక వేగమే మాన్పును; తాపమణచును;

కాలిన పుండుకు బూడిదలో కలిపి వేసిన శీఘ్రముగ పుండును మాన్పును; సన్నిపాతము, అపస్మారము, గ్రహణి, ఉన్మాదములు, ◌శూచి. దారుణమైన ఉబ్బు, పాండు రోగములు ినిని హరించును; పైన చెప్పిన రోగములకు నశ్యము జేయించ వచ్చును. లోపలి కియ్యవచ్చును.

కలిగిన కండ్లకు, దురదలు, పొక్కులు, పిల్లలకు కాళ్ళ◌ిదనయ్యేడు కురుపులు మొదలగున◌ నరమూత్రముతో గడిగిన వేగము మానును. లోపలికిచ్చేడు మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు.

నర్మదోదకము:- **Water of the river Narmada.** తియ్యగా రుచిగా నుండును. ిర్యవృద్ధి, బలము జేయును. త్రిదోషహరమైనది, పథ్యముగ, ఆరోగ్యముగ నుండును.

నర్ర చెట్టు:-Lauras Involncrata. ఇది కొండలమీద లేచెడి చిన్నచెట్టు. దీని పచ్చి చెక్క ◌రియములతో నూరి వేసిన గాయములు మానును.

నలుగు పిండి వంటికి నలుగు బెట్టు కొనడము:- అభ్యంగన స్నానము చూడుడు.

నల్లఆలచంద కాయ :- ఆలచందకాయలు చూడుడు.

నల్లఉప్పి చెట్టు:- ఉప్పి చెట్టు చూడుడు.

నల్ల కలువ :- తెల్లకలువ చూడుడు.

నల్ల కలువ గడ్డ:- Nymphoea Stellata-tuber of. వగరు, చిరిచేదుగ నుండును; చలవ జేయును; పైత్యమును హరించును; వాతము జేయును; రక్త పైత్యము, రక్త కుసుమ, రక్తస్రావము ినివణచును; దీని రసము, కషాయము, లేక చూర్ణము వాడతగియుండును.

కషాయపు మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు వరకు; రసపు మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు. చూర్ణపు మోతాదు పూటకు 2 అణాల మొదలు 4 అణాల యెత్తు వరకు. చూర్ణమునకు సమముగ పంచదార కలిపి యియ్యనగును.

నల్లగగ్గెర చెట్టు:- అడంగగ్గెర చూడుడు.

నల్ల గలిజేరు:- తెల్లగలిజేరు చూడుడు.

నల్లగంటెన:- తెల్లదంతిన, నల్లదంతిన చూడుడు.

నల్లగుంట కలగర :- Eclipta Prostrata-blue. సం. కృష్ణభ్రంగ రాజ హిం. కాలా భాంగ్రా. దీని పువ్వులు నీల వర్ణముగ నుండును. దీని సమూలము నీడను ఎండించి చూర్ణము జేసి ప్రతిదినము ఉదయమున సుమారు బేడయెత్తు చూర్ణము ఆవు పెరుగులో గలిపి ఒక సంవత్సరము ుడువకుండ బుచ్చుకొనవలయును.

ఈ సంవత్సరమును బహు సీమముగ నుండవలెను. అనగా లఘువైన శాకాహారములను పులుసు, కారము తగ్గించి స్నాన, పాన, భోజన శయనదులలో నీమముగలిగి జితేంద్రియుడై (అనగా స్త్రీసంగమము వర్జించి) యుండవలెను. మొదటి నెలలో సమస్త రోగములు నివారణమగును;

రెండవ నెలలో తెల్లని వెంద్రుకలు నల్లబడును; మూడవ నెలలో బుద్ధికి బలము గలుగును, ుక్కిలి సౌఖ్యముగ నుండును; నాలుగవ నెలలో వానిని శత్రువులు చూచి భయపడుదురు; అయిదవ నెలలో వానినందరు మర్యాద చేయుదురు. ఆరవనెలలో వానికైశ్వర్యము గలుగును;

ఏడవ నెలలో వాని దేహకాంతి భేదించును; ఎనిుది నెలలో గొప్ప వాడగును; తొుమ్మదవ నెలలో వాడు ఒకప్పుడు కనిపించును; మరియొకప్పుడు కానరాకుండును; పదియవ నెలలో వాని నెవ్వరును కనుగొనజాలరు; పదునొకండవ నెలలో బహుశూరుడగును; పంద్రెండవ నెలలో మహాత్ముడగును, గుంటగలగర చూడుడు.

నల్ల చంద్ర :- చంద్ర చూడుడు.

నల్లచిత్రమూలము:- చిత్రమూలము చూడుడు.

నల్ల చేమకూర:- చామ కూర చూడుడు.

నల్లచేమదుంప:- చామదుంప చూడుడు.

నల్ల చెరుకు :- Sugar cane black. కొంచెము నలుపు, ఎరుపు గలది; కఠినముగ నుండును; కొద్దిగ వేడిజేయును; రుచిగా నుండును; త్రిదోషములను హరించును; ధాతుపుష్టి, ీర్యవృద్ధి, బలము జేయును.

నల్ల జీడు గింజలు:- జీడిగింజలు చూడుడు.

నల్ల జీలకర్ర:- Nigella Sativa. Eng. Small Fummel or Black Cummin. సం. కృష్ణజీరక, ఉపకుంచికా. హిం. కాలాజీరా. ఇది నల్లగ. సువాసనగలిగి శీమతుపాకి మందు రవ్వలవలె నుండును. కారముగ నుండును; లోపలి కిచ్చిన అజీర్ణము, కడుపుబ్బు, ి రేచనములు కట్టును; కఫము, శోభ, జ్వరము, నేత్ర వ్యాధులు, శిరోరోగములు మొదలగున ి హరించును.

దీనిని గుడ్డలో మూటగట్టి నలుపుచు వాసన చూచుచుండిన పడిశము, శిరోభారము, తలనొప్పి తగ్గును; దీనిని మెత్తగనూరి అందులో మంచి గంధము, హారతి కర్పూరము ిశ్రమము జేసి వంటికి పూయుచుండిన, దురదలు, దద్దుర్లు, చలితమును పోగొట్టును. దీని చూర్ణము గాని, నీళ్ళు వేసి నూరి తీసిన రసముగాని ఇయ్యవచ్చును.

దీనిని బట్టలలో గాని, కాగితపు పుస్తకములలో గాని యుంచిన వానిని పురుగులు కొట్టవు. దీని చూర్ణమును నూనెలో గాని, నేతిలో గాని కలిపి పూసిన సర్పి మొదలగు పొక్కులు (కురుపులు) మానును. చూర్ణపు మోతాదు పూటకు 2 మొదలు 4 అణాల యెత్తు వరకు. రసపు మోతాదు 3-4 తులముల యెత్తు.

నల్లతాచు కూసము :- Skin of black cobra. దీనిని మసిచేసి, దానిని తాడికాయ చూర్ణమును నూనెలో కలిపి, లేపనము చేసిన తెల్లపొడల కుష్టు నివారణ మగును.

నల్లతుమ్మ చెట్టు:- Acacia Arabica. A. Farnesiana. Eng. Indian gum Arabic tree.సం. బర్బూర, హిం. బబ్బుల్. అనగా పెద్దముండ్లుగల సాధారణపు తుమ్మచెట్టు వగరు, కొద్ది తీపి, రుచి కలిగి యుండును. దీని మ్రాను చెక్క తేలిక కషాయము ిక్కిలి బలము జేయును; ి రేచన బద్ధము జేయును;

రక్తపొడ మొదలగు కొన్ని పాములు కరిచినప్పుడు నోటివెంటను, మూత్రద్వారము వెంటను రక్తము పడు దానిని కట్టును; దానివలన కలిగిన అతినీరసమును పోగొట్టును. మోతాదు పూటకు 3-4 ఔన్సులు చొప్పున దినమునకు రెండు పూటలనియ్యనగును. దీని కషాయముతో దుష్ట వ్రణముల కడిగిన నయమగును;

దీనిలో కంరిగాని, పటికిగాని కలిపి పుక్కిలి పట్టు చుండిన దంత రోగములు, చిగుళ్ళ నొప్పులు, నోటిపూత నివారణమగును. దీని ఆకు పసరులో నల్లమందు, పసుపు, కరక్కాయ, పొంగించిన పటికి యినుప గరిటెలో నిమ్మపండ్ల పులుసు వేసి ఉడికించి కండ్లకు చుట్టు పట్టు వేసిన కండ్లకలక, ఎరుపులు, నీరుకారడము, నొప్పి మానును.

దీని చెక్క కషాయములో పటికి చూర్ణము కలిపి పుక్కిలించు చుండిన చిగుళ్ళవాపు, పండ్లనొప్పులు, పండ్లవెంట రక్తము చీము పడుట మానును. దీని చెక్క చూర్ణము నూనెలో గలిపి పూసిన నెలలు వేసెడు వ్రణములు నయమగును. దీని జిగురు, పొట్టను గొంతుకను మృదువు పరచుటకు ఔషధములలో గలుపుదురు, గ్రహణి ంరేచనములు కట్టును.

దీని జిగురు కొద్దిగ నేతిలో వేయించి చూర్ణము జేసి యిచ్చిన, హృదయమునకు బలము జేయును. ఇంద్రియనష్టము కట్టును. ంర్యవృద్ధి చేయును. మోతాదు 1 లేక 2 అణాలయెత్తు. పంచదారతోగాని, యితర చూర్ణములతో గాని కలిపి యియ్యవచ్చును.

నల్లతెగడ:- తెల్లతెగడ చూడుడు.

నల్లదింతిన:- దింతిన చూడుడు.

నల్లనువ్వులనూనె:- Sesamum Indicum-black variety-oil of (black gingily oil) . సం. తిలతైల, పాపఘ్న తైల. దీనిని పుచ్చుకొనిన క్రిం, కఫము, ఆమము, త్రయాహిక జ్వరము, శూల, గుల్మము, ఉదరరోగము ంనిని హరించును. నూనె నువ్వులది చూడుడు. మోతాదు అరతులమెత్తు మొదలు తులమెత్తువరకు.

నల్లపుట్టకొక్కు:- Mushroom black. దీని కూర ంర్యవృద్ధి జేయును. కఫమును, సర్వదోషములను గలుగ జేయును. దీనికి ంరుగుడు తెల్ల పుట్టకొక్కు చూడుడు.

నల్లపురుగుడు:- Phyllanthus Multiflorus. P. Reticulaters. సం. కృష్ణకాంభోజీ, కృష్ణపతంగినీ. దీని ఆకు రసము, వేరు చూర్ణము లేక కషాయము చలవ, మేహశాంతి జేయును. తత్వమును మంచికి మార్చును. దేహములోని దుష్టపదార్థ కూటమును కరిగించును.

మూత్రము గాంంచును. రసపు మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు. చూర్ణపు మోతాదు 2 మొదలు 4 చిన్నముల యెత్తు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు వరకు. దీని ఆకులు హారతి కర్పూరము, చలవంరియములు వేసి నూరి చిన్న గచ్చకాయలవలె మాత్రలు చేసి వానలో నొక్కొకటి బుగ్గనుంచుకొనిన చిగుళ్ళ వెంట రక్తముపడడము కట్టును.

నల్ల పెసర పప్పు :- Phaseolus Radiatus black-dhall of. సం. కృష్ణముద్గ. పొట్టు దీసినది స్వాదుగ నుండును. వాతరోగము, దగ్గును దెచ్చును. శీత పైత్యము జేయును. దీనికి ంరుగుళ్ళు పెసరపప్పు చూడుడు.

దీని పప్పుతో కూరలలోను, పప్పుగాను యితర విధములు పచ్చ పెసర పప్పువలె వాడవచ్చును. కొంచె మెచ్చు తగ్గుగా ఆ విధముగానే పనిజేయును, అంత శ్రేష్ఠము కాదు.

నల్లబనాతుపచ్చడము:- **Black woollen blanket.** శరీరమునకు వేడి బుట్టించును. చలినాపును. వాతరోగమును హరించును. కఫమును, క్రొవ్వును అణచును. శిశిరహేమంత ఋతువులయందనుకూలముగ నుండును. ఆరోగ్యము నిచ్చును.

నల్లమందు:- **Papaver Somniferum. Eng. Opium.** సం. అఫిన, అహిఫేన హిం. ఆఫీమ్. ప్రశస్తమైన మందు చేదుగ నుండును. పైత్యము, ఉష్ణము, మత్తు, విరేచనబద్ధము జేయును. మనోత్సాహము బుట్టించును, చక్కగ మాట్లాడించును. క్రిమిరోగము, కఫము, వాతము, అతిసారము, గుదశూల, గుల్మము వీనిని హరించును. నరములకు సత్తువ, బలము జేయును. రతిసౌఖ్యమిచ్చును.

వంటినొప్పులు దీయును. 2-3 యేండ్లలోపు వయసు బిడ్డలకును, వృద్ధులకును మంచిది. శ్వాస, కాసలు, తాపము, క్షయ, వ్రణములు, కుష్ఠు, పీనస, స్ఫోటకము, మూలవ్యాధి, గ్రహణి, ప్రమేహము, కుసుమ రోగము వీనిని హరించును; విరిగిన ఎముల నతుక్కొన జేయును. అగ్నిదీప్తిని జీర్ణశక్తిని యిచ్చును. నరకులను, గాయములను మాన్పును. నిద్రదెచ్చును. చలిజ్వరము గలవారికిచ్చిన చలిని తగ్గించును.

ఈడ్పులు(Spasms), గాయపుసంధి లేక వాతము (tetanus), వెర్రికుక్క విష సంధి (Hydrophobea), మూర్ఛ (Epilepsy), మరిడిజాడ్యము (Cholera) మొదలగు రోగములు, నిస్త్రాణ (debility), కడుపులో పుండయ్యే జ్వరము (Typhus fever), వేడిగల జ్వరము (ardentremittant fever) వీనిని పోగొట్టును. నాడి (pulse) వేగమును, శరీరములోని వేడిని హెచ్చించును.

బుద్ధికి బలమిచ్చును. రక్తస్రావము, వాత, మేహవాతపు నొప్పులు, అతిమూత్రరోగము వీని నణచును. దీని దుర్గుణములు దురద బుట్టించును. అమితముగ దినిన రక్తమునకు వేడి బుట్టించి క్షీణింప జేయును. కాంతిని బోగొట్టును. బుద్ధి బలమును తగ్గించును. గుండెలకు, వీర్యమునకు, కార్జము(liver)కు హానిజేయును.

దీనికి విరుగుడు 1 అక్రోటు, 2 బాదము, 3 దాల్చిన చెక్క, 4 మిరియములు, 5 ఆవునెయ్యి మోతాదు మిక్కిలి విస్తారముగ దినినను నూనెలో కలిపి పుచ్చుకొనినను విషతుల్యమై చంపును. దీనికి విరుగుళ్ళు 1 అల్లపు రసము, 2 శొంఠిరసము లేక కషాయము, 3 రెండు మాషముల యెత్తు ఇంగువ కలిపిన నీళ్ళు.

4 ఎర్రజొన్నలపిండి నీళ్ళలో కలిపినది, 5 మంగకాయల రసము 3-4 తులముల యెత్తు, 6 ముళ్ళ తోటకూర సమూలము (ముక్కలుదంచి) అష్టభాగముగా గాచిన కషాయము 4-5 తులముల యెత్తు, 7 వాకుడు సమూలరసము, 5-6 తులముల యెత్తు సుమారు పావు సేరు ఆవు పాలలో గలిపి పుచ్చుకొనడము, 8 వస, సైంధవ లవణము, పిప్పళ్ళు, మంగకాయ ఒక్కొక్కటి పావుతులం చొప్పున ఉష్ణోదకముతో నూరి పానము చేయుట,

9 వెలిగారము, మైలతుత్తము వీనిని సమముగ (పావుతులంచొప్పున) చూర్ణించి అందులో నెయ్యిగలిపి సేవించడము. వీని వలన వమనమై నల్ల మందు విషము శీఘ్రముగ నివృత్తించును. నల్లమందు, నూనె, నాభి

కలిపి పుచ్చుకొనిన అతిదారుణమగు ◌షమగును. దీనికి ◌రుగుడు నరమూత్రము, మోతాదు చిన్నబిడ్డలకు సన్న ఆవగింజంత మొదలు 3 సన్న ఆవగింజలంత వరకు.

పెద్దవాళ్ళకు అర్ధపెసరగింజ మొదలు చిన్నగురిగింజపూసంత యెత్తు వరకు. ఈ నల్ల మందును యితర మందులతో కలిపి వాడిన ◌క్కిలి వుపయోగకరముగ నుండును పై రోగములకు బలముగ పనిచేయును.

అతిసారము, గ్రహణి రోగులకు ◌క్కిలి పనిచేయును; దీనిని ఆంగ్లేయ వైద్యులు అరుకుగాను (Tinture)చూర్ణములలో కలిపిన్ని. పిచికారీ (ఇంజక్షన్) (injection)లోనూ వాడిన ◌క్కిలి పనిచేయుచున్న◌.

నల్లమద్ది:- **Terminalia Arjuna &T. Tomentosa.**సం. అర్జున, కకుభ, ఇంద్రద్రుమ హిం. కాలాజర్జున్, కాలాకోహ్. దీని పట్ట చూర్ణము లేక కషాయము వ్రణము నార్చును.

కఫమును. శైత్యపు చెమటను, మలదోషమును, పైత్యమును, క్రిములను హరించును. చూర్ణపు మోతాదు పూటకు 3 మొదలు 4 అణాల యెత్తువరకు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు వరకు.

నల్లవంకాయ:- **Brinjals black.**రుచిగ, మనోహరముగ నుండును. కఫ పైత్యముల నణచును. రుచి బుట్టించును, ◌రేచనము జేయును. నేత్ర రోగము, గుల్మము, కుష్టు ◌నిని బుట్టించును.దీనికి ◌రుగుళ్ళు వంకాయ చూడుడు.

నల్లవా◌లి:- **Gendarussa Vulgaris.** సం. నీలి నిర్గుండీ, సేఫాలికా, హిం. నీలసంహాలు. దీని ఆకురసము లేక కషాయము వెగటుగ నుండును; పైత్యము, ఉష్ణము జేయును; జ్వరము, పురాణ మేహవాతుపు నొప్పులు, వాతపు నొప్పులు, శ్లేష్మము, క్రి◌రోగము, వాతము, కఫము, గుల్మము, అరుచి, కుష్టు, దురద, ఉబ్బు, ◌షము ◌నిని హరించును.

దీని తేలిక కషాయము తలనొప్పి, పార్శ్యపు నొప్పి, మూతి వంకర అయ్యేవాతము ◌నిని హరించును. రసము యొక్క మోతాదు పూటకు 2 తులముల యెత్తు, కషాయపు మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు వరకు. తేలిక కషాయము 3 మొదలు 6 తులముల యెత్తువరకు.

దీని పసరు చె◌లో బోసిన చె◌నొప్పి నిమ్మళించును. పార్శ్యపు నొప్పికి ఆ నొప్పి యున్న వైపు ముక్కులో పసరు బోసిన నయమగును. దీని ఆకు నలిపి ఆముదమున వెచ్చ జేసి నొప్పిగల మోకాళ్ళకు కట్టినను, దీని ఆకును, ఉప్పును, వెచ్చజేసి దానితో కాపడము పెట్టి కట్టినను పురాణవాత, మేహవాతపు నొప్పులు, మోకాళ్ళ వాపులు గల నొప్పులు హరించును.

దీని ఆకులు నీళ్ళలో వేసి కాచి ఆ నీళ్ళతో స్నానము చేయించినను పురాణ జ్వరములు ◌డుచును. దీని ఆకు రసము బిడ్డల దగ్గును పోగొట్టును. దీని ఆకుపసరులో నూనెకలిపి పట్టించి రుద్దిన, మెడగొంతుల ◌నింగల నరములవాపు (Glandular swellings) నివృత్తించును. దీని రసములో ఆవాలు కలిపి యిచ్చిన వాంతులగును.

వట్టి రసంిచ్చినను కొందరికి ంకార పెట్టును; వాంతిజేయును. దీని రసములో నూనె వేసికాచి ఆ నూనె బూసిన గజ్జిపొక్కులు, రసికారే పొక్కులు హరించును. దీని ఆకులను బట్టలలో నుంచిన వానిని పురుగులు కొట్టకుండును.

నల్లవుప్పి చెట్టు:- ఉప్పి చెట్టు చూడుడు.

నల్లవుమ్మెత్తచెట్టు :- Datura Fastuosa, D. Alba. Eng. Datura Thorn apple tree-purple. సం. కృష్ణదత్తూర, కృష్ణోన్మత్త హిం. కాలా ధతూరా. దీని వేరు, ఆకు, లేక ిని రసము లేక ఆకుపసరు యెండించిన చూర్ణము, లేక ఆకు యెండించిన చూర్ణము, లేక వేరు చూర్ణము చేదు, వగరు, తీపి రుచులుగ నుండును;

మత్తు జేయును, ంషవస్తువు; వాతము, మూర్ఛ, పిచ్చి, దారుణపు తలనొప్పి, కఫము, కాస, శ్వాస, క్రింరోగము, కుష్టు, ంషము ినిని పోగొట్టును. చూర్ణపు మోతాదు పూటకు పాతిక గోధుమ గింజల యెత్తు మొదలు 20 గోధుమ గింజల యెత్తువరకు క్రమముగ హెచ్చించుచూ 20 లేక 40 లేక 60 దినములు వరుసగా దినమునకు రెండుపూటలను పుచ్చుకొనవలెను.

కుష్టురోగులు 80 దినములు పుచ్చుకొనవలెను. అయితే ిరు 40 దినములు పుచ్చుకొని ఒక మాసము వరకు పుచ్చుకొనడము మాని తీరుగా ఆరంభించి 40 దినములు పుచ్చుకొనవలెను.

దీని ఆకురసము వంటికి బూసిన దేహమున వ్యాపించి యుండు రసదోషము, తామర, సర్పి, గజ్జి, చిడుము మొదలగు చర్మరోగములు హరించును. దీని సమూలముగాని ఆకునుగాని నీడను ఎండించి సన్నముగ ముక్కలుగ చేసి మూడు దినములు ప్రొద్దుట, సాయంత్రముగాని, లేక దగ్గు, ఒగర్పు కనిపించినప్పుడు గాని పొగపుచ్చుకొనిన దారుణమగు దగ్గు, ఒగర్పు, ఉబ్బసదగ్గు, మేఘరంజి మొదలగు దగ్గులు తోడనే శంంచును.

దీని పచ్చి ఆకు నూరి ఆవుపేడలోగాని గేదె పేడలోగాని కలిపి ఉడికించి కట్టుకట్టిన గడ్డలు, గండ మాలలు, సెలలు వేయు పుట్ట వ్రణములు పగులును; శుభ్రపరచును; మానును, మూలశంకబాధ నివృత్తించును.

దీని ఆకులు చన్నుల పైనవేసి కట్టినను, నూరి కట్టినను పాలు హరించును; ఆకులకు ఆముదము పూసి వెచ్చజేసిగాని, ఆముదము కాచి అందులో ఆకులు వేసి వడిలించినంగాని, నూరి ఆముదము గలిపి ఉడికించిగాని కట్టుకట్టిన గడ్డలు, చినుకుదురు (పుండు) హరించును; నొప్పి శీఘ్రముగ మానును. దీని ంత్తులు గ్రహణిని, రక్తగ్రహణిని కట్టును. ిని తైలము పూసిన నరములకు సత్తువనిచ్చును;

లింగమునకు పూసిన దానికి దార్ఢ్యము, లేపనము (Erection)మూర్ఛకు, పిచ్చికి, ముందు వచ్చెడి దారుణపు తలనొప్పికి దీని వేరు చూర్ణమును అరగోధుమ గింజయెత్తు మొదలు 3 గోధుమ గింజల యెత్తు చొప్పున నిచ్చిన అది నివారణ మగును. దీని యెండు వేరు తమలపాకులో అరగోధుమగింజ యెత్తు మోతాదుగ నిచ్చిన సవాయి రోగము నివృత్తించును.

దీని ంత్తులు నపుంసకత్వమును పోగొట్టును. ఇందుకు 15 పండ్లలోని గింజలను చితుగ గొట్టి 10 శేర్ల ఆవుపాలలో వేసి బాగుగ కాచి తోడుపెట్టి వెన్నతీసి నెయ్యి చేసి ఉంచుకొని ఈ నేతిని లింగమునకు

దినమునకు రెండుసార్లు పూయుచు దినమునకొకసారి ఆ నేతిని 4 గోధుమ గింజలయెత్తు చొప్పున 15 దినములు పుచ్చుకొనిన, పుంసత్వము గలుగును.

దీని ఆకులకు ఆముదము చ◌ురి వెచ్చ జేసి కట్టిన వాత మేహ వాతపు నొప్పులు హరించును. దీని ఆకుల చిక్కని రసము (Concentrated juice) పూసిన గాలి బిళ్ళలు, గవదలవాపు బిళ్ళలు, మెత్తదనము (Tenderness)ఇ◌ హరించును. దీని ఆకుల రసము వెర్రికుక్క ◌షమును హరించును.

దీనికి యిచ్చు◌ధము వెర్రికుక్క కరచిన రెండువారముల వెనుక, పది దినములలోపుగ ఉదయము 6 గంటలకు చిన్నగరిటె (Desert spoonful) కర్రబొగ్గు చూర్ణము తినిపించవలెను. అరగంట వెనుక దీని ఆకుల రసము 2 తులమున్నర యెత్తు (1 ఔన్సు) త్రాగించవలెను.

ఇచ్చిన వెంటనే కొంచెము తాటి బెల్లము గాని మరి యేదయిన గాని వాంతి కాకుండ ఉండుటకు తినిపించవలెను. ఆ వెనుక ఆ మనుష్యుని యెండలో 4-5 గంటల వరకు కట్టి పెట్టి యుంచవలెను. తరువాతను ఆ మనిషికి వెర్రియెత్తి వెర్రి కుక్కవలె అరవడము మొదలగు పిచ్చిపనులు చేయును.

ఈలాగు జరిగిన ఆ మనిషికి వెర్రికుక్క కరిచినట్టు నిశ్చయించవలెను. మధ్యాహ్నాత్పర మందు (Afternoon)ఆ మనిషి నెత్తి◌ీద చాలా కుండల చన్నీళ్ళు పోయవలెను, తరువాత ఆ మనిషికి పంది మాంసము ఉప్పుచేప, వంకాయలు, ఉలవలు, సెనగలు యీలాంటి◌ వండి ఆహార ◌య్యవలెను. తరువాత తేలిక ఆహార ◌య్యవలెను.

వెర్రికుక్క ◌షము నివృత్తించును. వేరు చూర్ణపు మోతాదు ఆకు చూర్ణము వలెనే, ◌క్కిలి కొద్ది మోతాదు నుండి ఆరంభించి క్రమ క్రమముగ హెచ్చించును. రసమును ఆ ◌ధముననే హెచ్చించ వలెను. మోతాదెక్కువ యైన తలదిమ్మ పట్టును. కంటిపాపలు పెద్దవగును, స్మారకము తప్పును. పిచ్చిత్తును, చంపును.

గనుక ఈ మూలిక ప్రయోగమందు అతి జాగరూకతతో ఉపయోగించు చుండవలెను. దీని ◌షమునకు ◌రుగుళ్ళు ఉమ్మెత్త చూడుడు. తెల్ల, పచ్చ ఉమ్మెత్తలకును పైగుణములు గలిగి యుండును గాని, నల్ల యుమ్మెత్త యెక్కువ పనిజేయును.

నల్ల ఉలవలు, దీని కట్టు :- Dolichos Biflorus-black variety (Black horse gram) boilings of. వగరు, తీపి, రుచిగ నుండును; ఉష్ణము జేయును. శ్లేష్మము , గుల్మము, మూత్రకృచ్ఛ్రము, మూత్రశ్మరి, వాతము,శూల ◌నిని హరించును.

దీనికట్టు లఘువుగా నుండును. ◌రేచనము జేయును. శ్లేష్మము, వాతము, మూత్రకృచ్ఛ్రము, శూల, క్రి◌ ◌నిని హరించును. ◌ర్యనష్టము చేయును. ఉలవలు చూడుడు.

నల్లావాలు:- Mustard seed black. ఆవాలు చూడుడు.

నల్లావుపాలు:- Milk of a black cow. ఆవు పాలు చూడుడు.

నల్లేరు:- Vitis Quandrangularis. Cisacrs. Q. సం. వజ్రాక్షి, వజ్రవల్లి, హిం. హడ్సంహారి, హాడభాంగ. దీని ఆకులు, కాడలు దురదగలిగి యుండును. ఉష్ణము జేయును. నల్లేరు కాడలు కుమ్ములో ఉడికించి రసముదీసి అందులో కొద్దిగతేనె గలిపి యిచ్చిన దారుణపు ఎక్కిళ్ళు నిలుచును.

సన్నిపాతమందుకూడ నియ్యవచ్చును. మోతాదు 1 మొదలు 2 తులముల యెత్తు రసములో సుమారు అరతులం తేనెవైచి యియ్యవచ్చును. కణుపులు పరిహరించి కాడల చూర్ణము శ్లేష్మము, దగ్గు, జ్వరము, వాతము, గుల్మము ీనిని హరించును. ిరేచనము జేయును.

మొలకలుండు మూలవ్యాధిని పోగొట్టును. జఠరదీప్తి నిచ్చును. ఆయుర్వృద్ధి, కాంతిని యిచ్చును. అజీర్ణమును పోగొట్టును. శరీరతత్వమును మార్చును. చూర్ణపు మోతాదు పూటకు 2 అణాల మొదలు 4 అణాలు యెత్తువరకు. చూర్ణముకు సమముగ పంచదార కలిపి నీళ్ళతో లేక తేనెతో లేక కడుగు (Rice washings)తోనైన నియ్యవచ్చును.

దీని వడియములు అనగా లేతకాడలుదంచి పుప్పు, కారము వగయిరా చేర్చి వడియములు చేసి యెండించి నేతిలో గాని, నూనెలోగాని వేయించి భోజనములో పుచ్చు కొనిన శ్లేష్మహరముగ నుండును.

మూలవ్యాధి, గుల్మము, అగ్నిమాంద్యము, వాతము ీనిని హరించును.వేడిజేయును ిరేచనకారి. మేహ పైత్యరోగులకు అపథ్యముగా నుండును. దీని కాడల భస్మము ఉబ్బురోగమును హరించును. మోతాదు 1-2 అణాల యెత్తు.

నవనీతము:-(Butter) వెన్న చూడుడు.

నవాసాగరము:- Ammonium Chloride. Sal Ammoniac. సం. నరసార. అమృతలవణ, హిం. నవ్సాదర్. ఇది ఒంటెలద్దె కాల్చి చేసిన క్షారము; కొన్ని గనులయందును పుట్టును.

కొద్ది చేదు, ఉప్పు, రుచిగలది. చల్లదనము, గలది, దీనిని లోపలికిచ్చిన కడుపులో మంట, ఈడ్పులు, (spasms), పంచ గుల్మములు, ఉబ్బు, మూలవ్యాధి, ఉదర రోగము, ఋతుబద్ధము మొదలగు యోనిదోషములు (womb complaints), గర్భాశయము పెరగడము (uterine) (Enlargement) ీనిని హరించును.

చెమట బుట్టించును. మూత్రమును వెడలించును. యకృతు, ప్లీహ రోగములు (liver & spleen diseases), పూపిరితిత్తులు (lungs) రోగములు. దగ్గులు త్రిదోషములను హరించును. నవా సాగరము సున్నము గలిపి అరచేత మర్ధించి (ammonium carb) అని బజారులో అమ్ముదురు.

వాసనజూపిన శోష అనగా స్మృతి తప్పడము, మూర్ఛ, అపస్మారము (Hysteria). బాలపాపచిన్నెలు (Convultion) శిరోవాతము, శిరోక్రిు, తలనొప్పి, తేలు ిషము, కండ్లు చీకట్లు కమ్మడము ీనిని పోగొట్టును. తేలుిషమునకు కుట్టిన చోట పచ్చి సున్నములో నవాసాగరము గలిపి అంటించవలెను.

దీనిని నీళ్ళలోగలిపి పూసిన పుండు (inflammation), గడ్డలు (Tumours), వ్రణము, కుళ్ళే లేక మాంసము తినివేసే రాచపుండువంటి వ్రణములు, ఎర్రపొక్కులు ిినిని పోగొట్టును. మోతాదెక్కువైన వాంతి జేయును. వాంతి చేయించే మోతాదు 30 గోధుమ గింజలయెత్తు. సాధారణపు మోతాదు పూటకు 3 మొదలు 20 గోధుమ గింజల యెత్తువరకు.

మాత్ర జేసి గాని, నీళ్ళలో గలిపిగాని యియ్య వచ్చును. మరియు 1 ఔన్సు ఆల్కహాల్ (alchohol) అనే ఘాటు సారాయి కలిపి పూసిన కుళ్ళు వ్రణములు బాగగును;

1. భాగము సవాసారము, 2 భాగములు సీమసున్నము వేరు వేరుగా బాగుగ యెండించి కలిపి గాఢాగ్నిని పుతముబెట్టి తీసినది వాసన చూపుటకు ిక్కిలి అనుకూలముగ నుండును. ఇదియె అమ్మోనియంకార్బు (ammonium carb) అని బజారులలో అమ్ముదురు. దీనిని వాడవచ్చును.

నళద్వయము:- Phragmites Karka & Arundo Karka. Eng Burgrass two sorts.

సం. నళ, రంధ్రీ. హిం. నర్సల్. అనగా రెండుజాతుల కిక్కిసగడ్డి. ిని రసము అనగా వేళ్ళు లేక సమూల కషాయము చేదుగ, స్వాదుగ నుండును; కఫమును హరించును.

ిర్యమునకు వేడినిచ్చును; దాహమణచును; మోతాదు రసము 2-3 తులముల యెత్తు; కషాయము 2 1/2 మొదలు 5 తులములయెత్తు వరకు ఇయ్యనగును.

నాగకేసరములు:- Mesua Ferrea. Eng. Cobras saffron.

సం. నాగకేసర, చంపేయ, హిం. నాగకేసర్, నాగేశ్వర్. ిని రసము లేక కషాయము చేదు, వగరు రుచులు గలది.

త్రిదోషహరమైనది. రసదోషము, కఫము, దుర్గంధము, శీత పైత్యము, మేఢ్ర రోగము, శ్లేష్మము పడెడు, దగ్గులు, కుసుమ రోగము, రక్త గుల్మము, వంధ్యత్వము, పొత్తి కడుపులోని రోగములు, అగ్ని మాంద్యము, హృద్రోగము, దురదలు, సర్పిషము ిినిని పోగొట్టును; చర్ది, దప్పి, సర్వ రోగములను శించునటుల జేయును.

బలిచ్చును; దీని చూర్ణము గాని, నూరిన ముద్దగాని వెన్న, పంచదారతో నిచ్చిన రక్తమూల వ్యాధిని కట్టును. దీని చూర్ణమును ఆవుపాలలోగలిపి యిచ్చుచుండిన తెల్లకుసుమ, యోనిరోగములు, ఋతుదోషములను హరించును.

దీని చూర్ణమును నేలవుసిరిక ఆకు పసరులోగలిపి ఋతుకాలమందు 3 దినములు యిచ్చి పత్యముగ నుండిన గర్భ దోషములను పోగొట్టి సంతాన ప్రాప్తి గలుగును. రసము యొక్క (నీళ్ళ తోనూరి తీసిన రసము) మోతాదు 2-3 తులముల యెత్తు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు. చూర్ణపు మోతాదు 2 మొదలు 4 అణాల యెత్తువరకు.

నాగజెముడు:- Opuntia Dillenii & Cactus ludicus. Eng. Prickly pear.

సం. శ్వసార, దరం. హిం. ఫణిమనసా, నాగ్ఫణ్. దీనిని చెప్పుజెముడని, నాగతాళి అని యందురు. తురకములో చెప్పల్ సేండ్ అందురు దీని అకారము చెప్పు అట్టలవలె కోలగ, దళసరిగ ముండ్లు గలిగి యుండును.

దీని వేరు లేక ఆకుల రసము వాతగుల్మములు, గ్రంధులు, రక్తస్రావము ిని హరించును. దీని ఆకులలోని గుంజును గాని, పువ్వుల రేకులనుగాని నూరి కట్టుకట్టిన కఠినమైన గడ్డలు పక్వమై పగులును. గడ్డలు, వ్రణములు ినిలోని మంట, పోటు అణగును.

లేతమట్టలు రెండు మర్రియాకుల మధ్యవుంచి చీపురు పుల్లతోకుట్టి కుమ్ములో కొంతసేపువుంచి వుడికినతరువాత తీసి కల్వములో వేసి నూరి దానిలో పటికి బెల్లం చూర్ణము గలిపి పుచ్చుకొనిన మూలవ్యాధి, రక్తము పడెడు మూలవ్యాధి నయమగును. యీ ిధముగా ఉదయసాయంకాలములు 9-11-13 దినముల వరకు చేయవలెను.

ఇచ్చాపత్యం. దీని పండ్లు తినిన మేహశాంతి జేయును. సెగరోగము మానును. రసము యొక్క మోతాదు 2-3 తులముల యెత్తు. పండ్లు 1-2 ప్రతిదినము కొన్నిదినములు తినవలెను.

పండ్లరసమును సిరపు లేక పానకము (Syrup) గ తయారు చేసి పూటకు అరతులమెత్తు మొదలు తులమెత్తు వరకు రోజుకు 3-4 పర్యాయము లిచ్చుచుండిన ఉబ్బసదగ్గు నయమగును.

నాగదొండ చెట్టు:- ఆకాశగరుడ చూడుడు.

నాగభస్మము:- సీనభస్మము చూడుడు.

నాగమల్లి చెట్టు:- **Justicia Nasuta & Rhinacanthus Communis.** సం. యూధికా, పూర్ణి, హిం. పాలక్జుహి.దీని వేరు గాని ఆకుకాని నిమ్మపండ్లరసముతో నూరి పూసిన తామర మొదలగు చర్మరోగములు మానును. దీని వేరునూరి ఆవునేతిలో ఉడికించి ఆ నేతిని పూసిన సర్పి, చల్ది పొక్కులు మానును.

దీని వేరు పాలలో వేసి కాచి పుచ్చుకొనిన ిక్కిలి ిర్యవృద్ధి గలుగును. దీని వేరు గంధము లేక నూరినముద్ద పుచ్చుకొనిన సర్పంషము హరించును. మోతాదు అరతులం మొదలు తులమెత్తు వరకు.

నాగముత్తువ పులగము :- **Sida Spinosa & S.Alba.** సం. నాగబలా, గంగేరుకే, హిం. గాంగేరున్. దీనిని జిబిలిక యన్నిన్నీ అందురు. దీని ఆకులు నిత్యమల్లి ఆకులవలె నుండును. నేలపై తీగ ప్రాకును. ముత్తువపులగమువలెనే పూవులు పూయును. ముత్తువపులగము యొక్క గుణములు కలిగి యుండును.

దీని ఆకులున్ను, బెల్లము (కొద్దిగ) కలిపినూరి గుడ్డకు దళసరిగా పట్టించి చెయ్యి, కాలు ిరిగిన చోటవేసి పైన వెదురుబద్దలు వేసి కట్టిన ఎముకలను త్వరగా అతుక్కొన జేయును. పశువులకున్నూ కట్టవచ్చును. ముత్తువపులగము చూడుడు.

నాగముషిణి చెట్టు:- ముషిణి చెట్టు చూడుడు.

నాగముస్తలు:- తుంగముస్తలు చూడుడు.

నాగార్జుని:- రెడ్డివారి నాలుబాలు చూడుడు.

నానుబాలు:- Soaked rice mixed with gingily seed and jaggery. అనగా నానబెట్టిన బియ్యం, నువ్వులపప్పు, బెల్లంగలిపి చేసినది. రుచిగ నుండును; ఆకలిని తీర్చును; గురుత్వముగ నుండును; కఫము జేయును; అపథ్యమైనది; దీనికి ◌రుగుళ్ళు 1 కలినీళ్ళు, 2 పెరుగు◌ీద నీళ్ళు.

నాభి:- Aconitum Ferox-root of. Eng. Indian aconite.సం. ◌ష, వత్సనాభ, అమృత, హిం. ◌తాతేలియా, బిచ్‌నాగ్. దీనిని నసనాభి యని అందురు. ఇది ◌షము. సర్వవాతములు, జ్వరములు, సన్నిపాతములు, కుష్ఠురోగమును హరించును; పైత్యము జేయును; నీరసం, చర్ది, తాపము ◌ీనిని బుట్టించును.

నాలుకనీడ్చును; మోతాదెక్కువైన చంపును; దీనిని సారాయితో గాని, నీళ్ళతో గాని గంధము తీసి ఆ గంధమును చీముపట్టకుండ యుండెడు రాచపుండు, గోరుచుట్టు, కణుపుజెష్ట, తేలు◌షము ◌ీనిపైన పట్టించిన అ◌ హరించును.

మోతాదు పూటకు యవప్రమాణము (12 సన్న ఆవగింజల యెత్తు), కుష్ఠిరోగికి పూటకు గుంజ (24 సన్న ఆవగింజలు) యెత్తు చొప్పున కొన్ని నెలలవరకు దినమునకు రెండు పూటల నియ్యనగును. నాభిని శుద్ధి చేయవలెను. ఆవగింజంత చొప్పున ఆరంభించి క్రమక్రమముగా మోతాదు ఎక్కువ చేయవలెను.

నల్లమందుతోగాని, వేపచెక్క, చంద్ర చెక్క, కానుగ చెక్క, ◌ీనిలో దేని యొక్క రసముతో గాని, కషాయముతో గాని, చూర్ణముతో గాని పుచ్చుకొనదగి యుండును; కాలక్రమముగ మోతాదు 4 గుంజల యెత్తువరకు హెచ్చించనగును; దీనికి ◌రుగుళ్ళు 1 చిర్రివేళ్ళ రసము, 2 నల్లజీలకర్ర, 3 ◌రిగినార, పెన్నేరుదుంప ◌ీనిని ఆవుపంచితముతో నూరి తీసిన రసము, 4 ఆవుపాలు, 5 పయిడి ప్రత్తిచెట్టు ఆకు, పువ్వు, కాయి ◌ీని రసము.

నామదుంపలు:- కో◌లదుంప చూడుడు.

నారచీర:- Garment of bark worn by sages. దీని ధారణము వాతమును శ◌ంప జేయును; చలి, ఎండ, ◌ీని బాధల నణచును; శుచిగ నుండును.

నారజెల్ల:- A kind of fish. కఫమును, వాతమును ఎక్కువ జేయును. అపథ్యమైనది. దీనికి ◌రుగుడు చేపలు చూడుడు.

నారదబ్బకాయ, పండు :- A kind of orange or citron. సం. నారదం. చేదుగ, పుల్లగ, స్వాదుగ నుండును. చలవ జేయును. రుచి బుట్టించును; జఠరదీప్తిని, తేలికను ఇచ్చును, వాతము, పైత్యము, మాంసగత వాతము, మేఢ్రశూల, చర్ది, గుల్మము, గజ్జి, క్రి◌రోగము, మూలవ్యాధి, కఫరోగము ◌ీనిని జయించును;

నీరసము దెచ్చును; ◌రేచనబద్ధము జేయును; దీనికి ◌రుగుళ్ళు 1 ఉప్పు, 2 బెల్లము, 3 పంచదార. దీని ఆకు చితుక గొట్టి, వెచ్చ జేసి తలకు గట్టిన తల నొప్పి, తల భారము, తలపోటు నయమగును; ◌ీనిని మజ్జిగలో వేసిన సువాసనగ, ఆరోగ్యముగ నుండును.

నారదబ్బ పండు ఊరినది:- Pickle of do. పండిన నార దబ్బకాయ పదిహేను ముక్కలు కోసి కొంచెము వుప్పులో వేసి పదిహేను రోజులు ధాన్యములో నుంచి అటు తరువాత పదిహేను రోజులు నిత్యము ఒక ముక్క చొప్పున ఉదయము పూట పుచ్చుకొనిన మనోహరముగ నుండును.

జఠరాగ్నిని వృద్ధిబొందించును. ఎక్కిలి జీర్ణశక్తి నిచ్చును; గుల్మములు, అష్ఠీలకమను రోగము, కడుపులో బల్ల, జ్వరము మొదలగునవి హరించును.

నారదబ్బకాయ పచ్చడి:- Pickle of do. దీని పచ్చడి పుల్లగ, చేదుగ, రుచిగ నుండును. వాంతి, వికారము, పైత్యము వీనిని హరించును; గురుత్వముగ నుండును. క్రిమిని హరించును. ఆరోగ్యముగ నుండును, పథ్యమైనది. లేగ దూడలకు యీ పచ్చడిలో నొక్కముక్క మ్రింగించిన యడల క్రిములు పడిపోవును.

నారదబ్బ పువ్వు :- Flowers of do. కఫవాతములను. అతి పైత్యమును హరించును; మృదువుగ నుండును. కొద్ది వేడి జేయును.

నారింజ పండు తియ్యనిది, పుల్లనిది:- citrus Aurantium, Eng. Orange sweet and sour. సం. నారంగ, త్వక్సుగంధ, నాగరంగ, హిం. నారింగి. దీనిని దబ్బపండని అందురు. బాగుగ చెట్టున బండినది తియ్యనిది చలవ జేయును. సర్వ మేహములను, పైత్యములను హరించును.

మూత్రముగాజేయును; పొట్టకు బలమిచ్చును; ఆకలిని వృద్ధిజేయును. ఉష్ణమువలన పుట్టినదగ్గును, ఉష్ణమును, జ్వరముదాహమును నణచును. రక్తమును శుభ్రపరచును. పుల్లనిది ఉష్ణతత్వముగలవారి కనుకూలముగ నుండును. చలవ తత్వముగలవారికి శ్లేష్మము బెంచును.

దగ్గు దెచ్చును. గుండెలకు కండ్లకు నష్టము జేయును. దీనికి విరుగుళ్ళు 1 ఉప్పు, 2 పంచదార 3 బెల్లము, 4 ఆరిక బియ్యము, 5 సజ్జాక్షరము, 6 కాక ఔషధములు, మరియు కమలా ఫలము, బత్తాయినారింజ పండు, తియ్య నిమ్మపండు.

ఈడెపండు వీనికిని సాధారణముగ నారింజ పండు గుణములు గలిగియుండును గాని వీనిలో నేదైనను మేహతత్వము, ఉష్ణతత్వము, పైత్య తత్వము గలవారికిని. ఆరోగ్యస్థితిలో నున్నవారికిని మితముగ బుచ్చుకొనినను, వాత శ్లేష్మ తత్వములు గలవారికిని.

వాత శ్లేష్మ జన్యరోగములు గలవారికిని అనారోగ్యము, రోగవృద్ధి జేయును. పైన జెప్పిన నారింజ పండు జాతిలో దేనినైన భుజించిన తోడనే ఉదకపానము జేసిన పొట్టను జెరుపును. నీళ్ళ విరేచనములు గాజేయును. వాత శ్లేష్మములను బెంచును. జ్వరము దెచ్చును.

నారింజ పండు తొక్కలు:- Orange peel. నారింజపండు జాతిపండ్లతో దేనితొక్కలు (పై చర్మము) అయినను సువాసనగ, చేదుగ నుండును. వీని చూర్ణము గాని, కషాయము గాని, తేలిక కషాయముగాని కడుపులోని వాతమును వెడలించును.

అగ్నిమాంద్యము (dyspepsia)ను, పైత్య జ్వరమును పోగొట్టును. మేహము నణచును. చూర్ణపు మోతాదు పూటకు అణా యెత్తు మొదలు బేడయెత్తువరకు.
కషాయపు మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు.

నాలుక చేప :- **Sole fish.** ఇది పలచగ నాలుకవలె నిడుపుగ నుండును. దీని మాంసము మృదువుగ, రుచిగ నుండును; త్వరగ జీర్ణమగును; నీరసులకును, జబ్బు పడిలేచిన వారికిని పెట్టదగియుండును.

నాలుగు లేక అంతకంటె ఎక్కువ ఈతల ఆవుపాలు:- ఆవుపాలు చూడుడు.

నిడుపుకొమ్ముల ఆవుపాలు :- ఆవుపాలు చూడుడు.

నిద్రగన్నిక:- **Mimosa Pudica-variety of. Sensitive Plant.** సం. లజ్జాలు. శమీపత్ర, నమస్కారీ. హిం. లజ్జాలు. దీనిని అత్తపత్తి చెట్టని యందురు. యీ చెట్టు నేల నాశ్రయించి పెరుగు చిన్న మొక్కలు. దీని ఆకులు జమ్మాకులవలె నుండి నలుదిశలు అందముగా విస్తరించును.

పసుపు పచ్చని పువ్వులు పూయును. మనుజుని చెయ్యి తగిలినంత మాత్రమున ఆకులు పైకి ముడుచుకొని పోవును. దీని సమూల కషాయము లేక చూర్ణము మేహశాంతి, పైత్య శాంతి, వీర్యవృద్ధి చేయును; ఇంద్రియ నష్టమును కట్టును; మూలవ్యాధిని, భగందరమును పోగొట్టును; చూర్ణము ఆవు పాలతో నియ్యనగును.

వేరు కషాయము మూత్రకృఛ్రమును పోగొట్టును. దీని యాకు రసదోషమును విరుచును. దీని పచ్చి ఆకు నూరి కట్టిన బుడ్డహరించును; గడ్డల కరగగొట్టును; వ్రణములకు కట్టిన కుళ్ళును ఆపును. దీని ఆకు చూర్ణము శరీర తత్వమును మంచికి మార్చును; రక్తము లేక పైత్యము చెమటవలన గలిగెడు వ్యాధులను పోగొట్టును.

దీని ఆకు నూరి పూసిన భగండరము మానును. దీని సమూలమును ఆదివారముతో గలిసిన మంచి తిధి నక్షత్రమున తెచ్చి నీడను ఎండించి చూర్ణించి పుచ్చుకొనిన మొదటి వారమున అన్ని పైత్యరోగములు, అన్ని పురాణ జ్వరములు నిమ్మళించును;

రెండవ వారమున, మూలశంక, పాండువు మొదలగు వ్యాధులు, మూడవ వారమున, కుష్టు, పల్లికలు, పొలుసు బారడము, పొక్కులు నిమ్మళించును. దీని రసములో గుర్రపు మూత్రము గలిపి చేసిన అంజనము కంటి పొరలను కోసివేయును. పైప్రకారము మంచిదినమున తెచ్చిన దీని వేరు మెడలో కట్టిన కొన్ని దగ్గులు నిమ్మళించును; మొలకు కట్టిన వీర్య నష్టము కట్టును.

దీని ఆకు పసరులో దూది తడిపి ఆ దూదిని గాయపు సందులోను. వ్రణముల రంధ్రములలోను లేక గోతులలోను వేసి కట్టినను కండపెట్టి పూడి మానును. చూర్ణపు మోతాదు 2-4 అణాల యెత్తు వరకు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు వరకు, చూర్ణములో సగము పంచదార కలిపి పుచ్చుకొననగును.

నిద్రగుణము:- **Sleep.** రాత్రినిద్ర దేహపుష్టి, బలము జేయును. ఉత్సాహమును బుట్టించును; జఠరాగ్నిని వృద్ధి బొందించును; ఆహారమును జీర్ణము గావించును. ధాతువులకు సర్వేంద్రియములకు సౌమ్యత నిచ్చును; శ్రమను, వాతమును గొట్టును; వీర్యపుష్టి జేయును; సుఖము, బుద్ధిబలిమి, కాంతి, ఆరోగ్యమును, విని నిచ్చును.

నిద్రలేని గుణము :- Want of sleep.ఉష్ణము, నేత్రములకు జబ్బు, బడలిక, అజీర్ణము, బలక్షీణము ◌ీనిని గలుగ జేయును; రోగమును బుట్టించును; బుద్ధి బలమును తగ్గించును, మెదడు, నరములు ◌ీనికి సంబంధించిన రోగములను బుట్టించును. దగ్గు, పడిసెమును బుట్టించును.

నిద్రాభంగ గుణము :- Diseases caused by disturbed sleep. ఇందువలన భ్రమ, తంద్రి, ఒడలునొప్పి, తలబరువు, ఆవులింతలు, బలహీనత, బడలిక, అజీర్ణము, సోమరితనము గలుగును. త్రిదోషములను బుట్టించును.

నిమ్మకాయ:- Lime green. పచ్చి నిమ్మకాయ రసము దాహము, శూల, ఎక్కిళ్ళు, చర్ది, శ్వాస వాత శ్లేష్మము ◌ీనిని బోగొట్టును; పైత్యము జేయును.

నిమ్మ గడ్డి :- కామంచిపూరి చూడుడు.

నిమ్మపండు:- Citrus Bergamia, Citrus Acida, Eng. Lime or Acid lime fruit.సం. జంబీర, దంతశఠ, హిం. ◌ీంబుఫల్. దీని రసము పుల్లగ నుండును; చలవ జేసి ఆర్చును; ఆకలిని, జీర్ణశక్తిని వృద్ధిజేయును.

త్రిదోషహరమైనది; మతిభ్రమ, నేత్రరోగము, శ్రమ, దురదలు, స్తావర జంగము ◌షములు, అరుచి, దాహము, శూల, ఎక్కిళ్ళు, చర్ది, శ్వాస, కఫము, గుల్మము, పాండువు, మలబద్ధము, దారుణమైన పైత్యములు, వాతము, ముక్కు, ముఖము, కంఠము ◌ీనియందు బుట్టెడు రోగములు ◌ీని అణచును.

ఆయుర్వృద్ధి, కాంతిని యిచ్చును, శుభ్రపరచును, దేహములోని దుష్టపదార్థ కూటమును ◌ప్పును; సారాయి మొదలగు మత్తుద్రవ్యముల మత్తును హరించును; రక్తములోని వేడిని, కడుపులోని వేడిని, మంటను, ◌కారమును అణచును. భోజనము చేసిన వెంటనే వాంతి అయ్యెడు గుణముకట్టును; పొట్టకు, కార్జమునకు బలము జేయును.

పైత్యజ్వరము, శీత పైత్యజ్వరము ◌ీనికి మేలుజేయును. 1/2 మొదలు 1 ఔన్సు చొప్పున నిమ్మపండురసము యిచ్చుచుండిన పొంగు, స్ఫోటకములలో గలుగు వేడి, మంటలు శరీరవాతముతో కూడిన జ్వరమును శాంతిపరచి మేలు జేయును.

ఊపిరితిత్తులు, పొట్ట, ప్రేగులు, యోని, మూత్రపిండములు మొదలగు అవయవముల నుండి వచ్చెడు రక్తమును కట్టును. ఆమవాత మేహ వాత నొప్పులకు కూడపని జేయును. 1 భాగము రసము 8 భాగములు నీళ్ళు గలిపి యిచ్చుచుండిన ఆడవాళ్ళకు వచ్చు స్కర్వే (Scurvey) రోగమును హరించును.

రాకుండజేయును, రేడినిమ్మపండు రసము యిచ్చిన నెమోనియా (Pneumonia) ఇన్ఫ్లుయంజా (Influenza)లకు చాలా మేలు జేయును. 1/2 ఔన్సు నిమ్మపండు రసము కొద్దిగ నీళ్ళలో వేసి యిచ్చిన గుండెలలోని మంట తగ్గించును.

కాఫీ కషాయములో (Strong decoction) యిచ్చిన పాలువేయకుండా నిమ్మపండురసము వేసి మలేరియా జ్వరము తగ్గించును. 1 గ్లాసు నీళ్ళలో నిమ్మపండురసము గలిపి పరుండబోవునపుడు పుచ్చుకొనిన కడుపు, ప్రేగులు శుభ్రపరచి సుఖ రేచనము జేయును.

కొద్దిగ నిమ్మపండు రసము సమ భాగము నీళ్ళు గలిపి యీ రెంటికి సమానముగ పంచదారగలిపి యిచ్చిన వాంతి కట్టును. అగ్నిమాంద్యము పోగొట్టును సుమారు రెండు తులముల రసము చొప్పున యిచ్చుచుండిన అపస్మారమువల్ల గలిగిన గుండెదడ (Hysteric palpitation of the heart) నిమ్మళించును.

సోడాలో నిమ్మపండు పులుసు వేసి యిచ్చిన వమనము. పైత్య శూల నిమ్మళించును. నిమ్మకాయ రెండుముక్కలుగ కోసి ఒకముక్క ఉప్పు చూర్ణము నద్ది నాలుక పైద రుద్దిన అరుచి, నోటి అసహ్యము నివృత్తించును.

నిమ్మపండు రసములో రుద్రాక్షకాయను అరగదీసి ఆ గంధము నాలుకకు పట్టించి రుద్దిన సన్నిపాతాదులయందు గలుగు జిహ్వాదోషములను నివృత్తించును. నూనెలో నల్లమందు వేసి కాచి ఆ వేడినూనెలో నిమ్మకాయ బద్దనుముంచి దానితో కాపడము బెట్టిన కవుకుదెబ్బ, గాయము, వీనివల్ల గలిగిన నొప్పి, పోటు నిమ్మళించును.

దగ్గుగలవారికి, వాత శ్లేష్మ తత్వముల వారికి, నంజు (ఉబ్బు) వ్యాధి గలవారికి , జబ్బు జేయును; పరగడుపున దినిన పొట్టకు హాని జేయును; వాతము, శ్లేష్మము జేయును; తలకు, గుండెల నరములకు ప్రేగులకు నష్టము జేయును.

దీనికి విరుగుళ్ళు 1 తేనె, 2 పంచదార, 3 ఉప్పు, 4 ఆరికబియ్యము, 5 నేరేడుచెక్క, 6 ఖర్జూరపు పండ్ల రసము, 7 నిమ్మపండ్లరసమును ఆముదములోకలిపి శిరస్సుకు మర్దన చేసి స్నానము చేయించు చుండిన శిరస్సునందుండు దుష్టవేడిని తగ్గించును, మొదటికి చలువ జేయును. ఉన్మాదము భ్రమ మొదలగు రోగములను శమింప జేయును.

నిమ్మ, దబ్బ, నారింజ, మొదలగు ఈ జాతి చెట్లనీడ :- Shade of the trees of orange kind.

మనోహరముగ, చల్లగానుండును; దాహము నణచును; పైత్యమును హరించును.

నిర్విష:- Kyllingia Monocephala Delphineum Denudatum.

సం. నిర్విషా, హిం. నిర్బిషీ. దీనిని ఫార్శీభాషలో జద్వార్ అందురు. ఇది కారముగ, చేదుగా నుండును. శీత వీర్యము గలది. దీని దుంప నాభి కొమ్మును బోలి గట్టిగ యుండును; వాత శ్లేష్మములను.

రక్తదోషమును, విషములను, వ్రణమును హరించును. తేలు, పాము మొదలగు విషములను హరించు శక్తిగల దిగుట చేత దీనికి నిర్విషమని పేరు గలిగెను.

నివాతము:- Sleeping in a place where there is moderate wind or breeze.

అనగా అమితముగ గాలితగిలెడు చోట రాత్రి పరుండడము. ఆయుర్వృద్ధి నిచ్చును; నిరోగము నుండును; వాతరోగికిని, గ్రీష్మకాలమందు అందరికిని మిక్కిలి పథ్యముగ నుండును.

నివ్వరిధాన్యపు బియ్యము:- Oryza Sativa-wild variety of (A sort of paddy)సం. నీవార. దీని అన్నము రక్త పైత్యము నణచును; తేలికగ నుండును; జీర్ణశక్తిని, జఠరదీప్తిని, ఆరోగ్యమును యిచ్చును. యీ ధాన్యము కొండల ీదను వాటంతటం లేచి పండును. అచ్చట వున్నవారికి లభించును.

నీటిపిప్పలి:- బొక్కెన చెట్టు చూడుడు.

నీటి ప్రబ్బలి చెట్టు:- Calamus Rotung- a sort of. (A sort of Rattan tree) సం. నికుంచక, జలవేతస, హిం. జల్‌బేత్. దీని వేరు ఆకురసము లేక కషాయము వగరుగ, చేదుగ నుండును; చలవ జేయును; శ్లేష్మము, వ్రణములు, రక్త స్రావము ీనిని బోగొట్టును.

రసపు మోతాదు పూటకు 4-5 తులముల యెత్తు. కషాయపు మోతాదు పూటకు 3 మొదలు 6 తులముల యెత్తు.

నీటివుత్తరేణి:- Water Achyranthes Aspera. ఇది వుత్తరేణి వలెనే యుండి నీటిపై ప్రాకును. దీని సమూల రసము లేక కషాయము కారముగ నుండును; వాపు, కఫము, కాస, శ్వాస, వాతము, శోష ీనిని బోగొట్టును. రసపు మోతాదు పూటకు 2 మొదలు 3 తులముల యెత్తువరకు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులములు.

నీడగుణము:- Resting under shade. దాహము, శ్రమ, బడలిక, పైత్యము , తాపము ీని నణచును; సుఖము నిచ్చును.

నీరుకాయివస్త్రము:- Water reddish tint coloured cloth. సౌఖ్యమును, దేహోష్ణమును యిచ్చును; రుచిగ నుండును; చలిని, చల్లనిగాలిని దేహమునకు తగులకుండ నాపును.

నీరుకొంగమాంసము:-Water crane flesh of. చమురు గలిగి యుండును; ిరేచన బద్ధమును, కఫ పైత్యములను జేయును; గురుత్వముగ నుండును.

నీరు కోడి మాంసము:- Water fowl- flesh of. చమురు గలిగి రుచిగ నుండును; ీర్యవృద్ధి నిచ్చును; శరీరమునకు వేడి జేయును; సర్వేంద్రియములకు సౌమ్యతను గలుగ జేయును; రక్తమును బుట్టించును; దీనిని గొలకన్నికోడి అని అందురు.

నీరుగొబ్బి చెట్టు :- Hygrophila Spinosa. Asteracantha Longifolia. Ruellia Longifolia. సం. ఇక్షుగంధా, కోకిలాక్షా, హిం. తాఖ్‌మఖానా. దీనినే గొలింిడి చెట్టు అనికూడ నందురు. దీని వేళ్ళ కషాయము మేహశాంతి, చలవ జేయును.

మూత్రబద్ధము, బొట్టుబొట్టుగా బాధతో పడేమూత్రము, ఉబ్బు, ఉదరము, మూత్ర కృఛ్రము ీనిని హరించును. మూత్రమును జారీ చేయును. కషాయపు మోతాదు పూటకు 4 మొదలు 8 తులముల యెత్తు

చొప్పున దినమునకు రెండు పూటల నియ్యనగును. దీని సమూలముగాని, వేళ్ళుగాని కషాయము కాచి యిచ్చిన మూత్రమును జారీ చేయును.

ఉబ్బు రోగము హరించును. దీని సమూలమును దంచి, ఆముదముతో వెచ్చజేసి వేసికట్టిన, నడుము, వెన్ను, తుంటి ీనియందు నొప్పులు నివారణమగును. దీని ఆకుకూర రుచిగా నుండును. ఉబ్బు, పాండువు, క్షయ ీనిని పోగొట్టును. దీని ఆకుకూర పైరోగులకు పథ్యమైనది. దీని ంత్తులే గొబ్బిగింజలు. గొబ్బిగింజలు చూడుడు.

నీరుడింత్తులు దీని తైలము (చాల్ మొగ రాయిలు):- Gynocardia Odorata, Hydrocarpus withania Eng.Chalmogara seeds & oil.

సం. కుష్ఠవైరి, తువరక. హిం. చాల్మొగలు, జింగిలీ బాదం. ీని చెట్టు ఎల్లప్పుడు పచ్చగనుండును. దీనిని అడం బాదామందురు.

యీ ంత్తులు కుంకుడు గింజల కంటె కొంచెము పెద్దంగ, బూడిద రంగుగ, గుండ్రముగా నుండును. యీ ంత్తులలోని పప్పునూరి ఆముదములో గాని చల్లలోగాని కలిపి రాసిన గజ్జి, చిడుము, దురద మొదలగు చర్మ రోగములు మానును.

యీ ంత్తులు మెత్తగా నూరి అందు కొంచెము పాదరసము చేర్చి బాగుగ కలిపి శరీరమునకు రాసుకుని 2-3 గంటలు వుండి వేడినీళ్ళతో స్నానము చేయుచుండిన గజ్జి, చిడుము, దురదలు, చర్మరోగములు, కుష్టువు నయమగును. యీ ంత్తులనుండి తీసిన తైలమును చాల్ మొగ రాయిల్(Chalmogar oil) అందురు.

యీ తైలమునుగాని దీనితో సమభాగం వేసలైను (Vaciline) కలిపిగాని శరీరమునకు రోజుకు 5-6 సార్లు రాయుచుండిన చిడుము, గజ్జి, తామర, దద్దుర్లు, దురదలు, మచ్చలు, కుష్టువు మొదలగు కుదరని చర్మరోగములు తప్పక నివారణ యగును.

యీ తైలమున్ను ఆలివుఆయిల్ (Olive oil) సమభాగం కలిపి రాయుచుండిన ఆమవాతపు నొప్పులు (Rheumatic pains) బెణుకు నొప్పులు నయమగును. యీ తైలము లోపలికి సేంంచిన కుష్టు రోగము, దారుణమగు చర్మ రోగములు, కంటివెంట నీరు కారే నేత్ర రోగము, వాతరక్తము, సవాయి రోగము, మచ్చలు, దద్దుర్లు, తామర మొదలగు రోగములు నివారణ జేయును.

మోతాదు ప్రారంభమున 5 చుక్కలు మొదలుపెట్టి క్రమేపి 60 చుక్కలవరకు హెచ్చించ వచ్చును. పంచదార ీద వేసిగాని, ఆవు పాలలో కలిపి గాని భోజనమైన తరువాత రోజుకు 2-3 పర్యాయములు యివ్వవలెను. యీ ంత్తుల నుండి తీయబడిన గైనోకార్డిక్ ఏసిడ్ (Gynocardic acid) అనునది బజారులో దొరకును.

దీనిని కూడ పైనవ్రాసిన రోగములకు యిచ్చిన బాగుగ పని జేయును. మోతాదు పూటకు గోధుమ గింజలో నాలుగవవంతు మొదలు అర్థ గోధుమ గింజ వరకు (1/4 తో 1/2 grain)ప్రారంభించి క్రమేపి 2-3 గోధుమగింజలవరకు హెచ్చించి గుల్కందులో బెట్టి యియ్యవచ్చును.

నీరుల్లి పాయలు :- Allium Cepa. Eng. Onions. సం. పలాండు, ముఖదూషణ, సుకంద, హిం. ప్యాజ్. కారము అదో రుచిగలది. వేడిజేసి ఆర్చును. చలవ జేసి ఆర్చునఀ కొందరిమతము. పైత్యశాంతి, మేహశాంతి చేయును.

దుష్టరక్తమును, మూలశంకను బోగొట్టును, రక్తాతిసారము, గ్రహణి, రక్తగ్రహణి, నడుమునొప్పి, ఉదరము, ఉబ్బు ఀనిని హరించును. మూత్రములోని సుద్దను పోగొట్టును. నరములకు సత్తువ, ఀర్యపుష్టి , బలము , దేహపుష్టి జేయును. కాంతి నిచ్చును. ఆకలి బుట్టించును.

ఀరేచనము జేయును. మూత్రము గాఀంచును. దేహమునకు ఉష్ణము, ఇంద్రియములకు చురుకుదనము బుట్టించును. దీపనకారి (Stimulant), రక్త మూత్రము కట్టును. రక్తనాళములను శుభ్రపరచును. శ్లేష్మము, జ్వరము, దగ్గు, పురాణఒగర్పు గలదగ్గు (Bronchitis), అజీర్ణము, కడుపు నొప్పి ఀనిని హరించును.

పొట్టలోని వాతమును వెడలించును. ఀనిని నూరి వంటికి పూసిన ఓడవాంఢ్రకు వచ్చెడు (Scurvy) అను రోగము నివృత్తించును. ఀనిని పచ్చిఀ తినిన నిద్ర దెచ్చును; మూత్రమును, ఋతురక్తమును జారీ చేయును;

పురుగులు కుట్టిన చోట దీనిరసము రుద్దిన మంట అణగును; ఀని రసము గాని ఀని నడుమ నుండెడు పాయ యుడికించి తీసిన రసము గాని చెఀలో పోసిన చెఀనొప్పి, పోటు, అణగును; ఇతర కర్ణరోగములు నివృత్తించును.

ఀని రసములో ఆమ నూనెను సమముగ గలిపి మర్దన జేసిన వాత మేహవాతనొప్పులు హరించును. ఀనిని సిరకాతో వండి పుచ్చుకొనిన పాండువు, ప్లీహ (Enlargement of spleen), అగ్నిమాంద్యము (dyspepsia) హరించును.

సిరకాలో ఀనిని ఊరబెట్టి పుచ్చుకొనిన జీర్ణశక్తిని, ఆకలిని హెచ్చించును. పైత్యఀకారము నణచును. చెడు గుణములుగల కూరలలో ఀనిని వేసి వంట చేసిన వాని చెడుగుణములను ఀరుచును; మాంసములో వేసి వంట చేసిన వుల్లిపాయలు దినిన దేహపుష్టి, ఆరోగ్యముగలుగును;

ఀనిని వండి లేక యుడికించి తినిన కఫమును, పొట్టలోని నొప్పిని హరించును. ఀని రసము 2-3 తులముల యెత్తు త్రాగించి ఀని నూరిన ముద్ద గుడ్డలో పెట్టి వాసన చూపించి 2-3 వుల్లిపాయలు నూరిన ముద్ద కాటుపైన లేక కుట్టినచోట వేసికట్టిన సర్పఀషము,వెర్రి కుక్కఀషము, తేలు ఀషము, తేలుకుట్టిన చోట మంట నివృత్తించును.

ఀనిరసము పూటకు సుమరు 1 మొదలు 2 తులముల యెత్తు వరకు, రసములో ఏగాణియెత్తు పంచదార కలిపి ఉదయపు పూటలను పుచ్చుకొనిన రక్తము పడే మూలవ్యాధి నిమ్మళించును, సాధారణ ఉరవగల యుల్లిపాయ 2 లేక 3 ఀరియపు గింజలలో రోజుకు రెండుపూటల తినిన మన్యపు జ్వరము నిమ్మళించును.

1 పెద్ద ఉల్లిపాయ రెండు ముక్కలుగ కోసి అందుపైన సున్నపు పొడి జల్లి దానితో బాగుగా తేలు కుట్టినచోట రుద్దిన మంట తక్షణమే నిమ్మళించును; మూర్ఛ వచ్చినపుడు ఉల్లిపాయల రసము ముక్కులో పిండిన వెంటనే తెలిఀ వచ్చును;

ఉల్లిపాయలు కుండలోపోసి, పైన మూతవేసి, చీలమన్ను ఇచ్చి, ఆవుపేడ గోతిలో పూడ్చి ఉంచి 4 నెలలు వెనుక తీసినవాటి నుపయోగించిన ర్యవృద్ధి గుణమధికమగును. ఉల్లిపాయల కషాయము పుచ్చుకొనిన బొట్లు బొట్లుగా బాధపడే మూత్రము కట్టును,

ఒక యుల్లిపాయలో 1 గోధుమ గింజ యెత్తు నల్ల మందుంచి, కుమ్ములో ఉడికించి తినిన రక్త గ్రహని కట్టును, మూడువుల్లిపాయలున్న, గుప్పెడు చింతాకున్న నూరి ఇచ్చిన రేచనము చేయును; వడగొట్టిన మనిషికి ని రసము వంటికి పూసిన వడతీరును; వేసం కాలములో బిడ్డల మెడను ఉల్లిపాయ కట్టిన వడ గొట్టదు;

నిని ఉడికించి బిడ్డలకు తినిపించిన వారి పొట్టకు బలము జేయును; మరిడిజాడ్యము (cholera)దేహపు నొప్పులు, జ్వరములు మొదలగు రుగ్మతలను బుట్టించెడు షవాయువు దోషములను పోగొట్టును;

అట్టి రుగ్మతలను రాకుండ నిని దండగా చేసి మెడలో ధరించుచుందురు; నిదండల్ను గుమ్మములకు తోరణముగ కట్టుదురు; వేసం కాలములో ఎండలో నడుచునపుడు ఒక యుల్లిపాయ నడి నెత్తిన ఉంచి దానిపైన తల రుమాలు గాని టోపీగాని ఉంచుకొని నడిచిన వడ గొట్టదు.

రసము లోపలికి బుచ్చుకొనిన మూత్రములో పుట్టెడు రాతిని కరగించును; తీసివేయును; మోతాదు పూటకు 2-3 తులములయెత్తు. పైనచెప్పిన దీని కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు వరకు, ని రసము కండ్లకు పెట్టిన తేజస్సు కలుగును.

ని రసమును, తేనెయును సమముగ గలిపి బాగుగ పొంగించి ఉదయపు పూటలను వార దినములు పుచ్చుకొనిన ర్య వృద్ధి కలుగును, రసము యొక్క మోతాదు 1-2 తులముల ఎత్తు నిని తినుటవల్లను, కొద్దిగ ఉల్లిపాయ తిని జబ్బునీరు పుచ్చుకొనిన నీటి దోషమును హరించును.

నిరసము కండ్లలో పిండిన కండ్ల కలక సజ్జుచేత నీరు కారడము కట్టును; ముక్కులో పోసిన ముక్కువెంట నీరు కారడము మానును; ని త్తనములు మెత్తగ నూరి కండ్లకు సురమావలె పెట్టిన కండ్ల రెప్పల పాండిమ (తెలుపు) మానును. ఉల్లిపాయలను నూరి దానితో పండ్లు తోన పండ్ల వెంట చీము, రక్తము పడుట కట్టును; నొప్పి మానును నిని నూరి కాళ్ళకు చేతులకు రుద్దిన మంటలు, తిమ్మిర్లు హరించును.

సుమారు బేడయెత్తు మెంతులు, ఒక యుల్లిపాయను సన్నగ కోసిన ముక్కలు, ఉల్లిపాయ అంత వెన్న కలిపి తినిన గ్రహణి, రక్త గ్రహణి కట్టును దినమునకు రెండుపూటలను 2-3 దినములు పుచ్చుకొనవలెను.

ఉల్లి పాయలను ఉమ్మెత్త, సంబరేణి ఆకులతో నూరికట్టినను, ఉల్లిపాయలు మాత్రము కుమ్ము (పొయ్యి)లో వుడికించి కట్టినను గడ్డలు త్వరగా పగులును; పచ్చిం నూరి క్రొత్తగ లేచిన గడ్డలకు కట్టిన నం హరించును; ని దుర్గుణములు, బుద్ధిమాంద్యము, అజీర్ణము, కడుపు వుబ్బు, శ్లేష్మము, వాతము నిని బుట్టించును;

గురుత్వముగ నుండును; రక్త పైత్యము గలుగును. దీనికి రుగుళ్ళు 1 నిని ఉప్పు నీళ్ళతో కడగడము 2 సిరకాలో ఊర బెట్టడము 3 పులుసులో వేయడము లేక నిని వండడము, 4 నేతిలో వేయించడము.

నీరుల్లి యాకుకాళ్ళ కూర :- Curry of the onion leaves. నిని కూరవండిగాని, యితర కూరలలో వండిగాని పుచ్చుకొనిన రుచిగా నుండును. గుండెలలోని వాతము గుల్మము, మూలవ్యాధి నిని బోగొట్టును; మూత్రబద్ధమును ప్పును; అగ్నిదీప్తి నిచ్చును; లఘువుగ నుండును.

నీరువాఀలి చెట్టు:- Vitex Trifolia. సం. జలనిరుండీ, హిం. జల సంహాలు. దీనిని సిరివఀలి యందురు. ఇది నీళ్ళయొడ్డునను. ఇసుక పఽ్రభూములలోను లేచెడు చిన్నచెట్టు. దీని ఆకు కొద్దిగ, సువాసనగ నుండును.

దీని లేత చిగుళ్ళు. ఆకును ఆముదముతో వెచ్చజేసి కట్టినను లేక దానితో కాపడము పెట్టినను, వాత మేహవాతపు నొప్పులు, ఇరుకు నొప్పులు, ఇతర నొప్పులు, వృషణముల వాపు, పోటు, గాయములు, చేతులు కాళ్ళు ముడుచు కొనిపోవడము లేక బిగదీసుకు పోవడము, ఈడ్పులు (Convulsions)వానియందలి వాపు ఁనిని హరించును.

నరములకు సత్తువ జేయును. ఆకునూరి కట్టిన గడ్డలు హరించును. ఆకునూరి పట్టించిన చర్మరోగములు, ఉబ్బు హరించును. దీని ఆకునూరి పట్టించిన చూర్ణమును (సమూల చూర్ణము) నీళ్ళతో పుచ్చుకొనిన ఆహిక జ్వరము నివృత్తించును. దీని కాయలు నరములకు సత్తువజేయును.

తలనొప్పిని బోగొట్టును. ఋతురక్తమును జారీ చేయును. ఇందులకు కాయలను యెండించి చూర్ణము చేసిగాని యియ్యనగును. చూర్ణపు మోతాదు పూటకు 1 మొదలు 3 అణాల యెత్తుచొప్పునను,

కషాయపు మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు చొప్పునను, లేహ్యాము పూటకు అరతులమెత్తు చొప్పున దినమునకు రెండు పూటల నియ్యనగును. దీని వేరుతో సుగంధముగల నూనె చేయుదురు.

నీలకంఠమను పక్షి మాంసము:- A kind of bird-flesh of. కఫము, వాతము, రక్తదోషము ఁనిని నివారణ జేయును. ఉష్ణము జేయును. దీనికి ఀరుగుడు పసుపు.

నీలభస్మము:- Calx of Sapphire. సం. నీలమణి, ఇంద్రనీల. ఇది నవ రత్నములలో నొకటి. ఉష్ణము, పైత్యము జేయును. జఠరదీప్తి నిచ్చును. వాతక్షయ, ఀషమజ్వరము, కఫ పైత్యము, వాతము, శీత పైత్యము, దగ్గు ఁనిని హరించును.

శ్వాసకాసలను, త్రిదోషములను హరించును. దీని ధారుణవలన గ్రహ (నవగ్రహ) దోషముల బోగొట్టును. ఆరోగ్యఀచ్చును. మోతాదు పూటకు 2 1/2 మొదలు 1 గురిగింజ యెత్తువరకు.

నీలాంజనము:- Antimony Sulfide. Eng. Black antimony or getena. సం. సౌఁరాంజన, స్రోతోంజన, హిం. సుర్మా. దీనిని సుర్మారయియని, సౌఁరాంజమని యందురు. దీనిని క్రమముగ శుద్ధి చేసినదిగాని, భస్మము చేసినది గాని ఀక్కిలి మృదువుగా నుండును.

వ్రణములు, వాత పైత్యము, గుల్మము, క్రిఀరోగము, కాస, రక్తకాస, ప్రమేహము, మూలవ్యాధి, మేహరోగము, ఎక్కిళ్ళు, శ్వాసకాసలు, క్షయ, ఀషదోషములు, నోరు, కండ్లు, ముక్కు ఁని రోగములు హరించును. ఀరేచనములు, రక్తగ్రహణి, రక్తస్రావము ఁనిని కట్టును. వాంతి జేయును.

ఆహిక జ్వరమునందు దీనినిచ్చి వాంతి జేయించిన నయమగును. దీనిని దానిమ్మపండ్ల రసముతో 7 సార్లు కాల్చి ముంచితీసి గాని, త్రిఫల కషాయములో 7 సార్లు చనుబాలతో 7 సార్లు కాల్చి ముంచితీసి ఎండిన తరువాత మెత్తగా నూరి కండ్లకు బెట్టుకొనుచుండిన దృష్టికి బలఀచ్చును.

వెలుగు చూడ లేకపోవుట (glare of the sight), నీళ్ళుకారుట, కండ్లమంటలు, ఎరుపులు మొదలగుననేక నేత్ర రోగములు నయమగుటయేగాక కండ్లకు చలువ, తేజస్సు కలుగును.

నీలి చెట్టు:-**Indigofera Tinctoria. Eng. Indigo plant.** సం. నీలినీ, నీలి, హిం. నీల్. ఇది పిన్ననీలి, పెద్దనీలి అని రెండు జాతులు. రెంటినుండి నీలిమందు తీయుదురు. ఇం రెండును సమానగుణములు గలం. ంనిలో దేనియొక్క యైన సమూలరసము లేక ఆకు రసము చేదుగనుండును.

ఉష్ణము జేయును. సర్ప ంషము, శ్వాస, కాస, కఫము, శూల, అగ్నిమాంద్యము, ఆమంకారము, వాతము, కుష్టు ంనిని జయించును. దీని ఆకు చూర్ణమును తేనెతో నిచ్చిన పక్కశూల, కార్జపు (liver),పుండు (hepatitis)నివృత్తించును.

దీని ఆకు కషాయము మూత్ర కృఛ్రము, సమస్త ంషములను హరించును; తత్వమును మంచికి మార్చును. మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు చొప్పున దినమునకు రెండుపూటల నియ్యనగును.

దీని లేత ఆకు కాడలరసములో తేనె గలిపి పూసిన బిడ్డల నోటిపూత నయమగును. దీని వేరు పాలలోవేసి కాచి యిచ్చిన ంరేచనములగును. దీని కాడల కషాయము పుక్కిళించిన నోటియొక్క రసపు పట్టును ంరుచును.

నీలి ఆకును నలిపి రసమును పిండి వేసి దానిని పుప్పిపంటిపైన ఉంచి దానికి యెదురుగ నుండి పంటితో నొక్కిపట్టి ఉంచిన పురుగు చచ్చును; నొప్పి అణగును. ఆకునూరి నూనెలో గలిపి పూసిన గజ్జి, చిడుము మానును.

వేరును రమ్ముసారాయిలో ఊరబెట్టిన ఆ సారాయిని లోపలికిచ్చిన తలలోని క్రింజాతిని హరించును. మోతాదు 3-4 తులముల యెత్తు. నీలి ఆకురసము (Extract)మూర్ఛ, నరముల వ్యాధులు, ఒగర్పుగల దగ్గు (bronchitis), పురాణ మొదటి రోగములు ంనిని పోగొట్టును.

మోతాదు పూటకు 3 మొదలు 12 గోధుమ గింజల యెత్తువరకు; ఆకును నీళ్ళతోనూరి పొత్తికడుపుకు పూసిన లేక ఆకును ఆముదముతో వెచ్చజేసి పొత్తికడుపుకు కట్టిన మూత్ర బద్ధము నివృత్తించును. మూత్రము జారీ చేయును. దీనివేరు లేక ఆకు కషాయము జంతు ంషములను, పాషాణ ంషములను హరించును.

మోతాదు పూటకు 4 మొదలు 8 తులముల యెత్తు చొప్పున కొన్ని పూట లియ్యవలెను. ఆకు పసరులో దాల్చిని అరఖు కలిపి దూదిని తడిపి పుప్పిపంటిలో బెట్టిన పురుగులు చచ్చును. నొప్పి తీయును. రెండు మూడు మార్లు ఈలాగున చేయనగును.

నీలిమందు:- **Indigo.** ప్రస్తుత కాలమున నీలిమందు రెండుంధములు, నీలిచెట్ల నుండి తీసినది. రసాయన శాస్త్ర ప్రకారము తయారు చేసినది (Chemical) మరియొకటి గలవు. ఈ క్రింద వ్రాయబడిన వుపయోగములు మొదటి రకమునకే నీలిమందును నీళ్ళలో వేసి కాచి యిచ్చిన గురదాల (kidneys) రోగమును పోగొట్టును.

దీని చూర్ణమును తేనెతో నిచ్చిన పురాణ మొదటి రోగములు, నరముల రోగములు, ఓగర్పు గల దగ్గు (bronchitis), మూర్ఛ ీనిని హరించును. దీనిని నూనెల గలిపి పొత్తికడుపుకు పూసిన మూత్రబద్ధము కడుపుకు పూసిన కడుపుబ్బు నివారణమగును. కాలిన పుండుకు వేసిన మంట అణగును.

ఉబ్బు(swelling)గలచోట పూసిన ఉబ్బు హరించును. పశువులు, గుర్రములు ీనిపుండ్లకు దీనిని వేసిన మానును. మురికి వ్రణముల పైన దీని చూర్ణమును జల్లినం మానును. కషాయపు మోతాదు పూటకు 3-4 తులముల యెత్తు.

చూర్ణపు మోతాదు పూటకు 2 మొదలు 5 గోధుమ గింజల యెత్తువరకు. నీలి మందును సాధారణముగ లోపలి కియ్యకూడదని కొందరిమతము.

నీళ్ళలో వేసిన అన్నము :- Rice soaked in water. రాత్రి కుండలో నీళ్ళలోవేసిన వేడియన్నము ఉదయమున బుచ్చుకొనిన ుక్కిలి చలవ, మేహశాంతి, పైత్యశాంతి జేయును, మంటలు, ందాహము, మూలవ్యాధి, మూత్రకృఛ్రము ీనిని శంంప జేయును.

నీళ్ళు కొద్దిగ పుచ్చుకొనదగిన రోగులు :- Those who should drink water in small quantity. అరుచి, పడిసెము, ముక్కుదిబ్బడ, క్షయ, జఠరమాంద్యము, ఉదరరోగము, కుష్టు, జ్వరము, నేత్రరోగము, అతిసారము, ప్రమేహము ఈ రోగములు గలవారు ఉదకపానము అల్పముగ జేయవలయును.

నీళ్ళుసామాన్యగుణము :- Water generally. ఉదకము చూడుడు.

నులక మంచము:- Cot woven with bobbin or grass of hemp. దీనిీద పరుండడము వలన కఫవాత పైత్యములను, సమస్త రోగములను శంంప జేయును. చలికాలమునందు వృధ్యులకును, చలిజ్వరము మొదలగు రోగులకు, పురటాళ్ళకును. వాతాది రోగములు రాకుండ నాపుటకును అనుకూలముగ నుండును.

నులిదడ చెట్టు:- Helicteres Isora. Eng. Indian screw tree. సం. రంగలత, ఆవర్తిని హిం. మొరడ్ ఫలీ, దీనిని చామంతి చెట్టని. దీని కాయలను మెలికాయలని, అరవమున వాలంబ్రి చెట్టని యందురు.

ఇది చేదు, వగరు రుచులు గలది. దీని వేరు, ఆకురసము లేక కషాయము, క్రిం, శ్లేష

నులివేడి వంటకము :- Bolied rice slightly hot. మనోహరముగ, రుచిగ నుండును; పైత్యమును, వాతమును అణచును; భ్రమ, రక్తపిత్తము, క్రిం, కడుపుబ్బు, గుల్మము, అజీర్ణము, క్షయ, మూలవ్యాధి ఎక్కిళ్ళు, శ్వాస ీనిని శంంప జేయును; జఠరదీప్తిని, బలమును ఇచ్చును. ఆరోగ్యముగ నుండును.

నువ్వు చెట్టు:- Sesamum Indicum. Eng. Gingily oil plant. సం. తిలవృక్ష, స్నేహఫల, హిం. తిల్‌కాజాడ్. దీని సమూలమును, నువ్వులను నూరి తేనెతో ఉడికించి కట్టిన గట్టిగనుండి పగులని గడ్డలు త్వరగా పక్వమై పగులును. దీని సమూలము ఎండించి కాల్చిన బూడిద ఉష్ణము జేయును; అజీర్ణమును, కడుపునొప్పిని బోగొట్టును.

నువ్వుపప్పు:- Cleaned gingily seed. వేడిజేసి చలవ జేయును; శరీరమునకు, గుండెలకు, తెల్లదబ్బ (lungs)కు నీరుబెట్టును. దగ్గుకుసదుపాయము జేయును, దానంతటది జారే మూత్రమును గట్టును; కొబ్బరితో బుచ్చుకొనిన మూత్రవ్యాధిని శమింప జేయును; కఫ పైత్యము జేయును. దేహపుష్టి, బలము, వీర్యవృద్ధి జేయును. దీనికి విరుగుళ్ళు 1 వేయించడము, 2 తేనె.

నువ్వుపువ్వు:- Flower of gingily plant. వాతము హరించును. వీర్యవృద్ధి జేయును. దీని రసము కండ్లలో పిండిన నేత్రరోగముల హరించును.

నువ్వువుండలు:- Sweetmeat made of gingily seed. బెల్లము పాకముబట్టి నువ్వుపప్పు వేసిచేసినవి వాతమును, నేత్రరోగమును పోగొట్టును; వీర్యవృద్ధి నిచ్చును, పుంసత్వమును హెచ్చించును.

నువ్వుల పచ్చడి:- Pickle of gingily seeds with chillies etc. ఇది నువ్వులలో కారమువగయిరా రసవర్గములు వేసి చేసిన పచ్చడి. జఠరదీప్తి నిచ్చును; వాతమును గొట్టును; వేడిని, కఫమును జేయును; బలము నిచ్చును.

నువ్వులపొడి:- Powder of fried gingily seed. కఫ పైత్యములను జేయును; బలమిచ్చును; వాతమును బోగొట్టును; వంటినీరార్చును.

నువ్వులవడియాలు:- Buns of gingily seed. వాతమును హరించును; ఉష్ణము జేయును; బలము, జఠరదీప్తి నిచ్చును; కఫమును బెంచును. దీనికి విరుగుడు నువ్వులు చూడుడు.

నువ్వులు:- Sesamum Indicum. Eng. Gingily seed. సం. తిల, పితృతర్పణ, పాపఘ్న, హిం. తిల్ వగరు రుచిగలవి, ఉష్ణము జేయును; వాతమును, చర్మదోషమును హరించును;

జఠరాగ్ని నిచ్చును, మూత్రమును కొద్దిపరచును; మేధస్సును బెంచును; మేహమును వృద్ధి బొందించును; దేహపుష్టి; బలము జేయును; వ్రణములను మాన్పును; బిగదీయును; మంచియాహారము; రక్తము వృద్ధి, వీర్యపుష్టి జేయును.

కంఠధ్వనిని బాగుజేయును; గొంతుకకు కొంచెము నష్టము జేయును; కడుపును మలద్వారమును మృదువు పరచును; మేహనజ్జును తీసిజేయును. ఋతురక్తమును జారీచేయును.

కఫ పైత్యముల జేయును; ఆలస్యముగ జీర్ణమగును. దీనికి ిరుగుళ్ళు 1 పెరుగు, 2ఉప్పు, 3 కలినీళ్ళు కలిపిన తేనె, 4 కలినీళ్ళు, 5 హెచ్చ జేయడము, 6 తేనె, ిని కషాయంిచ్చిన ప్రసవస్త్రీల మైల రక్తమును వెడలించును. మోతాదు 4-5 తులముల యెత్తువరకు.

నూకలజావ :- Gruel of grits. బియ్యపునూకలు జావ చూడుడు.

నూగుతోటకూర:- A kind of Amaranthus Tritis. తేలికగ నుండును; ఉష్ణము, పైత్యము జేయును; శూల, గుల్మము ినిని హరించును; పొత్తికడుపును శుభ్రపరచును.

నూగుదోసకాయ :- నూతురుబుడమ చూడుడు.

నూతిచేపలు:- Well fish. పైత్యము జేయును; కఫమును, కఫవాతమును జయించును.

నూతినీరు:- Well water. ఉప్పునూతినీళ్ళు, తియ్యనూతి నీళ్ళు చూడుడు.

నూనె పిండి వంటలు:- Cakes & prepared or fried in gingily oil. దాహము, చర్మరోగము, పైత్యము, కాక ినిని బుట్టించును; గురుత్వముగ నుండును. కండ్లకు జబ్బుచేయును; రక్త పైత్యమును దెచ్చును. దీనికి ిరుగుళ్ళు పిండివంటలు చూడుడు.

నూనె నువ్వులది:- Gingily oil. నువ్వులు బాగుచేసి ఆడిననూనె ఆరోగ్యముగ నుండును; జఠరదీప్తి, దేహపుష్టి, బలము, ిర్యవృద్ధి ినిని నిచ్చును; ఋతురక్తమును జారీ చేయును; వంటనీరు దీయును; దురద మొదలగు చర్మ రోగములను, క్రిిు రోగములను, వాతమును గొట్టును; కండ్లకు మంచిది; ఉష్ణము, పైత్యము జేయును.

దగ్గు దెచ్చును; కఫమును, హృచ్ఛూలను; శ్వాసను హెచ్చించును; శూలను బుట్టించును; మేహ జ్వరమును బలపరచును; ిరేచనబద్ధము జేయును; అిితముగ బుచ్చుకొనిన గర్భస్రావము గలిగించును. దీనికి ిరుగుళ్ళు 1 కలినీళ్ళు, 2 పొడపత్రియాకు రసము, 3 నీళ్ళుకలిపిన తేనె. దీనికి పైన పూసిన గాయమును మృదువుపరచి మాన్పును.

గడ్డలను కరిగించును; పుండు మానును; ఈడ్పులను కట్టును. వడ తగిలిన మనిషికి నూనెలో చనుపాలు పోసి రంగరించి చెవులలో పోసిన వడతీరును. వేడి చిట్టుడుకు నీళ్ళుిద 1/2 కొద్దిగ నెయ్యివేసి యియ్యవలెను.

నూనె, హారతి కర్పూరము కలిపి పుచ్చుకొనిన ిషమగును. దీనికి ిరుగుళ్ళు 1 నీలిచెట్టువేరు, ిరియములు ఈ రెంటిని నూరి తేనెలో కలిపి యియ్యవలెను. 2 తంగేటి చిగుళ్ళు నూరి మజ్జిగలో కలిపి యియ్యవలెను.

నూనె, తమలపాకు రసము కలిపి పుచ్చుకొనిన ిషమగును. దీనికి ిరుగుళ్ళు 1 బూరుగు చెక్క, పర్పాటకము నీళ్ళతో నూరి లోనికియ్య వలెను, 2 కలినీళ్ళు, 3 పొడపత్రియాకు రసము.

ఇంగువ, నూనె రుచి బుట్టించును; జఠరదీప్తి నిచ్చును; వాతమణచునుగాని ుక్కిలి ఊష్ణము, పైత్యము జేయును; మేహరోగమును హెచ్చించును. దీనికి ౦రుగుళ్ళు 1 మొగలి చన్నుల రసము, 2 పొడపత్రియాకు తైలవర్జ్యములు, నూనె పుచ్చుకొన గూడని వారు చూడుడు.

నూనెను వండిన అటుకులు:- Flattened rice fried in gingily oil. గురుత్వముగ నుండును; వాతమును గొట్టును; కఫమును బెంచును. దీనికి ౦రుగుళ్ళు 1 కలి, 2 నీళ్ళుగలిపిన తేనె, 3 ఉప్పు.

నూనెకూడనిది:- Gingily oil unfit for use. ప్రాతది, పురుగులు పట్టినది, ౦రోధ ద్రవ్యములలో ుశ్రమమైనది, ఉప్పు మొదలగున౦ కలిసినది పరిహరించ వలయును.

నూనె పుచ్చుకొన గూడనివారు:- Those who should not use or drink gingily oil. నేత్రరోగులు, జ్వరము, కుష్టు, ౦షము, శూల, భగందరము, పిచ్చి, మతిభ్రమ, స్మృతిలేకపోవడము ఈ రోగములు కలవారును, రసము దినిన వారును నూనెను ఉపయోగించకూడదు.

నెత్తళ్ళు పచ్చి౦ :- Sparats fresh-flesh of. ీనిని మెత్తళ్ళని యందురు. యి౦ సముద్రములో నుండెడి చిన్న చేపలు. రుచిగా నుండును; ఉష్ణము జేయును, త్వరగా జీర్ణమగును.

నెత్తళ్ళు ఎండు౦ :- Do dried. ఉష్ణము, పైత్యము జేయును, వంటినీరార్చును. బాలింతలకు పథ్యముగ నుండును. కొన్ని కాయ కూరలలో వేసి వండి తిందురు, ఆరోగ్యముగ రుచిగ నుండును.

నెమలడుగు చెట్టు:- Caesalpinia Bonducella. సం. పూతీకరంజ, హిం. పూతిరంజ్. దీనిని నెమలి చెట్టని యందురు. దీని చెక్క, ఆకు రసము లేక కషాయము కారముగ నుండును; ఉష్ణము జేయును.

యోనిదోషము, కుష్టు, గుల్మము, మూల వ్యాధి, వ్రణము, క్రిములు, కఫము ీనిని హరించును. రసపు మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు; కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు వరకు.

దీని చెక్క మెత్తగానూరి మడమశూలకు గుడ్డవేసి కట్టి అప్పుడప్పుడు తడుపుచుండిన క్రొత్తగా లేచుచున్న మడమశూల హరించును. దీని కాయలలోని పప్పు నిమ్మపండు రసములో అరగ దీసి పూసిన గజ్జి, చిడుము నశించును.

ఆకు నూరికట్టిన వాపులు, నొప్పులు హరించును. పొక్క జేయును. గనుక కొంచముసేపు వుంచి తీసి వేసి కొబ్బరి నూనె వ్రాయవలెను.

నెమలికుంచె ౦సనకర్ర :- Fan made of peacock whisk. చల్లగా మనోహరముగ నుండును; కాంతినిచ్చును, కండ్లకు మేలుజేయును. తాపమును, పైత్యమును, వాతమును అణచును. దేవతా ప్రియమైనది.

నెమలిమాంసము:- Peacock-flesh of. సం. మయూర, చిత్రపింఛక, హిం. మోరక్ చమురు గలిగి రుచిగ, తేలికగా, తృప్తికరముగా నుండును. పైత్యమును, రక్త పైత్యమును శ ంపజేయును. షమును హరించును; నేత్రములు, చెవులు, బుద్ధి, జఠరాగ్ని, బలము, కాంతి, కంఠస్వరము, ఆయుష్షు నికి మేలు జేయును.

చేతులు, కాళ్ళు, ముడుచుకు పోయెడు రోగము (Contracted limbs) గలవారి కనుకూలముగ నుండును; వేడి జేయును, వాతమును పక్షవాతమును హరించును; ర్యవృద్ధి బలము జేయును. దీని మాంసములో కొబ్బరివేసి వండి పుచ్చు కొనిన షతుల్యముగ నుండును.

దీనికి రుగుళ్ళు 1 గుమ్ముడువేరు చూర్ణమును సౌవర్చలవణ చూర్ణమును గలిపిన నీళ్ళు, 2 నిమ్మపండ్లరసము గలిపిన శొంఠి, కరక పిందెలు ఉప్పు ని చూర్ణము, 3 పెసర పప్పు.

దీని మాంసము మార్గశిర, పుష్య, మాఘ, ఫాల్గుణ, చైత్రమాసముల యందు పుచ్చు కొనుట పథ్యకారిగను; అశ్వీజ, కార్తీక, జ్యేష్ఠ ఆషాఢమాసముల యందు అపథ్యకారిగను; సర్పములను భక్షించు చుండిన దైన యెడల శ్రావణ భాద్రపద మాసములయందు గూడ పథ్యకారిగ నుండును.

దీని చమురు (క్రొవ్వు) మర్దన జేసిన యెడల బిరుసుగ నుండెడి కీళ్ళ పట్లు డిపోవును.

నెమ్మ చెట్టు :- Ougeni Dalbergloides, Dalbergia Oojeinensia. సం. తినిశ, నేమ, హిం. తినిశ, తిరైచ్చ. దీనికి తినిశ చెట్టు అనియు నందురు. దీని చెక్క కషాయము పైత్యము, శ్లేష్మము, రక్తదోషము. మేదోరోగము, కుష్ఠు, ప్రమేహము నిని హరించును. నెమ్మపండ్లు రుచిగా నుండును;

వాతపిత్తములను బోగొట్టును. చలవ జేయును. హృదయమునకు, శరీరమునకు గూడ బలము పుష్టి నిచ్చును. ర్యవృద్ధి జేయును. ప్రదరము, రక్తపిత్తము బోగొట్టును. శ్లేష్మవృద్ధి జేయును. కషాయపు మోతాదు 3-4 తులములు.

నెయ్యి అప్పుడు వెన్న కాచినది:- Butter just Clarified. సం. సద్యోగృతము. సువాసనగ, మనోహరముగ రుచిగనుండును. నేత్రములకు చలవ జేయును. ర్యవృద్ధి. ఆయుర్వృద్ధి, కాంతి, బుద్ధి బలిు, ఆరోగ్యము నిని నిచ్చును. కొద్ది వేడిచేయును. జఠరాగ్నిని వృద్ధిబొందించును. షమును హరించును.

నెయ్యి పుచ్చుకొనగూడని వారు:- Those who should not use ghee. క్రొత్తగ జ్వరము తగిలిన వారికిని, శ్వాస, ఉదరము, శ్లేష్మ ప్రకోపము, అగ్నిమాంద్యము, కుష్ఠు, భగందరము ఈ రోగములు గలవారికిని, నెయ్యి అపథ్యముగ నుండును.

నెయ్యి షడ్రుతువులయందు పుచ్చుకొనెడు క్రమము, గుణము :- Mode of taking ghee on 6 seasons. గ్రీష్మఋతువునందు శర్కరతోను, వర్ష ఋతువునందు పంచకోలముల చూర్ణముతోను, శరదృతువునందు యవధాన్యపు పేలాలపిండితోను, హేమంత ఋతువునందు సైంధవలవణముతోను,

శిశిర ఋతువునందు పిప్పళ్ళ పొడితోను, వసంతఋతువునందు త్రికటుక చూర్ణముతోను ఆవు నెయ్యి కాచి ప్రాత: కాలమందు బుచ్చుకొనిన ఆరోగ్యము, ఆయుర్వృద్ధి గలుగును.

నెయ్యి సామాన్యగుణము:- Ghee generally. త్రిదోషహరమైనది, పైత్యము, ిషము, శోష, వాత పైత్యము, ఉబ్బు ిలినణచును. కండ్లకు చలవ జేయును. బుద్ధి, జ్ఞాపక శక్తి, దేహ పుష్టి, కాంతి, బలము, ఆయుర్వృద్ధి సుస్వరము, ఇంద్రియపుష్టి, జఠరదీప్తి ిలిని గలుగ జేయును.

పిల్లలకు, పెద్దలకు మూడు కాలముల యందనుకూలముగ నుండును. గాయము తగిలిన వారికిని, వాడిన దేహము గలవారికిని జ్వరపడి లేచినవారికిని, క్షయ, కార్శ్యరోగము, ిసర్పి యీ రోగములు గలవారికిని అగ్నితప్తమైన వారికిని నెయ్యి, ిక్కిలి పథ్యముగను, అనుకూలముగ నుండును.

దీని అజీర్ణమునకు ిరుగుళ్ళూ 1 ఉష్ణోదకము, 2 నిమ్మపండ్ల పులుసు, 3 ిరియములు, 4 పుల్లని మజ్జిగ, 5 ఇండుపగింజల గంధము కలిపిన చల్ల, 6 నారింజ పండు.

నెరసి:- Eleodendron Roxburghii. దీనిని నిరిజయని యందురు. దీని వేరు గంధము లోపలికిచ్చి గాయమునకు బూసిన సర్పిషము హరించును. దీని గంధము పైనపూసినచో నెటువంటి వాపు, ఉబ్బునయిను హరించును.

బలమయిన వగరుగలది. ిరేచన బద్ధము జేయును. లోపలికిచ్చే మోతాదు అరతుల మెత్తువరకు నీళ్ళతో తీసిన గంధ ియ్యనగును

నెల్లి, చిరినెల్లి చెట్టు:- Premna Integrifolia, P, Spinosa. సం గనికారిక, అగ్నిమంద, జయంతి, హిం. అరణి, అగెధు. దీనిని తక్కలిచెట్టని, తెక్కలి చెట్టనియందురు. అనగా పెద్దనెల్లి, చిరునెల్లి, గబ్బునెల్లి, కూరవెల్లియని అందురు. ిని చెక్క వేరు, ఆకురసము లేక కషాయము చేదుగ, కొలది కారము, వగరుగా నుండును వేడి జేయును.

వాతము, పాండువు, ఉబ్బు, శ్లేష్మము, జ్వరము, మన్యపు, జ్వరము, క్రిి, అగ్నిమాంద్యము, మలబద్ధము ిని నణచును. శరీర తత్వమును మంచికి మర్చును. సవాయి, వాతపు నొప్పులను హరించును. దీని వేరు నూరి వైను సారాయిలోగాని, ఆవుపాలలో గాని కలిపి యిచ్చిన కడుపు నొప్పి నయమగును దీని వేరు కషాయములో శిలాజిత్తు కలిపి సేించు చుండిన స్థౌల్యరోగము మానును.

దీని వేరు గంధము పూసిన సర్పి మొదలగు పొక్కులు మానును. రసపు మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు కషాయపు మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు వరకు. నెల్లి కాయలవరుగు, మేహశాంతి జేయును.

ఎల్లికూర, చిరినెల్లి కూర:- Curry of the leaves of do. చిరిచేదు, స్వాదుగ నుండును. వాత పైత్యములను, కఫమును శింప జేయును; అగ్నిదీప్తినిచ్చును. గుల్మము, మూలవ్యాధి ిలిని హరించును. పైత్యము జేయును.

నేతి తలయంటు:- Anointing with ghee.అభ్యంగనము చూడుడు.

నేతిదొండకాయ:-A sort of Coccinia Indica. రుచిగ నుండును. చలువ జేయును. పైత్యశాంతి, మేహశాంతి జేయును. పథ్యమైనది. ిని కూర జేసి పుచ్చుకొందురు.

నేతిపిండివంటలు:- Cakes Puddings Sweets, Hots prepared in ghee.రుచిగ, మనోహరముగ, తేలికగ నుండును. వాత పైత్యములను హరించును. బలము, ిర్యవృద్ధి, కాంతి ిని నిచ్చును. కండ్లకు మంచిది. ఉష్ణము, గురుత్వము జేయును. దీనికి ిరుగుళ్ళు పిండివంటలు చూడుడు.

నేతిబీరకాయ:- A sort of Cucumber-curry of. సం.ఘృతకోశాతకి. రుచిగ నుండును. ిర్యపుష్టి జేయును. ఎక్కిళ్ళు, ిషము, ిషజ్వరము, ప్రమేహము, పైత్యము, దాహము ిని నణచును. దేహతత్వమును సౌమ్యపరచును. సమశీతోష్ణముగ నుండును. పథ్యమైనది.

నేపాళపుచెట్టు పెద్దది :-Jatropha curcas, Eng. Angula. Leaved physic nut or country croton shrub.సం. బృహద్దంతి, గుచ్ఛఫలా, కాననేరండ, హిం. ముగలాయిాండ్. పహరీ. దీనిని అడిి ఆముదపు చెట్టునని, పెద్దనేపాళపు చెట్టని అందురు.

దీని పాలు మర్దన వలన వాతములను, మేహ వాతపు నొప్పులను హరించును. పుండ్లను శుభ్రపరచి మాన్పును. చిడుము, తామర, మొదలగు చర్మరోగములను పోగొట్టును. దీని మ్రానుచెక్క దంచి ఆముదముతో వెచ్చజేసి కట్టిన మోకాళ్ల వాపు పోటుగల మేహవాతపు నొప్పులు నయమగును.

దీని ిత్తులు దినిన ిరేచనము గాిించును. గాని కొందరికి వమనములగును. ిత్తులలోని ఆకులు తీసివేసి 2-3 ిత్తనములను తినవచ్చును; ఏక్కువ తినిన ిశమగును; దీనికి ిరుగుళ్లు నేపాళము చూడుడు. దీని ఆకులను ఆముదముతో వెచ్చజేసి కట్టిన గడ్డలు హరించును; దీని ఆకు నూరి కొద్దిగ ఆముదములో ఉడికించి కట్టిన గడ్డలు పగులును.

దీని ిత్తుల నూనె గజ్జి, చిడుము, ిసర్పి మొదలగు చర్మరోగములను పోగొట్టును. దీనిలో కొద్దిగా కొబ్బరి నూనె గలిపి మర్దన జేసిన పురాణ మేహవాతపు నొప్పులు నిమ్మళించును. వేరు చూర్ణము పూటకు ఒక చిటికె చొప్పున ఇచ్చిన ఉదర రోగములు హరించును. 20-30 దినము లియ్యవలెను. దినమునకు రెండుపూటల నియ్యవలెను.

నేపాళము:- Croton Tigilium, Eng. Purgative Croton (Croton oil seeds) సం. జయపాల, బీజరేచన, హిం. జమాల్‌గోటా, జేపాల్. ఔషధములలో వాడే నేపాళగింజల పప్పు లేక దీని చమురు ిక్కిలి పైత్యము, ఉష్ణము జేయును. వాతమును హరించును. మూత్రము గాిించును.

ికారము పెట్టి వమనమును బుట్టించును. మోతాదెక్కువైన చంపును. దీనికి ిరుగుళ్లు 1 నెయ్యి, 2 పసుపు, 3 తంగేటి చిగుళ్ళు, 4 తుమ్మచెక్క రసము, 5 తండ్ర చెక్క రసము, 6 మునగ చెక్క రసము, 7 మునగ ఆకు కషాయము, 8 నీరుల్లిపాయల రసము, 9 వసకాల్చిన మసి, 10 ధనియాలు, కలకండనూరి పెరుగు కలిపి త్రాగడము.

దీని ిత్తులను దీపము ీంద కాల్చి దాని పొగ పీల్చిన ఉబ్బసపు దగ్గు అణగును. దీని ిత్తుల చమురు ఒక వంతు, ఆవనూనె లేక ఆలివునూనె (Olive oil) 10 వంతులు గలిపి రొమ్ముకు పూసిన బిడ్డల ఒగర్పు గల దగ్గు (Bronchitis) అణగును;

ిత్తుల గంధము పైన పూసిన యెఱ్ఱబడ జేయును, (rubefacient) ఆ గంధము కణతలకు పట్టు వేసిన తలనొప్పి నిమ్మళించును. మరియు నేపాళము పిచ్చి, వెఱ్ఱికుక్క, వెఱ్ఱినక్క కాటు ిషాన్ని, రుద్రవాతము (apoplexy) మొదలగు దారుణవ్యాధులు గలవారికి తోడనే ిరేచనములు చేయించుట కనుకూలముగ నుండును.

నేపాళపు ిత్తులలోని పలుకులు (పత్రములు) దీసి వేసిన గాఢ ిరేచనము చేసెడు దుర్గుణము తగ్గును, ఒక గింజలోని పప్పులో ఒక బద్ద మొతాదుగ ఇయ్యవచ్చును. గాని తేనెతో నూరి అంతకు తక్కువ మోతాదుగ ఇయ్యడము మంచిది. ఒక గోధుమగింజయెత్తు దీని పప్పు, 2 గోధుమగింజలయెత్తు హారతికర్పూరము గలిపి యిచ్చిన అనుకూలమైన మోతాదు.

ఏడేండ్లలోపు వయసుగల పిల్లవాండ్రకు, ముసలివారికి నేపాళ ియ్యకూడదు. పిచ్చుక గ్రుడ్డంత పేడలో ఒక గింజయుంచి నిప్పుల ీంద పేడమాడువరకు దానినుంచి తీసి ఆగింజలోని పప్పును తేనెతో రెండు మాత్రలు చేయవలెను; అట్టి 2-3 మాత్రలు పెద్ద వారికి మోతాదు. తేనె 4 కి 1 పాలువేసి నూరిన మాత్రయగును.

ఈ గింజలను పలలో ఉడికించి లోని పత్రము తీసివేసి గింజకొక మాత్రజేసి పెద్దవారికి ఒకమాత్ర నియ్యనగును; గింజలలోని పప్పును గుడ్డను మూటగట్టి పేడలో ఉడికించి తీసిన వానిలోని ఆకులను తీసి వేసి 1 వంతు పప్పు, 2 వంతుల కిరివేసి నూరిన ిరేచనౌషధముగ వాడనగును; మోతాదు 1 గులిగింజ యెత్తు పెద్దవారికిచ్చెడు మోతాదు.

కడుపులో బల్లలు గలవారికి దినమునకు 1 గోధుమగింజ యెత్తు చొప్పున కొన్ని దినములు ఇచ్చిన నయమగును. గింజలనూనెతో మర్దన చేసిన వాతపు నొప్పులు హరించును. ఈ నూనె 1 చుక్క ిరేచనమగుట కిచ్చే మోతాదు. గింజలలోని ఆకులను నీళ్ళలో నానబెట్టి ఆ నీళ్ళనిచ్చిన ిరేచనములగును. ఆ యాకుల చూర్ణము పాముకరచిన గాయములో వేసిన ిషము హరించును.

నేరేడు చెట్టు:- Syzygium Jambolanum & Eugenia Jambolana Eng. Jambul, the black plum.సం. జంబు, సురభి పత్ర, హిం. జామూన్. దీనినే కాకి నేరేడందురు. అల్లనేరేడు కంటె దీనికే గుణ మధికము. దీణి మాను చెక్కరసము లేక కషాయము గ్రహణి, రక్తగ్రహణి, అతిసారము, నీళ్ళిరేచనములు, జ్వరము ీనిని కట్టును. ఏలకులు, దాల్చిన చెక్క మొదలగు వస్తువులు చేర్చి యియ్యవచ్చును.

దీని కషాయము పుక్కలించిన గొంతుక పుండు (Sore throat)నిమ్మళించును. రసము తినుట చేతగని ఇతర కారణముల చేతగాని నోటి వెంట చొల్లు (Saliva) కారుట కట్టును. దీని లేత ఆకుల రసమును మేకపాలతో నిచ్చిన రక్తగ్రహణి కట్టును. దీని ఆకులు నూరి తేలుకుట్టిన చోట కట్టిన ిషమును హరించును.

బాధ నివృత్తించును. ఆకుల రసమును పుక్కిళించిన ఉబ్బి మెత్తబడిన చిగుళ్ళు ఘట్టిపడి నొప్పి హరించును. దీని పండ్లతో చేసిన పాకము (Syrup) నీళ్ళ ిరేచనములు గ్రహణి కట్టును, పండ్లు తినినను నీళ్ళ ిరేచనములు గ్రహణి కట్టును. మూత్రపు సంచిలో రాళ్ళు పుట్టుట మానును.

పండ్లతో చేసిన సిరకా పొట్టకు బలము జేయును. ప్లీహ రోగమును బోగొట్టును. ఎండించిన దీని ితత్తుల చూర్ణిుచ్చిన అతి మూత్రమును కట్టును. మధు మేహము అనగా మూత్రములో పంచదార పుట్టుట మానును.

పుట్టకుండ పోవును. ిని చూర్ణమును, మాిడి టెంకల చూర్ణమును సమముగ కలిపి యిచ్చిన నీళ్ళ ిరేచనములను, రక్తగ్రహణిని కట్టును నేరేడు ఆకులు ఒక గుప్పెడు, ప్రతిగింజలు అని గుప్పెడు, రుబ్బురోటిలో ఆవుపాలు సుమారు ఒక సోలెడు వేసి బాగా రుబ్బి, గుడ్డతో ఆ రసం పిండి 1-2-3 పర్యాయములు యిచ్చిన పాషాణిషములను హరించును. దీని ఆకుల ిస్తరిలో భోజనము చేసిన అతిసారము, గ్రహణిని కట్టును.

పైత్యము నణచును. ఆరోగ్యము నిచ్చును. ిరేచన బద్ధము జేయును. ఎండించిన ిత్తుల చూర్ణము 160 గోధుమగింజల యెత్తు ఇచ్చిన ముషిణిగింజల ిషమును హరించును. పచ్చిిత్తుల రసిుచ్చిన అతిమూత్రము కట్టును.

ప్లీహ రోగము (Enlargement of spleen) పోగొట్టును. పండ్లతో చేసిన సిరకా చలవ జేయును. అజీర్ణమును పోగొట్టును. చెక్క యొక్క గాఢ కషాయముతో మురికి పుండ్లు, వ్రణములు గడిగిననిి శుభ్రపడి మానును. దీని యాకుల చూర్ణముతో పండ్లు తోము చుండినిి ఘట్టి పడును.

మాను చెక్క రసపు మోతాదు 1 మొదలు 3 తులముల యెత్తు వరకు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు వరకు. ిత్తుల చూర్ణపు మోతాదు పావలా యెత్తు వరకు.

ఆకురసపు మోతాదు 3-4 తులముల యెత్తు. పచ్చి ిత్తుల రసము యొక్క మోతాదు 2 తులములు. పండ్లతో చేసిన సిరకా మోతాదు 1 మొదలు 2 తులములు.

నేరేడు నీళ్ళు:- అనగా నేరేడు చెట్టు వేరు నుండి మేడి చెట్టు నీళ్ళు తీసినట్టు తీసిన నీళ్ళు వగరుగనుండును. చలవ జేయును. రక్త పైత్యమును, మేహమును, అతిసారము, రక్త గ్రహణి అణచును.

మోతాదు 2 మొదలు 4 ఔన్సులవరకు. ఈ చెట్టు యొక్క నీడ చలవ జేయును. ిర్యవృద్ధి నిచ్చును. అతిసార, రక్తాతిసారములను శిుంప జేయును. శ్లేష్మవృద్ధి చేయును.

నేరేడు పండు :- **Fruit of do.** వగరు, తీపి, పులుపు రుచులు గలది. చలవజేసి ఆర్చును. ఆకలి బుట్టించును. మేహ శాంతి, పైత్య శాంతి జేయును. పుంసత్వమునకు బలిుచ్చును. శిరో పైత్యములను, మేహమును, కఫ పైత్యమును అణచును. శ్లేష్మము జేయును. వేడిిరేచనములు కట్టును.

ిర్యపుష్టి , గురుత్వము, ిరేచనబద్ధము, చలవ, వాతము జేయును. ఉష్ణతత్వముగల వారిపొట్టకు బలిుచ్చును ముంతగుండె (heart), రక్తము ినిలోని వేడిని పోగొట్టును. కడుపులో వాతము బంధించును. గొంతుకకు, రొమ్ముకు, గర్భిణీ స్త్రీలకు జబ్బు చేయును.

నేరేడు పండ్లకు ిరుగుళ్ళు 1 శొంఠి చూర్ణము, 2 ఉసిరిక పప్పు, తియ్యని పండ్లకు ిరుగుడు కడిగి ఉప్పుతో పుచ్చుకొనడము. నేరేడు పండ్లు తినుటవలన ప్రేగులలో గాని, పొట్టలోగాని చేరిన తల వెంట్రుకలు, లోహపుముక్కలను హరించి వేయును.

నేరేడు ిత్తులు:- Seeds of do. నేరేడు చెట్టు చూడుడు.

నేలఆనబ చెట్టు:- A ground gourd plant. సం. నాగదుంబి, భూతుంబి. ఇది యేటా లేచెడు చిన్నతీగ యిది తరుచు పుట్టుపైన లేచును. దీని వేరు లేక సమూలము లేక కషాయము చేదుగ, కారముగ నుండును. ఉష్ణము జేయును.

సన్ని పాతము, గళగండము, ధనుర్వాతము, పక్షవాతము, మహావాతములు ీనిని హరించును. రసపు మోతాదు అరతులము మొదలు తులమెత్తువరకు. కషాయపు మోతాదు 2 తులముల యెత్తువరకు.

నేలఆముదపు చెట్టు:- Jatropha Glandulifera. ఇది యేటేటే లేచెడు చిన్న చెట్టు. దీనికి బటానీ గింజంత కాయలుండి వానిపైన సన్నం వంకర ముండ్లుండును. ీని ిత్తులలో నుండి తీసిన ఆముదము ఉష్ణము జేయును పురాణ మేహవాతనొప్పులు, వాతనొప్పులు, పక్షవాతము ీనిని పోనణచును.

ఇదిపైన మర్దన చేయుటకు ిక్కిలి ఉపయోగముగ నుండును. ఈ చెట్టు నుండి బయలు దేరెడు తెల్లనిచొన లేక రసము కండ్లలోపోసిన పొరలను కోయును.

నేలకొబ్బరి:- రత్నపురుష చూడుడు.

నేలగుమ్మడి:- Ipomaea Digitata, Convululus Paniculatus . సం. ిదారి, వృష్యకంద, భూికూష్మాండ, హిం. బిదారీకంద్, బిలాయి, యిది పాలుగల నేలగుమ్మడి. నీరుగల నేలగుమ్మడి అని రెండు ిధములు. తీపి రుచిగలది. దీని దుంప తెల్లగ, జిగటగలిగి యుండును.

మృదువుపరచును; మేహశాంతి దేహపుష్టి, ీర్యవృద్ధి జేయును; నిక్కాక నణచును; ీర్యనష్టము కట్టును. తత్వమును మంచికి మార్చును. నపుంసకత్వమును, క్షయను, రక్త పైత్యమును, దేహము ఎండిపోవడము పోగొట్టును; బలము జేయును. ఆయుర్వృద్ధి నిచ్చును.

రక్తమును శుభ్రపరచును; స్త్రీలకు పాలుబడ జేయును. ఋతురక్తమును వెడలడమును క్రమపరచును. గర్భమును నిలుపును. దీని చూర్ణము ఆవువెన్న, పంచదారతో తినిన ిక్కిలి దేహపుష్టి శీఘ్రముగ జేయును; చూర్ణపు మోతాదు, పూటకు 1 అణాయెత్తు మొదలు 4 అణాల యెత్తువరకు.

కషాయపు మోతాదు 1-2 ఔన్సుల చూర్ణమునకు సమముగ పటికి పంచదార చూర్ణము గలిపి సుమారు 5 తులముల యెత్తు ఆవుపాలతో సేించ నగును.

నేలగురుగుడు చెట్టు:- A medicinal plant. ఇది యేటా లేచెడు చిన్నమొక్క. దీనిని నేలవురుముడని నేలగొరిిడని అందురు. దీని ఆకు చేదుగ నుండును. సమూల రసము లేక కషాయము, చూర్ణము వేడి జేయును. వాతము, శూల, ఋతుశూల, కుష్టు, వ్రణములు, చర్మరోగము ీనిని బోగొట్టును.

దంతపు చిగుళ్ళ నొప్పిని హరించును. ముఖము ీంద బొటిమల బోగొట్టును. కంటి రెప్పలు పుండగు లేక పొక్కుపొక్కేదానిని మాన్పుటకు పైన పూయనగును. ఆకు రసపు మోతాదు 1-2 తులముల యెత్తు. చూర్ణపు మోతాదు 2 మొదలు 4 అణాల యెత్తువరకు; చిగుళ్ళనొప్పికి ఆకు నలియ గొట్టి పెట్టనగును.

ఋతుశూలకు దీని సమూల చూర్ణము ఒక భాగము, శంఖ భస్మము 1/2 భాగము, కర్పూరశిలాజిత్తు భస్మము 1/2 భగము ప్రకారము కలిపి నూరి, ఒక సీసాలో వుంచుకొని బహిష్టుయైనది మొదలు 3 దినములు రెండుపూటలా బియ్యపు కడుగుతో బహిష్టులకు వరుసగ యిచ్చిన ఋతుశూలను బోగొట్టి సంతానము గలుగ జేయును.

బియ్యపుకడుగులో కలిపి 3 దినములు ఉదయ సాయంకాలములయం దియ్యవలెను. యిచ్ఛాపథ్యం.

నేలతంగేడు చెట్టు:- **Cassia Obovata-Eng. Country senna.** సం. హేమపుష్పి, స్వర్ణపత్రి, కళ్యాణి, హిం. చయీకాఖాసా. దీని వేరు, ఆకు చేదు, వగరు రుచులు గలిగి యుండును. వేడి జేయును. శ్లేష్మము, వాతము, పైత్యము ీనిని బోగొట్టును. జఠరదీప్తిని, ీర్యపుష్టిని యిచ్చును.

కుష్టు, మేహము, జ్వరము ీనిని హరించును. ిరేచనము జేయును. అనుపాన ిశేషముగ నిచ్చిన సమస్త రోగములను హరించును. దీని సమూలమును నీడను ఎండించిన చూర్ణమును 20 లేక 40 లేక 60 దినములు అనుదినము ఉదయపు పూటలను తేనెతో బుచ్చుకొనిన బలము గలుగును.

పంచదారతో తినిన ఉష్ణమును, నీరసమును అణచును. పటికి పంచదారతో తినిన కీళ్ళకు బలిుచ్చును. శరీరమునకు బలము జేయును. పాతబెల్లముతో తినిన కడుపులో నుండెడు మలమును తీసివేయును, శుభ్రపరచును. ఆవు నెయ్యి, పంచదారతో నిత్యము తినిన యెప్పటికి ఆరోగ్యముగ నుండును.

ఆవు వెన్నతో తినిన ఎండిపోయిన రొమ్ము తిరిగి పుష్టియిచ్చును. కడుపులో నొప్పియును బాగగును. పెరుగుతో తినిన ిషము తిన్నను బాధించును. శరీరమునను న్న మచ్చలు, తామర మానును. ీంగడతో తినిన ిషమెక్కదు.

కడుపులోని మలమును దీసి వేయును. ఆవు పాలతో తినిన దేహకాంతి నిచ్చును. రొమ్మును శుభ్రపరచును. దేహ బలము గలుగును. గొర్రెపాలతో బుచ్చుకొనిన బలము, ధాతుపుష్టి హెచ్చును.

పదిమంది స్త్రీలతో రిుంప వచ్చును. లేడి పాలతో బుచ్చుకొనిన చాలబలము గలుగును. ఎప్పటికి అలసట గలగదు. ఒంటెపాలతో బుచ్చుకొనిన ఎల్లప్పుడు మనస్సు సంతోషముగ నుండును. ఖర్జూరపు కాయతో పుచ్చుకొనిన నోటి దుర్గంధము లేకుండును. ఏిు భుజించినను రుచిగ నుండును.

ఖర్జూరపు పండుతో తినిన ఆకలి, దాహము గలుగదు. బలముగ నుండును. దానిమ్మ పండ్లరసముతో పుచ్చుకొనిన ఎల్లప్పుడు సంతోషముగ, సుఖముగ నుండును. రొమ్ము నొప్పి హరించును. నార దబ్బ పండ్లరసముతో బుచ్చుకొనిన రొమ్ము చులకనగ నుండును. కఫము హరించును. ఆకలి, జీర్ణశక్తి గలుగును. గుంటకలగరాకు రసముతో పుచ్చుకొనిన వెంట్రుకలు నెరియకుండును.

సత్తువ గలిగి యుండును. పాలతోను, అరటిపండ్లతోను తినిన నేత్రములు బాగుగ నుండును; అల్లపు రసముతో బుచ్చుకొనిన ముఖకాంతి, కండ్లకు తేజస్సు గలుగును; మొదటికి మేలు జేయును;

పుంసత్వమును, జీర్ణశక్తి హెచ్చును; సెగసంకటము, మాడపట్టు మంట, అతిమూత్రము, మూత్రద్వారము పెద్దదగుట.

మూత్రకృచ్ఛ్రము, దంతదౌర్బల్యము ిలిని నివృత్తించును. మోతాదు పూటకు 2 అ॥ మొదలు 6 అణాల యెత్తువరకు.

నేలతప్పిట చెట్టు:- గ్రంధితగరము చూడుడు.

నేలతాడి:- **Hypoxis Orchioides, Curculigo O.** సం. ముసలీ, వారాహీ, తాలమూలీ, హిం. కాలీముసలీ. ఇది నలుపు, తెలుపు రెండు జాతులు. సన్నముగా సుమారు జానెడు పొడవుగల దుంపలు. దీని ఆకులు లేతం ఖర్జూరపు ఆకులను బోలి చిన్నంగ నుండును. పసుపు పచ్చని పువ్వులు పూయును.

జిగురు గలిగి తీపి చేదు రుచిగలం. దీని దుంపల చూర్ణము లేక కషాయము వేడిజేసి ఆర్చును; ిర్యవృద్ధి జేయును; ఉష్ణమును, మేహమును, అంత రక్తము వలన గలిగెడి రోగమును, క్షయరోగమును బహిష్టు దోషములను (అనగా ఋతురక్తదోషములు **Menstural derangements)** కుసుమ రోగము, శగ రోగము, శుక్ల నష్టము బోగొట్టును;

బలమును, ఆయుర్వృద్ధిని, సౌఖ్యమును ఇచ్చును. చూర్ణపు మోతాదు 2 మొదలు 4 అణాల యెత్తు వరకు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు వరకు. దీని చూర్ణము సమభాగముగ పటికి పంచదారతో బుచ్చుకొనిన ఉబ్బసరోగమును, మూలవ్యాధిని అణచును; ధాతుపుష్టి జేయును.

4 అణాల చూర్ణము కినీమా జీలకర్ర రసముతో కలిపి పుచ్చుకొనిన శ్లేష్మవాంతి, ిరేచనములను హరించును; ఓమము రసముతో పుచ్చుకొనిన దగ్గును, పిప్పళ్ళరసముతో పుచ్చుకొనిన వెర్రికుక్క ిషమును, స్ఫోటకమును నిమ్మళించును. కల్లుప్పుతో తినిన ఆకలి పుట్టును.

వేడినీళ్ళతో త్రాగిన కడుపు నొప్పి తగ్గును. ఆవుపాలతో త్రాగిన ధాతుపుష్టి, ిర్యపుష్టి, పుంసత్వము హెచ్చించును. దేహపుష్టి జేయును. మంచి నూనెతో కలిపి తినిన దగ్గు, కఫమును హరించును.

నీరుల్లిపాయ రసముతో తినిన దేహశాంతి హెచ్చును. తులసి ఆకురసముతో కలిపి యిచ్చిన బిడ్డల కడుపు నొప్పులు, నివర్తించును. త్రిఫల కషాయముతో యిచ్చిన సెగ రోగము హరించును. మరియు ఆనుపాన ిశేషములతో నిచ్చిన ననేక రోగములను బోగొట్టును.

దీనిని పటికి పంచదారతోను, వేడినీళ్ళతోను 40 దినములు పుచ్చుకొనిన హృదయము, మెదడు, దేహము ిలికి మేలు జేయును; దేహపుష్టి, ిర్యపుష్టి జేయును. ిలికి పథ్యము పులుసు, జలుబు వస్తువులు, స్త్రీసాంగత్యము, ిచారము, కోపము, అలసట, చల్లని నీళ్ళు, చల్లని గాలి వర్జింప వలెను.

నేలతుత్తురు బెండ :- **Ground Mallow.** దీనిని నేలబెండ అని యందురు. ఇది నేలప్రాకును; పసుపు పచ్చని పువ్వులుండును. దీని ఆకులును, కాడలను జిగురు గలిగి యుండును; మేహశాంతి జేయును.

దీని సమూలమును నూరి పటికిపంచదార కలిపి యిచ్చిన గ్రహణి, రక్తగ్రహణి ిలిని కట్టును. మోతాదు కుంకుడు కాయంత చొప్పున దినమునకు రెండుపూటలను 3-4 దినములు ఇయ్యవలెను.

నేలనెంలి పిట్ట :- **Florikin- flesh of.** దీని మాంసము రుచిగ నుండును; వాతము హరించును; గురుత్వము, వేడి జేయును; దేహపుష్టి, ర్యపుష్టి, జఠరదీప్తి ని నిచ్చును; స్వరమును బాగు జేయును; అరుచిని బోగొట్టును.

నేల నేరేడు చెట్టు:- **Premna Herbacea.** సం. భూజంబు, నాదేయి. దీని వేరు రసము లేక కషాయము వగరుగ, రుచిగ నుండును; కఫపిత్తముల హరించును. మలబద్ధము జేయును; కంఠరోగమును బోగొట్టును; శుక్లవృద్ధి జేయును. కషాయపు మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు. రసపు మోతాదు 2-3 తులములు.

నేలపరుండడము:- **Sleeping or lying on the ground.** వాతము జేయును; పంటినొప్పులను, కర్ణశిరోనాశికా రోగములను బుట్టించును; అసౌఖ్యమైనది.

నేలమాళిగ:- **Living in an under ground house.** నేల కొట్లులో నివసించడము వలన జఠరాగ్ని నిచ్చును; మూర్ఛ, దాహము, శ్రమ, చెమట, నిని హరించును.

వేడిని, శీతబాధను, వాతమును, మేధస్సును అణచును. దేహకాంతిని పోగొట్టును, వర్ణతదెచ్చును.

నేలములక (పెద్దనేలములక):- **Solanum Jacquinii S. Xanthocarpum,** సం. బృహతీ. వారాకీ, హిం. బడీకటేలీ. ఇది పసుపు, తెలుపు, నలుపు, కాయలు గల జాతులు గలవు. దీని పువ్వులు తెలుపు, వూదారంగు కలిపి యుండును; వంగ చెట్టునుబోలి చిన్న ఆకులుండును.

ఇది దశమూలములలో నొకటి. దీని సమూలము వుపయోగించ వలెను. యీ మూడును యించుంచు సమాన గుణముగాని తెల్లం శ్రేష్టము. దీని సమూల కషాయము గాని, చూర్ణము గాని కారము, చేదుగ నుండును; జఠరదీప్తి నిచ్చును; త్రిదోషముల నణచును;

శ్లేష్మము, దగ్గు, జ్వరము నిని హరించును; హృద్రోగము, శాంతి, శ్వాస, కాసలు, ఆమదోషము, మలబద్ధము నిని హరించును; బలము జేయును; దీని పండ్ల రసము బూసిన మేఢ్ర దోషమును హరించి దార్ఢ్యంచ్చును; తెల్లములక రస బంధమునకు వుపయోగింతురు.

దీని కాయలు పై రోగములకున్నూ పనిచేయును; అ రోగములయందు పథ్యముగ నుండును; దీని పండ్లను నూరి పసుపు గలిపి యోనిపైన వ్రాసుకొనినను, ధూపము వేసికొనిననూ యోని శూల దురదలు హరించును.

దీని కాయలు గాని, వేరు రసముగాని తేనెగలిపి మర్దన చేయుచూ దీనినే లోపలికి పుచ్చుకొనుచుండిన యింద్రలప్తమును అనగా పేను కొరుకుటను పోగొట్టును; దీని వేరును చనుబాలతో అరగదీసి కండ్లకు బెట్టుచుండిన నేత్ర రోగములను హరించును. దీని సమూల కషాయపు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు.

చూర్ణము మ 1-2 అణాల యెత్తు. ని కాయ కూర వాత,శ్లేష్మ రోగులకు పథ్యముగ నుండును; దీని త్తుల చూర్ణము ర్య వృద్ధి జేయును; నేత్ర రోగములు, స్వరభంగము, పీనస, మూత్ర కృఛ్రమును హరించును; మ 3-4 చిన్నముల యెత్తు.

నేలరేగు చెట్టు:- Ground Zizyphus Jujuba. దీని పండ్లు తియ్యగ, పుల్లగ నుండును; కఫ వాతములను హరించును; అగ్ని దీప్తి నిచ్చును. ోరేచనము గాంంచును; రక్త పైత్యము బుట్టించును.

నేలవుశిరిక చెట్టు:- Phyllanthus Niruri. P. Usinaria. సం. భూమ్యామలకీ, భూతదాత్రీ, హిం. భూయీఆమలా. నీరూరి. ఇందులో కాడలు యెరుపు, తెలుపు రంగులను బట్టి రెండు జాతులు. యెరుపు, రసవాధోపయోగము. తెలుపు, జాత ఔషధోపయోగము. దీని సమూల రసము, లేక కషాయము, లేక చూర్ణము వగరు, తీపి, చేదుగ నుండును. ీర్య వృద్ధి జేయును.

పొట్టకు బలంచ్చును. వాతము, పైత్యము, కఫము ీనిని హరించును. వ్రణమును మాన్పును. పొత్తి కడుపులోని తాపమును, పోట్లను అణచును. మేహశాంతి జేయును. గ్రహణి, పాండువు, కాంల, ఉబ్బు, ఉదర రోగము, సెగ రోగము, మూత్ర రోగము ీనిని హరించును. దేహములోని మలములను, మూత్రమును వెడలించును.

దీని వేరు పూటకు తులము పావు నూరి ఆవుపాలు సుమారు పావుశేరులో కలిపి యీ చొప్పున రెండు పూటలను కొన్ని దినములిచ్చిన పాండు రోగము నివృత్తించును. సమూల రసములో నూనెవేసి కాచి కండ్లలో వేసిన నేత్రరోగములు హరించును. ఆకు చల్లతో నూరి పూసిన బిడ్డల చిడుము. గజ్జి నివృత్తించును.

దీని వేరు, ఆకుల చూర్ణము పరికడుగుతో నుడికించి కట్టు (Poultice) కట్టిన వాపు, పోటుగల వ్రణములు మానును. ఆకులో కొద్దిగ ఉప్పువేసి నూరి కట్టిన మురికిపుండ్లు, వ్రణములు మానును. ఆకునూరి పూసిన గజ్జి, పల్లికలు, పొక్కులు, నోటిలోని పొక్కులు. పుండు నయమగును.

ఆకునూరి పాలతోనిచ్చిన మూత్ర రోగములు, ఉదరము, ఉబ్బస రోగము మానును. ఆకునూరిన ముద్ద పూటకు కరక్కాయంత ఉండవలెను. దీని లేతయాకుల తేలిక కషాయముతో బేడెత్తు మొదలు పావలా యెత్తు వరకు మెంతులు తినిన పురాణ రక్త గ్రహణి కట్టును. 5-6 పూటలియ్యవలెను.

దీని ఆకులును మెంతులను నూరినది పూటకు గచ్చకాయంత చొప్పున పెరుగు తులమెత్తుతో దినమునకు 2 పూటలను పుచ్చుకొనిన పురాణ రక్త గ్రహణి కట్టును. దీని వేరు కడుగుతో నూరి సుమారు జాజికాయంత యిచ్చిన స్త్రీల రక్త స్రావము కట్టును. ఒక తులమెత్తు రసములో ఒక అణా యెత్తు ంరియాల చూర్ణము కలిపి బహిష్టయిన మూడు దినములు ఇచ్చిన దారుణ ఋతు శూల ఋతు బద్ధము హరించును.

ఇట్లు 2-3 బహిష్ఠలకు యియ్యవలెను. ఈ మూడు దినములు, పొంగు నీళ్ళు అన్నము, పాలన్నము పథ్యము చేయవలెను. (వుప్పుకూడదు) సంతాన యోగ్యత గలుగును. దీని సమూలము 1/2 తు॥ మొదలు 1 తులమెత్తు వరకు. 2-3 తులముల పెరుగులో గలిపి త్రాగించి. మజ్జిగ అన్నము (ఉప్పు లేకుండా) 3 దినములు వుదయం, సాయంకాలము యందు పుచ్చుకొనిన కాంల రోగము తప్పక నివారణమగును.

3-4 పూటలియ్యవలెను దీని పచ్చియాకులో కొద్దిగ (10,12) ంరియములు వేసి నూరి పూటకు సుమారు జాజికాయంత చొప్పున దినమునకు రెండు పూటలను 5-6 దినములిచ్చిన వరుస జ్వరము, చలిజ్వరము నిమ్మళించును. రసము యొక్క మోతాదు పూటకు 2-3 తులముల చొప్పున.

కషాయము పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు చొప్పునను, చూర్ణము పూటకు 2 అ॥ మొదలు 4 అణాల యెత్తు వరకు.

నేలవేము:- **Swertia Chirata, Gentiana Chirata, G. Kuroor, Agathotes Chireyta, Eng. The Chirata, Hymalaya or Indian Gentianna.** సం. భూనింబ, జ్వరాంతక, కిరాతతిక్త. హిం. చిరాతా, చిరాయతా, నిల్‌కట్. ఇది ఏటా లేచెడు చిన్న చెట్టు. ఇది మన దేశములో ◌స్తరముగ దొరుకును. హిమాలయ ప్రాంతములో దొరుకు దానిని సీమనేలవేమని వాడుదురు.

దీని యందు గుణమధికము. దీని సమూల కషాయము గాని, చలి కషాయము గాని, చూర్ణము గాని వెగటు, ◌క్కిలి చేదుగ నుండును. పైత్య శ్లేష్మ వాతములు, సన్నిపాత జ్వరము, శీత జ్వరము, ఆహిక జ్వరము, మన్యపు జ్వరము, ఆమవాతపు నొప్పులు (**Rheumatism**) ◌దాహము, గుల్మము, శూల, రక్త కాస, దగ్గు, కుష్టు, దురద, వ్రణము, గండమాల, అన్ని జ్వరములు ◌నిని హరించును;

కార్జము (**liver**) ప్లీహము (**Spleen**)ల యొక్క జబ్బులను (**Enlargements etc**)నివృత్తించును. పాము ◌షమును హరించును; నీరసమును బోగొట్టును, జఠరదీప్తి నిచ్చును; బలము జేయును; రక్తమును శుభ్ర పరచును; చిడుము మొదలగు చర్మ రోగముల బోగొట్టును; క్రి◌ని హరించును.

కషాయపు మోతాదు పూటకు 2 -1/2 మొదలు 5 తులముల యెత్తు. చూర్ణపు మోతాదు 1 మొదలు 2 అణాలయెత్తు వరకు. పైన చెప్పిన గుణములనేగాక దీని సారము (**Liquid extract**)నీళ్ళ ◌రేచనములను, గ్రహణిని, రక్తగ్రహణిని కట్టును.

మోతాదు 30 మొదలు 60 చుక్కల వరకు. ఇది ◌క్కిలి యుపయోగకరమైన వస్తువు. దీనితో సుదర్శన చూర్ణము మొదలగు యనేక యోగములు చేసి వాడుదురు.

నైఋతిదిక్కుగాలి గుణము :- అష్టదిక్కులగాలి గుణము చూడుడు.

ప

పందిరి దోసకాయ
పందిరినీడ
పంపర పనాసపండు
పక్కి చెట్టు
పగటి నిద్ర
పగటినిద్ర కూడనివారు
పగడపు తీగె చెట్టు
పగడ భస్మము
పగడము
పగలు నిద్రించ కూడినవారు
పచ్చకర్పూరము
పచ్చకాంచనము
పచ్చగడ్డి మేసిన ఆవుపాలు
పచ్చగన్నేరు
పచ్చపావురము
పచ్చపిట్ట
పచ్చ పెసరపప్పు
పచ్చపెసలు
పచ్చరటి పండ్లు
పచ్చల భస్మము
పచ్చాకు
పచ్చిచేపలు
పచ్చిపాల పెరుగు
పచ్చిపోక గుణము
పటికి
పటికి పంచదార
పట్టుగొడుగు
పట్టువస్త్రము
పట్టెమంచము
పతంగి చెట్టు
పత్రబీజపు చెట్టు
పద్మకాష్టము
పద్మపుకాయ
పద్మపూతిక
పద్మమధు
పనసకాయ కూర
పనసగింజలు
పనస చెట్టు నీడ
పనసపండు
పనసాకు ిస్తరి
పన్నీరు

పప్పు చారు
పయిడిప్రత్తి చెట్టు
పరమాన్నము
పరికెగెడ్డలు
పరి◌ుపండ్లు
పరులు గట్టిన వస్త్రము
పర్పాటకము
పల్లకి యెక్కడము
పల్లెమొట్టఅను చేప
పల్లేరు
పశ్చమదిక్కుగాలి గుణము
పసగడుగు
పసుపు
పసుపువన్నె జిగురు
పసుపువస్త్రము
పాకపుచలి◌ుడి
పాచితీగె లేక సీతమ్మ నూలుపోగులు
పాచిన అన్నము
పాటల గంధి
పాఠ తీగ
పాతచింతపండు
పాత నెయ్యి, పాతిననెయ్యి
పాదప్రక్షాళనము
పాదరసము
పాదరక్షలు, చెప్పులు
పాదుకలు
పానకము
పానయోగ్యముగాని నీళ్ళు
పాపర చెట్టు
పాపర బుడమ కాయ
పాపిట చెట్టు
పాము
పాయసము
పాయలకూర
పారిజాతపు చెట్టు
పారిజాతపుష్పము
పాల కికూర
పాలఆనబ కాయ
పాలకు అనుకూలించెడు వస్తువులు
పాలకు అనుకూలించని వస్తువులు
పాలకూకు (గోకుడు)

పాలకూర
పాలకొడిశ ◌త్తులు
పాలగుండ
పాలగుమ్మడి
పాలగురుగు
పాలతాలికెలు
పాలతీగె
పాలతుత్తము
పాలపండు
పాలపిట్ట
పాలబచ్చలి
పాల◌ిది ◌ిగడ
పాలలో వేసిన అటుకులు
పాల◌రుగుడు
పాలసాపళ్ళు
పాలసుగంధి
పాలాక్షిపండ్లు
పాలు అన్నము
పాలు కాచిన◌
పాలుకూడని◌
పాలు పచ్చి◌
పాలుపుచ్చుకొనెడు కాల◌శేషగుణములు
పాలుపుచ్చుకొనకూడని వారు
పాలుపుచ్చుకొనవలసిన వారు
పాలు పుచ్చు కొనవలసిన కాలములు
పాలుంచెడు పాత్ర ◌శేషగుణములు
పాలు సామాన్య గుణము
పావుదార
పావురము
పాషాణము
పిండికుండచెట్టు
పిండికొండ చెట్టు
పిండివంటలు సామాన్యగుణము
పిక్క చెట్టు
పిగిలిపిట్ట మాంసము
పిచ్చికుసుమ చెట్టు
పిచ్చుక మాంసము
పిన్నదూలగొండి చెట్టు
పిన్న నేరేడు
పిన్నపాపర
పిన్నపాల చెట్టు

పిన్నమావేరు
పిన్నసదాప
పిప్పలకట్టె
పిప్పలి మూలము
పిప్పళ్ళ ద్రావకము
పిప్పళ్ళు
పిరంగి చెక్క
పిరంగి సాంబ్రాణి
పిల్లిచర్మము, వెంట్రుకలు
పిల్లిపీచర
పిల్లి పెసరకట్టు
పిల్లి పెసలు
పిల్లి మాంసము
పిస్తాపప్పు
పీతచందనము
పీతలు
పీతలు (సముద్రపుః)
పుగాకు
పుచ్చకాయ (కూరపుచ్చకాయ)
పుచ్చపండు
పుట్టకొక్కుల సామాన్యగుణము
పుట్టతేనె
పుత్రజీః చెట్టు
పుదీనా
పునుగు
పురుగుడు చెట్టు
పులగము
పులస చేప
పులిగడుగు
పులిచర్మము
పులిచంచలి
పులి నెయ్యి
పులి మాంసము
పులుగుడు చెట్టు
పులుపు గుణము
పుల్లగోంగూర
పుల్లదబ్బకాయ
పుల్లనిగంజి
పుల్లపాయలకూర
పుల్లప్రబ్బలి
పుల్లబచ్చలి

పుల్ల రేగు పండు
పువ్వుల చప్పరము
పువ్వుల పాన్పు
పుష్కరమూలము
పుష్ప కాసీనము
పుష్ప ధారణగుణము
పుష్యరాగభస్మము
పుష్పాంజనము
పుష్పాసవము
పూతట్లు
పూతికపండ్లు
పూరేడు పిట్ట
పూర్ణపు ఉండ్రాళ్ళు
పూర్ణపుబూరెలు
పెండలము (ఇది యఱ్ఱ, తెల్ల, తీగలుగలిగి యుండును)

పెగ్గుమ్ముడు
పెట్లుప్పు
పెట్లుప్పు ద్రావకము
పెద్దఅంకుడు చెట్టు
పెద్దఆరె
పెద్దక చోరము
పెద్దకాకరకాయ
పెద్దగన్నేరు చెట్టు
పెద్దగురుఁంద చెట్టు
పెద్దజీలకఱ్ఱ
పెద్ద దవనము
పెద్దదూలగొండ చెట్టు
పెద్దదేవదారు
పెద్దదోసకాయ
పెద్దనేపాళము
పెద్దనేలములక
పెద్దపల్లేరు
పెద్దపాపర
పెద్దపాఁలికూర
పెద్దపిల్లి పీచర, పిల్లి పీచర
పెద్దబచ్చలి
పెద్దమాను చెట్టు
పెద్దమావేరు, పిన్నమావేరు
పెద్దముత్తవ పులగము
పెద్ద యేలకులు

పెద్దవరివంటకము
పెద్దవా◌ంట చెట్టు
పెద్దవెక్కుడు
పెద్ద సర్వాక్షి
పెనువేప చెట్టు
పెన్నేరు చెట్టు
పెరుగు అన్నము
పెరుగు పుచ్చుకొొన గూడని కాలములు
పెరుగు పుచ్చుకొొనవలసిన కాలములు
పెరుగుకు సరిపడని వస్తువులు
పెరుగు తియ్యని◌
పెరుగు తోట కూర
పెరుగు పుచ్చుకొొనకూడని వారు
పెరుగు పుచ్చుకొొనకూడని వారు
పెరుగు పులిసినది
పెరుగు ◌ిగడతో నున్నది
పెరుగు ◌ిగడ తీసినది
పెరుగు ◌ిద నీళ్ళు
పెరుగు◌ిద ◌ిగడ
పెరుగు సామాన్య గుణము
పెసరకట్టు
పెసరగంజి
పెసర పప్పు పులగము
పెసర బూరెలు
పెసల సామాన్యగుణము
పేణీలు అను భక్ష్యము
వేపకొొనలు
వేప పండు
వేప ◌సనకర్ర
పేయమను గంజి
పేరింట చెట్టు
పేలాలగంజి
పేలాలు, పేలాలపిండి
పేలాలు వర్జింప వలసిన వారు
పొగ
పొగచుట్ట
పొగడ చెట్టు
పొగడ చెట్టు నీడ
పొగడపండు
పొగడ పువ్వులు
పొట్టేలు మాంసము

ప

పంచకోలములు:- **Compound of five or six drugs.** అనగా శొంఠి, పిప్పలి, పిప్పలిమూలము, చెవ్యము, చిత్రమూలము ఇ◌ 5దును పంచకోలములని, మరియొక సాంప్రదాయ ప్రకారము కరక్కాయ, ఆజామోదము, సౌందర్యలవణము, శొంఠి, ఇంగువ యీ సముదాయ చూర్ణమునకున్నూ యీ దిగువ గుణములే కలిగి యుండును.

◌నితో ◌ురియములు కలిపిన షడూషములని పేరు, ◌ని చూర్ణము లేక కషాయము వాతము, సన్నిపాతము, ఉదరము, కడుపులోని బల్లలు, మలమూత్రబద్ధము, గుల్మము, శూల, అజీర్ణము, అగ్నిమాంద్యము,

పడిసెము, జలుబు, మూలవ్యాధి ీనిని హరించును. చూర్ణపు మోతాదు పూటకు 2 -1/2 మొదలు 5 తులములయెత్తు వరకు.

పంచదార పుచ్చుకొన కూడనివారు:- Those who should not eat Sugar. కుష్టు, గుల్మము, మూలవ్యాధి, క్రిఁ, శూల, మహోదరము, ఉబ్బు, జ్వరాతిసారము, అతిమూత్రము, మధుమేహము (Sugar Complaint)ఈ రోగములు గలవారు పంచదార మాస వలయును.

పంచదార:- Sugar.చీనాపంచదార చూడుడు.

పంచపల్లవములు:- Compound of tender leaves of five trees. అనగా రాఁ, మఱ్రి, జుఁ్వి, మేడి, నేరేడు చెట్లు ీనిచిగుళ్ళు కషాయము వగరుగ నుండును; శీత పైత్యము, అతిసారము, కాళ్ళు చేతులు మంటలు, మేహము, పైత్యము ీనిని హరించును; ీర్యస్థంభన జేయును.

పై అయిదు చక్కల యొక్క కషాయఁచ్చిన రక్త ప్రదరము, కుసుమ రోగములు మానును. మరియు మాఁడి, నేరేడు, వెలగ, మాధీఫలము, మారేడు అను 5 చెట్లుయొక్క చిగుళ్ళను కూడ పంచపల్లవములని గ్రంధాంతరమున చెప్పియున్నది.

ీనికిన్నీ పై గుణములే గాక ీని కల్మషమును గాని కషాయమునుగాని యిచ్చిన పిత్తాతిసారము, గ్రహణిని కట్టును. ఁరేచనబద్ధము చేయును. కషాయపు మోతాదు 2-1/2 మొదలు 5 తులములు రసపు మోతాదు 2-3 తులములు.

పంచపల్లవపత్రములో భోజనము:- Taking food in a platter of leaves of do. మఱ్రి, జుఁ్వి, రాఁ, మేడి, బ్రహ్మమేడి ీని ఆకుల ఁస్తరి ఉత్తమమైనది; చలవ జేయును; బుద్ధిని హెచ్చించును; పైత్యమణచును; కొద్ది కఫము, వాతము జేయును.

పంచముటి గంజి :- Cunjee made of five sorts of grain. అనగా ఉలవలు, పెసలు, శనగలు, యవలు, బియ్యము ీనిని గలిపి గాచిన వేడిగింజ త్రిదోషహరమై యుండును. మాంద్యమునకు, సర్వజ్వరములకు మంచిది.

పంచమూలములు (లఘు) :- Compound of five drugs-small. అనగా కోలపొన్న. ముయ్యాకుపొన్న, నేల ములక, వాకుడు, పల్లేరు అనునఁ. ీనిని కనిష్ట పంచ మూలము లందురు. ీని సమూల సమభాగ కషాయము పైత్యజ్వరము, కఫము, శ్లేష్మ పైత్యములను హరించును. మోతాదు 2 మొదలు 5 తులముల యెత్తువరకు.

పంచమూలములు (గురు) :- Compound of five drugs- Big. అనగా మారేడు, గుమ్మడు, నెల్లి, కలిగొట్టు, దుందిలము అనునఁ. ీనిని మహత్పంచ మూలములు అందురు. ీని వేరు లేక చెక్కల సముదాయ కషాయము చేదుగ, వగరుగ నుండును. వాతరోగములు, శ్వాసకాసలు, అగ్నిమాంద్యము, అజీర్ణము, జ్వరములను హరించును.

కషాయపు మోతాదు పూటకు 3 మొదలు 5 తులముల యెత్తు వరకు పై రెండు ంధములు పంచమూలము గలసి దశమూలములగును. దశమూలములు చూడుడు.

పంచసుగంధములు:- Compound of five spices. తక్కోలములు, పోక చెక్కలు, లవంగములు, జాజికాయ, పచ్చకర్పూరము ిని సముదాయ చూర్ణము రుచిగ నుండును. క్రిములను, పైత్యమును హరించును. అగ్నిదీప్తి నిచ్చును. మోతాదు పూటకు పావుతులము మరియు మంచి గంధములో అగరు గంధము కలిపి.

కొద్దికొద్దిగ పచ్చ కర్పూరము, కుంకుమపువ్వు, కస్తూరి కలిపినది పంచసుగంధ మందురు. దీనిని శరీరమునకు వ్రాసుకొనిన చల్లదనము గలిగి సుగంధము గలిగి యుండును. చర్మ దోషములు, రక్తదోషము, శిరోరోగములను, ంషములను హరించును. శరీర కాంతి నిచ్చును. మనోహరముగ ఆరోగ్యముగ నుండును.

పండంినను:- The perch or cockup-fish. అనగా పండుగొప్ప అను చేపమాంసము చమురుగలిగి రుచిగనుండును. బలము జేయును, జఠరదీప్తి నిచ్చును. మేహమును, మూల వ్యాధిని, జ్వరమును, అరుచిని పోగొట్టును; త్రిదోషహరమై పథ్యముగ నుండును.

పండ్లుసామాన్య గుణము :- Fruits generally. స్వాదు, తీపి, పులుపు, వగరు రుచులు గలిగియుండును; బలము, ిర్యవృద్ధి, కాంతి, జఠరదీప్తి, రక్తపుష్టి ినినిచ్చును; ఆకలి, దాహముల నణచును; అంతముగ దినిన గురుత్వము జేయును; దీనికి ంరుగుళ్ళు 1 సజ్జా క్షారము, 2 నువ్వు చెట్టు కాల్చి చేసిన క్షారము.

పందికొక్కు:- Bandicoot. దీని మాంసము రక్త పైత్యమును, పైత్య వాత రోగములను జయించును. సమస్త ధాతువులకు బలంిచ్చును. కుష్టు, జ్వరము, పశువుల రోగమును పోగొట్టును. గురుత్వముగ నుండును. మేధస్సును బెంచును.

పంది మాంసము :- Pork. అడంపంది మాంసము, ఊరపందిమాంసము చూడుడు.

పందిరి దోసకాయ :- Cucumis Sativus, a sort of. సం. చీనాకర్కటి, హిం. చీనాకకడీ తియ్యగ నుండును. గురుత్వము జేయును. చలవ, వాతము, శ్లేష్మములను వృద్ధిపరచును. దాహము, తాపమును శంంప జేయును.

పందిరినీడ:- Shade of a Pendal. చల్లగ నుండును. శ్రమను పోగొట్టును. నేత్రములకు చలవ జేయును. ంసర్పి నణచును. బుద్ధి ంకాసము నిచ్చును. ప్రమేహమును, ంకారమును శంంప జేయును.

పంపర పనాసపండు :- Citrus Decumana. Eng. Shaddoe or Pemelmoos. గుండ్రముగ, కోలగ,పెద్దగా పై చర్మము గరుకుగ నుండును. పండు చర్మము దళసరిగ దూదివంటి కండగలిగి లోపల తొనలుండును. ఇం ఎర్రగను, కొన్ని తెల్లగను ఉండును.

కొంచము పులుపు తీపి రుచులు, శీతవీర్యము, గురుగుణము. మధుర విపాకము గలది. చలవ, మేహశాంతి చేయును. తృప్తినిచ్చును. కొద్ది శ్లేష్మము, అగ్నిమాంద్యము జేయును. దీనికి విరుగుళ్ళు 1 కరక్కాయమురబ్బా, 2 పంచదార.

పక్కి చెట్టు:- Tamarix Gallica. Eng. Tamarisk. సం. పిచుల, ఝూవుక. దీనికి పాలుండును. ఈ పాలు కాళ్ళపగుళ్ళకు, చర్మము మీద బొబ్బలేచి పై చర్మము ఊడిపోయిన దానికిని వేసిన వానిని మాన్పును.

దీని చెక్కరసము లేక పాలు లేక కషాయము చేదుగ, కారముగ నుండును. మూత్రకృఛ్రమును నశింప జేయును. మాంసమును కుళ్ళు పుట్టకుండ జేయును. దీని పుల్లతో దంతధావనము జేసిన దంతవాతము నివారణమగును.

పగటి నిద్ర :- Sleeping in the day time. బద్ధకమును బుట్టించును. వాతము జేయును. అన్న మరుగక యుండును. మేధస్సును హెచ్చించును; బుద్ధిమాంద్యము జేయును. నీరసము దెచ్చును. దుర్బల శరీరమును గలుగ జేయును. గాని వేసవి కాలమందు మితముగ పగటి నిద్ర సౌఖ్యమిచ్చును.

పగటినిద్ర కూడనివారు :- Those who should not sleep in the day time. జ్వరితులు (అన్నము పుచ్చుకొన్న వారు), పాండువు, ఉబ్బు, వాతము, అగ్నిమాంద్యము ఈ రోగములు గలవారు పగటి నిద్ర మానవలయును.

పగడపు తీగె చెట్టు:- Arum Colocosta. సం. నలికా, కపోతాంఘ్రి, విద్రుమలతా. హిం. నలికా. దీనిని గువ్వగుత్తి చెట్టని యందురు. ఇది సుగంధద్రవ్యము, కారము. చేదు రుచులు గలది.

దీని వేరు, ఆకు రసము లేక కషాయము రుచి బుట్టించును; రక్త పైత్యము, కుష్ఠు, విషమును, ప్రమేహము వలన గలిగిన రక్తస్రావమును, సుఖరోగములను బోగొట్టును. మేహశాంతి, చలవ జేయును;

నేత్రములకు మేలు చేయును; మూత్రకృఛ్రమును హరించును. రసపు మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు చొప్పుననూ, కషాయము పూటకు 2 1/2 మొదలు 5 తులములయెత్తు చొప్పునను పుచ్చుకొనదగి యుండును.

పగడ భస్మము:- Corallium Rubrum Eng. Corals. Calx of. చక్కగ శుద్ధి జేసి చేసినను భస్మము శ్లేష్మము, పైత్యము, అగ్నిమాంద్యము. దగ్గు, మేహకారకము, మేహవాతము మీనిని హరించును; త్రిదోషముల నణచును, వీర్యవృద్ధి, బలము, దేహపుష్టి చేయును.

అతి మూత్రము, రక్తమూలము, క్షయ, పొట్టలోని వాతము, క్రిమిరోగము వీనిని హరించును. హృదయమునకు, పొట్టకు బలము జేయును మోతాదు పూటకు 2 మొదలు 4 గురిగింజల యెత్తు చొప్పున దినమునకు 2 పూటల నియ్యనగును.

వట్టిది తినిన నాలుక పొక్కును గాన శొంఠి చూర్ణము, జీలకర్ర చూర్ణము, వెన్న, తేనె మొదలగువానిలో దేనితోనయిన కలిపి పుచ్చుకొనవలెను. నెయ్యి, తేనె, కలకండ వీనిని సమభాగముగ పరిగ్రహించి ఆవుపాలతో బుచ్చుకొనిన దోషయుక్త ప్రవాళ (పగడ) భస్మ సేవ వలన గలిగిన వికారము నివృత్తించును.

పగడము:- Corals. సం. ప్రవాళ, ంద్రమ, హిం. మూంగా. సముద్రమందు బుట్టును, నవరత్నములలో నొకటి. దొండ పండువంటి ఛాయగలిగి గుండ్రముగ, కోలగ, వంకరలేక నున్నగ, గొగ్గులు పుచ్చులు లేక స్థూలముగ నుండు పగడము శ్రేష్ఠము.

తియ్యగ, పుల్లగ నుండును. ీని ధారణ వలన వాత పిత్తాది దోషములను హరించును. ీర్య వృద్ధిని, కాంతిని, ఆయురారోగ్యములనిచ్చును. తేనెతో అరగ దీసి పూసిన జిహ్వాదోషమును పోగొట్టును.

పగలు నిద్రించ కూడినవారు:- Those who should sleep in the day time.
సంచారము, స్త్రీసంభోగము, అశ్వారోహణము, దూరము నడవడము, ీని నధికముగ నొనర్చుటచే అలసటనొందిన వారును, అతిసార రోగులను, శూల, శ్వాస, దాహము, ఎక్కిళ్ళు ఇం గలవారును, కృశించిన వారును, క్షీణకఫము గలవారును, శిశువులు, మత్తులు, వృద్ధులు, అజీర్ణ రోగులు, ఉపవాసమున్నవారు, అల్పాహారం బొనర్చిన వారును.

రాత్రులయందు జాగహరణము జేసిన వారును పగటియందు నిద్రింప నగును. సౌఖ్యకరముగ నుండును.
పైన జెప్పినవారు పగటి నిద్ర పోకపోయిన
త్రిదోష ప్రకోపము గలుగును. రోగము జనించును. ఉన్నరోగ మధికమగును.

పచ్చకర్పూరము:- Lauras Camphor-Refined or Purified Camphor. సం. హిమకర్పూర. హిం. హింకాపూర్, చీనీయా కాపూర్. భీమశేన కర్పూరము. **Eng. Bornes Camphor.** సం. భీమశేన కర్పూర. హిం. భీమశేన్ కపూర్. యిది ఒక ంధమైన పచ్చకర్పూరము.

యిది బోర్నియో, సుమత్రా దీవులనుండి. సింగపూర్ నుండి తయారయి వచ్చును. పచ్చ కర్పూరమనగా హారతి కర్పూరములో కొన్ని సుగంధ ద్రవ్యములు చేర్చి బట్టీ పెట్టి తయారు చేసినది. చిన్న చిన్న బిళ్ళలులాగున నుండును. తెల్లగా కొద్ది పసుపు పచ్చగా లేక గౌరవర్ణముగ నుండును.

యీ ంధముగానే 2-3 పర్యాయములు బట్టి పెట్టి తయారు చేసినది చాలా శుద్ధము గాను, గుణాధిక్యముగా నుండును. పచ్చకర్పూరము తయారుచేయు పద్ధతులను బట్టి శాస్త్రములలో అనేకములు గలిగి యున్నం. వంట భేదములను బట్టి గుణభేదము గలిగియుండును.

పచ్చకర్పూరము చిరిచేదుగ ుక్కిలి సువాసన గలిగి మనోహరముగా నుండును. రక్త పైత్యము, క్రిు రోగము, నేత్ర రోగములు, కఫము, దాహము, తాపము, భ్రమ, మూర్ఛ, ఉన్మాదము, అరుచి, పైత్యంకారము, వాత పైత్యము, వాత శ్లేష్మము, పైత్య శ్లేష్మము, దగ్గు, క్షయ. ఆరు ంధములగు మూత్రవ్యాధులు ీనిని నణచును. ం రేచనము జేయును.

ీర్యపుష్టి నిచ్చును. బుద్ధిని హెచ్చించును. వాచాలత్వము నిచ్చును. బలము, దేహపుష్టి జేయును. చెమట సమస్త దుర్గంధముల నణచును. ంషదోషము, చర్మము, దంతములు, శిరస్సు ీనియందలి రోగములను శుంప జేయును.

ుక్కిలి కమజనకమైనది. మరియు అశ్వా రోహణము చేసినప్పుడును, కడుపుబ్బు గలిగినప్పుడును, రతికలమందును, ఎండబడినప్పుడును, క్షుత్పిపాసలనధికముగ బొందినప్పుడును, దోషించినప్పుడును, తాపము పుట్టినప్పుడును ఇది సేంచడము ప్రశస్తము; పచ్చకర్పూరము చలవ జేయును.

పడిసెమ దెచ్చును. తిమ్మిరి బుట్టించును. దీనికి విరుగుళ్ళు 1 కస్తూరి, 2 సముద్రపు నురుగు మోతాదు 1 మొదలు 2 గురిగింజ పూసల యెత్తువరకు.

ఎచ్చకాంచనము :- కాంచనవృక్షము చూడుడు.

పచ్చగడ్డి మేసిన ఆవుపాలు:- Milk of a cow fed with do.ఆవు పాలు చూడుడు.

పచ్చగన్నేరు:- Thevatia Nerifolia. Eng. The Exile or yellow Oleander.
సం. పీతకరవీర, హిం. పీలాకనేర్. ఈ చెట్టు దేవాలయములలో, పూలతోటలలో వేయుదురు. ఈ చెట్టు పాలు గలిగి సన్నని యాకులు గలది దీని పువ్వులు పసుపు పచ్చగను పొడువుగను సువాసన గలిగి యుండును.

తెల్లని పువ్వులు పూయు జాతియును గలదు. దీని చెక్క చేదుగ నుండును. గాఢవిరేచనకారి. మోతాదెక్కువైన విషతుల్యమగును. దీని చెక్క చూర్ణము 1 మొదలు 2 గోధుమగింజలయెత్తు నిచ్చిన ఆహిక జ్వరము కట్టును. దీని కాయలోని పప్పు తినిన విషమై శీఘ్రముగ మనిషిని చంపును.

ఇందుకు విరుగుడు 1 ఆవు పేడ నీళ్ళలో కలిపి వడ పోసి వెంటనే లోపలికిచ్చిన విషము విరుగును. 2 కరక్కాయ నీళ్ళతోనూరి తీసిన రసము 2-3 పర్యాయములు యియ్యవలెను, దీని పాలు కూడా విషము.

పచ్చపావురము:- Green Pigeon. దీనిని పోలుగుపిట్ట అని యందురు. దీని మాంసము చమురు గలిగి రుచిగా నుండును; ఉష్ణము జేయును. వాతమును హరించును. వీర్యమునకు వేడిని, పుష్టిని యిచ్చును. బలము జేయును; పథ్యకరమైనది.

పచ్చపిట్ట:- A deep yellow bird. దీనిని పచ్చారు బుడ్డియని యందురు. ఇది పసుపు రంగు గలిగి మిక్కిలి యందముగ నుండును. దీని మాంసము క్రొవ్వుగలిగి రుచిగా నుండును. త్రిదోషములను హరించును; మిక్కిలి జఠరదీప్తి నిచ్చును.

పచ్చ పెసరపప్పు :- Dhall of green gram.చలవ జేసి ఆర్చును. త్రిదోషములను హరించును; జఠరదీప్తి నిచ్చును. దాహము నణచును. గళరోగము, నేత్ర రోగము, కుష్టు, క్షయ, మూలశంక, అజీర్ణము, విదాహము, జ్వరము, రక్త పైత్యము, మేహ పైత్యము వీనిని శమింప జేయును విరేచనము జేయును;

దేహపుష్టి నిచ్చును, మంచి రక్తమును బుట్టించును; త్వరగా జీర్ణమగును; వేసవి కాలములో దినుటకును, ఉష్ణ పైత్య తత్వములు గలవారికి, పైత్యజ్వరము, ఉష్ణజ్వరము
గలవారికిని, పీనసరోగులకును, ఉష్ణరోగులకును, ద్వంద్వ రోగులకును అనుకూలముగ నుండును; కడుపు బిగబట్టడము పోగొట్టును;

పొట్టుదీయని పప్పు శ్రేష్ఠము, పొట్టు తీసినది మిక్కిలి జబ్బు జేయును. వేయించి పొట్టుతో ఉంచిన పప్పువండి తినిన జఠరదీప్తి నిచ్చును, శ్లేశ్మవాత తత్వములు గలవారికిని, వృద్ధులకును, వాతకఫ రోగులకును మిక్కిలి జబ్బుచేయును. పుంసత్వమునకు, ధాతుపుష్టికి నష్టము జేయును; వాతతత్వము గలవారి గురదాలకు నష్టము జేయును.

వాతమును, తలనొప్పిని బుట్టించును; దీనికి ంరుగుళ్ళు 1 పిప్పళ్ళు, 2 ఓమము, 3 ఉదకము, 4 శొంఠి, కరక్కాయపిందెలు, ఉప్పు ంని చూర్ణము, 5 పంచదార, 6 తేనె, 7 ఉష్ణఔషధములు, 8 జీలకర్ర.

పచ్చపెసలు:- పెసలు చూడుడు.

పచ్చరటి పండ్లు :- A sort of plantain. ంనిని పట్నంలో పచ్చవాళమందురు. పొడువుగా, ఆకుపచ్చగానుండును. బాగాపండిన కొంచం పసుపుపచ్చగా వుండును. సువాసనగా, మంచి రుచిగా నుండును. మేహశాంతి, పైత్యశాంతి జేయును. ఆకలిని శాంతింప జేయును. అరటి పండు సామాన్యగుణము చూడుడు.

పచ్చల భస్మము:- Calx of Emeralds. సం. గరుత్మత, మరకత, హిం. పన్నా. ఆకు పచ్చరంగుగలిగి, బరువు గలిగి, కాంతి గలిగి యుండు పచ్చశ్రేష్ఠము. దీని ధారణ వలన ఆయురా రోగ్యశ్వర్యములు గలుగును.

పైత్యము జేయును. శ్లేష్మవాతము, క్షయ, రజయక్ష్మ, పాండురోగము, మూలవ్యాధి, కఫము, సన్నిపాత జ్వరము, ఉబ్బు, చర్ది, జ్వరములు ంనిని హరించును మోతాదు 1/2 మొదలు 1 గురిగింజ యెత్తువరకు.

పచ్చాకు:- Dried fragrant leaf sold in Bazars. సం. ధ్యామశ్యపత్ర, హిం. పనడీ, చేదుగ, సువాసనగ నుండును; కాక జేయును; మదనోద్రేకమును గలుగ జేయును. దీని ధూపము భూతపీడల బోగొట్టును.

దీని తేలిక కషాయము పొట్టకు బలము జేయును; జీర్ణశక్తి నిచ్చును; నిద్రదెచ్చును. దీని చూర్ణము గాని కషాయము గాని కఫవాతముల హరించును చూర్ణపు మోతాదు పూటకు 2-3 అణాల యెత్తు. కషాయపు మోతాదు 21/2-5 తులముల యెత్తు.

దీనిని వంటికి నలుగు పెట్టుకొను పిండిలోను, పసుపులోను కలుపుకొని వాడిన శరీరమునకు కాంతినిచ్చును సువాసనగ అరోగ్యముగ నుండును.

పచ్చిచేపలు:- చేపలు చూడుడు.

పచ్చిపాల పెరుగు :- Curd of unboiled milk. రుచిగ నుండును; పైత్యమును గొట్టును. కఫమును, మేధస్సును, ఆమమును బెంచును. దీనికి ంరుగుళ్ళు పెరుగు చూడుడు.

పచ్చిపోక గుణము :- Areca Catechu. Eng Raw or unboiled betel nut. పచ్చి లేక ఉడకపెట్టిన పోక చెక్క చూర్ణము వగరుగ నుండును. నోటికంపు, కంఠదోషము, రక్త పైత్యము, ఆమము, శ్లేష్మము, పైత్యము ంనిని శంంప జేయును. ఊపిరి గొట్టు నొప్పిని హరించును.

చూర్ణపు మోతాదు 1-2 అణాల యెత్తు వరకు. దీనిని కత్తిరించి తాంబూలములలో వాడుదురు. తంళులు, బెంగాళులు, ఓఢ్రలు మొదలగు వారు కారాకిళ్ళీలలోను, పుగాకు తాంబూలములలో వేసుకునే వారును నుపయోగింతురు.

పటికి:- Alum. సం. స్ఫటికారి, హిం. సుహగ. ఇది వుత్తర హిందూస్థానములోని గనులలో దొరకును. పుల్లగ, వగరుగ నుండును. ఁషమును హరించును. నేత్ర రోగములను, వ్రణములను మాన్పును; గడ్డలను కరగించును. శుద్ధి చేయబడినది తినవచ్చును;

రసపు పట్టుకు, నలుక పూతకు, గళ రోగమునకు పటికి గలిపిన నీళ్ళు పుక్కిళించిన నయమగును. ఆ నీళ్ళను కంటిలో వేసిన కండ్ల యెరుపులు, కలకలు నయమగును. పొంగించిన పటికి, పసుపు మొదలగు వానిలో గలిపి కండ్లకు పట్టువేసిన నేత్ర రోగములు నయమగును.

లోపలి కిచ్చిన నీళ్ళ ఁరేచనములను, బహు మూత్రమును, రక్తవమనమును, రక్తస్రావమును కట్టును. మోతాదు 1/2అణా మొదలు 2 అణాల యెత్తు వరకు. రక్తము పడడము కట్టువరకు గంటగంట కియ్యవలెను. పటిక కొద్దిగ బురద నీళ్ళలో వేసి కలిపిన బురద ఁరిగిపోవును;

కోడి గ్రుడ్డు తెల్లచొనలో వేసి కలిపిన పెరుగు వలెనగును. దీనిని కండ్లకలకలకు పట్టు వేసిన నయమగును. పటికి నీళ్ళు పుక్కిళించినను, లోపలికి పుచ్చుకొనినను నోరు బెరడుకట్టును. దీనికి ఁరుగుడు నెయ్యి.

పటికి పంచదార :- Saccharum Purification Eng. Sugar candy.సం. ఖండ శర్కర, శీతోఫల. హిం. ఁస్రి, ఖండ్. దీనిని కలకండయని, తవ రాజమని, ఖండ శర్కరయని, పటికి బెల్లమని యందురు. తెల్లగ పలకలు గలిగిన ముక్కలు (Crystals) లాగున యుండు దానిని కలకండ యందురు.

తెల్లగా అచ్చులు లాగునయుండి లోపల పలకలు (crystals)లాగున యున్నదానిని తెల్లపటికి బెల్లమని యందురు. యీ రెండును శ్రేష్ఠము. మనవైపున చేసినది అంత తెల్లగా యుండక తేమగలిగి అచ్చులు లాగున యుండు దానిని పటికి బెల్లమని యందురు.

యిది అంత ప్రశస్తము కాదు; తియ్యగా నుండును; చలవ మేహ శాంతి జేయును, జఠరదీప్తి, ఁర్యవృద్ధి, దేహ పుష్టి, బలము నిచ్చును; నీరసమును పోగొట్టును; వాత పిత్త శ్లేష్మముల వలన బుట్టిన రోగములు, దాహము, తపము, భ్రమ, ఉన్మాదము, మూర్ఛ, చర్ది, శ్రమ, దగ్గు, రక్త పైత్యము, నేత్ర రోగములు ఁనిని శఁంప జేయును.

పైత్య శ్లేష్మము, పొడిదగ్గు, మేహము, పైత్యము, కాసశ్వాసలు, క్షయ ఁని నణచును. మూత్రము గాఁంచును; సర్వేంద్రియములకు బలము జేయును. అఁతముగ దినిన ఆకలి మందగింప జేసి ఁరేచనబద్ధము జేయును గురదాలకు (kidneys) నష్టము జేయును;

దీనికి ఁరుగుళ్ళు 1 బాదంపప్పు, 2 పుల్లగ నుండు ఫలములు. దీనిని మెత్తగా చూర్ణించి బార్లీ గంజిలోను, సగ్గుబియ్యం జావలోను కలిపి యిచ్చిన జ్వరపడి లేచిన వారికి, రోగులకు ఆరోగ్యముగా నుండును.

పట్టుగొడుగు:- Silk Umbrella. మనోహరముగ నుండును; కాంతి, బలము నిచ్చును; చలవ జేయును; ఎండ, గాలి, ధూళి, ఁనిని నాపును.

పట్టువస్త్రము:- Silk cloth. దీని ధారణవలన చల్లగా నుండును. కఫము, వాతము, రక్త పైత్యము, మూర్ఛ, దాహము, శ్రమ ేనిని హరించును; బలమును, దేహపుష్టి, కాంతి నిచ్చును. శీతోష్ణములను శరీరమునకు పట్టకుండ జేయును.

పట్టెమంచము:- Cot woven with broad tape. సర్వాంగములకు సౌఖ్యముగ నుండును; దోషమును హరించును; సర్పభయము బోగొట్టును, ఆరోగ్య మైనది.

పతంగి చెట్టు:- Caesalpinia Sappan. Eng. Sappan wood Brasiletto. సం. రుక్తముక్త, పతంగ, హిం. పతంగ్. యిది పెద్దవృక్షము. దీని చక్క రక్త చందనమువలె ఎఱ్రగా నుండును. దీని ఆకులు పొడువుగాను.

దీని పువ్వులు ఎఱ్రగా నుండును; దీని లోపలి చేవను ఔషధమునకును, బట్టలకు రంగుకును వుపయోగించురు; యిది తియ్యగను, శీతేర్యము గలిగి పైత్యకఫముల నణచును. రక్త చందనము యొక్క గుణములు గలిగియుండును. దీని మ్రాను చెక్క కషాయము ఋతురక్తమును జారీ చేయును.

అజీర్ణ, గ్రహణి ోరేచనములను కట్టును. చక్క నూరి రాసిన గజ్జి, చిడుము మొదలగు చర్మరోగములు మానును. మోతాదు పూటకు 4-5 తులములయెత్తు చొప్పున కొన్ని పూట లియ్యవలెను.

పత్రబీజపు చెట్టు:- బీజపత్రము చూడుడు.

పద్మకాష్టము:- Prunus Padam. a fragrant wood brought from southern India. సం. పద్మకాష్ట. చారు, సుప్రభ, హిం. పద్మ కాష్ట, పద్మాక్. దీనిని పద్మకము అందురు. యిది పెద్ద వృక్షము, హిమాలయములో మొలచును. ఇది కాయలు కాయదు. పసుపు ఎరుపు రంగులగల పువ్వులు పూయును;

పువ్వులు పరిమళముగ నుండును. దీని కఱ్ర కషాయము తాపజ్వరము, స్ఫోటకము, కుష్టు, కఫము, రక్తపిత్తము, దప్పి, ోసర్పము, మేహము, జ్వరము, దురద, భ్రమ, చర్ది, మొదలగు రోగములను నివారణ జేయును.

వంధ్యా స్త్రీలు నష్ట సంతానము గల స్త్రీలు దీని కషాయము గాని, గంధముగాని సేంంచిన సంతతి నిలుచునట్లు జేయును; గర్భస్రావము కలుగకుండ ఆపును; గర్భదోశముల నన్నిటిని మాన్పును.

దీని గంధమును కూడ పైరోగముల కుపయోగించవచ్చును. కషాయపు మోతాదు పూటకు 2 1/2-5 తులములు; అ గంధపు మోతాదు పూటకు అరతులము.

పద్మపుకాయ:- Berries of a creeping plant. అనగా పద్మపు తీగె అను చెట్టుకాయ. అగ్నిమాంద్యము, గురుత్వము, అజీర్ణము, ోరేచనబద్ధము జేయును. దీనికి ోరుగుడు నువ్వు చెట్టు కాల్చి చేసిన క్షారము.

పద్మపూతిక:- A sort of grass.దీని కషాయము లేక చూర్ణము కారముగ, చేదుగ నుండును; ఉష్ణము జేయును; రక్త పైత్యమును, నీరసమును జయించును; ంషము, అపస్మారము, భూతజ్వరము మొదలగు వానిని బోగొట్టును;

మేధస్సును బెంచును; కషాయపు మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు చొప్పునను, చూర్ణపు మోతాదు పూటకు 2 మొదలు 4 అణాల యెత్తు వరకు.

పద్మమధు:- Lotus honey. అనగా తామర పుష్పములనుండి తీసిన తేనె. దీనిని నేత్రముల యందు బెట్టిన సర్వ నేత్ర రోగములను హరించును. మేహశాంతి, ీర్యవృద్ధి, బలము జేయును. త్రిదోషహరమైనది.

పనసకాయ కూర :- Curry of unripe Jack fruit.రుచిగ నుండును; వాతశ్లేష్మములు జేయును; మేధస్సును వృద్ధి జేయును; బలమును, ీర్యపుష్టిని యిచ్చును; ంక్కిలి గురుత్వము జేయును;

గుల్మము శ్లేష్మము, అగ్నిమాంద్యము, నీరసము ఇం గలవారు దీనిని బుచ్చుకొన కూడదు. దీని దుర్గుణములు పోవుటకు పార వంచుట, పులుసు, ఆవబెట్టుట పొగుచుట.

పనసగింజలు:- Seeds of Jack fruit. రుచిగా నుండును; ీర్యవృద్ధి జేయును; మలమూత్రములు ండిపించును; దేహకాంతి నణచును; పైత్యము చేయును; గురుత్వముగ నుండును. దీనికి ంరుగుడు నేతిలో గాని, నూనెలో గాని వేయించడము.

పనస చెట్టు నీడ:- Shade of Jack tree. దాహము, కాక, పైత్యము ిని నణచును; చలవ జేయును; మనోహరముగ నుండును.

పనసపండు:- Artocarpus Integrifolia-fruit of. Eng. Jack fruit.సం. పనసఫల, కంటకఫల, మృదంగ ఫల, హిం. కట్‌హల్ కాఫల్. దీని తొనలు తియ్యగ రుచిగా నుండును. పైత్య మణచును. దేహపుష్టి, బలము, శుక్లవృద్ధి ిని నిచ్చును; రక్తమును బుట్టించును;

మొదటికి, నరములకు బలము జేయును; అజీర్ణము, అండవృద్ధి రోగము, అగ్నిమాంద్యము, కడుపునొప్పి. శీత పైత్యము, దాహము ినిని బుట్టించును. దీనికి ంరుగుళ్ళు 1 నూనె, 2 అరటిపండ్లు, 3 మాంండి జీడిరసము.

పనసాకు ంస్తరి :- Platter of the leaves of Jack tree. దీనిలో భోజనము మనోహరముగ నుండును; రుచి బుట్టించును; వాత శ్లేష్మము నణచును; దేహ పుష్టి నిచ్చును.

పన్నీరు:- Rose Water. చలవ జేయును; కండ్లకు చలవ నిచ్చును; రక్త పైత్యము, దాహము, తాపము, మూర్ఛ, మదము, శ్వాస, రక్త కుసుమ, శ్రమ, చెమట ిని నణచును; దేహ పుష్టిని, కాంతిని యిచ్చును.

మొదటికి, పొట్టకు బలంిచ్చును; కాక చేత పుట్టిన ందాహము నణచును; రొంప దెచ్చును. లోపలికి పుచ్చుకొను మోతాదు 2-3 తులముల యెత్తువరకు.

పప్పు చారు :- Tamarind water (boiled) added with dhall onions, chillies & while boiling and seasoned. చారు కాగునపుడు పెసర పప్పు గాని, కంది పప్పు గాని, వండినది గాని, పచ్చిది గాని వేసి అందులో వుల్లిపాయ, పచ్చింర్చి, ఉప్పు వగయిరాలతో మరగనిచ్చి పొగిచినది.

ఈ మరుగునపుడు కొద్దిగ వంకాయ, మునక్కాయ, బెండకాయ వగయిరాలను చేర్చి కాచినది రుచిగా నుండును; మేహశాంతి, కొద్దిగ వాతము జేయును. గురుత్వముగ నుండును; శ్లేష్మము బెంచును;

తరుచు బుచ్చుకొనిన గుండెలలో భారము, నొప్పి బుట్టించును; దీనికి ంరుగుళ్ళు 1 తేనె, 2 శొంఠి, కరక్కాయ పింధెలు, ఉప్పు ంని చూర్ణము.

పయిడిప్రత్తి చెట్టు:- Gossypium Herbeceum, Eng. Indian Cotton plant bearing red flowers.సం. రక్తకార్పాసీ, సూత్రపుష్ప, హిం. లాల్‌కపాస్ కాజాడ్. దీని ఆకు, కాయ, పువ్వు ంని రసము గాని, ఆకు ఆవుపాలతో నూరి తీసిన రసముగాని నాభి ంషమును.

పాషాణ ంషమును, యెలుక, పాముల ంషము హరించును; మోతాదు 5 మొదలు 10 తులముల వరకు. కండ్లకలకను, కండ్ల యెరుపును, కర్ణరోగములను బోగొట్టును. దీని యాకు, పువ్వు, కూరవండి పెట్టిన కుసుమ రోగములను హరించును; గ్రహణిని కట్టును; మేహశాంతి జేయును.

ఆకులను నిప్పుపైన వెచ్చజేసి తీసిన రసము చెంలో పిండిన చెంలో చీము, హోరు, చెముడు తగ్గును. పువ్వుల రసము పిండిన కండ్ల కలకలు, యెరుపులు తగ్గును.

ఆకుల రసముతో నూరి 5-6 పుటములు బెట్టిన బంగారము, వెండిభస్మము దీని గింజలు చితుకగొట్టి కషాయము కాచి వడపోసి అందు పాలు, పంచదార గలిపి, పుచ్చుకొనుచుండిన స్త్రీలకు పాలు వృద్ధిపరచును. రసము లోపలికిచ్చు మోతాదు 2-3 తులముల యెత్తు.

పరమాన్నము:- Rice pudding or rice boiled in milk. అనగా పాయసము. ఇది పాలలో బియ్యము వేసి పంచదారగాని, బెల్లము గాని చేర్చి వండినది రుచిగ నుండును.

బలము, కాంతి, బుద్ధి బలము ంనిని నిచ్చును. ంర్యపుష్టి జేయును. వాత పైత్యమును, పరిణామశూలను అణచును. దాహమును బుట్టించును. గురుత్వము, అగ్ని మాంద్యము జేయును. ంరేచనబద్ధము జేయును. కఫమును బెంచును. దీనికి ంరుగుళ్ళు పాలసా మాన్యగుణము చూడుడు.

దీనిలో కొద్దిగ జీడిపప్పుగాని, బాదముపప్పుగాని, కిసింసి పండ్లు, యాలుక్కయలు చేర్చిన అది ంక్కిలి రుచిగా మనోహరముగ నుండును. ఆప్యాయత నిచ్చును.

పరికెగెడ్డలు:- కోంలదుంపలు చూడుడు.

పరిింపండ్లు:- Berries of a wild tree. బాగుగ పండినం వగరుగ, తియ్యగ నుండును. వాతమును గొట్టును. పథ్యమయినది. బాగుగ పండనిం పైత్య శ్లేష్మముల జేయును.

పరులు గట్టిన వస్త్రము:- Cloth worn by others. అలక్ష్మీకరమైనది. గజ్జి, చిడుము, కుష్టు, తామర, మొదలగు చర్మరోగములను, అంటువ్యాధులను గలుగ
జేయును.

పర్పాటకము:- Oldenlandia Corymbosa Biflora. సం. పర్పట, తృష్ణారి హిం. పిత్తపాపడ. ఇది యఱ్ఱనిది. తెల్లనిది రెంజాతులు. దీని కషాయము లేక చూర్ణము చేదుగ నుండును. సమస్త ందాహముల నణచును. వేడి జేయును.

రక్తాతిసారము, దగ్గు, మదము, క్రింరోగము, ప్రలాపము, శీత పైత్యము, పైత్య శ్లేష్మ జ్వరములు ంనిని బోగొట్టును. పైత్యము, భ్రమ ంని నణచును. మల బద్ధము జేయును. చెమట బుట్టించును.

కషాయపు మోతాదు 2 మొదలు 4 తులములయెత్తు చొప్పున దినమునకు 4-5 సార్లు ఇయ్యవచ్చును.

పల్లకి యెక్కడము:- Palanquin - going in. అందలము చూడుడు.

పల్లెమొట్టఅను చేప :- A sort of fish. నలుపు, ఎరుపు రంగులు గలది. వాత రోగము, మందాగ్ని, అరుచి, శ్లేష్మమును గొట్టును.

పల్లేరు:- పెద్దపల్లేరు, చిన్నపల్లేరు చూడుడు.

పశ్చిమదిక్కుగాలి గుణము :- అష్టదిక్కుల గాలి చూడుడు.

పసగడుగు:- బియ్యపు గడుగు చూడుడు.

పసుపు:- Curcuma Longa-Eng. Turmeric. సం. హరిద్రా, నిశా. హిం. కల్దీ. చేదు, వగరు, కారపు రుచి గలిగి యుండును. ఉష్ణము జేసి ఆర్చును. శ్లేష్మమును, మేహమును హరించును. తేలికను, జఠరదీప్తిని యిచ్చును రక్తమును శుభ్రపరచును. జీర్ణము చేయును.

క్రిం రోగము, తంద్ర, దగ్గు, జ్వరము, ంషము, కుష్టు, దురద, మేహ వ్రణములు, కఫరోగములు, ఆర్శరోగము, మూత్రము వెంట సుద్ధపడెడు మేహరోగము, ఉబ్బు ంనిని బోగొట్టును; ముంతగుండె (heart)కు, పొట్టకు బలము జేయును.

నీళ్ళ ంరేచనములు కట్టును; సుఖ ప్రసవము గాంంచును; మూత్రమును జారీ
చేయును. పాండువు, కాంలరోగము హరించును; కండ్లకు కాంతిదెచ్చును. కార్జములో పుండగు రోగము(Hypotitis)ను బోగొట్టును; కార్జము (Liver)ను శుభ్రపరచును. పసుపుకొమ్ము నిప్పుల ంద కొద్దిగ కాల్చి నమలిన పండ్ల నొప్పులు హరించును.

దీని (కాల్చిన పసుపు కొమ్ము)న ఊట (్రంగుచుండిన ఒగర్పుగల దగ్గు (Bronchitis) శ౦ంచును. పసుపు నూరి కట్టినను లేక పసుపుగుండ నీళ్ళతో గలిపి కట్టినను గడ్డలు, వ్రణములు, దుష్ట వ్రణములు హరించును. శుభ్రపడును. మానును. పసుపు, నల్లమందు, పటికి కలిపి వుడికించి కండ్లకు పట్టువేసిన కండ్లయెరుపులు, పోటు మానును. దీని పువ్వుల రసము పూసిన శోభిమచ్చలు నివృత్తించును.

తేలు కుట్టినచోట పసుపుగుండ కాల్చిన పొగ బట్టించిన తేలు ౦షము హరించును; పచ్చిపసుపు నూరి తలకు పట్టించిన తలదిమ్ము, తలతిరగడము నిమ్మళించును. ఎండు పసుపు కొమ్ము పొగబట్టిన అపస్మారము (Hysteria) యొక్క మూర్ఛ నివృత్తించును.

ఒక వంతు పసుపు 2 వంతులు పటికి (Alum) రెండు చూర్ణించి కలిపి చె౦లోనికి చొచ్చునటుల ఊదిన చాలకాలముగ నుండు రసి, చీముకారుట కట్టును. పసుపును, సున్నమును కలిపి వేసిన స్వల్పగాయములు, కొట్టుకపోవడము నిమ్మళించును. పుండు కాకుండ చేయును. నొప్పి హరించును.

నీళ్ళతో పసుపు, సున్నము గలిపికట్టిన గోరుచుట్టు, మడమశూల, కణుపు౦ద, జెష్ట మొదలగున౦ హరించును. ఈ కట్టు నీళ్ళతో తడుపు చుండవలెను పసుపుకట్టిన లేక పసుపు నీళ్ళలో గలిపి పోసిన వ్రణములలో పురుగులు చచ్చును. ఇతర చిన్న జంతువులు, పురుగులు చచ్చును.

పసుపు పొగ లేక పసుపు కలిపి వేడి నీళ్ళ యా౦రిపట్టిన దగ్గు, పడిశెమ, శిరోభారము మానును. పసుపు గుండ పాలలో గలిపి అందులో ౦రియాలపొడి గలిపి దినమునకు రెండు పూటల నిచ్చిన జ్వరము గల దగ్గు, పడిసెమ అణగును. వట్టి పసుపుగుండ నీళ్ళలో గలిపి యిచ్చిన సర్ప౦షము, పడిసెమ, దగ్గు నిమ్మళించును.

పసుపు చిక్కగ నీళ్ళలో గలిపి పూసిన గాయములు, కవుకు దెబ్బలు, ఇరుకు నొప్పులు మానును. గజ్జి, చిడుము మొదలగు చర్మరోగములను మానును. పసుపు చూర్ణము, బెల్లము సమముగ గలిపి పూటకు 1/2 తులములవంతున గోమూత్రముతో గలిపి సే౦ంచు చుండిన శ్లీపదము హరించును.

పసుపు కషాయముతో కండ్లు తుడుచు చుండిన కండ్లకలకలు నివృత్తించును. దూదిపింజె౦ద గాని, పచ్చి నూలుచుట్ట౦దగాని పసుపుగుండ దళసరిగ బోసి దానిని కంటి౦ద వేసి కట్టుకట్టిన కంటికి దెబ్బతగిలి యెర్రబడడము, వాపు, నీరు కారడము కట్టును.

పచ్చిపసుపు దుంపను నీడను ఆరబెట్టి దానిని ఒక నిమ్మకాయలో రంధ్రముజేసి అందులోఉంచి మూడుదినములు నిమ్మకాయలోనేఉంచి నాలుగవనాడు పసుపు కొమ్ముతీసి దానిని ఒకరోజు ఎండబెట్టి మరునాడు దానిని మరియొక నిమ్మకాయలో 3 దినములు ఉంచి నాల్గవదినము ఎండించి ఈ చొప్పున 7 నిమ్మకాయలలో ఉంచి తీసి ఉంచి రోగి ఉ౦మ్మతో పసుపు కొమ్మును గంధము తీసి కండ్లకు కాటుక వలె ఉంచిన కంటి రెప్పల ౦ది వెంట్రుకలు రాలిపోవు రోగము నివృత్తించును.

రెప్పల౦ద వెంట్రుకలు లేచును. పచ్చి పసుపుకొమ్ము తెచ్చి బ్రహ్మచెముడు చెట్టుమ్రానులో రంధ్రము చేసి అందులో పసుపు కొమ్ము ఉంచి రంధ్రము దాని మ్రాని కఱ్ఱతో పూడ్చి 7 దినములు ఉండనిచ్చి యెని౦దవనాడు పసుపుకొమ్మును తీసి యారబెట్టి యాపసుపు కొమ్మును నీళ్ళతో గంధముతీసి పూయుచుండిన శ్వేత కుష్టువు, తెల్లపొడలు, మచ్చలు మానును.

పసుపుగుండను నరమూత్రముతో కలిపి త్రాగించిన సర్ప◌షమును హరించును. పసుపు వెల్లుల్లి కలిపి నూరి అరికాళ్ళకు, అరిచేతులకు అవసరముండిన యావత్తు శరీరమునకు రుద్దిన శీతము తగ్గించి వేడిని బుట్టించును. ప్రతిదినము బిడ్డలకుగాని, స్త్రీలకుగాని వంటికి పూసుకొని స్నానము చేయుచుండిన చర్మరోగమును హరించుచూ శరీరమునకు కాంతి, ఆరోగ్యమును యిచ్చును.

మరిన్నీ స్త్రీ బహిష్టురాయై స్నానము చేసిన వెంటనే పసుపు నీళ్ళలో కలిపి 3 పురిశళ్ళు త్రాగిన లేక కొద్దిగా 4 అణాల యెత్తు పసుపు ముద్దను ◌ంగిననూ, రజోదోషములను హరించుచూ పిండకోశము శుభ్ర పరచి ఆరోగ్యము నిచ్చును. వేపఆకునూ, పసుపునూరిరాసిన మశూచికపు పొక్కులను దిగ బారిన తరువాత దురదను పోగొట్టి ఆరి పూడిపోవునట్లు చేయును. దుర్గంధము హరించును.

మన్యప్రాంతములకు వెళ్ళినప్పుడు పరిశుభ్రమైన నీరు దొరకనప్పుడునూ, నీళ్ళయందు కొద్దిగ పసుపుగుండ చేర్చి కాచిన నీటిదోషముండును. పసుపు అధికముగ తినిన ముంతగుండె (Heart)కు, ఇంద్రియమునకు నష్టము జేయును. దీనికి ◌రుగుళ్ళు 1 నిమ్మపండు, 2 పంపరపనాస పండు, 3 నారింజపండు, పసుపును లోపలికిచ్చు మోతాదు పూటకు 2 మొదలు 4 అణాల యెత్తువరకు.

ఎసుపువన్నె జిగురు :- **Stalagmitis Gambogioides & Garcinia Pictoria, Eng. Mysore Gamboge.** ఇది యొక చెట్టు జిగురు. అరవములో మక్కియందురు. గాఢ◌ రేచనకారి; ఉదర రోగమును హరించును; కడుపులోని క్రి◌ని వెడళించును.

మోతాదు 1/2 మొదలు 1 1/2 అణాల యెత్తువరకు పంచదారతో నియ్యనగును. మరియు గాంబేజి 10 గోధుమ గింజల యెత్తు. అన్న భేది 6 గోధుమగింజల ఎత్తు. పటికి బెల్లము 20 గోధుమ గింజల ఎత్తు. పిప్పరమెంటు ఆయిలు 3 చుక్కలు. నీళ్లు 3 ఔన్సులు కలిపి 4 గంటలకు 1 ఔన్సు చొప్పున క్రి◌. (నాడాపాము) పడిపోవు వరకు ఇచ్చిన పడిపోవును.

పసుపువస్త్రము:- **Yellow cloth.** కఫమును హరించును. వసంత కాలమున అనుకూలముగ నుండును.

పాకపుచలి◌డి:- చలి◌డి చూడుడు.

పాచితీగె లేక సీతమ్మ నూలుపోగులు:- **Cuscuta Reflesea. Eng. Dodder.** సం. ఆకాశవల్లీ, అమరవల్లీ, హిం. ఆకశబేల్. అమర బేల్. అరబ్బీభాషయందు ఆఫెతిమూన్ అందురు. యీ తీగలు చెట్ల ◌ద సన్నముగా దారములవలె ◌స్తారముగా ప్రాకును. వేరు భూ◌కి నాటియుండదు. పచ్చని రంగుగా నుండి గోరింత కాయలవలె కాయలుండును. దీని కాడ జిగురు గలిగి యుండును.

కొంచెము చేదు, వగరు, తీపి రుచులు ఉష్ణ◌ర్యము కటు◌పాకము గలది. దీని రసము లేక కషాయము నేత్రరోగము, పైత్య శ్లేష్మము, ఆమదోషము, అగ్నిమాంద్యము ◌నిని హరించును. ◌రేచనము జేయును. క్రి◌హారము, బలము, ◌ర్యవృద్ధి లిగించును.

దీనిని కాల్చి మసిచేసి మసికి రెట్టింపు మురదారశింగు చేర్చి జిల్లేడు పువ్వుల రసముతో మెత్తగా నూరి భగందర వ్రణములకు వేయు చుండిన శీఘ్రముగ మానిపోవును. యితర దుష్టవ్రణములు కూడ మానును. రసపు మోతాదు 2-3 తులముల ఎత్తు. కషాయపు మోతాదు 2 1/2- 5 తులములయెత్తు.

పాచిన అన్నము :- Rotten boiled rice. పైత్యమును బెంచును. దోషము జేయును; గురుత్వముగ నుండును; అపథ్యమైనది. దీనికి ౦రుగుళ్ళు అన్నము చూడుడు.

పాటల గంధి :- A medicinal shrub. దీనిని పాటలగన్ని అనియు నందురు. ఇది తీగె ప్రాకును. దీనికాడ బూడిదరంగుగ నుండును. దీని వేరు చేదుగ నుండును.
పొట్టకు బలము జేయును. జ్వరము, రక్త గ్రహణి, కడుపు నొప్పి, ప్రేగులలోవ్యాధి, మరిడి జాడ్యము ౦నిని పోగొట్టును.

పాము, తేలు, వెర్రికుక్క మొదలగు జంతువుల ౦షమును హరించును. శీఘ్రప్రసవము గా౦౦చును. దీని కషాయము లేక చూర్ణము లోపలికియ్యనగును. చూర్ణము గాయముల పైని వేయనగును. కషాయపు మోతాదు 24 గంటలలో 60 రూపాయల యెత్తు కొద్దికొద్దిగా అప్పుడప్పుడు ఇయ్యవలెను.

దీని చూర్ణము జ్వరములకు, ౦షములకు, శీఘ్రప్రసవములకు నియ్యనగును. మోతాదు 2 మొదలు 4 చిన్నముల యెత్తువరకు. దీని ఆకురసము కండ్లలో పిండిన కూనలు మొదలగు నేత్రరోగములు బోగొట్టును.

పాఠ తీగ :- Cissampelos Hernandifolia & Sida Acuta. సం. పాఠా, హిం. పాఠా. దీనిని చిరుబుద్ధి లేక ౦షబొద్దియనియు, దీని వేళ్ళను అగరు శొంఠి అనియు నందురు. తీగె ప్రాకును. చేదుగ, వగరుగ నుండును.

వేడి జేయును త్రిదోషములను, వ్రణములను, ౦షము, కుష్టు, దురద, జ్వరము, చర్ది, గ్రహణి, అతిసారము ౦నిని జయించును. ఆమదోషము, కుసుమ రోగము, దాహము నణచును. పొట్టకు బలము జేయును. దీని వేరు శొంఠితో కషాయము గాచి యిచ్చిన ఆహిక జ్వరము ౦డుచును.

మోతాదు రెండున్నర మొదలు 5 తులముల యెత్తు వరకు. దీని యాకులకు ఆముదము పూసి వెచ్చజేసి గడ్డలపైన వేసికట్టిన త్వరగా చీముపట్టి పగులును. దీని వేళ్ళ చూర్ణము గాని, కషాయము గాని, శ్లేష్మము, వాతము, అత్యుష్ణము, ౦షము ౦నిని హరించును. చూర్ణపు మోతాదు 1 మొదలు 2 అణాల యెత్తువరకు.

పాతచింతపండు:- Old Tamarind.చింతపండు చూడుడు.

పాత నెయ్యి, పాతిననెయ్యి:- Old ghee or ghee burried in the ground. ఒక సంవత్సరము నిలవ యుంచిన నెయ్యి పాత దగును. ఇది యైనను, సంవత్సరము నేలలో పాతిన నెయ్యి యైనను అపస్మారము, మదము, ఉన్మాదము, మూర్చ ౦నిని, శిరః, కర్ణ, నేత్ర, యోనిజములగు పురాణ రోగములను బోగొట్టును.

వ్రణములను శుభ్రపరచి మాన్పును. పది సంవత్సరములు నిలువయున్న నెయ్యి పైన చెప్పిన రోగములను, మరియు ననేక రోగములను బోగొట్టును. ఉష్ణము, గురుత్వము జేయును. దీనికి

ారుగుడు పన్నీరు, మరియు నెయ్యి చూడుడు. దీనిని లోపలికి పుచ్చుకొనెడు మోతాదు 4 మొదలు 8 అణాలయెత్తు వరకు.

పాదప్రక్షాళనము:- **Washing feet and legs.** అనగా కాళ్ళు మోకాళ్ళనుండి కాళ్ళు కడుగుకోవడము వలన పరిశుభ్రమగును. మార్గాయాసమును, శ్రమను నివారణ జేయును. అగ్నిదీప్తి, ఆరోగ్యము, ఆయుర్వృద్ధి నిచ్చును. కండ్లకు చలవ జేయును. రక్తమున కెక్కినవేడి నణచును.

పాదరసము:- **Hydragyrum. Eng. Mercury.** సం. పారద, మాత, హిం. పారా. శుద్ధి జేసిన పాదరసము త్రిదోషములను, సమస్త వాత రోగములను, కుష్టు రోగములను, ధాతురోగములను, ాషములను హరించును. ఆమ ాకారమును, క్రి ారోగమును, సవాయి రోగమును పోగొట్టును.

జఠరదీప్తి నిచ్చును. ీర్యవృద్ధి, దేహపుష్టి, బలము జేయును. ఆయురారోగ్యముల నిచ్చును. పుంసత్వమును హెచ్చించును. చక్షురింద్రియములకు బలమును, ప్రకాశమును, స్మృతిని, రూపమును ఇచ్చును. ముదిాని పోగొట్టును. తత్వమును శీఘ్రముగ మంచికి మార్చును. అనుపాన ాశేషములచేత సమస్త రోగములను జయించును.

దీనితో చేసిన పలాస్త్రి వేసిన మొండి వ్రణములు, కురుపులు, సవాయివ్రణములు నివారణమగును. దీనిని లోపలికి పుచ్చుకొను ాధము; శుద్ధిజేసిన పాదరసము (ఇంగిలీకములో నుండి తీసినది శ్రేష్ఠము)ను తెల్లములక చెట్టు వేళ్ళ చూర్ణము తగుమాత్రము అరచేతిలో నుంచుకొని కొద్దికొద్దిగా నీళ్ళతో పాదరసమును, చూర్ణమును బాగుగ ాశ్రముచేసి ్రాంగుటకు మాత్రగ లేక మాత్రలుగా చేసి ఉదయమందు సాయంకాలమందు పుచ్చుకొనవలయును.

ఇట్లు 20-40-60 దినములుగాని, ఆరునెలల వరకుగాని, సంవత్సరము వరకుగాని సేాంచనగును. పైన ఉదహరించిన రోగములు హరించును. నిరోగులను పుచ్చుకొనదగియుండును. మోతాదు పూటకు 1 మొదలు 3 చిన్నముల యెత్తువరకు. ఇచ్ఛాపథ్యము, రోగపీడితలు నూనె, ఆవ, చేప, పులుసు వర్జింపవలసి యుండును.

చిరకాల సేవ జేయువారు ఇచ్ఛాపథ్యమున నుండవచ్చును. క్రమముగ శుద్ధిగాని పాదరస సేవవలన రసపు పట్లు, కీళ్ళనొప్పులు మొదలగు ననేక ాకారములు గలుగును.

దీనికి ారుగుళ్ళు 1 ఆవుపాలలో శుద్ధి జేసిన గంధకమును కొన్నిదినములు పూటకు 1 మొదలు 2 అణాల యెత్తు చొప్పున సేాంచడము, 2 పైన జెప్పిన మోతాదులను, గంధకమును, తమలపాకులో బెట్టి తినడము,

3 తమలపాకులు, గుంటకలగరాకు, తులసియాకు ీనిలో ఒక్కొక్కదాని పసరు సేరున్నర, మేకపాలు సేరున్నర ీనిని యేకము చేసి సర్వాంగములపైన రెండు జాములు మర్దన జేసి శీతోదకస్నానము జేయడము. ఈ చొప్పున 3 దినములు చేయవలెను.

పాదరక్షలు, చెప్పులు :- **Slippers or shoes.** ఆరోగ్యమును, సుఖమును ఇచ్చును. శ్రోత్ర, నేత్రేంద్రియములకు మేలు జేయును. శిరస్సుకు వేడినెక్కకుండ జేయును. మరియు తేమ, దారుణ వేడి, అశుభ్రము, ముండ్లు, రాళ్ళు, తేలు, జెర్రి, మొదలగు ాషపు పురుగుల బాధలు కలుగకుండ జేయును.

పాదుకలు:- **Sandals.** అనగా కఱ్ఱతో చెయబడిన పావుకోళ్ళు. పాదరోగములను హరించును. నిర్మలినముగ నుండును. త్రిదోషములను శమింప జేయును. భూమిలోని శీతోష్ణములను దేహమునకు ఎక్కనియ్యక ఆరోగ్యమిచ్చును.

దీనిని స్నానము చేయునపుడును, కఱ్ఱ చెప్పులను మలమూత్రవసర్జన కాలమందును ముఖ్యముగ మరుగు పెరడులోనికి వెళ్ళినప్పుడును ఉపయోగింప తగియుండును.

పానకము:- **Sherbeth or drink made of Jaggery or Sugar.** అనగా బెల్లముతో గాని, పంచదారతో గాని కొద్దిగ మిరియాల చూర్ణము కలిపి చేసిన పానకము. శ్రమను బోగొట్టును. కఫమును గొట్టును. ఆకలిని, దాహము నణచును. ఆప్యాయత నిచ్చును. గురుత్వముగ నుండును. మూత్రము గామించును.

విరేచనబద్ధము జేయును. పరగడుపున బుచ్చుకొనిన యాకలి మందగింప జేయును. భోజనాత్పరమున పుచ్చుకొనదగి యుండును. మిరియపు పొడి వేసి కొంచెము చిక్కగ జేసిన పానకమును సర్పదష్టమైన వారికి కడుపునిండ త్రాగించి యాపానకమును దేహమంతటను పూసిన సర్పవిషము విరిగిపోవును.

పానయోగ్యముగాని నీళ్ళు:- **Water unfit for drinking.**నిస్సారమై, బురదగనుండెడు నీరు, నాచు, నీటికిసవు, ఆకులు మొదలగువానిచేత కప్పబడిన నీరు, సూర్యచంద్రకిరణ ప్రసారము లేక గాలి తగలక జిడ్డుగా, బరువుగా నుండెడు నీరు, మలినమై నురుగు గట్టిన నీరు.

దుర్గంధము గల నీరు, క్రొత్తనీరు కలిసిన నీరు, పురుగులుండెడు నీరు దంతములకు పీడకరమైనంత చల్లగ నుండెడు నీరు, ఎండ నుడికిన నీరు. కలగ బారిన నీరు, దుష్టవస్తువులు గలసిన నీరు పానయోగ్యములు గావు దీనికి మరుగుళ్ళు ఉదకము చూడుడు.

పాపర చెట్టు:- పిన్న పాపర చూడుడు.

పాపర బుడమ కాయ:- పిన్న పాపర చూడుడు.

పాపిట చెట్టు:- **Pavetta Indica. Ixora I. Pavetta Eomentosa.**సం. వర్పణ, ఘృతధూపక, హిం. పవార. ఇది అడవి ప్రాంతములలో నుండు చిన్న చెట్టు తెల్లని పుష్పములు గుత్తులు గుత్తులుగా పూయును. దీని కాయలకూర వెగటుగ, రుచిగ నుండును. కాక జేయును.

రుచి బుట్టించును. జఠరాగ్నిని వృద్ధిబొందించును. జ్వరము, వాత పైత్యము, గుల్మరోగము వీనిని హరించును. దేహపుష్టి, బలము జేయును. వీర్యమునకు వేడిబుట్టించును. గురుత్వము, విరేచన బద్ధము జేయును.

దీని ఆకులను బియ్యపు కడుగులో వుడకబెట్టి రిచ్చి వెచ్చగా ఆకుపైన ఆకులు దళసరిగా వేసి కట్టు కట్టుచుండిన చలవ కుదురు, వాపులు, బాధలు నివారణమగును.

పాము:- Serpent-flesh of.సం. సర్ప, భుజగ. హిం. సాంప్. దీని మాంసమ చిరిచేదుగ నుండును. పైత్యము, కాక జేసి యార్చును, క్రిందోషము నణచును. మూలవ్యాధిని పోగొట్టును. దీని మాంసమును పైనవేసి కట్టిన గడ్డలు, కంతులు, గండమాలలు హరించును.

కొండపాము మాంసము ఎండినది కుష్ఠురోగమును పోగొట్టును. పాము మాంస చూర్ణము కానుగనూనెలో గలిపి వంటికి బూసిన కాకి చెమ్మలను మూర్ఛరోగము (Epilepsy) నివారణ మగును. పాము కూసమును దేహము యొక్క యేభాగమందు కట్టినను ఁడువని జ్వరము ఁడుచును. పాము కూసము యొక్క పొగ ఆసనమునకు పట్టిన మూలశంక బాధ నివృత్తించును.

పాయసము:- పరమాన్నము చూడుడు.

పాయలకూర:- Portulaca Oleracea, P. Quadrifida. Eng. Spinach.సం. లోనీ, ఘోటికా, లోనికా. హిం. లోన్యాశాక్. కుట్ఫా. దీనిని ఫార్సీభాషలో కుర్ఫాయందురు. దీనిని సన్నపాయిలయని, గోళికూరయని, యందురు. చలవ జేసి నీరుపెట్టును. త్రిదోషహరమైనది, సంగ్రహణి, కుష్ఠు, మూత్రాశ్మరి, మూలవ్యాధి మొదలగు రోగములను జయించును.

దాహమును, నీరుడు చురుకును పోగొట్టును. వెంద్రుకలకు బలంచ్చును. ీర్యపుష్టి జేయును. రక్తమును శుభ్రపరచును. పైత్యమును, మెదడు, పొట్ట ీనిలోని వేడినణచును. ఉష్ణ, పైత్యజ్వరము, రక్తవమనము ీనిని కట్టును గుండెలను శుభ్రపరచును. ఉష్ణపు దగ్గు, వాంతి, ఁకారము, రక్త పైత్యము ీని నణచును.

మూత్రములో పుట్టెడు రాళ్ళను హరించును. వేడిఁ రేచనములను కట్టును. నీరసులకు, మేహతత్వ శరీరులకు ఁక్కిలి అనుకూలముగ నుండును. ఁస్తరించి తినిన శ్లేష్మమును బెంచును. కండ్లకాంతిని జెరుపును. గురదాలకు (kidneys)తల నరములకు నష్టము జేయును. దీనికి ఁరుగుళ్ళు 1 పటికిపంచదార, 2 పుదీనా, 3 రూంమస్తకి.

పారిజాతపు చెట్టు:- Nyctanthes Arbortritis, Erythrina Fulgens, E. Indica. Eng. Coral tree or night jasmine.సం. పారిజాత, పారిభద్ర, నాలకుంకుమ. హిం. ఫర్హద్. దీని ఆకురసము గాని, కషాయము గాని, జ్వరము, పైత్యజ్వరము, పురాణజ్వరము, పైత్యము, శ్లేష్మము, వాత మేహవాతపు నొప్పులు, నడుము నొప్పి ీనిని హరించును.

ఁరేచనము జేయును. నరములకు సత్తువ జేయును. చెమట బుట్టించును. మూత్రమును జారీచేయును. ఆకురసముతో కొద్దిగ ఉప్పుగలిపి యిచ్చిన క్రింని హరించును. ఆకురసములో కొద్దిగ తేనెగలిపి యిచ్చిన పురాణ జ్వరములు హరించును. కషాయము వాతపునొప్పులు హరించును. 6-7 లేత ఆకులలో కొద్దిగ అల్లము వేసినూరి యిచ్చిన వరుస జ్వరము నివృత్తించును.

ఆకు రసము బిడ్డలజ్వరమును హరించును. దీని ఁత్తుల చూర్ణము నీళ్ళలో గలిపి పూసిన తలఁద పొక్కులు, చుండ్రు మానును. ఆ చూర్ణము లోపలికిచ్చిన పైత్యమును, శ్లేష్మమును హరించును. పైత్యజ్వరమును పోగొట్టును.

రసము యొక్క మోతాదు పూటకు 2-3 తులములయెత్తు. కషాయపు మోతాదు పూటకు 2 1/2 -5 తులముల యెత్తు. ఆకు రసములో ◌రేచనము చేసెడు గుణ మధికముగ నున్నది. ఆకును పప్పువేసి కూరవండి తినిన పైత్యహరము. బలము జేయును.

పారిజాతపుష్పము:- Flowers of coral tree. పూజార్హతమైన◌, సువాసనగ నుండును, కఫ పైత్యములను హరించును. ◌ని రసము చె◌లో పిండిన చె◌పోటు నివారణమగును. ◌క్కిలి చలవ జేయును.

పాలకికూర:- Beta Maritima, B. Bangalensis (A sort of ground herb) సం. పాలంకి, పాలక్యా, హిం. పాలక్. జిగటగ నుండును. గురుత్వము, శ్లేష్మము, చలవ జేయును. ప్రమేహమును పైత్యరోగమును శ◌ంప జేయును. మూలవ్యాధిని హెచ్చించును. దీనికి ◌రుగుడు ఆవాల చూర్ణము.

పాలఆనబ కాయ :- A kind of gourd. సం. దుగ్ధతుంబీ, క్షీరతుంబీ. రుచిగ నుండును. పైత్యము, వాతము ◌ని నణచును. స్త్రీల గర్భమును, శుక్లమును వృద్ధిజేయును. బలము పుష్టినిచ్చును.

పాలకు అనుకూలించెడు వస్తువులు:- క్షీర◌త్రములు చూడుడు.

పాలకు అనుకూలించని వస్తువులు:- క్షీర◌రుద్ధములు చూడుడు.

పాలకూకు (గోకుడు) :- Crust of burnt milk. అనగా పాలకుండ అడుగునయుండు గోకుడు. జఠరదీప్తి నిచ్చును. కఫము, ◌ర్యపుష్టి, చలవ జేయును. దీనికి ◌రుగుళ్ళు 1 పంచదార, 2 తేనె.

పాలకూర:- మనుబాల చూడుడు.

పాలకొడిశ ◌త్తులు:- కొడిశపాల ◌త్తులు చూడుడు.

పాలగుండ:- Curcuma Angustefolia. Eng. Country or Indian arrowroot. సం. క్షీరపిష్ఠ, హిం. తికోరా. ఇదియొక దుంప నుండి తయారుచేసినది. తెల్లగ నుండును. తియ్యగ, రుచిగ నుండును. పైత్యము, క్షయ, శ్వాస, కాస, దాహము, మేహము, బహుమూత్రము ◌నిని శ◌ంప జేయును.

◌ర్యవృద్ధి నిచ్చును. దీనినే మోసముగ తవాక్షీరియని యమ్ముదురు. మోతాదు 2 మొదలు 4 అణాల యెత్తువరకు. దీనిని పాలలో వేసి కాచి పంచదార చేర్చి బిళ్ళలువలె చేయుదురు. అందు యాలక్కాయలు, కిసి◌సి పండ్లు చేర్చి బిళ్ళలవలె చేయుదురు. రుచిగ నుండును. ◌ర్యవృద్ధి, బలము జేయును.

ఇది యొక ఫలహారముగ నుపయోగింతురు. ఈ పిండిని ఆరోరూటు (Arrow root)పిండివలె వాడవచ్చును.

దీని గంజి గ్రహణి, రక్త గ్రహణి, జ్వరములు, మూత్రబద్ధము, శగరోగము, ◌షమజ్వరము (Typhoid fever) ప్రేగులయందును, మూత్రకోశమునందును పుండగుట, వరుసుట యందును, స్త్రీల ముట్టు శూలల

యందును బార్లీగంజివలె కాచి అందు పాలుచేర్చిగాని, చేర్చక గాని, గ్లూకోజు కలిపి గాని యిచ్చిన చక్కని యాహారమగును.

పాలగుమ్మడి:- అనగా పాలుగల నేలగుమ్మడి చెట్టు నేలగుమ్మడి చూడుడు.

పాలగురుగు:- మనుబాల చూడుడు.

పాలతాలికెలు:- A sort of puddings boiled in milk. పాలతో జేసెడు భక్ష్యవిశేషము. రుచిగ, మనోహరముగ నుండును. బలమును, దేహపుష్టిని యిచ్చును. పైత్యమణచును. దాహము పుట్టించును. గురుత్వముగ నుండును.

పాలతీగె:- A kind of milk plant. వాతము జేయును. పైత్యము నణచును. వీర్యవృద్ధి జేయును. నేత్ర రోగమును హరించును. స్త్రీలకు పాలు బడజేయును.

పాలతుత్తము:- White vitriol. వెగటుగ, కారముగ నుండును. విరేచనము జేయును. నేత్రములకు మేలు జేయును. క్రిమిరోగము, దురద, కుష్ఠు, విషము హరించును. మనోవికాసము నిచ్చును. మోతాదు 6 మొదలు 12 గోధుమ గింజల యెత్తు వరకు. క్రమముగ శుద్ధిచేయకయున్నను, అమిత సేవవలనను పైత్యవికారము, వమనము పుట్టును.

దీనికి విరుగుళ్ళు 1 నిమ్మపండ్లు పులుసు (పూటకు 3-4 తులముల చొప్పున 3 దినములు ఉదయపు పూటలను పుచ్చుకొనవలెను), 2 నీళ్ళలో వేసి పిసికిన వరిపేలాలు 3-4 దినములు రెండు పూటలను పుచ్చుకొనవలెను.

పాలపండు:- Mimusops Hexandra. M.Indica-fruit of. సం.క్షీరీ, రాజాఫల, హిం. ఖిర్నీ, ఖర్నీ. అనగా పాలచెట్టుపండు. చిన్న వేప పండ్లవలె నుండును. మధురముగ, జిగటగ నుండును. వాత పైత్యము, రక్త పైత్యము హరించును. దేహపుష్టి, బలము, వీర్యవృద్ధి, చలవ జేయును. కండ్లకు, పొట్టకు, ముంతగుండెకు బలమిచ్చును. దాహమును, స్మృతితప్పడమును పోగొట్టును.

సంతోష మిచ్చును. శిరోభారమును, జ్వరమును, వాంతిని కట్టును. ఆకలిని పుట్టించును. పుంసత్వమును, ఇంద్రియమును వృద్ధిజేయును; శ్లేష్మము జేయును; కడుపులో వాయువును బంధించును; ప్రేగులలో నొప్పి బుట్టించును. దీనికి విరుగుడు వాము, ఉప్పు నమిలి మ్రింగుట.

పాలపిట్ట:- The bird called Jay. దీని మాంసము బలము జేయును; కామిల, పాండురోగములను జయించును.

పాలబచ్చలి:- A sort of spinach. దీని కూర జిగటగ, గురుత్వముగ నుండును; చలవ, శ్లేష్మవృద్ధి, విరేచనము జేయును; అపథ్యమైనది. దీనికి విరుగుళ్ళు శాక సామాన్యగుణము చూడుడు.

పాలపంది పంగడ :- Cream of milk. కమ్మగ, రుచిగ నుండును; రుచి బుట్టించును; దేహ పుష్టి, బలము, కాంతి, ంర్యవృద్ధి నిచ్చును; ఆమవాతమును, వాతమును, రక్త పైత్యమును బోగొట్టును; నేత్రములకు చలవ జేయును; వ్రణముల మాన్పును. అగ్నిమాంద్యము, గురుత్వము జేయును; దీనికి ంరుగుళ్ళు 1 తేనె,
2 అల్లమురబ్బా.

పాలలో వేసిన అటుకులు:- అటుకులు చూడుడు.

పాలంరుగుడు:- Curdled milk. అనగా కాగి ంరిగిపోయినపాలు. రుచిగ నుండును; త్రిదోషములను జేయును; నాభిశూల దెచ్చును; రక్తమును ంరుచును; అపథ్యమైనది. దీనికి ంరుగుళ్ళు పెరుగు చూడుడు.

పాలసాపళ్ళు:- Grewia Asiatica, G. Elastica. సం. పరూషక. పారావత. హిం. ఫాల్సా. ంనిని పాలాక్షిపండ్లందురు. యీ పండ్లు చిన్నంగా, పుల్లగా, రుచిగా నుండును; చలవ, శరీరమునకు బలము జేయును; రుచి బుట్టించును;

ఆరోగ్యమునిచ్చును. యీ పండ్ల రసముతో షర్బతు చేయుదురు. రుచిగా, ఆరోగ్యముగా నుండును. చలవ, మేహశాంతి జేయును.

పాలసుగంధి:-Hemidesmus Indicus, Asclepias Psendosarsa- Eng, Sarasaparilla.సం. అనంతా, సుగంధా, కాష్టశాంబా, హిం. అనంతమూల్. దీనిని సుగంధి యనియు, సుగంధ పాలయనియు నందురు; తీపిగ, చేదుగ, వగరుగ, సువాసనగ నుండును; చలవ జేయును;

మూత్రకారి; బలకారి; పైత్య శ్లేష్మములను హరించును; సర్పి మొదలగు చర్మరోగములను బోగొట్టును; మేహశాంతి జేయును; సర్ప ంషమును హరించును; దీని చూర్ణము ఆవుపాలలో వేసి యిచ్చిన మూత్రకృఛ్రము, మూత్రబద్ధము నివృత్తించును. పచ్చివేళ్ళు నూరినదియు పాలలో గలిపి యియ్యనగును.

పావుశేరు పాలలో 2 మొదలు 4 అణాలయెత్తు చూర్ణము గాని, పచ్చిది నూరినది పావుతులము మొదలు అరతులమెత్తుగాని కలిపి యియ్యనగును. దీని
కషాయములో జీలకర్ర చూర్ణము (సుమారు బేడయెత్తు గలిపి యిచ్చినను, దీనితో జీలకర్ర కలిపి కాచిన కషాయంచ్చినను రక్తమును శుభ్రపరచును;

రక్తములో నుండెడు తీక్ష్ణణమునణచును. దీని కషాయము ఇచ్చిన చర్మవ్యాధులు, రసపు పట్లు గండమాలలు, సవాయి రోగములు, కుష్టువ్యాధులు, నివృత్తించును. మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులములయెత్తు చొప్పున దినమునకు 2-3 పూటల నియ్యనగును.

పాలసుగంధి వేరు పచ్చిది గాని, యెండినది గాని (సుమారు తులమెత్తు) ఆవుపాలతో నూరి సుమారు అర్ధపావుశేరు పాలలో గలిపి 3 దినములిచ్చిన రక్తవమనము, రక్త పైత్యమును కట్టును; దినమునకు రెండు పూటల నియ్యనగును. దీని వేరును వెన్నలో వేయించి యెండించి, చూర్ణించి తేనెతో నాకించిన బిడ్డల

నోటిపూత, పుండు నయమగును. మోతాదు 2 అణాలయెత్తు చొప్పున దినమునకు రెండుపూటల నియ్యనగును.

దీని వేరు చూర్ణమునుగాని, కషాయమును గాని లోపలికిచ్చిన వాత మేహవాతపు నొప్పులు, గడ్డలు (Boils)నయమగును; దీని కషాయములో నీరుల్లిపాయల రసమును, కొబ్బరినూనెను గలిపి యిచ్చిన రక్త మూలము నివారణమగును. దీనిని నీళ్ళతో నూరి రసము తీసి యిచ్చిన నీళ్ళ ిరేచనములు కట్టును.

దీని తేలిక కషాయము మూత్రమును జారీ చేయును. తేలిక కషాయము చేయుిధము; 30 తులములయెత్తు మరుగునీళ్ళలో 5 తులములయెత్తు దీని వేరును వేసి చేయనగును. దీనిని 3 మొదలు 10 తులములయెత్తు చొప్పున దినమునకు 2-3 మార్లుగాని, యెక్కువ మార్లుగాని యియ్యనగును.

దీని పచ్చి వేళ్ళు నూరిగాని, ఎండిన వేళ్ళు ఆవుపాలతో గట్టిగ ముద్దగనూరిగాని, ఆవునేతితో ఉడికించినది పూటకు అరతులమెత్తు చొప్పున 3-4 దినములు రెండుపూటల నిచ్చిన దారుణముగ గజ్జి, చిడుము, సర్పి మొదలగు చర్మరోగములు పెద్దవారికి గాని, బిడ్డలకుగాని నివృత్తించును.

కంది పప్పు, ఆవు నెయ్యి, ఆవు పాలు లేక మజ్జిగ అన్నము తినవలెను. ఔషధ సేవాదినములలో ఉప్పు తినకూడదు. (Sarasaparilla)కు మారుగ వాడతగియుండును; దాని కంటె అధిక గుణమును నిది పని జేయును.

పాలాక్షి పండ్లు:- పాలసాపండ్లు చూడుడు.

పాలు అన్నము :- Eating rice with hot milk. వేడిపాలన్నము ఆహ్లాదకరముగ నుండును; వాతమును గొట్టును; బలము జేయును; ిరేచనము గాించును; రక్తపుష్టి, ీర్యపుష్టి, ఆయుర్వృద్ధి నిచ్చును;

బాలురకు, వృద్ధుల కనుకూలించి యుండును; దాహము బుట్టించును, కొద్ది పైత్యము, శ్లేష్మము జేయును. దీనికి ిరుగుళ్లు 1 పంచదార, 2 సైంధవ లవణము, ిరియాల పొడి, పంచదార కొద్దిగ చేర్చి పుచ్చుకొనిన సౌఖ్యముగ పనిచేయును.

పాలు కాచిని :- Boiled rice. వేడి పాలు తాపమును, శ్లేష్మమును హరించును; దేహసౌఖ్యము, జఠరదీప్తి, ీర్యపుష్టి, బలము ీని నిచ్చును. కాని చల్లారిన పాలు పైత్యమును హరించును;

సగము పాలు, సగము నీళ్ళుపోసి నిగరగాచినపాలు ిక్కిలి అనుకూలముగా, లఘువుగా నుండును. పాలు పైత్యము, కాక, శ్లేష్మము జేయును. దీనికి ిరుగుళ్ళు పాలు చూడుడు.

పాలుకూడనిి:- Milk unfit for drink. దుర్గంధము, ివర్ణము, రుచిపోవడము, అధికముగ నీళ్ళతోగాని, ఉప్పు మొదలగు క్షీరిరుద్ధ వస్తువులతో గాని ిశ్రమమై యుండడము. ఇట్టి యవస్థలబొందిన పాలు పుచ్చుకొనగూడదు.

పచ్చిపాలు పితికిన వెనుక 10 గడియలకు ికృతినొందును. కాచినపాలును 20 గడియలకు ికృతినొంది ిషతుల్యమగును. పదిగడియలనగా 8 గంటలు.

పాలు పచ్చి◌ :- Unboiled Milk. రుచి తక్కువగ, గురుత్వముగ నుండును. బలము జేయును. ఆమ◌కారము, అజీర్ణము, వాతము బుట్టించును. అపథ్యమైనది. దీనికి ◌రుగుళ్ళు పాలు చూడుడు.

పాలుపుచ్చుకొనెడు కాల◌ శేషగుణములు:- Benefits according to the times at which milk is drunk. మధ్యాహ్నాత్పూర్వమందు పాలు పుచ్చుకొనిన ◌ర్యవృద్ధి, దేహపుష్టి, జఠరదీప్తి, బుద్ధి, బలము ◌నిని నిచ్చును.

మధ్యాహ్నము పుచ్చుకొనిన బలమును, ◌ర్యపుష్టిని ఇచ్చును. కఫమును, ప్రమేహమును, శ్లేష్మమును హరించును. దేహపుకాక నిచ్చును. రాత్రివేళ బుచ్చుకొనిన యనేకదోషముల నణచును. బలము నిచ్చును.

◌ర్యపుష్టి జేయును. అమృత తుల్యమగును. పథ్యముగను ఉండునుగాని రాత్రిపాలు పుచ్చుకొనిన తోడనే నిద్రింపకూడదు.

పాలుపుచ్చుకొనకూడని వారు :- Those who should not drink milk. ఆమము, జ్వరము, కుష్టు, కఫము, మేహము, భగందరము, అతిసారము, ◌శూచి, గ్రహణి, అజీర్ణము, రక్త◌రేచనములు, నీళ్ళ◌రేచనములు, శ్లేష్మరోగము, పైత్యరోగము, గళరోగము, ఈ రోగములు గలవారికి పాలు అపథ్యమైన◌ గనుక వారు పుచ్చుకొనకూడదు.

పాలుపుచ్చుకొనవలసిన వారు :- Those who should drink milk. వ్యాధినొంది నీరస పడిన వారికిని, ఔషధసేవ జేయువారికిని, గర్భిణి స్త్రీలకును, ప్రస◌ంచిన స్త్రీలు, దాట్లు మొదలగు సాధనపు పనులు చేసెడు వారికిని, శరీరము శుష్కించి యున్నవారికిని, బాలురకును, వృద్ధులకును, నల్లమందు అభ్యాసము గలవారికిని పాలు అమృత తుల్యమై పథ్యముగ నుండును.

పాలు పుచ్చు కొనవలసిన కాలములు:- Occasions and seasons in which milk should be drunk. ఆకలి, దాహము గలిగి యున్నప్పుడును. శరీరమున వేడి తగ్గియున్నప్పుడును, గుఱ్ఱము, రథము, ఏనుగు, పర్వతము ◌ని నెక్కడము వలన గలిగిన యాయాస మందును, స్త్రీసంభోగమందును, శరత్, శిశిర, గ్రీష్మఋతువులందును క్షీరపానము ప్రశస్తము.

పాలుంచెడు పాత్ర ◌శేషగుణములు:- Properties of milk according to the vessel in which it is kept. రాగి పాత్రలోని పాలు వాతమును, సువర్ణ పాత్రలోని పాలు పైత్యమును, వెండి పాత్రలోని పాలు శ్లేష్మమును బోగొట్టును. కంచుపాత్రలోని పాలు త్రిదోషహారమై, తేలికను, రక్తపుష్టిని యిచ్చును.

మట్టిపాత్రలోని పలు ◌ర్యపుష్టి నిచ్చును. కఫ పైత్యముల నణచును. రసపాత్రలోని పాలు ◌ర్యవృద్ధి నిచ్చును. కుష్టును హరించును. గంధకపాత్రలోని పాలు కాస, శ్వాసలను, క్షయను బోగొట్టును.

అయస్కాంత పాత్రలోని పాలు నూరు ◌ధముల చేత శ్రేష్ఠమైన◌. త్రిదోషములను హరించును. శుభ్రమైన రక్తమును బుట్టించును. గాజు పాత్రలోని పాలు పరిశుభ్రముగ నుండి యేదుర్గుణములును యుండవు.

పాలు సామాన్య గుణము:- Milk generally. రుచిగ నుండును. ప్రాణపదమైనం. దేహపుష్టి, ర్యవృద్ధి, బలము జేయును. మేధస్సును బెంచును. వాత పైత్యమును హరించును. ఆహారపు సంచిలో బుట్టెడు దుర్గుణమును బోగొట్టును.

రేచనము గాంచును. పైత్యము, కాక, శ్లేష్మము, గురుత్వము జేయును. దీనికి రుగుళ్ళు 1 పంచదార, 2 తేనె, 3 పెసలువేసి మరగ బెట్టిన నీళ్ళు, 4 నిమ్మ పండ్ల రసము.

పావుదార:- Camels gall. హిం. పావ్‌జార్. ఇది ఒంటె చేదులో బుట్టువస్తువు. దీనిని పావుజేరు అనియు అందురు. పైత్యము. కాక జేయును. సర్వవాతములను వేడిజేయును. మోతాదు 2-3 గుంజల యెత్తు.

పావురము:- Pigeon. సం. పారావత. దీని మాంసము కాకజేసి ఆర్చును. రుచిగ నుండును. పైత్యవాతము, రక్త పైత్యము, షమ జ్వరము, శూల, నిని జయించును. ర్యపుష్టిని పుంసత్వమును ఇచ్చును. పక్షవాతమును, ఉబ్బును బోగొట్టును. తేలిక నిచ్చును. గురదాలకు బలంచ్చును.

రెక్కలు పూర్ణముగ రాని పిల్లల మాంసము మృదువుగ క్కిలి ఆరోగ్యముగ నుండును. పావురపు మాంసము కాక తత్వము గలవారికి తలనొప్పి దెచ్చును. దీనికి రుగుళ్ళు 1 సిరకా, 2 ద్రాక్ష పండ్ల రసము.

దీని రెట్ట (మలము) యెండించిన దాని చూర్ణము పూటకు బేడయెత్తు చొప్పున తేనెలో గలిపి దినమునకు రెండు పూటలను 10-15 దినములు పుచ్చుకొనిన పక్షవాతము, మూతివంకర పోవడము మానును. దీని రక్తము పై వ్యాధుల చేత జబ్బు తగిలిన భాగములకు పూసిన మేలుజేయును.

పాషాణము:- White oxide of Arsenic. అనగా శంఖపాషాణము, ఇది షవస్తువు. అయినను దీనిని క్రమముగ శుద్ధిజేసినది భస్మము, లేక సింధూరము, లేక
కట్టు, తగు మోతాదులుగ నిచ్చిన ఆహిక జ్వరము, చలిజ్వరము, డువని జ్వరము, శీత పైత్య, సన్నిపాత జ్వరములు, ఏనుగు కాలి రోగము (Elephantiasis),

రుద్రవాతము (apoplexy), గవదబిళ్ళలు మొదలగు బోలునరముల వ్యాధులు (Glandular complaints), దారుణములగు వాతరోగములు, కుష్టు రోగము, మూర్ఛ, వ్రణములు, పుట్టవ్రణములు (cancers), ఉదర రోగము, వెర్రికుక్క షజన్ని, పురాణ వాత మేహ వాతపు నొప్పులు, కంతులు మొదలగునవేక రోగములను జయించును. బలము జేయును.

పుంసత్వమును, ర్యవృద్ధిని యిచ్చును. మత్తు జేయును. దీనిని శేష జాగ్రత్తతో వాడుక చేయతగినది. పాషాణము వట్టిది మోతాదు యెక్కువ దినిన చంపును. దీనికి రుగుళ్ళు 1 పయిడి పృత్తి ఆకు, పువ్వులు, కాయలు ని రసము, 2 నీలివేరు, రియాలు వేసి క్రాచిన కషాయము, 3 నేరేడు చిగుళ్ళు, 4 కాకరాకు పసరు, 5 వెలగపండ్ల రసము, 6 తమల పాకు తీగె.

రియాలు వేసి కాచిన కషాయము, 7 సిరకా, 8 సబ్బు నీళ్ళు (40 తు॥ యెత్తు సబ్బు 160 తు॥ యెత్తు నీళ్ళలో గలిపి 3-4 నిషముల కొకసారి 8-10 తులముల యెత్తు పుచ్చుకొన వలెను, 9 వెంటనే వాంతి

చేయించడము, 10. సున్నపు నీళ్లు (సున్నపుకుండలో పైన తేరిన నీళ్లు), 11 నేరేడుంత్తుల చూర్ణము 130 గోధుమగింజలయెత్తు యియ్యవలెను.

పాషాణ, ఁుశ్రమమైన ఔషధములు సేంంచిన కొన్ని తత్వముల వారికి దేహము ఉబ్బడము మొదలగు దుర్గుణములను బుట్టించును. దీనికి ంరుగుడు పనసచెక్క రసము లేక కషాయము, క్షయ దగ్గుల ంఁద పాషాణము లోపలికియ్యజనదు. పైనవేసిన పొక్కును. వ్రణములను తినివేయును.

అనగా పెద్దపుండు జేయును. దీనిని నూనెలో గలిపి పైనపూసిన గడ్డలు, వ్రణములు హరించును. పక్వమైన వానిపైన వేసిన వానిని పగుల జేయును. పాషాణము వట్టిదే లోపలికిచ్చు మోతాదు గోధుమగింజ యెత్తులో 60వ భాగము యెత్తు మొదలుకొని 12వ భాగము యెత్తు వరకు.

భస్మ, సింధూర, కట్ల మోతాదులు, అం చేయబడు ంధములు, వాని సత్తువలు ంని ననుసరించి ఆవగింజంత మొదలు రెండు వడ్లగింజల యెత్తువరకు యుండును.

పిండికుండచెట్టు:- Tranquibar Justica. దీనిని అరవములో తనశుమురంగె, పూనక పూండు అనిన్ని అందురు. దీని సమూలరసము చలవ జేయును; ంరేచనకారి. దీనిని బిడ్డల స్ఫోటకమున కిచ్చిన మేలు జేయును;

మోతాదు పూటకు అరతులమెత్తు మొదలు తులమువరకు. దీని యాకు నూరి కట్టిన గాయములు, కవుకు దెబ్బలు నయమగును. సమూల రసము రొమ్మునొప్పిని, ప్రక్కనొప్పిని, (పార్శ్యపు) నొప్పిని బోగొట్టును. మోతాదు 2 తులములయెత్తు .

పిండికొండ చెట్టు:- Lycopodium Imbricatum, Selaginella Imbricata. సం. పాషాణభేది, శిలాగర్భజ, అశ్మరిఘ్న. హిం. హాత్తాజోరి. పాతర్ చూచి. దీనిని కొండ పిండి చెట్టని, తెలక పిండి చెట్టని యందురు. చేదు, వగరుగ నుండును. దీని సమూలరసము లేక కషాయము మేహశాంతి, పైత్యము జేయును; మూత్రమును గాంంచును.

మూత్రబద్ధమును ంప్పును; ఉబ్బు, శూల, శుక్రదోషము, హృద్రోగము, కడుపులో బల్ల, గుల్మము, మూలవ్యాధి, మూత్రకృఛ్రము, మూత్రాశ్మరి, వ్రణములు, అతిమూత్రము, మూత్రనాళము పుండగుట, శగరోగము ంనిని హరించును; ంని పేళ్ల రసమునందు యవ క్షారము గలిపి యిచ్చిన శీఘ్రముగ మూత్రమును జారీచేయును.

పొత్తికడుపును శుభ్రపరచును. రసము యొక్క మోతాదు పూటకు 2-3 తులములు, కషాయపు మోతాదు పూటకు 2 మొదలు 5 తులములయెత్తు వరకు.

పిండివంటలు సామాన్యగుణము:- Cakes or puddings generally. పిండివంట గురుత్వముగ నుండును, అగ్నిమాంద్యము జేయును; నీళ్ళతో వండినం నీరసము దెచ్చును. నేతితో జేసినం పైత్యమును బోగొట్టును;

ంర్యవృద్ధి జేయును. నూనెలో వండినం పైత్యము, శ్లేష్మము జేయును; వాతమును గొట్టును. నిప్పుల ంఁద కాల్చినం తేలికనిచ్చును, కుమ్ములో నుంచినం దేహపుష్టి నిచ్చును. యవలు, గోధుమలు, పెసలు ంనిచేత చేసిన భక్ష్యములు తేలికగ నుండును; తక్కినవానితో చేసినం ధాతుపుష్టి చేయును;

గురుత్వముగ నుండును; శ్లేష్మమును బుట్టించును. పిండివంటలకు ఁరుగుళ్ళు 1 వేడినీళ్ళు, 2 ఉప్పు వేసిన కలి, 3 నెయ్యి, 4 పులిమజ్జిగ, 5 నారింజ పండు రసము, 6 ఁరియాల కషాయము.

పిక్క చెట్టు:- **Trigonella Corniculata.** సం. స్పృక్కా, ప్రిక్కా, వధూ హిం. లంకాయికా, పూరి. దీని వేరు రసము లేక చూర్ణము స్వాదుగ నుండును; చలవ, ఁర్యవృద్ధి జేయును;

కుష్టులను, త్రిదోషములను గ్రహించును; ఆరోగ్యమునిచ్చును. రసపు మోతాదు పూటకు 2-3 తులములయెత్తు. చూర్ణపు మోతాదు పూటకు 1 అణా మొదలు 2 అణాల యెత్తువరకు.

పిగిలిపిట్ట మాంసము :- **Bulbul- flesh of.** చమురు గలిగి రుచిగ నుండును; బలమునిచ్చును; వాతమును హరించును.

పిచ్చికుసుమ చెట్టు:- బలురక్కసి చెట్టు చూడుడు.

పిచ్చుక మాంసము :- ఊరపిచ్చుక మాంసము చూడుడు. పిట్ట వాసినఁద వండినది:- **Flour boiled in steam.** బలము జేయును; వాతము నణచును; రుచిగ నుండును; శ్లేష్మము, పైత్యము, గురుత్వము జేయును. దీనికి ఁరుగుళ్ళు పిండివంటలు చూడుడు.

పిన్నదూలగొండి చెట్టు:- చిన్నదూలగొండి చూడుడు.

పిన్న నేరేడు :- **A species of Myrtus Cyminum.** దీని చెక్క రసము లేక కషాయము వగరుగ నుండును; మలబద్ధము జేయును. కఫపిత్తములు, వ్రణము, రక్త దోషము ఁనిని హరించును. రసపు మోతాదు 2-3 తులములయెత్తు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు వరకు.

పిన్నపాపర:- **Citrullus Colocynthis, smaller variety.** సం. ఇంద్ర. క్షుద్ర ఇంద్రవారుణి, హిం. చోటాయింద్రాయన్. దీనినే పామరబుడుమ యందురు. దీని సమూల రసము, కషాయము, వేరురసము, కాయలు లేక వేరు చూర్ణము చేదుగ, కారముగ నుండును;

ఁరేచనము జేయును; క్రిఁు, జ్వరమును హరించును; పొత్తికడుపు, బిడ్డల కడుపులో నుండు మైలను వెడలించి శుభ్రపరచును. శ్వాస, కాస, వాతము, గుల్మము, కుష్టు, వ్రణము, ఉదరము, శూల, బల్లలు, పాండురోగము, ఆమశూల ఁనిని జయించును;

కాక జేయును; అగ్నిదీప్తి నిచ్చును. రసపు మోతాదు 1-2 తులముల యెత్తు. కషాయపు మోతాదు 2-3 తులముల యెత్తు. చూర్ణపు మోతాదు 1 మొదలు 2 అణాల యెత్తు వరకు.

పిన్నపాల చెట్టు:- **Asclepias Rosea. Oxystelma Esculentum.** సం. దుగ్ధికా, క్షీరాఁ. హిం. ధూధీయా, ధూద్ధి. దీనిని చిరుపాల చెట్టనియు, కాంచనక్షీరి యనియు నందురు. దీని వేరు లేక ఆకురసము, చెక్క చూర్ణము చేదుగ నుండును.

పైత్యము, క్రిమి, విషము, దురదలు, కుష్టు, వాతరోగము, కఫము, హృద్రోగము వీనిని బోగొట్టును. గర్భమును నిలుపును; శుక్రమును వృద్ధి బొందించును. రసపు మోతాదు 2-3 తులముల యెత్తు. వేరు చూర్ణపు మోతాదు 1 అణా మొదలు 2 అణాల యెత్తువరకు.

పిన్నమావేరు:- పెద్దమావేరు చూడుడు.

పిన్నసదాప:- Peucedanum Graveleno, P. Sowa, Eng. Dill seed plant. సం. శతపుష్పీ, మిశ్రేయా, హిం. సోయా, దీని విత్తులు కారముగ, తియ్యగ, సువాసనగ నుండును; వీని చూర్ణము, రసము లేక కషాయము అగ్నిదీప్తినిచ్చును;

పొట్టకు, హృదయమునకు మేలు జేయును; కాక, మలబద్ధము, వీర్యపుష్టి చేయును. వీని తేలిక కషాయము స్త్రీలు ప్రసవమయిన వెంటనే యిచ్చిన ప్రసవాయాసముతీరి సౌఖ్యముగ నుండును. దీని యాకుల రసము వాతమును, శ్లేష్మమును హరించును. వీనిని ఆముదమున వెచ్చజేసి గడ్డలకు కట్టిన త్వరగ చీముపట్టి పగులును. దీని చూర్ణము బిడ్డల అజీర్ణము, కడుపునొప్పి వీనిని నివారించును;

ఎక్కిళ్ళు వాంతిని కట్టును. వీని కాయలు దగ్గును, వాతమును హరించును. కషాయపు మోతాదు 2 మొదలు 4 తులములయెత్తు వరకు. రసము యొక్క మోతాదు 1 మొదలు 2 తులముల యెత్తు వరకు. చూర్ణపు మోతాదు 1 అణా మొదలు 2 అణాల యెత్తువరకు.

పిప్పలకట్టె:- A medicinal drug largely cultivated in agency tracts.దీని రసము గాని, కషాయము గాని ప్రసవ స్త్రీల మైలరక్తమును వెడలించును. వాతము, సూతికా వాతమును హరించును. దీని చూర్ణము బాలింతలకు కాయములో వేసి వాడుదురు.

పిప్పలి మూలము:- Piper Officinarum. Eng. Piper root, Root of long pepper plant.సం. పిప్పలి మూల, సర్వగ్రంధి, కోలమూల, హిం. పీప్లామూల్ దీనిని మోడియని యందురు. కారముగ నుండును. పైత్యము, కాక జేయును.

అగ్నిదీప్తినిచ్చును. శ్లేష్మము, క్రిమిరోగము, ప్లీహా వాత గ్రంధులు, సర్వవాతములు, శ్లేష్మవాత జ్వరములు, కాస, శ్వాస, గుల్మము, హృద్రోగము, పాండువు, ఉబ్బు, అగ్ని మాంద్యము, ఎక్కిళ్ళు, శూల వీనిని హరించును. గర్భాశయముపైన బాగుగ పనిచేయును. బాలింతల దుష్టరక్తమును వెడలించును.

దీని చూర్ణము పీల్చుట చేత శిరస్సున పుట్టిన రోగములు మానును. దీని కషాయము పుక్కిళించుట చేతగాని దీని పొడితో పండ్లు తోముట వల్లగాని పండ్ల జలుబు చిగుళ్ళ వాపులు, జలుబు హరించును. పొట్టలోని వాతమును వెడలించును. శరీరతత్వమును మంచికి మార్చును. విరేచనకారి, గొంతుక బొంగురు బారడమును హరించును.

గాయపుసంధి (Tetanus), పక్షవాతము, రుద్రవాతము, ఆమవాతము (Rheumatism) నడుము నొప్పి, గుండెలను తట్టిన శ్లేష్మము వీనిని హరించును. కాకతత్వము గలవారికి జబ్బుచేయును. దీనికిని పిప్పళ్ళగుణము గలిగియుండును గాని కొంచెము తక్కువ పనిజేయును. దీని మోతాదు పిప్పళ్ళ వలెనే వాడతగియుండును.

పిప్పళ్ళ ద్రావకము:- Tincture of long pepper. పైత్యము జేయును, ◌రేచనము గా◌ంచును. ఆకలి బుట్టించును. మూత్రకృఛ్రమును, వాతమును, శ్లేష్మమును హరించును. జఠరాగ్నిని వృద్ధి బొందించును.

పిప్పళ్ళు:- Piper Longum-Eng. Long pepper. సం. పిప్పలీ, కణ, మాగధీ, హిం. పీపల్, పీప్ల చమురు గలిగి, కారముగ నుండును. పైత్యము, కాక జేయును. జఠరదీప్తి, ◌ర్యపుష్టి, బలము ◌నినిచ్చును. శ్లేష్మము, వాతము, జ్వరము, సర్ప◌షము, దగ్గు, ఒగర్పు, ఎక్కిళ్ళు, క్షయ, ◌శూచి రోగము ◌నిని బోనణచును, ఆమవాతము (Rheumatism), పక్షవాతము.

గాయపుజన్ని, రుద్రవాతము, సూతికవాతము ◌నిని హరించును. గర్భాశయము (Uterus) పైన పనిచేయును. ప్రసవ స్త్రీల దుష్టరక్తమును వెడలించును. గర్భిణిస్త్రీల కిచ్చిన గర్భస్రావము గలిగించును.

దీనికి ◌రుగుడు శొంఠి చూర్ణము గలిపిన పాచినీళ్ళు, మోతాదు పూటకు 1 అణా మొదలు 2 అణాల యెత్తువరకు. ◌ని కషాయము దగ్గును, రొమ్మున తట్టి యుండెడు శ్లేష్మములు హరించును. పిప్పళ్ళను కొద్దిగ వెచ్చజేసిన శుద్ధియగును. మోతాదు 2-3 తులములయెత్తు .

పిరంగి చెక్క :- Smilax China-Eng. China root. సం. చీనీ, అమృతోపహిత, హిం. చోప్‌చీనీ. ఇదియొక చెట్టుదుంప. ఇది రక్తమును శుభ్రపరచును. చర్మరోగములు, సర్వకుష్టులను, సర్వ పైత్యములను, క్రి◌ురోగములను, సర్వ దోషములను, పురాణ సుఖవ్యాధులను, సవాయి రోగములను, మేహవాతమును హరించును.

సర్వాంగములకు వేడిజేయును. దేహపుష్టి, ◌ర్యపుష్టి జేయును. చెమట బుట్టించును. ఓడవాండ్రకు వచ్చెడు (Scurvy)అను రోగమును నివారణ జేయును. ఇంగిలీకము, రసము ◌ని దోషములను పోగొట్టును గాని ఇది కొన్నితత్వముల వారికి జబ్బు చేయును. యౌవనములో నున్న వారును, కాక తత్వము గలవారును దీనిని పుచ్చుకొన కూడదు.

మరియు దీనిని సే◌ంచు కాలములో అపథ్యము చేసిన యెడల చాల జబ్బు చేయును. మరణమును కూడ గలిగించును. దీనిని సే◌ంచవలసి వచ్చిన యెడల దేహమును చులకన పరచవలెను. 7 దినములు ప్రయాణము చేసి మరీ సే◌ంచవలెను. 20 దినములుగాని 40 దినములు గాని దీనిని సే◌ంచవలెను.

దీని కషాయముతో దీని చూర్ణమును పుచ్చుకొనిన త్వరితముగ పనిజేయును. చూర్ణపు మోతాదు పూటకు 1 మొదలు 2 డ్రాముల చొప్పున, దీని కషాయపు మోతాదు 3 మొదలు 6 తులములయెత్తు చొప్పున, దినమునకు రెండు పూటల నియ్యనగును.

దీని చూర్ణము, కషాయము పుచ్చు కొనడముకంటె దీనితో సమభాగము పాల సుగంధియు. మరికొన్ని వస్తువులను గలిపి చేసెడు ఫిరంగాది లేహ్యము సే◌ంచిన యనుకూలముగను, నిర్బాధకముగ నుండును.

పిరంగి సాంబ్రాణి:- Boswellia Glabra, B. Thurifera, Eng. Indian Oilbanam or Frankincense. సం. కొంకనధూపం, సాలాక్షి, కుందురు, హిం. ఇది అందుగ చెట్టు జిగురు. ధూప ద్రవ్యము. దీనిని కుందురుష్కమని యందురు.

సువాసనగ, చేదుగ, కారముగ, జిగటగ నుండును. త్రిదోషములు, కుష్ఠు, వ్రణములు, చర్మవ్యాధులు, గాయములు, సర్వ జ్వరములు ీనిని హరించును. గుండెలలోని వ్యాధులను పోగొట్టును. పైత్య ప్రకోపమును, రక్త పైత్యము నణచును. ిరేచనములను, గ్రహణిని, రక్త గ్రహణిని కట్టును. ప్రదరము, ఉన్మాదము, తాపము నణచును.

హృదయమునకు బలిిచ్చును. ీర్యవృద్ధి, బలము జేయును. దీనిని నేతితో గాని సుగంధి కషాయముతో గాని, వేప చెక్క రసముతో గాని యిచ్చిన కుష్ఠురోగమును శాంతిపరచును.

సెగరోగము నివృత్తించును. మోతాదు 2 మొదలు 6 గురిగింజల యెత్తువరకు. దీనిని నీళ్ళలో వేసి కాచి వడపోసిన శుద్ధియగును. దీనిని తరుచు పలాస్త్రిలలో వేయుదురు.

పిల్లిచర్మము, వెంట్రుకలు:- **Skin & hair of cat.** ీని ధూపము గ్రహబాధలను శాంతింప జేయును, జ్వరదోషము, కుష్ఠు, దురద, దద్దుర్లు ీనిని హరించును.

పిల్లిపీచర:- పెద్దపిల్లి పీచర చూడుడు.

పిల్లి పెసరకట్టు :-**Phaseolus Trilobus-boilings of pulse,** పైత్యరోగము, మూత్రకృఛ్రము, తపజ్వరము, రక్త పైత్యము, తలత్రిప్పు ీనిని బోగొట్టును. ీర్యపుష్టిని, దేహపుష్టిని యిచ్చును.

పిల్లి పెసలు :- **Phaseolus Trilobus,** సం. ముద్గపర్ణి, కాకిముద్గ హిం. ముగవన్. ీనినే కారుపెసలని అందురు. ీని పప్పు చలవ జేయును, పైత్యరోగులకు మంచిది. తేలికగ జీర్ణమగును. పైత్య, మేహజ్వరములకు ననుకూలించును.

పిల్లి మాంసము :- **Flesh of a cat.** ిషమును, క్రిిని, గుదరోగమును నివారణ జేయును.

పిస్తాపప్పు:- **Pistacia Vera Eng Distachid nut.**సం. నికోచక, ముకూలక, హిం. పిస్తా. దీని పప్పు తియ్యగ కమ్మగ నుండును. పొట్టకు ముంతగుండెకు బలమును, దేహపుష్టిని, శుక్లవృద్ధి, ీర్యవృద్ధి యిచ్చును. శీతలము వలన పుట్టిన ికారము నణచును;

పైత్యము జేయును, ఆలస్యముగ జీర్ణమగును; దీనికి ిరుగుళ్ళు 1 పులుసు పదార్థము, 2 దానిమ్మకాయ, పండు. దీని గుణములను బాదముపప్పు గుణములతో సమానముగా నుండును.

పీతచందనము:- మంచిగంధం చూడుడు.

ఎతలు:- **Crabs flesh of.** చెరువులయందును, వరిమళ్ళ యందును నుండు పీతల మాంసము రుచిగా నుండును. తృప్తినిచ్చును. ిక్కిలి ీర్యపుష్టి, బలము జేయును. గురుత్వముగ నుండును; కాక జేయును;

వాతమును జయించును; నడుము నొప్పులను బోగొట్టును; ఈ పీతల రంధ్రములలోని నీళ్ళు సన్నిపాతము మొదలగు త్రిదోషయుక్తమగు యెక్కిళ్ళను కట్టును.

పీతలు (సముద్రపు): -- sea crabs flesh of. ీని మాంసము చమురు గలిగి రుచిగా నుండును. వాతమును హరించును; ీర్యపుష్టి, స్తంభన గలుగ జేయును; మలమూత్ర ిసర్జన గాంచును; బుద్ధికి, జఠరాగ్నికి బలము నిచ్చును; కార్శ్య రోగమును, ఉబ్బును పోగొట్టును. ీని కండ్లలోని రాయి ిషమును పీల్చును.

పుగాకు:- Nicotiana Tabacum-Eng. Tobacco. సం. క్షారపత్రి, ధూమ్రపర్ణి, హిం. తమాఖ్, చేదుగ, వెగటుగ, కారముగ నుండును; ితముగ దీనిపొగ బుచ్చుకొనుటవలన వాతమును, శ్లేష్మమును హరించును. ిరేచనము జేయును;

ఉబ్బసపు దగ్గును, ఎగుపులు గల దగ్గు (Spasmodic cough)ను, నరముల ికలతను (Nervous irritability), జలుబును హరించును; మత్తును, వుత్సాహమును గలుగ జేయును; దేహతత్వమును సౌమ్యపరచును.

పీనస స్వరదోషము, నోటి దుర్గంధము, పాండువు, రక్తక్షీణత, పొత్తి కడుపున బుట్టెడు రోగము, ముఖ రోగము, కొన్ని జాతుల అగ్నిమాంద్యము, సోమరితనము, బుద్ధిప్రయాస దేహప్రయాస వలన గలిగిన బడలిక ీనిని బోగొట్టును. చుట్టపీకలు తెచ్చి కొబ్బరి నూనెలోవేసి పలాస్త్రీ పదునుగ కాటుకవలె నూరి మానని పుండ్లకు వేసిన మానును.

పుగాకువేసి పిసికి తీసి వడియ కట్టిన నీరు కండ్లలో పోసిన కండ్లవెంట నీరు కారడము, చీమువలె కారడము కట్టును. కండ్లకలకలు, పువ్వులు, బాలపాపచిన్నెలు నిమ్మళించును. చెంలో పోసిన చీము కారడము కట్టును. పుగాకును కొబ్బరినూనెలో వేసి పిసికి వడియకట్టి ఆ చమురు తలకు పూయుట వలన వెంట్రుకలు రాలిపోవడము చుండ్రు మొదలగు దోషములు నివృత్తించును.

పుగాకు, గచ్చపలుకులు కలిపి నీళ్ళతో నూరి అండమునకు పట్టించిన వరిబీర్జపుభాద, వాపు నిమ్మళించును. పుగాకు కాడల క్షారము , పిప్పలి చూర్ణసమ భాగముగ కలిపి, నిమ్మపండ్లరసముతో నిచ్చిన శూలలు హరించును. మూత్రము గాంచును. ఘాటుగల పుగాకును చిన్నచిన్న ముక్కలు 2 తులములు.

నువ్వుల నూనె 4 తులములు ఒక మూతి వెడల్పు సీసాలో గట్టి కారుకుతో మూతవేసి 2 మాసములు వుంచి, తీసి చేతిలో మరియొక గాజుపాత్రలో వేసి పిసికి వడియ కట్టి మరియొక సీసాలో కార్కు వేసి యుంచినది 20 మొదలు 40 చుక్కల వరకు. పాము కరిచిన వారికిచ్చిన తక్షణము వమనమై ిషము దిగును. ిరేచనమగును.

ఈ తైలమును తేలు, జెర్రి కుట్టినచోట మర్దన చేసిన బాధ నయమగును. దీని తేలిక కషాయమనగా ముప్పావు శేరు వేడినీళ్ళలో 3 తులముల యెత్తు పుగాకువేసి చేసినది లోపలికిచ్చిన ఉదరరోగము, ఉబ్బురోగము (Dropsy), మూత్రబద్ధము ీనిని పోగొట్టును.

మోతాదు పూటకు 60 మొదలు 90 చుక్కల చొప్పున పెద్దవాండ్రకు దినమునకు రెండుపూటల నియ్యనగును. పుగాకు గుదస్థానమందు కట్టిన మలబద్ధము నివృత్తించునుగాని కొందరికి వమనములగును.

దీని పొగ దేహమునకు పట్టించిన సవాయి పొక్కులు, రసదోషమును, వాతమును హరించును. దీని పొగ ◌షవాయువును ◌రుచును. ఈ పొగను గుదస్థానమునకు పట్టించిన నివారించును.

పుగాకును మెత్తగ నూరి కట్టిన లేక మెత్తచేసి కట్టినను మురికి వ్రణములు, చీము పట్టియున్న వ్రణములు మానును. పుగాకు, పచ్చిశీతఫలపాకు, హారతి కర్పూరము మెత్తగ నూరి కట్టిన పురుగులు పట్టిన వ్రణములలోని పురుగులు చచ్చి వ్రణములు మానును.

దీని చూర్ణము (ముక్కుపొడుము) పీల్చుటవలన నిద్రమాంద్యమును పోగొట్టును. బుద్ధికి చురుకుదనమును బుట్టించును. తుమ్ములను గలిగించును. దృష్టిబలమును, ఘ్రాణేంద్రియ బలమును తగ్గించును. ఎండలో నడచుచు పొడుము పీల్చిన తలనొప్పి, ◌కాసము బుట్టించును.

హుక్కాపొగ పుచ్చుకొనిన వెనుక దాని బుడ్డిలోని నీళ్ళతో గడిగిన కుళ్ళు వ్రణములు, పురుగులు పట్టిన వ్రణములు నయమగును. హుక్కా పొగ గొట్టము లేక కాడలో చేరియుండెడి నల్లని తైలమును పట్టించిన చీముపట్టిన వ్రణములు మానును. ఆ తైలమును కండ్లలో పెట్టిన కండ్లవెంట చీమువలెకారు రోగము, రేజీకటి మానును.

హుక్కా పొగ అనగా పుగాకును శుభ్రపరచి, కొన్ని సుగంధ ద్రవ్యములు చేర్చి తయారుచేసినది కాల్చి, పొగ పీల్చిన, చుట్టలు కాల్చుటకంటె సుగుణములు కలిగి యుండును. కఫవాతముల హరించును. పుగాకునూరి వెన్నుపూసకు పట్టీ (Poultice)వేసికట్టిన గాయపు సంధిరోగము (Tetanus)మానును.

వేడిగానుండి పుగాకు యొక్క గాఢ కషాయముతో వత్తడము (Formentation) ఇచ్చిన మాంసపు కండల బిగింపు, బిరుసుదనము (Muscular tension) మానును. గాయపుసంధి (Tetanus)లోని ఈడ్పులను (Spasms)కట్టును. అండత్రయముల నొప్పి నివారించును.

పుగాకును నూరిపట్టించిన వాతపు నొప్పులు, చర్మరోగములు మానును. పుగాకు తడిపి వేసిన లేక అంటించిన మొలగజ్జి మానును. పుగాకు కాడను నున్నగగీసి ఆముదములో ముంచి బిడ్డల ఆసనములో నెక్కించిన మలబద్ధము హరించును. ◌రేచనము జేయును గాని కొందరికి ◌కారపెట్టును.

ఎండుపుగాకు తడిపి మెత్తగ జేసి కట్టిన క్రొత్తగ లేచిన బృహత్తుయొక్క వాపు, నొప్పి నిమ్మళించును గాని కొందరికి వాంతి. ◌కారము పుట్టును. గడ్డలపైనవేసి కట్టిన వానిని హరించును. పగులజేయును.

నొప్పి తీయును. మాన్పును. పచ్చిపుగాకు కట్టినను పైన జెప్పిన పనులు జేయును. పుప్పిపంటిపైన బెట్టిన నొప్పిని హరించును. పుండై రసికారు వృషణములకు పుగాకు కట్టిన నయమగును.

పుగాకు నూరినదిగాని, హుక్కాబుడ్డిలో అడుగునచేరు మడ్డిగాని, పుగాకు పిసికిన నీళ్ళుగాని వేసిన గొంతుకలో లేక ముక్కులో లేక దేహమందెక్కడనైన పట్టియుండు జలగలు ఊడిపడును.

పుగాకు లేక కాడలు కాల్చిన బూడిద నూనెలో గలిపి పూసిన చిడుము, చర్మరోగములు మానును. ఎండుయాకుల చూర్ణములో నిమ్మపండ్లరసము గలిపి పట్టువేసిన ప్లీహరోగము (Enlargement of spleen) బాగగును.

పుగాకు పొగ అంతముగ బుచ్చుకొనినను, పుగాకు అంతముగ నములుట (నోటిలో నుంచుకొనుట) వలనను గుండెలలో వేడి పట్టును. రొమ్మునార్చును. మెదడునార్చును. గుండెదడను, గుండెనొప్పిని, తలనొప్పిని బుట్టించును. ఆకలిని,

జీర్ణశక్తిని తగ్గించును. నరములకు, మాంసపు కండలకు బలహీనమును బుట్టించును, పక్షవాతమును గలిగించును. దృష్టిని, కార్జము యొక్క పనిని జెరుచును. పుగాకు తినిన వమనమును, రేచనమును చేయును. అధికముగ తినిన మత్తెక్కించును, చంపును. దీనికి విరుగుళ్ళు 1 పాలు, 2 నెయ్యి, 3 కొబ్బరి కాయ నీళ్ళు.

పుచ్చకాయ (కూరపుచ్చకాయ):-A sort of cucumber. ఇవి దోసకాయలవలె చిన్నవిగను కోలగను ఉండును. దీని కూర రుచిగ నుండును. వాతము జేయును. మూర్ఛను, పైత్యమును అణచును.

నేత్రరోగులకు, మూలశంక రోగులకు మేలుజేయును. శుక్రమునకు హానిచేయును. కఫమును వృద్ధిజేయును. చలవ అగ్నిమాంద్యము జేయును. దీనికి విరుగుళ్ళు 1 తేనె, 2 కాకవస్తువులు.

పుచ్చపండు:- తరుబూజాపండు చూడుడు.

పుట్టకొక్కుల సామాన్యగుణము:- Mushrooms-curry of generally.ఇది తెలుపు, పసుపు, ఎరుపు, జాతులు గలవు. ఇందులో తెలుపు, పసుపుజాతులు మంచివి. ఎరుపు, నలుపుజాతులు దోషయుక్తమైనవి. రుచిగ నుండును. బలము జేయును. దేహపుష్టిని. కాంతిని యిచ్చును.

పైత్యము నణచును. వాతము, శ్లేష్మము మలమూత్ర బద్ధము. మేధోరోగము, మేహము, వాతరక్తము వీనిని గలుగజేయును. అగ్నిమాంద్యము జేయును వీనికి విరుగుళ్ళు 1 ఆవాలు, 2 జీర్ణకరౌషధములు. ఎఱ్ఱపుట్టకొక్కు, తెల్లపుట్టకొక్కు, నల్లపుట్టకొక్కు చూడుడు.

పుట్టతేనె:- Honey in an ant hill. తేనె చూడుడు.

పుత్రజీవి చెట్టు:- Putrajiva Roxburghii, Nageia Putranjiva. సం. పుత్రజీవ, గర్భకర, హిం. జియాపోతా, పుతజియా. దీని వేరు చెక్క లేక విత్తుల రసము లేక కషాయము త్రిదోషములను శమింప జేయును. తాపము, దప్పి, మూలవ్యాధి వీనిని బోగొట్టును. శుక్రవృద్ధి జేయును. గర్భధారణ కలుగ జేయును. మలబద్ధము జేయును. మూత్రము గారించును.

పుదీనా:- Mentha Sativa & Mentha Arvensis. Eng. The Marsh mint. సం. పూతనీ, పుదీనా, వ్యంజన, హిం. బం. త. పొదీనా. కొద్ది తీపిగలది. దీనియాకు కాడలు వేడిజేసి ఆర్చును. దీని సమూల కషాయము లేక చూర్ణము, అన్నమును జీర్ణము జేయును; కఫదోషమును, వాతదోషమును హరించును; పొట్టకు బలము జేయును; అగ్నిమాంద్యము (Dyspepsia)ను, వాంతిని కట్టును.

పొట్టలోని వాతమును వెడలించును; అపస్మారమును (Hysteria), తెరతెరలుగా వచ్చు కడుపు నొప్పి(Spasmodic colic), పాండు రోగమును పోగొట్టును; ాకారము నణచును; రుచి బుట్టించును. ఈడ్పులను (Spasms)కట్టును; ఆప్యాయత నిచ్చును; బడలిక తీర్చును. దీపనకారి;

జీర్ణకారి; ిరేచనము జేయును, మూత్రము గాంచును; దేహమును, సౌమ్యస్థితిని, శుభ్రముగను ఉంచును; గుండెలను శుభ్రపరచును; అతిత్రేనుపులను కట్టును; కోరగల జంతువుల ిషమును హరించును; ఋతురక్తమును జారీచేయును. పచ్చియాకును వాసన జూచుటవలన తలలో నుండు జబ్బును.

ముఖము తిరగడము (Fainting)ను పోగొట్టును. పాలలో వేసిన వానిని త్వరగ ిరిగిపోనియ్యదు. నల్లాిరియములతో బుచ్చుకొనిన అజీర్ణము పోగొట్టును చలి తేలిక కషాయము (cold in fusion), బిడ్డల పొట్టలోని వాతమును హరించును; ాక్కిలి తినిన ప్రేగులకు నష్టము జేయును.

దీనికి ిరుగుళ్ళు 1 తవాక్షీర, 2 బాదాం జిగురు. కషాయపు మోతాదు 3-4 తులములయెత్తు. తేలిక కషాయపు మోతాదు 5-6 తులములయెత్తు. చూర్ణపు మోతాదు 1 మొదలు 4 చిన్నముల యెత్తు వరకు. దీని ఆకును చింతపండువేసి కొద్దిగ జీలకర్ర వగైరాలను చేర్చి పొగిచి నూరి చేసిన పచ్చడి ాక్కిలి రుచిగను, ఆరోగ్యముగ నుండును.

రుచి బుట్టించును. ాకారమును పోగొట్టును. దీని సమూలము నుండి పూదీనా పువ్వు తీయుదురు. తైలమున్నూ తీయుదురు. పై గుణములు ీనికిని కలిగియుండును. పువ్వు మోతాదు 1-2 గింజలయెత్తు. తైలపు మోతాదు 2-3 చుక్కలు.

పునుగు:- Viverra Zibetha. Eng.Civet produced by the civet cat. సం.

గంధమార్జారీ, గంధచేలికా. ఇది పునుగుపిల్లి మదము; సుగంధముగ నుండును; దీనిని చందనము మొదలగు సుగంధ ద్రవ్యములతో చేర్చి స్నానానంతరమున శరీరమునకు పూసుకొను చుండిన సువాసనగా, మనోహరముగా నుండును;

మదన ాకారమును బుట్టించును. రక్త పైత్యము, వాతరోగము, కఫము, కుష్టు, పొక్కులు, దురద, చర్మరోగములను, క్రిిరోగము, ిషము, వ్రణములు ీనిని హరించును. కాంతి నిచ్చును. దేహదుర్గంధమును పోగొట్టును.

దీనిని గోరోజనము, గుగ్గిలము, తేనెగలిపి లోపలికి పుచ్చుకొనిన వాతము, యీడ్పువాతమును శింప జేయును. వుత్సాహమును, కామోద్రేకమును కలగ జేయును. మోతాదు అనగా వుపయోగించు ిధము, పునుగు 1 అ॥ యెత్తు, గోరోజనము, 2 అ॥ యెత్తు గుగ్గిలము 4అ॥ యెత్తు ఈ మూడును కలిపిన చూర్ణము 1/2 అణాయెత్తు మొదలు 1 అణాయెత్తు వరకు తేనెతో పుచ్చుకొనవలెను.

పురుగుడు చెట్టు:- తెల్లపురుగుడు, నల్లపురుగుడు చూడుడు.

పులగము:- Rice boiledwith green gram Dhall.అనగా బియ్యముతో కొద్దిగ

పెసరపప్పు, ఉప్పు చేర్చి వండిన అత్తెసరన్నము రుచిగ నుండును. కాక జేయును. వాతమును, చలవ నణచును. దేహపుష్టి, బలము జేయును.

గురుత్వముగ నుండును. కాక పైత్యశరీరులకు, అజీర్ణము, గ్రహణి గలవారికి జబ్బుజేయును. దీనికి ౦రుగుళ్లు సైంధవలవణము మరియు అన్నము చూడుడు.

పులస చేప :- A kind of sea fish.తెల్లగ నుండును. ౦క్కిలి చమురుగలిగి రుచిగ, గురుత్వముగ నుండును. కాక జేయును. పైత్యవాతరోగులకును, రసము దినినవారికిని, సుఖరోగులకును ౦క్కిలి జబ్బుజేయును, అపథ్యమైనది. దీనికి ౦రుగుళ్లు చేపలు చూడుడు.

పులిగడుగు: -లక్ష్మీచారు చూడుడు.

పులిచర్మము:- Skin of a tiger.సన్యాసుల శయనాసనములకు అనుకూలముగా నుండును. గ్రహదోషములను బోగొట్టును. ఆయుర్వృద్ధి నిచ్చును. దేహమును వృద్ధిబొందించును. నిరోగమైనది.

పులిచంచలి:- Oxalis Corniculata, Eng, The Indian Sorrel. సం. ఆమ్లలోనికా, చాంగేరీ, హిం. అమ్రుల్ శాక్. దీనిని పులిచింత యనియు నందురు. దీని యాకు పుల్లగ, పలచగ, చిన్నదిగ, రుచిగ నుండును.

దీని సమూలరసము లేక చూర్ణము లేక కషాయము జఠరదీప్తి నిచ్చును. వాతరక్తము నణచును. వాతమును, అగ్నిమాంద్యము (Dyspepsia)ను, నీరసమును, గుల్మమును, మూలవ్యాధిని శ౦౦ంప జేయును. మూత్రమును జారీ చేయును. ౦ర్యమునకు వేడి పుట్టించును. దేహపుకాకను వృద్ధి జేయును.

లఘుత్వమునిచ్చును. గర్భములోనుండు రోగములను, చర్మరోగములను, గ్రహణి, సంగ్రహణి రోగములను నిశ్శేషముగ బోనణచును. దీని ఆకును నీళ్ళుపోసిగాని, పొయ్యకగాని నూరి యెర్రబడి పుండుగా నుండు చోట కట్టిన చల్లబడి నొప్పి, మంట, పోటు నిమ్మళించును.

దీని యాకును వేడినీళ్ళతో నూరి రసము తీసి అందులో తెల్లనీరుల్లిపాయల రసము కలిపి తలకు పూసిన పైత్యపు తలనొప్పి మానును. దీని యాకులరసము పూసిన వులిపిరి కాయలు హరించును. ఆరసము కండ్లలో పిండిన కంటిపొరలు, దుర్మాంసములు హరించును.

దీని సమూలముతో చేసిన లేహ్యము బలము, మేహశాంతి, చలవ జేయును. దీని యాకుతో చేసిన పచ్చడి పుల్లగ రుచిగా నుండును. రుచి బుట్టించును. అగ్నిదీప్తినిచ్చును. రోగులకు ౦క్కిలి పథ్యమైనది. దీని యాకులను ఉప్పుతో నూరి కండ్లకు కట్టిన కండ్లమసక, పొరలు, దుర్మాంసము హరించును.

రసము యొక్క మోతాదు పూటకు 1-2 తులముల యెత్తు చొప్పున. చూర్ణపు మోతాదు పూటకు 1-2 అణాల యెత్తు చొప్పున, కషాయపు మోతాదు పూటకు 3 మొదలు 5 తులములయెత్తు చొప్పున, లేహ్యపు మోతాదు పూటకు 4 మొదలు 8 అణాల యెత్తు వరకు. దినమునకు రెండు పూటల నియ్యనగును.

పులి నెయ్యి :- Fat of Tiger. ఇది పెద్దపులియొక్క క్రొవ్వు. దీనిని వాత, మేహవాతములచే కాళ్ళుపడినవారికి ఆవునెయ్యిగాని, ఆముదము గాని ౦౦శ్రమము జేసి మర్దన చేసిన నరములకు సత్తువ జేసి, కాళ్ళువచ్చును.

పులి మాంసము :- **Flesh of Tiger.** ఉప్పగ నుండును. కాకను, కఫమును జేయును. బుద్ధిని హెచ్చించును. అనువుగ నుండును. వాతమును, పైత్యమును, మూలవ్యాధిని, ఉబ్బు, మలమూత్రబద్ధము, గ్రహణి ంనిని హరించును.

దీనిని ఆవాల నూనెలో వేసి వండి యా నూనె దేహమునకు పూసిన లేక మర్దన జేసిన రక్తమాంసక్షీణమైన దేహము తిరిగి రక్తమాంస పూరితమగును.

పులుగుడు చెట్టు:- తెల్ల పురుగుడు. నల్లపురుగుడు చూడుడు.

పులుపు గుణము:- **Acidity.** అనగా పుల్లగ నుండెడు వస్తువుల సామాన్యగుణము, రుచి బుట్టించును. జీర్ణము గాంచును. జఠరదీప్తి నిచ్చును. అంతముగ పులుసు బుచ్చుకొనిన కఫము, పాండువు, కార్శ్యరోగము, దగ్గు, వాతరోగము గలవారికి అపథ్యముగ నుండును.

పుల్లగోంగూర:- గోంగూర చూడుడు.

పుల్లదబ్బకాయ:- **Sour Orange.** చలవ జేయును; పైత్యమును హరించును ముంతగుండె (**Heart**)కు బలంచ్చును; ఆకలి బుట్టించును; ంకారము గొట్టును; ంరేచనము గట్టును; రొమ్ముకు, తల నరములకు జబ్బు చేయును. దీనికి ంరుగుడు గసగసాల పానకము.

దీనిని ముక్కలుక్రింద కోసి నిమ్మకాయ పచ్చడివలె బెట్టుదురు. పైత్యహరముగ నుండును. మేహ పైత్యరోగులకు పథ్యముగ నుండును. ఆకలి వృద్ధిపరచును. ఆరోగ్యంచ్చును.

పుల్లనిగంజి:- **Sour cunjee.** గురుత్వముగ, చిక్కగ నుండును; ఆప్యాయతను, దేహపుష్టిని యిచ్చును; దాహమును, తాపమును, శంంప జేయును; వాతమును హరించును; శ్లేష్మమును, పైత్యమును గలుగ జేయును.

పుల్లపాయలకూర:- యిది నీటి వారనులేచును, కొంచెము పుల్లగా నుండును. పాయిల, పెద్దపాయిల గుణములు గలిగియుండును.

పుల్లప్రబ్బలి:- ఆమ్లవేతనము చూడుడు.

పుల్లబచ్చలి:- **Country sorrel.**దీని రసము లేక కషాయము వేడి జేసి ఆర్చును; గుల్మము, హృద్రోగము, మూలవ్యాధి, క్షయ, మేహము, పైత్యము, రక్త పైత్యము, పైత్యభ్రమ, పాము, తేలు ంషములు, కడుపు బిగబట్టడము, కడుపులోమంట ంనిని పోగొట్టును; ఆకలి బుట్టించును; ంరేచనము జేయును;

మూత్రము గాంచును; బుద్ధికి బలంచ్చును; కడుపులోని చెడుకాకను తీసివేయును; పైత్య ంరేచనములను; రక్త గ్రహణిని కట్టును, దీని సమూల రసమును పుక్కిలించిన లేక దీని ఆకు నమలి యుంమ్మ వేసిన పండ్ల

నొప్పులు మానును. పండ్లు గట్టిపడును. ఆకునూరి కట్టిన గడ్డలు త్వరగా పక్వమై పగిలి మానును. పైన పూసిన గజ్జి మానును.

దీనిని మాంసములో వేసి వండిన అది త్వరగ జీర్ణమగును. కాక తత్వము గలవారికి ఒక్కిలి యనుకూలముగ నుండును; పుంసత్వమును తగ్గించును; శ్లేష్మవాతముల జేయును.

దీనికి విరుగుళ్ళు 1 లవంగాలు, 2 కొబ్బరి, 3 ఆవాలు, 4 బెల్లపు పానకము. రసపు మోతాదు పూటకు 4-5 తులముల యెత్తు. కషాయపు మోతాదు 3 మొదలు 5 తులములయెత్తు వరకు. దీని కూరకు పైగుణములుండును.

పుల్ల రేగు పండు :- A sort of berries. ఈ చెట్లు అడవులలో లేచును. దీనిని కొన్ని ప్రాంతములందు నల్ల రేగు చెట్టని యందురు. పులుపు, తీపి రుచులు గలిగి యుండును. రుచిబుట్టించును.

కాక జేయును. వాతమునణచును. మలబద్ధము, శీత పైత్యము జేయును. జ్వరము దెచ్చును. దీనికి విరుగుడు నువ్వుల చెట్టు కాల్చిన క్షారము.

పువ్వుల చప్పరము:- A canopy of flowers. సువాసన గలిగి మనోహరముగ నుండును. చలవ నిచ్చును. కామోద్రేకమును బుట్టించును. వాతము జేయును.

పువ్వుల పాన్పు :- Bed of Flowers.సువాసన గలిగి మనోహరముగ నుండును. మన్మథోద్రేకమును బుట్టించును; శ్రమ తాపమును హరించును. సౌఖ్యమునిచ్చును. మృదువుగ నుండును. వాత శ్లేష్మముల నధికపరచును.

పుష్కరమూలము:- Iris Florentina I. Germanica.సం. పుష్కరమూల, పద్మ పుష్కర, హిం. పోహకర్ మూల్. దీని వేరు సువాసనగ నుండును. దీని నుండి తీసిన తైలము అత్తరువుగా యుపయోగింతురు.

దీనిని సువాసనగల తైలములలో వేయుదురు. చంగల్వకోష్టును బోలియుండును. దీని చూర్ణము లేక కషాయము చేదుగ, కారముగ నుండును; వేడి జేయును, కఫ వాతము, జ్వరములు, శ్వాస, కాస, హిక్క, అరుచి, శోభ, పాండువు, ఉబ్బసదగ్గు, హృద్రోగము, పార్శ్వశూల, వాతము, సన్నిపాతజ్వరములు మొనిని హరించును.

రక్త పైత్యమును గొట్టును; గర్భము నిలుపును; శ్లేష్మజ్వరము, విషము, క్రిమిరోగము మొనిని హరించును. బుద్ధిని హెచ్చించును. చూర్ణపు మోతాదు 2 మొదలు 4 అణాల యెత్తు వరకు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులములయెత్తు వరకు.

పుష్ప కాసీనము :- Sulphate of iron, yellowish variety. సం. పుష్పకాసీస, అన్న బేది చూడుడు.

పుష్ప ధారణగుణము:- Decorating hair with lock of flowers.శిరోభారమును, దుర్గంధమును బోగొట్టును; కండ్లకు చలవ జేయును. సుఖమును సంతోషము నిచ్చును; కామోద్రేకమును గలుగ జేయును. మనోహరముగ నుండును.

పుష్యరాగభస్మము:- Calx of Topaz. ఇది నవరత్నములలో నొకటి వాతమును జయించును; ఒక్కిలి జఠరదీప్తి నిచ్చును; ఆయుర్వృద్ధి బుద్ధిబలము, ీర్యవృద్ధి ీనిని గలుగ జేయును; కాంతి నిచ్చును. మోతాదు పూటకు 1 మొదలు 4 గురిగింజల యెత్తువరకు.

పుష్పాంజనము:- Zinc oxide. సం. పుష్పాంజన, కుసుమాంజన, హిం. పుష్పాంజన్. అనగా సత్తుభస్మము, నేత్రములలో నుండి కారెడి నీళ్ళను కట్టును; ఎక్కిళ్ళను శ్వాసను, దురదను, కఫమును, పీనస రోగమును పోగొట్టును; లూతమను నేత్రవ్రణమును.

ఇతర నేత్రరోగములను, ఎలుక ిషమును, ఊపిరిగొట్టు నొప్పిని హరించును. మోతాదు 2 మొదలు 4 గురిగింజల యెత్తువరకు.

పుష్పాసవము:- Wine made of flowers.అనగా పుష్పములతో చేసిన సారాయము. ఒక్కిలి రుచిగ నుండును; మనోికాసమును గలుగ జేయును; కాక చేయును, పైత్యము వాతము, పాండువు, మేహము, మూలవ్యాధి, క్రిిు ీనిని శిుంప జేయును.

పూతట్లు:- A sort of cakes. వరిపిండితో రేకులు చేసి పంచదార నెయ్యివేసి చేసెడు ఒక భక్ష్యము. రుచిగ నుండును. బలము, దేహపుష్టి నిచ్చును; కొద్దిగ గురుత్వముగ నుండును. దీనికి ిరుగుళ్ళు పిండివంటలు చూడుడు.

పూతికపండ్లు:- తూతికపండ్లు చూడుడు.

పూరేడు పిట్ట :- A sort of bird like a quail. దీని మాంసము వేడిజేసి చలవ జేయును; రుచిగ నుండును; తేలిక నిచ్చును; వాత పైత్యములను హరించును; రుచి బుట్టించును; అగ్నిదీప్తినిచ్చును; కఫమును, శ్వాసకాసల నణచును; క్షయను పోగొట్టును; అతి వేగముగా జీర్ణమగును. శరీరమునకు బలిుచ్చును ఒక్కిలి పథ్యమైనది.

పూర్ణపు ఉండ్రాళ్ళు:- ఉదుంబరములు చూడుడు.

పూర్ణపుబూరెలు:- బూరెలు చూడుడు.

పెండలము (ఇది యర్ర, తెల్ల, తీగలుగలిగి యుండును):- Dioscorea Alata. The yam. సం. స్థూలకంద, గ్రామకంద. రుచిగ, స్వాదుగను, మేహశాంతి, ీర్యపుష్టి, బలము జేయును. రుచి బుట్టించును.

మూత్రముగాంచును. కొద్దిగ కఫవాతములను జేయును. ముంతగుండెకు, పొట్టకు బలంచ్చును; పైత్యపు కాకను, దాహము నణచును. అగ్నిమాంద్యము, మలబద్ధము జేయును. కడుపులో గాలి బంధించును. దీనికి రుగుళ్ళు 1 బెల్లము, 2 తమలపాకు.

ఈ పెండలపు తీగలు చాలారోజులు నిలవయుండిన వానికి గుండ్రనికాయలు కాయును. కూర వండుకొనిన రుచిగా నుండును. దేహపుష్టి, బలము జేయును.

పెగ్గుమ్ముడు:- గుమ్ముడుచెట్టు చూడుడు.

పెట్లుప్పు:- సూగేకారము చూడుడు.

పెట్లుప్పు ద్రావకము:- సూరేకారపు ద్రావకము చూడుడు.

పెద్దఅంకుడు చెట్టు:- కొడిశపాల చెట్టు చూడుడు.

పెద్దఆరె:- ఆరె చెట్టు చూడుడు.

పెద్దక చోరము :- కచోరము చూడుడు.

పెద్దకాకరకాయ:- కాకరకాయ చూడుడు.

పెద్దగన్నేరు చెట్టు:- గన్నేరు చెట్టు చూడుడు.

పెద్దగురుంద చెట్టు:- బండి గురింద చెట్టు చూడుడు.

పెద్దజీలకర్ర:- Anethum Forniculum. Eng. Sweet fennel seed. ఇది సోపువలె నుండును. సోపు అని దీనిని అమ్ముదురు. సువాసనగ, కారముగ నుండును. పొట్టలోని వాతమును వెడలించును. పొట్టకు బలము జేయును. ఆకలి బుట్టించును. స్త్రీలకు పాలుపడ జేయును.

దీని ఆకుల కషాయము మూత్రమును జారీచేయును. కండ్లబలహీనమును బోగొట్టును దీని త్తుల తేలిక కషాయము వైనుతో బుచ్చుకొనిన తేలు షము హరించును; కషాయపు మోతాదు 2 1/2 - 5 తులముల యెత్తు.

పెద్ద దవనము:- దవనము చూడుడు.

పెద్దదూలగొండ చెట్టు:- Dolichus Prurians & Mucuna Prurians Eng. The cowhage. సం. అత్మగుప్తా, కపికచ్ఛూ. శూకశింబీ. హిం. కౌచ్, కివాంచ్. యిది చిక్కుడు తీగవలె పాకును, పువ్వులు, కాయలు చిక్కుడువలె నుండును. కాయలపైన సన్నని నూగు యుండును.

యీ నూగు శరీరమునకు తగిలిన ిపరీతమైన దురద పెట్టును. దీని వేరు, యాకు కాడల రసము లేక కషాయము తీపి, చేదు రుచులు గలిగియుండును. రక్త పైత్యము, వాతము, దుష్టవ్రణములు, అతిసారము, అండవృద్ధి, మేహాతిసారము, వాతజ్వరము ీనిని హరించును.

దీని వేరు కషాయములో తేనెకలిపి యిచ్చిన ిశూచి జాడ్యము (Cholera) నిమ్మళించును. దీని కాయ ీంద నూగు బెల్లములో పొదిగికాచి పంచదార పాకములో గాని, తేనెలో గాని కలిపి యిచ్చిన యేలికపాములు, క్రిములు చచ్చును. నూగు మోతాదు 1-2 గురిగింజలంత మూడు దినములు ఉదయము పూటలను ఇచ్చి, నాల్గవ దినము ిరేచనములకు ఇయ్యవలెను.

దీని ిత్తనములు తియ్యగ నుండును. మదమును బుట్టించును. ీర్యపుష్టి చేయును. కుసుమ రోగమును, ీర్యనష్టమును కట్టును. దీని ిత్తుల చూర్ణము 1 పాలు, పెద్దపల్లేరు ిత్తుల చూర్ణము 1 పాలు, రెంటికి సమము చీనాపంచదార కలిపి దీనిని గోరువెచ్చని పాలతో పుచ్చుకొనిన ిక్కిలి ీర్యవృద్ధి, రతిసౌఖ్యము గలుగును.

ిత్తులను ఆవుపాలతో వండి ిత్తులపై చర్మము తీసి వేసి త్రొక్కి, పంచదర పాకము పట్టి లేహ్యముగ చేసి పుచ్చుకొనినను ీర్యవృద్ధి కలుగును. దీని వేరు దేహమునకు బలము జేయును, మూతివంకర వాతము, పక్షవాతము మొదలగు నరముల రోగములను కుదుర్చును.

ిత్తులకును అటువంటి గుణము కలదు ిత్తులను ఇతర మూలికలతో నిచ్చిన ీర్యనష్టము కట్టును. దీని వేరు కషాయము లోపలికిచ్చిన సన్నిపాతము కుదురును. దీని వేరు గంధము లేక వేరునూరినది వంటిది పూసిన ఉబ్బురోగము నివర్తించును. దీని వేరు ముక్కలు ఒకటి ముంజేతికి, ఒకటి చీలమండకు కట్టిన ఉబ్బురోగము నివర్తించును.

దీని ిత్తును కొద్దిగ నీళ్ళలో అరగతీసి తేలుకుట్టిన చోట అంటించిన దాని ిషమును పీల్చివేయును. దీని వేరు కషాయము మూత్రమును జారీచేయును. గురదలకు శుభ్రపరచును. దీని కాయ నూగుతో చేసిన పలాస్త్రీ యంటించిన కొద్దిగ యెర్రబడి పొక్కును.

కుసుమ రోగము, ీర్యనష్టము ఇం కట్టుటకును, ీర్యవృద్ధి చేయుటకును ఇచ్చుిత్తుల చూర్ణపు మోతాదు 2 మొదలు 4 అణాల యెత్తువరకు దినమునకు రెండు పూటల చొప్పున 15 లేక 20 దినములు నియ్యవలెను. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులములయెత్తు చొప్పున నియ్యనగును.

దీని వేరు కషాయము సుఖవ్యాధులు గలవారి శరీర తత్వమును మార్చును. మూత్రబద్ధమును మాన్పును. దీని కాడల కషాయము ఉబ్బురోగమును పోగొట్టును. దీని వేరు రసము ఆవుపాలతో గలిపి యిచ్చిన జ్వరము, గజ్జి, చిడుము నివృత్తించును. కషాయపు మోతాదు పైప్రకారము.

రసపు మోతాదు 3-4 తులముల యెత్తు. దీని ఆకులకు ఆముదము చరిు వెచ్చజేసి వేసిన వ్రణములు మానును. దీని సమూలమును ఎండించి సన్నముగ ముక్కలుకోసి వానిపొగ బుచ్చుకొనిన దగ్గు, వగర్పులు నిమ్మళించును; దీని వేరుతో చేసిన తైలము ఏనుగుకాలు (Elephatiasis)రోగమును మాన్పును.

పెద్దదేవదారు:- దేవ దారు చూడుడు.

పెద్దదోసకాయ:- Large species of cucumber. మేహము నణచును. ఒక్కిలి శీతలము జేయును. వాతమును, శ్లేష్మమును బుట్టించును. గురుత్వము చేయును. దీని ఇరుగుళ్ళు దోసకాయ చూడుడు.

పెద్దనేపాళము: - నేపాళపు చెట్టు పెద్దది చూడుడు.

పెద్దనేలములక:- నేలములక చూడుడు.

పెద్దపల్లేరు:- Pedalium Murex. Eng. Caltrops.సం. స్వదంష్ట్రా స్థూలశృంగాట, గోక్షుర, హిం. బాడాగోఖురు. పెద్దపల్లేరుకు ఏనుగు పల్లేరు అని పేరుగలది. ిని వేళ్ళు, ఆకులు, కాయలు తీపి. చేదు రుచులు గలిగి యుండును. సమశీతోష్ణముగ నుండును.

ిని రసము లేక కషాయము, చూర్ణము మృదువుపరచును. పైత్యశాంతి, మేహశాంతి జేయును. జఠరదీప్తి నిచ్చును. ిర్యవృద్ధి, ధాతుపుష్టి జేయును; త్రిదోషములను హరించును. శూల, హృద్రోగము, మూత్రకృఛ్రము, మూలవ్యాధి, ప్రమేహము, కఫరోగము, అగ్నిమాంద్యము, శోష, తాపము ినిని నివృత్తించును; గుండెలను శుభ్రపరచును; మూత్రమును జారీచేయును;

మూత్రపు సంచి (bladder) గురదాలు (kidneys) ినిలో నొప్పిని, పుండును, వేడి నణచును. మూత్రపుమంటను పోగొట్టును; మూత్రబద్ధమును ిడగొట్టును; శుక్ల నష్టమును కట్టును; మూత్రము వెంటపోవు ఇంద్రియమును కట్టును; ఋతు రక్తమును జారీచేయును; ప్రసవస్త్రీల మైలరక్తమును వెడలించును.

రక్తపొడలు లేక పల్లికలు ినిని పోగొట్టును. దీని యాకు కూర తినిన కడుపులో బల్ల నివారణమగును. సమూల రసమును సారాయిలో కలిపి పుచ్చుకొనిన మూలికల ిషము (Vegetable poison)ను హరించును. దీని సమూల రసము మూత్రద్వారముల పుట్టెడు వ్రణమును, వాపును హరించును.

రసపు మోతాదు పూటకు 2 మొదలు 4 తులములయెత్తు చొప్పున, కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులములయెత్తు చొప్పున, కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులములయెత్తు చొప్పున దినమునకు రెండుపూటల నియ్యనగును. సమూల రసములో తేనెగలిగి పుక్కిలించిన నోటిపూత, దుర్గంధము నివృత్తించును.

ఏనుగు పల్లేరు సమూల రసము 2-3 తులముల యెత్తులో తగు మూత్రము సారాయి కలిపి పుచ్చుకొనిన సర్పిషము ిరుగును. దీని ఆకురసము రెండు వంతులు, నువ్వుల నూనె ఒక వంతు కలిపి తైలపక్వముగ గాచి యాతైలమును మర్దన చేసి లోపలికి పుచ్చుకొనిన కీళ్ళనొప్పులు, నడుము నొప్పులు, గురదాల (kidneys)నొప్పులు మానును; ధాతుపుష్టి జేయును; ముఖకాంతి దెచ్చును;

చుక్కచుక్కలుగ పడెడు మూత్రమును కట్టును. లోపలికి పుచ్చుకొను మోతాదు 1-2 తులముల యెత్తు సారాయితోగాని, తేనెతోగాని పుచ్చుకొనవలెను. దీని యాకు పొగ బుచ్చుకొనిన ధాతుపుష్టి జేయును. ముండ్లు తీసిన పెద్దపల్లేరు కాయలను 3 మార్లు ఆవుపాలతో వండి, 3 మార్లు ఎండబెట్టి చూర్ణించి దీనికి సమముగ పంచదార గలిపి పుచ్చుకొనిన దేహపుష్టి, బలము, ిర్యపుష్టి జేయును.

ఇంద్రియ నష్టమును కట్టును. పంచదార కలిపిన చూర్ణపు మోతాదు పూటకు బేడయెత్తు మొదలు పావలాయెత్తు చొప్పున దినమునకు రెండుపూటల నియ్యనగును. ఏనుగు పల్లేరు చెట్టును తగుమాత్రము మంచినీళ్ళలో 3-4 మార్లు త్రిప్పి జాడించి యానీళ్ళు వడపోసి వానితో అత్తెసరన్నము క్రొత్తకుండలో వండి స్త్రీలు ఋతుస్నానము మొదలు 3 దినములు వరుసగ ఉదయపు పూటలను పులుసు లేకుండ పుచ్చుకొనిన గర్భవతులగుదురు.

ఆ నీళ్ళు గాని, కాయల కషాయము గాని పుచ్చుకొనిన మూత్రకృఛ్రము, సెగరోగము నిమ్మళించును. నీళ్ళ మోతాదు పైత్యము పూటకు 5 మొదలు 10 తులములయెత్తు. దినమునకు రెండుపూటల నియ్యనగును. దీని ఆకుకూర రుచిగ నుండును. వాతము, మూత్రకృఛ్రము, మూత్రాశ్మరి, కఫము, దాహము, మేఢ్రశూల, ప్రమేహము ిని నణచును.

పెద్దపాపర:- వెర్రిపుచ్చ చూడుడు.

పెద్దపాొలికూర:- Portulaca Oleracea- big variety.సం. బృహల్లోని, హిం. బడాలోని. దీనిని బొడ్డుపాొల, గంగపాొల యందురు. దీని రసము చలవ జేయును. తాపజ్వరము నణచును. దీని యాకు నూరి కణతలకు పట్టించిన అలసట, నిద్రలేుు, ిని వలన గలిగిన తలలోని వేడిని, నొప్పిని పోగొట్టును.

ఓడవాంద్రకు వచ్చు నీరసము, నొప్పులు మొదలగు చిహ్నములుగల (Scurvy)అను రోగము గలవారికిని, కార్జము యొక్క రోగములు గలవారికిని యిచ్చిన ఆయాసమును తీర్చును. శరీర తత్వమును మార్చును. దీని ెత్తులు క్రిుురోగమును, ఒగర్పును, ప్రేగులు మొదలగు వానిని కప్పియుండు పొరయొక్క రోగములను (muscle disorders) పోగొట్టును.

దీని రసము పొట్టలోని పుండు (Inflammation of the stomach)ను, నోటి వెంట రక్తము పడుటను మాన్పును. రసము యొక్క మోతాదు 3-4 తులములయెత్తు. గింజల చూర్ణపు మోతాదు 2-4 అణాలయెత్తు వరకు.

పెద్దపిల్లి పీచర, పిల్లి పీచర:- Asparagus racemosus, A. Gonoclades. సం. శతాపరి, శతమూలి, హిం. శతావరి. దీనికి పిల్లి తేగలని, చల్ల పిల్లిగడ్డలని పేర్లుగలవు. తీపి, చేదుగ నుండును. దీని రసము గాని, కషాయము గాని చలువ, మేహశాంతి జేయును. రక్త పైత్యమును, కఫమును, అతిసారమును జయించును. సెగ రోగమును, ప్రమేహమును శుుంప జేయును.

ిర్యవృద్ధి, దేహపుష్టి, బలము జేయును. ఇంద్రియ నష్టము కట్టును. పుంసత్వమును నిచ్చును. మేహవాత వెడల గొట్టును. భ్రమ, మూర్ఛ, క్షయ, దేహకార్శ్యము ినిని జయించును ఆయురారోగ్యవృద్ధి జేయును. స్త్రీలకు పాలు వృద్ధి జేయును. గర్భాశయమునకు సత్తువజేయును.

కుసుమ రోగమును పోగొట్టును. గర్భమును నిలుపును. తత్వమును సౌమ్యపరచును శరీరములోని మార్గములను సరిగా జేయును. నడుముకు సత్తువ నిచ్చును. పొట్ట (stomach), కార్జము (Liver),

గురదాల (kidneys)ిినికి వేడి బుట్టించును. దీనికి తేనెతో చేసిన దీని మురబ్బా పైన చెప్పిన సుగుణములు గలిగియుండును.

దీనిని నూనెలో వేసి కాచి పూసిన చర్మరోగములు హరించును. నేతిలో వేసి కాచి బిడ్డలకు పెట్టిన చలవ దేహపుష్టి, బలము జేయును. రసపు మోతాదు 2-3 తులములయెత్తు . కషాయపు మోతాదు రెండున్నర మొదలు 5 తులములయెత్తు వరకు.

పెద్దబచ్చలి:- బచ్చలి చూడుడు.

పెద్దమాను చెట్టు:- పెనువేప చెట్టు చూడుడు.

పెద్దమావేరు, పిన్నమావేరు:- Celastrus Paniculata, Cardiospermum Halicacabum, Eng, Staff tree. సం. జ్యోతిష్మతి, పారావ్తాంఘ్రి, స్వర్ణలత, హిం. మాల్కంగనీ. దీనిని పెద్ద వెక్కడని, చిన్నవెక్కడని, మావేరని, మూలకంకిణియని యందురు.

దీని వేరు లేక ఆకురసము లేక కషాయము, దీని ిత్తుల తైలము కారముగ, చేదుగ నుండును, కాక జేయును. కఫ రోగమును, క్రిిరోగమును, ిసర్పి, స్ఫోటకము, ఉబ్బు రోగము, పాండువు, జలోదరము, భగందరము, నేత్ర రోగము, శిరోరోగము, పీనస, వాతరోగము ిిిని హరించును.

ిరేచనము జేయును. తరుచుగా దీని ిత్తులున్నూ మరికొన్ని వస్తువులను చేర్చి తీసిన తైలమును మాల్ కింకిణి అరకందురు. దీనిని ఉబ్బు మొదలగు రోగములకు తగిన పథ్యముతో నిచ్చిన నివారణమగును. మోతాదు 2 మొదలు 8 చుక్కలవరకు. రసము యొక్క మోతాదు 2-3 తులములయెత్తు.

కషాయపు మోతాదు రెండున్నర మొదలు 5 తులముల యెత్తు వరకు. దీని కాయలను కెక్కుడు కాయలందురు. (heat pea) యీకాయల రసము లేక కషాయము కాక, పైత్యము జేయును. బలము, బుద్ధి, ప్రకాశము నిచ్చును. కఫవాతములను హరించును.

పెద్దముత్తవ పులగము : -ముత్తువ పులగము చూడుడు.

పెద్ద యేలకులు:- ఏలకులు చూడుడు.

పెద్దవరివంటకము:- Boiled rice of course sort of paddy. రుచిగ నుండును. తీవ్రమైన జఠరాగ్ని గలవారి కనుకూలముగ నుండును. బలము నిచ్చును. ిర్యవృద్ధి జేయును.

పెద్దవాిింట చెట్టు:- వాయింట చెట్టు చూడుడు.

పెద్దవెక్కుడు:- పెద్దమావేరు చూడుడు.

పెద్ద సర్పాక్షి :- సర్పాక్షి చూడుడు.

పెనువేప చెట్టు:- Alianthus Excelsa. సం. మహానింబ, హిం. బకాయన్. దీనిని పెద్దమాను అని పియ్యాపయని, గండుగయని యందురు. దీని చెక్కరసము లేక కషాయము లేక చూర్ణము వగరుగ, చేదుగ, నుండును.

శీతజ్వరము, పైత్యము, గ్రహణి, రక్తగ్రహణి, రక్తాతిసారము, కుష్ఠురోగము, కఫము, దురద, ంశూచి ంనిని హరించును. దీని పచ్చి చెక్క రసములో సమముగ పెరుగు గలిపి 5-6 పూటల నిచ్చిన గ్రహణిని కట్టును.

దీని మాను చెక్క కషాయంంచ్చిన పురాణ రక్తగ్రహణి కట్టును. దీని చూర్ణము ఇచ్చినను కట్టును. కషాయపు మోతాదు పూటకు రెండున్నర మొదలు 5 తులముల యెత్తు చొప్పున, రసపు మోతాదు 2-3 తులముల యెత్తు వరకు.

చూర్ణపు మోతాదు 2 మొదలు 4 అణాల యెత్తు వరకు. పచ్చి చెక్క నూరిన ముద్ద గచ్చకాయంత పెరుగుతో పుచ్చుకొనిన గ్రహణి, రక్తగ్రహణి కట్టును. చెక్క చూర్ణమునకు సమముగ పంచదార గలిపి పుచ్చుకొన వచ్చును.

పెన్నేరు చెట్టు:- Physalis Flexuosa. Withania. Somnifera. P. Somnifera. సం. అశ్వగంధా, వాజికరీ, వారాహకర్ణీ, హిం. ఆస్‌గంద్. ఇది ఏటా లేచెడు చినచెట్టు. గుర్రపు వాసన గలిగియుండును. దీని దుంప రసము లేక కషాయము లేక చూర్ణము, వగరుగ కొంచెము చేదుగ నుండును.

ఉష్ణ ంర్యము గలది. క్షయరోగము, కఫము, వాతము, వ్రణము, మేహము, కార్శ్యరోగము, రక్త పైత్యము ంనిని పోగొట్టును. బలమును, దేహపుష్టి, కాంతిని, పుంసత్వమును ఇచ్చును. ంర్యవృద్ధి జేయును. జఠరాగ్నిని వృద్ధి జేయును, వయస్సును నిలుపును.

దగ్గు, ఉబ్బసము, కుష్టు, సన్నిపాతము, పురాణ రోగములు, సూతిక రోగము ంనిని హరించును. పిండోత్పత్తి జేయు అవయములకు నడుముకు సత్తువ జేయును. దేహములోని మలముల వెడలించును. మూత్రమును జారీచేయును. దీని పచ్చిదుంపను నూరి కట్టినను, ఎండుది నీళ్ళతో నూరికట్టినను మొండి వ్రణములు మానును.

దీని దుంప శొంఠితో నూరికట్టినను దీని దుంప యొక్క, శొంఠి యొక్క గంధములు తీసి కలిపి పట్టు వేసినను. వాత మేహవాతపు నొప్పులు నివృత్తించును. దీని దుంపను నేతిలో వేసి కాచి ఆ నేతిని పూటకు 1-2 తులములయెత్తు చొప్పున దినమునకు రెండుపూటల పుచ్చుకొనినను, అ నేతిని భోజనకాలమున ప్రథమ కబళముతో పుచ్చుకొనినను మేహవాతపు నొప్పులు, కీళ్ళనొప్పులు, నడుము నొప్పి నిమ్మళించును, నరములకు సత్తువ జేయును.

దీని దుంప రసము యొక్క మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు. కషాయపు మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులములయెత్తు చొప్పున, చూర్ణపు మోతాదు 2 అణాల యెత్తు మొదలు 4 అణాల యెత్తు చొప్పున దినమునకు రెండుపూటల నియ్యనగును. దీని యాకులకు ఆముదము పూసి వెచ్చజేసి వేసిన రాచపండ్లు, గడ్డలు హరించును.

దీని యాకుల తేలిక కషాయము ఇచ్చిన జ్వరము హరించును. మోతాదు పూటకు 4 మొదలు 6 తులములయెత్తు వరకు. దీని పండ్లు మూత్రమును వెడలించును; దీని ంత్తులు చూర్ణము వెన్నతీయుటకు తగునట్లుగ పాలను తోడుకొనజేయును. మూత్రము జారీ చేయును. దీని గంధమును లింగమునకు

రాయుచుండిన లింగదోషమును పోగొట్టి
పటుత్వము, బలుపు గలిగించును.

పెన్నేరు కషాయములో సమముగ పలు గలిపి తగినట్లు పంచదార కలిపి పుచ్చుకొనుచుండిన స్త్రీల గర్భకోశమును బాగుపరచి సంతానయోగ్యత గలుగ జేయును. పురుషులకు పుంసత్వమును హెచ్చించును.

ఎరుగు అన్నము :- **Boiled rice mixed with curd.** మేహము పైత్యము నణచును; బలము, దేహపుష్టి నిచ్చును; క్రొవ్వు బెంచును; గురుత్వముగ నుండును; దేహమునకు బూడిద బూసి నట్లుండెడు రోగమును, కాకను అణచును; వాతము, ిరేచన బద్ధము జేయును; అింతముగ దినిన రోగము బుట్టించును. దీనికి ిరుగుళ్ళు పెరుగు చూడుడు.

పెరుగు పుచ్చుకొన గూడని కాలములు:- Seasons or times at which curd should not be taken.

భోజనమునకు ఆదియందును. రాత్రి యందును, వసంత, గ్రీష్మ, శరత్కాలముల యందును. అగ్నిమాంద్యముగ నున్నప్పుడును. పరగడుపునను పెరుగు పుచ్చుకొన గూడదు.

ిక్కిలి చల్లప్రదేశముల యందును, చలిజ్వర బాధ గలిగెడు మన్యపు ప్రదేశములయందు నివసించెడువారును, ఎప్పుడును పెరుగు తినకూడదు. ఉష్ణప్రదేశములలో నివసించెడు వారును, జఠరదీప్తి గలిగిన మేహకారక, పైత్యతత్వములు గలవారును, చిన్న తనము నుండి రాత్రి పెరుగు బుచ్చుకొను అభ్యాసము గలవారును, నల్లమందు తిను అభ్యాసముగల వారును రాత్రి అన్నముతో పెరుగు బుచ్చుకొనవచ్చును.

ఎవ్వరైనను రాత్రి అన్నముతో పెరుగు బుచ్చుకొనునప్పుడు కొద్దిగ నీళ్ళు గలిపిగాని, సైంధవ లవణమును, శొంఠి చూర్ణమును తగుమాత్రమును పెరుగు అన్నములో గలిపి పుచ్చుకొనిన దోషరహితముగను, సౌఖ్యముగనుండును.

పెరుగు పుచ్చుకొనవలసిన కాలములు:- Seasons in which curd should be taken.

హేమంత, శిశిర ఋతువులయందు పెరుగు ిక్కిలి పథ్యముగ నుండును; దేహదార్ఢ్యమును, కాంతిని నిచ్చును.

పెరుగుకు సరిపడని వస్తువులు:- Articles incomparable with curd.

పెసర పప్పు, ినపపప్పు, గంజి, పాలు, తేనె, ఉసిరికాయ ినితోను, పంది మాంసము, కోడి మాంసము ఇి పుచ్చుకొనినప్పుడును బుచ్చుకొనగూడదు.

ఈ నిషేధములను లక్ష్యముంచక పెరుగు బుచ్చుకొనిన జ్వరము, రక్త పైత్యము, సర్పి, కుష్టు, పాండువు మొదలగు రోగములను బుట్టించును. మరియు పెరుగు మజ్జిగగాని, మజ్జిగ వాలుగాని, పెరుగు పాలుగాని కలిపి పుచ్చుకొనిన ిషతుల్యముగ నుండును.

పెరుగు తియ్యనిి:- Sweet curd.జిడ్డుగ, కమ్మగ, తియ్యగ, రుచిగ నుండును. కఫమును క్రొవ్వును వృద్ధి బొందించును; పైత్య శాంతి జేయును; కాక నణచును; ిరేచనబద్ధము జేయును. దీనికి ిరుగుళ్ళు 1 శొంఠి చూర్ణము , 2 సైంధవలవణము,
3 ఉప్పు.

పెరుగు తోట కూర :- Amaranthus Tritis.సం. మారిష, శాక,ిర, ప్రణీక, హిం. మరసా, నవడా. దీని కూర రుచిగ నుండును; చలవ జేసి ఆర్చును; మేహశాంతి చేయును. దీని సమూల కషాయము మూలవ్యాధి నణచును; నులిపురుగుల గొట్టును; వాతమును హరించును; గొంతుక నుండి పడెడు రక్తమును, పురాణ ిరేచనములను కట్టును; స్త్రీల ఋతురక్తమును ిస్తారము పోకుండ జేయును;

ఎముకలలోని వేడిని హరించును; అప్పుడప్పుడు వచ్చెడు జ్వరమును కట్టును ిషమును ిరుచును. దీని యాకులను నూరి కట్టిన గాయములు, వ్రణములు మానును. శీత పైత్యము జేయును, కడుపు బిగబట్టును; నల్ల దబ్బకు నష్టము జేయును; మందము జేయును; గురుత్వముగ నుండును;

మలబద్ధము నణచును. దీనికి ిరుగుళ్ళు 1 అంజీరు, 2 నువ్వు చెట్టు కాల్చి చేసిన క్షారము. దీని సమూల కషాయపు మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు వరకు.

పెరుగు పుచ్చుకొనకూడని వారు:- Those who should not take curd.ఉబ్బు, వాపు, దగ్గు, వగర్పు, క్షయరోగము, అగ్నిమాంద్యము, వ్రణము, ఆమజ్వరము, కుష్ఠు, కఫ రోగము ఈ రోగములు గలవారు పెరుగు పుచ్చుకొన కూడదు.

పెరుగు పుచ్చుకొనే వారు:- Those who may take curd.పీనస, అతిసారము, గ్రహణి, అరుచి, మూత్రకృఛ్రము. కార్శ్యరోగములు గలవారికి పెరుగు అనుకూలముగ నుండును.

పెరుగు పులిసినది:- Sour curd. శ్లేష్మ పైత్యములను, అజీర్ణమును బుట్టించును; రక్తమును పాడుజేయును; అసౌఖ్యముగ నుండును. దీనికి ిరుగుళ్ళు పెరుగు చూడుడు.

పెరుగు ిపగడతో నున్నది:- Curd with Cream. ిక్కిలి రుచిగా, జిడ్డు గలిగి మనోహరముగా నుండును; బలిచ్చును; గురుత్వము జేయును; మేధస్సు (కొవ్వు)ను, ిర్యమును వృద్ధి చేయును; ిక్కిలి జఠర దీప్తి గలవారికి కనుకూలముగ నుండును.

పెరుగు ిపగడ తీసినది:- Curd without Cream. రుచిగ నుండును; మలబద్ధమును, తేలికగ నుండును; కాంతి నిచ్చును; పుచ్చుకొనదగి యుండును.

పెరుగు ిపద నీళ్ళు:- Water in or over the curd.కొంచెము, పుల్లగా, రుచిగా నుండును; దాహము, శ్రమ ిని నణచును తేలికగ నుండును; శ్రోత్రేంద్రియమునకు బలిచ్చును; కఫ వాతములను గొట్టును; ిర్యపుష్టి జేయును; జఠరదీప్తి నిచ్చును; శ్లేష్మమును హరించును. రాత్రియందు పుచ్చుకొనగూడదు.

పెరుగుమీద మీగడ : -Cream of curd. వాతమును హరించును; వీర్యపుష్టి, బలము జేయును; కంఠము, చెవులు వీనికి మేలు జేయును; మేహవ్రణములను మాన్పును; మంటలను శాంతింప జేయును; గురుత్వముగ నుండును; కఫమును బెంచును; రోగమును బలపరచును; అగ్నిమాంద్యము, గురుత్వము జేయును. దీనికి విరుగుళ్ళు 1 తేనె, 2 అల్లపు మురబ్బా.

పెరుగు సామాన్య గుణము:- Curd its effect generally. స్వాదుగా, రుచిగ నుండును. చలువ జేయును; పైత్యము జేయును. జఠరదీప్తి, వీర్యవృద్ధి, బలము జేయును. మేధస్సును బెంచును. గురుత్వముగ నుండును. రక్త పైత్యము, నేత్ర రోగము శాంతింప జేయును. కాంతి నిచ్చును.

విరేచన బద్ధము చేయును, పొట్టలో బుట్టెడు తాపమును హరించును. ఊపిరిగొట్టు నొప్పిని బోగొట్టును. శీతజ్వరమును, మరికొన్ని దుర్గుణములను బుట్టించును. పాలుగాకుండ, పెరుగు గాకుండ అనగా తోడుకొన్నది త్రిదోషములను కలుగ జేయును. గనుక పుచ్చుకొనగూడదు.

దీనికి విరుగుళ్ళు, 1 వేడినీళ్ళు, 2 జీలకర్ర, 3 పర్ణావాలు, 4 ఉప్పు, 5 సైంధవలవణము, 6 శొంఠిపొడి, 7 బెల్లము, 8 శంఖభస్మము, వడకట్టిన పెరుగులో సున్నము గలిపి పట్టువేసిన మేహవాతపు నొప్పులు నిమ్మళించును.

పెసరకట్టు:- Boilings of green gram dhall. రుచిగా నుండును. జీర్ణము జేయును. జఠరదీప్తి నిచ్చును.

కఫ పైత్యములను హరించును. శ్లేష్మము, విదాహము, తాపము, వ్రణములు, కర్ణగళ, నేత్ర రోగములు, జ్వరము, శ్వాస, కాస, ప్రమేహము, శ్రమ, మదము, విషము, పైత్యము, కుష్టు, స్ఫోటకము, మేహము, క్షయ, నీరసము, యోని రోగము, పాండు రోగము, మూలవ్యాధి వీనిని శమింప జేయును.

పెసరగంజి:- Cunjee prepared with rice & green gram. అనగా పెసలు, బియ్యము కలిపి కాచిన గంజి. విదాహము, జ్వరము వీని నణచును. పైత్య జ్వరములకు మిక్కిలి మంచిది, కొద్దిగ వాతము జేయును. పైత్యమును గొట్టును. మిక్కిలి తేలికగ నుండును.

పెసర పప్పు పులగము :- పులగము చూడుడు.

పెసర బూరెలు :- A sort cakes made with green gram dhall. అనగా పెసరపప్పు, బెల్లము కలిపి పూర్ణముగబెట్టి చేసినవి. రుచిగ మృదువుగ నుండును. పైత్యమును గొట్టును. బలమిచ్చును. శ్లేష్మము, గురుత్వము జేయును. దీనికి విరుగుళ్ళు 1 తేనె, 2 అల్లము, 3 ఉత్తరేణి క్షారము, 4 కలినీళ్ళు.

పెసల సామాన్యగుణము:- Phaseolus mungo, Eng, Green gram. సం. ముద, హరిమంద, హిం. మూంగ్. యివి పచ్చపెసలు, నల్ల పెసలని రెండు జాతులు పచ్చపెసలు శ్రేష్ఠము, కండ్లకు మంచిది. మేహశాంతిని, కొద్దిగ వాతమును జేయును. తేలికగ నుండును.

రక్త పైత్యము, కఫము ిిని బోగొట్టును. ొరేచనబద్ధము జేయును. చలవ తత్వము గలవారికి గురదాల (kidneys)లో వాయువును, తలనొప్పిని బుట్టించును. దీనికి ారుగుళ్ళు 1 పంచదార, 2 తేనె, 3 ఉష్ణౌషధములు, 4 కలినీళ్ళు, 5 అల్లము.

పేణీలు అను భక్ష్యము:- A kind of cakes made of wheat flour. స్వేదింద్రియములకు బలము జేయును. పైత్యవాతమును హరించును. ీర్యపుష్టి, బలము ిని నిచ్చును. గురుత్వముగ నుండును. దీనికి ారుగుళ్ళు 1 లవంగాలు, 2 వేపగింజల రసము.

వేపకొనలు:- Tender leaves of rattan plant. వేపచెట్టు చిగుళ్ళు రుచిగా నుండును. కఫ పైత్యములను హరించును, వాతము జేయును.

వేప పండు :- Cane or rattan fruit. సం. వేత్ర, హిం. బేత్‌కాఫల్. పుల్లగ నుండును. అగ్నిదీప్తినిచ్చును. పైత్యము, దాహము నణచును.

వేప ాసనకర్ర :- Fan made of rattan leaves. కఫ వాతములను గొట్టును. చెమట నణచును. చలువ జేయును.

పేయమను గంజి :- A sort of drinkable cunjee.ఒక భాగము బియ్యమున 14 భాగములు నీరుబోసి మెతుకులుండునటుల కాచినది వేయుము. ఇది ుగుల శ్రేష్ఠమయినది.

వాత పిత్త శ్లేష్మములను, అనులోమ వాతమును, ఆకలి, దాహము, ఆయాసము, నీరసము, కుక్షిరోగము, జ్వరము ిిని హరించును. అగ్నిదీప్తినిచ్చును. జీర్ణము జేయును. ొరేచనము గాంచును. ుక్కిలి పథ్యముగ నుండును.

పేరింట చెట్టు:- Corchorus olitorius C. Tricocutaris. సం. నాడికా. హిం. కోష్టా. ఇది ఏటేట మొలచును. దీని యాకు కూర వండుదురు. జిగటగ నుండును. మేహశాంతి, పైత్యశాంతి జేయును. దీని ఆకు ఎండబెట్టి గుండవేసి నేతిలో వేయించి పుచ్చుకొనిన అజీర్ణము బోగొట్టును.

దీని ాత్తనముల రసము లోపలికిచ్చిన సర్పాషమును గొట్టును. ాత్తనముల చూర్ణము పంచదారతో బుచ్చుకొనిన శిరోరోగములను, కుష్ఠురోగములను బోగొట్టును. బుద్ధికి బలుచ్చును. ాత్తులయొక్క మోతాదు పావలాయెత్తు. చూర్ణపు మోతాదు బేడయెత్తు.

పేలాలగంజి:- Cunjee of fried rice.తేలికగ నుండును. చలువ జేయును, గ్రహణి రోగము, ాదాహము, తాపము, మూర్ఛ జ్వరాతిసారము, అతిసారము, మశూచిక జ్వరము, మేహము, కఫము ిని నణచును. ధాతువులకు సౌమ్యత నిచ్చును. రోగుల కనుకూలముగా నుండును.

పేలాలు, పేలాలపిండి:- Fried corn or paddy or its flour.సం. లాజ హిం. ఖైలై. వడ్లువేయించి చేసినా పేలాలు. ిని పిండి వగరుగ, రుచిగ నుండును. వెంటనే ఆప్యాయమును, బలమును

ఇచ్చును. రక్త పైత్యము, ప్రమేహము, ఆకలి, తాపము, ాదాహము, శ్రమ, చర్ది, ఎక్కిళ్ళు, అతిసారము, పైత్యము, వమనము ిని నణచును. జఠరదీప్తి నిచ్చును. చలువ జేయును.

నేత్రరోగముల శ౦ంప జేయును. మేధస్సును, శ్లేష్మమును తగ్గించును. తేలికరైయె యుండును. అన్ని జ్వరముల యార్తిని కడుపుబ్బును, కాస, శ్వాసలను ఉబ్బును హరించును. వ్రణముల మాన్పును.

పేలాలు వర్జింప వలసిన వారు :- Those who should not eat fried corn. అజీర్ణముగను, అగ్నిమాంద్యముగ నున్నప్పుడు, భోజనము చేయక ముందు, రాత్రివేళల, జబ్బు చేసినప్పుడు వట్టిం ాస్తారముగ పుచ్చుకొనకూడదు.

పొగ:- Smoke. ధూమము చూడుడు.

పొగచుట్ట:- Cigar. పుగాకు చూడుడు.

పొగడ చెట్టు:- Mimusops elengi. సం. వకుళ, శింధుగంధా, మధుపుష్పా, హిం. మవుల్‌సిరి, బకుల్. దీని చెక్కరసము లేక కషాయము తీపిగా, వగరుగ నుండును. చలువ జేయును. సంగ్రహణి రోగమును, ాషమును హరించును.

దీని మానుచెక్క కషాయము గాని, పచ్చికాయ కషాయము గాని పుచ్చుకొనిన మూత్రపుసంచి (Bladder)లోను, మూత్ర మార్గములోను (urethra)అను పుండును మాన్పును. ఆ ప్రదేశముల నుండి రసికారుటను కట్టును. జ్వరమును హరించును. పై కషాయమును పుక్కిళించిన చిగుళ్ళ రోగము, దంత రోగము హరించును.

కదలెడు పండ్లు ఘట్టిపడును. దీని చెక్క యొక్క మోతాదు 2-3 తులములయెత్తు. కషాయపు మోతాదు రెండున్నర మొదలు 5 తులములయెత్తు, చూర్ణపు మోతాదు 2 మొదలు 4 అణాలయెత్తు.

పొగడ చెట్టు నీడ:- Shade of do. చల్లగ మనోహరముగ నుండును. శిరో రోగములను, నేత్ర రోగములను హరించును; కాంతినిచ్చును.

పొగడపండు:- Fruit of do. తీపిగ, వగరుగా, రుచిగా నుండును. గ్రహణి రోగమును పోగొట్టును. చలవ జేయును. ప్రమేహమును హరించును. పొట్టకు బలము జేయును. దంతదార్ఢ్యము నిచ్చును.

పైత్యమును హరించును. ప్రేగులలో వాతము బంధించును. దీనికి ారుగుడు ఉష్ణ ఔషధములు పండిన పండులోని గుంజులో పంచదార కలిపి యిచ్చిన పురాణ రక్త గ్రహణి కట్టును.

పొగడ పువ్వులు :- Flowers of do. సువాసనగ మనోహరముగా నుండును. ిని ధారణవలన దారుణముగ తలనొప్పిని, శిరోవాతములు నేత్ర రోగములను హరించును. కాంతి నిచ్చును.

మనోహరముగ నుండును. పువ్వుల చూర్ణమును నస్యముగా చేసి పీల్చిన తీవ్రజ్వరము తలనొప్పి, భుజములు మొదలగు దేహము యొక్క అన్ని భాగముల యందు నొప్పి పుట్టు హవాయనే బంగాళా దేశములో వచ్చెడు వ్యాధి, ముక్కు వెంట కారెడు పడిసెపు నీరు, తలనొప్పి ◌ినిని కట్టును.

ఈ పువ్వులతో తీసెడు సారాయివంటి యరకు మనోహరముగ నుండును; కాక, బలము చేయును; దీపనము పుట్టించును.

పొట్టేలు మాంసము :- Flesh of ram. రుచిగ నుండును. త్రిదోషహరమైనది; బలము, ◌ిర్యపుష్టి, దేహపుష్టి ◌ిని నిచ్చును; పీనస, జ్వరము, వాతము ◌ిని నణచును; గురుత్వము జేయును; కఫమును బెంచును; దీనికి ◌రుగుళ్ళు మాంసము చూడుడు.

పొట్టి కాకర కాయ :- Green fruit of Momordica muricata.చేదుగ నుండును, త్రిదోషములను హరించును; జ్వరము, దద్దురు, కుష్టు, ◌షము, కఫము, వాతము, క్రి◌రోగము ◌ినిని హరించును.

రుచి బుట్టించును; కండ్లకు మేలు జేయును; తేలికగ నుండును; జఠరదీప్తి నిచ్చును, కాంతిని యిచ్చును; కొద్దిగ పైత్యము, కాక జేయును; దీనికి ◌రుగుళ్ళు కాకరకాయ చూడుడు.

పొట్టి కాకర చెట్టు:- Momordica muricata. దీని సమూలరసము. దాల్చినచెక్క, పిప్పళ్ళు, బియ్యము, నీరుడి◌త్తుల నూనె ◌ినితో చేసిన నూనె లోపలికిచ్చిన గజ్జి కురుపులు. చిడుము మొదలగు చర్మరోగములను మాన్పును. సమూల చూర్ణము పైన జల్లిన కుష్టు వ్రణములు, మురికి వ్రణములు మానును.

పొట్టి పిట్ట :- A sort of fly catcher bird. దీని మాంసము వాతమును గొట్టును; అగ్నిదీప్తి నిచ్చును, రుచి బుట్టించును; ◌షమును; ◌సర్పి మొదలగు రోగములను పోగొట్టును. పథ్యమైనది.

పొట్ల ఆకు కూర :- Curry of the leaves of snake gourd. కఫ పైత్యము, జ్వరము, కాస, క్రి◌ ◌ినిని హరించును. కాంతి నిచ్చును; చలువ జేసి వేడిజేయును; వాతమును శ◌ంప జేయును.

పొట్లకాయకూర:- Curry of Snake gourd.రుచిగ నుండును. సమశీతోష్ణము జేయును; కఫ పైత్యమును, జ్వరమును, క్రి◌రోగమును, ఆమవాతమును గొట్టును; అగ్నిదీప్తినిచ్చును. ◌రేచనము గా◌ంచును. త్రిదోషములను హరించును. పైత్యవాతములను నణచును.

◌ిర్యపుష్టి జేయును; తేలికయై అన్నిరోగములకు పథ్యమై యుండును, హృదయము నందలి పురుగులను నశింప జేయును. శరీరములో కాకను తాపమును బోగొట్టును.

పొట్ల చెట్టు:- Momordica charantia. Trichosanthes angina, Eng. The snake gourd plant.సం. పటోలా, శ్వేత రాజి, సుధీర్ఘ, హిం. చిచేండా. అనగా పొడవుగా కాయలు కాచు పొట్ల.

దీని వేరు ిరేచనము జేయును. ిషమును హరించును. దీనిని తియ్యపొట్ల అందురు. దీని కాడలకూర కఫమును హరించును. ఆకు, కాయల గుణములు చూడుడు.

పొడపత్రి ఆకు :- Leaves of a sort of Asclepias vomitoria.సం. పొడపత్ర. దీనిని పుట్టపొదర అని యందురు. దీని ఆకుల నిజ రసము గాని కొంచెము నీళ్ళుపోసి తీసిన రసము పొంగించినదిగాని దీని ఆకు కషాయము గాని వెగటుగ, చేదుగ నుండును. పిల్లలకు గాని, పెద్దలకు గాని యిచ్చిన ిరేచనము జేయును.

నులి పురుగులను చంపును. కాక జేయును; వాతము, జ్వరము, దగ్గు, పడిశం, పిల్లలకు వచ్చెడి యితర జబ్బులు హరించును. నేత్రములకు మేలు జేయును. తేలు ిషమును హరించును. నిజరసపు మోతాదు 1 మొదలు 2 తులముల వరకు. నీళ్ళుపోసి నూరి తీసిన రసపు మోతాదు 2-3 తులముల యెత్తు వరకు.

కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులములయెత్తు వరకు. యీ ఆకు పరీక్ష. దీని ఆకుల రసము ఒక చిన్న బెల్లపు ముక్క ీుద కొంచెము వేసి 5 నిిుషములు అయిన తరువాత బెల్లపుముక్క తినిన తీపి ఏిుయు లేక చప్పగా నుండును.

దీని ఆకుల కషాయము మధుమేహము (Sugar complaint)ను హరించును. దీనిని యూనానీ వైద్యులు గూడ్‌మారీబూటీ అని అందురు.

పొత్తిచీరె:- Cloth made of fibres.ిక్కిలి పిుత్రమైనది. హేమంత శిశిర ఋతువులయందనుకూలముగ నుండును. వాతప్రకోపము నణచును. ీర్యమునకు వేడి జేయును.

పొత్తిదుంప:- Gloriosa Superba (country poison root) సం. లంగలీ, అగ్నిశిఖా, కలికారి, హిం. కలిహారి. దీనిని అడిు దాభియని, చన్న చర్ల గడ్డయని, కనుగట్టు గెడ్డయనియు అందురు; దీని చూర్ణము దేహమున శీఘ్రముగ వ్యాపించును; వెగటుగ, చేదుగ నుండును;

కాక చేయును; కుష్ఠు, వాపు, మూలవ్యాధి, కడుపుబ్బు, వాతము, వ్రణము, శూల, కఫము, ఉబ్బు, అగ్నిమాంద్యము ిిుని పోగొట్టును. నులిపురుగులను జంపును. పైత్యము జేయును. గర్భస్రావమును గలిగించును. దీనిని నీళ్ళతో గంధముతీసి క్రొత్తగా లేచెడు గడ్డలకు పట్టించిన అిు హరించును.

తేలు, పురికొసు(Centipede), జెర్రి ఇిు కుట్టిన లేక కరచిన చోట దీని గంధము పూసి నిప్పుతో కాచిన నొప్పి, మంట యణగును. దీనిని వంటికి బూసిన చీర పేలు మొదలైనిు చచ్చును. దీని దుంప గంధమును ప్రసవ వేదన పడుచుండెడు స్త్రీల పాదములకు, చేతులకు బూసిన శీఘ్రముగ ప్రసవమగుదురు.

దీని దుంపను నూరి నీళ్ళలో కలిపి పిసికి తేరనిచ్చి యానీటిని ిసర్జించి యీ ిధముగ చేయుచుండిన తెల్లని సత్తు బయలు దేరును. ఇది చేదుగ నుండును. దీనిని తేనెతో నిచ్చిన సెగరోగము మానును.

దీని దుంప చూర్ణమును పూటకు 1/2 అణాయెత్తు మొదలు 11/2 యెత్తువరకు మాత్రమే యిచ్చిన శరీరతత్వమును మార్చును. బలము జేయును. ఆహిక(వరుస) జ్వరమును పోగొట్టును. పై మోతాదు కంటె అధికముగ నిచ్చిన ిషమై చంపును. దీనికి ిరుగుడు శొంఠి కషాయము .

పొన్నగంటి కూర :- Achyranthes Triandra. సం.మత్స్యాక్షి. లోహమారక, శీతహర, హిం. మచేచీ. కొంచెము తీపి, వగరు, చిరిచేదు కలిగి స్వాదుగా నుండును. చలువ, మేహశాంతి జేయును. రక్త పైత్య మణచును; త్రిదోషహరమైనది రుచి బుట్టించును; నేత్రేంద్రియములకు బలము జేయుచు సమస్త నేత్ర రోగములను పోగొట్టును. ీర్యవృద్ధి జేయును.

దగ్గు, శ్వాస, జ్వరము, ాదాహము, మూల వ్యాధి, మూత్ర కృఛ్రము, ప్రమేహములు, వాతము, క్రిుురోగము ీనిని జయించును. పథ్యమైనది; దీని పసరుకు సమముగ నువ్వులనూనెగాని, కొబ్బరినూనెగాని గలిపి పసరు ఇగరరాచి తలకు మర్దన చేసిన నేత్ర రోగములు హరించును. దీని యాకు పసరు పోసిన లేక ఆకునూరి గాయముపైన వేసి కట్టిన గాయము మానును.

పొన్న చెట్టు:- Calophyllum Inophyllum, C, Apetalum. Eng. Alexandrain Laurel pannay tree.సం. పున్నాగ, షడ్పదాలయ హిం. సుల్తాన్ చంపక్, యుండి. దీని చెక్క లేక యాకు రసము లేక కషాయము మూత్రమును జారీచేయును.

దీని మానుచెక్క గంధమును పట్టించినను. ఆకులు వెచ్చజేసి కట్టినను గడ్డలు హరించును. దీని ాత్తుల తైలముతో మర్దన చేసిన వాత, మేహవాతపు నొప్పులు హరించును. గజ్జి, చిడుము మొదలగు చర్మరోగములను పోగొట్టును. దీని తైలముతో దీపములు వెలిగింతురు.

కాని యీ తైలమును లోపలి కియ్యగూడదు. రసపు మోతాదు పూటకు 2-3 తులములయెత్తు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులములయెత్తు; ఈ చెట్టు నీడ చల్లగ, మనోహరముగా నుండును. చలువ జేయును; ీర్యవృద్ధిని, కాంతిని యిచ్చును; త్రిదోషహరమైనది.

దీని పువ్వులు మనోహరముగ వుండును; పైత్యము, వాతము నణచును; కాక జేయును; మతిచలనము, నేత్ర రోగములు, తలత్రిప్పు మొదలగునవేక శిరోరోగములను బోగొట్టును.

పోక చెట్టు నీడ:- Shade of areca tree.పంచేంద్రియములకు హితవుగా, మనోహరముగా నుండును; చలువ జేయును.

పోకపొత్తి:- The coat or skin covering of the areca nut bunch.దీనిలో భోజనము పరిశుభ్రముగా, ఇంపుగా నుండును. కాంతిని, అగ్నిదీప్తిని యిచ్చును. పైత్యమును, వాతమును అణచును. ఎండినపొత్తి కాళ్ళు, చేతులు ారిగినప్పుడు కట్టు గట్టుట కనుకూలముగ నుండును.

పోక మాుుడి కాయ:- Fruit of a wild Mango tree.సం. క్షుద్రామ్ర. ఇది మాుుడి కాయవలె పుల్లగ రుచిగ నుండును. జఠరదీప్తి నిచ్చును, రుచి బుట్టించును. ీర్యమునకు చలువ జేయును, శ్లేష్మమును, ఆమ పైత్యమును, వాతమును, కఫమును జేయును. దీనికి ారుగుల్లు మాుుడి కాయ చూడుడు.

పోకలు సామాన్యగుణము:- Areca Catechu. Eng. Areca nut or Betel-nut.సం. పూగీఫలా, క్రముకఫల, హిం. సుపారీ. అనగా పోక చెక్కలు పోక

కాయలను కత్తిరించి వుడకబెట్టినం పోక చెక్కలందురు. ంనిలో చక్రములక్రింద కత్తిరించినం లవంగ చూర్ణము అని అందురు.

ంటిన్నిటిని తాంబూలములో వాడుదురు. ంటిలోను మెత్తని పోకలు నుపయోగించుట శ్రేష్ఠము. పోకలను కత్తిరించకుండా వుడకబెట్టినం వలాగ్రపోకలందురు. ంని చూర్ణము వగరుగ నుండును. పైత్యము, కాక జేయును; వాతమును హరించును.

ంరేచనము జేయును. కఫ పైత్యములను, కాస, శ్వాస, జ్వరము, క్రింరోగము, నోటిదుర్గంధము ంని నణచును. ముంతగుండెకు, పొట్టకు బలంచ్చును. నీళ్ళ ంరేచనములను కట్టును. పండ్లకు బలము జేయును.

చెడు వస్తువులను దేహమునందు వ్యాపింపకుండ యాటంక పరచును. కడుపులోని వాతమును తలకెక్కకుండ జేయును. నరములకు సత్తువ చేయును. నోటి నరముల జబ్బును, జలుబును హరించును. సంతోషము గలుగ జేయును. ంరేచనముతో చెడునీరును తీసి వేయును. దీని కషాయమెన్నడును పుచ్చుకొనగూడదు. వట్టిపోకలు దినిన రక్తమును జెరుచును.

పాండు రోగము బుట్టును. ంర్యనష్టము జేయును. కడుపులో వాతమును బంధించును. గుండెలకు నష్టము జేయును. పట్టు బట్టును. దీనికి ంరుగుళ్ళు 1 కతీరా(బాదము జిగురు), 2 సముద్రపు నురుగు, 3 గ్రాహి చేసిన కానుగ ంత్తుల రసము. పోక చెక్కవలన గలిగిన తిక్కకు ంరుగుళ్ళు 1 చన్నీళ్ళు, 2 చింత పండు, 3 తడిపిన బట్టగాలి, 4 శర్కర, 5 తేనె గలిపిన శర్కర.

దీని చూర్ణము వట్టిదే లోపలికి పుచ్చుకొను మోతాదు 2-3 అణాలయెత్తు. పోకల మసి పండ్లుతోముకొనుట కనుకూలముగ నుండును. ంనిని తాంబూలములో వేసుకొనుటకు సర్వత్రా వుపయోగింతురు.

పోతుఆగాకర:- గొడ్డు ఆగాకర చూడుడు.

పోతువడ్ల:- మాధంతీగె చూడుడు.

పోలుగ పిట్ట :- Green Pigeon. పచ్చపావురము చూడుడు.

పోస్తుకాయ:- Capsules of the fruit of Poppy tree. సం. ఖస్తిల, హిం. పోస్తుకెఫలీ
ఇది నల్లమందు చెట్టుకాయ పెచ్చులు. చేదుగ నుండును. కొద్దిగ మత్తు జేయును. ంని తేలిక కషాయము లోపలికిచ్చిన ంరేచనములు కట్టును. నిద్రదెచ్చును.

ంని చూర్ణము వైనులో గలిపి యిచ్చినను నిద్రదెచ్చును. దీని తేలిక కషాయము యొక్క మోతాదు 1 తులము మొదలు 5 తులముల యెత్తు వరకు. చూర్ణపు మోతాదు 1/2 యెత్తు మొదలు 2 అణాల యెత్తువరకు.

ంనిని నీళ్ళలోవేసి ఆ నీళ్ళను చక్కగ మరగనిచ్చి ఆ వేడినీళ్ళలో బట్ట గుడ్డ గాని, ఫ్లేవలు గుడ్డగాని ముంచి నీళ్ళు పిండి వేసి ఆ గుడ్డతో వత్తడంచ్చిన కవుకుదెబ్బ, గాయము, గడ్డ పలుగురుపు, చిగుళ్ళ వాపు ంని వలన గలిగిన నొప్పి శంంచును.

ప్రత్తిగింజలు:- Cotton seeds. ఇనిలోని పప్పు వాతపిత్త శ్లేష్మముల వలన గలిగిన వమనమును కట్టును. మేహమును, కాక నణచును. ఇనిని నీళ్ళతో నూరి లోపలికిచ్చిన రక్త విరేచనములు, గుండెలలో నొప్పి, మంట, దగ్గు, ఒగర్పు, పాషాణవిషము ఇనిని బోగొట్టును.

మోతాదు 2-3 తులములయెత్తు. ఇనిలోని చమురు పూసిన మచ్చలు. పొడలు నివృత్తించును. యీ గింజలను పాలలో వేసి కాచి ఆ పాలు యిచ్చిన స్త్రీలకు పాలు వృద్ధిపరచును.

ప్రత్తిగింజలు మేసిన ఆవుపాలు గుణము:- Milk of the cow fed on cotton seeds. ఆవుపాలు చూడుడు.

ప్రత్తి చెట్టు:- Gossypium Herbeceum, G. Indicum-Eng. Cotton plant. సం. కార్పాసీ, సూత్రపుష్ప, హిం. కాపాస్. దీని ఆకుల రసము రక్త గ్రహణిని కట్టును. ఆకు దంచి ఆముదముతో వెచ్చజేసిగాని ఆకులు నూరి ఆముదము కొద్దిగ గలిపి యుడికించిగాని నొప్పులు గల మోకాళ్ళకు (Gouty joints) కట్టిన నయమగును.

దీని లేత అకులు, వేళ్ళు వేసి నీళ్ళు కాచి ఆ నీళ్ళు తగుమాత్రము వేడిగ నుండగ ఆ నీళ్ళలో నడుము మునుగు వరకు (Hip bath) కూర్చుండ బెట్టిన యోనిశూల నిమ్మళించును. దీని లేత ఆకులు ఎండించి వానితో తేయాకు నీళ్ళ(Tea) వలె కాచి యిచ్చిన విరేచన జాడ్యములు మానును.

దీని యాకు వేసి కాచిన నీళ్ళ యావిరి గుదస్థానమునకు పట్టించిన మాటిమాటికి విరేచనమగునట్లుండు గుణము కట్టును. దీని వేరు రసము గాని కషాయము గాని మూత్రబద్ధము, మూత్రకృచ్ఛ్రము, ఋతుబద్ధము ఇనిని నివృత్తించును. గర్భస్రావము గలిగించును. ఋతురక్తమును జారీ చేయును.

ఆకు లేక వేరు రసము యొక్క మోతాదు 2-3 తులములయెత్తు, వేరు చెక్క10 తులములయెత్తు. 60 తులములయెత్తు నీళ్ళలో వేసి నీరు సగముగురు వరకు కాచిన కషాయమును ప్రతి యరగంట కొకసారి 5 తులముల చొప్పున నియ్యనగును. దీని సారము (Fluid extract) అయిన యడల మోతాదు 30 మొదలు 60 చుక్కలవరకు ఇయ్యవచ్చును.

దీని ఆకుల రసములో కొద్దిగ సూరేకారము, రేవలచిన్ని అరగదీసిన చిక్కని గంధము పొత్తికడుపునకు పట్టువేసిన, మూత్రబద్ధమును విప్పి జారీ చేయును.

ప్రపౌండరీకము:- తామరదుంప చూడుడు.

ప్రబ్బలి చెట్టు:- Calamus rotung (A sort of rattan). సం. వేతస నిచుళ, మంజరీ, హిం. బేత్. దీని సమూల రసము లేక కషాయము కారముగ, చేదుగ నుండును.

వేడి జేయును, శ్లేష్మరోగము, నీరసము, మూలవ్యాధి, గుల్మరోగము, శూల, క్రిమి, ఉదర రోగము ఇనిని హరించును. రసపు మోతాదు పూటకు 2-3 తులములయెత్తు. కషాయపు మోతాదు పూటకు 2 1/2-5 తులములయెత్తు .

ప్రవహోదకము:- Current Water. త్రిదోషములను హరించును. లఘువుగ నుండును. ఆకలి బుట్టించును. ఇందుస్నానము చేయుట వలన శరీరమునందలి, శిరస్సునందలి దుష్టవేడిని తగ్గించి, శరీరకాంతి బుద్ధిబలము నిచ్చును. ఆయురారోగ్యమును కలుగ జేయును.

ప్రాత: స్నాన గుణము:- Bathing in the morning. బలము, దేహపుష్టి, జఠరదీప్తి, ఆప్యాయము, ఆరోగ్యము, ఆయుర్వృద్ధి, మనోంకాసము ంనినిచ్చును. పైత్యము, దేహమాలిన్యము, దుస్వప్నములు, చర్మరోగములు ంనిని పోగొట్టును.

ప్రాత: కాలపు ఉదకపానము:- Sipping of water early in the morning.
బంగారు, వెండి, రాగి, కంచు, అయస్కాంతము, ఇనుము, మన్ను, గాజు, పింగాణి ంనిలో దేనితోనైన చేయబడిన పాత్రలో రాత్రి పరుండబోవునపుడు ఉంచబడిన ఉదకమును రాత్రి నాల్గవ జామున సూర్యోదయము గాక మునుపు మలమూత్రము ంసర్జన సేయక ముందు పుచ్చుకొనిన మలమూత్రములను జారీచేయును.

అన్ని దోషములు, వాతపిత్త శ్లేష్మప్రకోపము, హృద్రోగము, కాస, శ్వాస, క్షయ, అశ్మరి, గ్రహణి, కార్శ్యరోగము, అతిసారము, అతిమూత్రము, ఆమము, ంశూచి, శూల, ప్లీహ, క్రిం, గుల్మము, ంసర్పి, కుష్ఠు, మూర్ఛ, పాండువు, హలీమకము, అపస్మారము, త్రింధ ంషజ్వరములు, అగ్నిమాంద్యము, పొత్తికడుపు నొప్పి, ప్రమేహములు, గజ్జలలో బిళ్ళలు, గళరోగము, శిరోరోగములు, కర్ణరోగములు, నాసికా రోగములు, నేత్ర రోగములు, ఇంద్రియ నష్టము, శ్వేతము మొదలగు సమస్త రోగములను హరించును.

సంతోషము, బలము, దేహపుష్టి, ఆయుర్వృద్ధి, ంర్యవృద్ధి. అరోగ్యము ంనిని నిచ్చును. నిరోగియయి నూరేండ్లు జీంచును మరియు ప్రాత:కాలమందు ముత్యపుచిప్పెడు నీళ్ళను ముక్కు రంధ్రముల వెంట పీల్చిద్రాంన ఇంద్రియస్కలనమును కట్టును. ఆయుర్వృద్ధి గలుగును. నిరోగియై యుండును.

దవడలయందు బుట్టుపదునొకండు రోగములు, దంతములయందు బుట్టు 8 రోగములు, చెవులయందు బుట్టు 26 రోగములు, నేత్రములయందు బుట్టు 90 రోగములు, శిరస్సునందు బుట్టు 21 రోగములు హరించును. ఉదక పాన క్రమము- రాత్రి సంగ్రహించి యుంచిన నీళ్ళు కాక వేరు నీళ్ళతో 1-2 మార్లు పుక్కిళించి రెండు చేతులను కడుగుకొని ఆ చేతులతో కండ్లు తుడుచుకొని ఆ సంగ్రహించి యుంచిన నీళ్ళను 3 అరపురిసెళ్ళ నీళ్ళతో నారంభించి క్రమక్రమముగ వృద్ధి చేయును.

అనగా కొన్ని దినములు 3 అరపురిసెళ్ళ నీళ్ళు, కొన్ని దినములు 4 అరపురిసెళ్ళ నీళ్ళు ఈ చొప్పున వృద్ధి చేయును దోసెడు నీళ్ళవరకు వృద్ధి జేసి మాసముల వరకు గాని,
6 మాసముల వరకు గాని, సంవత్సరము వరకు గాని, రోగాంతము వరకు గాని, యెల్లప్పుడుగాని జీర్ణశక్తి, దేహదార్ఢ్యము, ఆరోగ్యము మొదలగు వానిని గమనించి అనుదినము శ్రద్ధతో బుచ్చుకొనిన పైన జెప్పిన రీతిని ఆరోగ్యము మొదలగునం గలుగును.

పుచ్చుకొను నీళ్ళను తనకుడిచేతి పురిసెటిలో నుంచుకొని (పోసుకొని) కొద్దికొద్దిగ పానము జేయవలయును. ముక్కువెంట నీళ్ళు పీల్చడమును ఒకటి రెండు చుక్కలు నీళ్ళు పీల్చడముతో నారంభించి క్రమక్రమముగ నింపాదిగ హెచ్చించుచు అభ్యాసము జేసి ముత్యపు చిప్ప పట్టునన్ని నీళ్ళు అనుదినము ముక్కురంధ్రముల వెంట పీల్చి పైన జెప్పిన కాల పరింతి వరకు పానము జేయుచుండనగును.

ప్రాత:కాల ఉదకపానము సేయువారు ఉదయపు పూటను టీ, కాఫీ పుచ్చుకొనకూండుట ఉదకపనపు దినములలో రోగులు అనారోగ్యకర పదార్థములను పుచ్చుకొనకూడదు.

పేంఖణపు చెట్టు:- **Aglaia roxburghiana.** సం. ప్రియంగు, ఫలిని, వనితా, హిం. ప్రియంగు పూర్‌ప్రియంగు. దీని వేరు మాను చెక్కరసము గాని, కషాయము గాని, చేదుగ, వగరుగ నుండును.

వాతము, పైత్యము, రక్తాతిసారము, శరీర దుర్గంధము, చమట, దాహము, వాంతి, జ్వరము, రక్తదోషము, గుల్మము, ప్రమేహము ిినిని హరించును; బలము, కాంతి నిచ్చును. దీని ఫలములు, చలవ జేయును. మధురముగ, వగరుగ నుండును; మలబద్ధము జేయును;

కఫ పైత్యములను హరించును; గురుత్వముగ నుండును; బలము జేయును. రసపు మోతాదు 2-3 తులములు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు వరకు. చూర్ణపు మోతాదు 1-2 అణాల యెత్తు.

ప్రొద్దు తిరుగుడు చెట్టు:- **Croton plicatum. Helianthus annuas, Eng Sun flower.** సం. సువర్చలు, సూర్యభక్తా, హిం. హుర్‌హుల్, హుల్‌హల్. దీనిని సూర్యవర్తియని యందురు. చేదు, కారము రుచి, దీని సమూల రసము లేక కషాయము లేక చూర్ణము కుష్ఠు, క్షయ, గ్రహణి, మేహము, క్రిు, దగ్గులు ిినిని బోగొట్టును.

దీని ఎండిన కాడల ఆవాలతో కషాయము కాచి యిచ్చిన కుష్ఠువ్యాధి నివారణమగును. దీని యెండిన ఆకుల చూర్ణము కడుపు నొప్పిని పోగొట్టును. మూత్రమును జారీచేయును. చెంలో పోసిన చెంపోటు నివారణమగును. దీని సమూల కషాయముతో ఒత్తడుచ్చిన నరముల బలహీనము (**Nervous weakness**)ను పోగొట్టును.

సమూల రసపు మోతాదు పూటకు 3-4 తులములయెత్తు; కషాయపు మోతాదు 2 1/2- 5 తులములయెత్తు. చూర్ణపు మోతాదు 1 మొదలు 2 అణాల యెత్తువరకు.

బ

బండి యెక్కిన గుణము
బచ్చలి
బటాణీలు
బత్తాయి నారింజ పండు
బదినిక
బదినిక
బరివెంక చెట్టు
పలప పుణాయి
బలురక్కసి చెట్టు
బల్లి
బలురక్కిస చెట్టు
బలురక్కిసి పులప
బలుసు చెట్టు
బలుసు ఆకుకూర
బలుసు కాయకూర
బలుసుపండు
బసంగిరసంగి అనుదాన్యములు
బాడిద చెట్టు
బాడిదపువ్వు
బాతుగ్రుడ్డు
బాతు మాంసము
బాదము గంజి
బాదము నూనె
బాదము కాయలు
దార్లీబియ్యము
బాలబందకాడ
బాతింగోలు
బావంచాలు
బాంనీళ్ళు
బిడా లవణము
బియ్యపు కడుగు
బియ్యపురొట్టె
బియ్యము
బియ్యపు నూకలజావ
బిరుసయిన అన్నము
బిలంబి కాయలు
బీజపత్రము అను చెట్టు
బీరకాయ
బీరకాయ పచ్చడి
బీరకాయపొట్టు
బీరకు

బుగ్గనీరు
బుడమ కాయ
బుడమ తీగ
బుడమ వరుగు
బుడమలను ధాన్యములు
బుడ్డకాకర చెట్టు
బుర్రగుంజ
బుర్రబచ్చలి
బూడిద గుమ్మడి కాయ
బూడిద గుమ్మడి వడియాలు
బూరుగ చెట్టు
బూరుగ నీళ్ళు
బూరుగ దూదిపరుపు
బూరుగ పువ్వు
బూరుగ బంక
బూరెలు, పూర్ణపు బూరెలు
బెండకాయ
బెగ్గురుపక్షి
బెల్లపు సారాయి
బెల్లము
బేడిస చేపలు
బేదాన గింజలు
బొంత అరిటిపండ్లు
బొంత చేప
బొందుగ పువ్వు
బొక్కెన చెట్టు
బొగ్గులు
బొడ్డ చెట్టు
బొడ్డు పా◌లకూర
బొడ్డుమల్లె
బొద్దితీగె
బొప్పాయి చెట్టు
బొప్పాయి పండు
బొబ్బర్లు
బొమ్మ చెముడు
బొ◌మ్మడాలు అనే చేపలు
బోడతరము పెద్ద బోడతరము
బోడిఆవుపాలు
బోదారుశృంగి
బోళము
బ్రహ్మచెముడు

బ్రహ్మదండి చెట్టు
బ్రహ్మ మేడిచెట్టు
బ్రాంది

బ

బకనక్కెర చెట్టు :--నక్కెర చేట్టు చూడుడు.

బంగారు అరటిచెట్టు:--Yellow plantain tree.సంసువర్ణకదళీ.సువర్న రంభా.ఈ చేట్టు పసుపుపచ్చని రంగు గలది.దీని పండ్లు రుచిగ నుండును;చలువ జేయును, అగ్నిదీప్తి నిచ్చును; అధిక ఆహారాపేక్ష, దప్పిక, తాపము, కఫము ి ని నణుచుమను ; శుక్రమును వృద్ధి జేయును; గురుత్వముగ నుండును.

బంగారుతీగె చేరుకు :- చేరుకు చూడుడు.

బంగారు పళ్ళెమున భోజనము, దీని పాత్రతో నీరు, పాలు పుచ్చుకొనుట:-Taking food drinking water, milk & c. in a gold plate dish or Cup.దేహపుష్టి. ిర్య వృద్ధి, ఆయుర్వృద్ధి, సుఖము, కాంతి, ిని నిచ్చును; కండ్లకుచలవు , వెంట్రుకులకు బలము జేయును; ుక్కిలి ఆరోగ్యముగ నుండును.

బంగారపు భస్మము:- స్వర్ణభస్మము చూడుడు.

బంగారపు వరఖు :-Gold Leaves. అనగ మేలిు బంగారమును ుక్కిలి పలుచగ చేయబడిన రేకులు, కాశతో కూడిన సమధాతువు జేయుము; ిషదోషమును, పైత్యంికారము నణచును; ఇంద్రియ నష్టము కట్టును; దారుణ మేహముల ననుచును; హృదయము (Heart)నకు బలముజేయును క్షయ, నిస్త్రాణ (General debility) ినిని పోగొట్టును.

దేహపుష్టి, బలము, కాంతి, బుద్ధిబలము, జ్ఞాపక శక్తి, ిర్యవృద్ధి, కామము ినిని గలుగ జేయును, మనోల్లాసమును,ఆయుర్వృద్ధిని, ఆరోగ్యము నిచ్చును. దీనిని వేడిఅన్నముతో కలిపిగాని, లేహ్యములలో గలిపిగాని పుచ్చుకొననగును. మోతాదు పూటకు అరరేకు మొదలు ఒక రేకువరకు.

బంగారుగంధము (అనగ మంచిసానపై మెలిు బంగారును అరగదీసిన గంధము:- Gold grinded on stone in whet stone or hone. మేలిు బంగారమును నీళ్ళతోగాని, తేనెతోగాని గట్టిసాన (అనగ కురంజిసాన) ిద అరగదీసిన గంధము, దీనిని వెన్నతో గాని, నెతితో గాని వెన్న పంచదార లేక నెయ్యిపంచదారతో గాని, తేనెతో గాని దినమునకు రెండుపూటలను 20 లేక 40 దినములు సేనించిన ిచారపు పిచ్చిన పోగోట్టును.

మోదటికి సత్తువ, జ్ఞాపక శక్తి, హివృష్టి, కంతి, బలము, ిర్యవృద్ధి, కామము ని గలుగజేయును. మేహశాంతి జేయును, హ్డదయమునకు బలము నిచ్చును, ఆయుర్వృద్ధిని,ఆరోగ్యమునిచ్చును. మోతాదు పూటకు 1 మొదలు సుమారు 1 సం!! వరకు ప్రతి వుదయపు పూటను చనుబాలతో గాని, తేనెతో గాని స్వల్పముగ నరుగ దీసి యిచ్చుచుండిన నిరోగులను చేయుటయేగాక బలము, పుష్టి, ఆయురారోగ్యము నిచ్చును.

బంగాళాదుంపలు:- ఆలుదుంపలు చూడుడు.

బండారు చెట్టు:- **Cinchona excelsa.** దీని మానుచెక్క చేదుగ, వరువుగ నుండును, దీని రసము లేక కషాయము గ్రహణిని, రక్త గ్రహణిని కట్టును. శీతపైత్యమును హరించును , రసముయొక్క మోతాదు పూటకు 2-3 తులములయొత్తు, కశాయపు మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యొత్తువరకు.

బండిగురింద చెట్టు:- **Adenanthera pavonia- big variety** సం*మాధి, వాసంతికా. హిం*నెవారీ,వాసంతీ ఇది పెద్ద వృక్షము . దీని చెక్కకషాయము బిగదీయును (**Astringent).** బలము జేయును. ప్రాణమును క్షీణింపజెయు నీళ్ళిరెచనములు, రక్త గ్రహణి ినిని కట్టును. దిని ితులు చూర్ణములో నీళ్ళుకలిపి నొసట (**Forehead**) పట్టువేసిన అలసటబడుటవలనను; చలి, వాన, యెండలో తిరుగుటవలనను గలిగిన తలనొప్పి నిమ్మళించును.

వృషణములపైన బూసిన వాని వాపు, నొప్పి నయమగును, ిని చూర్ణము 60 గోధుమగింజల యెత్తు వెడినీళ్ళతో లొపలికిచ్చిన వమనములగును. దీనిని పెద్ద గురింద అనియు నందురు. మోతాదు 2 1/2 మొ!! 5 తు!! యెత్తు వరకు. దీని పువ్వులు మనోహరముగ నుండును. కఫవాతములను, నేత్రరోగములను బోగొట్టును, మదనోద్రేకమును గలుగ జేయును.

బండియెక్కిన గుణము :- **Going in a cart,** శకటా రోహణము చూడుడు.

బచ్చలి:- **Basella alba. Brubra. Eng. Indian Spinach.** సం*ఉపోదకి, లోణి, హిం*పోయి కాశాక్, నోనియా దీని తీగలు ఎరుపు, తెలుపు 2 రకములు గలవు, దీని యాకులు, కాడలు క్రమముగ వండినకూర రుచిగ, స్వాదుగ నుండును. చలువజేయును.

ిరెచనము గించును. మేహము, మేహవాతము, పైత్యము, దగ్గు, శ్లేష్మము, రక్తపైత్యము, మదము, తాపము, దాహము, ిని నణచును, ిషమును గొట్టును, జఠరదీప్తినిచ్చును, ిర్యపుష్టి జేయును. గాని జ్వరము మొదలుగ రోగములచే బాధాపడువారికి అపద్యమైని. ఈ బచ్చలి జాతిలో మట్టుబచ్చలియని దుబ్బులు పేరిగెడి యొక జాతి గలదు. అదిన్నీ బచ్చలివలెనే వండుకుతిందురు.

పైగుణములే దీనికిన్నీ కలవు. దీనికి ిరుగుళ్ళు నీళ్ళలో కొద్ది వుడికించి పారవంచుట, పులుసు పెట్టుకొనుట, ఆవపెట్టుట, యెండు, పచ్చి ిరపకాయలు వేసి వండుట, నువ్వుచెట్టు సమూలము కాల్చి చేసిన క్షారము. దీని యాకుల రసము గాని, యాకునూరిన ముద్ద గాని కాలినచోటపైనపూసిన మంట నణచును.

మంటలుగల పొక్కులు (Erysipelas) ను మాన్పును. దీని యాకుల తేలిక కషాయము మూత్రమును జారిచేయును. మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు చొప్పున దినమునకు రెండు పూటల నియ్యనగును. ఆకునూరి కణతలకు వేసిన తలలోనుండెడు తీవ్రమైన వెడితగ్గును.

నిద్రపట్టును. కతీరా అనగా బాదాంజిగురును దీనియాకు రసము పోసి నూరి మాత్రగట్టి యిచ్చిన నోటివెంట పడెడు రక్తమును కట్టును. మాత్రప్రమాణము సెనగగింజలం తేసి పూటకు 2-3 యియ్యనగును. దీని పువ్వులు, కాయలు కూరవండుకుని తిందురు, రుచిగా నుండును శ్లేష్మము, వాతముజేయును గురుత్వముగ నుండును.ఆపధ్యమైనది దీనికి ౦రుగుళ్ళు పైన చూడుడు.

బటాణీలు:- Pisum, Sativum, Eng, Peas. సం*కలాయ, హిం*సతీనా, మఠర్, ిని వేయించి పైపొప్పర తీసివేసితిందురు. కమ్మగ, తియ్యగ కొద్ది నగరు గలిగియుండును, చలువ, వాతము జేయును. పైత్యము, కఫము ిని హరించును. ీర్యవృద్ధి, బలము, దెహపుష్టి జేయును రక్త దోషమును పోగొట్టును.ఆమ్లదోషమును కలుగ జేయును ౦రేచనము జేయును.

రక్తోద్రేకమును శాంతిపరుచును; పచ్చి బటాణిలను కూరలలో వేసుకుందురు. రుచిగ ఆరోగ్యముగ నుండును. బటాణీలు కఫపైత్యమును వృద్ధిపరుచునని కొందరు అందురు.

బత్తాయి నారింజ పండు :-Batavia orange.ఇది తియ్యగ, రుచిగ కొద్ది పులుపు గలిగియుండును. చలువ, మేహశాంతి జేయును; రక్తములోని అతివేడిని, పైత్యమును, కాకదగ్గును అణచును. జబ్బుపడి లేచినవారికిని, నీరసదేహూలకును రక్తవృద్ధి
గలుగ జేయును, రుచిబుట్టించును.

మూత్రము గా౦ంచును; (Typhoid) జీర్ణజ్వరములు మొదలుగ జ్వరములయంగు ఆహారముగ దీని రసమును యిచ్చుటకు అనుకూలముగ నుండును,హృదయమునకు బలము జేయును, నీరసదేహులకు దీని రసములో (Glucose)కలిపిగాని, కలుపకగాని వాడదగియుండును. బలము, పుష్టి, రక్తవృద్దీ, ఆరోగ్యమునిచ్చును వారిశ్లేష్మ రోగులకు జబ్బు జేయును. దీనికి ౦రుగుళ్ళు మొదలగువానిని గురించి నారింజపండు చూడుడు.

బదినిక:- Lemodorum spatulatom. సం*వృక్షరుహ, శేఖరీ, వృక్షభక్ష, ఇద అనేక వృక్షములయందు లేచును. యి౦ అనేక రకములు గలవు. చెట్లనుబట్టి గుణభేదము గలిగియుండును, చలువ జేయును; ౦రేచనబద్ధము జేయును. వ్రణములను,౦షమ వ్రనములను, గాయములను మాన్పును దీని చూర్నమును తేనెతోగలిపియిచ్చిన పైత్యము, మతిచాంచల్యమును అణచును.

అనేక రంగులు పూయును. బంగారు వన్నె గల దీని పువ్వుల చూర్నము తేనెతో నిచ్చిన క్షయ, ఉబ్బసపు దగ్గు, పిచ్చి మానును. చూర్నపు మొతాదు 2 మొదలు 4 అణాల యెత్తువరకు. వాతకఫములను హరించును. రక్తమును శుభ్రపరుచును, ౦షహరము, కషాయపు మోతాదు 3 మొదలు 6 తులములవరకు. తాంత్రికులు దీనిని శుద్ధిగాతీసి పిశాచబాధలకు నుపయోగింతురు.(తరువాయి బదనిక కూడ చూడుడు).

బదినిక:- Lemodorum spatulatum, సం* వృక్షరుహా, వృక్షాదదీ,హిం* బందాల్, యీతీగె మాఁఒడి,చింత, ముషిణి మొదలుగ ననేక చెట్ల కొమ్మలయందు పుట్టి వేళ్ళు లెకుండ గాని పెరుగును, బదినికలన్నియు ఒకే ఁధముగ నుండునుగాని రంగులు భేదములు గల పువ్వులుగలిగియుడును.

దీనిరసము లేక కషాయము చేదు, వగరు, తీపి రుచులు గలిగి యుండును గాని వృక్షభేదములనుబట్టి రుచిగుణ భేదము గలిగియుందడును. చలువ జేయును; గాయములను, వ్రణములను మాన్పును; కాయసిద్ధి గలిగించును; ఁరేచనబద్ధము జేయును, దీని చూర్ణము తేనెతో నిచ్చిన పైత్యము, మతిచాంచల్యమును శాంతింపపరుచును;

బంగారువర్ణ్ములు గల దీని పుష్పములను, చూర్ణమును తేనెతోనిచ్చన క్షయరోగము, ఉబ్బస రోగము , పిచ్చి కుదురును, భూతబాధలను నివారణ జేయును, రసపు మోతాదు 2-3 తులములఎత్తు, కషాయపు మోతాదు 2- 2 1/2 మొదలు 5 తులముల ఎత్తువరకు. చూర్ణపు మోతాదు 2 మొదలు 4 అణాలు ఎత్తువరకు.

బరివెంక చెట్టు:- Trophis aspera, Streblus aspera. సం *శాఘోట, శ్వాఘోట హిం* సహోరా, సిహోడా, దీనిని బఱెంక చెట్టనియు, బరింక చెట్టనియు నందురు. దీని ఆకులు గరుకుగ నుండును. దీని మానుచెక్క, ఆకు ఁని చుర్ణము లేక కషాయము కుష్టురోగమును బోగొట్టును, పైత్యము జేయును.మెక యొక్క పాలను హరింప జేయును, చూర్ణపు మోతాదు 2 అ!! మొదలు 4 అణాలు యెత్తువరకు, కషాయపు మోతాదు పూటకు 2-1/2 మొదలు 5 తులముల యెత్తువరకు.

దీని పాలను పుదయము ననేగుడ్డకుపట్టించి, వేసిన కంతులు, గవద బిళ్ళలు హరించును.దీని పుడక దంతధావనకు ఁక్కిలి యుపయోగకరము. దీని ఆకులో కండ్ల రెప్పలు లోనగు కూనలకు వ్రాసిన (Rubbing)3-4 దినములకొకసారి యఁ హరించును. దీనిపండ్లు మధురముగ నుండును, కఫషిత్తములను హరించును, మేహశాంతి జేయును.

పలపపుణాయి: -శుఖజీరకము చూడుడు.

బలురక్కసి చెట్టు:- ఏనుగచెఁ చామ చూడుడు.

బల్లి:- (lizard) దీనిని కొన్ని గ్రంధి దినుసులతో లేహ్యము చేసి యిచ్చిన కుష్టురోగము, సుఖరోగములు నివృత్తించును, ఆకుపచ్చని బల్లుల మాంసము కుష్టురోగము, గండమాల, వ్రవనములు ఁనిని జయించును.

బలురక్కిస చెట్టు:- Argemone mexicana, Eng, Yellow thistle, Prickly or Mexican poppy. సం*స్వర్ణక్షీరి, స్వర్ణదుగ్ధ, శృంగాలకంటకి, హిం*చోక్, కుట్టెలా, యిదియే యూలికా కంకుష్టము, దీనిని కొన్ని ప్రదేశములలో నులిపుచ్చనియు, పిచ్చికుసుమ లేక వెఱ్రికుసుమ చెట్టనియు నందురు. ఇది పసుపు పచ్చని పువ్వులు పూచెడు ముండ్ల చెట్టు.ఏ టేట లేచును, దీనిపచ్చని పాలు కండ్లలో

వేసిన కండ్ల కలకలు, పురాన నేత్రరోగములు హరించును. పైన పూసిన సవాయి పొక్కులు, ప్రణము, ఇతర పొక్కులు, గాయములు, కొట్టుకోని పొవుట ఁనిని మాన్పును, దీని సమూలపు రసము లోపలికిచ్చిన

మూర్చారోగము నివృత్తించును. ిరేచనము జేయును. నొప్పిని హరించును; నిద్రదెచ్చును, సమూలమును నూరి కట్టిన మొండివ్రనములు మానును. పచ్చివేరు నూరిపెట్టిన తేలు ిషము హరించును.

దీని ిత్తులనుండి తీసిన చమురు కుష్టు, పుర్రి మాద, ఇతర చర్మరోగములు, ఎండవలన గలిగిన తలనొప్పి ీనిని హరించును, లోపలికిచ్చిన ిరేచనము జేయును. దేహములోని మలములను వెడిలించును.

పంచదార గడ్డీంద ఈచమురు 30 చుక్కలు వేసి యిచ్చును కడుపు నొప్పి, పోట్టలోని వ్యాధులు శీఘ్రముగ ింతగ నిమ్మళించును, రోగికి ిరేచనమగును, మంచి నిద్రపట్టును, దీనిసమూలపు తేలిక కషాయము మూత్రకారి; మూత్రబద్ధమును ిడిపించును, దీని యొడించిన పాలు ఉబ్బు, ఉదరరోగము, చర్మరోగములు ీనిని హరిచును. దీని గింజలలో నల్లమందువంటి ిషమున్నది, ీనిని ఇపికేక్వనాకు మారుగు వాడుదురు.

వాంతి చేయును. సమూలరసపు మోతాదు 1-2 తులములు యెత్తు, కషాయపు మోతాదు 2-1/2 మొదలు 5 తులములు యెత్తువరకు, చమురు మోతాదు 10 మొదలు 30 చుక్కలవరకు.

బలురక్కిసిపులప:- Soured curry of the tender leaves of do.

బలురక్కస లేతఆకులు చల్లలో ఊరించి రసవర్గములతో చేసినది తేలికగ నుండును, పైత్యము జేయును. కఫమును, వాతమును, కడుపులో బల్లను శింప జేయును, పులియజేయు క్రమమును గూర్చి కసింందపులప చూడుడు.

బలుసు చెట్టు:- Webera Tetranda. Canthium parviflorum.

సం* బలాకా, భారవాజీ, వృక్షగంధిని, దీని వేరు లేక మానుచెక్క లేక ఆకులకషాయము అతిసార ిరేచనములు, రక్తగ్రహిణి, నీళ్ళ ిరేచనములు ీనిని కట్టును. వేరురసము లేక కషాయము క్రింని జంపును. వేరురసపు మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు. వేరు, చెక్క, ఆకు ీని కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు.

బలుసుఆకుకూర:- Curry of the leaves of do. రుచిగ, కొద్ది పగరుగ నుండును.

మేహశాంతి జేయును; గ్రహిని రోగములను, ింశతి మేహములను,
పైత్యములను జెయించును, జ్వరమును హరించును, పులుసు చేసి వండిన దీనియాకులకూర గ్రహిణి, రక్తగ్రహిణి రోగులకు ిక్కిలి పథ్యముగ నుండును.

బలుసు కాయకూర :- Curry of the young fruit of do. వగరుగ, రుచిగనుండును.

కొద్ది వేడి, ీర్యముయొక్క చలువను, కఫవాతమును గొట్టును, మేహములను హరించును.

బలుసుపండు:- Fruit of do. వగరుగ, మధురముగ నుండును, వాతము, పైత్యము, మేహమును శింపజేయును, పథ్యమైనది.

బసంగిరసంగి అనుదాన్యములు:- A sort of paddy. 4 మాసములకు పండెడు తేలిక పంట

ధాన్యములు గనుక ీని బియ్యపు అన్నం రుచి తక్కువ, బలము తక్కువగ నుండును. గనుక మంచింకావు, మరియు ధాన్యములు చూడుడు.

బాడిద చెట్టు:- Erythrina indica. సం*పారిబద్ర, రక్తపుష్పక, బహుపుష్ప హిం*పర్హద్, ఇది ఎరుపు, తెలుపు రెండుజాతులు, తెల్లపువ్వులది శ్రేష్టము, దీని చెక్క లేక ఆకురసము లేక కషాయము వగురు, కరాముగ నుండును. కఫము, వాతము, ప్రమేహము, సుఖరోగము, ఁషదోషము, క్రిఁ ఁనిని హరించును, పైత్యము జేయును.

దీపనపాచనములను గలిగించును, రసపు మోతాదు 2-3 తులముల యెత్తు, కషాయపు మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు, దీని రసము చెఁలోబోసిన చెఁ
పోటు తగ్గును. దీని చెక్క చూర్ణము పంచదార కలిపి సేఁంచిన సవాయి మచ్చలు, పుండ్లు, మేహపొడలు హరించును.

మోతాదు 2 అణాల యెత్తు, దీని ఆకు మూత్రమును జారిచేయును, గర్భస్రావమును గలిగించును, ఁరేచనము జేయును, దీని చెక్క గ్రహణిని కట్టును. దీని ఆకు, చెక్కరసము రాసిన కురుపులు, వ్రనములలో క్రిములను జంపి మాన్పును; దీని ఆకునూరి కట్టిన బిళ్ళలను హరింప జేయును; తెల్లబాడిదపు లేతవేళ్ళను నూరి చల్లని ఆవుపాలలో గలిపి సేఁంచిన ఁర్యవృద్ధి జేయును.

బాడిదపువ్వు:- Flowers of do. దీని రసము లేక కషాయము వగరుగ నుండును; కడుపులోని బల్లలను హరించును; తీవ్రములగు శూలలను జయించును; పువ్వును నూరి కుంకుడు గింజంత వుదయ సాయంకాలముల తిను చుండిన గుల్మము, శూల, అగ్నిమాంద్యము హరించును; పథ్యము జాగ్రత్తగా చేయవలెను.

బాతుగ్రుడ్డు:- Duck egg. రుచిగ నుండును; దేహపుష్టి, బలము ఁనిసిచ్చును; అజీర్ణము జేయును, దీనికి ఁరుగుళ్ళు కోడిగ్రుడ్డు చూడుడు.

బాతుమాంసము:- Duck-wild and tama-flesh of. అడఁ బాతు మాంసము చలువజేసి ఆర్చును; తాజా(Refresh) పరచును; రక్తమును బుట్టించును; బలఁచ్చును; గురుత్వముగ నుండును. పేంపుడు బాతు మాంసము కాకజేయును; దేహపుష్టినిచ్చును; వాతమును బోగొట్టును; గురదాల (Kidneys) కు, ముంతగుండె (Heart) కు, రొమ్ము (Chest) కు బలము జేయును;

పుంస్త్వమును హెచ్చించును. జీర్ణమగునేని అన్ని మాంసములకంటె మంచిది. దీని ప్రక్కలమాంసము మంచిది, మంచి రక్తమును బుట్టించును, తక్కిన భాగముల మాంసము ఆలస్యముగ జీర్ణమగును; తలనొప్పి దెచ్చును. ధీనికి ఁరుగుళ్ళు 1 సిరకా, 2 శికింజిబీను, 3 శొంఠి, 4 అల్లము.

బాదము గంజి :- Almond cunjee. బాదము పప్పు నీళ్ళతోనూరి నీళ్ళతో పలుచగా గలిపి నేతితోపొగచి యుడికించినది కాకజేసి చలువ జేయును; పొట్టకు బలఁచ్చును; తేనెతో గలిపి పుచ్చుకొనకూడదు.

బాదము నూనె:- Almond Oil. మృదువు పరచును; క్షయ, దగ్గు ఁనిని బోగొట్టును; మూత్రపుసంచిలోని పుండ్లను మాన్పును; మెదడు (Brain) ,గుండెలు (Chest), హ్రదయము

(Heart) , కండ్లు (Eyes) ీనికి మేలుజేయును, మోతాదు2 డ్రాములు మొదలు (120 చుక్కలు) 1/2 ----------- వరకు.

దీనితో తలయంటుకొనిన లేక మాడ పట్టు (Crown of the Head) న మర్దన జేసిన తలలోని పోటు, దుష్టవెడిు, ుకారము నణచును; నేత్రములకు మేలుజేయును.

బాదముకాయలు:- Amygdalus communis & prunus amygdajus.Eng. Almonds sweet. సం*వాతవైరి, బాదామ, నేత్రోపమ. హిం* బాదామ్, నవ్వు సమశీతోష్ణమైనది క్రొత్తకాయలలోనిపప్పు శ్రేష్ఠమయినది; వేడిజేసి చలువ జేయును;

ీర్యవృద్ధి, శరీరపుష్టి జేయును; మేహవాతమునణచును; రొమ్ముకు (Chest)బలుచ్చును; మూత్రపుసంచిలోని పుండ్లను మాన్పును; అన్ని అవయవములకు సత్తువ జేయును; గొంతుకను, రొమ్మునుమృదువు పరచును; దగ్గు, కార్జపు (Liver) నొప్పి, క్షయ ీనినణచును; మంచియింద్రియమును బుట్టించును; పొట్టకు, గురదాలకు (Kidneys)బలము జేయును; వాతమును హరించును;

పండ్ల నొప్పి, ద్వంద్వ గుణము, దేహము ఆర్చుకొనిపోవడము, శిరోరోగము ీనిని పోగొట్టును; పొట్టుతీసిన బాదముపప్పు ీర్యవృద్ధి జేయును; ుడిచి ుడిచి వచ్చు జ్వరమును పోగొట్టును. దీని పాలు లేక తీసినరసము పైన బూసిన పొక్కులు బొటిమలు హరించును, మంచి బాదముపప్పు నీళ్ళతో నూరి తీసినపాలు లేక రసము లోపలికిచ్చిన బొట్టుబొట్టుగా పడెను మూత్రము కట్టును; మూత్రముగాంచును.

బాదముపప్పు పైత్యమును హెచ్చించును; పొట్టకు నీరసము దెచ్చును. దీనికి ురుగుళ్ళు 1 రూీమ స్తకి, 2 శర్కర,3 అంజూరుపండ్లు, 4 నేతిలో వేయించడము, చెడిపోయిన పప్పు చేదుగనుండును; ఇది తినడము వలన జబ్బుజేయును.

దీనికి ురుగుడు పులుపువస్తువులు బాదము కాయలపెచ్చులు కాల్చినమసితో పండ్లుతోున పండ్లనొప్పి, దంతరోగములు నివారణమగును.

5,6,7,8 బాదంపలుకులను నీళ్ళలో నానవేసి పొట్టుతీసివేసి, యిందులో సుమారు ఒక 1/2 తులం గసగసాలున్నూ వేసి నీళ్ళతో 2-3 పర్యాయములు నూరి పాలుతీసి ఇసుప మూకుడులో పోసి కాచి చిక్కపడేవరకు పటికి, పంచదారచూర్ణము, 2 యాలక్కాయలచూర్ణము వేసి గరిటితో త్రిప్పుచు దగ్గరపడు నప్పుడు కొద్దిగ మంచి నేయినివేసి దింపుకొని పరగడుపున పుచ్చు కొనుచుండిన ీర్యవృద్ధి, బలము, బుద్ధిబలము, ఆప్యాయతను యిచ్చును నరముల బలహీనతను నీరసమును పోగొట్టును. చేదు బాద చూడుడు.

దార్లీబియ్యము:- యవలు చూడుడు.

బాలబందకాడ:- చవులపిల్లితీగె చూడుడు.

బాతింగోలు:- Balsdinodendron myrrh-resin of . Eng. Myrrh. సం* బోళ, గంధరస. హిం*బోల్ దీనిని బోళమనియు నందురు. సువాసన, వగరు, చేదుగలిగియుండును; రక్తవాతము, కంతులు, పొత్తికడుపులో బుట్టెడు శూలలు, మూలవ్యాధి, శూలలు గ్రంధులు, గ్రహిణి, గుల్మలు, వ్రణములు ీనిని బోగొట్టును; జఠర దిప్తినిచ్చును; ీర్యమునకు చలువజేయును;

పైత్యము నణచును; కాకజేయును; నరములకు సత్తువజేయును; బలముచ్చును; శ్లేష్మమును, కఫమును వేడలించును; ురహతాపజ్వరమును బోగొట్టును; హృదయమునకు మేలుజేయును; సంతోషముచ్చును; దీనిని నిమ్మ పండ్ల రసముతో నూరి బలమైన కవుకుదెబ్బలకు పట్టువేసిన నొప్పి తీయును;

గడ్డలకు, కంతులకు పట్టువేసిన వానిని హరించును;క్షయ, దగ్గు, ఉబ్బసము, పురాణపు దగ్గులు, అతినీరసము ీనిని బోగొట్టును గాని హఠాత్తుగ కాకజేసి నాడిలో వేగము పుట్టించునుగాన అట్టి రోగులకు జాగ్రత్తతో వాడతగియుండును.

దీనిని సారాయి (Alchohol) లో గలిపి పైనపూసిన చిగురువాపు, వ్రణములనుండి దుర్గంధము గల రసికారుట ీనిని బోగొట్టును, మరియు కుసుమ రోగములు, యోరోగములు, మొదలుగ గర్భాశయ దోషములను హరించును;

లోపలికిచ్చు మోతాదు 15 మొదలు 20 గోధుమగింజల యెత్తువరకు, 2 వంతులు బాళింతబోలు,1 వంతు నల్లమందు, 1 వంతు రససింధూరము వేసి కొద్దిగ నీళ్ళుతో మృదువుగ నూరి కందిగింజలం తేసి మాత్రలు జేసి పూటకొక మాత్ర లేక 2 మాత్రలు చొప్పున దాల్చినచెక్క రసముతో నిచ్చిన గ్రహిణి, రక్తగ్రహిణి, నీళ్ళు ురేచనములు, కాకు రేచనములు కట్టును.

బావంచాలు:- Psoralea conlifolia. Vernonia anthelmintica. Trifolium unifolium. Eng. Pabchi seeds. సం* సోమరాజీ, వాకూచీ, కుష్టాఘ్నీ, హిం*బావచీ, ీనిని బావంచిగింజలని, క్రాలుగెచ్చ ుత్తులని, కారుగెచ్చ ుత్తులని, కారుబోగిుత్తులని, కాలగింజలని యందురు.

చేదు, కారము, స్వల్ప తీపి రుచులుగలది. ీనిని లోపలి కియ్యవచ్చును; పైన పూయవచ్చును; ఇు సువాసనగలిగి చేదుగనుండును; ీని చుర్ణము లేక రసము లేక కషాయము వాతము, కఫము,క్రిుు, పైత్యజ్వరము, కుష్టు, శ్వేత కుష్టు, దద్దుర్లు, చిడుము, దురద మొదలగు చర్మరోగములు హరించును; పొట్టకు బలము జేయును; మూత్రము గాుంచును;

దేహము లోని మలముల వెడలించును; ఇంద్రియపుష్టి జేయును; రక్తపిత్తము, వాతరక్తము,పాండుపు, ఉబ్బులు శుంప జేయును. శ్వాస, కాసలను హరించును.బావంచాలు,సుగంధి,ీని కషాయము పూటకు 2-3 చొప్పున సేుంచుచుండిన సవాయిరోగము పోగొట్టును.

మరియు బావంచాలు చంద్రచెక్క, పుసిరిక పప్పు సమభాగము కషాయము పూటకు 2-3ల చొప్పున కొంతకాలము సేుంచు చుండిన శ్వేతకుష్టులు పోగొట్టును. బావంచాలు, పిండితో గల సమభాగ చూర్ణమును పూటకు 2-3 అణాల యెత్తుచొప్పున సేుంచు చుండిన చెవుడు మానును.బావంచాలు మజ్జిగతోగాని ఆవుపించి తముతోగాని నానబెట్టి నూరి శరీరమునకు పూసుకొనిచుండిన చర్మరోగము మానును.

చూర్ణపు మోతాదు పూటకు 1 అణా మొదలు 3 అణాల యెత్తువరకు. నీళ్ళతో నూరి తీసిన రసపు మోతాదు 1-2 తులములయెత్తు కషాయము మోతాదు 2- 1/2 - 5 తులముల యెత్తు.

బాంనీళ్ళు:- Well Water.కొంచెముప్పగ, తియ్యగ నుండును, వేడిజేయును, శ్లేష్మమును, వాతమును పోగొట్టును, జఠరదీప్తి నిచ్చును రేచనము గాంచును, పైత్యము జేయును.

బిడాలవణము:- Vitsalt. సం*ండ్ లవణ, కృష్ణలవణ, హిం. కాలా నమ్మక్; ఇది కొద్ది యెరుపుగా కొంతి బూడెదవర్ణముగా కలిసి అక్కడక్కడ మోరు గలిగియుండును, దీని చూర్ణము జఠరాగ్నిని వృద్ధిబొందించును; హృద్రోగము, వాతము, మలబద్ధము, కడుపుబ్బు, అమశూల, శ్వాస, కాస, అరుచి ంనిని జయించును, వేడిజేయును, దీనికి రుగుడు మొగలిచన్నులరసము మోతాదు పూటకు 2 మొదలు 4 చిన్నములయెత్తువరకు.

బియ్యపు కడుగు :- Rice washings.బియ్యము కడిగిన నీళ్ళకు కడుగు అనియు పసగడుగనియు అందురు. ఈనీళ్ళతో పంచదార కలిపి పుచ్చుకొనిన మూత్రము జారీయిగును, నీరుడు చురుకుకట్టును, చలువ జేయును; తాపము, దప్పి తగ్గును. ఎక్కువ త్రాగిన జలుబు జేయును.

బియ్యము మొదట గడిగి దీసిన కడుగు బుచ్చుగొనిన రక్తపైత్యము, అగ్నిమాంద్యము, అతిసారము, మేహమును జయించును. రెండవ మారు కడిగి తీసినది కుష్ఠు,ప్రమేహము, షము, రక్తపైత్యము ంనిని శంపజేయును. వేసంకాలమున ఎండ తగిలిన వారికి గలిగిన ఆయాసము మొదలగు బాధల నణచును, మోతాదు 4 మొదలు 20 తుల్మల యెత్తువరకు.

బియ్యపురొట్టె:- Rice bread.వరిపిండిలో ముందుగ వేడినీళ్ళుపోసి పిసికి అందులో కొద్దిగ నెయ్యి వేసి మెదిపి చేసిన రొట్టె మృదువుగ, రుచిగ నుండును, త్రిదోషహరమై యుండును. కాకజేసి చలువ జేయును, బలంచ్చును, కష్టపుపని జేయువారి కనుకూలముగ నుండును. నీళ్ళతో చేసిన రొట్టె గురుత్వముగనుండి కడుపునొప్పి దెచ్చును, దీనిని రుగుళ్ళు 1 జీలకర్ర, 2 పుదీనా.

బియ్యము:-Oryza sativa. eng. Rice. సం* తండుల హిం*చావల్, పచ్చిం తినుటవలనఅగ్నిమాంద్యము, పాండురోగమును బుట్టించును, ప్రేగులలో సుద్దబుట్టించును, దీనికి రుగుళ్ళు 1 పెరుగు,2 పాలు గలిపిన నీళ్ళు అన్నము చూడుడు.

బియ్యపునూకలజావ:- Rice grits gruel. బియ్యమును కొద్దిగ వేసి నూకలుగ సిరి పిండితీసివేసి ఆ నూకలతో పలచగ జావకాచినది రుచిగ నుండును. మేహశాంతి, పైత్యశాంతి జేయును. దాహము, తాపము, శోష నణచును, మూత్రముగాంచును
బలము జేయును, జ్వరపడి పథ్యముయిచ్చుటకు అనగా అన్నము పెట్టుటకుముందు ఒకటి రెండు దినములు ఈ జావ యిచ్చిన తేలికగ జీర్ణమై ఆరోగ్యము నిచ్చును.

బిరుసయిన అన్నము :- Imperfectly boiled Rice.మూత్రపురీషములను బంధించును, అరుగకుండ నుండును, రోగమును, ఆమంకారమును గలుగజేయును, నీరసమును దెచ్చును, దీనికి రుగుళ్ళు అన్నము చూడుడు.

బిలంబికాయలు:- ిళంబికాయలు చూడుడు.

బీజపత్రము అను చెట్టు:- Kalanchoe laciniata, Cotyledon laciniata.

సం*హేమసాగర, హిం* హేమ్‌సాగర్, దీనిని పత్ర బీజమన, గాయపాకు చెట్టని, తురకములో జక్మేహయాతని పెర్లు గలవు, దీని ఆకుల ింద మొక్కలు మొలుచును, ఆకుల రసము చలువజేయును. దేహపుష్టినిచ్చును.

దీని ఆకులు పచ్చడి చేసిగాని పప్పులోవేసి వండిగాని పుచ్చుకొనిన మూలవ్యాధి బాధ నణచును, మేహశాంతి, పైత్యశాంతి జేయును. దీని ఆకురసముగాని నూరిన ముద్దగని గాయములను, తేలుిషమును మాన్పును, ఆకు కాడలు నూరికట్టిన వ్రణములను, పుండ్లను మాన్పును. గాయమును త్వరగ కలుసుకొని పుండుగాకుండ మాన్పును, వాపుతీయును, ఇరుకు నొప్పులను హరించును.

బీరకాయ:- Luffa acutangula. Eng. Sharp angled cucumber, సం*కోశాతకీ, హేమపుష్పికా, ధామార్గ: హిం*తోరాయీ. దీని కూర రుచిగ నుండును; చలువ జేసి నీరు పట్టును; వాతపైత్యములను శింప జేయును; పొట్టను మృదువు పరచును; తేలిక నిచ్చును;

జఠరపుష్టిని, పుంసత్వమును నిచ్చును, కుక్షిరోగములనన్నిటిని జయించును; కుష్టు, మేహము, క్షయ, శ్వాస, కాస, అరుచి, సెగరోగము, శ్లేష్మరోగము, కాకజ్వరము ినికి మేలుజేయును; కొద్దిగ కాకజేయును;

దీనికి ిరుగుళ్ళు 1 నెయ్యి, 2 మాంసము, 3 గసగసాలు (Spices). ఇది అన్ని రోగములకు పథ్యముగానుండును. బీరకాయలో అనేక భేదములున్ననూ గుణములో సామాన్యముగా సమానముగ నుండును.

బీరకాయ పచ్చడి:- Pickle of do. స్వాదుగ నుండును; కఫమును హరించును, అరుచిని బోగొట్టును; జఠరదీప్తినిచ్చును; వేడిజేయును.

బీరకాయపొట్టు:- Dried scrapings of do. ఎండించి నేతిలో వేయించినది రుచిగానుండును, తేలికగా జీర్ణమగును, పథ్య మైనది.

బీరకు:- Leaves of do. దీని రసము లేక కషాయము వేడిజేసి నీరు పట్టును; శ్లేష్మమును పండించును; హరించును; ఉబ్బును బోగొపట్టును; చెదురక్తమును తీసివేయును; పైత్యమును హరించును; రసపు మోతాదు 1 మొదలు 3 తులముల యొత్తువరకు, కషాయపు మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యొత్తువరకు.

బుగ్గనీరు:- Spring water. లేక చలమనీరు నిర్మలముగా లఘువగా రుచిగా, చల్లగా నుండును; త్రిదోషహరమైనది; పైత్యశాంతి, మేహశాంతి జేయును; అగ్నిదీప్తినిచ్చును; ఆరోగ్య మైనది.

బుడమ కాయ :- **Bryonia callosa- green fruit of.** చేదుగ నుండును; జఠరాగ్ని నిచ్చును; పైత్యము, వాతము, మూలవ్యాధి, శూల, ఉదావర్తము, మూత్రకృచ్ఛ్రము, గుల్మ, మేహము ిని నణచును; మలమూత్రములను గాంచును;

పథ్యమైనది; లేతకాయ చేదుగ నుండి పైత్యమును హరించును. ముదురుకాయ చేదుగ పుల్లగా నుండి రుచి బుట్టించును; పైత్యము జేయును. పండుకాయ మేహశాంతి జేయును. మరియు పచ్చికాయలను ముక్కలు కోసి ఆముదము వేసి యుడికించి ఆ యాముదమును లోపలికిచ్చిన క్రిములు హరించును;

ిరేచనము గాంచును. ఈ కాయలలో కొన్ని పండినం తియ్యగా నుండును, వానికిన్ని పైగుణములే కలిగి యుండును, పచ్చికాయలను ముక్కలు కోసి తరుగు చేయుదురు. నేతిలో గాని, నూనెలో వేయించుకుని భోజనముతో తినిన పైరోగులకు పథ్యముగా నుండును.

మోతాదు రెండు మూడు తులముల యెత్తు. ఆయాముదమును గొప్ప మోతాదుగా గుర్రములకు పోసిన వాని కడుపునొప్పి మొదలుగు కడుపులోని వ్యాధులు నివారణమగును,రుచిబుట్టించును; లఘువుగ నుండును.

బుడమ తీగ :- **Bryonia callosa. Pubescent cucumis.** సం*చిర్భిటి, గోరక్షకర్కటి. హిం* కచరియా. దీని వేరురసము లేక సమూలరసము లేక కషాయము చేదు, వగరు రుచులు గలిగి యుండును. శ్వాస, గుల్మ, ప్లీహ, వ్రణము, ఉదరము, కాస మొదలగు రోగములు బోగొట్టును.

రసము యొక్క మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులములయెత్తు. ఆకు నూరికట్టిన వ్రణములు మానును.

బుడమవరుగు: -**Dried bits of do.** బుడమకాయలు ముక్కలుగచేసి ఎండించినం నేతిలో వేయించి పుచ్చుకొనిన జఠరధీప్తి నిచ్చును. వేడిజేయును. తేలికగ జీర్ణమగును, రుచిబుట్టించును, జీర్ణముగాంచును.

వాత శ్లేష్మ రోగములకు పథ్యమునకు వుపయోగించును, నూనెతో వేయించి పుచ్చుకొనిన అధిక జలపాన దోషమును హరించును.

బుడమలను ధాన్యములు:- **A sort of paddy,** ిని యన్నము యర్రగా నుండును. ిక్కిలి రుచిగానుండును, ఆలశ్యముగ జీర్ణమగును. రక్తపైత్యము, దాహము, మేధోరోగము, త్రిదోషములను హరించును; పాతగిల్లిన తరువాత నుపయొగించవలెను; పథ్యకరము, మరియు ధాన్యములు చూడుడు, జిలమలను ధాన్యముకూడ యివే గుణము మెట్టపంట యగుటవలెన మంచిం.

బుడ్డకాకర చెట్టు:- **A species of heart pea.** సం*సూక్ష్మమూలా, పల్లికాప్రియా, దీని వేరు లేక సమూల కషాయము లేక ఆకురసము జిగటగ నుండును; రక్తపైత్యము, మూత్రదోషము, కాిల, క్షయ ినినణచును; ిరేచనము జేయును. రసపుమోతాదు 1-2 తులములు, కషాయపు మోతాదు 2 1/2 మొ॥ 5 తులముల యెత్తువరకు.

దీని అకు నూరి కట్టిన వ్రణములు మానును. దీని ఆకు రసములో ఆముదమువేసి కాచి లోపలికిచ్చినను, పైన మర్దన చేసినను వాత మేహవాతపు నొప్పులు, నడుమునొప్పి నయమగును. దీని సమూలరసమును ఆముదములో లేక నూనెలో పోసి కాచి దేహమంతట బూసిన పైత్యసంబంధమగు దద్దుర్లు మొదలైనం మానును, సమూలమును నీళ్ళతో నూరి పట్టించిన వాత మేహవాతపు నొప్పులు కాళ్ళు చేతులు బిరుసుతనము (Stiffness) నయమగును.

ిని ఆకులు, బెల్లము, ఆముదములో వేసి కాచి ఆ యాకులను కండ్ల ిద వేసికట్టినను ఆ యాముదము కండ్లలో వేసినను కండ్లకలకలు ఎరుపులు నయమగును, సమూలము పాలలో ఊరనిచ్చి తీసికట్టిన వాపు తీయును; కఠినమగు గడ్డలు, మేహపు గడ్డలు ిని మంటలు, పోటు అణచును; మెత్తబడును; పగులును.

బుర్రగుంజ:- Pulp in a palmyra nut. తాటి టెంకలోని గుంజు మధురముగ నుండును; వాతపథ్యమును, మేహమును, పైత్యమును బోగొట్టును; మూత్రము గాంచును; రక్త పైత్యము నణచును; ిర్యపుష్టి, చలవ గురుత్వము, శ్లేష్మము జేయును, దీనికి ిరుగుడు బియ్యపు కడుగు.

బుర్రబచ్చలి:- Cissus sitosa. Vitis.S. హిం* హర్వాల్. దీని ఆకులు దళసరిగ, కొద్ది పులుపు, కారముగ నుండును. ినికి ఆముదముపూసి వెచ్చజేసి గడ్డలకు వేసి కట్టిన అం పక్వమైత్వరగా పగులును.

దీని దుంపను ముక్కలుగ కోసి యెండించి చూర్ణించి ఆ చూర్ణము 2-3 అణాల యెత్తు పంచదార కొద్దిగ గలిపి పుచ్చుకొనిన మూలవ్యాధి శంంచును.

బూడిదగుమ్మడి కాయ :- enincasa cerifera, Cucurbita pepo. Eng. White gourd melon-ash colored gourd. సం* కూష్మాండకీ, బృహత్ఫలా, పుష్పఫలీ హిం* పేఠా, కుంహడా, చలువజేసి నీరుపెట్టును; మూత్రము గాంచును; పొట్టను మృదువు పరుచును;

పాండురోగమును, జ్వరమును పోగొట్టును; మంచి రక్తమును బుట్టించును; కార్జము (Liver)లో, కడుపులో నుండు వేడి నణచును, ిదాహమును కట్టును; దేహపుష్టి నిచ్చును; మేహ, కాకశరీరుల కనుకూలముగ నుండును, లేతది ఉప్పగ నుండును; పొత్తికడుపును శుభ్రపరుచును;

ిర్యపుష్టి, బలము జేయును, కఫము, పైత్యము, మందాగ్ని, గ్రహిణి, మూత్రకృచ్రము, ముత్రాశ్మరి, అతిమూత్రము, క్రిశరోగము, ప్రమేహము, మేహపైత్యము ిినిని జయించును; దీనితో కాచిన నీళ్ళ ఆంరి పట్టిన సవాయి పుండ్లు నయమగును, మాదిరినకాయ గుంజురసము ిరేచనకారి; తత్వమును మార్చును; ిదాహము కట్టును; దేహపుష్టినిచ్చును; దీని మురబ్బా త్వరగ జీర్ణమగును;

క్షయరోగికి ఆహారముగ నిచ్చిన బాగుగ పనిజేయును. దీని గుంజు రసముగాని, పోతు తాడికల్లుగాని 10 తులముల యెత్తులో పసుపు గుండ 100 గోధుమ గింజల యెత్తు. ఎరడబియ్యపు తవుడు 100 గోధుమగింజల యెత్తు గలిపి ఈ చొప్పున రేపు మాపు 5-6 దినములిచ్చిన అతిమూత్రము కట్టును పథ్యము ఇగురు కూర అన్నము. దీని గుంజు రసము నిచ్చిన రసము (Mercury) ఒంటి జీర్ణించిన వారికి మేలుజేయును.

దీని కూర గురుత్వము, అగ్నిమాంద్యము జేయును. దీనికి ిరుగుళ్ళు 1 జీలకర్ర, 2 పుదీన, 3 లవంగాలు,4 జీములు. దీని ముక్కలతో పులుసుగాని, చల్లపులుసుగాని వండి పుచ్చుకొనిన, రుచిగనుండి మేహశాంతి, పైత్యశాంతి జేయును. ఈ పండిన కాయలతో కూష్మాండ లేహ్యము హల్వా, మురబ్బాలు చేయుదురు. అం ుక్కిలి మేహశాంతి, పైత్యశాంతిగా ఆరోగ్యముగా నుండును. క్షయాది రోగులకు అనుకూలముగానుండును.

బూడిదగుమ్మడి వడియాలు:- Dried cakes of do. బూడిద గుమ్మడికాయ పెసరపప్పు లేక ునపప్పు లేక ఉలవపప్పుతో చేసినం రుచి బుట్టించును; కొద్దిగ పైత్యమును, వాతమును, కార్శ్య రోగమును అణచును; మూత్రమును తక్కువపరుచును; ీర్యపుష్టి, బలము, కాకజేయును, గురుత్వముగ నుండును. దీనికి ిరుగుడు ఉప్పువేసిన కలి.

బూరుగ చెట్టు:- Bombax malabaricum, B. Heppaphylla, Eng. Silk cotton tree. సం* శాల్మలీ,మోదా, హిం*శేమల్. ఇది ముండ్లుండునది, ముండ్లులేనిది అని రెండు ిధములు. ఇందులో మొదటిది శ్రేష్ఠము, మరియు తెల్లని పువ్వులుగలది అని రెండు ిధములు: ఇందులో మొదటిది శ్రేష్ఠము.

ీని చెక్కరసముచిక్కగా నుండును; వేడిజేసి నీరుపెట్టును; లేక ఆర్చును. చెక్కరసము లేక కషాయము కొద్ది వగరు, తీపి రుచులు గలిగి యుండును; చలవ కొద్దిగ పైత్యము జేయును, రక్త ుశ్రమయి పడు కఫరోగము, క్షయ శ్లేష్మము, జ్వరము, ఉబ్బు, ిసర్పి, రక్తపైత్యము, నెత్తురుగడ్డలు, గజ్జి, అతిమూత్ర రోగము, కుష్ఠము ీనిని బోగొట్టును;

ిరేచనబద్ధము జేయును; మూత్రము గాింపును; శుక్రవృద్ధి నిచ్చును; దేహపుష్టి జేయును. (పువ్వులు పూయకుండనుండి గుప్పెడులావుగల) లేత చెట్టుయొక్క వేరును తీసి కర్రకత్తితో ముక్కలుజేసి నీడను ఎండించి గంధము తీసి బిళ్ళ చేసి ఆరనిచ్చి దీనికి సమముగ పటికిపంచదార గలిపి చూర్ణముజేసి అది ప్రతిదినము 6 అణాల యెత్తు మొదలు కొని 12 అణాల యెత్తువరకు 40 దినములు పుచ్చుకొనిన అద్భుతముగ ధాతుపుష్టి జేయును;

నిక్కాకి నణచును; పైత్యిరేచనములు, రక్తిరేచనములు కట్టును; దేహమున మంటలు, ఇంద్రియము మూత్రమువెంట పడుట నిద్రలో స్ఖలనము ీనిని ఆశ్చర్యముగ నివృత్తిజేయును.

బూరుగ నీళ్ళు:- Juice of the root of do. మేడిచెట్టు వేరునుండి నీళ్ళు తీసినటుల ఈ చెట్టు వేరు నుండి తీసిన నీరు సర్పి, వాపు, రక్త కుసుమ, రక్తపైత్యము, రక్తదోషము, రక్తకాస ీనిని పోగొట్టును; ీర్యవృద్ధి, దేహపుష్టి నిచ్చును; మూత్రమును జారిచేయును; వాతము, గురుత్వము జేయును.

బూరుగదూదిపరుపు:- Bed and pillows stuffed with the cotton of do. మృదువుగ నుండును; కఫవాతములను శింపజేయును; నిద్రసౌఖ్యము నిచ్చును; ీర్యవృద్ధి జేయును; అన్నికాలముల యందనుకూలముగ నుండును.

బూరుగ పువ్వు :- Flowers of do. వగరుగ, తియ్యగ, శీతలముగ, మనోహరముగ నుండును; కఫము, రక్తపైత్యములను బోగొట్టును; మేహశాంతి జేయును; గ్రహిణిని కట్టును. ప్రదర రోగములను హరించును.

బూరుగ బంక : - **Gum of do.** సం* మోచరస, శాల్మలీవేష్టక, మోచనిరాస్య.

హిం* మోచరస, వగరుగ నుండును; మలమును బంధించును; గ్రహణి, రక్తగ్రహణి, అతిసారము, కుసుమ రోగమును గట్టును;

ీర్యవృద్ధి స్తంభనజేయును; గర్భమును నిలుపును; వాతము, రక్తదోషము, పిత్తదాహము ీనిని సేించిన పాదరస దోషములను హరించును. 2-3 అణాలయెత్తు.

బూరెలు, పూర్ణపుబూరెలు:- **A sort of cakes.** రుచిగ, గురుత్వముగ నుండును; శుక్రవృద్ధిని, పుష్టినియిచ్చును; శ్లేష్మము జేయును, దీనికి ిరుగుళ్ళు పిండివంటలు చూడుడు.

బెండకాయ:- **Abelmoschus esculentus, Hibiscus E. Eng. The edible hibiscus, Okra.** సం* భిండ, భిండీతక, చతుష్పద. హిం* జిగటగ కొద్ది తియ్యగ నుండును; నాభి శీతలించును; కడుపునొప్పి బుట్టించును; చలువ, వాతము, కఫమును బెంచును; మేహశాంతి జేయును; బలము, ీర్యవృద్ధి జేయును; ప్రేగులు ఆరియుండుటను పోగొట్టును;

కాకశరీరులు కనుకూలముగ నుండును; వాత, కఫ శరీరులకు జబ్బుజేయును. దీనికి ిరుగుళ్ళు 1 జీలకర్ర, 2 పుల్లమజ్జిగ, 3 నీళ్ళతోగాని, పులిమజ్జిగతోగాని ఉడకబెట్టి పారవంచి పొగచడము, ిక్కిలి లేతకాయలు 1 గాని, 2 గాని ఉదయపు పూటలను 10 లేక 15 దినములు అనుదినము పుచ్చుకొనిన యింద్రియనష్టము కట్టును.

బగ్గురుపక్షి:- **Cyrus or Indian Crane.** అనగా సారసపక్షి. దీని మాంసము రుచిగ నుండును; చలువ జేయును; పైత్యమునణచును.

బెల్లపు సారాయి :- **Jaggery liquor or rum.** రమ్ముసారాయి చూడుడు.

బెల్లము:- **Jaggery.** సం. గుడ, ఇక్షసార, హిం* గూడ్. జ్వరము శూల, ఉదరరోగము, వాతము ీని బోగొట్టును; కడుపులో పురుగులు బుట్టించును; బలము జేయును; ఒంటినీరును దీయును, బాలింతలకు, మశూచికము పడినవారికి, గాయము తగిలిన వారికి పథ్యముగ నుండును.

స్త్రీసాంగత్యము చేసిన తోడనే సుమారు తులమెత్తు బెల్లము నమిలి మ్రింగిన నీరసముండదు. క్రొత్త బెల్లము దోషయుక్తముగ నుండును; జఠరదీప్తినిచ్చును. ప్రాతబెల్లము శ్రేష్టము; సర్వదోషములను, జ్వరమును, తాపమును బోగొట్టును; రుచి బుట్టించును; మూత్రమసర్జన గాించును;

జఠరదీప్తి నిచ్చును; పాండవు, ప్రమేహము ీనినణచును; శ్రమను బోగొట్టును; పథ్యమైనది, బాలింతలకుకూడ నుపయోగించును. కరుగుడుబెల్లము క్షయను బుట్టించును; గురుత్వము, ిరేచన బద్ధము జేయును; మూత్రముగాించును; బెల్లముయొక్క అజీర్ణమునకు ిరుగుళ్ళు శొంఠి, బెల్లపు పానకము కొద్దిగ మిరియాలపొడి గలిపి పుచ్చుకొనిన వడదెబ్బ తగ్గును.

ిదాహము కట్టును. గుండె దడ నాపును. చలువ జేయును, నిద్రదెచ్చును, కడుపులో మంటను శమింపజేయును, బెల్లము పాతది పథ్యముగను, క్రొత్తది ఆపథ్యముగ నుండును.

బేడిస చేపలు:- Silver fish. ీని కూర రుచిగ నుండును; వాతమును; కఫమును హరించును; పథ్యమైనది.

బేదానగింజలు:- Quince seed. ీని తేలిక కషాయము గాని, చూర్ణముగాని, వగరుగ నుండును, మేహశాంతి జేయును; సెగరోగము, గ్రహినిణి శ ంపజేయును; పొట్టకు బలము జేయును; నోటిపూత, పొక్కులు నిమ్మళించును. కషాయపు మోతాదు పూటకు 21/2 మొదలు 5 తులముల యెత్తు వరకు;

చూర్ణపు మోతాదు పూటకు అణా యెత్తు మొదలు పావలా యెత్తు వరకు. దీని గింజలు నీళ్ళలో నానబెట్టి కొద్దిగ పంచదార గలిపి పుచ్చుకొనిన గ్రహిణి, రక్తగ్రహిణి కట్టును.

బొంతఅరిటిపండ్లు:- A kind of Plantains. పైత్యశాంతి, మేహశాంతి, శుక్రవృద్ధి జేయును; రక్తపైత్యము ప్రమేహము, రక్తదోషము, కుసుమరోగము, ినినణచును; గురుత్వముగా నుండును.

బొంత చేప :- Mullet. దీని మాంసము రుచిగ నుండును; ిక్కిలి క్రొవ్వుయుండును; కాకజేయును; వాతమును, చలువను అణచును; మేక మొదలగు వాని మాంసములకంటె త్వరగ జీర్ణమగును; నేత్రరోగులకు పథ్యముగ నుండును; సుకుమారులకు ఇతర రోగులకు గురుత్వము జేయును;

దురదల పుట్టించును; పుంసత్వమును తగ్గించును; ఈ చేపల కూరయును పాలును భోజన కాలమున తరుచు బుచ్చుకొనిన కుష్టురోగము బుట్టును, అపథ్యమైనది; దీనికి ిరుగుళ్ళు చేపలు చూడుడు.

బొందుగపువ్వు:- Flowers of certain tree.సుగంధముగ నుండును; కఫమును, వాతమును హరించును.

బొక్కెన చెట్టు:- Lippia nodiflora. Commelyna Bengalensis. సం* జలపిప్పలి, తోయపిప్పలి. హిం* జలపీపల్. ఇది నీటియోరలను లేచెడు చెట్టు, దీనినే నీరుపుప్పలి లేక నీటిపుప్పలి అనియందురు. నేలప్రాకును; దీని చిన్న ఆకులు గంట్లుగంట్లుగా నుండును. దీని రసము లేక కషాయము వగరుగ, కారముగ నుండును; కాకజేయును; వాతమును, క్రి రోగమును హరించును;

కడుపునొప్పి మొదలగుననేక కుక్షి వ్యాధులను పోగొట్టును. దీని ఆకులు వెచ్చజేసి చేసిన తేలిక కషాయ చ్చిన బిడ్డల అజీర్ణమును గొట్టును; ప్రసవ స్త్రీల మైల రక్తమును వెడలించును. దీని మోతాదు పూటకు 2-3 తులముల యెత్తువరకు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు చప్పున దినమునకు రెండుపూటల నియ్యనగును.

మరియు ీని సమూలమును జటామాంసితో కషాయము కాచి యిచ్చిన ఉదర రోగము నివృత్తించును; దేహములోని మలములను వెడలించును. ఉదర రోగమునకు దీని ఆకును కడుపునవేసి కట్టిన నయమగును. ఈ ఆకును నూరి గాయములకు వేసిన రక్తప్రవాహము కట్టును; గాయమును మాన్పును; ఇతర పుండ్లను మాన్పును;

దీని ఆకును ఆముదముతో వెచ్చజేసి కట్టుకట్టిన వాతపునొప్పులు, కవుకదెబ్బలు, వాపుతో కూడిన ఇతర నొప్పులు, గడ్డలు హరించును. దీని ఆకును తలకు కట్టిన సన్ని పాతము (Delirium) నివారణ మగును. దీని ఆకు వెచ్చ జేసి కట్టిన దుష్టరక్తమును ిరుచును నేత్రవాతమును, వాపును, నొప్పిని అణచును.

దీని పసరు చెంలో బోసిన చెముడును పోగొట్టును. లోపలకిచ్చిన కఫము, ిషవేగము, ఉబ్బు ినిని బోగొట్టును. దీని ఆకుకూర వేడిజేయును. శ్లేష్మమును హరించును. తేలికగ నుండును, జఠరదీప్తి నిచ్చును.

బొగ్గులు:- Charcoal. ఇం నీటిలోని మైలను, కుళ్ళిపోయిన మాంసము మొదలగు వాని దుర్గంధమును తీసివేయును. ిని చూర్ణమును వరిపిండి లేక గోధుమపిండి నీళ్ళతో ఉడికించి అందులో అధిక భాగముగ గలిపి కట్టుకట్టిన వాపులు, వ్రణములు మాన్పును, వాని దుర్గంధమును, మైలను తీసివేయును.

జావ లేక గంజిలో ిని చూర్ణము కొద్దిగ గలిపి త్రాగించిన నోటివెంట వచ్చెడు దుర్గంధమును, అగ్నిమాంద్యమును (Dyspepsia) పోగొట్టును.

బొడ్డ చెట్టు:- Fig tree. మేడిచెట్టు చూడుడు.

బొడ్డుపాంలకూర:- పెద్దపాంల చూడుడు.

బొడ్డుమల్లె:- Double Jasmine.మల్లెపువ్వులు చూడుడు.

బొద్దితీగె:- Cissampelos Pareira. Osyris peiteta.సం*అంబష్టా, హిం*మాయి, మాయియా. ఇది తీగెగ్రాకును, దీని ఆకులు గుండ్రముగ, వెడల్పుగ, దళసరిగ వుండి బూడిద పూసినట్లుండును. దీని వేరు చేదుగ, సువాసనగ నుండును; దీని రసము లేక కషాయము లేక పకము (Syrup)పొట్టకు బలము జేయును;

పొట్టలోని నొప్పుల నణచును; కాక జేయును; పైత్యమును, వాతమును, కఫమును అణచును; పురాణరేచన జాడ్యములు కట్టును; మూత్రకృచ్ఛ్రము, ఇతర మూత్రరోగములు, క్షయ, గురదాల(Kidneys), మూత్రపుసంచి(Bladder), ిని పుండ్లు(Ulcers) పాండురోగము, ిషములు ినిని హరించును, ఉబ్బసము(Asthma)ను పోగొట్టును.

దీని ఆకు మేహశాంతి జేయును. దీనిని నూరికట్టిన క్రొత్తగాయములు మానును. రసముయొక్క మోతాదు పూటకు 2-3 తులములయెత్తు, కషాయపు మోతాదు 2- 1/2 మొదలు 5 తులముల యెత్తు వరకు. దీని ఆకుకూర త్రిదోషహరమైనది, ిరేచన బద్ధము జేయును, దీనిని చిరిబొద్ది అనియు నందురు.

బొప్పాయి చెట్టు:- మదనానబ చెట్టు చూడుడు.

బొప్పాయి పండు :- మదనానబ పండు చూడుడు.

బొబ్బర్లు:- **Dolichos catiang.** సం * రాజమాష,నృషమాష:, హిం * లోబియా; కమ్మగ, రుచిగనుండును, వేడిజేసి చలువ జేయును. గుండెలను మృదువు
పరుచును, పురుషులకు ఇంద్రియమును, స్త్రీలకు పాలును కలుగజేయును, మూత్రమును, ేరచనమును గాంచును.

దేహపుష్టి నిచ్చును. రజోరక్తమును శుభ్రపరుచును. గురుదాల (**kidneys**) నొప్పిని, అశ్మరి రోగమును పోగొట్టును, బుద్ధిని జెరుచును. ంకారమును బుట్టించును. అపానవాయువును ఎక్కువ జేయును, మేహపైత్యమును, రక్తపైత్యమును, శ్లేష్మ పైత్యమును చేయును.

గురుత్వముగ నుండును. చెడురక్తమును బుట్టించును. మలమును స్తరింపజేయును. దీనికి రుగుళ్ళు 1 పులుసు, 2 దాల్చిని, 3 చెక్క, 4 జీలకర్ర, 5 ఉప్పు, 6 జీర్ణౌషధములు.

బొమ్మచెముడు:- కోలజెముడు చూడుడు.

బొమ్మడాలు అనే చేపలు:- **Tobaccopipe fish.** చమురు గలిగి రుచిగ నుండును, వాతమును, కఫమును గొట్టును, లఘువుగ జీర్ణమగును, జ్వరమును, పైత్యమును బోగొట్టును.

బోడతరము పెద్దబోడతరము:- **Sphoranthus hirtus, S Indicus. Indian globe thist.** సం * ముండీ,శ్రావణి, భిక్షు హిం*ముండీ. దీనిని బోడసరమని యందురు. దీనివేళ్ళు, కాడ, ఆకు పువ్వు, ినిరసము లేక కషాయము లేక చూర్ణము చేదుగ, కొద్ది తీపిగ నుండును; తేలికనిచ్చును.

వేడిచేసి నీరుపెట్టును లేక చలువనిచ్చును. ిర్యవృద్ధి జేయును. జ్వరము, రక్తవాతము, అనులోమవాతము. ఉన్మాదము, అపస్మారము, అంతర్వృద్ధి, అండవృద్ధి, భ్రమ, మేహము, కుష్టు, శూల, కఫము, దగ్గు, క్షయ, గళరోగము, గుల్మము, మూలవ్యాధి ినిని హరించును శ్లీపదమును ఏనుగుకాలు రోగమును మాన్పును.

వాచలత్వము, కాయసిద్ధి గలుగజేయును. జడత్వమును, ముదిని బోగొట్టును, హృదయమునకు, మొదటికి, నల్లదబ్బకు (**Spleen**) ప్రాణమునకు, పొట్టకు బలము జేయును. దేహములోని దుష్టద్రవకూటని డగొట్టును, కరిగించును. శుభ్రపరచును. మనోచంచలతను, భయమును, ఆందోళనమును పోగొట్టును.

కార్లు, ద్వంద్వరోగము, మూత్రపుచురుకు ిని నణచును. దేహములో పుట్టు అన్ని వ్రణములను పోగొట్టును. దీనిని పుచ్చుకొను క్రమము. దీని సమూలము నీటిలో ఊరబెట్టి సారాయి వలెనే అరకుతీసి పూటకు మూడు, నాలుగు తులముల యెత్తు చొప్పున పుచ్చుకొనవచ్చును లేదా దీని సమూలమును

నీడను ఎండించి చూర్ణము చేసి సమముగ పంచదార గలిపి ఉదయపు పూటలను పూటకు 2 అణాలయెత్తు మొదలు 8 అణాలవరకు తగ్గించి పుచ్చుకోవలెను, 20, 30 లేక 40 దినములు పుచ్చుకోవలెను, పైన చెప్పిన గుణము లిచ్చును.

మరియు దీని సమూలము యొక్క పసరులో నాల్గవవంతు నువ్వులనూనె బోసి తైలపక్వముగ గాచి ప్రతి ఉదయపు పూటకు అర్ధరూపాయి యెత్తుచొప్పున 41 దినములు పుచ్చుకొనిన పుంసత్వమును క్కిలి

హెచ్చించును ఇది పుచ్చుకొను దినములో పులుసు, మజ్జిగ మొదలగు చలువ పదార్థములు ిక్కిలి చల్లనినీళ్ళు, ిక్కిలి వేడినీళ్ళు, అిత భోజనము, పరుగెత్తడము, తివ్యాయాయము, కోపము, దు:ఖము, స్త్రీ సాంగత్యము, శిరస్నానము మానవలెను.

సగము కాచిన నీళ్ళు పుచ్చుకొనవలెను. ఇది ఫిరంగి చెక్కతో సమానమైనది, దేహమును బాగుచేయుటకు దీనికంటె మంచి వస్తువు ఏదియునులేదు. సవాయి మొదలగు సమస్త సుఖవ్యాధులయందు బాగుగ పనిజేయును, దీని ిత్తముల చూర్ణము క్రిిహరమైనది. వేరు చూర్ణము పొట్టకు బలము జేయును. దీని వేరుచెక్క పెరుగుతో నూరి ఆసవమునకు వేసికట్టిన మూలవ్యాధి బాధ నివారణమగును.

దీని ఆకునూరి కట్టిన చనుకుదురు అన్ని వ్రణములు మానును, ిత్తులు, వేరు ిని చూర్ణపు మోతాదు పూటకు 2-3 అణాలయెత్తు చొప్పున దినమునకు రెండుపూటలు నియ్యవగును. పెద్దబోడతరమునకును ఇియే గుణములు. దీని ఆకునూరి వండి పుచ్చుకొనిన పైన జెప్పిన రోగములలో అనుకూలముగా నుండును.

బోడిఆవుపాలు:- Milk of an hornless cow.ఆవుపాలు చూడుడు.

బోదారుశృంగి:- మురదారుశింగు చూడుడు.

బోళము:- బాలింతబోలు చూడుడు.

బ్రహ్మచెముడు:- కత్తిమందు చెట్టు చూడుడు.

బ్రహ్మదండి చెట్టు:- Tricholapsis galaberrina. సం * బ్రహ్మదండి, కంటపత్రఫల. హిం*బ్రహ్మదండి, ఉంటుకటార. ఇది ఏటాలే చెడు చిన్నముండ్లు చెట్టు. దీనికి బంతులు బంతులగనుండి ముండ్లు గలిగియుండును. దీని ఆకులు లేక సమూలము
వేడిజేయును చేదుగ నుండును.

దీని ఆకురసము, లేక కషాయము కఫము, పైత్యము, వాతము, శోభ, శూల, అజీర్ణము, మూత్రకృచ్రము నశించును, రసపు మోతాదు 1-2 తులములు, కషాయపు మోతాదు 2 మొదలు 4 తులముల యెత్తువరకు. యీ చెట్టు కాల్చి చేసిన క్షారము కూడ పైరోగములను హరించును, మోతాదు 2 మొదలు 4 అణాలయెత్తువరకు.

బ్రహ్మమేడిచెట్టు:- Ficus hispida (A species of fig tree) సం* కాకోదుంబరికా, ఫల్గు,హిం*కఠూమల్, కఠ్గులార్, దీనిని బొడ్డమేడియని యందురు. దీని చెక్క, ఆకురసము కఫపైత్యము, కుష్టు, వ్రణములు, రక్తపైత్యము, ఉబ్బు, పాండురోగము ినిని హరించును.

దీని కాయలు లేక పండ్లరసమును తేనెతో గాని, పంచదారగాని గలిపి సేించిన రక్తపైత్యమును (నోటివెంట, ముక్కువెంట, మూత్రము వెంట, గుదస్థానము వెంట, రక్తముపడుట) కట్టును, రక్తపిత్తమునకు యుపయోగపడు ఔషధములకు అనుపానముగ నిచ్చిన శీఘ్రముగా గుణము జేయును. దీని ఆకుల ిస్తరిలో భోజనము జేసిన మేహము, పైత్యమును హరించును.

బ్రాంది:- **Brandy.** దీనిని దేహదార్ఢ్యము మోదలగు వానిని గమనించి ◌తముగ పుచ్చుకొనిన మనోల్లాసము, పొట్టకు బలము ◌ినినిచ్చును; కాకజేయును; పురటాళ్ళకు, దేహశ్రమ, గాయము, దెబ్బలు తగిలిన వారికి, బడలిక, వంటినొప్పులు తీయును, చె◌ పోటు, నొప్పి గలవారి చె◌లో పోసిన నొప్పి నివృత్తించును;

వాతము చేయునియ్యేదు, గుండెల నొప్పి, వాతపునొప్పి, పక్షవాతము మొదలగు నొప్పిగల లేక నరములు బలహీనతగల ప్రదేశమున పూసిన లేక మర్దన జేసిన నొప్పులు హరించును; నరములకు సత్తువ నిచ్చును; పన్నునొప్పి, చిగురువాపు గలవారు దీనిని నోటయుంచు పుక్కిళించిన నొప్పి నివారించును.

కాలినచోట వేసిన పొక్కనియ్యక మంట (తాపమును) నిమ్మళింప జేయును, అగ్నిమాంద్యము అజీర్ణమును పోగొట్టును గాని అజీర్ణముగా నున్నప్పుడు దీనిని పుచ్చుకొని తిరిగి ఆహారము తినకూడదు, ◌తముగ బుచ్చుకొనిన వాతతత్వము గల వారికి మేలుజేయును;

పైత్యమేహతత్వములు గలవారికి అంతగా మేలుజేయదు, ◌రేచనముల కట్టును దీనికి ◌రుగుళ్ళు మద్యము చూడుడు.

భ

భ

భంగు: - **Bhang.** ఇది గంజాయితో జేయు మత్తుద్రవ్యము, గెంజాయి చూడుడు.

భ్రదేవదారు:- దేవదాసు చూడుడు.

భద్రముస్తలు:- తుంగముస్తలు చూడుడు.

భారంగి:- గంటుభారంగి చూడుడు.

భారద్వాజపిట్ట:- King crow-flesh of. దీని మాంసము చిరిచేదుగ, రుచిగనుండును; ీర్యపుష్టి, బలము జేయును; కఫమును హరించును; రుచి బుట్టించును; దాహమును గలుగజేయును.

భీమసేన కర్పూరము :- Dryobalanops aromatica. Eng. Bornes camphor. పచ్చకర్పూరము చూడుడు.

భీర, మహాభీర:- Certain medicinal plants. ఈ చెట్ల ఆకు, కాడ భస్మము జేసి నూనెలో కలిపి బూసిన చీడుము, గజ్జి, వ్రణములు ీనిని మాన్పును, ీని ఆకురసము పైత్యశాంతి జేయును. ీని ఆకును ఎండించి ధూపము వేసిన పిశాచబాధ నివర్తించును. ఆకు రసపు మోతాదు 3-4 తులముల యెత్తు.

భుజపత్రి చెట్టు:- Betula bhojapathra. సం*భూర్జపత్ర, భూతఘ్ను, లేఖ్యపత్ర, హిం* బోజ్‌పత్ర, దీనిని భూర్జవృక్షమని యందురు, దీని పట్టున వలచిన పొరలు పొరలుగ కాగితములవలె పలచగ వచ్చును. మరిన్నీ యీపలచని రేకులపైన పూర్వము గ్రంథములు వ్రాసియుండిరి.

దీని ఆకులు అరటి ఆకులవలె యుండుట చేత వస్త్రములగ నుపయోగించియుండిరి. ీనిపై మంత్ర శాస్త్రములు యంత్రములను వ్రాసి గ్రహబాధల నివారించుచుందురు. ఇది కారము, వగరు రుచులు గలది;

దీని ఆకుపట్ట లేక కషాయము రక్తపైత్యమును, శ్లేష్మమును హరించును; మేహశాంతి జేయును, కర్ణరోగమును జయించును; దీని ఆకుల ధూపము గ్రహబాధల నివృత్తించును, కషాయపు మోతాదు పూటకు 2 1/2 - 5 తులముల యెత్తు.

భూ ిచంపకము:- Kaempferia rotunda. సం* తామ్రపుష్ప, భూ ిచంపక, హిం*భూయిచపక్, ఇది పసుపు లేక అల్లపుచెట్టు వంటి చెట్టు, దీని పువ్వులు ఊదాగ, తెల్లగ, సువాసనగ నుండును. దీని దుంప వ్రేలిలావుగ నుండును; అల్లపు వసన గలిగి కారముగ నుండును.

దీని దుంప రసము పాము ిషమును హరించును, దీని సమూలముగాని, దుంపగాని నూరి కట్టిన క్రొత్తగాయములు, వ్రణములు, వ్రణసంబంధమైన వాపులు, గవదలు, రక్తము పేరుకొనుట మొదలగున ి హరించును, పైముద్దలు నూనెలో వేసి కాచిన తైలమునకున్నూ పైగుణములు గలిగియుండును. దీని కషాయముతో కాపడ ిచ్చినను, కడుగుచుండిననూ పైన వ్రాసిన వానికి మేలుజేయును.

దీని చూర్ణమును లోపలికిచ్చిన రక్తము శుభ్రపరిచి దేహములోపల పేరుకొన్న లేక ఘట్టిపడిన రక్తమును లేక కూడియున్న చీమును వెడలించును; వాపులను ఉదరిరోగ సంబంధపు ఉబ్బును హరించును, చూర్ణపు మోతాదు 1 అణా మొదలు 2 అణాల యెత్తువరకు.

భూతపిల్లి గెడ్డ :- The sac of a wild cat containing substance like musk. సం*పూతిగంధా, మార్జాలవృషణ, దీనిని పీతపిల్లి గెడ్డ అనియు, నందురు. సువాసన గలిగి

యుండును;అతిసారము దుర్గంధము, వాతము, శ్లేష్మము, తాపము, శ్లేష్మము చేత బుట్టిన తలనొప్పి ిని పోగొట్టును;

ిర్యవృద్ధినిచ్చును, దీనిని చనుబాలతో అరుగదీసి చంటి పిల్లలకు పోసిన వాతము, దగ్గు, ఉబ్బసదగ్గు, వగర్పుగల దగ్గు, శ్లేష్మము, జ్వరము, అజీర్ణమును హరించును. దీనిని వాసన చూచిన తలనొప్పి, శిరోవాతము, జలుబును హరింపజేయును. దీనిని దగ్గర యుంచుకొనిన అంటువ్యాధుల చేరనివ్వదు.

భూతాంకుశపు చెట్టు:- Nepeta malabarica.దీని ఆకు కొంచెము చేదు, సువాసన, వగరు గలిగియుండును; జీర్ణశక్తి నిచ్చును; పొట్టకు బలము జేయును. దీని ఆకు పసరుగాని, తేలిక కషాయము గాని బిడ్డల కడుపునొప్పి, అజీర్ణము, పండ్లు వచ్చునప్పుడు వచ్చు జ్వరము ిని పోగొట్టును.

దీని వేరు యొక్క లేక సమూలము యొక్క కషాయము కుక్షిరోగములు, పురాణగ్రహిణి, రక్తగ్రహిణి, వరుస జ్వరము ిని పోగొట్టును, దీని ఆకుల తేలిక కషాయ ిచ్చిన తలనొప్పి హరించును; ఋతురక్తమును జారిచేయును; చలిజ్వరము వచ్చువారికి దీని సమూలపు తేలిక కషాయము పుచ్చుకొనుచుండిన చెమట పట్టుట అధికమగును;

చలిజ్వరము నివృత్తించును, దీని సమూలము నుండి బట్టీతో తీసిన చమురు మర్దనచేసిన వాత, మేహవాతపు నొప్పులు హరించును, దీని సమూల కషాయముతో దేహము కడిగిన ఆమవాతిపు నొప్పులు హరించును, రసపు మోతాదు సుమారు 2 తులముల యెత్తు, కషాయపు మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు, తేలిక కషాయపు మోతాదు 3 మొదలు 6 తులముల యెత్తువరకు.

భూతులసి:- A species of ocimum sanctum.ఇది తులసి యాకారముగనే యుండునుగాని, ఘాటైన వాసన గలిగియుండును, దీని ఆకుపసరు లేక సమూలపు కషాయము పైత్యము కాకజేయును; కారముగనుండును; కఫమును, క్రిిదోషమును హరించును;

అగ్నిదీప్తినిచ్చును, పసరు మోతాదు 2-3 తులములయెత్తు; కషాయపు మోతాదు పూటకు 2-1/2 మొదలు 5 తులముల యెత్తువరకు. ఈ చెట్టును ఇంటిలో వ్రేలాడగట్టిన దోమలుండవు. దీని ిత్తనములు కంటితో నలుసుపడినప్పుడు వేసిన ఆ నలుసు ఊడిపోవును.

భూశర్కరదుంప:-A sort of sweet root.ఇది తియ్యగనుండును. మేహశాంత, దేహపుష్టి, ిర్యపుష్టి జేయును; శరీర తత్వమును మంచికి మార్చును. ఇందుచే రోగులకు దీని కషాయము అనుదినము ఆహారము (Diet) నిత్తురు, మోతాదు 6 మొదలు 20 తులముల యెత్తువరకు. దీనిని లేహ్యములలో నుపయోగింతురు.

భోజ్యమాంసము:- Mutton or flesh fit for consumption. నిరోగమయి, లేతదయి, మృదువుగనున్న జంతువుల మాంసము శరీరపుష్టిని, సౌఖ్యమును ఇచ్చును.

మ

మంకెన చెట్టు

మంగ చెట్టు

మంగకాయ కూర

మంగకాయ పండు, యెండుది

మంగుస్తాను కాయ దీని గింజలనూనె

మంచము ీద పరుండడము

మంచిగంధము

మంచి నూతి నీళ్ళు

మంచి నూనె

మంచుగడ్డ దీని నీళ్ళు

మంచు నీళ్ళు

మంజిష్ట

మండమను గంజి

మందార చెట్టు

మందార పుష్పము

మట్టగిడస

మట్టితైలము

మట్టుబచ్చలి

మడుగునీరు

మడ్డిపాల

మణిశిల

మదన గడ్డి

మదన బుడత నీడ

మదనానబ చెట్టు

మదనానబ పండు

మద్దత్తు

మద్దిచెట్టు

మద్యము

మద్యము వర్జింప వలసినవారు

మధ్యమ పంచ మూలములు

మధితమను చల్ల

మధుశర్కర

మనుబాల

మనుబోతు మాంసము

మనుష్యుడు

మయిల తుత్థము దీని భస్మము

మయూర తుత్థము

మయూరశిఖ

మరాఠి మొగ్గలు

మరుపము

మర్దన

మర్దన వర్జింప వలసిన వారు

మ(ఱి చెట్టు

మ(ఱిఆకులు

మ(ఱి చిగుళ్ళు

మ(ఱి చెట్టునీడ

మ(ఱిపండు

మ(ఱిపాలు

మ(ఱియాకుల ్స్తరి

మ(ఱియూడలు

మలుగు్ను

మల్లి చెట్టు

మల్లి పువ్వులు

మసర పప్పు

మహామేద

మహిసాక్షి

మాండూక (బహ్మి

మాండూరము

మాంసము, ఆకుకూరలు, లేక కాయ గూరలతో వండినది

మాంసము నిప్పులమీద కాల్చినది

మాంసము యెండించినది

మాంసములు కూడిన్

మాంసము కొబ్బరకాయ వేసివండినది

మాంసము దుంపలు వేసి వండినది

మాంసము పెరుగు వేసి వండినది

మాంసము వర్జింప వలసినవారు

మాంసము వేపినది

మాంసము సామాన్య గుణము

మాంసరసము

మాంస రసము పుచ్చుకొన కూడనివారు

మాంసరోహిణి (రోహిణి)

మాచిపత్రి, మాసిపత్రి

మాచికాయ

మాదేఫలపు దుంప

మాధీఫలము

మాదీఫల రసపానకము

మాధ్

మానుపసుపు

మానుప్పు

మాభేరి

మాడల్లము

మా◌ుడి చెట్టు
మా◌ుడాకు ◌స్తరి
మా◌ుడి కాయ
మా◌ుడి కాయ తినకూడని వారు
మా◌ుడి చిగుళ్ళు
మా◌ుడి చెక్క
మా◌ుడి చెట్టునీడ
మా◌ుడి జిగురు
మా◌ుడి టెంకలు
మా◌ుడి తాండ్ర
మా◌ుడి పండు తియ్యనది
మా◌ుడి పండు పుల్లనిది
మా◌ుడి పండ్ల పానకము
మా◌ుడి పిందెలు ఎండిన◌
మా◌ుడి పువ్వు
మామెన
మారెడు చెట్టు
మారెడు పండు
మాలకంకిణి చెట్టు, దీని ◌త్తులు
మాలతితీగె దీని పుష్పములు
మావేరు
మాసిపత్రి
మాసిన చీర
మాక్షిమను తేనె
◌ునుప కుడుము
◌ునుప దోసెలు
◌ునుప పప్పు
◌ునుప పిండి
◌ునుప పిండి వంటలు
◌ునుప పులగము
◌ునుపసున్ని
◌ునుములు
◌ురప కాయలు ఎండు◌
◌ురియాల చారు
◌ుళిలమను చల్ల
◌ుగడ సామాన్య గుణము
ముంగి
ముంజలు
ముంజదర్భ
ముంత మా◌ుడి చెట్టు, పండు
ముక్కు తు◌ుమ్మడి తీగ

ముక్తాది హారగుణము
ముఖ ప్రక్షాళనము
ముచుకుందము
ముచుకుంద పుష్పములు
ముత్తువపులగము
ముత్యపు చిప్పల సున్నము
మూడవ ఈత ఆవుపాలు
మూత్ర సముదాయ గుణము
మూర్కొండ చెట్టు
మెంతికూర
మెంతులు
మెట్టతామర
మెత్తళ్ళు
మేక కాళ్ళు
మేక ఎరిం
మేకకొమ్ము
మేకక్రొవ్వు
మేక గురదాలు (వులవకాయ)
మేకచల్ల
మేక తలకాయ మాంసము
మేక తెల్లదబ్బ
మేకనల్ల దబ్బ
మేకనాలుక
మేక నెయ్యి
మేక పంచితము
మేకపాలు
మేకపెరుగు
మేకప్రేగులు
మేక పొట్ట
మేక మాంసము
మేక ముంతగుండె
మేకమూలుగ
మేక మెదడు
మేకవెన్న
మేడలో నివాసము
మేడికాయ కూర
మేడి చెట్టు
మేడిపండు
మేదా, మహామేదా
మైనపుటిల్లు
మైనము, దీని తైలము

మ

మంకెన చెట్టు :- Pentapetes phoenicea. సం* బంధూక, బంధు జీవక, అర్కవల్లభ, హిం* గోజునియా, దుప్హరియా, దీని ఆకులు కోలగ, సన్నముగ నుండును; ఎర్రని చిన్నపువ్వులు బూయును, దీని కూర స్వాదుగ, చేదుగ, వెగటుగ నుండును; ‌రేచనబద్ధము జేయును; కఫవాతములను బోగొట్టును; తేలిక నిచ్చును.

ఆకు నూరి కట్టిన గడ్డల నణచును; మృదువు పరచును; నొప్పితీయును, దీని ‌త్తులు మేహశాంతి, పైత్యశాంతి జేయును. ‌ని చూర్ణము నీళ్ళతో నిచ్చిన సెగరోగము నిమ్మళించును. మోతాదు బేడెత్తు , దీని పువ్వులు కఫమును, మలబద్ధమును జేయును; వాతపైత్యములను హరించును.

మంగ చెట్టు:- Randia dumetorum, Posqueria, D.Eng, Emetic nut tree.

సం* పిండీతక, మదన, హిం* మైన్ఫల్, వేరు లేక దీని మానుచెక్క లేక చెక్క చూర్ణము లోపలి కియ్యనగును; పైన పూయనగును;

కారముగ, వగరు, చేదుగ నుండును; దురద, జ్వరము, వ్రణము, గుల్మము, ◌ద్రధి యనగా నాభిలో బుట్టెడు వ్రణము, వాతము, ఉబ్బు, నీళ్ళ◌రేచనములు, రక్త◌రేచనములు, పాండువు, కాస, శ్లేష్మరోగము, అతిశ్వాస, హృద్రోగము, పీనస, పడిసెము, అస్తిగత జ్వరము, పొత్తికడుపున బుట్టెడు రోగము ◌నిని హరించును.

దీని వేరు చెక్క నూరి తలరుద్దికొనిన శిరోవాతములను హరించును; పేలు జచ్చును, మాను చెక్క నూరి పట్టువేసిన యెముకల నొప్పి, పోటు నిమ్మళించును; ఆవు పేడతో నూరి వుడికించి కట్టిన లేక పట్టు వేసిన గాయపు నొప్పి తీసి వేయును, రసము యొక్క మోతాదు 1-2 తులముల యెత్తు; చూర్ణపు మోతాదు 1 మొదలు 2 అణాల యెత్తువరకు, దీని చెక్క, కాయల కషాయముతో వస్తికర్మకు నుపయోగకరముగ నుండును.

మంగకాయ కూర :- **Curry of young fruit of do.** లేతకాయల కూర త్రిదోషహరమైనది; సర్వరోగములను బోగొట్టును; రుచి పుట్టించును; జఠరదీప్తిని, దేహపుష్టిని యిచ్చును; క్రి◌రోగమును, కఫవాతమును, కాస, శ్వాస, క్షయ ◌ని నణచును; గాయములు మాన్పును;

దీని కాయలను మెత్తగానూరి (నీళ్ళతో) సవాయి మొదలగు రోగములచే శిశినము వాచి యుండిన దానిని శీఘ్రముగ వాపును తగ్గించును, ఇట్లు 3-4 కట్లు వుదయ సాయంకాలముల యందు కట్టవలెను.

మంగకాయ పండు, యెండుది:- **Dried fruit of do.** దీని చూర్ణము వాంతిజేయును; ◌కారపెట్టును; శ్లేష్మమును వెడలించును, చెమట బుట్టించును; రక్త◌రేచనములు కట్టును; క్రి◌ని జంపును; అన్ని◌ధములను యిపికాక్యునాతో సమాన గుణముగలది.

మోతాదు వాంతి చేయుటకు 15 మొదలు 40 గోధుమ గింజల యెత్తువరకు. రక్త◌రేచనములు కట్టుటకు 15 మొదలు 30 గోధుమ గింజల యెత్తువరకు; ◌కారపెట్టి శ్లేష్మము పడజేయుటకు, క్రి◌ హారమునకు, చెమట పుట్టుటకు 5 మొదలు 10 గోధుమగింజల యెత్తువరకు.

2-3 కాయలు చిదుకకొట్టి 3-4 ఔన్సుల నీళ్ళలో పావుగంట నాననిచ్చి బాగుగ పిసికి వడియకట్టి యిచ్చినను వాంతిజేయును; వేడి నీళ్ళు పుచ్చుకొనుచుండిన శీఘ్రముగ వాంతి చేయును. వాంతి చేయుటకు వుపయోగించు వస్తువులలో ◌క్కిలి సుకుమార మైనది.

మంగకాయలోని గింజలను నీళ్ళతో నూరి చిక్కని రసము దీసి గిద్దెడు రసమును వుదయమును నిచ్చినవెంటనే 2-3 వాంతులై సక్వాశయమును, అమాశయమును శుభ్రపరుచును.

శ్లేష్మమును వెడలించును జ్వరము తగ్గును, కాయలు నీళ్ళతో నూరి పట్టువేసిన వాత మేహవాతపు నొప్పులు, గడ్డలు, గాయములు, చర్మరోగములు మానును, నరములకు జబ్బు; ఈడ్పుగుణములు కట్టును. దీని గింజను నీళ్ళతో నరగదీసి నేత్రములకు పెట్టిన సన్నిపాత దోషమును హరించును.

మంగుస్తానుకాయ దీని గింజలనూనె:- **Garcinia mangostana G.Purpurta. Eng. Red mango oil kokam.** హిం* మంగుష్టిన్, యీ కాయలు దీని చక్క లేత ఆకులు కషాయము గ్రహిణి ◌రేచనములు కట్టును, గుంద్రముగ నుండును. దీని తొక్క గుంజు తినినను దీని కషాయ ◌చ్చినను అతిసార ◌రేచనములు, గ్రహిణి ◌రేచనములు కట్టును, పిల్లలకు కూడ నివ్వవచ్చును.

యీా కాయ తొక్క నీళ్ళలో వేసి కాచి సగము యిగిరిని తరువాత వడియపోసి దానితో సమభాగం పంచదార కలిపి తేనెపాకముగ (Syrup) కాచి యిచ్చిన గ్రహిణి, అతిసారము, జ్వరము నివారణమగును మోతాదు 2 మొదలు 3 తులముల యెత్తు వరకు.

దీని కాయను ముక్కలుగా చేసి పంచదార నద్దుకొని నమిలి మ్రింగిన గ్రహిణి, రక్తగ్రహిణి కట్టును, దీని గింజల నూనెను కోకం (Kokam butter) అందురు. యిది చలువ జేయును. విరేచనము ద్వారా పైత్యమును వడిలించును, మృదువు పరచును.

ఓడవాళ్ళకు వచ్చు స్కర్వీ (Scurvy) అను రోగమును పోగొట్టును. గ్రహిణి, అతిసార విరేచనములమీద బాగా పనిజేయును, మోతదు 2 తులం పావుశేరు నీళ్ళలో కలిపి యియ్యవలెను.

మంచముమీద పరుండడము:- Sleeping on a cot.

వాతము, చలువ మొదలగుబాధల నొందకుండజేయును; తేలికను, సౌఖ్యమును ఇచ్చును, ఆరోగ్యముగ నుండును.

మంచిగంధము:- Santalum album. Eng. Sandal wood.

సం* చందన భోగవల్లభా, హరిచందన, హిం*చందన్, దీని శ్రీగంధమని, గంధపు చెట్టని, చందనపు చెట్టని, పసుపు పచ్చగా నుండు దానిని పీతచందనమని యందురు. దీని మాను లేక వేరుచెక్క (బెరడుగాను) ఉపయోగించును.

ఆ చెక్క చూర్ణము లేక కషాయము వగరు, చేదు రుచులు గలది; చలువ జేసి వేడిజేయును; మనోహరముగను, సువాసనగును ఉండును; కండ్లకు చలువ జేయును; దుష్టరక్తమును హరించును; వీర్యవృద్ధి, కాంతినిచ్చును, రక్తమును శుభ్రపరుచును; వీర్యమునకు చలువజేయును;

చెమట బుట్టించును, రక్తపైత్యము, కుసుమరోగము, తాపము, దాహము, జ్వరము, మేహజ్వరము, తీవ్రమగు తాపజ్వరము, అతిసారము, కఫము, అరుచి, మేహము, ప్రమేహము, కుష్టు, క్రిమిరోగము, అన్నివిషములు, శ్లేష్మము, దురదలు, పొక్కులు, విసర్పి, మదము, భ్రమ, ఉన్మాదము, అపస్మారము, జలుబు, క్షయ, రాజయక్ష్మ శ్వాస, కాస, పీనస, పాండురోగము, నిద్రధియును నాభిలోని పుండును, రక్తకాస, గంధర్వ రోగము, వాతము, పైత్యము, శ్రమ, చర్ది, ఎక్కిళ్ళు మొదలగువానిని హరించును;

బలము జేయును; అధికమగును, వట్టిది పుచ్చుకొనిన పుంసత్వమును తగ్గించును. దీనికి విరుగుళ్ళు 1 తేనె, 2 పటికి పంచదార. దీని చూర్ణమును నీళ్ళలో గలిపి యిచ్చిన తాపజ్వరము నయమగును; చెమట బుట్టించును. ఈ చూర్ణమును ఆవుపాలతో నిచ్చినను, ప్రశస్తమైన చందిని అత్తరు 5 మొll 10 చుక్కలు చక్కెర కేళీ అరటి పండుతో పుచ్చుకొనినను సెగరోగము నివృత్తించును.

లేతకొబ్బరి కాయ నీళ్ళలో దీని చూర్ణము గలిపి యిచ్చిన విదాహము కట్టును. వేసవి కాలములో స్నానానంతరము ఈ చూర్ణము వంటికి బూసుకొనినను లేక గంధము బూసికొనినను చలువ జేయును; అమితముగ చెమట బుట్టకుండజేయును; సుగంధముగ, మనోహరముగ నుండును.

మంచి గంధములో హారతి కర్పూరము, కచ్చూరములు, కలబంద రసము కలిపి పట్టువేసిన మేహవాతపు నొప్పులు నిమ్మళించును. మంచిగంధములో రస కర్పూరము గలిపి పూసిన పొక్కులు, గడ్డలు అణిగి పోవును. చూర్ణపు మోతాదు 2 మొదలు 4 అణాల యెత్తువరకు, కషాయపు మోతాదు 2 మోదలు 5 తులముల యెత్తువరకు.

దీనితో చందనాది చూర్ణము, చందనాది తైలము తయారు చేయుదురు. ఇది ప్రమేహము, శగరోగము, కుసుమరోగములు మొదలైన రోగముల యందు ఎక్కిలి వుపయోగకరమైనది, దీని గంధము సవాసనగా నుండి దుర్గంధము లేకుండ జేయును.

మంచి నూతి నీళ్ళు:- తియ్యని నూతి నీళ్ళు చూడుడు.

మంచి నూనె :- నూనె చూడుడు.

మంచుగడ్డ దీని నీళ్ళు:- Ice & Ice water. చల్లగ నుండును, చలువ జేసి వేడి జేయును, కార్జమునకు (Liver), పొట్టకు బలమిచ్చును. జీర్ణశక్తి గలిగించును. మంచుగడ్డ ముక్కలు వేసంకాలములో షర్బతులు, సోడాలు, పానకములలో వేసి పుచ్చుకొనిన చల్లగ మనోహరముగా నుండును.

నారంజి, నిమ్మ, బత్తాయి రసములలో వేసి పంచదార కలిపి పుచ్చుకొనిన దాహము కట్టును. మనస్సుకు హితవుగును, ప్రాణమునకు సంతుష్టిగా నుండును, జ్వరము హెచ్చుగా (High Temparature) యున్నప్పుడు రబ్బరు సంచి(Ice bag)లో మంచుముక్కలు వేసి తలమీద నొసల మీదను పెట్టుచుండిన హెచ్చు జ్వరము (Temparature) తగ్గును.

సన్నిపాత జ్వరమునందు పరాకు తగ్గించును. విస్తారము వేడివలన తలనొప్పి, తలపోటుగా యున్నప్పుడు మంచుగడ్డ ముక్కలు రబ్బరు సంచిలో వేసి తలమీదను, నొసటమీదను పెట్టుచుండిన నయమగును.

మంచుగడ్డ ముక్కలు విస్తారణ నోటిలో వేసుకొనుచుండిన, గొంతుకనొప్పి, దగ్గును కలుగ జేయును. పండ్లకు జబ్బుచేయును. దీనికి విరుగుడు పటికి పంచదార తేనెగలిపిన నీరుల్లిపాయలు రసము.

మంచు నీళ్ళు:- Dew water. ఎక్కిలి చల్లగ నుండును, శ్రమనుబోనణచును, సన్ని పాతజ్వరమును, శ్వాస, కాస, మూత్రికృచ్ఛ్రము మొనిని గొట్టును. జఠరదీప్తి నణచును.

మంజిష్ట:- Rubia cordifolia. R. Manjista. Eng. Bengal or Indiam madder root. సం* మంజిష్ఠా, జ్వరనాశిని, రక్తాంగీ, హిం* మజీట్ దీని చూర్ణము లేక కషాయము కొద్దిగ చేదుగ, వగరు, తీపిగ నుండును; కాకజేయును; కఫోద్రేకము, వ్రణము, జ్వరము, మేహము, మూలవ్యాధి, రక్తాతిసారము, విసర్పి, విషదోషము, నేత్రరోగము మొనినణచును;

స్త్రీల ఋతురక్తమును, ప్రసవమైన స్త్రీల మైలరక్తమును వెడలించును; శుద్ధిపరుచును; కంఠస్వరము బాగుజేయును. శరీరకాంతి నిచ్చును. ఉదరము, కామెల, అతిమూత్రము, శిశువుల శ్లేష్మరోగము మొనిని హరించును.

చూర్ణపు మోతాదు పూటకు 10 మొదలు 20 గోధుమగింజల యెత్తువరకు, కషాయపు మోతాదు పూటకు 3 లేక 4 తులముల యెత్తుచొప్పిన దినమునకు రెండు పూటల నియ్యనగును.

మండమను గంజి :- A sort of cunjee. ఒక భాగము బియ్యములో 14 భాగములు నీరు పోసి మెతుకులు లేనటులు ఉడికించును మండమని చెప్పబడును. ఇది త్రిదోషములను హరించును; అనులోమ వాతము, దాహము, ఆయాసము, దోషము ిని నణచును; జీర్ణము జేయును; ధాతువులకు బలమును, సౌమ్యతను, అగ్నిదీపమును, చెమటను గలుగ జేయును.

మందార చెట్టు:- Hibiscus rosa sinensis. Eng. China rose or Shoe-Flower plant సం* జపా, రుద్రపుష్ప, హిం* గుడ్‌హల్. దీనిని దాసానిచెట్టనియు నందురు. దీని ఆకులకు ఆముదము పూసి వెచ్చజేసి గడ్డలకు వేసిన మృదువుపరచును; అణగ గొట్టును; నొప్పి తీయును.

ఆకుల పసరు లోపలి కిచ్చిన మూత్రబద్ధమును, మూత్రకృచ్ఛ్రమును పోగొట్టును; ిరేచనము జేయును; దీని వేరు నూరి నువ్వులనూనె గలిపి యిచ్చిన స్త్రీల రక్తస్రావము కట్టును, మోతాదు గచ్చకాయంత; ఆకుపసరు మోతాదు 3-4 తులముల యెత్తు.

మందార పుష్పము :- Flowers of do. దీనిని దాసాని పుష్పమని, జపాపుష్పమని అందురు; ిని రేకులతో చేసిన తేలిక కషాయము గాని, పాకము (Syrup)గాని హృదయమునకు బలిిచ్చును, మృదువుపరుచును; ఆప్యాయత నిచ్చును; తాపజ్వరములో నియ్యనగును;

పైత్యశాంతి, మేహశాంతి జేయును; మూత్రపు మంట మూత్రకృచ్ఛ్రము ినిని మేఢ్రము, యోని ిని మంటను, నొప్పిని, అణచును, అలివు ఆయులు (Olive oil)లో గాని కొబ్బరి నూనెలో గాని నూనెకు సమముగ పువ్వుల రసము బోసి నీరిగురు వరకు గాచి తలకు పీసుకొనుచుండిన వెంట్రుక లెదుగును.

ఈ పువ్వులు 2-3 నేతిలో వేయించి యిచ్చిన స్త్రీల ఋతు రక్తస్రావము కట్టును. ఈ పువ్వులు ఒకటిగాని, రెండుగాని ఉదయపు పూటలను 5-6 దినములు తినిన కన్యలు ఋతుమతులగుదురు.

కషాయపు మోతాదు 21/2 మొదలు 5 తులముల యెత్తువరకు. దీని పువ్వులను నలిపి పేను కొరికినచోట దినమునకు రెండు మూడు మార్లు రుద్దుచుండిన అది మాని వెంట్రుకలు తిరిగివచ్చును.

మట్టగిడస:- The sucking fish. దీని మాంసము చమురు గలిగి రుచిగా నుండును. తేలికగ జీర్ణమగును, వేడిజేయును, హృదయమునకు బలిిచ్చును. అరుచి, జ్వరము, ఉబ్బు, ిని నణచును. ిర్యమునకు వేడిబుట్టించును. ిర్యవృద్ధి బలము నిచ్చును, పథ్యమైనది.

మట్టితైలము:- Petroleum or rock oil. ఇది భూిిలో నుండి, నాళ్ళలో నుండి బయలుదేరును. మండునట్టి పదార్థము. దీనిని లోపలికిచ్చిన కాకజేయును; గురదాల (Kidneys) పైన పనిజేసి మూత్రమును అధికపరుచును; ఉబ్బువ్యాధి (Beri-Beri)ని బోగొట్టును.

దీనిని లోపలికిచ్చి పైన పూయనగును. మోతాదు 30 చుక్కలు ఏదయిన జిగురుగల వస్తువు(Mucilage) పైన వేసి గాని, పంచదారపైన వేసిగాని యియ్యనగును, లోపల కిచ్చిన కడుపులోని నాడాపామును జంపును.

వాతమును, శూలలను పోగొట్టును, మోతాదు 10 మొదలు 30 చుక్కల వరకు జిగురుగల పదార్థము (Mucilage) పైన వేసి గాని, పంచదార పైనగాని యియ్యనగును, పైన మర్దన జేసిన వాతపు, మేహవాతపు నొప్పులు, మూర్ఛ, అపస్మారము (Hysteria), పక్షవాతము నివృత్తించును.

దీనిని పైన పూసిన చర్మ రోగములు, రసికారు పొక్కులు (Eczema), వ్రణములు, కుళ్ళు మురికివ్రణములు, రాచపుండ్లు మానును, దీనిని సబ్బులోగాని, నూనెలోగాని గ్లిసరైను (Glycerine)లో గాని, కలిపిగాని, వట్టిది గాని పైన పూయనగును.

మట్టుబచ్చలి:- బచ్చలి చూడుడు.

మడుగునీరు:- Pond Water. చెరువు నీరు చూడుడు.

మడ్డిపాల:- తురుష్కము చూడుడు.

మణిశిల:- Realgar or red orpiment. సం* మనస్సిల, నైపాలీ, కునటీ. హిం*మనశిల్, చేదుగ, కారముగ నుండును; దీనిని లోపలికి పుచ్చుకొనుటకు శుద్ధి చేయవలెను; అనగా ముక్కలక్రింద కొట్టి గుడ్డ 4 మడతలు వేసి అందులోవుంచి డోలాయంత్రమున సున్నపు నీటిలో వండిన శుద్ధియగును.

మోతాదు 1-2 గింజల యెత్తు. దీనిని పైన బూయుటవలన గజ్జిని, కురుపులను, దద్దురు రోగమును, బొట్టించుకొనెడుచోట బుట్టెడు చర్మరోగములను హరించును; లోనికి బుచ్చుకొనిన వేడిచేయును; భూతజ్వరమును, ఇతర జ్వరములను, ిషమును, కఫవాతమును, కుష్టును బోగొట్టును.

దేహదార్ఢ్యిచ్చును; కొన్ని ఔషధములలో నుపయోగింప బడును, క్రమముగ శుద్ధిచేయునది యుపయోగించుట వలన అనేక దోషములు కలుగును. దీనికి ిరుగుడు ఆవుపాలలో తేనెవేసి మూడు దినములు సేించిన శుద్ధిచేయని మణిశిల సేవవలన గలిగిన ికారమగును.

మదన గడ్డి :- A sort of grass.దీని రసము లేక కషాయము వేగటుగ చేదుగనుండును; వాతము, శ్లేష్మము. ిషము ినిని హరించును. రసము యొక్క మోతాదు 2-3 తులముల యెత్తు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు.

మదనబుడతనీడ:- Spermacoce hispida. Eng . Shaggy button weed. సం* మదనఘంటా హిం*మదనఘంటి. దీని వేరు పాలుసగంధివేరు రుచి గలిగి యుండును దానివలెనే పనిజేయును.

తత్వమును మంచి స్థితికి మార్చును; రక్తమును శుభ్రపరుచును దీని వేరు కషాయము పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు చొప్పున దినమునకు రెండపూటల నియ్యనగును. దీని ిత్తులు ఇంద్రియవృద్ధి జేయును.

మదనానబ చెట్టు:- **Carica papaya. Eng. Papaya tree.** సం*నలికదళ, ఏరండదిర్బిట, మధుకర్కటీ హిం* పోమైయ్యా, అండఖర్బూజా. బొప్పాయి చెట్టని యందురు. దీని పువ్వు నలిపి పేను కొరికినచోట రుద్దిన మానును. 4-5 దినములు రుద్దవలెను.

దీని మానుపాలు 2-3 సార్లు పూసిన తామర, గజ్జి, చిడుము మనును; ఈ పాలు ప్లీహ(**Spleen**), కార్జము (**Liver**)ిలిని పెరుగుటను పోగొట్టును. ఇందుకు 60 చుక్కల పాలలో సమముగ పంచదార కలిపి దానిని మూడు మోతాదులు చేసి ఒక దినమునకు ఇయ్యవలెను.

ఈ ప్రకారముగ నిచ్చిన అగ్నిమాండ్యము మానును. పచ్చికాయ దెచ్చి నిలువున కత్తిలో గీతలు పెట్టిన పాలుకారును; ఆ పాలను ఒక చిప్పలో గాని, గాజుగిన్నెలో గాని తీసుకొని కాలుచున్న యిసుకలో పెట్టిన తెల్లని చూర్ణమగును; ఇట్లగుటకు 24 గంటలుండవలెను. ఈ చూర్ణము పెద్దవాండ్రకు 1 మారు, 2 గోధుమ గింజల యెత్తు చొప్పున, పంచదారతో గాని, పాలతోగాని లోపలి కియ్య వచ్చును గాని భోజనానంతర ుయ్యవలెను.

పచ్చికాయనుండి తీసిన పాలవంటి రసము ుక్కిలి జీర్ణశక్తి నిచ్చును; అగ్నిమాంద్యము (**Dyspepsia**) ిద బలముగ పనిజేయును; పాలవంటి రసము యొక్క మోతాదు పూటకు 30 చుక్కల చొప్పున దినమునకు 2-3 సార్లు నియ్యనగునుగాని ప్రతిసారియు కొద్దిగనీళ్ళు కలిపి యియ్యవలెను ఆ రసము కాయనుండి తీసినతోడనే పుచ్చుకొనవలెను; నిలువ యుండిన త్వరగ చెడిపోవును;

ఈ పాలు మర్దన చేసిన తేలు ుషము హరించును; ఆ పాలు లోపలికిచ్చిన కడుపునొప్పిని హరించును; కొద్దిగ ురేచనము చేయును గాని గర్భిణులకు ఇయ్యకూడదు; ఎందుచేతనన ినికి ఋతురక్తము జారిచేయు గుణము గలదు. గనుక గర్భస్రావమును గలిగించును. ఈ పాలు పై ప్రకారము ఇచ్చిన క్రిురోగమును హరించును. పచ్చికాయ స్త్రీలు వండుకు తినిన పాలు పడును.

దోరకాయ చక్రములుగ కోసి యెండించి చూర్ణించి యిచ్చిన అగ్నిమాంద్యము (**Dyspepsia**) హరించును. మోతాదు 5 మొదలు 20 గోధమగింజల యెత్తువరకు. పచ్చికాయ కూర వండి తినినను కాకజేయును; వాతమును, వంటినీరును హరించును; పచ్చికాయను కొబ్బరికోరువలె తీసి కట్టినను.

కుమ్ములో వుడికించి దంచికట్టినను, వృషణము యొక్క వాపు (**Hydrocle**)నొప్పి నయమగును. హృదయము, పొట్ట ినిలోని చెడువేడిని పోగొట్టును; స్త్రీలకు పాలుపడును; పొట్టకు నష్టము జేయును. దీనికి ురుగుడు పండు చూడుడు. కాయనుగాని, చూర్ణమునుగని మాంసములో వేసి వండిన త్వరగా మెత్తగ నుడుకును. ఆకులు దంచి కట్టిన ఏనుగుకాలి రోగము నివృత్తించును;

మరియు నీవ్యాధికి పేరుకొన్న దీని రసము పూటకు 2 మొదలు 4 గోధుమగింజలయెత్తు మోతాదుల చొప్పున మాత్రలు కట్టి యియ్యనగును. ఆకులు పైన వేసి కట్టిన నరముల సంబంధమైన నొప్పులు మానును. ఆకులు వేడి నీళ్ళలో ముంచిగాని లేక నిప్పులిద వెచ్చచేసిగాని నొప్పిగల చోట వేసి కట్టవలెను.

మదనానబపండు:- Fruit of do. ఈ పండు తియ్యగ, స్వాదుగ, రుచిగ నుండును. చలువజేసి నీరుపెంచును. శరీరతత్వమును మార్చును, రక్తస్రావము, రక్తముపడు మూలవ్యాధి, మూత్రద్వారమును పుట్టిన వ్రణములు, పుండ్లు ీనిని నివృత్తించును. అగ్నిమాంద్యము(Dyspepsia)ను పోగొట్టును.

ప్రతిదినము ఉదయమున బుచ్చుకొనిన ిరేచనబద్ధ ప్రకృతి మారును. పురాణపు నీళ్ళ ిరేచనములు కట్టును. రొమ్ములోనుండి రక్తముపడెడు వ్యాధికి మేలు జేయును, కాకనణచును, మూలవ్యాధిని శ ంప జేయును. హృదయమునను, పొట్టలోను బుట్టిన దుష్టవేడిని అణచును, ఆలస్యముగ జీర్ణమగును, కఫవాతములను బెంచును; చలువ శరీరులకు జబ్బుజేయును;

కడుపు నిండుగా నున్నప్పుడు దీనిని జ్వరము దెచ్చును. దీనికి ిరుగుడు శొంఠి, పిప్పలి, ిరియాల చూర్ణము లేక కషాయము, పండుగాజు వంటికి పూసిన పేలడము మానును. పండులోని ిత్తులు క్రి ని హరించును. ీని చూర్ణ ియ్యనగును. మోతాదు 1/2 అణా మొదలు 1 అణా యెత్తువరకు.

మద్దత్తు:- Opium & prepared for smoking. ఇది నల్లమందు పుగాకు కొద్ది గెంజాయి తుమ్మాకు వగయిరాలతో చేయుదురు. మత్తుజేయును. దీని పొగ దేహమును శుష్కింపజేసి నీరస పరుచును, రక్తమును, ఇంద్రియమును హరించును, వర్జనీయమైనది.

మద్దిచెట్టు:- తెల్లమద్ది, నల్లమద్ది చూడుడు.

మద్యము:- Liquor or arrack. సం*మదిరా, మద్య, హిం*దారు, అనగా సారాయి. ఇది తాటి, యీత, కొబ్బరికల్లుతోగాని, బెల్లముతోగాని, ఇప్పపువ్వుతోగాని ఇందులో మేలయినది ద్రాక్ష పండ్లతో గాని తీసినది.

వగరు, చేదు, కారము, రుచులుగలది. కాక, పైత్యము జేయును. దీనిని ితముగ బుచ్చుకొనిన జఠరదీప్తి, కాంతి, ఆరోగ్యము, ఆయుర్వృద్ధి, తేలిక, సంతోషము, తుష్టి, పుష్టి ీని నిచ్చును, శ్వాస, కాస, కఫము, శ్లేష్మము వాతము, ిచారము ీని నణచును వ్రణములను, గాయములను మానును.

ిరిగిన యెముకలను, మాంసమును అతుకకొన జేయును. అలసట, ఆయాసము ీనిని బోగొట్టును. ిరేచనము జేయును. కర్ణనేత్రేంద్రియములకు బలము జేయును, సాహసమును, ధైర్యమును గలిగించును, నిద్రమేలు కొనువారికి, నిద్రేచ్ఛ గలవారికి, చిక్కిన వారికి, బలిసిన వారికి అనుకూలముగ నుండును, జ్వరమును, రక్త పైత్యమును హెచ్చించును, అ ితముగ బుచ్చుకొనిన బుద్ధిని బెంచును.

దృష్టిబలమును పోగొట్టును, ీర్యనష్టము జేయును, దేహము శుష్కింప జేయును. మరియు పలు ిధములైన రోగములను దెచ్చి శీఘ్రముగ జంపును, దీనికి ిరుగుళ్ళు 1 నీరు కలిపిన తేనె, 2 వసకషాయము, 3 నిమ్మపండ్లరసము, 4 తరవాణి. మరియు నీరుకలియని సారాయి కాలిన ప్రదేశమందు వెంటనేపోసి తడుపుచుండిన మంట, తాపము, అణగును.

వాతము జేయనివ్వదు, ితరించి పుండుకాకుండ జేయును. ఇరుకు నొప్పి, పక్షవాతము, నొప్పులు ీనికి నొప్పిగలచోట లేక వాతముచేత పడిపోయిన భాగమున మంచి (రెండు మూడు వంటలది) సారాయితో తడుపుచు రుద్దుచువచ్చిన అ ి నయమగును.

సారాయిలో అనగా1/2 మొ।। 1 ఔన్సులో 5 మొ।। 10 చుక్కల ఎరకూ (Camphordine) కర్పూరపు అరకు వేసి యిచ్చుచుండిన కలరా ి రేచనములు, అజీర్ణ ి రేచనము కట్టును. క్రొత్తగా కాచిన మద్యము(సారాయి) కంటె పాతది శ్రేష్ఠము.

మద్యము వర్జింపవలసినవారు:- Those who should avoid drinking liquor. కుష్టు, మేహము, ిదోషము, రక్తపైత్యము, జ్వరము ఈ రోగములు గలవారును, ఎండదెబ్బ. గాలుపు తగిలిన వారును, పైత్యరోగులను, ిగులన్నము దినుటవలెనను, ిగుల జలపానం బొనర్చుట వలనను కడుపుబ్బి యుండెడు వారును, అన్నము భుజించిన తోడును, దుర్బలులును, హృద్రోగము గలవారును మద్యపానము జేయకూడదు.

మధ్యమపంచమూలములు:-Decoction of certain 5 roots. ముత్తువపులగము, గల్జేరు, ఆముదపువేరు, అడిపెసర, పిల్లిపెసర ిని వేళ్ళు లేక సమూలముల కషాయముగాని, చూర్ణము గాని కఫవాతముల నణచును. ఆరోగ్య
ిచ్చును. మలాదులను భేదించును.

మధితమనుచల్ల:- A sort of Butter milk. చల్ల చూడుడు.

మధుశర్కర:- చిన్ని పువ్వులతేనె చూడుడు.

మనుబాల:- Tylophora asthmatica. సం* జీవంతి, అంత్రి, అంత్రపాచక, హిం* అంతముల్, జంగ్లీపిక్వాన్. దీనిని వెర్రిపాలయని, పాలగురుగు అని, పాలకూర చెట్టని యందురు, సన్నముగ పొడవుగ నుండు ఆకులును, పాలుగలిగి తీగెప్రాకెడు చిన్నచెట్టు, తెల్లని పువ్వులు పూయును.

దీని వేళ్ళు సన్నముగా చీపురు పుల్లలావున గుత్తిగా నుండును, దీని ఆకు, వేరు కషాయము లేక చూర్ణము చెమట బుట్టించును, (Diaphoretic), కొద్దిమోతాదులుగ నిచ్చిన ప్రేగులయందు బుట్టు గ్రహిణి రోగమును కట్టును, పెద్ద మోతాదులుగ నిచ్చిన వాంతిజేయును, యిపికాక్యునా(Ipecacuna)తో సమానముగ పనిజేయును.

యీ వేళ్ళను మెత్తగా నూరి ఆవుపాలలో గలిపి యిచ్చిన వాంతులయి పెట్టు మందు పడిపోవును. దీని ఆకునుగాని, వేరుగాని మెత్తగ దంచి కట్టిన నేత్ర రోగములు నయమగును. దీని వేరు కషాయము దగ్గును, వగర్పుతో కూడిన దగ్గును నివృత్తించును, సెగరోగమునకు ిక్కిలి మేలుజేయును. దీని ఆకుతో వండిన కూర తినిన పైనజెప్పిన సుగుణములు గలిగి యుండును.

కషాయపు మోతాదు 2- 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు, చూర్ణపు మోతాదు 1/2 అ।। మొదలు 1 అ।। యెత్తు వరకు. వాంతి చేయించుటకు యిచ్చు మోతాదు 2 అ।। మొదలు 4 అ।। యెత్తువరకు, స్వర్ణజీవంతి చూడుడు.

మనుబోతు మాంసము :- Flesh of Bison or wild Buffalo.బలము నిచ్చును. అితముగ బుచ్చుకొనిన వేడిజేసి గ్రహిణి రోగమును బుట్టించును, గురుత్వముగా నుండును.

మనుష్యుడు:- **Man or Woman.** మట్టిలో ఉండి చీకి పోకుండ నున్న మనిషి పుర్రె (**Skull**) చూర్ణము జేసి సుమారు అణా యెత్తు చొప్పున సుమారు పావుశేరు (20 తులముల యెత్తు) ఆవుపాలలో గలిపి స్త్రీ వెలుపల యున్నప్పుడు మూడు దినములు ప్రొద్దుట పూటలు నిచ్చిన గర్భము నిలుచును, వంధ్యా దోషము నివృత్తించును.

పథ్యము నెయ్యి, పాలు, అన్నము తినవలెను. మగవారికి పిచ్చి యెత్తిన ఆడుదాని మూత్రము, ఆడుదానికి పిచ్చియెత్తిన మగవాని మూత్రమును త్రాగించిన నయమగును. మనిషి చెంలోన గులింపైన పూసిన ఆనికాయలు మానును, మనిషి పిత్తము, అరచుక్క లేక చుక్క ఆవుపాలులో వేసి పుచ్చుకొనిన సాహసుడు, నిర్భయుడు అగును.

చచ్చిన వాని యెముకను భస్మముచేసి నశ్యము చేయించిన కాకిచమ్మలు, మూర్ఛలు, మానును; ఆ భస్మము యొక్క పొగ కూడ పట్టవలెను, మనిషి గోళ్ళ భస్మము మొగవానికి తినిపించిన పశ్యుడగును, మనిషి వెంట్రుకలు నూనెలో ముంచి కాల్చి మసిజేసి దానిని గాయములలో పెట్టిన ఎలుక, పిల్లి, దుప్పి, పులి ిని కాట్ల షము హరించును.

బహిష్టు అయిన స్త్రీ మూర్ఛ రోగిని మూర్ఛ యున్నప్పుడు ముట్టుకొనిన మూర్ఛ నివారణమగును రుతిమతియై స్త్రీతో రంచిన పురుషుండు పందయై నిర్భాగ్యుడై పోవును; కళాకాంతులు నశించును. మనిషి మెదడు రెండు గురింద గింజలంత షజాతి పురుగు కాటుపై అంటించిన షము రుగును.

మొదటి సారి యూడిన పిల్లవాని దంతము, లేక పన్ను క్రిందపడకుండ జాగ్రత్త చేసి వెండి తాంజులో పెట్టి స్త్రీ తన యెద్దు నుంచుకొని సంభోగము చేసిన గర్భము కాకుండును. అట్టి పంటిని లేక దంతమును నూరి పాముకాటుపైన బెట్టిన షము రుగును. బాధలేకుండ నూడిన మనిషి దంతముపైన పడ్లంగిపిట్ట రెక్క వెంట్రుకలు చుట్టికట్టి నిద్ర బోవుచుండు మనిషి తలక్రిందనుంచిన ఆ మనిషి ఆదంతమును తీసి వేయువరకు నిద్రమేలుకొనడు.

చనిపోయినవాని ఎముక దగ్గరనుంచిన చాతుర్థిక జ్వరము కట్టిపోవును; ఆ యముకను నూరి చూర్ణము చేసి సశ్యము చేయించి నిద్రవచ్చును. బహిష్ట అయిన స్త్రీ యొక్క ఋతురక్తమును వెర్రికుక్క కాటుపైన బెట్టిన దాని షము రిగి పోవును; శ్వేతకుష్టు మచ్చలపైన పూసిన అం మానును.

మూల శంక రక్తమును కుక్క తినిన దానికి వెర్రియెత్తును. మనిషి యింద్రియమును శ్వేతకుష్ఠు (తెల్లబొల్లి) మచ్చల పైన బూసిన అం మానును. మనిషి యొక్క యుమ్మి గాయమును మాన్పును; జంతు షమును రుచును. మనిషి మూత్రము మరగబెట్టి నొప్పి, పోతుగల కాలి వ్రేళ్ళను ఆ మూత్రముతో తడిపిన లేక కడిగిన నొప్పులు, పోటు నిమ్మళించును;

ఆ కాచిన మూత్రమును లోపలికిచ్చిన యెటువంటి షమైనను రిగిపోవును. కడుపులో బల్లయున్న మనిషి తన మూత్రమును ప్రొద్దుట పూటలను ఇరువైయయిదు తులముల చొప్పున 10-15 దినములు పుచ్చుకొనిన బల్ల కరిగిపోవును, అయిదారు
సంవత్సరములలోపు ఈడుగల పిల్లవాండ్ర మూత్రముతో ఉదయములను కండ్లు కడిగిన కండ్ల కలకలు నయమగును.

ఈ మూత్రము 1-2 ఔన్సు (**OZ**)ల చొప్పున యిచ్చుచుండిన సన్నిపాతజ్వరమును నివృత్తించును, మనిషియొక్క మూత్రము పాముకరిచినవెంటనే యిచ్చిన పాముషము హరించును. కాలినప్రదేశమును

తనయొక్క కాని, యితరులయొక్క గాని మూత్రముతో తడిపిన మంట అణిగి పోవును, వెంటనే తడిపిన పొక్కు పొక్కకుండును.

పైనచెప్పిన యీడుగల బిడ్డల మూత్రములో మెత్తగ తాల్చిన లేక వస్త్రఘాలితము చేసిన పిడక బూడిదను కలిపి కాలిన పుండుపైన పూసిన నొప్పి, పోటు అణగి శీఘ్రముగ మానును.

మయిలతుత్థము దీని భస్మము:- Cupri sulphas, Blue vitrio or sulphate of copper & its calx. సం*తుత్థ, మయూరగ్రీ ంక, తామగర్భ, హిం*నీలాతుతియా, ఇది భూ ంలో పుట్టును. మరిన్ని రసాయన శాస్త్రరీత్యాకూడ తయారుచేయుదురు. కారము, వగరుగనుండును.

దీనిలో తామ్రము, గంధకము యుండును, దీనిని మయూరి తుత్థమందురు. దీనిని యితర వస్తువులతో కలిపి పైన పూయుటవలన దుష్ట వ్రణములు, దురద, గజ్జి, కుష్టు ంనిని హరించును. దీనిని నేయి, తేనె వేసి నూరి అ ం యిగిరి పోవువరకు నూరి ఒకగరెటలో వేసి కాచి, దానిని కలిలోగాని, కడుగులోగాని, 3 దినములు వుంచి తిరిగి కాచిన శుద్ధియగును, దీనిని లోపలికిచ్చుటకు వుపయోగించుట మంచిది.

దీనిని త్రాగిన అనుపానములతో శ్లేష్మ వాతరోగములు మొదలగు అనేక రోగములకు వాడవచ్చును. దీనిని లోపలికిచ్చిన వమనమును, రేచనమును గా ంచును. దీనిని క్షయ రోగము యొక్క ప్రారంభమునను, నల్లమందు షముగా తినినప్పుడును, అ ంతముగ తిండితిని యూపిరి సలుపక యుండినప్పుడును, రుద్రవాతము (Apoplexy) వచ్చు చిన్నెలు కనుపడినప్పుడును.

దీనిని లోపలికిచ్చిన వెంటనే వాంతిచేసి మేలుజేయును. వాంతి యగుటకు మోతాదు 1/2 అణా మొదలు 1 అణా యెత్తువరకు. ఎని ంది తులముల యెత్తు నీళ్ళలో కలిపి ఇయ్యవలెను. మోతాదెక్కువయైన అనేక కారములను బుట్టించును; చంపును. దీనికి రిగుళ్ళు 1 పుల్లని మజ్జిగ, 2 నిమ్మకాయ రసము, 3 వరపేలాలను వేసి పిసికిన నీళ్ళు. ఇందులో దేనినైనను మూడు నాలుగు దినములు యియ్యవలెను.

దీనిని క్రమముగ శుద్ధి జేసి చేసిన భస్మమును సే ంచిన శూలలు, ఆమపైత్యము, కుష్టు, శ్వాస, కాస, ంనిని హరించును, వెన్నెతో సే ంచిన దురద, షము, కుష్టులను, నాయు ండంగ చూర్ణముతో సే ంచిన క్రి ంరోగమును, తమలపాకుల రసముతో సే ంచిన కఫరోగమును హరించును.

ఈ భస్మమును తేనెలో గలిపి అంజనము చేసిన దారుణమైన నేత్రరోగములు నివారణ మగును, ఆముదములో గలిపి పుచ్చుకొనిన రేచనమగును.

మయూరతుత్థము:- అనగా మైలతుత్తము చూడుడు.

మయూరశిఖ :- Celosia cristata & Adiantum melanacaulon, Eng. Maiden hair. సం మయూరశిఖ, శిఖనీ, కేకి శిఖా, హిం . మోర్‌శిఖా. ఈ చెట్టు నెమలి జుట్టువలెనుండును. చేదు, తీపి, వగరు రుచులు గలది; లఘువుగ నుండును;

పైత్యము, శ్లేష్మము, అతిసారము, మూలవ్యాధి, నీరసము, దగ్గు, క్షయ, గొంతుకలో పుండు అగు రోగము ంనిని బోగొట్టును; బలము జేయును; గాయమును మాన్పును. మోతాదు 2 అ।। మొదలు 4 అ।। యెత్తువరకు నియ్యవచ్చును.

మరాఠి మొగ్గలు:- A certain aphrodisiac drug.సం* మహారాష్ట్రి, మరహట్టిక, హిం*మరేఠీ. ఇదియొక చెట్టుపువ్వు(మొగ్గలు); లవంగ మొగ్గవలె నుండునుగాని వానికంటె లావుగ పెద్దంగ నుండును; మత్తుజేయును; నిద్రదెచ్చును; ంరేచనము కట్టును; నొప్పిని పోగొట్టును;

ర్యస్తంభన జేయును ినిని పాలలో కలిపి నియ్యనగును. ఒకసారి నియ్యతగియుండును. కూరలలో వుపయోగించును మసాల వస్తువులలో నొకటి.

మరుపము:- Sweet marjoram. సం* మరువక, గంధపత్ర. హిం* మరువా, యిం మంచి సువాసనగల మొక్కలు, ినిని ంస్తారమగ పెంచుదురు. సువాసన కొరకు స్త్రీలు శిరస్సున ధరింతురు. మనస్సుకు సంతోషమును, ఆనందమును కలుగజేయును.

దీని సమూలపు రసము లేక కషాయము లేక చూర్ణము సువాసన గలిగి వగరుగ, చేదుగ నుండును; వేడి జేయును, పైత్యము, శ్లేష్మము, ంషము, మేహము, కార్శ్యరోగము, క్షయ రోగము ినిని బోగొట్టును; పైత్యభ్రమ, దాహము, తాపము ిని నణచును; ంరేచనబద్ధము జేయును.

ఆకలి పుట్టించును. జీర్ణశక్తి వృద్ధి జేయును. ఇంద్రియపుష్టి జేయును; కామేచ్ఛను వృద్ధి పరచును. దీనిని తైలములో వేసి కాచి వాడిన సువాసన గిలిగి మొదటికి చలువ, వెంట్రుకలను వృద్ధి పరచును.

దీని అరకుకూడ పై వ్యాధులకు దీనిని నూనెవలె వుపయోగింతురు. రసము యొక్క మోతాదు పూటకు 2 తులముల యెత్తు; కషాయము మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు; చూర్ణపు మోతాదు 2 అ॥ మొదలు 4అ॥ యెత్తువరకు. అరకు 30 మొ॥ 60 చుక్కలవరకు. నూనె (Oil)5 మొ॥ 10 చుక్కల వరకు.

మర్దన:- అంగ మర్దన చూడుడు.

మర్దన వర్జింపవలసిన వారు :- Those who should avoid rubbing of body. పైత్యరోగులు, జ్వరముగలవారు, దాహము, ఆకలి చేత సొక్కియున్నవారు. రక్తపైత్యము, ప్రమేహము గలవారు అంగమర్దనమును వర్జింపవలయును.

మర్రి చెట్టు:-Ficus Indica & F.Bengalensis, Eng, Banian tree. సం *న్యగ్రొధ, వట, హిం*బడ్, వడ్, దీని చెక్క కషాయము లేక చూర్ణము పుచ్చుకొనిన అజీర్ణము, జ్వరాతిసారము, ఉబ్బు ినిని బోగొట్టును, బలము జేయును; అతిమూత్ర జాడ్యము నివృత్తించును.

దీని గంధము చిరకాల సేనచేసిన కాయసిద్ధి. ఆయుర్వృద్ధినిచ్చును. కషాయపు మోతాదు పూటకు 2 - 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు. గంధపు మోతాదు 1 తులమెత్తు మొదలు 2 తులముల యెత్తువరకు, చూర్ణపు మోతాదు 2 అ॥ మొ॥ 4 అ॥ యెత్తువరకు.

మర్రిఆకులు:-Leaves of do.ిని రసము లేక కషాయము ంరేచనబద్ధము జేయును; రక్తపైత్యము నణచును; మేహశాంతి జేయును.

మర్రి చిగుళ్ళు:- Young Leaves of do.వ్రణములను, సమస్త ◌సర్పులను మాన్పును; తాపమణచును; నోటిపూతను మాన్పును.

మర్రి చెట్టునీడ:-Shade of do. జు◌్వ చెట్టునీడ చూడుడు.

మర్రిపండు:- Fruit of do. దీనిలోని ◌త్తులు మేహశాంతి, ◌ి◌ర్యపుష్టి, బలము జేయును. ఎండించిన పండ్ల చూర్ణము, అతిమధుర చూర్ణము సమభాగములు. ఈ రెంటికి సమముగ పంచదార గలిపి పుచ్చుకొనిన రక్తవమనము కట్టును, మోతాదు పూటకు అరతుల యెత్తు మొదలు తులమెత్తు వరకు.

మర్రిపాలు:- Milk of do. ◌ి◌నిని లోపలికి పుచ్చుకొనిన మేహశాంతి జేయును; కుష్టురోగమును పోగొట్టును, ◌ి◌ర్యపుష్టి జేయును.

◌ి◌నిని పుక్కిళించిన నోతిపూత నిమ్మళించును, అరటి పండు సగము ముక్కలో నిలువున వ్రేలితో రంధ్రము చేసి దాని నిండుగ మర్రిపాలు పోసి 10-15 దినములు ఉదయపు పూటలు పుచ్చుకొనిన ◌ి◌ర్యనష్టము కట్టును. ◌ి◌ర్యవృద్ధి, ధాతుపుష్టి జేయును; సెగరోగములు నిమ్మళించును.

కాళ్ళు పగిలిన వానిపైన పూసిన అ◌ మానును. వ్రణముల పైన పూసిన వానిలోని పురుగులను జంపును.

మర్రియాకుల ◌స్తరి :- Platter of the banian Leaves. దీనిలో భోజనము పైత్యము నణచును; ◌షదోషము, వ్రణములు, క్రి◌ురోగము, అతిసారము, గ్రహణి, కుసుమరోగము ◌ి◌నిని హరించును, చలువ, దంతములకు బలము జేయును.

మర్రియూడలు:- Drops of banian tree. ◌ి◌ని రసము లేక చూర్ణము వగరుగనుండును; పైత్యమును, మేహమును అణచును; ◌ి◌ర్యపుష్టిజేయును; క్రి◌ురోగమును, గ్రహణి, కుసుమరోగమును బోగొట్టును; అగ్నిమాంద్యము, వాతము జేయును;

దీనికి ◌రుగుళ్ళు1 ఇంగువ, 2 జీలకర్ర, 3 దాల్చిని చెక్క, లవంగాలు ◌ి◌నిచూర్ణము, మరియూడలతో దంత ధావనము జేసిన దంత రోగములు మానును; రసము యొక్క మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు, చూర్ణపు మోతాదు 2 మొదలు 4 అ॥ యెత్తు వరకు.

మలుగు◌ి◌ను:- Eel-flesh of. తేలికగనుండును; జఠరమాంధ్యము జేయును; నేత్రరోగములను జయించును.

మల్లి చెట్టు:-Jasminium sambac. Eng. Jasmine or arabian jasmine.

సం*మల్లికా, వార్షికీ, హిం* బాల్‌ఫూల్. దీని యాకు లేక వేరు రసము శుక్రవృద్ధి జేయును; వాతపైత్యము, రక్తదోషము ◌ి◌నిని హరించును. దీని యాకులను కొద్దిగ వెచ్చజేసి నేత్రములపైన వేసి కట్టిన లేక ఆకులను దట్టముగ తలపైన వేసి కట్టినను కండ్ల యెరుపులు మొదలగు నేత్ర రోగములు నివృత్తించును.

దీని యాకులను నూనెలోవేసి కాచిన తైలమును గాని, ఆకు పసరను నూనెలో వేసి కాచిన తైలమును గాని తలకు మర్దన జేసిన నేత్రరోగములు మానును. పసరు 2 వంతులు, నూనె ఒకవంతు ఉంచి పసరు (ఆకు రసము) ఇగర గాచవలెను.

మల్లి పువ్వులు :-Flowers of do.ఇం ుక్కిలి సవాసన గలిగి మనోహరముగ శిరస్సున ధరించుటకు ుక్కిలి అనుకూలముగ నుండును. కామమును వృద్ధిపరచును. ీర్యమునకు వేడిపుట్టించును; శ్లేష్మమును హరించును; నేత్రములకు బలుచ్చును; వెంట్రుకలకు మేలుజేయును;

పేలు పడును. ీనిని రెండు మూడు గుప్పెళ్ళు వట్టిం గాని, చిదుకగొట్టి గాని చన్నులపైన వేసికట్టిన పాలుదేపు రాకుండును. రెండు మూడు రోజులు రోజుకు ఒకటి రెండు సార్లు కట్టవలెను. చనుకుదురు అగునని తోచినప్పుడు ఇట్లు చేయవలెను. బొడ్డుమల్లె పువ్వులకున్నూ పైగుణములు కలిగియుండును.

మసర పప్పు :- Lens esculenta. Eng. The lentil. సం*మసుర హిం*మసూర్ దాల్. దీనిని సిరిసెనగ పప్పు అనియు నందురు. ఇది యెర్రగను, రుచి గలిగి యుండును; వేడి జేసి నీరుపెట్టును; పొట్టకు బలుచ్చును; తేలిక, కాంతి, బలము, ఆయువు, దేహపుష్టి ీనినిచ్చును;

జ్వరము, కఫము, పైత్యము, రక్తపైత్యము, గ్రహిణి, అతిసారము, వాతము, మలబద్ధము, మొదలగు ప్రేగుల రోగములను హరించును; గొంతుక పట్టును ుప్పును; గురుత్వము జేయును; కడుపు బిగపట్టును; నీరుడు బంధించును. దీనికి ురుగుళ్ళు 1 నెయ్యి, 2 పంచదార, 3 మాంసము, 4 కల్లు, 5 సిరకా.

మరియు దీనిని ఉడికించి కట్టు (Poultice) కట్టిన స్ఫోటకములో పుట్టిన వ్రణములను, మానని మురికి వ్రణములను మాన్పును. దీని కట్టు కమ్మగ రుచిగ నుండును. ప్రమేహము, సంగ్రహణి, నీరసము, మూత్రకృచ్ఛ్రము, కఫపైత్యము ీని నణచును; దేహపుష్టి నిచ్చును; జ్వరమును పోగొట్టును.

మహామేద:- A medicinal plant. మేదచూడుడు.

మహిసాక్షి:- Balsamodendron mukul, B.Agallocha .Eng. Gum gugul. సం* మహిసాక్షి, గుగ్గులు, జటాయు,హిం* మహిసాక్షి గుగ్గుల్, వగురగ, చేదుగనుండును;

వేడిజేయును; అడ్డగర్రలు, అమవాతనొప్పులు. ఉబ్బు, గండమాలలు గ్రంధులు, మూలవ్యాధి, రక్తముపడు మూలవ్యాధి, క్రిురోగము, పొక్కులు, పురుగులు పట్టిన వ్రణములు, నెత్తురుగడ్డలు, మాంసపుకండల వాతపు, మేహవాతపు నొప్పులు, ప్రమేహపిటికలు(Carbuncles) మలుగు నొప్పి (Sciatica), కుష్టు, రక్తగ్రహిణి, సెగరోగము, ఓడవాండ్రకు వచ్చు రోగము (Scurvy), భగందరము, అపస్మారము (Hysteria). రక్తక్షయ అజీర్ణము, అగ్నిమాంద్యము, దగ్గులు ీనిని హరించును;

జఠరదీప్తిని, ీర్యవృద్ధిని, తేలికనిచ్చును; వాతము, శ్లేష్మము, ఆయాసము, మేధస్సు ీని నణచును; అతిసారము కట్టును. దీనిని యుడికించి గడ్డలు మొదలయిన వానిపైన పట్టువేసిన హరించును, ురేచనబద్ధము జేయును, లోపలికిచ్చునపుడు ఇతర వస్తువులతో నియ్యనగును. దీనిని సమ్మెటతో యెంత ుస్తారము కొట్టిన దీని గుణమంత అధికమగును. మోతాదు 2-3 అణాల యెత్తు.

మాండూక బ్రహ్మి:- సరస్వతియాకు చూడుడు.

మాండూరము:- Refuse of melt iron (or dross iron) Calx & reddened calx of. సం* మండూర, లోహికిట్ట, హిం*మండూర్, ఇది యినుప చిట్టము ఒకగ్రామ భూిలో 100 సంవత్సరముల పైకాలము భూిలో నున్నది శ్రేష్ఠము, క్రమముగ చేయబడిన దీని భస్మము లేక సింధూరము అనుపాన యుక్తముగ నిచ్చిన రక్తమును శుభ్రపరుచును, మంచి రక్తమును బుట్టించును.

పాండువు, కాిల, ఉబ్బు, ఉదరరోగము, క్షయ, జ్వరము, క్రిిరోగము, వాతము, పైత్యము, స్థూలత్వము, గ్రహిణి, ప్రమేహము, కాస, శ్వాసలు, మూలవ్యాధి, అగ్నిమాంద్యము, రక్త పైత్యము, కార్శ్యరోగము, ఆమవాతము, ఆమశూల, అరుచి ిని పోగొట్టును. ఆరోగ్యమును, ఆయుర్వృద్ధిని యిచ్చును;

ప్రాత చిట్టమును ఎర్రగ కాల్చి 7 మార్లు గోమూత్రములో గాని, మేక మూత్రములో గాని వేసితీసి చూర్ణముచేసి తేనె మొదలగు అనుపానములతో నిచ్చిన పాండువు, ఉబ్బు మొదలగు రోగములు హరించును. మోతాదు పూటకు 1/2 అణా మొదలు1 అణా యెత్తుచోప్పున దినమునకు రెండు పూటల నియ్యనగును.

కరక్కాయ చూర్ణము1 -2 అణాలయెత్తులో తేనెగలిపి 5-6 దినములు సేించిన దోషయుక్త మాండూర సేవేవలన గలిగిన ికారము నివృత్తించును. మరియు దీనికి లోహభస్మముయొక్క గుణములు గలిగయుండును.

దీని సేవయందును, లోహభస్మ సేవయందు జేయవలసిన పథ్యములు చేయవలయును. లోహభస్మ అనుపానములతో సేించనగును.

మాంసము, ఆకుకూరలు, లేక కాయగూరలతో వండినది:- Mutton cooked with vegetables. రుచిగ నుండును; బలము, తృప్తి, దేహపుష్టి ినినిచ్చును, గురుత్వముగ నుండును; మరియు ఏయాకు లేక యేకాయ వేసివండిన ఆయా గుణములు గలదిగ నుండును. కొయ్య తోటకూర వేసివండినది రుచిగ, మనోహరముగ నుండును; కాకజేయును; వాతము నణచును.

మెంతకూర వేసి వండినది రుచిగ, మనోహరముగ నుండును; గురత్వము జేయును; ధాతువులకు సౌమ్యతను. బలమును ఇచ్చును; హృద్రోగము నణచును; త్రిదోషహరమైయుండును; ిర్యపుష్టి జేయును. మాిడికాయ వేసి వండినది రుచిగ నుండును, వేడిజేయును, బలిచ్చును; పైత్యశ్లేష్మ ికారముల నణచును, వాతమును, హృద్రోగమును శిింపజేయును.

వంకాయ వేసి వండినది అగ్నిదీప్తినిచ్చును; వాతమును, శ్లేష్మమును హరించును; జ్వరము, మూలవ్యాధి, ినిని గలుగ జేయును. మునగకాయ వేసి వండినది ిక్కిలి రుచిగనుండును; మేహశాంతి జేయును, జఠరదీప్తిని, ిర్యవృద్ధిని యిచ్చును; గురుత్వముగ నుండును. చిక్కుడుకాయ వేసి వండినది రుచిగ నుండును, గురుత్వము, పైత్యము, అగ్నిమాంద్యము జేయును.

మాంసము నిప్పులిద కాల్చినది:- Roasted flesh or balls of minced meat. అనగా మాంసము ముక్కలుకోసి గాని, మెత్తగా నలియ గొట్టిగాని, అల్లము, ఉప్పు చేర్చి పుల్లకు గాని, యినుప యూసకు గాని గ్రుచ్చి నిప్పు ిద కాల్చిన మాంసము రుచిగ నుండును;

శీఘ్రముగ జీర్ణమగును, వేడిజేయును; క్రొవ్వును బెంచును; శ్లేష్మమును, మూత్రరోగమును గొట్టును; జఠరదీప్తి నిచ్చును; బలము జేయును; వాత శరీరులకు ుక్కలి యనుకూలముగా నుండును; సులభముగ జీర్ణమగును.

మాంసము యెండించినది:- Dried Mutton. అనగా కొద్దిగ ఉప్పు, అల్లము లేక కారము మషాలాలు నూరి మాంసమునకు పట్టి యెండించినది. దీనిని పలచగ సాగగొట్టి నేతిలో వేయించి పుచ్చుకొనిన ుక్కలి రుచిగా నుండును, పథ్యకరమైనది.

సమస్త రోగములయందును పథ్యమైనది దేహపుష్టి, బలము జేయును. శుక్రవృద్ధి, శరీరకాంతి, బుద్ధిబలము నిచ్చును. ఉబ్బును తీసివైచును, మరియు మేకమాంసము గుణములు గలిగియుండును.

మాంసములు కూడినం :- Flesh of animals unfit for consumption.వ్యాధిచేతను, షప్రయోగము చేతను, నీళ్ళలో లేక పొగలోపడి చచ్చిపోవుట చేతను, ుక్కలి కృశించుట చేతను, చచ్చిన జంతువుల మాంసము దినుటవలన వ్యాధి జనించును గాని వానిని వర్జింపవలెను.

మాంసము కొబ్బరకాయ వేసివండినది:- Mutton cooked with kernel of coconut రుచిగ, మనోహరముగ నుండును; ర్యవృద్ధిని, దేహపుష్టినినిచ్చును, గురుత్వముగ నుండును; పైత్యము జేయును.

మాంసము దుంపలు వేసి వండినది:- Mutton cooked with edible roots.అనగా పెండలము, బంగాళ దుంపలు మొదలగునం వేసి వండినది రుచిగ, గురుత్వముగా నుండును; వాతము జేయును; ర్యపుష్టిని, దేహపుష్టిని యిచ్చును.

మాంసము పెరుగు వేసి వండినది:- Mutton cooked with curd.ుక్కలి రుచిగ, మేహశాంతిగ నుండును. బలము, దేహపుష్టి, ర్యవృద్ధినిచ్చును. సులభముగ జీర్ణమగును. త్రిదోషహరముగ, ఆరోగ్యముగ నుండును ర్యవృద్ధినిచ్చును; రక్త పైత్యమును హరించును.

మాంసము వర్జింపవలసినవారు:- Those who should not eat mutton.నూతనముగ జ్వరము తలిగినవారును, ఉదరరోగులను, కుష్ఠురోగులను, ఆకలి మందముగలవారును, శూచి రోగులను, అతిస్థూల శరీరులను. అజీర్ణము, కడుపుబ్బు గలవారును, గ్రహిణి రోగులను, ఆమము, అతిసారము గలవారును మాంసజాతుల వర్జింపవలయును.

మాంసము వేపినది:- Fried or roasted mutton or flesh.నేతిలో వేయించినది కాకజేసి చలువ జేయును; మంచి యాహారము, శరీరమునకు బలంచ్చును. అల్లము గలిపి నేతిలో వేయించిన మాంసము తేలికగ నుండును; బలము, ఆయుర్వృద్ధినిచ్చును. క్రిరోగము, కఫము నినణచును; ర్యవృద్ధి నిచ్చును.

నూనెలో వేయించిన మాంసము గురుత్వముగ నుండును; పైత్యము, ీర్యమునకు వేడిచేయును. కొబ్బరినూనెతో వేయించిన మాంసము రుచిగ నుండును; బలము, ీర్యవృద్ధి చేయును. కొద్దిగ అగ్నిమాంద్యము జేయును.

మాంసము సామాన్యగుణము:- **Mutton or flesh generally.** ఇది ఆహార పదార్థములలో ిక్కిలి యుపయోగమైనది. శరీరపుష్టిని, బలమును ఇచ్చును; సర్వేంద్రియములకు పుష్టి జేయును; ితముగ బుచ్చుకొనిన అమృత తుల్యముగ నుండి ఆరోగ్యము నిచ్చును. అితముగా దినిన అజీర్ణము, అగ్నిమాంద్యము జేయును.

దీనిని అల్లము, యాలక్కాయలు, లవంగములు, దాల్చినచెక్క, గసగసాలు మొదలగు ద్రవ్యములు నూరిన ముద్ద మాంసమునకు పట్టించి, వుప్పుకారము కొద్దిగ, చేర్చి, ఉల్లిపాయ ముక్కలు, కొద్దిగ వెల్లుల్లి చేర్చి, పొయ్యి ీద వేసి అందులో వూరు నీరు ఇరిగిన తరువాత, నెయ్యితో పోగిచి అప్పుడు పెరుగు గాని, నీరు గాని తగుమాత్రము వేసి వండినది శ్రేష్ఠము.

నూనెతో వండుట అంత శ్రేష్ఠముకాదు. నల్లరంగు మేక మాంసము ఇతర రంగుల మేకల మాంసములకంటేను, కాలములోనున్న దాని మాంసము ముసలిదాని మాంసముకంటెను, బలములో నున్నదాని మాంసము నీరసముగానున్న దాని మాంసము కంటెను, తిరిగి మేసిన దాని మాంసము కట్టి మేసిన దాని మాంసము కంటెను, పిచ్చలు తీసిన దానిమాంసము తీయనిదాని మాంసము కంటెను శ్రేష్ఠము.

అన్నిటి కంటెను ఒక సంవత్సరము ఈడుగల పిచ్చలు తీసిన గొర్రెపోతు మాంసము మంచిది. ఆడుగొర్రె మాంసము కంటె పొట్టేలు మాంసము శ్రేష్ఠము. అితముగా బుచ్చుగొనుటవలన వచ్చిన మాంసముయొక్క అజీర్ణమునకు ిరుగుళ్ళు 1 ఉప్పు, 2 సిరకా,3 ఆవాల చూర్ణము,4 మాిడి పప్పు, 5 వేడినీళ్ళు, 6 జాజికాయ.

మాంసరసము:- **Soup.** షేరువా, అనగా మేకయొక్క మాంసము నుండియు, యెముకల యొక్కయు, మూలుగలయొక్కయు, ప్రత్యేకము వెన్నెముక యొక్కయు రసములు.

అనగా కొట్టముక్కలుజేసి నీరుచేర్చి బాగుగా వుడికించి దానియొక్కరసము వడియబోసి దానితో సుగంధ ద్రవ్యములు, అల్లము (గరమసాలా) వేసి నేతితో పోగిచి పుచ్చుకొనవలయును, మరియు మనుష్యునకు యేయవయవమునకు జబ్బుగలిగిన మేకయొక్క ఆ అవయవము పచ్చిది తెచ్చి చితుకగొట్టి రసము దీసి కొద్దిగా
యాలుక్కాయల చూర్ణము గలిపి పుచ్చుకొనవచ్చును, నేత్రములకు చలువ జేయును;

ిక్కిలి దేహపుష్టిని, బలమును ఇచ్చును; వ్రణముల మాన్పును; ీర్యవృద్ధి జేయును; తృప్తినిచ్చును; స్త్రీలకు పాలుబడ జేయును. వ్యాధి పీడితులై తేలి నీరసపడిన వారికిని, క్షామ బాధచేత క్షీణించిన వారికిని, జ్వరము పడి తేలి నీరసపడిన వారికిని, క్షీణేంద్రియులకును తాప వ్యాధిచేత క్షీణించి శ్రమనొందిన వారికిని, కాళ్ళు చేతులు మొదలగువాని ఎముకలు ిరిగి పోయిన వారికిని, దెబ్బలు, గాయములు తగిలినవారికిని, వాతరోగులకును, నిత్యము వ్యాయాయము.

స్త్రీ సాంగత్యము, మద్యపానము చేసెడివారికిని మాంసరసము ిక్కిలి పథ్యముగ నుండి సౌఖ్యిచ్చును.

మాంస రసము పుచ్చుకొనకూడనివారు:-Those who should not take soup.

జ్వరము గలవారును, మేహరోగులను, అజీర్ణము, అతిసారము, కుష్టు, ాశూచి ఈ రోగములు గలవారును మాంసము పుచ్చుకొనగూడదు.

మాంసరోహిణి (రోహిణి):- Soymiba febrifiga. Eng. Red wood tree. సం*

రోహిణి, మాంసరోహిణి, హిం*మాంసరోహిణి. ఇది యొక గ్రంధిదినుసు వగరు, కారము రుచి గలిగి, రక్తపైత్యము, అసృగ్దమనెడు యోనిరోగము (కసుమ), శూల, రక్తముపడెడు, మూలవ్యాధి ిీనిని బోగొట్టును, ారేచనబద్ధము జేయును. వ్రణహారి, ీర్యవృద్ధి జేయును.

మాచిపత్రి, మాసిపత్రి:-Artemisia indica. A. Vulgaris. Eng.worm wood.

సం* స్థాణేయక, బర్హిచూడ, శుకశ్ఛద, హిం*దీని ఆకులు, వెన్నులరసము లేక కషాయము, తేలిక కషాయము, వ్రణములు, దద్దుర్లు, కుష్టులు, వాతములు ిీనిని బోగొట్టును;

మనసుకు ాకాసమును గలుగజేయును; పొట్టకు బలము జేయును; దేహములోని మలములను వెడలించును; నీరసముతో కూడిన ఈడ్పు రోగములు, నరముల రోగములు (Spasmodic and nervous affections)ిీనిని పోగొట్టును;

క్రిానిని హరించును; వరుసజ్వరము, అగ్నిమాంద్యము(Dyspepsia)మూర్ఛ, మరిడిజాడ్యము, అపస్మారము, ిీనిలోని ఈడ్పులు (Spasms), ఋతుబద్ధము ిీనిని నివారించును. దీని ఆకు వెచ్చజేసి దానితో గాని, ఆకులు వెన్నులతో చేసిన తేలిక కషాయముతో గాని కాపడముపెట్టిన వ్రణములనాపును; నొప్పితీయును.

దీనియాకు వేసికట్టిన తలనొప్పి, వాతపునొప్పులు హరించును. దీని యాకును నేతితో వెచ్చజేసి కండ్లకు కట్టిన కండ్లయెరుపులు, పోటు, నొప్పి నిమ్మళించును. దీని రసము యొక్క మోతాదు పూటకు 1-2 తులముల యెత్తువరకు, కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు వరకు. తేలిక కషాయపు మోతాదు 3 మొదలు 6 తులముల యెత్తువరకు.

మాచికాయ:- Quercus infectoria. Eng. Oak galls. సం* మాయాఫలం, మాయిక

హిం*మాజూఫల్, మఫల్, దీనికి మాసికాయ అనియు, మాఫలకాయ అనియు పేర్లు, ఇది చలువ జేసి ఆర్చును; వగరుగనుండును; గ్రహిణి రోగములను కట్టును; నాలుక పూత గళరోగము, వ్రణములు, గాయములు ిీనిని మాన్పును; దంతములకు బలము నిచ్చును;

నీళ్ళ ారేచనములను కట్టును; స్థనముల పగుళ్ళు, మూలశంకబాధ ిీనిని మాన్పును; నోటినీరూరుట, పండ్లవెంట రక్తముపడుట కట్టును. దీనిని నీళ్ళతో నూరి తీసిన రసమును చెంాలో బోసిన చెంానొప్పి, చీమకారడము ిీనిని కట్టును.

దీని చూర్ణము తేనెతో లోపలికిచ్చిన చర్మ రోగములను పోగొట్టును, శుభ్రపరచును. నోటిపుత, కంఠములో యెరుపు (Irritation of the Throat)కొండనాలుక వాలుటను పోగొట్టును, చూర్ణపు మోతాదు 1 మొదలు 2 అణాల యెత్తువరకు.

మాదేఫలపు దుంప :- చిరగడము చూడుడు.

మాధీఫలము :- సం*Citrus medica, Eng.citronమాతులుంగ, బీజపూర, హిం*. ంజొరనింబు, పుల్లగ, చిరిచేదుగ నుండును. జఠరదీప్తినిచ్చును. వాతము, శ్లేష్మము, పైత్యము, గుల్మము, ఉద్రరోగము, వాతపైత్యము, కాస, శ్వాసలు మదాత్యయమును అతి మద్యపానము వలన గలిగెడు రోగము, ముఖము తిరగము, మూలవ్యాధి, చర్ది, అరుచి, సంగ్రహణి రోగము, కుష్టు, శూల, మందాగ్ని ంనిని జయించును.

ంరేచనము గాంంచును. బలముజేయును, ఈ మాధీఫల రసముతో యితర పైత్యహర రసములు జేర్చి పంచదారతో పాకం బట్టినది మాదీఫల రసాయనమందురు. ఇది ంక్కిలి పైత్యహరమైనది, మరియు యిది అనేక పైంకార దోషములను హరించును.

మాదీఫల రసపానకము:-Sherbet of the juice of do.మాదీఫలరసము పంచదార కలిపి కాచి వడపోసి అందులో సుగంధ ద్రవ్యములు గలిపి పుచ్చుకొనిన పైత్యములు, వాతశ్లేష్మములు నణచును; రుచి బుట్టించును; దాహమును, శ్వాస, కాసలను అణచును.

మాధం:- బండిగిలింంద చెట్టు చూడుడు.

మానుపసుపు:- Berberis asiatica. B.Lycium, Eng , Indian barberry, సం* దారుహరిద్రా, ద్వార్వీ, హిం* దారుహలదీ, దీని కఱ్ఱ, వేరు చూర్ణము లేక కషాయము చేదుగ కారముగ నుండును; ఉష్ణంర్యము కటుంపాకము గలది, చెమట బుట్టించును.

జ్వరము, మేహజ్వరము, అహికజ్వరము, మేహవ్రణములు, కర్ణనేత్రరోగములు దీనియందు బుట్టెడు వ్రణములు, వాతము, సెగరోగము, మేహము, కుష్టు, నాసా రోగము, శూల, తెలుపు, యెరుపు కుసుమ రోగములు హరించును. దీనిని నేలవేము చేదుపోట్లు, తిప్పతీగ మొదలగు చేదువస్తువులతో కలిపి యిచ్చిన చలిజ్వరము(మన్యపు జ్వరము) ండిచి ండిచి వచ్చే జ్వరము, పురాణ జ్వరములు హరించును.

కషాయపు మోతాదు పూటకు 3-4 తులముల యెత్తు. చూర్ణపు మోతాదు 1-2 అణాలయెత్తు, ఇది స్త్రీల ఋతుదోషములను హరించి గర్భమును శుద్ధిపరుచును, పసుపు యొక్క గుణములు దీనియందునూ కలవు. దీని సమూల కషాయముతో తయారు చేయబడిన రసాంజన మనబడును, రసాంజనము చూడుడు.

మానుప్పు:- Carbonate of potash-impure.ఇది అరటిసొరగు లేక కొబ్బరి ఆకులు మొదలగు కొన్ని చెట్లను కాల్చి తీసిన క్షారము. దీనిని లోపలికిచ్చిన మూత్రమును గాంంచును; పులిత్రేనువులు, అజీర్ణము, ఉదరము, శూలులు, ఉబ్బు, కుష్టు ంనిని బోగొట్టును. మూత్రకృచ్రమును హరించును.

పైనవేసిన గడ్డాలను కరిగించును. వ్రణములు మాన్పును; లోపలికిచ్చిన మోతాదు 1/2 అణా మొదలు 1 అణా యెత్తువరకు, ఉబ్బు, ఉదరము, మూత్రకృచ్ఛ్రము ిలనికి అంతకంటె అధిక మోతాదియ్యవచ్చును.

ఈ ఉప్పుతో ద్రాంకమును తీయుదురు. మేహశాంతి కొరకు, మూత్రమును జారిచేయించడము మొదలగువానికి మోతాదు 3 అణాల యెత్తు. ఈ క్షారము నిమ్మపండ్లరసములో వేసి యియ్యనగును.

మాభేరి:- భూతాంకుశపు చెట్టు చూడుడు.

మామిడల్లము:- **Curcuma amada, Eng. Mango ginger.** సం* కర్పూరహరిద్ర, హిం* కర్పూర్ హల్దీ. దీని దుంపలను నూరి అందులో సరాయిని (**Spirits**)కోడిగ్రుడ్డు తెల్లసొనను వేసి కలిపి తట్టువేసిన పురాణవాత మేహవాతపు నొప్పులు, కవుకు దెబ్బలు, గాయములు, సరుకులు, ఇరుకు నొప్పులు హరించును.

దీని దుంపలను తినిన శ్లేష్మము హరించును; మేహము, సెగరోగము, నీళ్ళ రేచనములు ిలనిని కట్టును, మోతాదు పూటకు 1-2 తులముల యెత్తు. ఇది అల్లము వలెనే యుండును. మామిడి కాయ వాసన గలది. నిమ్మకాయ రసము చేర్చి పచ్చడి చేసిన ఒక్కిలి రుచిగా, పైత్యహరముగ నుండి రుచిబుట్టించును.

మామిడి చెట్టు:- **Mangnifera indica. Eng. Mango tree.** సం* ఆమ్ర, రసాల హిం* ఆమ్, పచ్చిమామిడాకు చుట్టచుట్టి చివర పంటతో కొరికి దానితో దంత ధావనము చేసిన నోరు శుభ్రముగ, మనోహరముగ నుండును; దంతములకు, చిగుళ్ళకు బలము జేయును, మామిడాకుల కషాయము పుక్కిళించిన దంతరోగములు, చిగుళ్ళ వాపు, నొప్పులు, నోటిపూత నిమ్మళించును.

ఆకులు కాల్చిన పొగపట్టిన కొన్ని గొంతుక రోగములు నివారణమగును ఆకులమధ్య యీనెలు కాల్చిచేసిన మసి నీళ్ళలో గలిపి అంటించిన కంటిరెప్పల ిలద అగు పులిపిరి కాయలు హరించును.

మామిడాకు విస్తరి :- **Platter of mango leaves.** దీనిలో భోజనము సౌఖ్యము నిచ్చును, రుచి బుట్టించును; సమస్త దోషములను, పిత్త రోగములను హరించును; చలువ, విరోచనబద్ధము జేయును; మేహకారకపు మంటలను, రక్తాతిసారములను జయించును.

మామిడి కాయ :- **Green Mango.** లేతకాయ (టెంకకట్టినది) పుల్లగ రుచిగా నుండును; కాకజేయును; వాతపైత్యము గొట్టును; రక్తపైత్యమును, వాతమును, గ్రహిణి రోగమును వృద్ధిజేయును; టెంక గట్టినది, వొళ్ళునొప్పులు జేయును; కఫము బెంచును; విరేచన బద్ధము, రక్తపైత్యము గలుగ జేయును;

రుచిబుట్టించును, దోరపండు విరేచనబద్ధము జేయును; గురుత్వముగ నుండును, వాతమును గొట్టును; పైత్యము జేయును, జఠరదీప్తి నిచ్చును; అపథ్యమైనది. మామిడికాయకు విరుగుళ్ళు 1 చల్ల, 2 ఉప్పు. దీని జీడి అనగా చొనవంటిది ిలదబడిన పొక్కును; నోటికి దలిగిన చిమచిమలాడి వికారముగా నుండును;

దీనికి విరుగుళ్ళు 1 కొబ్బరియాకు రసము, కొబ్బరి చిప్పల గంధము. పచ్చిమామిడి కాయల ఊరగాయ (**Pickle**)పొట్టకు బలము జేయును; ఆకలి బుట్టించును. దీని వరుగు ఓడవాండ్రకు వచ్చెడు రోగము(**Scurvy**)ను పోగొట్టును;

పచ్చిమామిడి కాయ కుమ్ములో (వేడిబూడిద) నుడికించి రసము తీసి పంచదార కలిపిగాని కలుపక గాని 2-3 తులముల యెత్తు వడగొట్టిన మనిషికి త్రాగించిన వడతీరును.

మామిడి కాయ తినకూడని వారు :- Those who should not eat green mangoes. మూలవ్యాధి, సర్పి, గ్రహిణి, శ్వాస, కాస, నేత్రరోగము, పైత్యరోగము, వాతరోగము, రక్తపైత్యము ఈ రోగములు గలవారును, రసశ్రమమైన, యౌషధము సేవించిన వారును మామిడికాయ, దీని పచ్చడి, ఊరగాయ మొదలగునవి వర్జింపవలయును.

మామిడి చిగుళ్ళు:- Young Leaves of mango tree. దీని కషాయము వాతపైత్యములను శమింపజేయును, మేహశాంతి, విరేచనబద్ధము జేయును. మోతాదు 2 1/2 -5 తులముల యెత్తువరకు. దీని వేడి కషాయమును పుక్కిళించిన పండ్లనొప్పులు, చిగుళ్ళవాపు శమించును.

మామిడి చెక్క :- Bark of mango tree. దీని మాను చెక్క లేక వేరుచెక్క వగరుగా నుండును; చలువ జేయును. దీని రసము లేక నూరినముద్ద లేక చూర్ణము ఆమవాతము, గ్రహిణి, నీళ్ళవిరేచనములు వీనిని కట్టును పొట్టకు బలము జేయును.

రసపు మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు నూరిన ముద్ద మోతాదు గచ్చకాయంత మొదలు కరక్కాయంత వరకు. చూర్ణపు మోతాదు 3-4 అణాల యెత్తు వరకు. తెల్లదబ్బ (Lungs), గర్భాశయము (Uterus), ప్రేగులు (Intestines) వీని నుండి పడు రక్తమును అద్భుతముగ కట్టును.

వీనిని యిచ్చు విధము చెక్కసారము (Liquid extract) 10 చుక్కలు 120 చుక్కల నీళ్ళలో గలిపినది ఒక మోతాదు. ఈ చొప్పున గంటకు లేక రెండు గంటలకు ఒక మోతాదియ్యవలెను, లేదా పచ్చి చెక్కరసము 2-3 తులముల యెత్తుచొప్పున వట్టిదిగాని.

అందులో కోడిగ్రుడ్డు తెల్లసొనగాని, యేదయిన జిగురుగల వస్తువు (Mucilage)యును కొద్దిగ నల్లమందును కలిపినది గాని జాముకొకసారి లేక రెండు జాములకొకసారి యిచ్చిన కట్టును. దీని తేలిక కషాయము ఋతురక్త స్రావమును, కుసుమ రోగమును పోగొట్టును. దీని రసము కోడిగ్రుడ్డు తెల్లసొన కలిపి అందులో కొద్దిగ నల్లమందు గలిపి యిచ్చిన నీళ్ళవిరేచనములు, రక్తవిరేచనములు కట్టును.

తేలిక కషాయపు మోతాదు పూటకు 4 మొదలు 6 తులముల యెత్తు వరకు. మామిడి చెక్క రసము 2-3 తులముల యెత్తువరకు యిచ్చిన గ్రహిణి, రక్తగ్రహిణి, కుసుమ రోగములు మానును. ఇతర ఔషధములకు అనుపానముగా కూడ వాడనగును.

మామిడి చెట్టునీడ:- Shade of do.చల్లగ నుండి పంచేంద్రియములకు హితవుగ నుండును; దేహపుష్టి, వీర్యపుష్టి, వాతపైత్యములను, ఉష్ణమును శమింపజేయును; శ్రమను పోగొట్టును; తాపమునణచును.

మామిడి జిగురు :- Gum of do. దీనిని కాళ్ళపగుళ్ళకు వేసి కాచిన నయమగును; దీనిలో నిమ్మపండ్ల పులుసుగాని, నూనెగాని కలిపి పూసిన గజ్జి, చిడుము మొదలగు చర్మరోగములు నయమగును.

మా◌ిడి టెంకలు:- Seeds of do. ◌ినిలోని పప్పు చూర్ణము వగరుగ నుండును; చలువ జేయును; ◌రోచన బద్ధము జేయును; క్రి◌ిని హరించును; రక్తస్రావము, అ◌ిత ఋతురక్తము స్రావము, యోనిరక్త స్రావము, నీళ్ళ◌ రేచనములు ◌ినిని కట్టును; ఉబ్బసమును (Asthma) హరించును.

మోతాదు పూటకు 2 అ।। మొదలు 4 అణాల యెత్తు వరకు. దీనికి సమముగ పంచదార కలిపి తినవచ్చును. పచ్చికాయలలోని పప్పు తీసి చూర్ణించి సమభాగపు పంచదారతో లేహ్యము వండి, మారి (Plague), వాంతిభేది (Cholera) యున్నప్పుడు దానిని తినుచు ఆ టెంకల గంధము వంటికి పూసుకొను చుండిన ఆ జాడ్యములు తగులవు. మా◌ిడి టెంకల పిండి జావ నీళ్ళ◌రోచనములను కట్టును.

మా◌ిడి తాండ్ర :- Dried juice or jelly of mangoes. సం* ఆమ్రావర్త, తియ్యగ, పుల్లగ రుచిగా నుండును; ◌ిర్యవృద్ధి, దేహపుష్టి, బలము ◌ినినిచ్చును; పైత్యమును; అరుచిని, శ్రమను బోగొట్టును.

మా◌ిడిపండు తియ్యనది:- Mango sweet. ఇది వేడిచేసి యార్చును; బాగుగపండి సవాసన గలిగి పలుచని రసముగల తియ్యని మా◌ిడి పండు రుచిగా, మనోహరముగా నుండును; వాతమును హరించును; ◌రోచనము జేయును; క్రొవ్వు బెంచును; ◌ిర్యవృద్ధిని, ◌ిర్యమునకు వేడిని యిచ్చును;

ఆ రుచిని బోగొట్టును; గురదాల (Kidneys)కు ప్రాణమునకు, హృదయమునకు, మొదటికి, రొమ్ముకు, ప్రేగులకు, మూత్రపుసంచికి, పుంసత్వమునకు బలము జేయును; శరీరమునకు కాంతి దెచ్చును; గుండెలలోని ◌కారమును, దగ్గును, తలనొప్పిని, బద్ధకమును పోగొట్టును;

దేహపుష్టినిచ్చును; మూత్రముగా◌ించును, పొట్టను మృదువుపరచును; అ◌ితముగ దినిన కాకపైత్యము జేయును, గురుత్వముగ నుండును, కడుపు బిగపట్టును, వుబ్బును, ఆమము, శ్లేష్మము ◌ినిని గలుగజేయును; వాత, శ్లేష్మతత్వములు గలవారికి, ద్వంద్వరోగులకును అపథ్యమైనది.

దీనికి ◌రుగుళ్ళు 1 నెయ్యి, 2 వరివేళ్ళ కాషాయము, 3 పాలు, 4 శొంఠి లేక శొంఠిపిప్పలి, ◌ిరియాల చూర్ణము, 5 ఉప్పు, 6 సైంధన లవణము, 7 చల్ల, 8 చల్లని నీళ్ళు, తియ్యగ పలచగ నుండు మా◌ిడిపండ్ల రసము, పంచదార, యాలుక్కాయలకు బలకర సుగంధ ద్రవ్యములతో చేసిన లేహ్యము పుచ్చుకొనిన ◌ిక్కిలి రుచిగనుండును;

దేహపుష్టి, బలము, ◌ిర్యవృద్ధి, అరోగ్యములనిచ్చును. ఈ పండ్లు అనేక రకములు గలవు. ◌ినిలో పలచని రసముగల◌, సులభముగ జీర్ణమగును చిక్కని రసముగల◌ ఆలస్యముగ జీర్ణమగును. గురుత్వముగ నుండును. మా◌ిడిపండ్లలో అనేక రకములు గలవు. అందులో మృదువుగ నుండున◌ కఠినముగ నుండువానికంటె సలభముగ జీర్ణమగును.

◌ినితో లేహ్యములు, మురబ్బాలు చేసి వాడుదురు బలము, దేహపుష్టి, ◌ిర్యవృద్ధి నిచ్చుటయేగాక ఆరోగ్యము నిచ్చును.

మా౦ిడిపండు పుల్లనిది:- Mango sour.ుక్కిలి కాక, గురుత్వము జేయును, పైత్యమును, శీతపైత్యమును, ఆమ౦ుకారమును గలుగ జేయును. పాండువు, కా౦ులరోగములను బుట్టించును; అపథ్య మైనది. దీనికి ౦రుగుళ్ళు మా౦ిడిపండు తియ్యనిది చూడుడు.

మా౦ిడిపండ్ల పానకము :- Sherbet of mangoes.పండిన తియ్యని మా౦ిడిపండ్ల రసములో కొంచెము ఇండుప గింజల గంధమును తేనెయును గలిపి అందులో ఏలకులు, లవంగాలు, అకుపత్రికము, నగ కేసరములు, ఇ౦ు నీళ్ళతోనూరి వడకట్టి పైనజెప్పిన మా౦ిడి పండ్లరసములో గలిపి అందులో లవంగపుష్పము, శొంఠి, ౦ురియాలు, జీలకర్ర ౦ిని చూర్ణము వేసి కలిపి పుచ్చుకొనిన బుద్ధికి, సమస్తేంద్రి యములకు బలమును, సౌఖ్యమును యిచ్చును.

మా౦ిడి పిందెలు ఎండిన౦ు:-Dried very young fruits of mango tree. ౦ినిని వడపిందెలని యందురు. ౦ిని చూర్ణము ౦రేచనబద్ధము జేయును; గ్రహణిని కట్టును, అగ్నిదీప్తినిచ్చును; ౦ిర్యమును గట్టిపడజేయును, చూర్ణపు మోతాదు పూటకు బేడయెత్తు మొదలు 4 అణాల యెత్తువరకు.

ఈ చూర్ణమునకు నాలుగు రెట్లు పంచదార గలిపి అనుదినము ఉదయ పూటలను 15 లేక 20 లేక 30 దినములు సే౦ించిన ఇంద్రియనష్టము, శీఘ్రస్ఖలనము, మూత్రము వెంట ఇంద్రియము పడిపోవడము, అతిమూత్రమును కట్టును.

మా౦ిడి పువ్వు :- Flowers of do. వగరు, తీపి రుచులు, సువాసన గలిగి యుండును; పైత్యశాంతి, మేహశాంతి జేయును; ౦రేచనబద్ధము గా౦ించును; ౦ినిపచ్చడికి, ౦ినిని వేసివండిన పప్పుకు పైగుణములుండును.

౦ిని కషాయము పుక్కిళించిన దంతరోగములు, చిగుళ్ళు వాపు, నొప్పి నయమగును.ఈ కషాయము లోనికి పుచ్చుకొనిన నీళ్ళ ౦రేచనములు, గ్రహణిని కట్టును. మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు.

మామెన:- Maghali root. సం* బ్రసాంత్రీ. దీనిని అరవములో మఘాళికషంగు అందురు. సుగంధివలె సువాసన గలిగి యుండును. దీని కషాయము అరుచి, దాహము, రక్తపిత్తము, కఫము సమస్త మేహములను హరించును, మోతాదు పూటకు 2-1/2 మొదలు 5 తులముల యెత్తు వరకు; దీని పచ్చిదుంపతో ఊరగాయ చేయుదురు.

మారెడు చెట్టు:- Aegle marmelos, Eng. Boel tree. Bengal quince.

సం*బిల్వ, శ్రీఫల, మహాకపిద్ధ, హిం*బిల్, దీని వేరు లేక ఆకురసము లేక కషాయము చలువ, మేహశాంతి, పైత్యశాంతిచేయును; జఠరదీప్తినిచ్చును;

శ్లేష్మవాతములు, అగ్ని మాంద్యము, ఆమశూల, ౦చారపు పిచ్చి, అజీర్ణపు పిచ్చి, తాపము, జ్వరము, మూత్రకృచ్ఛ్రము ౦ినిని హరించును; శరీరతత్వమును మంచికి మార్చును, వేరు కషాయము గుండెదడ (Palpitation of the heart), ౦రేచనబద్ధము ౦ినిని పోగొట్టును.

వేరుగంధము సర్ప ిషమును హరించును. ఆకు కషాయము ఉబ్బసమును, వమనమును అణచును, రసము యొక్క మోతాదు 2-3 తులముల యెత్తు, కషాయపు మోతాదు 21/2 మొదలు 5 తులముల యెత్తువరకు, గంధపు మోతాదు 2-3 తులముల యెత్తు, పువ్వులు నీళ్ళలో ఊరబెట్టి కాచి తీసిన అరఖు (సారాయినవలె తీసినది) ిషమును, కలరా మొదలగు అంటు వ్యాధులను పోగొట్టును.

పచ్చికాయ (లేత కాయ) గ్రహణి, రక్తగ్రహణి, నీళ్ళ ిరేచనములు కట్టును; అగ్నిదీప్తినిచ్చును. ఆ కాయను 6 గంటల వరకు కుమ్ములో నుంచి తీసినది చాల పని చేయును. ఆకు కండ్లకు కట్టిన నేత్రరోగములు నిమ్మళించును. దీని లేత కాయలు ముక్కలుగా కొట్టి యెండించినది బిల్వశొంఠియందురు, ఇది గ్రహణి, రక్తగ్రహణి, గ్రహశాంతి సారములను కట్టును.

దీని వేరు దశమూలములను నొకటి. ఇది జ్వరములు జ్వరాతి సారములు మొదలగు రోగముల ీంద పనిచేయును. దీని ఆకుతో తీయబడిన సారము (సారాయము) కూడ ిక్కిలి పనిజేయును.

మారెడు పండు :- Fruti of do. దీని పండు ిక్కిలి పండినది గాక దోరపండు శ్రేష్ఠము. దీని గుంజు పంచదారతో కలిపి పుచ్చుకొనిన గ్రహణి, రక్తగ్రహిణులకు ిక్కిలి మేలుజేయును, బలిచ్చును, వాత శ్లేష్మములను హరించును. అగ్నిమాంద్యము (Dyspepsia)ను, శూలను అణచును, ిరేచనబద్ధము జేయును.

గ్రహణి, రక్తగ్రహణిని కట్టును పండురసము లేక కషాయముతో పుండ్లను, వ్రణములను కడిగిన శుభ్రపడి మానును. పంగుంజు, చింతపండు, పంచదారతో చేసిన పానకము చలువ, మేహశాంతి జేయును, దీనిని ఉదయపు పూటలను బుచ్చుకొనిన సాధారణపు అగ్నిమాంద్యము (Dyspepsia) కుదురును.

మాలకంకిణి చెట్టు, దీని ిత్తులు:- పెద్దమావేరు చూడుడు.

మాలతితీగె దీని పుష్పములు:- Aganosma caryophtllata, Echites. C.సం*మాలతి, హిం*మాలతీ. యిది తీగ ప్రాకును. దీని ఆకులరసము లేక కషాయము కఫపైత్యమును హరించును.

దీని పుష్పముల రసము లేక కషాయము కఫపైత్యములు ముఖరోగము, వ్రణము, క్రిి, కుష్ఠమును హరించును. నేత్రములకు చలువ జేయును. యీ పుష్పములు సువాసనగ నుండును. ధరించు కొనిన మనస్సుకు సంతోషమును ఉత్సాహమును కలుగజేయును. రసపు మోతాదు 2 1/2 -5 తులముల యెత్తు.

మావేరు:- పెద్దమా వేరు, పిన్నిమా వేరు చూడుడు.

మాసిపత్రి:- మాచిపత్రి చూడుడు.

మాసిన చీర :- Dirty cloth.కట్టిమాపి ిడిచిన వస్త్రము ధరించుట వలన చర్మ రోగములను బుట్టించును. చీరపేలు పుట్టును. అనారోగ్యకరమగును, అలక్ష్మీ ప్రదముగ నుండును.

మాక్షిమను తేనె :- A sort of honey.ఇది మంచిగంధపు చెట్ల పుష్పముల నుండి దీసిన తేనె, చేదు, వెగుట గలిగి స్వాదుగ నుండును నూనెవలె పలుచగ నుండును, వేడి జేయును, అగ్నిదీప్తినిచ్చును. లఘువుగ నుండును.

వాతము, సర్వమేహములు, రాజయక్ష్మ, కుష్టు, నేత్ర రోగములు, పాండువు, చర్ది, ఊపరిగొట్టునొప్పి, ిషదోషము ీనిని హరించును., వ్రణముల మాన్పును ిక్కిలి శ్రేష్ఠమైనది.

ినుపకుడుము:- వాసినపోలి చూడుడు.

ినుపదోసెలు:- అట్లు చూడుడు.

ినుపపప్పు:- Split pulse of black gram. గురుత్వము, చలువ జేయును; బలిచ్చును; మేహశాంతి, ీర్యవృద్ధి జేయును; శూలను మేహవాతమునణచును; ిరేచన బద్ధము జేయును, కఫపైత్యములను బెంచును; గురదాల (Kidneys)కు బలము నిచ్చును;

కడుపు కుత్ర జేయును. దీనికి ిరుగుళ్ళు ినుములు చూడుడు. దీని కట్టు కొద్దిగ వేడిజేయును, వాతహరముగ నుండును, బలము జేయును.

ినుప పిండి :- Flour of do.పొట్టు తీసిన పచ్చిినుపపప్పు ిసిరి పిండి జేసి దానిని కొబ్బెరి కాయల (లేతి) నీళ్ళతో 7 మార్లు భావన జేసి అనగా యెండించి తిరిగి నీళ్ళతో తడిపి యెండించి యీ చొప్పున 7 పర్యాయములు భావన జేసిన ినుపపిండి పాలలో పంచదార కలిపి వండి తినిన ిక్కిలి ధాతుపుష్టి, ీర్యపుష్టి జేయును; పుంసత్వమును హెచ్చించును.

ినుప పిండి వంటలు :- Cakes made of black gram. మృదువుగా తేలికగా నుండును, ీర్యవృద్ధి జేయును; బలిచ్చును. మేహవాతమును హరించును.

ినుపపులగము:- Rice boiled with split pulse of black gram, మాంసమును వృద్ధిబొందించును; ీర్యవృద్ధి జేయును; వాతమును హరించును; గురుత్వముగ నుండును. దీనికి ిరుగుడు ఖండ శర్కర.

ినుపసున్ని:- Flour of fried black gram mixed with sugar and ghee. ినుప పప్పు వేయించి పిండిచేసి పంచదార, లేక బెల్లము నెయ్యివేసి కలిపి వేసినది బలము, ీర్యపుష్టి నిచ్చును, గురుత్వముగ నుండును, ఆకలి నణచును, మేహవాతమును హరించును, ిరేచనము జేయును.

ినుములు:- Phaseolus radiatus, P.Roxborghii , Eng. Black gram.

సం*మాష, హిం*ఉడద్, యురిడ్, అనగా ినపప్పుతో చేయు గారేలు, కుడుము, (ఆిరి) రొట్టె మొదలగువాని సామాన్య గుణములు. ఆర్చి నీరుపెట్టును; స్వాదుగ నుండును; కాక పైత్యము జేయును;

జిగురు, చమురు గలిగి యుండును; దేహమునకు గురదాలకు బలము జేయును; వాతమును గొట్టును; ీర్యమునకు వేడిని, వృద్ధి నిచ్చును; ిరేచనము చేయును; కడుపులో వాయుపు బంధించును; ఆలస్యముగ జీర్ణమగును.

దీనికి ిరుగుళ్ళు 1 నెయ్యి, 2 జీర్ణఔషధములు, 3 ఇంగువ, 4 అల్లము, 5 ఖండశర్కర. నుములను నీళ్ళతో నూరి లింగమునకు లేపనమ జేసిన దానికి బలము జేయును. అలాగు నీళ్ళతో నూరి కొద్దిగ పలుచగ జేసి కుష్టురోగపు పుండ్లకు వేసిన అం మానును.

రపకాయలు ఎండు :- Capsicum annum & c. Fruitescens. Eng. Spanish pepper or chillies- dried.సం* రక్తమరిచ, కటుీర, అజడా.హిం*లాల్ రచ్. బాగుగ పండియెండిన రపకాయలు కారముగనుండును; కాక జేయును; వాతతత్వమును కనుకూలముగనుండును; పాము షమును హరించును;

ఆహారమును జీర్ణము జేయును; తేలిక నిచ్చును; ిరేచనము గాంచును; నరములకు సత్తువ జేయును; పొట్టకు బలము జేయును. కీళ్ళలో సత్తువలేని ఆమవాతము (Rheumatism)పక్షవాతము, చెంలోని పుండు, అజీర్ణముతో నున్న అగ్నిమాంద్యము (Dyspepsia), ఉదరరోగము ీనిని హరించును.

వ్రణములు, సవాయి మొదలగు వ్యాధుల వలన చెడిపోయిన తత్వమును బాగుపరచును. దీని చూర్ణపు మోతాదు 1/2 అ॥ మొదలు 2 అణాల యెత్తువరకు. మాత్రములగా చేసి యియ్య వచ్చును. దీని అరఖు (Tincture) మోతాదు 1 మొదలు 2 డ్రాంలు (60 మొదలు 120 చుక్కల) వరకు ఒక గ్లాసు (సుమారు 8 తులముల యెత్తు)

రియాల చారు :-Pepper water.రియాలు వేసి కాచిన చారు రుచిగ నుండును; సమధాతువు జేయును; జఠరదీప్తి నిచ్చును; త్రిదోషములను శంపజేయును; ిరేచనము గాంచును, పథ్యముగను ఆరోగ్యముగ నుండును.

ళిలమను చల్ల:- A sort of butter milk. చల్ల చూడుడు.

ీగడసామాన్యగుణము:- Cream generally. కమ్మగ, రుచిగ నుండును, చలువ జేయును; మేహశాంతి, పొడిదగ్గును, ఎక్కిళ్ళను అణచును; గుండెలకు, దేహమునకు బలచ్చును; కార్శ్యరోగము హరించును;

ీర్యవృద్ధి, బలము జేయును; పైత్యవాతముల నణచును; రుచిబుట్టించును; రక్తపైత్యమును హరించును; ఆలస్యముగ జీర్ణమగును, దీనికి ిరుగుళ్ళు 1 తేనె, 2 అల్లపుమురబ్బా,3 పాలీద ీగడ, పెరుగు ీద ీగడ చూడుడు.

ముంగి:- Mungoose flesh of. సం* సకుల, సర్పవైరి. దీని మాంసము శ్వాస కాసలను, క్రిరోగమును జయించును; జఠరదీప్తినిచ్చును; వాతము నణచును; బలము జేయును; పైత్యమును, హెచ్చించును.

ముంజలు:- తాటిముంజలు చూడుడు.

ముంజదర్భ:- Saccharum munja. సం* ముంజ, స్థూలదర్భ, బ్రహ్మమేఘులు, హిం*మూంజ్. దీని వేళ్ళు సమూల కషాయము మేహశాంతి జేయును; మూత్ర రోగము, ిసర్పి, రక్తదోషము, నేత్రరోగము ీనిని హరించును. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల వరకు.

ముంత మామిడి చెట్టు, పండు :- జీడి మామిడి చెట్టు, పండు చూడుడు.

ముక్కుతుమ్మిడితీగ:- Centipeda orbicularis, Artemisia Sternutatoria Eng. Sneezwort. సం*ఛిక్కిక, క్షవకృత్, ఛిక్కిపత్ర హిం*నక్ చికినీ. దీనిని నకచికినియని యందురు. దీని ఆకు నలిపి వాసన చూచినను, గింజల చూర్ణము పీల్చినను అంతముగ తుమ్ములు వచ్చును.

పడిశము, తలనొప్పులు, పీనసరోగము నయమగును. దీని ఆకు మెత్తగా నూరి ఉడికించి దవడకు పట్టువేసిన పన్నుపోటు, వాపు నయమగును పార్శ్యపు తలనొప్పికి పట్టువేసిన తగ్గును. దీని సమూల కషాయము వేడి జేయును. వాతము, పక్షవాతము, కీళ్ళనొప్పులు, క్రిు ీనిని హరించును. దీని తేలిక కషాయముతో కళ్ళు కడుగుచుండిన నేత్రరోగములు మానును.

ముక్తాది హారగుణము:- A necklace or string of pearls &c.ముత్యము, పగడము, వైఢూర్యము, వజ్రము, స్పటికము మొదలగు వానితో నిర్మింపబడిన హారములు ధరించుటవలెన మేహశాంతి జేయును, ీర్యమునకు బలమునిచ్చును, ిషమును గొట్టును, దృష్టికి బలిచ్చును, అరోగ్యమును, సంతోషమును గలుగ జేయును, లక్ష్మి ప్రదముగ నుండును.

ముఖప్రక్షాళనము:- Washing of the face. చల్లని నీళ్ళతో ముఖము కడుగుకొనిన రక్తపైత్యము, శోష, మొటిమలు (పొక్కులు) ీనిని హరించును, కండ్లకు, మెదటికి మేలు జేయును. మనస్సుకు నిర్మలత్వము గలుగును, గోరువెచ్చని వేడినీళ్ళతో గూడ ముఖ ప్రక్షాళనము చేయుటవలన మరింత ఆరోగ్యముగా నుండును. పళ్ళుపోటు, కుదుళ్ళవాపు, పుప్పిపళ్ళు వున్నవాళ్ళకు అనుకూలముగ నుండును.

ముచుకుందము :- Pterospermum Suberifolium. సం* ముచుకుంద, ఛత్రవృక్ష, హిం* ముచ్‌కుంద్, ముచుకుంద. అనగా లోలుగచెట్టు. దీని వేరు, చెక్క, ఆకు ీని కషాయము చేదుగ కారముగ నుండును, రక్తపైత్యము, ముఖరోగము, శిరోరోగము ీనిని హరించును. దీని చెక్క నూరి వుడికించి కట్టిన కీళ్ళనొప్పులు వాపు. వుండగునం మానును.

దీని చూర్ణము 1-2 అ॥ల యెత్తు 10-15తులముల ఆవుపాలలో వేసి పుచ్చుకొను చుండిన బలము జేయును; స్త్రీలకు పాలుబడ జేయును. 3అ॥ యెత్తుకంటె అధిక మోతాదిచ్చిన వమనము జేయును, కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు వరకు. దీని ఆకులు పొడవుగా చివర చిల్లలు గలిగి యుండును, ీనితో ిస్తరాకులు కుట్టుదురు.

ముచుకుందపుష్పములు:- Flowers of do.అనగా లోలుగ చెట్టు పువ్వులు, యీ పుష్పములు పొడవుగా, గుండ్రముగా, గట్టిగా ిక్కిలి సువాసన గలిగి కారముగ, చేదుగ యుండును, ీని రసము, చూర్ణము లేక కషాయము శ్లేష్మము, దగ్గు, శోభ, వ్రణము, తామర, చర్మ రోగము, శిరోరోగము, రక్తపిత్తము, పిత్త రక్త ికారము.

ిషము, త్రిదోషములను హరించును. కుసుమ రోగములను నివారణ జేయును. కంఠస్వరమును బాగుచేయును. రసపు మోతాదు1, 2 తులములు; చూర్ణపు మోతాదు 2-3 అణాలయెత్తు; కషాయపు మోతాదు 2 1/2 - 5 తులముల యెత్తు, యీ పుష్పములను కలితో నూరి పట్టువేసిన పార్శ్వపుతలనొప్పి నయమగును.

ముత్తువపులగము:-Pavonia odorata, Sida cordifolia. Eng. Country mallow.సం* బలా, వాట్యాలకా, హిం* ఖరైంటీ. యీ ముత్తువపులగములు నాలుగు జాతులు, బలా చతుష్టయ మందురు.

1. బల, సం*బలావాడ్యాలక (Sida cordifolia)అనగా చిన్నముత్తువ ములగము కోలగా కంగోరాలు గలిగి యుండును.

2. మహాబల. సం*ీర్యపుష్టి, వర్షపుష్టి (Sida Asitica) అనగా పెద్దముత్తువములగం గుండ్రి ఆకులు కంగోరలు గలిగియుండును. యీ రెండూ ఒకే జాతిలోని.

3. నాగబలా, సం* గాగేరుకీ, నాగబల (Sida Alba)నిత్యమల్లి ఆకులులాగువ యుండి నేలప్రాకును. యీ మూడింటి పుష్పములు ఒకే మోస్తారుగా యుండును, పైవాని గుణములు గలిగి యుండును, నాగముత్తువపులగం చూడుడు.

4. అతిబలా, శీతపుష్టి (Sida rhombifolia mealya Rotandifolia) అనగా దువ్వేన చెట్టు. గుండ్రని పెద్ద ఆకులు పచ్చని పూవులు పూయును. దీనిని తుత్తురుబెండ చూడుడు. ీని సమూల కషాయము లేక చూర్ణము మధురముగ సువాసనగ నుండును. దేహపుష్టి, బలము, ీర్యపుష్టి జేయును. ఇంద్రియ నష్టమును కట్టును.

పుంసత్వమును హెచ్చించును, మూత్రము వెంట ఇంద్రియము పోవుదానిని కట్టును. హృదయమునకు బలము జేయును, బలము, కాంతి నిచ్చును, రక్తాతిసారము, ఉబ్బు, వాతము, శూల, అరుచి ీనిని పోగొట్టును; మేహశాంతి జేయును, వాతరక్తము, రక్తపిత్తము, గుండెల హృద్రోగము, క్షయ ీనిని హరించును.

దీని తేలిక కషాయము గర్భిణీ స్త్రీల జ్వరము, ఉబ్బు మొదలగు జబ్బులను దీసి వైచును; జ్వరితుల, జీర్ణజ్వరితుల కిచ్చిన మేలు జేయును. కషాయపు మోతాదు పూటకు 2-1/2 మొదలు 5 తులముల యెత్తువరకు, తేలిక కషాయపు మోతాదు 4 మొదలు 8 తులముల యెత్తు వరకు, చూర్ణపు మోతాదు 1 అ।। మొదలు 2 అ।। యెత్తు వరకు.

బలా చతుష్ఠము మనగా, బలా, అతిబలా, మహాబల, నాగబలాయని 4 ిధములు గలవు. ఇంచుించుమగ ీనికి గుణములు సమానమే.

ముత్యపుచిప్పల సున్నము:- Lime of pearl oysters shells. సం*శుక్తి, ముక్తాస్ఫోట. దీనిని తాంబూలములో వాడుక జేసిన కాక జేయును; ◌రేచనము గా◌ంచును; జఠరదీప్తిని, తేలికను యిచ్చును; గుల్మము, శూల, క్రి◌రోగము, అరుచి, కఫము, వాతము ◌నిని జయించును.

మూడవ ఈత ఆవుపాలు:- Milk of a cow that calved third time. ఆవుపాలు చూడుడు.

మూత్రసముదాయ గుణము :- Urine generally. ఆవు, గొర్రె, గేదె, ఏనుగు, గుర్రము ఒంటె, గాడిద, మనిషి ◌ని మూత్రము పైత్యము జేయును; ◌క్కిలి వేడిపుట్టించును; ఉప్పుగ నుండును; క్రి◌రోగము, శోభ, శూల, అనాహము, ఉదరరోగము, కఫము, పాండువు, వాతము, గుల్మము, అరుచి, ◌షము, కుష్టు, మూలవ్యాధి, సమస్త జ్వరములు ◌నిని పోగొట్టును;

పైన జెప్పిన వానిలో పూర్వానుక్రమణిక నొక దానికంటె నొకటి శ్రేష్ఠము.

మూర్కొండ చెట్టు:- Acalypha indica, Eng. Indian acalypha. సం రూపగంధా, హరిత మంజరీ, ◌శ్వరూపి, హిం. కుపి. దీనిని కుప్పింట చెట్టని యందురు. ఆ రసములో కుప్పారుణియని యందురు. యిది సాధారణముగా దొడ్లలోను, పొలములలోను ప్రతి సంవత్సరము లేచెడు చిన్న చెట్టు. యి◌ రెండు జాతులు ఒకటి ఆకులు గుండ్రముగాను, రెండవది ఆకులు చివర కోణము గలిగి యుండును.

యి◌ రెండును సమానమైన గుణములు గల◌. దీని యాకులు9, ◌రియాలు 9, కొంచెం హారతికర్పూరం కలిపి నూరి శనగలవలె మాత్రలుగట్టి ఉదయం, సాయంకాలం నీళ్ళతో వేసుకొని పథ్యముగ నుండి పాలు తీసుకుంటూ యుండిన కా◌లరోగము హరించును.

దీని యాకు, వేరు రసము లేక కషాయము లేక చూర్ణము కాక, పైత్యము జేయును; దుష్టరక్తమును బోగొట్టును, కాస, శ్వాస, మలమూత్రబద్ధము, శూల, గుల్మము, మూలవ్యాధి ◌నిని హరించును.

దీని యాకు పసరు బూసిన చిడుము మొదలగు చర్మరోగములను బోగొట్టును. పసరు దీసి గేదె వెన్నలో గలిపి లోపలికిచ్చిన మూర్ఛరోగమును బోగొట్టును. దీని వేరు రసము వాతములను హరించును. దీని వేరుతో దంతధావనము జేసిన దంతరోగములు నశించును. దీని యాకుపసరు కండ్లతో లేక ముక్కులో పిండిన బాలపాప చిన్నెలు నివృత్తించును. చె◌లో పిండిన చె◌లో పోటు నిమ్మళించును.

దీని వేరు చెక్క నూరినది రోగబలమును బట్టిన్నీ, 1 మొదలు 2 యిండుప గింజలంతముద్ద రెండుపూటలా 2 తులములు తేనెతో పుచ్చుకొనుచుండిన పక్షవాతము, మూతి వంకరపోవడము హరించును. దీని వేరు చిదుకగొట్టి వేడినీళ్ళలో వేసియుంచి పిసికి వడియకట్టి ఆ నీళ్ళు 5-6 తు॥ ఇచ్చిన ◌రేచనమగును.

దీని ఆకు నూరి దానిలో సున్నము గాని ఉప్పుగాని కలిపి నూరి పూసిన గజ్జి, చిడుము మానును. దీని సమూల కషాయములో ఆముదము గలిపి యిచ్చిన ఆమవాతపునొప్పులు (gout)నిమ్మళించును. దీని ఆకుల కషాయము యిచ్చిన చె◌నొప్పి నయమగును. దీని ఆకులరసముగాని సమూలరసముగాని బిడ్డలకుగాని పెద్దవారికి గాని లోపలికిచ్చిన వాంతులు చేయును; ◌రేచనము గా◌ంచును.

మోతాదు వయస్సునుబట్టి 1 మొదలు 2 డ్రాముల వరకు. బిడ్డలకు 30 చుక్కలు ఇచ్చిన చక్కగవమనము జేయును, శ్లేష్మమును వెడలించును; దగ్గు, వగర్పు గల దగ్గు (Bronchitis)నిమ్మళించును, దగ్గు నిమ్మళించును.

దీని ఆకునూరి కట్టిన సవాయి వ్రణములు మానును, ఆకునూరి కట్టిన చోటు పట్టించిన జెర్రి, పురికోస, తేలు, కందిరీగ, తేనెటీగ మొదలగు ిషపు పురుగులు కుట్టినందువలన గలిగెడు బాధ నివృత్తించును, దీని ఆకును, వెల్లులిపాయ, తమలపాకు నూరి కట్టిన వేళ్ళకణుపులను, సంధులను లేచెడు జష్టలు, పుండ్లు, గోరుచుట్టు ినిని పగిల్చి మాన్పును. దీని యాకు నలిపి పుప్పిపంటిలో నుంచిన బాధ అణగును.

పిచ్చియెత్తిన ప్రథమదశలో దీని సమూల రసము 1 ఔన్సులో 6 గోధుమగింజల యెత్తు ఉప్పు గలిపి కరిగించి రెండుముక్కురంధ్రములలో బోసి వెంటనే 1-2 కడవల నీళ్ళు (చల్లని నీళ్ళు) ధారులుగా పడునట్లు (Shower bath) నెత్తిపైన పోయవలెను. ఈ పసరును మూడు ఉదయపు పూటలను ిడవకుండ చేసిన వెర్రి నయమగును.

పైనజెప్పిన రసము లోపలికిచ్చిన క్రిములు హరించును; దీని ఆకులు యొక్క లేక సమూలము యొక్క కషాయము కొద్దిగ ఉప్పు గలిపి యిచ్చిన ిరేచనములగును ఆముదముతో నిచ్చిన క్రిములు చచ్చిపడి పోవును. దీని ఆకునూరి గుదస్థానములోపలి
కెక్కించిన బిడ్డలదారుణ మలబద్ధము నివృత్తించును. దీని ఆకురసములో సన్నము గలిపి పట్టించిన వాత మేహవాతపు నొప్పులు, తామర నివృత్తించును.

దీని రసములో గుడ్డతడిపి వత్తులవలెను చేసి రెండు ముక్కురంధ్రములలో బ్రయోగించిన నాసారంధ్రములనుండి రక్తము స్రిించితలలో రక్తము గూడినందువలన గలిగెడు దారుణపు తలనొప్పి నిమ్మళించును. సమూల చూర్ణము పైనజల్లిన ప్రక్కపుండ్లు (Bed sores), పురుగులు పట్టిన గాయములు, పుండ్లు నయమగును.

పచ్చి ఆకు నూరికట్టినను పురుగులుపట్టిన పుండ్లు, వ్రణములు నయమగును. సమూల చూర్ణము గాని, కషాయము గాని లోపలికిచ్చిన ఉబ్బసదగ్గు, వగర్పుగల దగ్గు(Bronchitis)క్షయ, క్రిిరోగము ినిని పోగొట్టును; చూర్ణపు మోతాదు పూటకు 10 మొదలు 20 గోధుమగింజల యెత్తువరకు.

కషాయపు మోతాదు 2 మొదలు 3 తులముల యెత్తువరకు. బిడ్డలకు ఇచ్చెడు చూర్ణపు మోతాదు 2 మొదలు 6 గోధుమగింజల యెత్తువరకు. కషాయపు మోతాదు 1/2 మొదలు 1 తులము యెత్తువరకు. బిడ్డలకు పెద్దలకు చూర్ణము ఇచ్చునపుడు దానిని పంచదార పాకము (Syrup)లో గాని, తేనెలో గాని గలిపి ఇయ్యవచ్చును.

మెంతికూర:- Fenugreek- leaves of.స్వాదుగ, చిరిచేదుగ నుండును; మృదువు పరచును; కరిగించును, పక్వపరచును; రుచి బుట్టించును; పైత్యశాంతి, మేహశాంతి జేయును; త్రిదోషహరమైనది, దేహపుకాకను నిలిపి బలిిచ్చును; హృద్రోగము, గుల్మము, వాత, శ్లేష్మము, ిషము, సంగ్రహిణి, కుష్టు, మూలవ్యాధి, మేహవ్రణములు, రక్తపైత్యము, శ్లేష్మము ినిని హరించును.

◌దాహము నణచును; దేహకాంతి, ◌ర్యవృద్ధి, దేహపుష్టి ◌ని నిచ్చును; గుండెలకు, గొంతుకకు, నడుమునకు బల◌ుచ్చును. గర్భాశయములోని నొప్పిని బోగొట్టును, మూత్రమును, స్త్రీల ఋతురక్తమును జారి చేయును; కాళ్ళు చేతులు ఉబ్బుగల రోగులకు మేలుజేయును. మూత్రపుసంచి (Bladder) యొక్క జలుబు హరించును.

దీని యాకులను ఆముదముతో వెచ్చజేసి గడ్డలకు కట్టిన వానిని పక్వపరచి పగులజేయును. దీనికూర పథ్యమైనది గాని నిత్యమును బుచ్చుకొనినను, అ◌ుతముగ బుచ్చుకొనినను తలనొప్పి దెచ్చును. ◌కారమును బుట్టించును.

దీనికి ◌రుగుళ్ళు 1 పులుసు వస్తువులు, 2 సికింజబీను, 3 కాకతత్వము గలవారికి కాసిని ఆకు. దీనితో ఇతర ఆకు కూరలువేసి వండకుండ ప్రత్యేకము దీనియాకు కూరవండి పుచ్చుకొనిన మేలుజేయును.

మెంతులు:- **Trigonella foenum graecum. Eng. Fenugreek seeds.** సం దీపనీ, మేథికా, ◌ుశ్రా, హిం, మేథీ, మృదువు పరచును, పక్వపరచును. కరింగించును, మేహశాంతి జేయును, ◌రేచనము బంధించును. గ్రహణిని కట్టును. ◌పునొప్పి, కార్జపు (Liver)నొప్పిని తీయును.

ధాతువులకు బలము జేయును. స్త్రీల ఋతురక్తమును జారిచేయును. నల్లదబ్బ (Spleen)కు సత్తువ జేయును. దగ్గును, కఫమును హరించును. గుండెలను శుభ్రపరచును. కాకతత్వము గలవారు కాసిని యాకుతో కలిపి తినవలెను. వేయించిన మెంతుల తేలిక కషాయము పుచ్చుకొనినను, మెంతులు వెన్నెలో గలిపి తినినను, మెంతుల అట్టు తినినను.

రాత్రి పరుండ వేళను మెంతులు నీళ్ళతో తినినను రక్తగ్రహణి కట్టును. చిన్న నిమ్మకాయంత వెన్నెలో ఒక యుల్లిపాయ (Onion)సన్నముగ కోసిన ముక్కలను, మెంతులను కలిపి రెండుపూటలను 2-3 దినములు తినిన గ్రహణి, రక్తగ్రహణి కట్టును. మెంతులు అచ్చముగ గాని వెన్న మొదలగు వానితో గలిపిగాని పుచ్చుకొనెడు మోతాదు బేడెత్తు మొదలు పావలా యెత్తువరకు.

మెంతులను నమలకుండ ◌ుంగవలెను మెంతుల పిండిని నీళ్ళతో నుడికించి కట్టిన గడ్డలు త్వరగ చీముపట్టి పగులును. ముల్లు ◌రిగిన చోట కట్టినది సులభముగ ఊడివచ్చును. గడ్డలకు ◌నితో కాపడ◌ుచ్చిన వానిని మృదువు పరచును. శీఘ్రముగ పగుల జేయును. అ◌ుతముగ ◌నిని తినిన పైత్య ◌కారము, తలనొప్పి బుట్టించును, దీనికి ◌రుగుళ్ళు 1 పులుసు, 2 సికింజబీను ,3 పుల్లదానిమ్మ.

మెట్టతామర:- **Hibiscus Mutabilis.**సం స్థలపద్మినీ, పద్మచారిణి, హిం. స్థలకమలినీ. దీని సమూలము లేక పుష్పములు శీతలముగ, చేదుగ, వగరుగ నుండును. పైత్యము, కఫము, మూత్రాశ్మరి, మూత్రకృఛ్రము, వాతము, శూల, అతిసారము, వమనము, దాహము, మేహము, ప్రమేహము, రక్త◌కారము, కాస, శ్వాస, అపస్మారము, ◌షము ◌నిని హరించును, స్థనములను దృఢపరచును అనగా గట్టిపడజేయును.

మెత్తళ్ళు:- నెత్తళ్ళు పచ్చి◌, ఎండు◌ చూడుడు.

మేక కాళ్ళు :- **Curry or soup of goats legs.** ◌ని మాంసము లేక షేరువా సమధాతువు జేయును; వేడిజేసి నీరు పెట్టును. శరీరమునకు. ఎముకలకు, నరములకు బలము జేయును, కొద్దిగ దేహపుష్టి

జేయును. రొమ్ముకు, గొంతుకకు మేలుజేయును. కాక దగ్గు నణచును. గుండెలను, పొట్టకు మృదువు పరచును.

దీనిలో గోధుమలువేసి వండి తినడము శ్రేష్ఠము. త్వరగ జీర్ణమగును. ఆకలిని హెచ్చించును. దీనిలో సిరికా గాని లేక చింతపండు గాని వేసివండిన దీనిలోని వాతగుణము, జిగటగుణము అణగిపోవును; నాలుకపూతను, ప్రేగులు ఆరియుండుడమును అణచును.

రక్తమును బుట్టించును. ోరేచనబద్ధము జేయును. ప్రేగులలో గాలి బంధించును. గురుత్వముగ నుండును. వాతము జేయును. దీనికి ొరుగుళ్ళు 1 తేనె, 2 సిరకా, 3 చింతపందు పులుసు.

మేక ఎరిు :- Dung of goats. ఎండిన మేక పెంటికలు వాతరోగులకు దీని సెగ(వేడి) చెమట పుట్టించును. కాక జేయును. మేక పెంటికలను మేక పంచితములో కలిపి శరీరమంతట పూయుచుండిన క్షయరోగులకు మేలు జేయును.

మేకకొమ్ము:- Goats horn. దీనిని కాల్చి మసిచేసి నూనెలో గలిపి తలకు రాసిన తెల్లవెంట్రుకలు నల్లబడును.

మేకక్రొవ్వు:-Goats fat. దీనితో పలాస్త్రి చేయుదురు. దీనిలో జాజికాయ, చలువ ిరియములు, సంగమరంపండు కలిపి యిచ్చిన రక్తకాస, క్షయ నివారణమగును. దీనిని
తీసిన వెంటనే పచ్చిదిగాని కొంచెము వెచ్చజేసి గాని తినిన గుండెలకు బలము జేయును, ఉబ్బసపు దగ్గును, మూత్రపుమంటను అణచును.

మేక గురదాలు (వులవకాయ):- Goats kidneys.గురదాలకు, నడుమునకు బలిిచ్చును ఆలస్యముగ జీర్ణమగును. దీనికి ొరుగుళ్ళు 1 సిరకా, 2 నూనె, 3 ఉప్పు,4 దాల్చిన చెక్క.

మేకచల్ల:- Butter milk of goat.సం ఛాగీతక్ర, హిం. బక్రీకాతక్ర, తేలికగనుండును, త్రిదోషములను హరించును; జఠరదీప్తినిచ్చును; గుల్మము, మూలవ్యాధి, సంగ్రహణి, శోభ, పాండువు, మేహపైత్యము, జలోదరము ీనిని హరించును.

మేక తలకాయ మాంసము:- Flesh of goats head.కాకజేసి ముంతగుండెకు, పొట్టకు, మొదటికి బలిిచ్చును; దేహమునకు సమధాతువు దెచ్చును, మేకయొక్క మాంసములలో శ్రేష్ఠము.

మేక తెల్లదబ్బ:- Lungs of goats.చలువ జేయును; గురుత్వము జేయును. మేకయొక్క అవయవముల మాంసములో యిది దుర్గుణములను గలుగ జేయును, అపథ్యమైనది. దీనికి ొరుగుడు సిరకా.

మేకనల్ల దబ్బ :- Spleen of do. నాలుక పూతను పోగొట్టును; ఆలస్యముగ జీర్ణమగును. దీనికి ొరుగుళ్ళు 1 నెయ్యి, 2 గరమసాల.

మేకనాలుక:- Tongue of do.రుచిగ నుండును; ధాతువుగనుండును; తాపము నణచును; వేగముగ జీర్ణమగును; కాక ఔషధములకు పథ్యముగనుండి వృద్ధిజేయును.

మేక నెయ్యి :- Ghee of do. సం ఛాగీఘృత. హిం. బక్రీకాఘీ, రుచిగ నుండును; జఠరదీప్తినిచ్చును; తేలికగ నుండును; కండ్లకు మేలుజేయును. పొత్తి కడుపును శుభ్రపరచును; బలము జేయును;

వాతము, కాస, శ్వాస, క్షయ, వాతపైత్యము, గుల్మశూల, మూలవ్యాధి, మందాగ్ని, అతిసార జ్వరము ినిని జయించును; పథ్యమైనది.

మేక పంచితము:- Urine of goat. సం ఛాగీమూత్ర, హిం. బక్రీకామూత్ర, త్రిదోషహరమైనది; ుక్కిలి కాకజేయును; దగ్గు, ఒగర్పు, కుష్టు, క్రిు, గుల్మము, కడుపుబ్బు, హిద్మ అనగా ఊపిరిగొట్టునొప్పి, అండవృద్ధి రోగము, ఉదర రోగము. ఎక్కిళ్ళు, పాండు రోగము, కుష్టు, చర్ది ినిని బోగొట్టును.

దీనిని చెంలో పోసిన చెంపోటు నయమగును. మోతాదు 5 మొదలు 20 తులముల యెత్తువరకు. ఉదయపు పూటల నియ్యనగును.

మేకపాలు:- Milk of do. సం ఛాగీదుగ్ధా, హిం, బక్రీకాదూధ్. తియ్యగ నుండును; వేడి జేయును; అన్ని పాలకంటెను శ్రేష్టమైనం. జఠర పుష్టిని, శరీరమునకు బలమునిచ్చును; త్రిదోషహరమైనది; వాతము, శూల, ుషము, క్రిురోగము, దగ్గు, ఒగర్పు, క్షయ, జ్వరాతిసారము, ఉబ్బు, పాండువు, జ్వరము, రక్తపైత్యము ినిని హరించును, బాలురకు, శిశువులకు ుక్కిలి యనుకూలముగా నుండును;

పురాణజ్వరము, రక్తకాస, రొమ్ములో పుండు ినికి మేలు జేయును; గర్భిణి స్త్రీలకు, కార్జపు రోగులను తలనొప్పి గలవాంరకు నష్టము జేయును. దీనికి ురుగుళ్ళు 1 పంచదార, 2 నిమ్మపండ్ల రసము, 3 పెసలు పోసి మరగ బెట్టిన నీళ్ళు, చొన్నాటి మేక పాలు, తెల్లమేక పాలు చూడుడు.

మేకపెరుగు:- Curd of do. సం ఛాగీదధి, హిం, బక్రీకాదహీ, తేలికగ నుండును.; త్రిదోషహరమైనది; కఫవాతములు, క్రిువ్యాధి, గుల్మము, క్షయ, ినిని హరించును; మూలవ్యాధి, శ్వాస, కాసులు గలవారికి ుక్కిలి పథ్యముగ నుండును. జఠరదీప్తినిచ్చును గాని నీరసము జేయును; ిర్యమును క్షీణింపజేయును. దీనికి ురుగుళ్ళు పెరుగు చూడుడు.

మేకప్రేగులు:- Guts of do.దుష్టరక్తమును బుట్టించును. ఆలస్యముగ జీర్ణమగును. కడుపునొప్పి బుట్టించును. దీనికి ురుగుళ్ళు 1 రేగుబండు, 2 గులకందు. క్రొవ్వుప్రేగు అనగా పెంటికలుండునది ురేచనబద్ధము జేయును; గ్రహణి రోగమునకు పథ్యముగ నుండును.

మేక పొట్ట :- Stomach of do. పైత్యమును హరించును, పులుసు వేసి వండిన అనుకూలముగ నుండును. కడుపు నొప్పి దెచ్చును. దీనికి ురుగుడు జవారిష్, ఈ పొట్టలోని వదరు (జీర్ణముకాని అకు వగైరాలు) ఎండబెట్టి చేసిన చూర్ణము చురుకులమ్మ వ్యాధిని నివృత్తించును. మోతాదు సుమారు బేడెత్తు చొప్పున 3-4 పూటల నీళ్ళతో నియ్యవలెను.

మేక మాంసము :- Mutton or Flesh of do.సం ఛాగీమాంస, హిం, బక్రీకాఘోష్, చమురు గలిగి రుచిగ నుండును. దేహపుష్టి, బలము, కాంతి, ీర్యవృద్ధి ీనిని నిచ్చును. సులువుగ జీర్ణమగును.

ధాతువులను సౌమ్యపరచును, ఒంటినీరు దీయును. శ్వాస, కాసలు, వాతము, ప్రదరమను యోనిరోగము (కుసుమ), శూల, రక్తవాతము, గుల్మము, మూలవ్యాధి, పైత్యము, క్షయ, ఉబ్బసదగ్గు, కఫము ీనిని హరించును. అనేక దోషముల నణచును; తేలికను, రక్తపుష్టిని యిచ్చును. మరియు నీ జంతువు యొక్క యేయవయవమును దినిన మనుష్యుని ఆ యవయవమునకు బలము జేయును.

మేకమాంసము నీళ్ళతో చిముడ యుడకనిచ్చి యా నీళ్ళు తీసుకొని అందులో కొద్దిగ సిరకా(Vinegar)యను తేనెయును గలిపి యనుదినము పుచ్చుకొనిన ిక్కిలి సత్తువ జేయును. తలకు, హృదయమునకు బలము జేయును. ఎండిపోయిన శరీరము పుష్టిజేయును. పాము, తేలుిషమునకు మేకమాంసము కాల్చి కట్టిన ిషము ిరుగును.

దీనిని కాల్చి సారాయిలో ముంచి వెర్రికుక్క కాటుపైనవేసి కట్టిన దాని ిషము ిరుగును. ఆడు మేక మాంసము కాకతత్వముగలవారికి, వ్యాధిగ్రస్తులకు (కాయిలాపడిన వారికి), కాక ప్రదేశములలో నుండెడి వారికి అనుకూలముగ నుండును. మేకపోతు మాంసముకంటె ఆడుమేక మాంసము శ్రేష్టము.

మేకపిల్ల మాంసము సుఖవ్యాధులు గలవారికి, నరముల వ్యాధులు (Nervous affections)వలన చేతులు కాళ్ళు మోర్లు (Contraction of limbs)దిగినవాండ్రకు అనుకూలముగ నుండును; మేకమాంసము మేహవాతమును హెచ్చించును.

రాత్రివేళ అధికముగ అజీర్ణము జేయును. దీనికి ిరుగుళ్ళు 1 సిరకా, 2 నిమ్మపండు పులుసు, 3 చింతపండు పులుసు (దీనితో వండడము), 4 కొబ్బరి కాయ.

మేక ముంతగుండె:- Heart of do. ఇది కాకజేయును; ముంతగుండెకు బలముజేయును. పైత్యికారము నణచును. గురుత్వము జేయును. దీనికి ిరుగుళ్ళు 1 నెయ్యి, 2 సిరకా.

మేకమూలుగ:- Marrow of do.కాళ్ళయెముకలలో నుండెడిది కాకజేసి చలువజేసి ఆర్చును. మృదువు పరచును. ిక్కిలి బలమును, ఆరోగ్యమును, దేహపుష్టిని ీర్యవృద్ధినిచ్చును, ిక్కిలి దినిన పొట్టను, బుద్ధిబలిిని జెరచును. దీనికి ిరుగుళ్ళు 1 దాల్చిన చెక్క, 2 ఉప్పు, 3 జీలకర్ర, 4 పులుసు.

మేక మెదడు :- Brain of do.చలువ జేయును, రక్తపైత్యము వృద్ధి బొందించును; మొదటికి అనగా బుద్ధికి బలమును, దేహమునకు ఆరోగ్యమును ఇచ్చును; ఆలస్యముగ జీర్ణమగును; దీనికి ిరుగుళ్ళు 1 పుదీనా, 2 సిరకా, 3 ఆవాలు.

మేకవెన్న:- Butter of do.సం ఛాగీనవనీత, హిం .. బక్రీకానౌనీ. క్షయరోగము, దగ్గు, మేహము, ప్రమేహము, గుల్మము, శూల, ఉదరరోగము, మూలవ్యాధి, జ్వరము, దురదలు, పాండురోగము, చర్ది మొదలగు ననేకదోషముల నణచును; అగ్నిమాంద్యము జేయును. దీనికి ిరుగుళ్ళు వెన్నె చూడుడు.

మేడలో నివాసము :- Living in a palace or upstair house.
నిర్మలముగ గాలి, ఆహ్లాదకరమగు చూపు మొదలగునం కలుగును అనేక దోషముల నివర్తింపజేయును; దేహపు కాకను వృద్ధి జేయును; నేత్రరోగము, మూర్ఛ, భ్రమ, శోకము ీనిని బోగొట్టును, ఆయుర్వృద్ధిని, ఆరోగ్యము నిచ్చును.

మేడికాయ కూర :- Curry of country green figs.లేత కాయలు వగరుగ నుండును; రుచిబుట్టించును; చలువ జేయును; మూలవ్యాధి, పైత్యము, కఫము, చర్ది, వాతము, అతిసారము, దాహము, ప్రదర రోగము (కుసుమ రోగము), ప్రమేహము ీనిని బోగొట్టును. ముదిరిన కాయలు వాతము, అగ్నిమాంద్యము, గురుత్వము జేయును. దీనికి ారుగుడు శొంఠిచూర్ణము గలిపిన నీళ్ళు.

మేడి చెట్టు:-Ficus racemosa, F. Glomerata. Eng. The gular fig or country fig tree.సం ఉదుంబర, క్షీరవృక్ష, హేమదుగ్ధ, హిం. గూలర్. దీనిని అత్తిచెట్టని యందురు. దీని చెక్క రసము లేక కషాయము లేక చూర్ణము వగరుగ నుండును. వ్రణములను శోధించును; యోనిరోగము, సర్పి, ఉబ్బు, అతిసారము, ప్రమేహము, ాదాహము, తాపము, రక్తపైత్యము ీని నణచును;

చలువ జేయును; రక్తమూత్రమును, స్త్రీల రక్తస్రావమును, కుసుమరోగమును కట్టును. చెక్కకషాయము అతిమూత్రమును. ారేచనములను కట్టును. ఈ కషాయమును పుక్కిళించిన ఉబ్బి మెత్తబడిన చిగుళ్ళు గట్టిపడును. చెక్క చూర్ణమును నూనెలో గలిపి పూసిన వ్రణములు మానును. లేత యాకుల చూర్ణము తేనెతో బుచ్చుకొనిన పైత్య రోగములణగును.

రసము యొక్క మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు, కషాయపు మోతాదు పూటకు 2-1/2 మొదలు 5 తులముల యెత్తు చొప్పునను, చూర్ణపు మోతాదు బేడెత్తు మొదలు పావలా యెత్తు వరకు దినమునకు రెండుపూటల నియ్యనగును. చూర్ణము పుచ్చుకొనునప్పుడు దానికి సమముగ చీనపంచదార గాని పటికిపంచదార గాని కలిపి పుచ్చుకొనవచ్చును.

మరియు భూాలోనుండు దీనివేరును కోసి దానికి శుభ్రమగుకుండను (చిన్న కుండను) తగిలించి యాకుండలో మన్ను పడకుండతగు జాగ్రత్తగ పనిచేసి యనుదినము ఆ కుండ లోనికి దిగుచుండెడి రసము నుదయపు పూటలను 15-20 లేక 30 దినములు పుచ్చుకొనిన ఆయుర్వృద్ధి, బలము, ీర్యపుష్టి జేయును; అతిమూత్రము, ీర్యనష్టము కట్టును; 100 ఏండ్లు జీంతురు.

దీనికి కల్పమని పేరు. మోతాదు 5 మొదలు 15 తులముల యెత్తువరకు. దీనిమాను లేక కొమ్మపాలు కంతులు, గవద బిళ్ళలపైన దట్టముగపూసి పైన దూది అంటించిన నం హరించును. ఇట్లు 2-3 మార్లు చేయవలెను. దీని ఆకుల ాస్తరిలో భోజనము మేహశాంతి, కండ్లకు చలువజేయును. ీర్యవృద్ధి, క్రిం, అతిసారము బోగొట్టును.

మేడిపండు:- Country fig.దీనిని అత్తిపండని యందురు, వగరుగ, తియ్యగ నుండును; చలువ జేయును; రక్తవృద్ధి, ీర్యవృద్ధి, ీర్యస్తంభన జేయును; మేహము. రక్తపైత్యము, పైత్యము, క్షయ రోగము, అతిసారము. ీనిని జయించును, కండ్లకు చలువ జేయును; శ్లేష్మమును బెంచును; ఆలస్యముగ జీర్ణమగును.

దీనికి ారుగుళ్ళు 1 పుదీనా, 2 జీలకర్ర, ఈ పండ్లను పిసికి గడ్డలకు కట్టిన త్వరగ చీముపట్టి పగలును. దేశవాళి మేడిపండుకంటె సీమ మేడిపండ్లలో అన్నిాధముల గుణమధికము.

మేదా, మహామేదా:- **Gegymnema aurantiacum.** సం మేదా, శల్యదా, శల్యపర్ణి, హిం, మేదా, మహామేదాకు, సం మహామేదా, త్రిదంతీ, మేదోద్భవ హిం, మహామేద, దీని దుంప తెల్లగ, గుండ్రముగ పాలుతలిగి యుండును. ంని దుంపల రసము మధురముగ, స్వాదుగా నుండును; చలువ జేయును; రక్తపైత్యము, రక్తవాతము, త్రిదోషములు, క్షయ, తాపము ంనిని బోగొట్టును;

శుక్రవృద్ధి నిచ్చును; జ్వరమును హరించును. గర్భిణులు గర్భదోషములను హరించును. పిండమునకు బలము, ఆయుర్వృద్ధి నిచ్చును. మోతాదు పూటకు 2 మొదలు 4 అణాల యెత్తు.

మైనపుటిల్లు:- **Living in a tent of wax cloth.** మైనపు బట్టలతో నిర్మింపబడిన డేర ఆహ్లాదమును గలుగజేయును; తీవ్రమగు గాలి పెట్టు నణచును; కఫమును హరించును; పైత్యమును వృద్ధిజేయును; వర్షకాలమందనుకూలించును; మేహవాత రోగములను నివారించును.

మైనము, దీని తైలము:- **Cera alba. C.Flava.Eng. Wax. Wax oil.**సం మధూచ్ఛిష్ఠ, మధుజమ్,సిక్థ, హిం, మోమ్, పసుపు పచ్చగ, తెల్లగ, మృదువుగ, నుండు రెండు రకములు, జిగటగ నుండును; చలువను, భూతబాధ, జ్వరమును పోగొట్టును; వ్రణములను, గాయములను మాన్పును; ారిగిన అవయవముల నతుకుకొన జేయును; సర్పాషమును, ాసర్పిని హరించును.

దీని తైలముతో మర్దన జేసిన దుష్టనీరును దీసివైచును; నరములకు సత్తువనిచ్చును; మాంసపుకండల పురాణవాత మేహవాతపు నొప్పులను, కీళ్ళనొప్పులు, మోకాళ్ళనొప్పులు, వాపులు నివృత్తించును; పట్టుతప్పిన కాళ్ళు చేతులకు పట్లుగలుగును.

మైలతుత్తము:- మయిలతుత్తము చూడుడు.

మొక్కజీడి చెట్టు, పండు:- జీడిమాిడి చెట్టు, పండు చూడుడు.

మొక్కజొన్న పొత్తులు:- **Zia maize. Eng. Indian corn.**సం మకాయి, మహాకాయ, సిఖలు, హిం, మక్కా, భుంటే, లేత మొక్కజొన్న పొత్తులు నిప్పుల ంద కాల్చి తినిన రుచిగ, పుష్టికరముగ నుండును, ముదిరినా కొద్దికాక జేసి అగ్నిమాంద్యము జేయును. బలము, ధాతుపుష్టి జేయును; ఆలస్యముగ జీర్ణమగును;

ఈ మొక్కజొన్నలు దేహ పరిశ్రమ జేయు వారికి మంచి ఆహారము, దీని పిండితో రొట్టెలు చేసి వుపయోగింతురు. ఒక్కిలి బలము, పుష్టి, ంర్యవృద్ధి చేయును.

మొక్కపుకాయ:- **Schrebera swietenoides fruit of.** రుచిగ నుండును; మూలవ్యాధి, మేహము, గుల్మరోగము, భగందరము, దారుణమగు కఫరోగము, సన్నిపాతము. పాండువు ంనిని జయించును; ారేచనము జేయును; ఒక్కిలి అగ్నిదీప్తినిచ్చును, లేత కాయ కాంతినిచ్చును;

పథ్యముగ నుండును; సమస్త కుక్షిరోగములను, అంగమువెంట రాళ్ళుపడెడు రోగమును పోగొట్టును; శుక్రమును క్షీణింపజేయును.

మొక్కపు చెట్టు:- Schrebera swietenoides.సం ముష్కక, క్షారశ్రేష్ట, ఘంటాపాటలి, హిం, మోషా. మోఖా. దీని వేరు చెక్క, మానుచెక్క కారముగ, చేదుగ నుండును; జ్వరము హరించును; దేహములోని మలమును వెడలించును; కఫము,
వాతము, గుల్మము, ౖషము, మేధోరోగము, నులిపురుగులు, దురద ౕనిని హరించును. దీని పువ్వులు కఫపిత్తములను బోగొట్టును;

దీని జిగురు ౖక్కిలి ౕర్యవృద్ధి జేయును; శోష, పిత్తము, వాతము ౕనిని నివారించును. దీని కషాయపు మోతాదు పూటకు 2-1/2 మొదలు 5 తులముల యెత్తువరకు.

మొగ పిచ్చుక :- పిచ్చుక మాంసము చూడుడు.

మొగభీర:- భూతాంకుశపు చెట్టు చూడుడు.

మొగళి పువ్వు :- Pandanus odoratissimus Eng. Fragrant screw-pine, Caldera bush.సం కేతకీ, శూచికాపుష్ప,స్థిరగంధా, హిం, కేవడా. దీనిని గేదగి పువ్వు అందురు. సువాసనగ, మనోహరముగ నుండును; దీని కషాయము సమస్త వాతములను, శ్లేష్మమును హరించును; కాక, పైత్యము, కామ ౖకారము ౕనిని కలుగజేయును; ముంతగుండెకు బలౖచ్చును.

దీని రేకులు ఎండించి యుంచి ఉబ్బస దగ్గుచేత ౖస్తారముగా, బాధగా నున్నప్పుడు (Asthmatic fit)చుట్టవలె చుట్టి కాల్చిన శ్లేష్మము వెంటనే పడిపోయి బాధ తగ్గిపోవును. మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు. యీ రేకులను స్త్రీలు శిరస్సు యందు ధరింతురు.

ౖక్కిలి సవాసనగా, మనోహరముగ నుండును. కామోద్రేకమును గలిగించును. యీ రేకులను బట్టలలో వేసిన సువాసనగా నుండును. యీ రేకుల నుండి అరకు తీయుదురు. సువాసన గలిగియుండును, పైన జెప్పిన రోగముయందుపయోగించిన ౖక్కిలి పనిజేయును.

మొగలి చన్నులు:- The drops that grow from the branches of do. అనగా మొగలి చెట్టున బుట్టెడు వేళ్ళవంటి ఊడలు. ౕని రసము వగరుగానుండును; గుల్మము, శూల, మూలవ్యాధి, ఉదర రోగము ౕనిని బోగొట్టును. మోతాదు పూటకు 2-3 తులముల యెత్తువరకు.

మొగలియాకుౖస్తరి:- Platter of leaves of do. దీనిలో భోజనము మనోహరముగ, మేహశాంతిగ నుండును; మూత్రకృఛ్రము, రక్తపైత్యము ౕని నణచును; చలువజేయును.

మొగలియాకు ౖసనకర్ర :- Fan of the leaves of do. మనోహరముగ నుండును; పైత్య, శ్లేష్మమును, చెమటను, రక్తపైత్యమును, మేహమును అణచును.

ముమ్మాయి:- Momia or the gummy substance that ex under from certain mountains of persia.సం శిలాజతు, శైలధాతుజ, అశ్మలాక్ష, హిం, శిలాజీత్. ఇది హీరాని యిస్తబనాప్ మొదలగు పర్వతములలో బయలిదేరెడి రాతిమదము.

దీనిని మోంయా యనియు మొమ్మాయి అనియు నందురు, ఇది కీలువలె నల్లగా కాంతిగలిగి మైనమువలె కొంచెము మెత్తగా నుండును, కాకజేసి యార్చును; ంక్కిలి కాకజేయును. దీని మోతాదు ఒక వడ్లగింజ మొదలు కొని రెండు గురిగింజల యెత్తువరకు నియ్య వచ్చును.

దీని బలము శరీరమందు 40 సంవత్సరముల వరకు నిలచియుండును. ఇది శీఘ్రముగ దేహమంతట వ్యాపించి వెంటనే గుణము గనుపించును.

దీని పరీక్ష:

అసలు మొమ్మాయి అయిన యెడల కొంచెము నీళ్ళలో వేసిన నీళ్ళు యెఱ్ఱబడును. ఒక కోడికాలు ంరుగగొట్టి కొంచెము నెయ్యి వెచ్చజేసి అందులో గసగసా గింజంత మోంయా కలిపి యానేతిని కోడికి తినిపించి, ఆ నెయ్యి కొద్దిగా గాయముపైన పూసిన అసలు మోంయా అయిన పక్షమున రెండుగంటలలో గాయము మాని కోడి చక్కగ నడుచును; మోంయా కొంచెము జబ్బుదయిన యెడల యామరునాటికి బాగగును, అసలు మోంయా హీరానీ రాజుయొద్దనే గాని యితరుల యొద్ద సాధారణముగ దొరకదు.

దీని గుణములు.

హృదయమునకు ప్రాణమునకు బలంచ్చును; మనస్సుకు సంతోషము కలుగజేయును; పొట్టా మొదలుగ అవయవముల శుభ్రపరచును; సమస్త ధాతువులకు, అవయవములకు, నరములకు బలము జేయును; ంక్కిలి ంర్యవృద్ధిని, పుంసత్వమును యిచ్చును;

నరముల జబ్బును దీసివైచును; శ్లేష్మమును హరించును; ంరిగిన యెముకలను వసిలిపోయిన కీళ్ళను బాగుచేయును; గాయములను మాన్పును; దెబ్బలు తగిలి లోపల గడ్డకట్టియున్న రక్తమును ంరుచును; కాలిన పుండును, వ్రణములను శుభ్రపరిచి మాన్పును;

ఎక్కిళ్ళు, కడుపులో మంట, గుండెలలో దడ, అజీర్ణము, వరణామ మొదలగు శూలలు, జ్వరములు, జ్వరపు బిళ్ళలు, కీళ్ళ నొప్పులు ంనిని హరించును; సర్ప వృశ్చిక ంషములను, తక్కిన స్థాపరజంగము ంషములను బోగొట్టును;

సక్షఘాతము, పక్షవాతము, సర్వాంగవాతము, కంపవాతము మొదలగు సమస్త వాతములను, అతిమూత్రము, మూత్రకృఛ్రము. మూత్రాశ్మరి మొదలగు మూత్రరోగములను, ఉబ్బు, జబ్బులు, శ్వాసకాసలు, మతిచాంచల్యము, మూర్ఛ, రక్తవమనము, ముక్కుకు వాసన తెలియని రోగము ముక్కులోపల బుట్టెడు వ్రణము, జీర్ణకోశము నంటియుండెడు ప్రేగు గట్టిపడెడు రోగము, ఒక చెయ్యి యొక్క లేక ఒక కాలియొక్క కీళ్ళలోబుట్టి నిలిచియుండెడు నొప్పిని నివర్తింపజేయును.

స్త్రీలు గర్భము ధరించెడు అవయవమున బుట్టెడు పురుగులను జంపివేయును; అనగా వంధ్యదోషమును బోగొట్టును సుఖజాడ్యములు, కుష్టు, శ్వేతకుష్టు అనగా బొల్లి, దద్దుర్లు మొదలగు చర్మరోగములు, ఏనుగుకాలు అనగా బూరకాలురోగము, నత్తి, నలుక దళసరెక్కు వ్యాధి ంనిని హరించును.

అనుపానములు.

దవడలో బుట్టెడు నొప్పులు, నాలుకలో బుట్టెడు నొప్పులు ంనికి ఒక వడ్లగింజయెత్తు మొమ్మాయి నీళ్ళలో కలిపి ఆయా స్థలములలోను, పైభాగముంిదను పట్టించిన బాగగును. ముక్కునొప్పికి, చెంనొప్పికి వడ్లగింజయెత్తు మొమ్మాయి తగుమాత్రము వేడినీళ్ళలోగాని పన్నీటిలో గాని గలిపి చెంలోను, ముక్కులోను వేసిన నయమగును.

ప్రాత తల నొప్పులకు ఒక వడ్లగింజంత మొమ్మాయి సమభాగము కస్తూరి, పచ్చ కర్పూరము ంనిని తమలపాకుల రసములో గలిపి పట్టించిన బాగగును.

మూతివంకరయగు పక్షవాతమునకు పదిచిన్నాల ప్రత్తిగింజలలోని పప్పు కిర్మానీజీరా అనగా షాజీరా ఈ రెండు వస్తువులు నీళ్ళలో వేసి కషాయము గాచి దానితో గాని, వక వడ్లగింజ యెత్తు మొమ్మాయి కలిపి యిచ్చుచుండిన నివారణమగును.

చెంలో గుయ్యను ధ్వని యిచ్చుదానికి చెంలో పుండుకును వక చిన్నగుడ్డలో మొహమ్మాయి ముక్కయుంచి చుట్టి యాగుడ్డ చెంలోనుంచిన నం నివర్తించును.

పక్షవాతమునకు, పక్షఘాతమునకు వెల్లుల్లిపాయ, కిర్మానీ జీలకర్ర కషాయముతో గురిగింజంత మొమ్మాయి గలిపి యిచ్చుచుండిన నిమ్మళించును; మరియు మరువపు ఆకు రసములో వక గురిగింజ యెత్తు మొమ్మాయి గలిపి పైనజెప్పిన వ్యాధులకు నస్యము జేయవచ్చును.

నత్తికిని, నాలుక దళసరి బారిన రోగమునకును తేనెలో మొమ్మాయి గలిపి నాలుకకు పట్టించు చుండిన బాగగును.

మాట్లాడిన వచ్చు వగర్పుకు కొంచెము మొమ్మాయి ముక్కబుగ్గను ఉంచుకొనిన నివర్తించును. ఆరంభ దశయందుండు పిచ్చితనమునకు వడ్లగింజయెత్తు ముక్క గాడిద పాలతో అరగదీసి యిచ్చిన బాగగును.

కొండనాలుక వాపుకును, గొంతుక వాపుకును వక గురిగింజయెత్తు మొమ్మాయి యిప్ప పువ్వు సారాయితోనైనను, శహతూతు (తూతిక) పండ్లరసముతో నైనను కలిపి అంగిటను బట్టించిన బాగుచేయును.

పొడిదగ్గుకు అడంరేగు కాయల రసముతో నైనను, నీళ్ళు, తేనె గలిపి కాచి దానితోనైనను, పాలు, తేనెగలిపి కాచి దానితో నైనను పూటకు రెండు వడ్లగింజల యెత్తు చొప్పున మొమ్మాయి మూడు రోజులు ప్రొద్దుట, సాయంకాలము ఇచ్చిన నయమగును.

పైత్యము వలన బుట్టిన మతిచాంచల్యము, మూర్ఛ అనగా నడుచుచు హఠత్తుగా స్మృతిలేక పడిపోవు జాడ్యము, అన్నకోశము యొక్క బలహీనము, కడుపులో గుర్రు గుర్రు మనడము.

అపానవాయువులు, కడుపులో చేరిన ఆమము, అన్నము జీర్ణముగాక బుట్టెడు జాడ్యములు, రొమ్మునొప్పి (గుండె నొప్పి) ీనికి కిర్మానీ జీరా అనే జీలకఱ్ఱ తులము, ఓమము తులము ఈ రెండును కషాయము గాచి అందులో రెండు గురిగింజల యెత్తు మొమ్మాయి గలిపి యిచ్చిన నయమగును.

ముంత గుండెలలో నొప్పి అనగా హృద్రోగమునకు రెండు దమ్మిడీలయెత్తు అర్కిని యనెడు చిన్నగులాబి పువ్వుల యొక్క రసముతోగాని కుంకుమ పువ్వు నీళ్ళతో నూరి తీసిన రసముగాని కామాక్షి యాకు రసముతో గాని, రేగుపండ్ల గుజ్జుతోగాని వక గురిగింజ యెత్తు మొమ్మాయి కలిపి యిచ్చిన పైన జెప్పిన రోగములు బాగగును.

శీతపైత్య జ్వరము చేత కడుపులో బల్లలు పెరిగిన దానికి ప్రత్తింత్తుల కషాయముతో గాని, కిర్మానీ జీలకఱ్ఱ కషాయముతో గాని వక వడ్లగింజ యెత్తు మొమ్మాయి కలిపి యిచ్చు చుండిన నయమగును. పైనచెప్పిన బల్లలు గొప్పగ బెగియుండిన ధనియాల కషాయముతో కొన్నిరోజులు నిచ్చిన హరించును.

వాతసంబంధమగు మూలవ్యాధికి ఒక వడ్లగింజయెత్తు మొమ్మాయి ఆవునేతిలో గలిపియిచ్చిన మలద్వారమందు బుట్టెడు నొప్పి, చీము, రక్తము కట్టును.

మూలవ్యాధి వలన గలిగెడు బాధలు, అపానవాయపు ీనికి ఆవు నేతిలో రెండు గురిగింజలయెత్తు మొమ్మాయి కలిపి వారమునకు ఒక పరియాయము పుచ్చుకొనిన నిమ్మళించును.

స్త్రీలు గర్భము ధరించెడు సంచిలో వాతము చేత నొప్పి పుట్టి స్పృహ తప్పిపోయి సంధించెడు గుణమునకు ఆకు పత్రికము కషాయము రెండు తులములలో రెండు వడ్లగింజల యెత్తు మొమ్మాయి కలిపి యిచ్చిన బాగగును.

మంటతో గూడిన మూత్ర కృఛ్రమునకు ఒక వడ్లగింజ యెత్తు మొమ్మాయి గోధుమపిండితో కలిపి వత్తివలె జేసి మూత్రద్వారములో నుంచిన నయమగును.

ఆసనము వెలుపలికి జారివచ్చిన రోగమునకు వడ్లగింజ యెత్తు మొమ్మాయి కొబ్బరి నూనెలో గలిపి రెండు మూడు రోజులు పట్టించిన నయమగును.

గుదస్థానములో నొప్పికిని, మేఢ్రముయొక్క తలలావై మొదలు సన్న మైన దానికిని చెంబేలీ పుష్పముల నూనెలో ఒక వరహ యెత్తు మొమ్మాయి గలిపి పట్టించిన నయమగును.

షండత్వమునకు సగముడికిన కోడిగ్రుడ్డులో నుండు పచ్చిన చందమామలో ఒక గురిగింజయెత్తు మొమ్మాయి కలిపి రోజుకు ఒకసారి చొప్పున మూడురోజులు మాంసము, రొట్టె పథ్యముతో బుచ్చుకొనినను పుంసత్వము శీఘ్రముగ పుట్టును. కొబ్బరినూనెలో రెండు గురిగింజలయెత్తు మొమ్మాయి గలిపి శిశ్నమునకు, బీజములకు బూసి కొంచెము మర్దన జేసిన పుంసత్వమును వృద్ధియగును.

మరియు రాత్రి వేళ సెనగలు నానవేసి యుదయమున నీళ్ళు వడపోసి దానితోగాని లేదా కాగుచున్న నేతిలో కోడిగ్రుడ్డు చిదుక కొట్టివేసి పచ్చచొన అనగా చందమామ గట్టిపడకుండ నుండులాగున వెంటనే తీసి దానితో గాని ఒక గురిగింజయెత్తు మొమ్మాయి కలిపి పుచ్చుకొనిన మొగతనము వృద్ధియగును.

అతి సాంగత్యము వలన ీర్యము బొత్తిగా నశించి పోయిన వారికి రెండు వడ్లగింజల యెత్తు మొమ్మాయి అరతులమెత్తు తేనెతో కలిపి పుచ్చుకొనచుండిన శీఘ్రములోనే సంగమము చేయుటకు ఇచ్ఛయును. ీర్యమును పుట్టును.

శీఘ్రముగ ీర్యవృద్ధి కావలసినందుకు స్త్రీ సంభోగము చేసిన తోడనే ఒక గోధుమ గింజయెత్తు మొమ్మాయి వాతశరీరులు తెల్ల తేనె తోడను, కాకశరీరులు తియ్యని దానిమ్మపండ్ల పానకముతోడను బుచ్చుకొనిన వెంటనే ీర్యవృద్ధియయి సంభోగేచ్ఛ గలుగును.

కీళ్లనొప్పులకును, వెన్ను పొడుగున ఉండు నొప్పికిని, చేతిలో నుండెడు నొప్పికిని, కోడిగ్రుడ్డు యొక్క చొనతో రెండు వడ్లగింజల యెత్తు మొమ్మాయి పట్టువేసి పన్నీటితోగాని, ఏలకల కషాయముతో గాని, ఇప్పపువ్వు సారాయితో గాని, యిప్పనూనెతోగాని, నువ్వుల నూనెతోగాని ఒక వడ్లగింజయెత్తు మొమ్మాయిని లోపలికిచ్చిన నయమగును.

వెర్రికుక్క కాటుకు తేలుకుట్టుకు తుమ్మపట్టి సారాయిలో ఒక వడ్లగింజయెత్తు మొమ్మాయి కలిపి గాయములకు పట్టించిన నయమగును.

తేలు, పాము మొదలగు పురుగుల ిషములకు గులాబి నూనె అనగా మంచునూనె సీసాలో పోసి అందులో ిడుచుచు ిడుచుచునుండు గులాబిమొగ్గలు వేసి 40 దినములు ఎండలో ఉంచి తరువాత ఆ మొగ్గలు దీసివేసి వడియపోసిన నూనె కొద్దిగతీసి యందులో ఒక వడ్లగింజయెత్తు మొమ్మాయి కలిపి ఆ నూనె లేక నేతితో గాని లోనికిచ్చిన నిమ్మళించును.

జలుబు వలన వచ్చిన తలనొప్పులు, పార్శ్వపు నొప్పులు, తలత్రిప్పు, మూర్ఛ, పిల్లలకు వచ్చు బాలపాప చిన్నెలు, తిమ్మెర్లు ీనికి దవనము, మరువము కషాయము గాచి దానిలో ఒక గురిగింజయెత్తు మొమ్మాయి గలిపి యిచ్చినను, మరువపు ఆకు రసములో ఒక గురిగింజ యెత్తు మొమ్మాయి కలిపి నస్యము జేసినను నయమగును.

ఎముకలు ిరిగిన వాని నొప్పులకు, కొౌకుదెబ్బలకు గుంజెత్తు మొమ్మాయి నేతిలో కాచి కొన్నిదినము లిచ్చిన నయమగును.

చాలా కాలము నుండి యుండు తల నొప్పులకు గురిగింజ యెత్తు హారతి కర్పూరము గురిగింజ యెత్తు జున్ను, గురిగింజయెత్తు మొమ్మాయి. ఇ౦ మూడు చూర్ణము జేసి నస్యము జేసిన మానును.

శిరోభారమునకు, చెవులలో బుట్టెడు ధ్వనికి పై చూర్ణములో తేనె గలిపి ముక్కులోను చె౦లోను బోసిన నిమ్మళించును.

పీనస జాడ్యమునకు యష్టిమధుకము యొక్క కషాయములో రెండు గురిగింజలయెత్తు మొమ్మాయి కలిపి యిచ్చిన నిమ్మళించును.

కడుపులో ికారము, గుండెలలో మంట, వెర్రిమాటలు, అజీర్ణము, కడుపుకుట్ర, కడుపుబ్బరము, కడుపులో గుడగుడ ధ్వని, గుండెల౺ద తగిలిన దెబ్బలు ీనికి ఖర్మానీ జీలకర్ర, సోపు ఈ రెండు వస్తువుల కషాయములో రెండు గురిగింజలయెత్తు మొమ్మాయి కలిపి యిచ్చిన నిమ్మళించును.

ఉబ్బురోగములకు జీలకర్ర కషాయముతో వడ్లగింజయెత్తు మొమ్మాయి కలిపి యిచ్చుచుండిన నయమగును.

సుఖజాడ్యము వలన మూత్ర ద్వారములోనగు పుండ్లు నొప్పులు మొదలయిన వానికి పచ్చి ఆవుపాలలో ఒక వడ్లగింజయెత్తు మొమ్మాయి కలిపి కొన్నిదినములిచ్చిన నిమ్మళించును.

నోటివెంటబడు రక్తము అనగా రక్తవమనమునకు. ఒక గురిగింజ యెత్తు మొమ్మాయి గాడిద పాలలో కలిపి యిచ్చిన నిమ్మళించును.

గొంతుకు వాచి ఊపిరి తిరుగకుండ నుండెడు రోగమునకు ఆరు వడ్లగింజలయెత్తు మొమ్మాయి సికింజి బీనుతోనైనను, పుదీనా ఆకు రసములోనైనను కలిపి యిచ్చిన నయమగును.

ఎక్కిళ్ళకు అయిదు వడ్లగింజలయెత్తు కుంకుమపువ్వు, పది వడ్లగింజలయెత్తు ఆర్మినీ అనే చిన్న గులాబి పువ్వు రేకులు. ఆరు వడ్లగింజలయెత్తు మొమ్మాయి కలిపి కామక్షియాకు రసముతో గాని రేలగుంజతో గాని కలిపి యిచ్చిన నిమ్మళించును.

నల్లగుండెకాయ లేక నల్లదబ్బ యొక్క నొప్పికి కురంజీ ఓమము, ఖర్మానీ జీలకర్ర యీ రెండువస్తువులు కషాయము బెట్టి దానితో ఒక గురిగింజయెత్తు మొమ్మాయి కలిపి యిచ్చిన నిమ్మళించును.

నల్లగుండె ఉబ్బినరోగమునకు ధనియాల కషాయముతో నయినను తుమ్మవేరు కషాయముతో నయనను ఆరు వడ్లగింజలయెత్తు మొమ్మాయి యిచ్చిన నిమ్మళించును.

మూత్రద్వారములో పుట్టిన నొప్పి, పుండు, మూత్రపు సంచిలో పుట్టిన నొప్పి, పుండు ీనికి ఆవుపాలతో గాని, పటికి పంచదారతో గాని ఆరు వడ్లగింజలయెత్తు మొమ్మాయి యిచ్చిన నిమ్మళించును.

కీళ్ళునొప్పులు, కీళ్ళు తొలిగిపోయి యుండుట, దేహముతో పాటు పొడుచు నొప్పులు, పెద్దనరములలో పుట్టునొప్పులు, గాయములు, ఎముకలు ిరిగిపోయి యుండుట, దెబ్బలు మొదలయిని తగులుట, ీనికి గులాబి పువ్వుల నూనెలో

నయినను రెండు మూడు కోడిగ్రుడ్ల పచ్చసొనతో నయినను 1 గురిగింజయెత్తుగాని 1 1/2 గురిగింజయెత్తుగాని మొమ్మాయి కలిపి యిచ్చినను పై ప్రకారము మొమ్మాయి కలిపి గులాబి పువ్వుల నూనె మర్దన చేసినను నయమగును.

అంబుదెబ్బలు తగిలిన వారికి ఒక గురిగింజ యెత్తు మొమ్మాయి నేతిలోగాని పుచ్చుకొనినను, గాయముపైని పూసినను నయమగును.

జ్వరములకు, జ్వరహర కషాయములతో నిచ్చిన నిమ్మళించును.

బొల్లి అనగా శ్వేతకుష్టుకును, బోదకాళ్ళకును రెండున్నర వడ్లగింజలయెత్తు మొమ్మాయి సీతమ్మవారి తీగెల (అప్రిమూన్) కషాయముతో నిచ్చిన నయమగును.

తేలు, పాము ిషములను ఆరు వడ్లగింజల యెత్తు మొమ్మాయి ఆవునేతిలో గలిపి ఇచ్చిన నయమగును.

నిమ్మగడ్డ కషాయములో 2 గురిగింజలంత మొమ్మాయి గలిపి నస్యము జేసినను, లోపలికిచ్చినను కండ్లు మూతలుపడిన మాంద్యరోగము కుదురును. మరియు అనుపాన ిశేషములతో నిచ్చిన సమస్త రోగములను బోగొట్టును.

మొమ్మాయి చూర్ణములలో కలుప వలసి వచ్చినపుడు పన్నీటిలో గలిపి యెండబెట్టి కలుపుకొనవలెను. లేహ్యములలో కలుపవలసి వచ్చినప్పుడు ఆవునేతిలో మొమ్మాయి కలిపి కాచి చల్లారనిచ్చి కలుపవలెను గాని ప్రత్యేకము మొమ్మాయి కలుపగూడదు.

మరియు శిలాజిత్తు అను మొమ్మాయి మనదేశమందు లూఢియానా, లాహోరు ప్రాంతములందున, నెల్లూరు మొదలగు కొండల యందును దొరుకును గాని యీ శిలజిత్తును బాగుగ పరిశుభ్రము (purify) అనగా శుద్ధిచేసినది పైనవ్రాసిన రోగములయందు, పనిచేయునుగాని పెద్ద మోతాదులగును, హెచ్చుదినములును పుచ్చుకొనవలయును.

మొరలి పండు :- Celtis orientalis & Buchanania Latifolia fruit of. సం* ప్రియాల, ఖరస్కంధ, రాజాదన, హిం*, చిరోంజీకాఫల్. అనగా సారపప్పు చెట్టుపండు, తీపి, పులుపు రుచులు గలిగి శీతవీర్యము గలది. గురుత్వముగ, జిగటగ నుండును. వాతము, పైత్యము, తాపము, దప్పి, జ్వరము రక్తవికారము, కాస, క్షయ వీనిని హరించును. యీ పండులోని పప్పు సారపప్పు అందురు. సారపప్పు చూడుడు.

మొరలిబంక:- అనగా మొరలి చెట్టు జిగురు. దీనిని కవుకు దెబ్బలు తగిలినవాళ్ళకును, చెట్లు మొదలగు వాట్లపైదనుండి పడిన వాళ్ళకును 1/2 తులం మొదలు తులమెత్తు వరకు మేకపాలలో గలిపి 3-4 దినములిచ్చిన త్వరలో నయమగును. మొమ్మాయి గుణము గలిగియుండును. అవసరమైన మరినాలుగు దినములివ్వవచ్చును. పథ్యముగ భోజనము చేయవలెను.

మొల్లలను పుష్పములు:- Jasminum pubsecens.సం. కుంద, సదాపుష్ప, మనోహర, హిం. కుందేకాఫూల్. యీ పుష్పములు మధురముగ, వగరుగ నుండును. వీని తేలిక కషాయము దీపన పాచనములను గలిగించును.

హృదయమునకు మేలు జేయును, పైత్యశ్లేష్మములను హరించును రక్తమును శుభ్రపరచును, సువాసనగా, మనోహరముగ నుండును. కండ్లకు, శిరస్సునకు చలువ జేయును. పేలను నశింపజేయును తల వెంట్రుకలను వృద్ధిపరచును.

మొసలి చేదుకట్టు:- Dried gall of crocodile. మిక్కిలి వేడి చేయును. వాతము, సన్నిపాతము, శూతికవాతము, సర్వాంగ వాతము, జ్వరములు మొదలగు రోగములను హరించును. మోతాదు 1 మొదలు 2 గుంజల యెత్తు వరకు. దీనిని యితర మందులలో వేసి మాత్రలు జేసి అనేక వాత సంబంధమైన రోగములకు వాడవచ్చును.

మొసలిమాంసము:- Flesh of do.చమురు గలిగి రుచిగ నుండును. పైత్యము వేడిజేయును. క్షీణదేహులకు బలము నిచ్చును. మిక్కిలి వీర్యవృద్ధినిచ్చును. ఉబ్బసమును బోగొట్టును. వాతరోగులకు మిక్కిలి అనుకాలముగ నుండును, బలము జేయును.

మోచన:- A medicinal plant.సం. శివమల్లీ. దీని వేరు రసము వెగటుగ, కారముగ నుండును, కాక జేయును. వాతము, శ్లేష్మము, ిషము, ఊపిరిగొట్టునొప్పి, గొప్ప ఉబ్బులు, పాండువులు ీనిని జయించును. మోతాదు పూటకు 3-4 తులముల యెత్తు.

మోదుగ చెట్టు:- Butea frondosa. Eng. Bastard teak.సం. కింశుక, పలాశ, యాజ్ఞిక, హిం. ఢాక్, పలాశ్. దీని చెక్కరసము, కషాయము వగరు, కారము, చేదుగ నుండును. క్రిిు, గ్రహణి, ప్లీహ, గుల్మము, మూలవ్యాధి, వాతము, శ్లేష్మము, యోనిరోగము ీనిని హరించును, దీని చెక్కను అల్లముతో నూరి యిచ్చిన సర్పిషము హరించును. దీని జిగురు ీర్యవృద్ధి జేయును.

ీర్యవృద్ధికర లేహ్యములలో చేర్చుదురు. దీని చెక్క కషాయముతో కడుగుచుండిన పుండ్లను, వ్రణములను మాన్పును. మోదుగ చెక్క కాల్చిన క్షారము, గుల్మము, మూలవ్యాధి, అజీర్ణము, కడుపుబ్బరము, ఉబ్బు, వాతశ్లేష్మములను హరించును.

రసము యొక్క మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు, క్షారము యొక్క మోతాదు 3 మొదలు 6 చిన్నముల యెత్తువరకు. మోదుగ వేరు గంధమునుగాని, రసమును గాని కండ్లలో వేయుచుండిన మసకలు, రేజీకటి, పువ్వులు నయమగును.

మోదుగ పువ్వు :- Flowers of do.దీని రసము లేక కషాయము వగరు, కారము, చేదు గలిగియుండును; మేధోరోగము, శ్లేష్మము, క్రిిు, మూలవ్యాధి, మూత్రకృచ్ఛ్రము, శగరోగము, రక్తదోషము, పైత్యమును హరించును. మేహశాంతి, ీర్యస్థంభన జేయును. రసపు మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు, కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు.

మోదుగాకు ిస్తరి :- Platter of leaves of do. దీనిలో భోజనము పరిశుభ్రముగ నుండును; పిత్రమైనది; వాతము, శ్లేష్మహరముగ నుండును; గుల్మము, ఉదరము రక్తపిత్తము, పైత్యము ీని నణచును, జఠరదీప్తి నిచ్చును. ిరేచనము గాించును, శ్రేష్ఠమైనది.

మోదుగ మూడలు:- Seeds of do.సం. పలాసబీజ, హిం. , పలాశ పాప్డా, డాక్ కాబీంజ్, అనగా మోదుగ చెట్టు ిత్తులు. ీని రసము లేక కషాయము చేదుగనుండును; కాకజేసి ిరేచనము జేయును; నాపాడము (Tape worm), క్రిిురోగము, శ్లేష్మము, దగ్గు, ఒగర్పు ీనిని హరించును.

ీనిని నీళ్ళతో నూరి నిమ్మపండ్లరసము గలిపి పూసిన తామర మొదలగు చర్మ రోగములను బోగొట్టును. రసము యొక్క మోతాదు 2-3 తులముల యెత్తు; కషాయపు మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు, దీని కషాయములో కొద్దిగ సూరేకారము కలిపి యిచ్చిన మూత్రమును జారిచేయును, మూత్రకృచ్ఛ్రమును హరించును.

మృత్తిక:- Earth of soil.మెత్తని పొడిమన్ను వేసిన గాయము మానును; రక్తము కట్టును. ఎర్రమన్నును ఉడికించి వేసిన గడ్డలు, కంటిీంద కురుపులు హరించును, కుమ్మరి సానయొద్దు కుండలో మన్ను కంటి చుట్టు పత్తువేసిన కండ్లయెరుపులు, పోట్లు మానును. ఎండిన షంటిగడ్డ పైనగాని మంటిగోడపైనగాని నీళ్ళుపోసి వాసన జూచిన వాంతికట్టును.

జలదారివద్ద బురుద మన్నులో ఉప్పు నూరి కలిపి కాలినచోట పూసిన మంట అణగును; మన్ను తినిన ఆకలి మందగించును; పాండురోగము పుట్టును దీనికి ◌రుగుడు గాడిదలద్దె రసము పూటకు 2-3 తులముల యెత్తు చొప్పున 5-6 దినములు పుచ్చుకొనవలెను. నదులలోని వం[డుమట్టి గడ్డల◌ంద వేసికట్టి నీళ్ళతో తడుపుచుండిన య◌ం యణగిపోవును; లేక పగుల జేయును.

మృదారుశృంగి:- మురదారుశింగు చూడుడు.

య

య

యమునోదకము:- Water of the Jamuna river. రుచిగా నుండును. ఇం[దనీల కాంతిగలిగి మనోహరమైయుండును; [గీష్మఋతువు నందు కోరతగినది, జఠరదీప్తి, మనో◌కాసము, బుద్ధి, బలము, కాంతి ◌నినిచ్చును; ఆయాసమును బోగొట్టును, ఆరోగ్యమునిచ్చును.

యవలు, దీనిపిండి :- Hordeum vulgare, H. Decorticatum. Eng. barley.సం. యవ, శితశూక, పం[తధాన్య, హిం. జౌ, గోధుమల వంటి ఒక ధాన్యపు గింజలు. ఉత్తరహిందూ స్థానమున పండును, యూరపు దేశముల నుండి కూడ వచ్చును. ◌నిని బార్లీ గింజలందురు. కొద్ది తీపి, కొద్ది వగరు రుచి గలిగియుండును. ◌నిలో కొన్నిరకములు గలవు.

తెల్లగా ముత్యములవలె నుండున◌ [శేష్ఠము, యీ గింజలను చితుకగొట్టి నీళ్ళలోవేసి బాగా కాచి వడియపోసిన గంజి వేడిగా నున్నప్పుడు వుపయోగింతురు. దీని పిండిని గూడ నీళ్ళలో వేసి వాడుదురు, పడిశము, గొంతునొప్పి, జ్వరము, దాహము, తాపము తగ్గించి శోష, బలహీనము ◌నిని హరించును.

మూ[తకోశమునందుల మంటను పోగొట్టును, మూ[తము గా◌ంచును. జ్వరములో ◌క్కిలి పుచ్చుకో తగిన లఘువైన ఆహరము. దీనిలో కొద్దిగ పంచదారగాని, గ్లూకోసు (Glucose)కలిపి యిచ్చిన మేలుజేయును, కొన్ని స్థితులలో కొద్దిగ నిమ్మపండు రసము గూడ కలిపి యియ్యవచ్చును.

జ్వరము తగ్గిన వాళ్ళకు కొద్దిగ ఆవుపాలు గూడ కలిపి యియ్యవచ్చును. పాలు కలిపినప్పుడు నిమ్మపండు రసము కలుపగూడదు. చంటిపిల్లలకు బార్లీ గంజిన్ని పాలు సమభాగం కలిపి పంచదార కూడ చేర్చి యిచ్చిన

మంచి ఆహారము, వట్టి బార్లీ గంజి యిచ్చినప్పుడు కొద్దిగ పువ్వుకలిపి యియ్యవచ్చును, బార్లీ గంజి పుచ్చుకుని నిద్రపోయినను జబ్బుచేయదు.

ీర్యమునకు పుష్టి, మేహశాంతి జేయును; గుల్మము, మూలవ్యాధి, పైత్యము, కఫము, పీనస, దగ్గు, ఒగర్పు, ఊరుస్తంభ వాతము, కంఠరోగము, చర్మ రోగము, మేహము ీనిని జయించును; బలమును జేయును; ిరేచనము గాంచును; కంఠస్వరమును బాగుచేయును. స్త్రీలకుపాలనువృద్ధిపరచును.

యవక్షారము:- Potassium carbonas, Impura impura Eng. Carbonate of potash pearl ash (A kind of soda prepared from barley shoots).

సం. యవక్షార, యవశూకజ, హిం. జవాఖార్. యవధాన్యపు గడ్డిని కాల్చి బూడిదచేసి నీళ్ళలో గలిపి గుడ్డను వడకట్టి, దీనిని కుండలోవేసి నీరు యిగురు వరకు కాచిన యవక్షారమగును.

మరికొన్ని వాటినుండికూడ యవక్షారము చేయుదురు. యిది తెల్లగ, దళసరిగ రసకర్పూరపు బిళ్ళవలె నుండును. ఉప్పుగ, కారముగ, పుల్లగ, నుండును. ిరేచనము, మూత్రము గాంచును. వాతము, కఫము, గుల్మము, ఆమము, ఆమవాతము (Rheumatism), శూల, కఫపైత్యములు, త్రిదోషములు, యకృతీస్లీహ రోగములు, మూత్రకృఛ్రము, మూలవ్యాధి, అగ్నిమాంద్యము, గ్రంధులు, అండవాతము ీనిని హరించును.

మోతాదు 1 అణాయెత్తు మొదలు 2 అణాల యెత్తువరకు. కరక్కాయ, ములుమోదగచెక్క ీని కషాయముతో యవక్షారము కలిపి యిచ్చిన యకృతీస్లీహ రోగములు హరించును, యవక్షారమును పంచదారతో కలిపి యిచ్చిన గుల్మము, మూత్రబద్ధము, ఋతుశూల హరించును. యవక్షారము 1 అణాయెత్తు, అడ్డాసరపాకు రసం 10 చుక్కలు, లవంగాలు చూర్ణము 1/2 అణా ఎత్తు చొప్పున కలిపి తాంబూలముతోగాని, తమలపాకులతో గాని యిచ్చిన దగ్గు, వగర్పులీద పనిచేయును.

యవక్షారము, సైంధవలవణము, శొంఠి ఒక్కొక్క భాగము కరక్కాయ చూర్ణం 2 భాగములగ కలిపిన చూర్ణము పూటకు 1 అణాయెత్తు చొప్పున మజ్జిగ, కడుగు, వేడిగంజి, వేడిగాయున్న టీతోగాని యిచ్చిన మూలవ్యాధి, గ్రహణి, కడుపు నొప్పి ీనిని శంపజేయును.

యవక్షారము 1/2 తులం, తెల్లతెగడ చూర్ణము 1-1/2 తులం, త్రిఫలములు 1-1/2 తులం, వాయు ిళంగములు 1/2 తులం, ిరియాలు 1/2 తులం చొప్పున చేసిన చూర్ణము పావల ఎత్తు మొదలు అవసరమైనంత వరకు పంచదారతో గాని, పాకముతోగాని యిచ్చిన ిరేచనములగును.

క్రిని వారించును. అగ్నిదీప్తినిచ్చును. వాత, శ్లేష్మ సంబంధమైన రోగములను శాంతింప జేయును. యవక్షారమును నీళ్ళతో గాని, కలిపి రాసిన గజ్జి, చిడుము, కురుపులు మొదలగు చర్మరోగములు మానును అమవాత నొప్పులు, వాపులుకూడ నయమగును.

యష్టిమధుకము:-Glycerrhiza glabra. G. glandulifera Eng. Liquorice root.

సం. యష్టిమధు, మధుయష్టికా, హిం., ముల్‌వాటీ, ితీలకడీ. దీనిని అతి మధురమనియు అందురు.

దీనిచూర్ణము లేక కషాయము అతి తియ్యగ, కొద్ది చిరిచేదుగ నుండును. చలువ, మేహశాంతి జేయును. మృదువు పరచును. మూత్రమును జారిచేయును కొద్ది రేచనకారి, దగ్గు, పొడిదగ్గు, పైత్యశ్లేష్మము, రక్తపిత్తము, క్షయ, ఊపిరితిత్తుల గొట్టములు, ప్రేగులు, మూత్రనాళము నియందు వరుపు, వాపు (Irritation of inflamation) ఎర్రబడుటను మాన్పును.

గొంతుకు బొంగురు బారుట (స్వరభంగుడు), ఉబ్బసము, మేహము, మేహపైత్యము నిన హరించును, ఉబ్బు, షదోషములను పోగొట్టును, దాహము, కదుపులోని మంట, పైత్యము, తలతిప్పు, తాపము, అరుచి, చర్ది, వాంతి నిని కట్టును. జ్వరము, పైత్యజ్వరము, జీర్ణజ్వరము, మేహజ్వరము, సన్నిపాత జ్వరముల యందు ుక్కిలి పనిజేయును. వ్రణములను మాన్పును.

హృద్రోగమును శాంతిపరచి హృదయమునకు బలము జేయును. శగరోగమును శంపజేయును, ర్యవృద్ధి, బలము జేయును. రసాయన ద్రవ్యము, కుసుమ రోగములను హరించును. దీని చూర్ణమును పాలలో గలిపి సేంచు చుండిన ముసలి తనమును ఆపును. ఆయుర్వృద్ధి నిచ్చును, యష్టిమధుకము, నేలగుమ్మడి ని కషాయము వాతరక్తమును హరించును.

యష్టిమధుకము, మంచిగంధము ని చూర్ణమును పాలలో కలిపి పుచ్చుకొనిన రక్తపిత్తము కట్టును. దెబ్బతగిలి రక్తము కారుచుండిన దీని చూర్ణము వేసి కట్టిన రక్తము కట్టును. త్వరలో పుండు మాన్పును. దీనిని నలిన నీరూరజేయును. యష్టిమధుకము, సర్పాడుకము నీళ్ళలో వేసి కాచి ఆ నీళ్ళు కొద్ది కొద్దిగా యిచ్చుచుండిన జ్వరములలో దాహము కట్టును.

దీని చూర్ణము పాలలోగలిపి పుచ్చుకొనుచుండిన స్త్రీలకు పాలను వృద్ధిపరచును. తాంబూలములో దీని చూర్ణము వేసిన రుచిగా ఆరోగ్యముగా నుండును. దీని సారము (Liquid extract)తీసి దానిని నూరి కణికలుగా తయారు చేయుదురు. దీనిని నోటిలో వేసుకొని చప్పరించు చుండిన దగ్గు, నుస, అరుచి, పైత్యము మొదలగు అనేక రోగములను హరించును.

నేత్రరోగములకు మేలు జేయును. వెంట్రుకలను నల్లబడ జేయును. వృద్ధిపరచును, మృదువు పరచును. చూర్ణపు మోతాదు 1 మొదలు 3 అణాల యెత్తువరకు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు.

యాలకులు:- ఏలకులు చూడుడు.

యూక్లిప్టసు ఆయిలు :- **Eucliptus oil.** యీ తైలమును మనదేశమందు నీలగిరి కొండల యందు యొక జాతిచెట్ల అకులనుండి దీయుదురు. ఘాటుగ, సువాసనగ, నుండును. దీనిని శరీరముపైన రాసిన కొద్దిగ చిమచిమ లాడును. దీనిని గుడ్డపైన వేసి వాసన జూచిన పడిశభారము, వూపిరితిత్తులయందు వరుపు(Inflamation of the lungs)ను, దగ్గును బోగొట్టును.

దీనిని నొప్పిగల చోట రాసి వేడి నీళ్ళలో కొద్దిగ తైలమునువేసి ఆ నీళ్ళతో వత్తడిచ్చిన (Formentation) నొప్పి, వాపు, శూల, హరించును. కణతలకు రాసిన తలనొప్పి, శిరోభారమును తగ్గించును. ఈ చెట్ల ఆకులను నీళ్ళలో వేసి కాచి ఆ నీళ్ళతో స్నానము చేసిన, జ్వరము, వంటి నొప్పులు, పడిశము నిమ్మళించును.

యీ తైలమును మర్దన చేసిన వాత, మేహవాతపు నొప్పులు, కీళ్ళనొప్పులు, కీళ్ళవాపులు, పట్లు లేకపోవుట, నరముల నొప్పులు (**Neuralgia**), యిలుకునొప్పులు, పక్షవాతము హరించును. దీనిని లోపలికిచ్చిన దేహమునకు వెంటనే వ్యాపించి వేడిజేయును. దగ్గు, వగర్పు, వాతము, అపస్మరము, అజీర్ణశూల, అజీర్ణ ిరేచనములు, జ్వరము, తలనొప్పి ీనిని హరించును.

మోతాదు తగుమాత్రము పంచదార గెడ్డీంద 3 మొదలు 10 చుక్కల వరకు వేసి నియ్యనగును, యిది దుర్గంధము లేకుండ జేయును.

యిరుగుడు చెట్టు:- ఇరుగుడు చెట్టు చూడుడు. ర

రాం ంత్తులు
రాసున్నము
ఋతు భేదములను బట్టి పుచ్చుకొన దగిన నీరు

రుద్ధి (ఋద్ధి), వృద్ధి
రుద్రజడ చెట్టు
రుద్రాక్ష చెట్టు
రుబ్బేరేవంద్ లేక రుబ్బేరేవన్
రుషభక మను మూలిక
రూంమస్తకి
రెండయిత ఆవుపాలు
రెడ్డివారి నానుబాలు అను చెట్టు
రెల్లుగడ్డి
రేకు సంపెంగ
రేగటి దూలగొండ
రేగు గింజల పప్పు
రేగు చెట్టు
రేగు పండు
రేగుపండు వడియాలు
రేగుపండ్లు పుల్లనిం
రేణుకలు
రేలచిగురు
రేలచెట్టు
రేలపండు గుంజు
రేలపువ్వు
రేవలచిన్ని
రొయ్యపీత
రొయ్యలు పచ్చిం

ర

రక్తచందనము:- Pterocarpus santalinus, Eng. Red sandal wood. సం. రక్తచందన, కుచందన హిం. లాల్ చందన్. దీనిని కుచందన మనియు చందన మనియు నందురు. దీని మాను యెఱ్ఱగ నుండును. దీనితో బొమ్మలు, భరిణెలు, గిన్నెలు, ఉబ్బేలు చేయుదురు. దీని చూర్ణము, గంధము, కషాయము తీపి, చేదు, వగరుగ నుండును. అనుకూలమైన చలువజేయును.

కుష్టు, సర్పి, పైత్యము, రక్తపైత్యము, రక్తోద్రేకము, శ్వేతము ండువని జ్వరము, ఉన్మాదము, మదము, దాహము, అగ్నితప్తవేదన (మంట), శ్లేష్మము, అతిసారము, మూత్రకృఛ్రము, కాళ్ళు, చేతులు, కండ్లు ంనియందలి మంటలు, శూల, గుండెనొప్పి, ంనిని బోగొట్టును. చర్మమును శుభ్రపరచును. దీని గంధము

దుప్పికొమ్ము, శొంఠి, తవ్వ గంధములు తీసి పట్టువేసిన మేహవాతపు నొప్పులు, వాపులు హరించును, కాలినపుండు, సర్పి మొదలగు వానికి దీని గంధముపైన పూయనగును.

చూర్ణపు మోతాదు 4 అణాలయెత్తు మొదలు 1/2 తులమెత్తువరకు యియ్యనగును. కషాయపు మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు, గంధపు మోతాదు పూటకు అరతులము మొదలు తులము యెత్తువరకు. గుండెలనొప్పికి, శూల నొప్పులకు పాలలో గంధముగాని చూర్ణముగాని కలిపి నియ్యనగును.

రక్కిస చెట్టు:- బలురక్కిస చెట్టు చూడుడు.

రజితము:- Silver.సం. రౌప్య, తార, హిం. చాందీ, రూపా, అనగా వెండి, వగరు, పులుపు, తీపి రుచులుగలది. యీ పాత్రలలో భోజనము, పానముచేయుట వలన ిక్కిలి ఆరోగ్యమును కలుగజేయును. చలువ జేయును. వయస్సును నిలుపును, బుద్ధికాసత నిచ్చును. వాతపైత్యమును, వాతశ్లేష్మములను, మేహమును హరించును. ీర్యవృద్ధి, బలము, కాంతి నిచ్చును, శరీరమందు ధరించుటకూడ మంచి ఆరోగ్యము.

రజితభస్మము:- Calx of silver.క్రమముగ శుద్ధిచేసి చేయబడిన వెండిభస్మము అనుపాన ిశేషముగ బుచ్చుకొనిన ఆయువు, కాంతి, బుద్ధి, స్మృతి, ఆరోగ్యము, కామము, ధాతుసౌమ్యత, దేహపుష్టి, బలము, ీర్యవృద్ధి ీనిని గలుగ జేయును.

త్రిదోషములు, జ్వరము, మేహము, కాస, శ్వాస, క్షయ, పాండురోగము, పైత్య కఫరోగములు, ఉదర రోగములు, మూలవ్యాధులు, శూల మొదలగు సమస్త రోగములను హరించును. యింద్రియము మూత్రములోపోవుట, నిద్రాస్కలితము మొదలగు యింద్రియ నష్టములను కట్టును.

వయస్సును నిలుపును. హృదయమునకు బలముజేయును. ిరేచనము జేయును. మేహశాంతి జేయును. ముదిి, దోషయుక్త ిషమ రోగములను, దోషములను, పిత్తవాతము, గుల్మము, శ్లేష్మము, ిషబాధ, ప్రమేహము, మధుమేహము, వాపు, ప్లీహ, యుకృతు అనగా కార్జము(Liver)యొక్కరోగము, ిచారము, క్షీణత్వము, గాయము ీనిని బోగొట్టును.

మోతాదు పూటకు 1 మొదలు 3 గురిగింజల యెత్తువరకు. ఆయారోగములకు అనుకూలమైన అనుపానములతో గాని, ఆవువెన్న మొదలగు అనుపానములతో గాని బుచ్చుకొనిన బాగుగ పనిజేయును.

రత్నపురుషు:-Violia suffruticosa.హిం. రతన్ పురుష్, దీనిని రతన్ పురుష్ అని నేలకొబ్బరి అని యందురు. దీని యాకు, కాడ జిగటగలిగి రుచిగ నుండును. దీని సమూలముయొక్క కషాయము లేక చూర్ణము లేక లేహ్యము మేహశాంతి, పైత్యశాంతి ిక్కిలి ీర్యవృద్ధి, బలముజేయును; మూలవ్యాధిని బోగొట్టును, ీర్యనష్టమును కట్టును.

దీని ఆకులు, కాడలు మృదువు పరచును. దీని వేరు తేలిక కషాయము మూత్రమును జారిచేయును; సెగరోగము నణచును; మూత్రవయవముల (Urinary organs)రోగములు మాన్పును. దీని యాకులు,

కాడలు నూరి కొబ్బరినూనెలో గాని, మంచినూనెలో గాని వేసి కాచి తీసిన తైలము తలకు రుద్దిన చలువ జేయును;

ఏనుగుకాలి రోగమునకు దీనిని నూరికట్టిన నయమగును. దీని సమూల చూర్ణమునకు సమముగా శర్కర గలిపినది పూటకు రెండు మొదలు నాలుగు అణాల యెత్తువరకు. దినమునకు రెండు పూటల సేించనగును. కషాయపు మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తుచొప్పున, లేహ్యము యొక్క మోతాదు పూటకు 6 మొదలు 8 అణాల యెత్తువరకు నియ్యనగును.

రమ్ముసారాయి:- Rum or jaggery liquor. అనగా బెల్లముతో చేసిన సారాయి, దీనిని గౌడమని యందురు. మత్తుజేయును; ఆప్యాయత నిచ్చును.
మమూత్రములు గానీయదు, వాతమును హరించును, కాక జేయును; చెమట బుట్టించును; జీర్ణము జేయును; అజీర్ణము, శూలము హరించును;

జఠరాగ్నిని వృద్ధిపరచును. బలము జేయును. బ్రాంది గుణములు గలిగియుండును; శ్లేష్మరోగులకు మేలు జేయును. ఉష్ణశరీరమునకు నష్టముజేయును. దీనికి ిరుగుళ్ళు మద్యమును చూడుడు.

రసంగి ధాన్యము:- బసంగిధాన్యము చూడుడు.

రసకర్పూరము, రసభస్మము:- Hydrargyri subcloride or calx of the same.రసకర్పూరము గాని, క్రమముగ శుద్ధిచేసి చేసిన రసభస్మము గాని రోగబలము మొదలగు వానిని గమనించి క్రమముగ నడిపించిన(ఇచ్చిన) 80 ఘాతములు, 18 కుష్టులు, 20 మేహములు, దుష్టవ్రణములు, దుష్టరక్తము, భగందరము, ఉదరము, గళరోగము, క్రిిరోగము, సన్నిపాతము, అనాహము, హిద్మ, శూల, క్షయ, పీనస, రక్తపైత్యము, ిషములు ిినిని హరించును.

ిరేచనము జేయును; వ్రణములు, కొరుకు, సవాయి, అడ్డగర్రలు, చర్మ వ్యాధులు, గండమాలలు, పొక్కులు, దురదలు, గుల్మలు, కాస, శ్వాస, దంతమాద ిినిని బోగొట్టును; దేహములోని మలముల వెడలించును; శరీరతత్వమును మంచికి మార్చును; వాత మేహవాతపు నొప్పులు (Rheumatic pains), కార్జపు(Liver)వ్యాధులు, కీళ్ళలో పుట్టెడు కంతులు, గడ్డలు మొదలగువానిని బోగొట్టును;

పైత్యము చెడుట వలన గలిగినవ్యాధులు, అగ్నిమాంద్యము(dyspepsia), మూర్ఛ, బిడ్డలకు వచ్చు కింకవాయుపు (croup) బాలపాప చిన్నెలు (Convulsions) తలవాచి వచ్చువ్యాధి (Hydrocephitis), పైత్యజ్వరము, పిచ్చి, ిచారపు పిచ్చి, దారుణ గ్రహణి రోగము మొదలగు అనేక కఠిన వ్యాధులను హరించును; శ్లేష్మమును, కఫమును హరించును; పైత్యమును బాగుచేయును;

కాంతి, బలము, అగ్నిదీప్తి కామోత్పత్తి ఆయువు ిినిని గలుగజేయును, మోతాదు బిడ్డలకు 2 మొదలు 20 గోధుమగింజల యెత్తువరకు, బిడ్డలకైన పెద్దవారికైన కొన్ని దారుణ రోగములయందు చిన్నమెత్తు మొదలు అరతులము వరకు గాని ఒకసారిగ లేక 3,4,5,6 పూటలలోగా ఆయధిక మోతాదుగ నుండు రసకర్పూరము లేక భస్మమును చిన్న చిన్న మాత్రలుగ జేసి పైనజెప్పిన 3,4,5,6 పూటలలో ఆ మాత్రలను భాగించి రోగమునుబట్టి అనుపాన భేదముగను పథ్యభేదముగను ఇయ్యనగును.

వ్రణములకు పైన వేయుటకు రసకర్పూరముతో మరికొన్ని దినుసులు గలిపి పలాస్త్రీగా చేసి వేసిన మానును.

రసము:- పాదరసము చూడుడు.

రస సింధూరము:- **Mercuric sulphide-red oxide of mercury.** దీనిని ఆయా రోగయుక్తాను పానములతో నిచ్చిన జ్వరములు, జీర్ణజ్వరములు, ఉడుకు జ్వరములు, అగ్నిమాంద్యము, రాజయక్ష్మ, క్షయ, పాండువు, శోష, ఉదరము, గుల్మము, ప్రమేహము, శూల, ప్లీహ, దుష్టవ్రణములు, అర్శస్సు (మూలవ్యాధి), గ్రహణి, భగందరము, వాంతి, త్రిదోషములు, శీతపైత్యము, కుష్టు, కంఠరోగము, వాతము, పైత్యము, మేహములు, కాస, శ్వాసలు మొదలగు అనేక రోగముల బోగొట్టును;

ంగుల ీర్యపుష్టి, బలము, కాంతి, ఆయుస్సు ిని నిచ్చును. మోతాదు పూటకు 1 మొదలు 6 గుంజలెత్తు చొప్పున దినమునకు రెండు పూటలనుగాని ఉదయపు పూటలను మాత్రముగాని ఇయ్యనగును.

శుద్ధిచేసిన (3 దినములు చనుబాలలో రససింధూరమును నానబెట్టిన శుద్ధియగును, ప్రతి దినము వెనుకటి దినమున పోసిన పాలను తీసివేసి కడిగి క్రొత్తపాలను పోయుచుండవలెను) రససింధూరము, నల్లమందు సమముగ గూర్చి నూరి చిన్నలకు పెసరగింజలంతేసి, పెద్దలకు కందిగింజలంతేసి మాత్రలు చేసి దినమునకు రెండు పూటలనుగాని సాయంకాలపు పూటలను మాత్రముగాని ఇచ్చిన కాళ్ళు తీతయణగిపోవును; ప్రేగులలోని బలహీనత కట్టును.

ంరేచనములు కట్టును. రాత్రి క్రొద్దిగ ఆవుచల్లలో నానవేసిన ంర్యాలు 5-7 లేక 9 ఉదయమున అం ఊరిన చల్లతో నూరి అందులో గుంజెత్తు మొదలు 4 గుంజలెత్తు వరకు రససింధూరము నూరి కలిపి 5-7 లేక 9 ఉదయపు పూటలను ఇచ్చిన చలిజ్వరము, పురాణ జ్వరము కట్టును.

మరియు 2-3 చిన్నముల యెత్తు ంరియాల పొడిలో గుమ్మపాలు పితికి అందులో గుంజెత్తు మొదలు 4 గుంజలెత్తు రససింధూరము చూర్ణము జేసి 10,15,20 లేక 40 దినములు ఉదయపు పూటల ననుదినము పుచ్చుకొనిన నిక్కాకలు, అస్థిగత జ్వరములు, మేహములు, పైత్యములు, మేహపైత్యములు, క్షయలు, దగ్గులు హరించును; దేహపుష్టి, ీర్యవృద్ధి గలుగును.

మరియు తగు ననుపాన యుక్తముగ దీనిని వాడిన అనేక రోగముల బోగొట్టును. శుద్ధిచేసిన రససింధూరము పాలు, నల్లమందు పాలు, కసిందవేరు చెక్క(బెరడు) పాలు, ఇం మూడును కొద్దిగ నీళ్ళుపోసి 1 గంట మర్దన జేసి కందిగింజలవలె మాత్రలు జేసి పూటకొకటి చొప్పున యిచ్చిన ఇంద్రియనష్టమును కట్టును.

ఈ మాత్రలననుపాన ంశేషముతో నిచ్చిన మేహములు, అతిమూత్రము, దగ్గులు, ఉబ్బసము, కాళ్ళతీత మొదలగు రోగములను బోగొట్టును.

రసాంజనము:- **Extractum berberis. Extract of Indian berbery.** సం. రసాంజన. దార్వీక్వాదోద్భవ. హిం. రసోత్, అనగా మ్రాని పసుపును అష్టమాంశము కషాయముగాచి దానికి సమము మేక పాలు గలిపి గట్టిపడువరకు యినుపపాత్రలో కాచి ఎండించినది చేదు, కారముగ, వగరు రుచులుగలది; వేడిజేయును; కఫము, రక్తపైత్యము, వాతపైత్యము, ంషము, ముఖరోగము, నాసికారోగము,

శ్వాస, కాస, నేత్రరోగము, ఊపిరిగొట్టునొప్పి, ఎక్కిళ్ళు, వాతము, కుసుమరోగము, చర్ది, అధిక ఋతురక్తస్రావము ీనిని జయించును.

మోతాదు పూటకు 1/2 మొదలు 1 అణాయెత్తు, మరియొక రసాంజనము (White antimony)గలదు. యిది సీసపుముక్కవలె మెరుగుగ నుండును. దీనిని శుద్ధిచేసి సురమా చేసి నేత్రములకు బెట్టిన ననేక నేత్రరోగములు హరించును. మరియు కొన్ని ఔషధములలో వేయుదురు.

రాకాసిగెడ్డ చెట్టు:- ఆకాశగరుడ చూడుడు.

రాకాసిమట్టలు:- Agava americana. Eng. American aloe, Carata.సం. కంటాల, హిం. రాకాస్ పట్టా. దీనియాకుల మధ్య గుంజు కండ్లకువేసి కట్టిన యెరుపులు, పోట్లు నిమ్మళించును. ఆ గుంజును పంచదారతో నిచ్చిన సెగరోగము కుదురును. మొతాదు పూటకు 3-4 తులముల చొప్పున రెండుపూటల నియ్యనగును. దీని వేళ్ళు మూత్రమును జారిచేయును; పురాణ సెగరోగమును పోగొట్టును.

రాగి:- తామ్రము చూడుడు.

రాగిపాత్రలో భోజనము:- తామ్రపాత్రలో భోజనము చూడుడు.

రాగులు:- చోళ్ళు చూడుడు.

రాచయుసిరి కాయ :- Averrhoea acida. Eng. Country goose berry.సం. రాజామలక, స్వర్ణామలక, హిం. చల్ఁరి, పులుపు, తీపి, వగరు, రుచులు గలది ఁక్కిలి చలువ జేయును; రుచి బుట్టించును. పలల మేహమును శాంతి జేయును, స్వర్ణమేహములను సర్వ పైత్యములను, దప్పిని, తాపమును అణచును; దీని వేరురసము మూత్రమును జారిచేయును; మూత్రకృఛ్రము హరించును.

యీ కాయలను ఉప్పులో ఊరువేసి కారము గలిపి తిందురు: దీని వలన నోటియందు నీరూరును; దప్పితగ్గును, రుచిబుట్టించును; యీ కాయలను పప్పులోవేసి కూరవండుకొనిన రుచిగా నుండును. శ్లేష్మవృద్ధి జేయును; కఫమును బుట్టించును. దీనికి ఁరుగుళ్ళు 1 తేనె, 2 సజ్జాక్షారము.

రాచబచ్చలి:- ఎఱ్రబచ్చలి చూడుడు.

ాజనాలు అనుధాన్యము:-A sort of paddy. దీని యన్నము చమురు గలిగి రుచిగ నుండును; బలము, ీర్యపుష్టి, కాంతి ీనినిచ్చును; వాతశ్లేష్మములను కొద్దిగ బెంచును; పైత్యమును, నేత్ర రోగమును అణచును; ఆకలిని బుట్టించును; మనోహరముగ నుండును; బుద్ధికి బలఁచ్చును; దాహము నణచును; మూత్రము గాఁంచును. మరియు ధాన్యములు చూడుడు.

రాజావర్తభస్మము:- Calx of a sort of lapis lazuli having lilactint. సం. రాజావర్త, హిం. రేపటి, ఇదియొక రాయి. దీనిని క్రమముగ శుద్ధిచేసి చేసిన భస్మము శూలలు పైత్యములు,

పాండువు, కఫము, మూలవ్యాధి, వాతములు ంనిని హరించును; జఠరదీప్తి, జీర్ణశక్తి, దేహకాంతి ంనినిచ్చును. మోతాదు పూటకు 1 మొదలు 2 చిన్నముల యెత్తు.

రాతిగువ్వ:- గువ్వ చూడుడు.

రాతిపువ్వు:- శిలాధాతువు చూడుడు.

రాతినార:- Stone hemp, An article like as asbestos. దీనిని అరవములో కల్‌నార్ అందురు. ఇది ఇంచుంంచుగా నవా సాగరమును బోలియుండును. దీనిని దొండాకు పసరుతో గాని, కలబంద రసముతో గాని నూరి పుటము వేసిన భస్మమగును.

యీ భస్మము మేహశాంతి జేయును; కుసుమరోగమును హరించును. తగిన అనుపాన చూర్ణముతో గలిపి యిచ్చిన ప్రమేహము, మూత్రకృఛ్రము. శగరోగము, పొడిదగ్గు ంనిని హరించును. మొతాదు 1-2 చిన్నముల యెత్తు.

రాతియిల్లు:- Living in a stone house.దీనిలో నివసించుటవలన చలి, ఎండ ంని బాధలు నివర్తింపజేయును; మనోద్రేకమును, కఫమును అణచును; పైత్యమును జేయును. జఠరదీప్తినిచ్చిను; వాతరోగమును శాంతింపజేయును;

నిశ్చలమగు బుద్ధినిచ్చును; స్త్రీసాంగత్యమువలన గలిగిన శ్రమను బోగొట్టును గాని సదా నివాసయోగ్యము గాదు.

రాత్రిఉష్ణోదక పానము :- Drinking hot water at night.రాత్రి పరుండబోవునపుడు వేడినీళ్ళు పుచ్చుకొనిన వాతమును, కఫమును, ఆమదోషమును, అరుచిని బోగొట్టును; అన్నము జీర్ణము గాంంచును; జఠరాగ్నిని వృద్ధిబొందించును.

రామఫలము:- Annona reticulata, Eng, The netted custard apple or bullocks heart.సం. రామఫల, రక్తత్వచ, హిం. లవనీఫల్, ఎనోనా. దీనికి రాంబాళ ఫలమని యందురు. మదము వాసన గలిగి రుచిగ నుండును; దప్పి, తాపము, శ్రమ, ఆకలి ంనిని జయించును, అగ్నిమాంద్యము, శూల, శిరోవాతము ంనిని బుట్టించును;

చలువ జేయును, గురుత్వముగ నుండును; కఫవాతములను బెంచును; పొట్టకు భారమును దెచ్చును; తలనొప్పిని బుట్టించును. దీనికి ంరుగుళ్ళు 1 గులకందు,
2 కరక్కాయ మరబ్బా.

రమలు:- A sort of red fish. ఇం సముద్ర ప్రాంతములలో దొరకు చేపలు. యఱ్ఱగనుండును రుచికరమైనం. త్రిదోషములను శంంపజేయును, ముంతగుండె (Heart)కు, ధాతువులకు బలంచ్చును. ంర్యవృద్ధి జేయును, పథ్యకరమైనం, యెక్కువ తినిన గురుత్వము జేయును. దీనికి ంరుగుడు చేపలు చూడుడు.

రాంచిగుళ్ళు:- Tender leaves of pepaul tree. వెగటుగ నుండును; కఫపైత్యములను బోగొట్టును, రేచనబద్ధము జేయును; గ్రహణి, రక్తగ్రహణి, అతిసారము వీనిని కట్టును. వీనిని నూరిన ముద్ద గచ్చకాయంత లేక కరక్కాయంత లేక రసము 1-2 తులముల యెత్తు పూటకు మోతాదు.

రాం చెట్టు:- Ficus religiosa. Eng, Pepaul tree.సం. అశ్వద్ధ, గజాశన, పిప్పల హిం. పీపల్‌కావృక్ష. దీని చెక్క రసము లేక కషాయము వగరు, తీపి, చేదు రుచులు గలిగియుండును; జ్వరమును మేహమును, యోని దోషము హరించును; నోటిరసపు పుట్టును, నోటిపూతను శమింపజేయును.

రసపు పట్టుకు, నోటిపూతకు దీని కషాయము పుక్కిళించ తగియుండును, వ్రణములను, కురుపులను కడిగిన త్వరలో మానును. లోపలికిచ్చెడు మోతాదు పూటకు 2 -1/2 మొదలు 5 తులముల యెత్తువరకు, విస్తరిగా దీని ఆకులు విస్తరాకులు కుట్టి దానిలో భోజనము జేసిన దంతములకు బలము, విరేచన బద్ధము జేయును.

రాంచెక్క కాల్చిన బూడిదనుండి తీసిన క్షారము శూల, అగ్ని అగ్నిమాంద్యము, గుల్మము, బల్లలు హరించును.

రాంచెట్టు:- Shade of do.జువ్వి చెట్టునీడ చూడుడు.

రాంపండ్లు:- Fruits of do.తియ్యగ నుండును; చలువ జేయును, పైత్యము, చర్ది, అరుచి వీనిని బోగొట్టును. ఆమవాతమును, గురుత్వమును జేయును. దీనికి చిగుళ్ళు సర్వుచెట్టు ఆకు రసము లేక కషాయము.

ఈ పండ్లను ఎండించి చూర్ణము జేసి పూటకు మూడు చిన్నముల చొప్పున దినమునకు రెండు పూటలను పుచ్చు కొనిన ఉబ్బసరోగము (asthma)నివారణమగును; రాంపండ్ల చూర్ణమును పంచదార గలిపి పాలతో పుచ్చుకొనుచుండిన స్త్రీల గర్భదోషమును పోగొట్టి సంతానయోగ్యత గలుగును, పురుషులకు వీర్యవృద్ధియు గలుగును.

రాం విత్తులు:- Seeds of do. వీనిని యెండించిన చూర్ణముతో జేసిన లేహ్యమును గాని, వీని చూర్ణముతో గాని పుచ్చుకొనిన దేహతత్వమును మార్చును. వీర్యవృద్ధి, బలము, మేహశాంతి జేయును.

లేహ్యపు మోతాదు పూటకు అరతులము చొప్పున, చూర్ణపు మోతాదు 2 అణాల యెత్తు చొప్పునను దినమునకు రెండుపూటల నియ్యనగును. చూర్ణమునకు సమముగా చీనాపంచదార గలిపి పుచ్చుకొనవచ్చును. లేహ్యము పంచదార పాకముతో చేయునగును.

రాసున్నము:- Stone lime.చిక్కిలి కారముగ నుండును. మేహశాంతి జేయును, వాతపైత్యశూల, ఋతుశూల, శ్లేష్మము వీనిని హరించును. దంతదార్ఢ్యము నిచ్చును. తేనెతో గాని, బెల్లముతో గాని కలిపి పట్టువేసిన కవుకుదెబ్బలు, వాపులు మానును.

ఋతుభేదములను బట్టి పుచ్చుకొనదగిన నీరు :- Water of a tank, well & c, to be drunk according to seasons.హేమంత ఋతువునందు తామర పువ్వులు గలిగిన

కొలను నీరును, శిశిర ఋతువు నందు తామర, కలువ పువ్వులు గలిగిన కొలను నీరును, వసంత ఋతువునందు నూతి నీరును,

గ్రీష్మఋతువు నందు కుండను పట్టియుంచిన కొండకాలువ నీరును, వర్ష శరదృతువుల యందు చంటి కాలువ యొక్కయు, ఏటి ప్రవాహముల యొక్కయు, బొడ్డన బావుల (అనగా దిగుడు బాం) యొక్కయు నీరును ఒక్కిలి యనుకూలముగ నుండి యారోగ్యము నిచ్చును.

రుద్ధి (ఋద్ధి), వృద్ధి:-The medicinal plants. ఈ రెండును తీగె జాతిలోనిం, యించుంచుగ సమానముగా నుండును. గుణములు గూడ సమానమే. హిమాలయ ప్రాంతముల యందు దొరుకును. ఋద్ధి కంటె వృద్ధియొక్క దుంపలు కొంచెము స్థూలముగను పొడువుగ నల్లగ సాలాంఽశ దుంపవలెనుండును గాని జిగురు మాత్రముండదు. నోటిలో వేసుకొనిన నూకలవలె ఒడిపోవును.

యీ తీగెలకు ప్రత్తికాయలవలె ధూమ్రవర్ణము (పొగరంగు) గల కాయలుండును. తీపి రుచి, శీతంర్యము గలం. త్రిదోషములను హరించును. మూర్ఛ, రక్తపిత్తము, జ్వరము, క్షతకాస, కఫవాతము, క్షయరోగము, తాపము ంనిని నశింప జేయును.

ంర్యవృద్ధి, శరీరపుష్టి, బలము, కాంతి ంనిని గలుగ జేయును ప్రాణములను కాపాడును. గర్భదోషములను బోగొట్టి గర్భమును నిలుపును.

రుద్రజడ చెట్టు:-Ocimum Basilicum. O. Gratissimum, (sweet basli). సం రుద్రజట, ంశ్వతులసి, జటావల్లి, సుగంధా, హిం. సబ్జా, దీనిని తురకములో సబ్జాచెట్టని యందురు. ఇది ఒక్కిలి సువాసనగల చిన్న చెట్టు. తులసి వలె వెన్నులు వేయును. దానిలో గింజలుండును.

వానిని సబ్జాగింజలదురు. నల్లగ నుండును. దీని వేరు ంర్యస్తంభన జేయును. దీని ంత్తనములు నీళ్ళలో నాన వేసిన గుజ్జుగా, జిగురుగా, తెల్లగ నుండును. దానిలో శర్కరగలిపి పుచ్చుకొనిన మేహశాంతి, పైత్యశాంతి, ంర్యవృద్ధి జేయును.

నిక్కాక నణచును. ంనియొక్క తేలిక కషాయము సెగరోగము, మూత్రకృఛ్రము, నీరు చురుకు ంనిని పోగొట్టును, మోతాదు పూటకు 5 తులముల యెత్తుచొప్పున రెండుపూటల నియ్యవగును. దీని వేరు, ఆకుపసరు చేదుగ, కారముగ నుండును. కర్ణరోగములను, తలనొప్పిని, తేలుంషమును నివారించును. స్త్రీలకు గర్భము నిలుపును.

రుద్రాక్ష చెట్టు:- Eloeocarpus ganitrus.సం. రుద్రాక్ష, భూత నాశన, హిం. రుద్రాక్ష, యీ చెట్టు ంస్తారముగా ఉత్తరహిందూ స్థానమున పెరుగును యీ చెట్టు కాయలలోని గింజలు రుద్రాక్ష లందురు. యిం కొన్ని చిన్నంగాను, కొన్ని పెద్దంగా నుండును. కొన్ని రెండుగింజలు కలసియుండును. యీ రుద్రాక్షలను తొలవేసి మాలికలుగా గూర్చి ధరింతురు.

యిం ంగుల పాపహరమైనం, పంత్రమైనం, భూత బాధలను తొలిగించును. శివప్రీతికరము. పండ్లు పులుపు, రుచి ఉష్ణంర్యము గలం, వాత శ్లేష్మమును హరించును. రుద్రాక్షలు నీళ్ళలో నానవేసి ఆ నీళ్ళను యిచ్చుచుండిన మశూచికములను రాకుండజేయును.

రుద్రాక్ష, పగడము, ముత్యము, అక్కలకర్ర, చంగల్వకోష్టు, యష్టిమధుకము, సైంధవ లవణము, కొండకాయ కుమ్ములోబెట్టి రసము దీసి దానితో అరుగదీసి నాలుకకు రాయుచు బంగారపు తీగెతో గీయుచుండిన సన్నిపాత రోగములలో జిహ్వాదోషము అనగా నాలుక గరి హరించును. పై వస్తువులు అల్లపు రసం, నిమ్మపండు రసం కలిపిన రసముతో కూడ అరగదీసి రాయవచ్చును.

రుబ్బేరేవంద్ లేక రుబ్బేరేవన్:- Extract Rheum Emodi. Extract rhubarb.అనగా రేవల్చిన్ని సత్వము లేక పాలు, యిది పసుపుపచ్చని రంగుగల కణికలు లాగున యుండును. దీనిని 2 మొదలు 4 గుంజల యెత్తువరకు ద్రాక్షపండుతో నూరి గాని యితర ఔషధ వస్తువులతో నూరిగాని మంచినీళ్ళతో నిచ్చిన ిరేచనములు బాగుగ నగును. ఆమము, గుల్మము పడిపోవును. యుకృత్, ప్లీహ, శూలలను హరించును.

రుషభక మను మూలిక:-A medicinal plant.సం వృషభ, ిషాణి, ఇంద్రాక్ష. దీని కషాయము రక్తపైత్యము, వాతము, యక్ష్మరోగము, జ్వరము, తాపము, ీనిని హరించును, శ్లేష్మమును, ీర్యమును వృద్ధిబొందించును.

రూిుమస్తకి:-Pisticia lentiscus. Eng. Mastiche.సం. ధూపజరా:. ఇది యొక చెట్టు జిగురు. వేడిజేసి యార్చును. దీనిని నోటిలో నుంచుకొని నములుటచేత మొదటిలో నుండు కఫమును, శీతలమును పోగొట్టును. అరగదీసి వాసన చూచుట వలన జలుబు తలనొప్పి బోగొట్టును ఇది యితర ఔషధములలో కలిపి పుచ్చుకొనిన పిచ్చి తనమును, మతి చాంచల్యమును కుదుర్చును.

ద్వంద్వరోగము నణచును. పన్నీటితో గుడ్డ తడిపి యాగుడ్డకు దీని పొగబట్టియది కండ్లపైన వేసిన సమస్త నేత్ర రోగములను నయమగును. ఇది వట్టిది నమలుట వలనగాని, యితర వస్తువులలో కలిపి పండ్లకు పూయుట వలనగాని పండ్లు గట్టిపడును. వాని మాంసము జిగపడును. నోటికి రుచిబుట్టించును. నోటి దుర్గంధమును పోగొట్టును , దంతరోగములను పోగొట్టును. దీనిని కుందురుష్కముతో కలిపి తినిన జ్ఞాపక శక్తి గలుగును.

బుద్ధికి, హృదయమునకు బలిుచ్చును, వట్టిది తినడము వలన పొట్టకు, ప్రేగులకు, నల్లదబ్బకు, కార్జమునకు, గురదాలకు మేలుజేయును, తేజస్సు, బలము నిచ్చును, ఆకలి బుట్టించును, వాతము, అజీర్ణము, ఎక్కిళ్ళు, త్రేనువులు, కడుపులో గుడగుడ లాడుట ీని నణచును. కడుపు నొప్పికి మంచిది. సుగంధము గలది. నాలాిుశ్రీతో తినిన చాలబలము, ీర్యపుష్టి జేయును, మూత్రమును జారిచేయును.

ిరేచనము కట్టును నమలి తినినప్పుడు వేడినీళ్ళతో తినవలెను. దీని పొగ యాఘ్రాణించిన తెల్లదబ్బకు (lungs)నష్టము జేయును, ిషమగును, మోతాదు 2 మొదలు 8 గురిగింజ పూసల యెత్తువరకు.

రెండయిత ఆవుపాలు :- Milk of a cow that calved second time.ఆవుపాలు చూడుడు.

రెడ్డివారినానుబాలు అను చెట్టు:- Euphorbia pilulifera, E. Hirta. Eng. Australian asthama weed. సం. దుగ్ధికా, హిం. దుగ్ధి. ఇది పెద్దది చిన్నది అని రెండు జాతులు

ఈరెంటిలో తెల్లనిది, యెఱ్ఱనిది రెండు ంధములు, దీనిని నాగార్జుని యందురు తీపి కారము, చేదు, రుచులు గలిగియుండును. దీనియాకు రసము, చూర్ణము లేక కషాయము, పైత్యము, మేహము, క్రిందరోగము, ంషము. కంఠరోగము, నేత్రరోగము, సెగరోగము, కుష్టు మొదలగు ననేక మేహరోగములను హరించును.

కొద్దిగ వాతము జేయును. చిన్నజాతిచెట్టు చూర్ణము బిడ్డల క్రిందరోగమును హరించును. బిడ్డల జ్వరములు, ంరేచనములు కట్టును. దీని రసములో ందరియాల చూర్ణము గలిపి స్త్రీలుబహిష్టు అయిన 3 దినములు ఉదయపు పూటలు యిచ్చిన ఋతుశూల, రజోదోషము హరించి గర్భధారణ యోగ్యత గలిగించును.

పథ్యముగ నుండవలెను. దీని పాలు స్ఫోటకములో వచ్చిన కండ్లలోని పువ్వులు, పొరలు, చుక్కలు హరించును. రసపు మోతాదు 1-2 తులములయెత్తు. చూర్ణము 2 మొదలు 4 అణాల యెత్తువరకు కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు.

రెల్లుగడ్డి:- **Reed grass.** సం. కాశ, సుకాండ, హిం. కాంస్. దీని వేళ్ళరసము లేక కషాయము తీపి, చేదు రుచిగ నుండును. మూత్రకృఛ్రము, మూత్రశ్మరి, తాపము, రక్తదోషము, పైత్యము, క్షయ ంనిని బోగొట్టును. చలువ జేయును. రసము యొక్క మోతాదు 2-3 తులముల యెత్తు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు.

రేకుసంపెంగ:- **Michulia chempaka- a sort of.** యీ పుష్పములు అందముగను, మృదువైన సవాసన గలిగి యుండును. ధరించిన మనస్సుకు సంతోషమును ఆనందమును గలుగ జేయును, మేహశాంతి, పైత్యశాంతి జేయును.

రేగటిదూలగొండ:- చిన్నదూలగొండ చూడుడు.

రేగుగింజల పప్పు :- **Kernels of the seeds of zizyphus jujuba.** దాహము, చర్ది, శ్వాస, కాస ంనిని బోగొట్టును.

రేగు చెట్టు:- **Zizyphus jujuba. Eng. Jujuba tree.** సం. బదరీ, ఫేనిల, హిం. భేర్. దీని చెక్కరసము లేక కషాయము వగరుగ నుండును. కాకజేయును, బలంచ్చును, వాతము, అతిసారము, రక్తదోషము ంనిని హరించును. మోతాదు పూటకు 3-4 తులముల యెత్తు.

దీని జిగురు నాభికి బూసిన ంర్యస్థంభన గలుగును, దీని లేత యాకులు ఉదయమున ఏకోత్తరవృద్ధిగ 1-2 ందరియపు గింజలతో 15 లేక 20 దినములు పుచ్చుకొనిన ంర్యనష్టము కట్టును. దీని యాకులు నూరి తల రుద్దుకొని స్నానము జేయుచుండిన వెంట్రుక లెదుగును. మృదువుగ నుండి పగులక యుండును.

దీని యాకులు యష్టిమధుకము చితుకగొట్టి కషాయము కాచి అందు సైంధవలవణము గలిపి పుచ్చుకొనుచుండిన స్వరభంగము అనగా గొంతుక బొంగురు బారడమును మానును.

రేగు పండు :- **Fruit of do.** జిగురుగ, పుల్లగ, తియ్యగ నుండును. చలువ జేసి యార్చును, బిగదీయును. వాతమును, మేహమును, మూలవ్యాధిని గొట్టును, శుభ్రమైన రక్తమును బుట్టించును, ప్రమేహమును, శ్రమను అణచును.

కాంతిని, బలమును యిచ్చును, ఆలస్యముగ జీర్ణమగును. ◌రేచనబద్ధము జేయును. గొంతుకను బొంగురు పరచును. కఫము, పైత్యము, గురుత్వము జేయును. దీనికి ◌రుగుళ్ళు 1 అరటి పండు, 2 పంచదార, 3 ఉష్ణోదకము, 4 గులకందు.

రేగుపండువడియాలు:- Dried cakes made of the fruits of do.రుచిగ నుండును, శ్రమను బోగొట్టును, అగ్నిదీప్తిని, తేలికను యిచ్చును, రక్త◌రేచనములు కట్టును.

రేగుపండ్లుపుల్లని◌:- Fruit of do sour.చలువ జేయును; వాతము నణచును; జీర్ణము గా◌ంచును; రొంప నెక్కువ జేయును; పొట్టకు చలువ జేయును; దీనికి ◌రుగుళ్ళు 1 తేనె, 2 పంచదార.

రేణుకలు:- Piper aurantiacum.సం. రేణుకా, హరేణుకా, హిం. , రేణుకా, సంభా యీకెబీజ్. ఇ◌ యించు◌ంచుగ ◌రియాలంత ఉరవుగ, చప్పని రుచిగ, శీతపైత్యము, దాహము, దురద, కాస, కఫము, వాతము, అతిసారము, జ్వరము, ఉన్మాదము ◌నిని జయించును. బుద్ధిని హెచ్చించును; అగ్నిదీప్తినిచ్చును; గర్భస్రావమును గలిగించును.

రేలచిగురు:- Tender leaves of cassia fistula. ◌రేచనము జేయును; కఫపైత్యమును హరించును. దీనిని పచ్చడిగాజేసి పుచ్చుకుందురు. ◌రేచనమగును. దీనిని చల్లతో నూరి శరీరమునకు రాసు కొనిన చర్మరోగములు మానును.

రేలచెట్టు:- Cassia fistula. Eng. Pudding pipe tree & purging cassia. సం. ఆరగ్వధ, దీర్ఘఫల, స్వర్ణపుష్ప, హిం. అమల్తాస్. దీనిపట్ట లేక ఆకురసము లేక కషాయము చేదుగ నుండును; ◌క్కిలి వేడి జేయును; కుష్టు, క్రి◌, శూల, మేహము, ఉదరము, వ్రణములు, గుల్మము, జ్వరము, ◌షము ◌నిని జయించును; ◌రేచనము గా◌ంచును;

మూత్రమును జారిచేయును, యీ చెక్కకషాయ ◌చ్చుచుండిన (Black water fever)అనగా మన్యపు జ్వరముతో రక్తము మూత్రద్వారము నుండి పోయెడి రోగము తప్పక నివారణమగును. రసపు మోతాదు పూటకు 4-5 తులముల యెత్తు, కషాయపు మోతాదు పూటకు 3 మొదలు 6 తులముల యెత్తువరకు.

రేలపండుగుంజు :- Pulp of the fruit of do.దీనిలోని గుంజు తియ్యగ, రుచిగ నుండును; ◌రేచనము జేయును; మలదోషమును పోగొట్టును, వాతపైత్యము,
జ్వరము, ◌రేచనబద్ధము, ఆమదోషము ◌నిని హరించును. బలము జేయును, మోతాదు పూటకు 4 మొదలు 8 అణాల యెత్తు వరకు.

రేలపువ్వు:- Flowers of do.దీని కూర పచ్చడి వగరుగ నుండును; రుచి బుట్టించును; జ్వరపడి లేచిన వారికి ◌క్కిలి పథ్యముగ నుండును; మలదోషమును హరించును.

దీని కషాయము కుక్షిరోగముల బోగొట్టును; కుష్ఠము, కఫము, మేధస్సును అణచును; ిరేచనము గాంచును; పైత్యమును పోగొట్టును; మూత్రమును జారి చేయును. కషాయపు మోతాదు పూటకు 1 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు.

రేవలచిన్ని:-**Rheum emodi, Garcima morella. Eng. Rhubarb.** సం. రేవడ్ చీనీ, పీతమూలీ, హిం. , రేపట్ చీనీ, రేవత్ చీనీ. ఇది యొక చెట్టు వేరు చేదుగ, కారముగ నుండును; పైత్యము జేయును; వంటి జబ్బు నీరును దీయును; క్రిం, ఉబ్బు, సెగరోగము ినిని బోగొట్టును;

పొట్టకు బలము జేయును. మోతాదును బట్టి ిరేచనము కట్టును; ిరేచనము చేయును; అగ్నిమాంద్యమును, అజీర్ణమును పోగొట్టును, నీళ్ళిరేచనములు కట్టును. మోతాదు 20 మొదలు 30 గోధుమగింజలయెత్తువరకు ఇచ్చిన జాడించి ిరేచనము జేయును; 1 మొదలు 2 అణాలయెత్తువరకు యిచ్చిన పొట్టకు బలము చేసి బిడ్డలకు పండ్లు వచ్చునప్పుడు అగు ిరేచనములను కట్టును.

రేవలచిన్ని నీళ్ళతో అరగతీసి కొద్దిగ సూరేకారమును గలిపి పొత్తి కడుపునకు పట్టువేసిన మూత్రమును జారిచేయును. దీని పాలను రుబ్బే రేవద్ అందురు. రుబ్బే రేవద్ చూడుడు.

రొయ్యపీత:- **Cyprinus rohita. Gall of rohita fish.** సం. రోహితపిత్త, అనగా గుండుిను చేప చేదు, ఇది పైత్యము, కాక జేయును; వాతము, జ్వరము, ిషజ్వరము, సన్నిపాతమును హరించును; ిరేచనము జేయును; శైత్యిదాహము నణచును.

దీనిని సన్నిపాతము, సూతికావాతము మొదలగు దారుణ వాతరోగముల కిచ్చుమందులో చేర్చుదురు; వట్టిది యిచ్చినను పనిజేయును. మోతాదు 1 మొదలు 4 గుంజల యెత్తు తమలపాకులలో నుంచి నమలించి ్రింగించనగును. 1-2 గుంజలయెత్తు నీళ్ళపైన వేసి త్రాగించిన శైత్యిదాహము కట్టును.

రొయ్యలు పచ్చి :- **Prawns-fresh.** ిని మాంసము మృదువుగ, రుచిగనుండును, జఠరదీప్తినిచ్చును; రక్తవృద్ధి జేయును; బలము జేయును, శుక్రవృద్ధిని, బుద్ధికి బలమును ఇచ్చును; గ్రహణిరోగులకు పథ్యమైనది; గురదాలకు అనగా మూత్రము పుట్టెడు అవయవములకును, గర్భము నిలుచు స్థానములకును బలిచ్చును, మూత్రము గాంచును; ిరేచనబద్ధము జేయును; గురదాల(**Kidneys**)కు వేడినిచ్చును.

అక్రోలుపప్పు, ఆవు నెయ్యి, కొబ్బరి నూనె, ఉల్లిపాయలు వేసి వండినిగాని, కోడిగ్రుడ్లతో వండినిగాని పుంసత్వమును ిక్కలి హెచ్చించును; ఆలస్యముగ జీర్ణమగును; వాతశ్లేష్మములను జేయును; ఉష్ణశరీరులకు దురద బుట్టించును. దీనికి ిరుగుళ్ళు 1 పులుసు, 2 నెయ్యి, 3 కలి, 4 సిరకా, 5 పుల్లని దానిమ్మగింజల రసము, వాతశ్లేష్మరోగులకు అపథ్యమైనవి.

ల

ల

లంకలు:- **Sattyrus sativus. Eng. Chickling vetch.** సం. త్రిపుట, హిం., భేసారీ, కస్సా. యి◌ చిన్నబటాణిలవలె నుండును. బోడి శనగ లందురు. యీ గింజలలో ఒక ◌ధమైన ◌షదోషముండును గనుక వేసినను, వుడక పెట్టినను ఆ దోషము పోవును. తియ్యగా, కమ్మగా, కొద్ది వగరు, చేదు గూడ గలిగి రుచిగా నుండును, చలువ వాతము, ◌రేచన బద్ధము జేయును.

కఫ,పైత్యములను హరించును. ◌స్తారము దినిన కీళ్ళువాతము, పక్షవాతము శూల, పైత్యభ్రమ, ఉబ్బు, దాహము, మూలవ్యాధి, హృద్రోగమును బుట్టించును. ◌నిని కూరలలో వేసి వండుకు తిందురు, బలమైన ఆహారము, బాతులకు ఎడ్లకు, గుర్రములకు వేసిన మంచి బలము జేయును.

లంఘనము:- **Fasting.** అనగా వాతపిత్తశ్లేష్మ ప్రకోపముల వలన గలుగు జ్వరాది రోగములయందు ఆహారము బుచ్చుకొనక పోవుటయె లంఘన మనబడును. గాని వాత ప్రకోపమున ఆహార మే◌యు బుచ్చుకొనకపోవుటయు, పిత్త ప్రకోపము లఘువైన ఆహారము బుచ్చుకొనుటయు, శ్లేష్మప్రకోపమున ద్రవరూపమైన ఆహారము బుచ్చుకొనుటయు లంఘనమగును.

లంఘనము జేయుట వలన సన్నిపాతాది రోగముల యందు (Typhus & Typhoid fevers & c)పొట్టయందు, ప్రేగులు, ఊపిరితిత్తులు మొదలగు అవయవముల యందలి దోషములను హరించి త్వరలో రోగ నివృత్తి జేయును.

లంజముండ చెట్టు:-A large tree.దీనిని అరవములో లెచ్చికుట్టిమరమని యందురు. దీని యాకులు పెద్దంగ పొడవుగ నుండును, పాలుండును. దీని ముదురు ఆకులకు ఆముదము పూసి వెచ్చజేసి కట్టిన కీళ్ళ పాతవాపు నొప్పులు మానును. లేత ఆకుల కూర రుచిగా నుండును, వాతమును హరించును. కీళ్ళయందు, నడుమునందుండు నొప్పులు హరించును.

లంజసవరపు కాడ :- గొంతెమ గోరు చెట్టు చూడుడు.

లక్క:- Coccus lacca. Eng. Lac.సం. లాక్షా,కీట రక్తమాత్రుక, హిం. , లాఖ్, లాఖ్హే. అనగా లక్కపట్టు ఎండించిన దానిని బియ్యము, అందు దీని చూర్ణము లేక కషాయము వగరు, చేదుగ నుండును.

అధికముగ రజస్సు పోవుట, క్షయ, ంసర్పి, చర్ది, ఎక్కిళ్ళు, నరుకులు, వ్రణములు, శ్లేష్మ, పైత్య, మేహ జ్వరములు, పురాణ అంతర్గత జ్వరములు, పిశాచ బాధ, అపస్మారము ంనిని బోగొట్టును అతిసార ంరేచనములు, పురాణ జ్వరములను కట్టును. జ్వరములలో పొట్టయందు, ప్రేగుల యందు గల వరపును (Irritation at the stomach & bowels)మాన్పును.

లక్క నూనెలో వేసి కాచి తలకు పూసిన పురాణ జ్వరము వలన గలిగిన నీరసమును పోగొట్టును. చూర్ణపు మోతాదు పూటకు 2 మొదలు 5 చిన్నముల యెత్తువరకు, కషాయపు మోతాదు పూటకు 3-4 తులముల యెత్తు, చూర్ణము పూటకు సుమారు బేడయెత్తు చొప్పున తేనెతో కలిపి పుచ్చుకొనిన గుండెలలో నొప్పి హరించును.

4-5 దినములు పుచ్చుకొనవలెను. లక్క పట్టిలో నుండు ద్రవ పదార్థము దూదికి పట్టించిన దానిని లత్తుకక (దూది) అందురు. దీనితో రంగులు ంమ్రశమము చేసి పాదములకు, పెదవులకు, కండ్లకు అందము కొరకు రంగు వేసికొందురు.

లక్ష్మితులసి:- తులసి చూడుడు.

లత్తుక:- Cotton steeped in lac-liquid.లక్క చూడుడు.

లలితకూర:- A kind of ground herb,రుచిగనుండును, జిగటగ నుండి గురుత్వము, శ్లేష్మము, చలువ జేయును; రక్త పైత్యమును బోగొట్టును; ంర్యవృద్ధి నిచ్చును.

లవంగ పట్ట, లవంగపత్రి:- అనగా దాల్చినచక్క, లవంగపత్రి అనగా ఆకు పత్రికము గనుక అం చూడుడు.

లవంగ పుష్పము :- అనగా లవంగమొగ్గలు; లవంగములు చూడుడు.

లవంగాల నూనె :- Oil of cloves. కారముగ నుండును; బలమును, ఇంద్రియపుష్టిని యిచ్చును; వాతపైత్యములను, శ్లేష్మములను, దగ్గును, క్షయను హరించును. అజీర్ణమును, కడుపునొప్పిని పోగొట్టును. పుప్పి పంటిలో బెట్టిన దాని బాధను పోగొట్టును. పళ్ళు గట్టి బడచేయును.

పైన పూసిన చిగుళ్ళవాపును పోగొట్టును; మరియు లవంగముల గుణము గలిగి యుండును. మోతాదు 3 మొదలు 12 చుక్కల వరకు నీళ్ళలో గాని, పాకములో గాని వేసి త్రాగింప వచ్చును, లేదా పండు తమలపాకుల ీద వేసి నమలించి ్రంగింప వచ్చును.

లవంగాలు:- Myrtus caryophyllus, Caryophyllus aro maticus. Eng. Cloves.సం. లవంగ, వరాంగా, దేవకుసుమ హిం. లోంగ్. దీని రసము, చూర్ణము లేక కషాయము కారముగ, చిరు చేదుగ నుండును. వేడి చేసి యార్చును; మనోహరముగ నుండును; మేహశాంతి జేయును;

పైత్యరోగమును, మధుమేహము, జ్వరము, చర్ది, అరుచి, ఆమంకారము, చలువ, శ్లేష్మము, కఫము, దగ్గు, ంషవేగము, దురద, ందాహము, వాతము, క్షయ ీనిని బోగొట్టును; బలము జేయును, రక్తప్రవాహమునకు గలిగెడు యాటంకములను నివర్తింపజేయును;

తలనొప్పిని, ంకారమును శాంతి పరచును; ముంతగుండె (heart), గర్భోత్పత్తి స్థానము (uterus), మెదడు(brain), నల్లదబ్బ(spleen), కార్జము (liver), ప్రేగులు (intestines), గురదాల (kidneys), పొట్ట (stomach) ీనికి బలము జేయును; ీని శక్తులను కాపాడును;

నిస్త్రాణతో గూడిన అగ్నిమాంద్యము(atonic dyspepsia), అజీర్ణము, అజీర్ణ ంరేచనములు వాంతి, గర్భిణీ స్త్రీలకు గలిగెడు వాంతి, కడుపులో మంట, త్రేనుపులు, కడుపు నొప్పి, దాహము ీనిని కట్టును; పొట్టలోని వాతమును వేడలించును; జీర్ణము గాంచును.

5 అణాల యెత్తు లవంగాలు చితుకకొట్టి 15 తులముల యెత్తు వరకు మరుగు నీళ్ళలో వేసి చేసిన తేలిక కషాయము నిచ్చిన బడలికను, నీరసమును, అగ్నిమాంద్యమును బోగొట్టును, మోతాదు 5 తులముల యెత్తు లవంగాలను, జాలపు (jalap)ను సమపాళ్ళుగా కలిపి వుంచిన గోధుమ గింజల యెత్తు మాత్రగ చేసి యిచ్చిన ంరేచనమగును.

లవంగాల యొక్క, నేలవేము యొక్క తేలిక కషాయములు సమపాళ్ళుగ గలిపియిచ్చిన నీరసము, ఆకలి లేకపోవడము మానును; జ్వరపడి లేచిన వారికి ంక్కిలి యనుకూలముగా నుండును.

దీని చమురుపైన పూసిన వాత, మేహవాతపు నొప్పులు, తలనొప్పి, పన్నునొప్పి, చిగురు వాపు నొప్పి నయమగును; చిగుళ్ళను గట్టి పరచును; నోటికి సువాసన దెచ్చును;

దీపనకారి (stimulant), జలుబున(cold)వచ్చిన యన్ని శిరో రోగములను, ద్వంద్వ రోగములను, శిరో నరములతో సంబంధించిన రోగములను హరించును. ీనిని తినుట వలన, ీని చమురు గాని గంధముగాని

పూయుట వలన, పొగబుచ్చు కొనుట వలన, నశ్యము చేయుట వలన పైన చెప్పిన శిరో ద్వంద్వ రోగములు హరించును;

ీనిని నములుట వలన కండ్ల నొప్పులు నిమ్మళించును; గొంతుక నుసతగ్గును. చిగుళ్ళకు సత్తువ జేయును. ీనిని నీళ్ళతో వరగతీసి కండ్లకు పెట్టిన కాంతి గలుగును; జలుబు చేత కండ్లలో పుట్టు రోగములు హరించును. హృదయములోని భయమును, నీరసమును, ఉబ్బసమును పోగొట్టును; బుద్ధిాకాసమును గలిగించును;

ధాతుపుష్టి నిచ్చును; సూతికా వాతము నణచును; ఎక్కిళ్ళు, త్రేనుపులు, నోటి దుర్గంధము, ఉబ్బురోగము, చలువచేతనగు అతిమూత్రము, శ్లేష్మ సంబంధమైన రోగములు ీనిని పోగొట్టును, ీని చూర్ణమును దినము (కొన్ని వారములు) ఆవుపాలలో వేసి పుచ్చుకొనిన ధాతుపుష్టి జేయును.

స్త్రీలు ఋతు స్నానమైన వెనుక 1 డ్రాం లేక 5 అణాల యెత్తు ీని చూర్ణము పుచ్చుకొనిన గర్భోత్పత్తియనగును. ీనిలో మొగమొగ్గను సాంగత్యము చేసిన తోడనే స్త్రీ తినినను, అనుదినమునను స్త్రీ యొక్కొక్క లవంగ మొగ్గ చొప్పున దినుచుండినను గర్భోత్పత్తి కాకుండను, మొగ లవంగ మొగ్గ పెద్దదిగను.

రంగు తక్కువగను ఉండును, లవంగ మొగ్గలను దీపము ీద గాని, నిప్పుీదగాని కాల్చి వానిని (2-3) నోటిలోనుంచుకొని నమలి ద్రవము ్రంగుచుండిన దగ్గు, శ్లేష్మప్రకోపము అణగును; లవంగాలు అంతముగా తినుచుండిన ఇంద్రియమునకు వేడిపుట్టి యది నీరయి స్ఖలనగుణము పుట్టును; ప్రేగులకు, గురదాలకు
(kidneys) నష్టము జేయును;

దీనికి ెరుగుడు గుమ్మజిగురు, లవంగాలు వైద్యమునకు చాలయుపయోగముగ నుండును. ీని తేలిక కషాయము, చూర్ణము, నూనె ఉపయోగింపబడును. తేలిక కషాయపు మోతాదు పూటకు 3 మొదలు 6 తులముల యెత్తువరకు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు.

చూర్ణపు మోతాదు 1 మొదలు 2 అణాల యెత్తువరకు. నూనె 3 మొదలు 10 చుక్కలవరకు గాని యంతకు యధికపు మోతాదులుగ గాని నియ్యతగియుండును. మహాలవంగాది చూర్ణము చాలా గొప్ప పని చేయును. అనేక ఔషధములు యీ చూర్ణముతో కలిపి యిచ్చిన చాల గొప్పపని చేయును.

లవణ త్రయము: - **Compound of three salts**అనగా సైంధవ లవణము, సౌవర్చలవణము, బిడాలవణము ీనిసము దయము అగ్నిమాంద్యము, గుల్మము, ెద్రధి, వాతము ీనిని హరించును.

లక్ష్మణఫలము:- **A sort of custard apple.**దీని యాకు, పువ్వు శీతాఫలపు చెట్టు ఆకు, పువ్వువలె నుండును. దీని పండుకు పనసకాయ వలె ముండ్లుండును గాని, మృదువుగ నుండును.

సీతాఫలములోని తొనలు, గుంజు, ిత్తనములవలె దీనికిని యుండును; సీతాఫల, రామాఫలముల రుచులకంటె మంచి రుచి గలది; మేహశాంతి, పైత్యశాంతి జేయును, ీర్యవృద్ధి చేయును; గురుత్వముగ నుండును; చలువ జేయును.

లక్ష్మణ పంజి :- **Mandragora officinalis. M. Autumnalis. Eng. Mandrake.** సం. లక్ష్మణా, పుత్రదా, రక్తబిందుపత్రా, హిం. లక్మానీ. దీని ఆకు, వేరు చెక్క రసము లేక కషాయము పైత్యమును హరించును;

శ్లేష్మము జేయును; గర్భదోషములను బోగొట్టి గర్భమును నిలుపును, ప్రమేహమును జయించును; ర్యవృద్ధి నిచ్చును, కుసుమరోగములను హరించును.

లక్ష్మిచారు:- **Rice washings added with little cunjee acid.** అనగా శుభ్రమైన కుండలో బియ్యపుకడుగులో కొద్దిగ గంజి చేర్చి పుల్లబెట్టినది. అనగా ప్రతి దినమున్ను, పైంధముగ యుంచిన దానిలో కొంత తీసి వేసి క్రొత్తది చేర్చుచుండవలెను.

ఇట్లు తయారు చేసి పుల్లబెట్టిన దానిలో కొంతభాగము తీసికొని అందు రసవర్గములున్నూ, లేతవంకాయ, మునక్కాయ, తోటకూర కాడలు, నెల్లి ఆకులు వగయిరాలలో కొన్నిగాని, అన్నీగాని బాగుగ మరగబెట్టి పొంగించినది పుల్లగ, రుచిగ నుండును, శ్రమ , భ్రమ, దాహము, తాపము నిని శాంతింప జేయును.

పైత్యశాంతి, మేహశాంతి జేయును, వేసంకాలమందు ుక్కిలి అనుకూలముగ నుండును. గురుత్వముగ నుండును. రోగులకు అపథ్యముగ నుండును.

లక్ష్మీనారయణ చెట్టు:- షమంగలపు చెట్టు చూడుడు.

లావుక పిట్టా :- **A sort of quail-flesh of** .సం. లవ, దీనిని లగపిట్టాయని కూడ యందురు. దీని మాంసము రుచిగ నుండును. సమధాతువు నిచ్చును; తేలికగ జీర్ణమగును, శుభ్రమైన రక్తమును బుట్టించును; అగ్నిదీప్తినిచ్చును; వాతమును పోగొట్టును; ుక్కిలి బలము నిచ్చును; దేహతత్వమును సౌమ్యపరచును; పథ్యమైనది.

లింగదొండ:- **Bryonia lacinosa.**సం. లింగినీ, బహుపుత్రీ, హిం. లింగినీ. దీనిని శివలింగమని యందురు, దీని యాకు లేక వేరు రసము కారముగ నుండును; వేడి జేయును; రసమును బంధించును;

కుష్టును శాంతి పరచును. వశీకరణమునకు యుపయోగింతురు; మదిు వ్యాధిని పోగొట్టును; గర్భదోషమును పోగొట్టి సంతానము గలిగించును; ఆయురారోగ్యముల నిచ్చును; రసము యొక్క మోతాదు 2-3 తులముల యెత్తు.

లింగపొట్లకాయ:- **A sort of snake gourd- curry of.** దీని కూర చేదుగ నుండును; వాతపైత్యములను హరించును; కాంతినిచ్చును, అరుచిని, ఉబ్బును పోగొట్టును; జఠరదీప్తినిచ్చును.

లేగటి యావుపాలు:- **Milk of newly calved cow.** ఆవుపాలు చూడుడు.

లేడి మాంసము :- **Flesh of an antelope.**రుచిగ, లఘువుగ నుండును; బలము, ర్యవృద్ధినిచ్చును, త్రిదోషములను, జ్వరమును, ఉబ్బురోగమును, శోషను పోగొట్టును; రక్తమును

బాగుజేయును; అరుచి, మలమూత్రబద్ధము, మూత్రకృచ్ఛ్రము ిినిని హరించును. పార్శ్వవాతములను హరించును;

పథ్యమైనది. దీని కొమ్ములను ముక్కలు క్రింద కొట్టి శుద్ధిచేసి పుఠముబెట్టి భస్మముగను దీనిని అనుపాన భేదములుగా యిచ్చిన మేహరోగముల ిిద పనిజేయును.

లొద్దుగ చెట్టు:-Symplocos racemosa. Eng. The lodh tree red and white.సం. లోధ్ర, రోధ్ర, హిం., లోధ్. ఇది తెలుపు, యెరుపు రెండుజాతులు గలవు. ిని చక్కల రసము లేక కషాయము వగరుగ నుండును.

పైత్యము, కఫము, అరుచి, వమనము, దాహము, అతిసారము, గ్రహణి, ిషదోషము, క్రిిరోగము, యోనిరోగములు లేక కుసుమరోగములు ిినిని హరించును. ఋతురక్త స్రావమును కట్టును దీని పుష్పములకు పై గుణములు గలిగి యుండును.

రసపు మోతాదు పూటకు2-3 తులముల యెత్తు, కషాయపు మోతాదు పూటకు 2-1/2 మొదలు 5 తులముల యెత్తు వరకు, మరియు దీనితో లోధ్రారిష్టము తయారుచేయుదురు, స్త్రీల రోగములను నివారణ జేయును.

లోలుగు చెట్టు:- అనగా ముచుకుందము. ముచుకుందము చూడుడు.

లోహభస్మము, లోహసింధూరము:- Calx and reddened calx of iron and steel.సం. లోహం, ఉక్కును క్రమముగ శుద్ధిచేసి చేయబడిన లోహభస్మము లేక సింధూరము, చేదు, వగరు, తీపి రుచులు గలిగి యుండును.

క్షయ రోగము, జ్వరము, క్రిిి, పాండువు, వాతము, పైత్య, స్థూలత్వము, మూలవ్యాధి, గ్రహణి, శ్లేష్మము, ఉబ్బు, ప్రమేహము, గుల్మము, కడుపులోని గడ్డలు, ిషములు, కుష్టు, అగ్నిమాంద్యము, రక్తపైత్యము కాస, శ్వాస, కఫము, నేత్రరోగము, కాిిల వాతక్షీణత్వము, పీనస, ఆమవాతము, భ్రమ, రక్తిికారము, అరుచి, బల్లలు, శ్వేతకుష్ఠు, సర్పిషము ిినిని హరించును;

దేహమునకు బలమును, కాంతి, రక్తవృద్ధి ఆరోగ్యమును, కామమును, ఆయుర్వృద్ధిని నిచ్చును, మృత్యువును, వలీపలితములను పోగొట్టి సంభోగశక్తిని గలిగించును. మరియు దీనిని ఆయా రోగములకు దగిన అనుపానములతో పుచ్చుకొనిన మృత్యు సమానమగు ననేక రోగముల బోగొట్టును లేహ్యములో గూడ కలిపి సేిించవచ్చును;

అపరిశుద్ధ లోహభస్మ సింధూర సేవవలన హృద్రోగమును, శూల, అశ్మరి, వాంతి, తాపము, అశక్తత హృదయమున దారుణమైన పీడి మొదలగు ననేక రోగములు జనించుటయే కాక ఆయారోగములను ప్రకోపింపజేయును; దీనికి ిరుగుళ్ళు 1 సైంధవలవణము, తెల్లతెగడ ిినిని సమముగ చూర్ణించి ఉష్ణోదకముతో పుచ్చుకొనడము.

◌ీనిలో దేనినైన కొన్నిదినములు సే◌ించిన యపరిశుద్ధ లోహభస్మ సింధూర సేవ వలన గలిగిన ◌కారము నివృత్తించును, మొదటి దాని మోతాదు 2 అణాల యెత్తు మొదలు 4 అణాల యెత్తు వరకు, లోహభస్మ సింధూరములు మోతాదు పూటకు 1 మొదలు 4 గురిగింజలయెత్తు వరకు,

లోహభస్మ సింధూరముల సే◌ించు కాలమును నూనె, ఆవ, గుమ్మడి, ◌నుము, మద్యము, పులుసు, ఆకుగూరలు, అరటికాయ, కంద, తియ్యనికంద, పుల్లనికలి, వాక్కాయ, వెదురు బోడును, కాకరకాయ, స్త్రీసాంగత్యము ◌ీనిని వర్జింపవలయును. మరియు చింత, కోపము, వ్యాయామము, మనోప్రయాస (mental labour)ఎండలో సంచారము ◌ీనిని వర్జింపవలయును.

వ

వస్త్రములు క్రొత్త◌
వస్త్రసామాన్య గుణము
వాక చెట్టు
వాక పండు
వాక్కాయ
వాకుడు కాయ, పండు
వాకుడు చెట్టు
వాడ గన్నేరు
వామ్ము లేక వామము, వామ్ముపువ్వు
వాతనారాయణ చెట్టు
వాన యొక్క గుణము
వామము
వాయువ్యదిక్కు గాలి గుణము
వాయు ◌డంగములు
వాయింట చెట్టు, పెద్దవాయింట చెట్టు
వార్చిన గంజి
వాలుగ చేప
వాలి చెట్టు
వాసెనపోలి
వాముంగి టేగలు
◌త్తు బోడతరము
◌భూతి
◌మలము, దీని భస్మము
◌రజాజి పుష్పము
◌రజాజి పుష్పసవము
◌రిగి చెట్టు
◌లేపియను గంజి
◌ళాంబికాయలు
◌షకంటకాలు
◌షబొద్ది
◌షమంగలపు చెట్టు
◌షముష్టి చెట్టు
◌ష్ణుక్రాంత చెట్టు
◌సిరిన వాయువు
◌స్కి
వుత్తరేణి చెట్టు
వృద్ధ దారు
వృద్ధి
వెంట్రుక
వెంట్రుక పా◌లకూర
వెండి

వెండిపళ్ళెము

వెండి వరకు

వెంపలి చెట్టు

వెక్కుడు కాయ

వెగటుగుణము

వెణుతురు చెట్టు

వెదరు

వెదురుగొమ్ము లేక బోడు

వెదురు బియ్యము

వెన్నక్రొత్తది

వెన్న పచ్చిపాలతో తీసినది

వెన్న ప్రాతగిలినది

వెన్న పుచ్చుకొనెడు క్రమము

వెన్న వర్జింప వలసినవారు

వెన్న వెదురు కూర

వెన్న సామాన్య గుణము

వెన్నెల గుణము

వెన్నెలపులుగు

వెయిదంతాల ◌ిను

వెరడాపు ధాన్యము

వెర్రికుసుమ

వెర్రిచాత రాశి

వెర్రిచెరుకు

వెర్రిపాల

వెర్రిపుచ్చ తీగె, కాయ

వెలగ కాయ

వెలగచిగుళ్ళు

వెలగ చెట్టు

వెలగ చెట్టు నీడ

వెలగపండు

వెలగ పండ్ల పానకము

వెలమసంధి

వెలిగారము

వెలిదామర

వెలిసెపిట్ట మాంసము

వెలుగు బంటి

వెలుతురు చెట్టు

వెల్లులి

వెల్లుల్లియాకు కూర

వేగిస చెట్టు

వేట

వ

వంకాయ ఁక్కొలి లేతది:-Curry of quite young brinjals. ఁని కూర రుచి బుట్టించును; తేలికగ నుండును; పైత్యమును, వాతమును, శ్లేష్మమును అణచును; శుక్రవృద్ధి, జఠరదీప్తినిచ్చును;

కఫవాతములను, నేత్రరోగములను జయించును, రక్తమును వృద్ధిబొందించును; పథ్యమయి యుండును; క్రిఁరోగమును బుట్టించును. దీనికి ఁరుగుళ్ళు వంకాయ చూడుడు.

వంకాయ ముదిరినది:- Curry of matured brinjals. ఁని కూర వాతపిత్తశ్లేష్మములను వృద్ధిబొందించును; ఁర్యమునకు చలువ జేయును; శీతపైత్యము జేయును; రసదోషమును ఁరుచును; దురదల గలుగు జేయును; అపథ్యమైనది. దీనికి ఁరుగుళ్ళు వంకాయ చూడుడు.

వంకాయ వగరు :-Dried slices of green brinjals.ినికూర లేక పులుసు రుచిగా, గురుత్వముగ నుండును; పైత్యము జేయును; రసదోషమును ◌రుచును.

వంకాయ సామాన్యగుణము:- Solanum melongena. Eng. Brinjals.సం. వార్తాకీ, కంటపత్రికా, రాజకుష్మాండ, హిం. వైంగన్. ిని కూర రుచిగనుండును; అగ్నిదీప్తినిచ్చును; పొట్టను మృదువుపరచును; కండ్లకు చలువ జేయును; తేలికగా నుండును; సుద్దను తీసివేయును; రసదోషమును ◌రుచును; శీతపైత్యము, శ్లేష్మము జేయును; దురదలను, క్రి◌రోగమును హెచ్చించును;

ప్రక్క టెముకలలో నొప్పి బుట్టించును; ◌కారము గలుగజేయును; కార్ర్యమును, నల్లదెబ్బ (Spleen)ను, దేహవర్ణమును జెరచును. దీనికి ◌రుగుళ్ళు 1 నెయ్యి, 2 మాంసము, 3 ఆవాలచూర్ణం, 4 తీపి, 5 అల్లము, 6 గరమసాల వస్తువులు (spices).

వంగపండ్ల వడియాలు:- Cakes made of ripe brinjals.పండిన వంగపండ్లలో నువ్వులు, ◌రియములు, జీలకర్ర, ఇంగువ, ఉప్పు దీనిని చేర్చి చేయబడిన◌. కాక, పైత్యము జేయును; రుచిగ నుండును; నూనెలో వేయించిన◌ అగ్నిదీప్తినిచ్చును; రుచి బుట్టించును; పైత్యము జేయును.

వంగ పండ్ల వరుగు:- Dried slices of ripe brinjals.దీనిని వంగవగరందురు, పులుసులో వేసినను, చారులో వేసినను చాల రుచిగా నుండును. పైత్యము జేయునుగాని వాతమును హరించును; రసదోషమును ◌రుచును; రుచిబుట్టించును; బలము, శరీరపుష్టి జేయును; హృదయమునకు మేలుజేయును; గురుత్వముగ నుండును.

వంగ భస్మము:- తగర భస్మము చూడుడు.

వజ్రభస్మము:- Calx of diamonds.సం. హీరక, వజ్ర. హిం., హీరా. క్రమముగ శుద్ధిచేయబడిన వజ్రభస్మముతగిన అనుపానములతో సే◌ంచిన ◌రేచనము జేయును; శూల, గుల్మము, ఉదర రోగములు, శ్లేష్మరోగములు, కాస, శ్వాస, క్షయ మొదలగు ననేక రోగముల బోగొట్టును;

మరియు ఆయువు, బలము, రూపము, శరీర సౌఖ్యము ినిని గలుగజేయును. మోతాదు అరగింజెత్తు మొదలు గుంజెత్తు వరకు, అపరి శుద్ధ వజ్రభస్మ సేవ వలన గలిగిన ◌కారమునకు ◌రుగుడు నెయ్యి, తేనె, కలకండ ినిని సమముగ గలిపి యావుపాలతో సే◌ంపవలెయును.

వజ్రాభరం ధారుణ గుణము:-Wearing diamond jewels.సర్వ రోగములను బోగొట్టును; మనోహరముగ నుండును; సౌఖ్య◌చ్చును.

వట్టివేళ్ళ ◌సనకర్ర :- Cuss-cuss fan.సవాసనగ నుండును చెమట నార్చును, చలువ జేయును దాహము, తాపము అణచును.

వట్టివేళ్ళు:- Andropogon muricatus. A. Iwarancusa, Eng, Roots cuss-cuss grass.సం. ఉశీర, దాహాహరణ, లామజ్జిక, హిం. ఖస్ మూల్, ిరణ్ మూల్. ఇది రెల్లుజాతి గడ్డి వేళ్ళు, యెరుపు, తెలుపు రెండు జాతులు. తెలుపు జాతినే సీమవట్టి వేళ్ళందురు.

యిం కొంచము సన్నముగా నుండును. వట్టివేళ్ళు ఒక్కిలి సువాసనగ, మనోహరముగ నుండును. చేదు, వగరు, తీపి రుచులు గలిగియుండును. దీనితో చేయబడిన తడికలు వేసం కాలమున ద్వారములకు కట్టి తడుపుచు వుపయోగింతురు. ఒక్కిలి చల్లగాను, తాపహరముగాను సువాసనగును వుండును. దీని రసము లేక కషాయము లేక చూర్ణము చలువ జేయును.

పైత్యోద్రేకము, అంతర్దాహము అనగా కడుపులోని మంటలు, తాపము, పైత్యపు మంటలు, వాంతి, పైత్య జ్వరముల వలన పుట్టిన తాపము, ాదాహము, అతిసారము, రక్తగ్రహణి, పిత్తము, రక్తవమనము, మూర్ఛ, భ్రమ,క్షయ, మేహము, కుసుమ రోగములు, మేహజ్వరము ిని నణచును.

చెమట బుట్టించును. ఋతురక్తశ్రావమును కట్టును. మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు, రసపు మోతాదు 2-3 తులములు. చూర్ణపు మోతాదు 1 మొదలు 2 అణాల యెత్తువరకు.

వడియ గట్టిన పెరుగు:- Strained curd.జిడ్డుగ, గురుత్వముగ నుండును. వాతము, కఫము జేయును. దేహపుష్టినిచ్చును, పైత్యము నణచును, రుచిగ నుండును.

వడగండ్ల నీరు :- Hail stone water.ఒక్కిలి పైత్యము జేయును. దంత పటుత్వము బోగొట్టును. అగ్నిమాంద్యమును, త్రిదోష జనితమగు జ్వరములను, దారుణముగు శ్వాసకాసలను, అరుచిని, శ్లేష్మ రోగమును, పైత్యమును గలుగజేయును, దీనికి ారుగుళ్ళు కాక ఔషధములు.

వడ్లయారాలు:- మాధ ితీగె చూడుడు.

వడ్లు:- ధాన్యములు చూడుడు.

వరగలు:-Paspalum scrobiculatum. Eng. Punctured paspalum. సం. వరక, కోద్రవ, హిం., కోదో, కాకను, అగ్నిమాంద్యమును జేయును, కఫపిత్తములను, ాషమును హరించును. ధాతువులను శోషింప జేయును. మలబద్ధము గాంచును, జ్వరాతి సారమును గట్టును. వ్రణరోగములకు పథ్యకారిగ నుండును.

వరగోగు:- Salvadora olevides. S. Persica Eng. The tooth brush tree.సం. పీలు, కరభ వల్లభ, తీక్షణ, హిం. పీలు. దీని వేరు, చెక్కరసము లేక కషాయము ఒక్కిలి వేడి జేయును. దారుణమగు వాతములు, శూలలు, సూతిక రోగములు, సన్నిపాతము, లోజ్వరము ినిని హరించును, ఋతుబద్ధమును నిప్పును. బలము జేయును.

దీపనము (Stimulant)గలిగించును. పొక్కు పొక్క జేయును. రసము యొక్క మోతాదు అరతులము మొదలు తులమెత్తు వరకు, కషాయపు మోతాదు 2-3 తులముల యెత్తు, పెద్దవరుగోగుకు కూడ యివే గుణములు.

వరగోగు పండు :- Fruit of do.చేదుగలిపి స్వాదుగ నుండును; కాక, పైత్యము జేయును. ిరేచనము గాింంచును. క్రిిరోగము, గుల్మము, బల్ల, మూలవ్యాధి, కఫపైత్యము, త్రిదోషములు ినిని హరించును.

వర్షపు నీరు :- Rain water.సం. వృష్టిజల తేలికగ, నిర్మలముగ, రుచిగనుండును, తృప్తిని, ఆహ్లాదమును, బుద్ధిబలమును యిచ్చును. స్మృతిదెచ్చును. కండ్లకు చలువ, ిర్యపుష్టి జేయును; కఫము, మేహము, పైత్యము, ముఖరోగము, ిషము ిని నణచును. ిక్కిలి యపథ్యముగ నుండును. దీనికి ిరుగుళ్ళు 1 నీరుల్లి, 2 సికింజిబీను.

వరిఅన్నపుసారాయి:- కూటిసారాయి చూడుడు.

వరిగడ్డితో నేసిన యిల్లు:- House thatched with straw. ఇందులో నివసించిన వాతమును హరించును, కాక జేయును, చలి, యెండ బాధలను బొందకుండ జేయును. ఆప్యాయత నిచ్చును.

వరిజావ:- బియ్యపునూకల జావ చూడుడు.

వరిపిండి రొట్టె :- బియ్యపురొట్టె చూడుడు.

వరిమళ్ళలోని నీరు :- Water in the paddy fields.రుచిగ నుండును; బలిచ్చును; ిక్కిలి శ్లేష్మము, శీతపైత్యముజేసి గొప్ప దోషముల బుట్టించును. దీనికి ిరుగుళ్ళు ఉదకము చూడుడు.

వర్తలోహము:- Compound of five metals.అనగా కంచు, రాగి, ఇత్తడి, యినుము, సీసము అను పంచలోహములు కలిసిన దానిని వర్తలోహమందురు.

దీనిని శుద్ధి చేసి భస్మము సేింప దగును, పులుపు, కారము, రుచి గలిగి యుండును, జ్వరము, కఫము ిని ికారముల నణచును, పైత్యరోగముల బోగొట్టును, క్రిని హరించును, మలమును వెడలించును, మోతాదు 2 మొదలు 4 గుంజలయెత్తు వరకు.

వల్లారి ఆకు :- సరస్వతియాకు చూడుడు.

వలిసె నూనె :-Oil of niger seeds.కఫము, దగ్గు, పైత్యమును వృద్ధిజేయును; గాయమును, పుండును మాన్పును. వరిసెలు సన్నముగ నువ్వులవలె నుండును, నువ్వులలో గలిపి నూనె తీయుదురు.

వస:- Acorus calamus. Eng. Sweet flag.సం. వచా, ఉగ్రగంధా, హిం.,బచ్, ఘాటైన వాసనగ, చేదుగ, కారముగ నుండును. దీని చూర్ణము లేక కషాయము కాక, పైత్యము జేయును. వాచాలత్వము, బుద్ధిబలము, దేహబలము ి నినిచ్చును, శ్లేష్మము, ిషము, జ్వరము, మూలవ్యాధి, కంఠరోగము, క్రిిరోగము, మలబద్ధము, కడుపుబ్బు, దగ్గు, ఒగర్పు, ఉబ్బసదగ్గు, శూల ి నిని హరించును, వ్రణములను దురదలను మాన్పును.

శిశువుల అజీర్ణమును, కడుపు నొప్పి, అగ్నిమాంద్యము, ముఖ్యముగ ిరేచనములగునట్టి యగ్నిమాంద్యము. నల్లదబ్బ (Spleen), కార్జము (liver) ి నిరోగములు, వరుసజ్వరము, అగ్నిమాంద్యము (Dyspepsia) ి నిని పోగొట్టును, దీపనమునిచ్చును (Stimulant). కడుపులోని వాతమును వెడలించును. పొట్టకు బలము జేయును. ఆకలి బుట్టించును. ికార పెట్టి వాంతి జేయును.

ఈడ్పుల (Spasms)ను కట్టును. బలమైన ిరేచనములు చేయు ఔషధములలో దీనిని కలిపిన అనుకూలముగ పనిజేయును. పురాణపు దగ్గుల నణచును. దీని చూర్ణము పంచదార పాకములో వేసి వండి లేహ్యముగ లేక బిళ్ళలు (Lozenges) గ జేసి మరడిజాడ్యము (Cholera) మొదలగు అంటురోగములు వ్యాపించి యుండునపుడు తినుచుండిన వానిని రాకుండనాపును.

అనేక ిషములను ిరుచును, రూిు మస్తికలో కలిపి పుచ్చుకొనిన బుద్ధిబలము జేయును, పక్షవాతమును, నరముల బలహీనమును పోగొట్టును. చిన్నపిల్లల నాలుకకు దీని గంధము పూసిన మాటలు శీఘ్రముగ వచ్చును. పిల్లలకు దీనిని కొద్దికొద్దిగ తినుపించుచుండిన నాలుక పలుచబడును.

వస, చంగల్వకోష్ట, ిరియాలు, పిప్పళ్ళు, పాఠవేరు, తుంగముస్తలు. ి నిని నీళ్ళతో గంధముతీసి నాలుకకు రాయుచుండిన నాలుకయందు, కంఠమునందు గలుగు రోగములను హరించును. దీని గంధము నేత్రములకు బెట్టిన కండ్లనజ్జు హరించును; కాంతి యధిక మగును.

దీని పచ్చి వేరు రసము వృద్ధులకు సత్తువ నిచ్చును; నరములు, మెదడు, పొట్ట, ముంతగుండె (heart) ి ని శీతలము (జలుబును) హరించును; రక్తమును శుభ్రపరచును; మంచిపిత్తము(bile)ను పుట్టించును. గుండెనొప్పి, ప్రక్కనొప్పి కడుపు నొప్పి ి ని నణచును; శ్లేష్మపు దగ్గును నివారించును;

వాతతత్వము గలవారి పొట్టకు కార్జము(liver)నకు చాల సత్తువ జేయును; చలువ చేత కొద్దికొద్దిగ నయ్యెడు మూత్రమును కట్టును. మూత్రములోని రాతిని కరిగించును; గురదాల (kidneys)కు వేడిపుట్టించును, పుంసత్వమును హెచ్చించును; మూత్రము గాించును, ఋతురక్తమును జారి చేయును, దీని గంధము పూయుటవలన కఠినముగు ఉబ్బు, వాపు, నొప్పి ి నిని హరించును.

వాత తత్వముగల వారికిని, వృద్ధులకును మేలుజేయును. దీని తేలిక కషాయముతో బిడ్డలకు స్నానము చేయించిన మూర్ఛ రోగము (epilepsy) నివృత్తించును. లోజ్వరము (low fever) గలవారి కిచ్చిన దీపనము (stimulation)ను గలుగ చేయును.

చెమట బుట్టించును. వ్రణమును నిస్సత్తువ చేయు పైత్య సంబంధమైన నీళ్ళ ిరేచనములు కట్టును. దీని చూర్ణమును జీడిమాిడి పండు సారాయిలోగాని, యితర సారాయిలో గాని కలిపి పూసిన పురాణ వాత,

మేహవాతపు నొప్పులు, కవుకు దెబ్బ నొప్పులు హరించును, దీని పొగ గుదస్థానమందు పట్టిన మూలవ్యాధి తీపు, నొప్పి
నయమగును.

ఇందుకు వస, గంజాయి, పసుపు సమభాగములుగ పొడుముచేసి పొగవేయవలెను. బిడ్డల రక్తగ్రహణి బాగుగ కట్టును. ఒగర్పు గల దగ్గు (bronchitis)ను అణచును. శ్లేష్మమును వెడలించును.

చిదుక కొట్టిన వస 1 ఔన్సు, 14 ఔన్సు మరుగు నీళ్ళలో వేసి చేసిన తేలిక కషాయము పూటకు 4 తులముల యెత్తు చొప్పున దినమునకు 3 పూటల నిచ్చిన అజీర్ణమును పోగొట్టి, పొట్టకు బలముజేయును. వసను నీళ్ళతో గాని, సారాయితో గాని గంధముతీసి బిడ్డల రొమ్ముకు పట్టించిన దగ్గు, శ్లేష్మము హరించును.

దీనిని వేసి కాచిన నీళ్ళతో రొమ్ముకడిగిన బాధకరముగు దగ్గు శ౦ంచును. దీనిని కొద్దిగ కాల్చి నోటిలో నుంచుకొని నమలి ద్రవము ౖ౦ంగు చుండిన నోట నీరూరును. నాలుకకు ద్రవము గలుగును. దాహమణగును, పొడిదగ్గు, గొంతుకపుండు, దగ్గు అణగును. వస, నేలవేము ెని కషాయము యిచ్చిన వరుసజ్వరము, రక్తగ్రహణి, అజీర్ణము, అగ్నిమాంద్యము (Dyspepsia), నీరసము ెనిని పోగొట్టును.

ఆకలి బుట్టించును. బలము జేయును, జ్వరపడి లేచిన వారికి చాల మేలు జేయును. వస, అతిమధురము ెని కషాయ౦చ్చిన దగ్గు, ఒగర్పుగల దగ్గు, ఇతర దగ్గులు శ౦ంచును, వస, శొంఠి ెనికషాయ౦చ్చిన పొట్టలోని వాతమును వెడలించును. అజీర్ణమును పోగొట్టును.

వట్టి వస కషాయ౦చ్చినను రక్తగ్రహణి కట్టును. మృదువైన దీని చూర్ణము 1 గోధుమ గింజయెత్తు వేడి యావుపాలలోవేసి పుచ్చుకొనిన గొంతుకనుస, దగ్గు, గొంతుక పుండు నిమ్మళించును. ఈ చూర్ణము 30 గోధుమ గింజల యెత్తు నిచ్చిన వమనము జేయును. 35 గోధుమ గింజయెత్తు కంటె అధిక ౦య్యకూడదు. 40 గోధుమ గింజల యెత్తు యిచ్చిన దారుణ వమనములు జేయును.

ఉబ్బసపు దగ్గుకు 15 మొదలు 30 గోధుమ గింజల యెత్తు వరకు లోపలకియ్యవలెను. ఆ వెనుక 2-3 గంటల కొకమారు 10 గోధుమ గింజల యెత్తుచొప్పున ఆయాసము తగ్గు వరకియ్యవలెను.

ఇది ఒగర్పుగలదగ్గు (bronchitis), అపస్మారము (hysteria), నరములనొప్పి (neuralgia) కొన్ని జాతుల యగ్నిమాంద్యము (dyspepsia) ెనిెద యెక్కువగ పనిజేయును, దగ్గు, జ్వరము, కడుపు నొప్పి లేక కడుపుబ్బు;

అజీర్ణము, నీళ్ళ ౦రేచనములు బిడ్డలకుగాని, ౦క్కిలి చిన్నబిడ్డలకు గాని యున్నప్పుడు వసకొమ్మ కొద్దిగ దీపముెద కాల్చి చనుపాలలో అరగదీసి పోసిన నయమగును, మరియు బిడ్డలకు దగ్గు ఉన్నప్పుడు దీనిని నీళ్ళతో గంధముతీసి రొమ్ముకు, కడుపుబ్బు, అజీర్ణము, కడుపు నొప్పి యున్నప్పుడు బొడ్డునకు, పొత్తికడుపునకు పూసిన వానిని హరించును;

లేదా వసను కొద్దిగ కాల్చి చూర్ణించి 2 మొదలు 10 గోధుమగింజల యెత్తు చొప్పున మోతాదుల నిచ్చినను నిమ్మళించును. వస కాల్చి చేసిన మసిని 10 మొదలు 20 గోధుమ గింజల యెత్తు వరకు నీళ్ళతో గలిపి యిచ్చిన నేపాళ౦షము, ౦కారము అణగును.

వసగంధము కణతలకు, నొసటను పట్టించిన తలనొప్పి నిమ్మళించును. ముక్కు పైన పట్టించిన ఁషపు పడిసెము (influenza) యొక్క, ఒగర్పుగల దగ్గు (bronchitis) యొక్క యుద్రేకము నాపును. వస, ఓమము, పసుపు నీళ్ళతో నూరి నూనెలో ఉడికించి కట్టిన గాయములు, కవుకు దెబ్బలు ఁని నొప్పి మాన్పును.

పైకూటఁలలో మునగాకు గాని, దుష్టపు వేరుగాని వేసినూరిన యెక్కువపని జేయును; ఁడినల్లులు, నుసమలు మొదలగు పురుగుల పట్టినియ్యదు, చేరనియ్యదు. వానిని చంపును. దీని తేలిక కషాయము గాని పొడుముగాని చల్లని పారిపోవును. ఉన్నిబట్టలలో వసకొమ్ము ముక్కల నుంచిన వానిని పురుగు పట్టకుండును దీని వాసన త్రాచుబాముకు మతెక్కజేయును. గనుక దీని దరికి చేరదు.

ఇందు వలన యీ చెట్టును ఇండ్లలో వేసిపెంచుదురు; దీని చూర్ణమును. తేలిక కషాయముగ లేక కషాయముగ చేసి వాడనగును, చూర్ణపు మోతాదు పెద్దవారికి 20 మొదలు 35 గోధుమ గింజల యెత్తువరకు. బిడ్డలకిచ్చు మోతాదు 3 మొదలు 12 గోధుమ గింజల యెత్తు వరకు ఁక్కిలి చిన్నబిడ్డలకు యిచ్చు మోతాదు 2-3 గోధుమ గింజల యెత్తు వరకు. 1 ఔన్సు ఎత్తు వస చితుకగొట్టి 10 ఔన్సుల మరుగు నీళ్ళలో వేసి చేసినది తేలిక కషాయము. దీని మోతాదు 1 మొదలు 2 ఔన్సుల వరకు.

20 ఔన్సుల నీళ్ళలో 2 ఔన్సుల యెత్తు వస, ధనియాలు 1 డ్రాం (60 గోధుమ గింజల యెత్తు), ఁరియాలు అరడ్రాం (30 గోధుమగింజల యెత్తు) వేసి సుమారు సగము నీరు ఇగురు వరకు కాచి చేసినది కషాయము. దీని మోతాదు పూటకు ఒక వయినుగ్లాసు నిండునంత దినమునకు 3 పూటల నియ్యనగును.

బిడ్డలకిచ్చు మోతాదు 2 మొదలు 6 డ్రాములవరకు (one to three tea spoonsfuls) దినమునకు రెండు లేక మూడుపూటల నియ్యనగును. ఈ కషాయములో కొద్దిగ పంచదార కలిపి నియ్యనగును.

వసనాభి:- నాభి చూడుడు.

వస్త్రములు కూడనఁ :-Cloths which should not be worn.ఁక్కిలి యెరుపు, ఁక్కిలి నలుపు రంగులు గలఁ; మాసినఁ, ప్రతగిలి వదలివేయబడినఁ, అగ్ని, ఎలుక, కీటకములు, ముల్లు ఁనివలన శిధిలపరచబడినఁ, రెండు చీలి తిరుగు కుట్టబడినఁ, అన్యాయార్జితముగ వచ్చినఁ, ఁషస్పర్శగలిగినఁ, దేవతార్పితములైనఁ ఈ వస్త్రములు ఁసర్జింపవలెను, ధరించిన ఆయాసమును, అనారోగ్యమును గలుగును.

వస్త్రములు క్రొత్తఁ :- New cloths.ఁని ధారణవలన సంతోషము నిచ్చును. చలువ జేయును; జ్వరము, శ్లేష్మము హెచ్చించును.

వస్త్రసామాన్య గుణము :-Cloths generally. అనగా బట్ట దేహమునకు అలంకారముగ నుండును, చెమటబుట్టించును. గాలి, యెండ, చలి ఁని బాధ గలుగకుండజేయును సౌఖ్యమును, ఆరోగ్యమును ఇచ్చును. దీనిపొగ ఎక్కిళ్ళను కట్టును. దీనిని మెత్తగ నలుగ గొట్టి రక్తముకారు గాయమునకు పెట్టిన రక్తముకట్టును.

వాక చెట్టు:- Carissa carondas , Eng. Bengal currants.సం. కరమర్దక, కృష్ణపాక ఫల కరామ్ల. హిం. కరోందా. దీని వేరును, గుఱ్రపు మూత్రము, నిమ్మకాయలరసము, హారతికర్పూరము ినిని గలిపి నూరిపూసిన గజ్జి. చిడుము మానును.

దీని వేరు గంధము పూసిన ఈగలు వాలవు, వేరురసములో వ్రణమును కడిగిన పురుగులు చచ్చును. పుండుమానును.

వాక పండు :- Fruit of do.పుల్లగ, తియ్యగ నుండును. దాహము నణచును పైత్యము, రక్తపిత్తము హరించును. దీని పండ్లరసములో యాలక్కాయల చూర్ణము కలిపి పంచదార వేసి పాకముబట్టి పుచ్చుకొనుచుండిన పైత్యమును అరుచిని పోగొట్టును.

వాక్కాయ:- Green fruit of do.పుల్లగ, వగరుగ నుండును. దాహమునణచును. రుచిబుట్టించును, ిర్యమునకు చలువ జేయును. జఠరదీప్తి నిచ్చును. పైత్యము, వాతము చేయును, ఆలస్యముగ జీర్ణమగును, గొంతుకకు నష్టము జేయును.

దీనికి ిరుగుళ్ళు 1 శొంఠి, 2 వేడిఔషధములు, 3 బెల్లము. దీని వగరు రక్త పైత్యమును హెచ్చించును. అగ్నిదీప్తిని, కాంతిని యిచ్చును. నోటిని శుభ్రపరచును. వాక్కాయలను కందిపప్పులో వేసి వండుదురు, రుచిగా నుండును, వాక్కాయలు కొబ్బరికాయ వేసి పచ్చడి చేయుదురు, పుల్లగ, రుచిగ నుండును, కొంచము వాతము జేయును.

వాకుడు కాయ, పండు :- Solanum Indicum, fruit & green fruit of. కారముగ, చేదుగ నుండును. త్రిదోషములు, శ్లేష్మవాతము, క్షయ, దగ్గు ినిని హరించును. గుల్మము, ప్లీహ, ఉదరము, మూలవ్యాధి, పొత్తికడుపులోని శూల, ఉబ్బసదగ్గు ినిని పోగొట్టును.

శ్లేష్మమును వెడలించును. మూత్రమును జారిచేయును. జఠరదీప్తినిచ్చును. కాక జేసి ిరేచనము గాిించును, జీర్ణముజేయును. తేలికగ నుండును, ినిరసము లోపలికిచ్చిన గొంతుకపుండు రోగమును పోగొట్టును. ిని గింజల పొగ బట్టిన పంటినొప్పి హరించును. వాకుడుకాయలు, పండ్లు కూరగా పులుసు వేసి వండి పుచ్చుకొందురు.

కాస, శ్వాస రోగులకు పథ్యముగ నుండును. శ్లేష్మము హరించును. ిని కషాయము, లేహ్యము, వాడుదురు. కషాయపు మోతాదు పూటకు 3-4 తులముల యెత్తు. లేహ్యము పూటకు అరతులము చొప్పున దినమునకు రెండుపూటల నియ్యనగును.

వాకుడు చెట్టు:- Solanum Indicum. Eng. Indian night shade blue & white.సం. కంటకారి, వ్యాఘ్రీ, నిదిగ్ధికా, హిం., కటా. ఈ ఇది నేలప్రాకును, చెట్టంతయు ముండ్లు కలిగియుండును. దీని పువ్వులు వూదారంగు (BLUE)గ యుండును. తెల్ల పువ్వులు జాతి గూడ గలదు.

ఇది శ్రేష్టము. దీని వేరు లేక సమూల రసము లేక కషాయము కాకజేయును. మూత్రమును జారిజేయును. ఉబ్బు, శ్వాసకాసలు, రక్తపైత్యము, అరుచి, జ్వరము, వాతము, శ్లేష్మము, క్షయ, ఉబ్బసపుదగ్గు, ఆమదోషము, తాపము, హృద్రోగము, ినిని జయించును. ిర్యవృద్ధి నిచ్చును.

పొట్టలోని వాతమును వెడలించును. రసపు మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు చొప్పున, కషాయపు మోతాదు 3-4 తులముల యెత్తుచొప్పున దినమునకు రెండుపూటల నియ్యనగును. దీని సమూల కషాయము తోడను, మరికొన్ని మందు దినుసులతోడను చేసిన లేహ్యము సమస్త కాసశ్వాసలు, క్షయలు నివృత్తించును.

లేహ్యపు మోతాదు పూటకు అరతులము చొప్పున నియ్యనగును. సమూలరసము పూసిన కాళ్ళపైన పొక్కులతో నున్న మంటలు నయమగును. దీని సమూలమును నీడను ఎండించి కాల్చి వేసిన భస్మమును తేనెతో గాని, గంటుభారంగి, అక్కలకర్ర, దుంప రాష్ట్రము, శొంఠి మొదలగు శ్లేష్మహరవస్తువుల చూర్ణము తేనెతోగాని యిచ్చిన సమస్త కాసశ్వాసలు, క్షయలు నివృత్తించును.

భస్మపు మోతాదు పూటకు 1 మొదలు 3 చిన్నముల యెత్తువరకు.

వాడ గన్నేరు :- తెల్లగన్నేరు చూడుడు.

వాముృ లేక వామము, వాముృపువ్వు:- ఓమము, ఓమపువ్వు చూడుడు.

వాతనారాయణ చెట్టు:- A medicinal tree.దీనిని చిటికేశ్వరపు చెట్టందురు. దీని యాకులు సన్నముగ నుండును. దీని పువ్వులు ఒక కొమ్మనే తెల్లని పువ్వులు, పసుపు పచ్చని పువ్వులు పూయును.

దీని యాకును ఆముదముతో వెచ్చ జేసి కట్టినను నొప్పి గలచోట ఆముదముపూసి అందు పైన దీని ఆకులును దట్టముగ కట్టినను. గుండెనొప్పి, రెక్క గూడునొప్పి, వెన్నులో నొప్పి మొదలగు లోపలి నొప్పులు హరించును.

వాన యొక్క గుణము:- Rain.చల్లగ నుండును, చలువ, వాతము, మలబద్ధము జేయును, ీర్యము యొక్క వేడినణచును.

వామము:- లేక వాముృ, ఓమము చూడుడు.

వాయువ్యదిక్కు గాలి గుణము :- అష్టదిక్కుల గాలి గుణము చూడుడు.

వాయుిడంగములు :-Embelia ribes, E. Robusta berries of. సం. ిడంగ, జంతుఘ్న, చిత్రతండుల హిం., వాయుిడంగ్. ీని చూర్ణము నీళ్ళతో నూరి తీసిన రసము లేక కషాయము కొద్దిచేదుగ, కారముగ నుండును. వేడి జేయును, పైత్యశాంతి జేయును.

త్రిదోషములను హరించును. ిరేచనకారి, అన్ని క్రిములను చంపును. ఎక్కిళ్ళు, చర్ది, గుల్మము, హృద్రోగము, బల్లలు, శూలలు, శ్వాస, కాస, అగ్నిమాంద్యము, మూలవ్యాధి, ఉబ్బు, పాండువు ీనిని జయించును నేత్రములకు మేలుజేయును.

మూత్రమును జారిచేయును. సమస్త జ్వరముల ీంద పనిజేయును. చూర్ణపు మోతాదు పూటకు 1 మొదలు 3 అణాల యెత్తువరకు. రసపు మోతాదు 2-3 తులముల యెత్తు. కషాయపు మోతాదు 1 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు.

వాయింట చెట్టు, పెద్దవాయింట చెట్టు:-Cleome pentaphylla. సం. అజగంధా, బర్బరే హిం. తిలవన్. దీనిని వాఁంట చెట్టనియు, వాఁయంట చెట్టనియు అందురు. దీని యాకు లేక వేరు రసము కారముగ నుండును కాక, పైత్యము జేయును. హృదయమునకు మేలు జేయును. అగ్నిదీప్తినిచ్చును.

ఁర్యమునకు వేడిజేయును, శ్లేష్మము, వాతము, సమస్త కర్ణరోగములు, క్రిఁరోగము, వ్రణములు, మూలవ్యాధి, గుల్మరోగము ఁనిని జయించును దీని యాకు చితుక గొట్టి చర్మముపైన వేసిన చర్మము ఎఱ్రబడును, దుష్టజలమును లాగును. అనగా పొక్కు పలాస్త్రీ చేసిన పని చేయును.

దీని ంత్తనములను నీళ్ళతో నూరి లోపలి కిచ్చిన జ్వరము, పైత్యరోగములు నివృత్తించును, దీని యాకును ఉప్పుతో దంచి యా రసమును చెంలో పిండిన చెంనొప్పి, పోటు నిమ్మళించును. దీని సమూలమును నూరి నూనెలో నుడికించి పూసిన సర్పి మొదలగు పొక్కులు లేచెడు చర్మవ్యాధులు మానును.

దీని సమూల రసమును నూనెలో వేసి తైలపక్వముగ గాచి పూసినను చర్మరోగములు, కుష్ఠు మానును. దీని యాకు పిడికెడు నలిపి బిళ్ళగ చేసి మాడపట్టున వేసి కట్టుకట్టిన తలపోటు, నొప్పి. శిరోవాతము ఁనిని హరించును. కట్టుకట్టిన కొంత సేపటికి యధికమగు వేడిపుట్టును; అప్పుడు కట్టుంప్పి ఆకుబిళ్ళను పిండిన తలనుండి పీల్చిన నీరు వెడలును, మరల నాయాకు బిళ్ళను తలకు కట్టవలెను.

ఈ ంధమున రెండుమూడు మార్లు చేయనగును. దీని యాకు నూరి కట్టిన వ్రణములు మనును; దీని ంత్తులు అగ్నిదీప్తినిచ్చును, గాని దృష్టిమాంద్యము, ఁర్యనష్టము గలిగించును, దీని యాకు, గింజల కషాయము ఈడ్పురోగముల (Convulsive affections)ను దోష జ్వరము (Typhus fever)ను నివారించును;

రసము యొక్క మోతాదు పూటకు 1-2 తులములయెత్తు; కషాయపు మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు. దీని యాకు కూర రుచిగ నుండును. కాక జేయును; పైన జెప్పిన సుగుణముల జేయును.

వార్చిన గంజి : - Rice cunjee.అనగా బియ్యపు అన్నము వార్చిన గంజి, దేహపుష్టి, చలువ జేయును; ఆకలి దప్పికల నణచును; పైత్యము నణచును, శ్రమవలన గలిగిన అజీర్తిని బోగొట్టును; జ్వరమును బలపరచును; కొద్దిగ వాతము, మలబద్ధము జేయును. దీనికి ంరుగుళ్ళు 1 గులకంద, 2 పుదీనా.

వాలుగ చేప :- A kind of fish.దీని మాంసము చమురు గలిగి రుచిగ నుండును. ఁర్యపుష్టి, బలము జేయును; వాతమును, శ్లేష్మమును వృద్ధి బొందించును. అగ్నిమాంద్యము జేయును; ఉబ్బు రోగమును బుట్టించును; మూత్రము గాంంచును. అపథ్యమైనది. దీనికి ంరుగుళ్ళు చేపలు చూడుడు.

వావిలి చెట్టు:-Vitex negundo. V. Paniculata. Eng .Five leaved chaste tree.సం. నిర్గుండీ, సింధూవార హిం., సంహాలు నిర్గుండి. దీని వేరు కషాయము చేదుగ, వగరుగ నుండును. వరుస జ్వరము, దోషజ్వరము (Typhus fever), క్రింరోగము, ఉబ్బు రోగము ఁనిని జయించును.

దీని పచ్చియాకులను వెచ్చజేసి కట్టిన వాత మేహవాతపు నొప్పులు, ఇరుకు నొప్పులు, కీళ్ళనొప్పులు, వాపు, సెగరోగము ఒంటి జీర్ణించుటచే గలిగిన వృషణముల (testicles)వాపు, నొప్పి ిినిని హరించును; నొప్పి, వాపు తగ్గు వరకు దినమునకు 3-4 కట్లు కట్టవలెను, దీని యెండిన యాకుల పొగబుచ్చుకొనిన దగ్గు, తలనొప్పి నిమ్మళించును.

దీని యెండుకాయల చూర్ణము గాని, కషాయముగాని క్రిుని జంపును. దీనియాకులు వేసి కాచిన నీరు పురటాంద్రకు స్నానము చేయించుట వలన వాతము, జలుబును రాకుండ జేసి ఆరోగ్యము నిచ్చును. దీని ఆకు రసము చెంలో బోసిన కర్ణరోగములు హరించును. దీని చెక్క లేక ఆకురసము లేక కషాయము కాకజేయును. వాతమును, శ్లేష్మమును హరించును.

జఠరదీప్తినిచ్చును; నులిపురుగులు జంపును. దీని లేత యాకు కూర వండి తినినను పైనజెప్పిన గుణములు కలిగి యుండును గాని యంతముగ దినిన నేత్రములకు జబ్బుజేయును. రసపు మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు. చూర్ణపు మోతాదు 2 మొదలు 4 అణాలయెత్తువరకు. దీనికంటె నల్లవాంలి శ్రేష్ఠము.

వాసెనపోలి:- Cakes boiled in steam. అనగా వాసెనిద వండిన ునుపకుడుము. కొద్ది కాక జేయును; బలమునిచ్చును; వాతమును, మేహవాతమును, మేహ ఉబ్బును, పరిణామ శూలను హరించును; ిర్యవృద్ధి, బలము జేయును.

వాముంగి టేగలు:- Rauwolfia serpentina. సం. నాకులి, సర్పగంధా, హిం., దీని ఆకు చిక్కుడాకును బోలియు, దుంపలు తెల్లచిలగడదుంపలను బోలియుండును. దీనిలో సువాసన గల మరియొక జాతిగలదు. దీనిని గంధనాకులియందురు.

యీ రెండును చేదుగ నుండును. త్రిదోషములను, ిశహరముగ నుండును; కంఠమున బయలుదేరు గ్రంథుల (Glands enlargement)కు దీనిని నూరి కట్టిన అం హరించును.

ిత్తు బోడతరము:- Juniperus communis. Eng. Juniper, సం. హపుషా, ప్లీహనాశ, హిం. ఆరార్. దీని కాయలు, చక్క, గింజలు సువాసనగ నుండును. ిని కషాయము వేడి జేయును; చమట బుట్టించును, మూత్రము గాంచును, శూల, క్రిములు, గుల్మము, ప్లీహ, మూలవ్యాధి, శగరోగము, కుసుమ రోగములు, దగ్గు, శ్లేష్మము, ఉబ్బు ిినిని హరించును.

కాయలను నీళ్ళతో నూరి ఆమవాత నొప్పులు (Rheumatic pains)వాపులను రాయు చుండిన నయమగును. యీ ిత్తులలో నుండి తీసిన తైలము పై రోగములకు పనిజేయును. దీని గింజలు వేయించి చూర్ణము జేసి కాఫిపొడుముకు బదలుగా వాడుదురు. కషాయము మోతాదు 3-4 తులములు. తైలము మోతాదు 1-2 చుక్కలు.

ిభూతి:- Sacred white ashes. దీనిని శరీరమందు ధరించుకున్న యడల శరీరపడి తీర్చును; శ్లేష్మము, వాతము, పైత్యము, చమట, శీతపైత్యము, తాపము, ిదాహము, రక్తము యొక్క వేడి, చలి ిని నణచును.

ిమలము, దీని భస్మము:- **Calx of a kind of stone.** ఇది ఒక రాయి. మహారసములలో నొకటి, బంగారు వన్నెగలది వెండిరంగు గలది. కంచువలెనుండునదని మూడు ిధములు గలదు. పై రెండునూ వాద ిద్యమం దుపయోగింతురు కంచువలె
నుండు దానిని ఔషధముగా నుపయోగింతురు.

ఇది గుండ్రమై మెరుగుగలిగి, అంచులు పలకలు గలిగి యుండును. దీనిని వా ిలాకు రసములో 1 జాము వండినను, దుష్టుపాకు, గలిజేరు, అడ్డారసపాకు ివినిలో దేని రసముతో నైన శ్వేధనము జేసినను శుద్ధియగును.

దీనితో సమభాగము గంధకము చేర్చి, నిమ్మపండ్లరసముతో నూరి, బిళ్ళజేసి ఆరనిచ్చి ప్రమ్మెదలో బెట్టి పుటము బెట్టి తీసి దానిలో సగభాగం గంధకం చేర్చి నిమ్మపండ్ల రసముతో నూరి బిళ్ళ చేసి పుటము బెట్టి దానిలో నాలుగువవంతు గంధకము చేర్చి నిమ్మపండ్ల రసముతో నూరి, పుటము బెట్టిన భస్మమగును.

దానిని నిమ్మపళ్ళ రసముతో నూరి 7 పుటములు వేసిన పరిశుద్ధముగ భస్మమగును, త్రిఫలచూర్ణము, త్రికటక చూర్ణములు కలిపి పూటకు 2 మొదలు 4 గుంజల ఎత్తువరకు సే ించు చుండిన పాండువు, పైత్యభ్రమ, ఉబ్బు, జ్వరము, క్షయ, వాతము, ప్రమేహము, కుష్టు ివినిని హరింప జేయును, బలమును గలిగించును.

ిరజాజి పుష్పము :- **Double jasmine.**సం. నెపాలీ, శ్రీమతీ, వనమల్లికా, సన్నని మొగ్గలు, చిన్న పుష్పములు ిస్తారముగా పూయును. సువాసనగ నుండును, వేడి జేయును; పైత్యమును హెచ్చించును; ధరించిన మనోహరముగ నుండును; వాతము, శ్లేష్మమును హరించును, కాంతినిచ్చును; మన్మథోద్రేకము గలుగజేయును, తల వెండ్రుకలకు బల ిచ్చును.

ిరజాజి పుష్పసవము:- **Double jasmine wine.**కొంచెము కాక జేయును; అగ్నిదీప్తిని, కాంతిని ఇచ్చును; ఆహారమును జీర్ణము జేయును.

ిరిగి చెట్టు:- నక్కెర చెట్టు చూడుడు.

ిలేపియను గంజి :-**A kind of gruel or cunjee.**ఒక భాగము బియ్యము, 4 భాగములు నీళ్ళుగలిపి ిగులు మెతుకులుండునటుల పాకము జేసినది ిలేపి యనబడును.

ఇది మనోహరముగా నుండును. వాతపిత్త శ్లేష్మములను, అనులోమ వాతమును హరించును; తృప్తి నిచ్చును; వ్రణములను, నేత్రరోగములను మాన్పును; నీరసులకు బలముగలుగ జేయును; ఆరోగ్యము నిచ్చును; ఆకలిని, జీర్ణశక్తిని గలుగజేయును; గ్రహణి రోగము నణచును; చెమట బుట్టించును.

ిళాంబికాయలు:- **Averrhoa carambola, A. Bilimba.** సం. కర్మ రంగ, కారుకా, హిం. కమరక్. ివినిని కమరక్ కాయలనియు బిలంబి కాయలనియు అందురు. యీ కాయలు నాలుగు పలుకలుగా కోణములు గలిగి మద్దికాయలకన్న చాలా పెద్ద ిగ నుండును.

కాయంతయు నీరు గలిగి పుల్లగనుండును, యీ కాయలను పప్పులలోను కూరలలోను వేసుకొందురు; చలువ జేసి ఆర్చును; పొట్టకు బలంిచ్చును; ఆకలి బుట్టించును; దీని పండ్ల రసముతో పానకము(Syrup)జేసి జ్వరములో చల్లదనము జేయుటకు యిచ్చెదురు. యీ పండ్లు దినిన జబ్బు జేయును; దగ్గు దెచ్చును. దీనికి ిరుగుడు గసగసాలు.

ిషకంటకాలు:- అడం జీలకర్ర చూడుడు.

ిషబొద్ది:- దీనినే చిటిబొద్దియని పాఠయని అందురు. కాఠచెట్టు చూడుడు.

ిషమంగలపు చెట్టు:- Crinum asiaticum. C. Deflexum Eng. Poison bulb.సం. ిషమండల, సుదర్శన, హిం. చిందార్. దీనిని ిషమంగలి యనియు లక్ష్మీనారాయణ చెట్టననియు కేసరీ చెట్టనియు నందురు. దీని యాకులు కోలగా మృదువుగా నుండును;

కొద్ది చేదుగ నుండును, దీని పువ్వులు తెల్లగ నుండును. దీని యాకు రసము యిచ్చిన వాంతి జేయును. దీనియాకు నూరి కొద్దిగా ఆముదములో గలిపి వెచ్చజేసి కట్టిన గోరుచుట్టు మొదలగు కాలి చేతి వ్రేళ్ళ కొనలయందయ్యెడు పుండ్లు, నొప్పి, కనుపుజేష్టలు, మాదలు, రాచపుండ్లు ీనిని హరించును.

ఆకురసము చెంలో పోసిన చెంలో పోటు, చీము కారుట, కడుపునొప్పి మానును. దీని వేరు నమలినను ఆకు పసరును ్రంగినను బాగుగ వమనము లగును.

యుద్ధమున బాణములు కొసల నంటించెడు ిషమువలన గలిగెడు రోగమును పోగొట్టును. దీని యాకును మాడ్చి పుండుీద వేసి కట్టిన నది మానును.

ిషముష్టి చెట్టు:- ముషిణి చెట్టు చూడుడు.

ిష్ణుక్రాంత చెట్టు:- Evolvulus aisinoides.సం. ిష్ణుక్రాంతి, నీలపుష్పి, హిం. కోయల్. సన్నని ఆకులుగల నేలప్రాకెడు చిన్న తీగె, నీలవర్ణముగల చిన్నపుష్పములు పూయును. దీనిలో తెల్లపుష్పములుగల జాతికూడ గలదు.

దీని కషాయము పైత్య కఫ జ్వరములను, పురాణ అంతర్గత జ్వరములను, ఉబ్బును బోగొట్టును. మూత్ర ిరేచనములను జారిచేయును. మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు.

దీని యెండించిన ఆకుల పొగ బుచ్చుకొనిన ఒగర్పు గలదగ్గు (Bronchitis) ఉబ్బసపుదగ్గు (Asthma)నిమ్మళించును.

ిసిరిన వాయువు :- Air or wind created by fanning. పంకా, ిసనకర్ర మొదలగు వానివలన, గలిగిన వాయువు శ్రమ, శోష, చెమట, ిదాహము, మూర్ఛ ీనినణచును; నిద్ర దెచ్చును; ప్రీతి, సుఖము గలుగ జేయును; పైత్యము నణచును; ీర్యవృద్ధి జేయును.

ిస్కీ:- Whisky. ఈ సారాయి యూరపు సారాయిల నన్నిటిలోను మంచిది; వేడిజేయును; వాతమును హరించును; మూత్రమును అధిక పరచును; దగ్గును శంపజేయును. మంచి జీర్ణశక్తిని గలుగ జేయును, మరియు బ్రాందియొక్క గుణములు గలిగియుండును.

వృత్తరేణి చెట్టు:- ఉత్తరేణి చెట్టు చూడుడు.

వృద్ధ దారు :- Lettsomia nervosa, Argyreia speciosa, Eng, Elephant creeper. సం. వృద్ధారా. ఇందు జీర్ణదారు అని మరియొక భేదము గలదు.

దీనికి హిం. జీర్ణదారు, అజరా, హిం. కాలాంధారా, వృద్ధదారు పెద్ద ఆకుల అడుగున నూగుగలిగి తెల్లగ మొఖమల్ రంగుగల తీగె. యిది ిస్తారముగ చెట్లకు ప్రాకియుండును; దీని పువ్వులు తెల్లగ గుత్తులుగుత్తులవలె నుండును. దీనిని సముద్రపాల తీగెయిని, పాలసముద్రపు తీగెయిని యందురు.

దీని ిత్తులను సముద్రపాలిత్తలని, కొక్కితిత్తులని నిఘంటువులు పరిశీలన జేసి స్థిరపరచడమైనది. దీని ఆకులకు ఆముదమురాసి వెచ్చజేసి అడుగువైపున వేసిన గడ్డలను పగులజేయును; దీని వేరు కారము, చేదు, వగరు రుచులుగలిగి యుండును, వేడి జేయును.

దీని వేరు చూర్ణము పాలతోనిచ్చిన తత్వమును మంచికి మార్చును; ఉపదంశరోగములు (సవాయి రోగములు) హరించి బలము జేయును. దీని వేరు చూర్ణమును పిల్లి తేగల రసముతో 7 పర్యాయములు భావన జేసి ఎండించి పూటకు 4 మొదలు 8 అణాల యెత్తు వరకు కరిగించిన వెన్నెతో 1 నెలదినములు సేించిన ీర్యవృద్ధి, పుష్టి, బలము, కాంతి ినిని గలుగ జేయుటయే కాక వయస్సును నిలుపుచు మేధాశక్తిని వృద్ధిపరచును;

కంఠస్వరమును బాగుజేయును. దీని వేరు కషాయము పుచ్చుకొనిన పాండువు, శోభ, ప్రమేహము, వాతము, కఫము, దగ్గు, క్షయ ినిని హరించును. కషాయపు మోతాదు 3 మొదలు 5 తులముల యెత్తువరకు.

మరియు దీని వేరు సమభాగము గల అజామోదాది చూర్ణము కలిపి పుచ్చుకొనుట వలన ఆమవాతము, పార్శ్వవాతము (Hemiplegia)లను హరించును. జీర్ణదారుణకు యివే గుణములు గాని దీనికన్న గుణము తక్కువగ పనిజేయును.

దీని ిత్తులు సముద్రపాల ిత్తులందురు. యీిత్తులు నీళ్ళతో నూరి తీసిన రసముగాని, కషాయముగాని యిచ్చిన గ్రహణి, అతిసార ిరేచనములు కట్టును. మోతాదు 1/2 మొదలు తులమెత్తు వరకు.

వృద్ధి:- రుద్ధి చూడుడు.

వెంట్రుక:- A kind of mungis called veverra ichneumon. దీనిని వెంట్రుక యనియు, భ్రవనియు నందురు. ఇది ముంగీసవలె నుండునుగాని పెద్దతోక గలిగియుడును, దీని మాంసము కార్శ్యరోగము, క్రిిరోగము, వాతము ినిని బోగొట్టును.

వెంట్రుక పాంలకూర :-A kind of sorrel.దీని రసము లేక కషాయము ుక్కిలి వేడిజేయును; వాతమును బోగొట్టును; పైత్యము జేయును; నీరసము దెచ్చును;

చర్మ దోషము, గుల్మము, వ్రణములు, శోష, కాస. ప్రమేహము, నేత్రరోగము ంనిని శాంతింపజేయును. రసపు మోతాదు 3-4 తులముల యెత్తు. కషాయపు మోతాదు పూటకు 3 మొదలు 5 తులముల యెత్తువరకు.

వెండి:- రజితము చూడుడు.

వెండిపళ్ళెము:- Taking food in a silver plate. దీనిలో భోజనము వాతపైత్యములను హరించును; చలువ జేయును; ప్రమేహమును, రాళ్ళుపడెడు మూత్రరోగమును బోగొట్టును; సౌఖ్యకరముగ నుండును; కేశములకు బలంచ్చును, ఆరోగ్యమునిచ్చును.

వెండి వరకు :- Silver leaf.మేహశాంతి, ంర్యవృద్ధి, బలము, ధాతుపుష్టి జేయును; చలువ జేసి యార్చును; మనస్సుకు బలము, సంతోషము నిచ్చును. దోషములను హరించును. దగ్గును, వాపును శంంప జేయును. ప్రేగులకు నష్టము జేయును.

దీనికి ంరుగుడు కతీరా అనగా బాదము చెట్టు జిగురు, దీని లేహ్యములు పుచ్చుకొనినప్పుడు వాని మాత్ర (మోతాదు) ఔషధముపైన చుట్టి పుచ్చుకొననగును.

వెంపలి చెట్టు:- Galega purpurea & Terphrosia P. సం. శరపుంఖ, ప్లీహారి, కాండపుంఖ హిం. సర్‌పుంకా. దీని సమూల కషాయము లేక వేరురసము, వగరు, తీపి రుచి గలిగియుండును, వాతము, గుల్మము, క్రింరోగము, పరిణామశూల, ఉదరరోగమును హరించును.

అగ్ని దీప్తి నిచ్చును. దీని వేరుకషాయము అజీర్ణ ంరేచనములు, అగ్నిమాంద్యము, చెంలో పుండు ంనిని హరించును. రసపు మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు, కషాయము మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తు.

దీని వేరుతో దంతధావనము జేసిన దంతరోగములు హరించును. ఆరోగ్యముగా నుండును. తెల్ల వెంపలి శ్రేష్ఠము.

వెక్కుడు కాయ :- అనగా పెద్ద లేక పిన్న మావేరుల చెట్టుకాయలు, పెద్దమా వేరు చూడుడు.

వెగటుగుణము :- Acerbityr.వెగుటగనుండు వస్తువులు కాంతి, జఠరదీప్తి, జీర్ణశక్తి, బలము ంని నిచ్చును. నీరసమును బోగొట్టును. రక్తమును శుభ్రపరచును; మూత్రమును తెలుపుజేయును.

వెణుతురు చెట్టు:- Capparis-aphylla plant. C.Spinosa & Mimosa cinerea. Eng. Caper. సం. కరీక, వెల్లతరు, హిం. కరిల్, కబ్‌రా. దీనిని వెలుతురు చెట్టు అనియు అందురు. దీని యాకు కూర కారముగ నుండును.

కాక జేయును. దోషములను భేదించును. కఫవాతముల హరించును. ఆకు నూరి కట్టిన వ్రణము, వాపు, ◌షదోషము ◌నిని హరించును. దీని యాకు లేక చెక్కరసము లేక కషాయము చేదు, వగరు, కారము రుచులు గలిగి యుండును. మూత్రాశ్మరి, మలబద్ధము, మూత్రకృఛ్రము, మూత్రదోషము, రక్త◌ రేచనములు ◌నిని హరించును.

దీని వేరు చెక్క చూర్ణం లేక కషాయము క్షయరోగము, హృద్రోగము, శూల, అగ్ని, ఆమవాతము, వాతము, మేహవాతము, తిమ్మెరవాతము, పక్షవాతము, ఉబ్బు ◌నిని హరించును. దీని కషాయముతో కురుపులను, వ్రణములను కడిగిన త్వరగా మానును.

దీని ఆకుపసరు చె◌లోవేసిన పోటు, కురుపులు ◌నిని మాన్పుటయేగాక పురుగులను కూడ చంపును. చూర్ణము మోతాదు 2-3 అణాల యెత్తు. కషాయపు మోతాదు 2-1/2 మొదలు 5 తులముల యెత్తువరకు. దీని పువ్వులు కఫపిత్తముల హరించును.

దీని పుంఢ్లు లేక కాయలు మలమును గట్టిపరచును; శ్లేష్మ పైత్యము జేయును; దీని లేతయాకులు లేక చిగుళ్ళు చలువ జేయును. ◌నిని నలియగొట్టి కండ్లపైన వేసికట్టిన కండ్లకలకలు, ఎరుపులు నివృత్తించును.

దీని యాకులు గుర్రమునకు పెట్టు దానాగింజలతో నప్పుడప్పుడు తరచు పెట్టుచుండిన దాని కడుపులోను, ప్రేగులలోను క్రిములు పుట్టకుండును, గుర్రము బాగుగ నుండును.

వెదరు:-Bambusa arundinacea, Eng. Bamboo.సం. వంశ, వేణు, దీర్ఘగ్రంధి హిం. వేన్, బాంస్. పచ్చి వెదురు యొక్క లేక యాకుల యొక్క కషాయము చేదు, వగరు, తీపి, రుచులు గలిగి యుండును.

చలువ జేయును. కఫము, వాపు, మూత్రకృఛ్రము, రక్తదోషము, తాపము, ప్రమేహము, మూలవ్యాధి, కుష్టు, గుల్మము, శూల, ◌దాహము, జ్వరము,◌నిని పోగొట్టును. ఋతు రక్తమును, ప్రసవస్త్రీల మయిల రక్తమును జారిచేయును; అగ్నిదీప్తినిచ్చును; హృదయమునకు మేలుజేయును.

మోతాదు పూటకు 3 మొదలు 6 తులముల యెత్తు వరకు. వెదురాకు, ◌రియాలు, ఇటుక ముక్కలు కషాయము గాచి యిచ్చినను ప్రసవస్త్రీల మయిలరక్తమును వెడలించును.

మోతాదు 10 తులముల యెత్తు. దీని లేతయాకులలో కొద్దిగా ◌రియాలు, ఉప్పుచేర్చి దంచి తినిపించిన పశువుల ◌ రేచనజాడ్యములు కట్టును.

వెదురుగొమ్ము లేక బోడు:-Young bamboo sprout curry of.లేత వెదురుబోడు తీపి, చేదు గలిగియుండును. దీని కూర ◌ర్యమునకు వేడినిచ్చును; రుచిబుట్టించును, జఠరదీప్తినిచ్చును; మలమూత్రములను గా◌ంచును; కఫమును, ప్రమేహమును అణచును.

వాతపైత్యములను, జ్వరమును, ◌దాహమును, నీరసమును, క్రి◌ రోగమును, కడుపుబ్బును గలుగజేయును, అపథ్య మైనది.

దీనికి ◌రుగుళ్ళు 1 ఆవాలచూర్ణము, 2 మోదుగక్షారము. వెదురు బోడు దంచి దాని రసము పురుగులు గల వ్రణముపైన పోసి ఆ ముద్దవేసి కట్టి అందులోని పురుగురులు చచ్చును.

వెదురు బియ్యము:- Bambusa arundinacea, Eng.Rice or seeds of bamboo tree.సం. వేణుయవ, వేణుబీజ, హిం.., బాంస్‌కెచావల్.

దీని అన్నము తీపి, వగరు రుచిగ నుండును. కాక జేయును; ీర్యమునకు వేడినిచ్చును, దేహకాక నణచును. వాతము, పైత్యము, వాతపైత్యము, మేహము, క్రిిరోగము, ిషము ీనిని బోగొట్టును; కాంతి నిచ్చును.

వెన్న క్రొత్తది:- Fresh butter. తీపి, కొద్దిగ వగరు, పులుపు రుచులు గలిగి యుండును. చలువ జేయును. కాంతి, ీర్యవృద్ధి, బలము, జఠర పుష్టి ీని నిచ్చును;

వాతపైత్యము, క్షయ, మూలశంక, గ్రహణి, సంగ్రహణి రోగము, రక్తపైత్యము, దగ్గు, వ్రణములు, గాయములు ీనిని మాన్పును. బాలురకు, వృద్ధులకు మంచిది; కన్నులకు చలువ జేయును. యౌవనమును నిలుపును; వెన్నలో పంచదార కలిపి పుచ్చుకొనుచుండిన అధికమైన ీర్యవృద్ధి, బలము నిచ్చును.

హృదయమునకు బలము జేయును. కఫము, అగ్నిమాంద్యము జేయును. ఆకలిని బోగొట్టును. దీనికి ిరుగుళ్ళు వెన్న సామాన్య గుణము చూడుడు.

వెన్న పచ్చిపాలతో తీసినది:-Butter obtained from unboiled milk.సంగ్రహణి రోగము, రక్తపైత్యము, నేత్రరోగము ీనిని జయించును; కఫమును బెంచును. దీనికి ిరుగుళ్ళు వెన్న సామాన్య గుణము చూడుడు.

వెన్న ప్రాతగిలినది:- Butter old.ఉప్పు, వగరు, పులుపు రుచులు గలిగి యుండును, చర్ది, మూలశంక ీనిని బుట్టించును. గురుత్వముగ నుండును. కండ్లకు మేలు జేయును, శిరస్సునకు బలిిచ్చును.

వెన్న పుచ్చుకొనెడు క్రమము:- Mode of eating butter in different seasons. ఆవువెన్నను గ్రీష్మఋతువున శర్కరతోడను, వర్షఋతువున పంచకోలముల చూర్ణము తోడను, శరదృతువున యవల పేలపు పిండితోడను, హేమంత ఋతువున సైంధవ లవణము తోడను, శిశిర ఋతువున పిప్పళ్ళ చూర్ణము తోడను, వసంత ఋతువున శొంఠి, గజ పిప్పళ్ళ చూర్ణము తోడను ప్రాత: కాలమున బుచ్చుకొనిన ఆయురారోగ్య వృద్ధిని, బలమును ఇచ్చును, వయస్సును నిలుపును.

వెన్న వర్జింపవలసినవారు:- Those who should not eat butter. కఫరోగము, కుష్టు, ఉదరరోగము, మూర్ఛ, వాంతి, శిరోవ్యాధి, ఉబ్బు, జ్వరము, పాండువు ఈ రోగములు గలవారు వెన్న బుచ్చుకొనగూడదు.

వెన్న వెదురు కూర :-A kind of ground herb.సం. చీరికా, భక్తికా, పూరీ. దీనిని నాగేటి చాలు కూరయని యందురు. దీని కూర వండుకుని తిందురు.

రుచిగా నుండును కఫమును, నేత్రరోగమును, క్రిిరోగమును గొట్టును, మేహశాంతి, పైత్యశాంతి జేయును; పథ్యమైనది. దీని ిత్తులు మేహశాంతి జేయును. ీర్యవృద్ధి, పుష్టినిచ్చును.

వెన్న సామాన్యగుణము:- Butter generally.సం. నరినీత, హిం.., నౌని. వేడిజేసి చలువజేయును; దేహతత్వమును సౌమ్యపరచును. నీరు పెట్టును; పొడిదగ్గు, గజ్జి ంనిని మాన్పును; బుద్ధికి బలంుచ్చును; శరీరము. రొమ్ము ఆరిపోయిన రోగులకు మేలుజేయును;

గ్రహణిని పోగొట్టును; గుండెలకు బలము జేయును; దేహపుష్టి, ంర్యవృద్ధి, బలము, ంరేచనబద్ధము జేయును, సర్వమును శుభ్రపరచును; కఠిన వస్తువులను ప్రేగులనుండి తీసివేయును. పైన పూయుట వలన శరీరమునకు రంగుదెచ్చును; మృదువు పరచును;

అంతముగా దినిన పొట్టను జెరచును; వాత తత్వముల వారికి ఆకలి మందగింప జేయును. దీనికి ంరుగుళ్ళు 1 తేనె, 2 చెరుకు రసము,3 అల్లపు మురబ్బా, 4 పంచదార, 5 ఉప్పు.

వెన్నెల గుణము :- Moonlight. మనోహరముగ, ఆనందముగ, సంతోషముగ నుండును. రక్తపైత్యమును, తాపమును శంంప జేయును; మలబద్ధము జేయును; నేత్రరోగములను పోగొట్టును; రాత్రివేళ చంద్రుని నిబ్బరముగ తరచు చూచుచుండిన దృష్టి బలము తగ్గును; నేత్రములకు జబ్బుచేయును.

వెన్నెలపులుగు:- జీవం జీవకమును పక్షిమాంసము చూడుడు.

వెయిదంతాలంను :- A kind of fish.దీనిని చారంనని యందురు. దీని మాంసమురుచిగ నుండును; బలము జేయును; ఆమమును త్రిదోషములను శీఘ్రముగ బోగొట్టును.

వెరడాపు ధాన్యము:- ఎరడాపు ధాన్యము చూడుడు.

వెర్రికుసుమ:- బలురక్కెస చెట్టు చూడుడు.

వెర్రిచాత రాశి :- Pharnaceum mollugo-wild sort. దీని యాకు రసము పొట్టకు బలము జేయును. ంరేచనము గాంంచును; ఋతురక్తమును జారిచేయును. దీని యాకు నూరి కట్టిన వ్రణములను మాన్పును. రసపు మోతాదు 3-4 తులముల యెత్తు.

వెర్రిచెరుకు:- Wild sugarcane.కొంచెముప్పగా, చేదుగా, వగరుగ నుండును. కఫమును గొట్టును; గర్భస్రావమును గలుగజేయును; వెర్రికుక్క ంషమును బోగొట్టును.

వెర్రిపాల:- మనుబాల చూడుడు.

వెర్రిపుచ్చ తీగె, కాయ :-Citruilus colocynthis. Eng. Indian colocynth or bitter apple.సం. ఇంద్రవారుణి, గజఛిర్భిట. హిం.,ఇంద్రాయన్. దీనిని ఏటిపుచ్చచెట్టనియు, చేదుపుచ్చచెట్టు అనియు, పెద్ద పాపరనీయు యందురు.

దీని యాకు పసరు పైన పూయుటవలన వాతపునొప్పులు హరించును. దీనికాయలు ముక్కలుగా కోసి ఉప్పులో నూరి వేసి ఎండించి చూర్ణించి లోనికిచ్చిన ఉదరములు, కడుపులో బల్లలు, కార్జము, ప్లీహము, సెగరోగము, గుల్మలు, శూలలు హరించును; ిరేచనము జేయును.

దీని వేరు చూర్ణము జేసి నస్యము జేసిన శిరోరోగములు హరించును; దీని కాయలోని గుంజు ఎండించి చేసిన చూర్ణము గాఢిరేచనము చేయును; మూర్ఛ, ిచారపు పిచ్చి, ప్రాలుమాలిక, ఉబ్బు, ఉదరము, క్రిిరోగము ీనిని జయించును. మోతాదు 4 మొదలు 10 గోధుమ గింజల యెత్తువరకు.

దీని అరఖు (Tincture)ఆమవాతము (Gout), వాతపు నొప్పులు, దారుణపు తలనొప్పి, పక్షవాతము ీనిని హరించును, మోతాదు పూటకు 15 చుక్కల చొప్పున దినమునకు రెండుపూటల నియ్యనగును. దీని కాయ గర్భాశయము (Uterus), ీద పనిచేయును. అనగా దానికి వేడిపుట్టించును.

దీని పొగబట్టిన ఋతురక్తమును జారీ యగును. కాయకు సన్నని రంధ్రము చేసి దానిగుండ కొన్ని ిరియాలు దూర్చి, రంధ్రము మూసి దానికి చీలమన్ను ఇచ్చి పొయ్యి స ీపమున గొయ్యిత్రివ్వి యందులో కాయనుంచి వేడి బూడిద పైన బోయుచు కొన్నిదినములుంచి యావెనుక నాిరియాలను దీసి యెండించి యుంచి వానిని ిరేచనౌషధముగ వాడవచ్చును.

ఈ గింజలు గర్భములోని వాతమును వెడలించును; ిరేచనము జేయును. ిరియములకు మారుగా రేవల్చిన్ని దుంపను కాయలో నుంచి పైప్రకారము చేసి పైనచెప్పిన పనులకు వాడవచ్చును.

మూత్రము పుట్టినపుడును, మూత్రబద్ధమందును (In suppression and repression of urine)దీని కాయతొక్క, రేవల్చిన్ని సమపాళ్ళుగ తీసి చూర్ణించి వాడతగియుండును, మోతాదుగుంజు చూర్ణమువలెనే.

వెలగ కాయ :- Wood apple unripened. వగరు, పులుపు, తీపి రుచులు గలది; నాలుక బెరడు కట్టును; చలువజేసి యార్చును; రుచి బుట్టించును; హృదయమునకు, పొట్టకు బలము జేయును; సంతోషిచ్చును;

దీని గుంజు రసము పుక్కిళించిన పండ్లకు బలము జేయును. నోటిలోని చర్మిపొక్కులు, నోటిపూత మానును; తినిన ఆకలి బుట్టించును; దాహము తీర్చును; వాతపైత్యము, గ్రహణి, సంగ్రహణి, ీని నణచును; కడుపు బిగబట్టును; కంఠము బొంగురు బారజేయును;

కంఠ రోగమును దెచ్చును; క్రిిరోగమును బుట్టించును; మలబద్ధమును, త్రిదోషములను జేయును; దీనికి ిరుగుళ్ళు 1 తేనె, 2 కాక పదార్థములు, 3 కాకౌషధములు.

వెలగచిగుళ్ళు:- Tender leaves or wood apple tree.ీనికషాయము లేక రసము సువాసనగ, చేదుగ, వగరుగ నుండును; ిరేచనబద్ధము జేయును; కడుపుబ్బు, చర్ది, వాంతి, ఎక్కిళ్ళు ీనిని హరించును.

వెలగాకు రసములో తేనెగలిపి యిచ్చిన వాంతులు కట్టును. ికారము తగ్గును. మోతాదు పూటకు 2 మొదలు 3 తులముల యెత్తువరకు.

వెలగ చెట్టు:-Feronia Elephantum. Eng. Wood apple tree.సం. కపిత్థ, గంధపత్ర, హిం., కైథ్. వెలగాకు రసము వాంతి, అతిసారము, ఎక్కిళ్ళు ీనిని కట్టును. దీని మాను లేక వేరు చెక్క లేక కాయచిప్పను కలితో గంధముతీసి కనురెప్పలపైన, కణతలపైన, నొసటిపైన పూసిన నిద్రపట్టని వారికి నిద్రపట్టును.

దీని జిగురు గ్రహణిని కట్టును. తత్వమును మృదువు పరచును; దీనిని నీళ్ళలో గలిపి నియ్యనగును. ఆకురసము పొట్టకు సత్తువ జేయును; జీర్ణశక్తి నిచ్చును; పొట్టలోని వాతములను హరించును; బిడ్డల అజీర్ణమును పోగొట్టును; ేరేచనము కట్టును.

రసము యొక్క మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు. ఆకును తలకువేసి కట్టిన తలనొప్పి, పోటు నయమగును; ఆకును ప్రక్క ీద ఒత్తుగ పరచి అందుపైన రోగిని పరుండ బెట్టిన జ్వరతాపమణగును; పైత్యమును హరించును; మంచి నిద్ర దెచ్చును.

వెలగ చెట్టు నీడ:- Shade of do.ఊపిరిగొట్టు నొప్పి, అనాహమనగా మలమూత్ర ద్వారముల బుట్టెడు శూల ీనిని బోగొట్టును; బల ిచ్చును, ిషమును, శ్లష్మవాతములను హరించును.

వెలగపండు:- Fruit of do.పుల్లగ, తియ్యగ, కొద్ది వగరు గలిగి యుండును. త్రిదోషహరమయినది. కఫము, పైత్యరోగము, ఊపిరిగొట్టు నొప్పి, గ్రహణి, చర్ది, ఎక్కిళ్ళు, శూల, అగ్నిమాంద్యము, ికారము, మూలవ్యాధి, శ్వాస, కాసలు, అరుచి, శ్రమ, అలసట వలన గలిగిన నీరసము, వమనము, ిషము, దాహము ీని నణచును, రుచి బుట్టించును.

ిక్కిలి మేహశాంతి, పైత్యశాంతి జేయును. ిక్కిలి పథ్యమయినది. ిత్తనములు దీని వైచి శర్కర గలిపి పుచ్చు కొన దగియుండును. దీని ిత్తనములు అలస్యముగా జీర్ణమగును. గుండెలకు, గొంతుకకు నష్టము జేయును.

శూలదెచ్చును దీనికి ిరుగుళ్ళు 1 శర్కర, 2 వేపగింజలు, 3 పెద్దసోపు. వెలగ పండ్లలోని గింజలు ఎండించి చూర్ణము జేసి శర్కర గలిపి పుచ్చుకొనిన ీర్యవృద్ధి జేయును, యీ పండు గుంజుతో తయారు చేసిన చారు మేహశాంతి, పైత్యశాంతి జేయును.

పథ్యమైనది. యీ పండుగుంజు బెల్లము తగుమాత్రము గలిపి అందు కొద్దిగా యాలక్కాయల చూర్ణము గలిపి చేసిన పచ్చడి ిక్కిలి రుచిగనుండును. అరుచిని బోగొట్టును. త్రిదోషహరమయినది.

వెలగ పండ్ల పానకము:- Sherbet of fruit of do.శొంఠి కషాయము కాచి, బెల్లము, పిల్లిపీచలవేళ్ళు, ిరియాలు ఇ ి చల్లతో నూరి వడియపోసి యందులో శొంఠి కషాయము కలిపి యి ి యన్నియు వెలగపండ్ల పానకములో కలిపి కాచి కొద్దికొద్దిగ పుచ్చుకొను చుండిన దాహము, కడుపుబ్బు, శ్వాస, కాస ీనిని హరించును. స్త్రీలకు పాలుపడును.

వెలమసంధి:- Leca hirta.సం. కాకజంఘా, పారావతపది హిం.. , కాకజంఘా, మసి. యిది ఏటా లేచెడు చిన్నచెట్టు. దీని ఆకులు ఒక దానికొకటి ఎదురుగా నాలుగు వైపుల వేయును. ఆకుల మొదలున సన్నని మొగ్గలుండును. కొద్దిగ నూగుండును.

దీని సమూల రసము లేక కషాయము చేదుగ, వగరుగ నుండును. శ్లేష్మ పైత్యము, పైత్యము. ఃషమ జ్వరము, ఃషము, క్రిఃు, అజీర్ణము, రక్తపైత్యము, కఫము, జ్వరము ంనిని హరించును. క్షయ రోగములకు మేలు జేయును. దీని రసము చెంలో పోసిన చెముడు తగ్గును.

ఆకు నూరి కట్టిన గాయములు కురుపులు మానును. రసపు మోతాదు పూటకు 2-5 తులముల యెత్తు, కషాయపు మోతాదు2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు.

వెలిగారము:- Sodi biboras. Eng. Borax or biborate of sodium.సం. టకణక్షార, లోహద్రాం, హిం., సుహాగా. దీనిని టంకణ క్షారమనియు నందురు. అగ్నిదీప్తినిచ్చును; కఫము, శూల, జ్వరము, గుల్మము, వాతము, పైత్యము, అతిసారము, కాస, శ్వాస, అపస్మారము, తాపము ంనిని బోగొట్టును; మూత్రము గాంచును;

దేహములోని మలముల వెడలించును. ఉదరము, మూత్రకృఛ్రము ంనిని హరించును; శీఘ్రప్రసనము గాంచును; నేత్రరోగములను మాన్పును. దుష్టద్రవకూటమును కరగించును, నీరు జేయును; దీనిని పొంగించి వాడుదురు.

మోతాదు పూటకు1 మొదలు 5 చిన్నముల యెత్తు వరకు, సుమారు వరహాయెత్తు పొంగించిన వెలగారమును సుమారు ఒక ఔన్సు తేనెతో చూర్ణము చేసి కలిపి వ్రేలితో దినమునకు రెండుమూడు మార్లు పూసిన బిడ్డకు నోటిలోనగు పొక్కులు, పుండు (Aphthoe or thrush)నయమగును.

క్షయ, జ్వరము మొదలగు వ్యాధులలో పెద్దవారికి నాలుకంుదనగు పగుళ్ళకు ఒక ఔన్సు తేనెలో రెండు వరహాలయెత్తు వెలిగారపుచూర్ణమును ఎనిఃుది ఔన్సు నీళ్ళలో గలిపి పుక్కిళించు చుండిన నోటిరసపు పట్టు పుండుమానును.

ఒక ఔన్సు నీళ్ళలో ఒక వరహా యెత్తు వెలిగారమును గలిపి బిడ్డకు పాలిచ్చిన వెనుకను, పాలియ్యక ముందును చనుమొనలకు పూయుచుండిన వానిపై నుండు పగుళ్ళు మానును. లేదా అరఔన్సు నేతితో వరహాయెత్తు వెలిగారపు చూర్ణము కలిపి పూయుచుండిన చనుమొనలపైన పగుళ్ళు నయమగును.

ఆ నేతిని పుండ్లై నొప్పిగల మూలమునకు పూసిన నది మానును. లింగము యోని ంని మంట, తాపము, గుల ంనికి తులముపావు వెలిగారమును ఎనిఃుది ఔన్సు నీళ్ళలో గలిపి ప్రయోగించిన నయమగును.

పురుషులకు ఆ నీళ్ళతో తడిపిన గుడ్డ లింగముపైన వేయవలెను. స్త్రీలకు యోనిలో పిచికారి(Injection)చేయవలెను; మంట, తాపము, గుల నయమగును.

పొంగించిన వెలిగారమున్ను దాల్చిని చెక్క చూర్ణమున్ను సమభాగముగ గలిపి పూటకు బేడెత్తు చొప్పున వేడి నీళ్ళతో స్త్రీలకు ఋతువు కాకముందు వారము దినములు ముందునుండి యిచ్చుచుండిన ఋతువు జారీ అయిపోవును.

గర్భిణులు చాలసేపు ప్రసవము కాలేక నుండునపుడును (In prolonged or tedious labours)గర్భస్రావములో పిండము త్వరగా పడికోకుండ నుండునపుడును అర వరహాయెత్తు వెలిగారపు

చూర్ణమును 10 గోధుమ గింజల యెత్తు దాల్చిన చెక్క చూర్ణమును కొద్దిగ వేడి గంజిలో గలిపి ప్రతిగంటకు లేక రెండుగంటల కొకసారి నిచ్చిన ప్రసవమగును, పిండము పడిపోవును.

పైన జెప్పిన మోతాదులు 3 లేక 4 మార్లకంటె అధిక ియ్యకూడదు. పైన జెప్పినట్లు ప్రసవాయసమును వచ్చు ఈడ్పువాతము, వణుకు (Convulsions attendant on labours)ిని కియ్యవచ్చును. 10 గోధుమగింజల యెత్తు దాల్చిన చెక్క చూర్ణమును గలిపి దినమునకు మూడుసార్లు చొప్పున నిచ్చిన ఋతుబద్ధము, క్రమము తప్పి అగు ఋతురక్తస్రావము, పురాణ యోనిరోగములు నివారణమగును.

వెలిగారము, గంధకము, కాచు ిని చూర్ణము ఒక్కొక్కటి వరహాయెత్తు, ఒక ఔన్సు పందిక్రొవ్వు లేక నేతిలో లేక వేసలైనులో గలిపి వ్రణములు, పుండ్లపైన లాస్త్రీవలె వేసిన శీఘ్రముగనం మానును. గజ్జి, చిడుముకు కూడా రాసిన నయమగును. ప్రసవ కాలము రాని గర్భిణీ స్త్రీలకు వెలిగారము లోపలి కియ్యాకూడదు; ఇచ్చిన గర్భస్రావము గలుగును.

వెలిదామర:-White lotus. పుండరీకము చూడుడు.

వెలిసెపిట్ట మాంసము :-Francoline patridge flesh of. దీని నేకపింజలం పిట్ట అని యందురు. దీని మాంసము రుచిగా నుండును. అగ్నిదీప్తినిచ్చును. కాస, శ్వాస, క్షయ, జ్వరము, గాయము, వ్రణముల యందు పథ్యముగా నుండును.

వెలుగు బంటి:- ఎలుగుబంటి మాంసము చూడుడు.

వెలుతురు చెట్టు:- వెణుతురు చెట్టు చూడుడు.

వెల్లులి:- Allium sativum. Eng.Garlic.సం. లశున, రసోన హిం., అశున, లహసన్. దీని రసము కారముగ నుండును. కాక జేయును; ఆర్చును.

దీనిని లోపలికి పుచ్చుకొనిన ిక్కిలి కాక జేయును; కఫము, శ్లేష్మము, వాతము, సూతికరోగము, సన్నిపాతము, దేహమంతయు చల్లబడేడు మహావాతము, పురాణజ్వరము, వాతపు నొప్పులు, కీళ్ళనొప్పులు, పక్షవాతము, ఊపిరిగొట్టునొప్పి, శూల, అగ్నిమాంద్యము, అజీర్ణము,

కడుపు నొప్పి, ఉబ్బు, బల్ల, గుల్మము, మూలవ్యాధి, శ్వాస, కాస, క్రిు, కుష్టు, క్షయ, అరుచి, హృద్రోగము, ఉబ్బసదగ్గు(Asthma), సర్వాంగవాతము (general paralysis), ఆమవాతము (Rheumatism), మలుగునొప్పి (Sciatica), పరాకు,

తలనరముల రోగములు, వగర్పుగల దగ్గు (Bronchitis), నడుము మొదలు కాళ్ళవరకు నుండు నొప్పులు, దేహము పచ్చబారజేయు జ్వరము ినిని బోగొట్టును; ిరిగిన యవయవముల నతుకగొను జేయును; అగ్నిదీప్తిని, కాంతిని, బలమును, తేలికను ఇచ్చును.

ిర్యవృద్ధి, ఆయుర్వృద్ధి ిని నిచ్చును; దీపనకారి (Stimulant), దుష్టరక్తమును, దుష్టద్రవ కూటమును కరిగించును; ిడగొట్టును; పొట్టకు బలము జేయును; కడుపులోని వాతమును వెడలించును;

మూత్రము, ఋతురక్తమును, చెమట ◌ినిని శుభ్రపరచును మూత్రమును, ఋతురక్తమును జారీ చేయును. చెమట పుట్టించును. ◌రేచనకారి, శరీర తత్వమును మార్చును. నరముల రోగములను (Nervous affections)పోగొట్టును.

చెడుగాలి, చెడునీరు ◌ిని దుర్గుణములను ◌రుచును. కంఠ స్వరమును బాగు చేయును, దీనిని సిరకా (venegar)లో ఊరబెట్టి తినిన మేకు జేయును. మాంసము కొద్దిగ దినెడువారి దేహమునకు బలము. ప్రాణమునకు సత్తువ జేయును. గురుత్వ పదార్థములతో వండి తినిన వానిని జీర్ణము జేయును.

చేతులు, కాళ్ళు వణకెడు రోగమును పోగొట్టును. మూత్రపు సంచి (Bladder)లో పుట్టు రాతిని కరగించును. సర్ప◌షము, వెర్రికుక్క ◌షము ◌ినిని ◌రుచును. సదా ◌ినిని తినుచుండిన వెంట్రుకలు తెల్లబడక యుండును.

కూరలలో వేసివండి తినిన స్త్రీలకు పాలు బడజేయును. అంజూరు, అక్రోటుతో తినిన ◌షమును ◌రుచును. వెల్లుల్లిపాయలను మేకపాలతో వండి నేతిలో దోరగ వేయించి తేనెతో లేహ్యము జేసి పుచ్చుకొనిన ◌క్కిలి ధాతుపుష్టి జేయును.

వాతపు, మేహవాతపు నొప్పులను హరించును. వెల్లుల్లిపాయల రసముగాని, వెల్లుల్లిపాయలు వేసి కాచిన నూనె గాని చె◌లో బోసిన చెముడు, చె◌నొప్పి మానును. వెల్లుల్లిపాయలలో పసుపు వేసి నూరి దేహమునకు పూసిన పక్షవాతము, ఇతర వాతములు, దేహము చలువకమ్ముట నివృత్తించును.

వెల్లుల్లిపాయలు నూరి కట్టిన గోరుచుట్టు, కణుపుజేష్ట, మడమశూల, గడ్డలు మొదలైన◌ హరించును. ◌షమును పీల్చుటలో నిది చింతామణి వంటిది. ఒంటిరేక వెల్లుల్లిపాయను రెండుముక్కలుగ కోసి ఒక ముక్కను పాముగరిచిన చోట నంటించిన ◌షమును హరించును.

వెల్లుల్లిపాయలు నూరి పూసిన గుదస్థానమున బుట్టెడు దురద నివారణ మగును. పచ్చి వెల్లుల్లిపాయలు తినిన బహుమూత్రము కట్టును.

మోతాదు పూటకు 1 రేక మొదలు 8 రేకలచొప్పున క్రమక్రమముగ వృద్ధిజేసి దినమునకు రెండు పూటలను పుచ్చుకొననగును. వెల్లుల్లిపాయలు నూరి వంటికి బూసిన యెండు చిడుము నివృత్తించును.

◌ినిని వేడి బూడిద (కుమ్ములో) నుంచి యుడికించి తినిన మూలవ్యాధి మానును. ◌ినిని న◌లిన నోటి దుర్గంధము హరించును. ◌ిని పొట్టు (పొప్పర) కాల్చిన మసిలో జయతూన్ నూనె (Olive oil)లో గలిపి తలకు పట్టించిన వెండ్రుకలు వంకరగా (సుళ్ళు సుళ్ళుగా) నుండును.

◌ిని తైలమును జ్వరము, వాతము మొదలగు రోగములు గలవారికిచ్చిన న◌ హరించును. దీని రసము లోపలికిచ్చు మోతాదు పావుతులము మొదలు తులము వరకు.

దీని రసము వంటిపైన బూసిన చర్మము ఎర్రబడును వెల్లుల్లిపాయలు నూరి పొత్తికడుపునకు పట్టించిన మూత్రికోశపు బలహీనము వలన గలిగిన మూత్రబద్ధము నివారణమగును.

ీనిని నూరి సిరకా గలిపి పట్టువేసిన గొంతుకలో పుండగుటచే సడలిన గొంతుకను (Relaxed sore throat), సడలిన (వదులైన) మాటలాడుటలో కదులు గొంతుక నరములను బిగదీసి బాగుచేయును.

ీని చమురు వెంౖడుకలకు పూయు చుండిన నెరియకుండును. చలికాలములో ీనిని తినుచుండిన వాత మేహవాతపు నొప్పులు, నరములనొప్పులు (Neuralgia)రాకుండ నాపును. ఆవనూనెలో వెల్లుల్లిపాయలు వేసి కాచి యా నూనె పూసిన గజ్జి, చిడుము మానును.

ౖవణములలోని పురుగులు చచ్చును. వెల్లుల్లి రసము పూసిన లేక వెల్లుల్లి పాయలను ఉప్పుతో నూరి కట్టిన కవుకుదెబ్బలు, బొప్పి, గాయములు ీని నొప్పి తీయును మానును. వెల్లుల్లిపాయలు నూరి కట్టిన వాత మేహవాత నొప్పులు, నరముల నొప్పులు(Neuralgia), కీళ్ళనొప్పులు, ఆమవాతపునొప్పి (Gout)ీనిని హరించును.

ీనిదండ మెడలో కట్టిన బిడ్డల ఉక్కిసదగ్గు (Hooping cough) నయమగును. ీని రసమును వేడి నీళ్ళలో వేసి ౖతాగించిన ఉబ్బసదగ్గు నిమ్మళించును. వాతము, వాతపునొప్పులు, పక్షవాతము గలరోగులు ీనికూర వండిగాని, మరి యేంధమునవైన గాని తినుచుండిన మేలుజేయును, ీని రసము తలకు పూసిన పేలుచచ్చును.

ీనిని నూరి కణతలకు పట్టువేసిన దారుణమైన తలనొప్పి, ఒంటి పార్శ్వపు నొప్పి నయమగును. ఒంటిరేక వెల్లుల్లిపాయ పామును చంపును. దీని దగ్గరకు పాములు చేరవు. వెల్లుల్లియొక్క దుర్గుణములు ుక్కిలి కాక జేయును. రక్తపైత్యమును బుట్టించును.

రక్తమును దహించును. కండ్లు, నల్లదబ్బ (Spleen) ౖపేగులు, గర్భణీస్త్రీల యొక్క గర్భము ీనికి హానిజేయును. మూలవ్యాధి, ౖగహణి, రక్త ిరేచనములు, రక్తవమనము, రక్తకాస, పైత్యము ీనిని హెచ్చించును. రక్త ౖపవాహమునకు వేగము బుట్టించును.

కాకతత్వము గలవారి దేహమును కృశింపజేయును. దాహము బుట్టించును. దీనికి ిరుగుళ్ళు 1 నెయ్యి, 2 దానిమ్మకాయ రసము, 3 పులుసు, 4 పాలు, 5 బాదము నూనె, 6 ఉప్పుతో నీళ్ళు పోసి వండుట.

ఎల్లుల్లియాకు కూర :- Curry of leaves of do.పైత్యము, కాక జేయును. శూల నణచును. అగ్నిదీప్తినిచ్చును. శ్లేష్మమును హరించును. ిరేచనబద్ధము జేయును.

వేగిస చెట్టు:- Pterocarpus marsupium, P,Indicus. Eng, The Indian king.సం, అసన, బీజక, పీతసాల, హిం. అసన్, దీనిని ఏగిసచెట్టునియు అందురు. కొండల ీద లేచెడు పెద్దవృక్షము. దీని జిగురు, మాను చెక్క కషాయము వగరుగ, చేదుగ నుండును.

పండ్ల నొప్పులు మొదలగు దంత రోగములు పోగొట్టును. శీతపైత్యమును గొట్టును. అగ్నిదీప్తినిచ్చును, ౖవణముల మాన్పును. కుష్టు, ిసర్పి, మేహము, జ్వరము, ౖకిుు, శ్లేష్మము, రక్తపైత్యము, ిరేచనములు, ౖగహణి ీనిని హరించును. చర్మమునకు, వెంౖడుకలకు బలము జేయును.

రసము యొక్క మోతాదు పూటకు 3-4 తులముల యెత్తు, కషాయపు మోతాదు పూటకు 3 మొదలు 6 తులముల యెత్తు వరకు.

వేట:- Hunting.మృగయా, ఆహారము, శౌర్యము, ధైర్యము, దార్ఢ్యము మొదలైనవి గలుగ జేయును అలసట, నిద్ర దీనిని దెచ్చును. పైత్యమును హెచ్చించును. వాతము నణచును.

బలమును, పుష్టిని యిచ్చును గాని పెద్దపులి, చిరుతపులి, తోడేలు మొదలగు దుష్ట జంతువులను వేటాడి చంపుట మంచిది గాని పక్షులను, యితర జంతువులను చంపుట చాలా పాప కార్యము గనుక దాని వలన ఖర్మ సంభవించును. నేత్రములకు హాని కలుగును.

వేడినీళ్ళు కాపడము :- Formentation with hot water. నీళ్ళు బాగా కాచి వేడిగా గాచి గొంగలి గుడ్డగాని, ముతక నూలు గుడ్డ గాని యందులో మంచి గట్టిగా నీళ్ళు పిండి వేసి యాగుడ్డతో వత్తటమిచ్చిన వాతము, మేహవాతము, దంతవాతము, శూల మొదలైనవి వలన గలిగిన వేదనను, రక్తము, చీముతో గూడిన పెద్ద వ్రణముల బాధను, పొత్తి కడుపు మొదలగు వానియందు బుట్టిన పోట్లు, నొప్పి మొదలైనవి శమింపజేయును.

కాచిన నీళ్ళలో కొంచెము యూక్లిప్టసు ఆయిలు గాని పొంగించిన వెలిగారము (Boric acid)గాని వేసి వత్తడమిచ్చిన త్వరగా పనిచేయును.

వేడినీళ్ళ స్నానము :-Hot or warm water bath. త్రిదోష శమనము, ధాతుసౌమ్యత, ఆరోగ్యము మొదలైనవి గలుగ జేయును. దేహ మనోబలముల నిచ్చును; శ్రమ, బడలిక, ఎండపెట్టు, మూర్ఛాయాసము, దుస్వప్నములు మొదలైనవి బోగొట్టును;

వెండ్రుకలకు, నేత్రములకు బలము తగ్గును; దేహశుభ్రత, కాంతి, ఆప్యాయతను, ఆయుర్వృద్ధి మొదలైనవి గలుగజేయును. అతి వేడి నీళ్ళ స్నానము వలన రక్తము ఉడికి పైత్యప్రకోపము జేయును; అసౌఖ్యమిచ్చును, స్నానవర్జనము చూడుడు.

వేడినీళ్ళు పుచ్చుకొన కూడనివారు:-Those who should not drink hot water. పైత్యరోగులు, కుష్ఠు, లూతమనెడు కంటిలో బుట్టెడు వ్రణము, గండమాల, కామిల, నేత్రరోగము, మూలవ్యాధి, విశదోషము, గుదస్థానము పుండు పడెడు రోగము, మేఢ్రము పుండయి యుండెడు రోగము, నోరుపుండయి యుండెడు రోగము ఈ రోగములు గలవారును, బాలురను, వృద్ధులను, గర్భిణీ స్త్రీలును, గ్రీష్మకాలమందును, మత్తుగలిగినప్పుడును విశేషముగ వేడినీళ్ళు పుచ్చుకొనగూడదు.

వేణుపాత్ర:- Taking food in the covering of a bamboo. వెదురు కణుపును లేచెడు పొత్తిలో భోజనము బాగా కాచి సాఖ్యముగను, ఇంపుగా నుండును; వాతము నణచును; పైత్యము జేయును; బుద్ధికుశలత నిచ్చును.

వేపకల్లు:--Margosa toddy.వేప చెట్టు చూడుడు.

వేపచిగుళ్ళు:- Tender leaves of margosa tree. చేదుగ నుండును; జ్వరము, క్రి◌ు, పైత్యము, మేహము, ప్రమేహము, కుష్టు ◌నిని హరించును. రుచి బుట్టించును. జఠరదీప్తి నిచ్చును.

మూడు మొదలు అయిదు వరకు ◌రియములు వేసి వేప చిగురుటాకులు నూరిన ముద్ద గచ్చకాయంత మొదలు కరక్కాయంత వరకు ఉదయపు పూటలను కొన్ని మాసముల వరకు పుచ్చుకొనిన దారుణమగు కుష్టు రోగములను, బేడెత్తు మొదలు పావలా యెత్తువరకు వేప చిగుళ్ళు వాని కాడలు సహా 3 మొదలు 5 ◌రియములతో కొన్ని వారములు ప్రొద్దుట పూటలను తినిన మేహములు, పురాణ వరుస జ్వరములు నివృత్తించును.

వేప చెట్టు :-Mella azadirachta, Eng.Margosa tree or Indian lilac. సం. నింబ, పిచుమంద హిం. , దీని చెక్కరసము లేక కషాయము లేక చూర్ణము చేదుగ నుండును దాహము, శ్లేష్మము, ◌కారము, వాంతి, రక్తపైత్యము, బలమగు పైత్యరోగములు, మేహము, చర్మ రోగములు, క్రి◌ురోగములు, కుష్టు, దురద, వ్రణము, శీతపైత్యము ◌నిని పోగొట్టును. ◌రేచనములు కట్టును.

జఠరదీప్తినిచ్చును, శీతపైత్య ◌షమ జ్వరముల హరించును. శరీర తత్వమును మార్చును. పొట్టకు బలము జేయును. దేహమునకు సత్తువ జేయును. వాత మేహవాత నొప్పులను బోగొట్టును. దీని గాఢ కషాయము గంటకొకసారి యిచ్చిన ◌డిచి ◌డిచి వచ్చు జ్వరము (Remittent fever) హరించును.

మూత్రబద్ధమును పోగొట్టును. చెమట బుట్టించును. తేలిక నిచ్చును. ీర్యవృద్ధి జేయును. దీని కషాయముతో తేనెగాని, పంచదారగాని కలిపి యిచ్చిన గర్భిణీస్త్రీల జ్వరము గర్భవేదన నణచును. దీని యాకు నూరి కట్టినను నూరిన దానిలో కొద్దిగ ఆవునెయ్యి చేర్చి వెచ్చజేసి కట్టినను కండ్ల యెరుపులు, పోటు తగ్గును. దీని సమూలము టోపీవలె నల్లి తలకు బెట్టిన జ్వరము యొక్క యుద్రేకము తగ్గించును.

నిద్రదెచ్చును, రసముయొక్క మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు. కషాయపు మోతాదు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు.

సాంబ్రాణి :- **Styrax benzoin, Eng. Benzoin.** హిం. ఊద్, లోభాన్. ఇది యొక చెట్టు జిగురు. పెనాంగు, సింగపూరు నుండి వచ్చును. ధూపద్రవ్యము, ిక్కిలి సువాసనగ నుండును. త్రిదోషహారమైనది. మేహము, క్షయ, ఉబ్బసము, గ్రహణి, సంగ్రహణి, ఉబ్బు, క్రిు ీనిని హరించును; వంటి నీరుదీయును. ిరేచనబద్ధము జేయును; దంతబలము, ీర్యవృద్ధి ీని నిచ్చును.

దీని ధూపము లేక పొగ శరీరమునకు, శిరస్సునకు పట్టుట వలెన మనస్సునకు సంతోషమును ఆరోగ్యమును యిచ్చును. దేవతా ప్రీతికరము. గ్రహబాధ నివారణము. దీని ధూపమును వ్రణములకు, కురుపులకు వేయుచుండిన దానిలోనుండు క్రిములను జంపును.

దుర్వాసన లేకుండ జేయును. సాంబ్రాణి, బియ్యము, ిరియాలు నూరి వుడికించి కణతలకు నొసలకు పట్టువేసిన పడిశభారము, జలుబు వలన వచ్చిన తలనొప్పులు నివారణమగును. లోపలికిచ్చు మోతాదు 4 మొదలు 15 గోధుమగింజల యెత్తువరకు గవ్వపలకు సాంబ్రాణి ప్రశస్తము.

సాంబ్రాణి చెట్టు:- యీ చెట్టు సాంబ్రాణి వచ్చెడు చెట్టు కాదు. ఇది చిన్న చెట్టుగ లేచును. పాలుండును. సాంబ్రాణి వాసన గల చిన్న యాకులుండును. దీని చక్క, అకులు చేదుగ నుండును, ీని రసము లేక కషాయము మూత్రమును గాంచును; ిరేచనము జేయును; మలమూత్ర బద్ధమును ిప్పును.

త్రిదోషములు, కడుపులో బల్లలు, గుల్మము, ఉబ్బు, ఉదరము, పాండువు, కఫపైత్యము ీనిని హరించును. ఆకుల రసము మూత్రాశ్మరి, మధుమూత్రము ీని నణచును; నరములకు సత్తువ జేయును; వెర్రి, మూర్ఛ, అపస్మారము, గొంతుక మూతపడుట (**Hoarseness**) ీనిని పోగొట్టును.

ఆకులు నేతిలో వేయించి యిచ్చిన గొంతుక మూతపడుట మానును. దీని వేరు పాషాణ ిషములు (**Mineral poisons**)ను ిరిచును. ఆకులరసము బిడ్డలకిచ్చిన వాంతులు ిరేచనములై దగ్గు, వగర్పు, ధ్వనిగల దగ్గు (**Bronchitis**)నివృత్తించును.

మోతాదు అరతులము మొదలు తులమెత్తువరకు. ఆకులరసము అరతులములో 40 గోధుమ గింజలయెత్తు చంగల్వకోష్టు చూర్ణముగలిపి అందులో తగుమాత్రము తేనెగలిపి యిచ్చుచుండిన పిచ్చితనమును శాంతిపరచును.

సాంబ్రాణి పువ్వు :- Acid benzoic.అనగా సాంబ్రాణి యంత్రమున వండి తీసినది. దీనిని నశ్యము జేసిన వాతపైత్యములను, పడిశము, శిరోరోగములను హరించును; దేహమునకు సువాసన బుట్టించును.

దీనిని తమలపాకు రసములో లవంగములు అరుగదీసి దానిలో 1 గుంజెత్తు సంబ్రాణి పువ్వుకలిపి రోజుకు 2-3 పర్యాయములు యిచ్చిన కాస, శ్వాస, ఉబ్బసము, మేఘరంజి తగ్గును.

సాంబ్రాణి పువ్వు అరతులము, గోరోజనము పావుతులము, లవంగాల చూర్ణము బేడెత్తు కలిపి తములపాకు రసముతో మెత్తగానూరి గురిగింజ పూసలవలె మాత్రలు కట్టి వుదయం సాయంకాలము రాత్రి పరుండ బోవునపుడు వట్టిదిగాని తగిన అనుపానములతో గాని సేంంచిన కాస, శ్వాసలు, ఉబ్బసము, క్షయ, మేహరంజి దగ్గులు, అజీర్ణ ంరేచనములు నయమగును, పిల్లలకుగూడ వాడవచ్చును.

సామలు:- Panicum frumentaceum.సం. శ్యామాకా, హిం. సామా, సావా. ంని అన్నము చుమురు గలిగి మృదువుగ, తియ్యగ, వగరుగ, గురుత్వముగ నుండును; చలువ, వాతము జేయును; మలమును బంధించును; కఫము, పైత్యము, ంషము ంనిని హరించును; వంటి నీరార్చును; యీ బియ్యముతో పరమాన్నము చేసి పుచ్చుకొనిన రుచిగా మనోహరముగా నుండును.

సాముచేసిన గుణము :- Practising atheletic exercises. దేహదార్ఢ్యము, ఆరోగ్యము, శౌర్యము, ధైర్యము, భుజబలము, దేహకాంతి ంనిని నిచ్చును, శ్రమకరమైనది; పైత్యమును హెచ్చించును.

సారకుంద:- Dioscorea gloleosa. సం. గజకర్ణాలు, పిండాలు, తియ్యగ, రుచిగనుండును; బలమునిచ్చును; మూత్రము గాంచును; చలువ జేయును; గురుత్వముగ నుండును; దీని కూర అపథ్యమైనది; దీనికి ంరుగుళ్ళు 1 బెల్లము, 2 పులుసు.

సారపప్పు:- Kernels of the seeds of celtis orientalis. ఇది మొరలిచెట్టు పండులోని పప్పు. దీనిని చరపప్పనియు, చిరేంజి పప్పనియు నందురు. రుచిగ నుండును; ంర్యవృద్ధి, బలము నిచ్చును; పైత్యము జేయును. దీనికి ంరుగుళ్ళు కరక్కాయ, కరక్కాయ పిందెల కషాయము లేక నీళ్ళతో నూరిన రసము.

సారసత్తులు:- జంతికలు చూడుడు.

సారస పక్షి :- బెగ్గురుపక్షి చూడుడు.

సారాయి:-Liquor. మద్యము చూడుడు.

సాలాంుశ్రి:- Orchis mascula.O.latifolia.Eng . The salep orchid.సం. సధామూలీ, హిం. సాలంుస్రీ. యీ దుంపలు పెరిషియా, అఫ్గనీస్థానమందు ంస్తారముగ దొరుకును. అచ్చటి నుండి బొంబాయికి ఎగుమతి యగును. గట్టిగా, చిన్నంగా కొద్దిగ తెల్లగ జిగురు గలిగి యుండును. ంనిని చూర్ణము జేసిగని, పాలలోగలిపిగాని వాడుదురు.

ుక్కిలి మేహశాంతి, ీర్యవృద్ధి జేయును, దేహపుష్టి, బలము నిచ్చును; ీర్యమును గట్టిపడ జేయును; యింద్రియ నష్టము కట్టును. కామోద్దీపనమును గలిగించును. వయస్సును నిలుపును.

దీని చూర్ణమును బలము, ీర్యవృద్ధి జేయును, ఔషధములు లేహ్యములలో జేర్చుదురు. ీనిని పాలతో బుచ్చుకొన దగియుండును. గాని పొట్టకు నష్టము జేయును. దీనికి ిరుగుడు పంచదార. ఈ దుంపలను ఆహారముగా వాడిన త్వరగ జీర్ణమై బలము నిచ్చును; క్షయ, రక్తగ్రహణి.

మూత్రబద్ధము. లోపల పుండగుట (Internal inflammations)ీనిని పోగొట్టును. ీని జిగురు లేక గుంజును ఉప్పు నీళ్ళతో గలిపిన మంచి నీళ్ళవును. ీనిని పలుచని రేకులుగ కోసి ఆవుపాలలో నానవిచ్చి యెండించి చూర్ణించి ఆ చూర్ణము పాలలో వేసి పుచ్చుకొనుటకు ీలుగ నుండును. చూర్ణపు మోతాదు పావుతులము మొదలు తులమెత్తు వరకు.

సింగాడిదుంపలు:- కోిలదుంపలు చూడుడు.

సింధూరము:- రససింధూరము, గంగసింధూరము చూడుడు.

సింహము:- Lion - flesh of.సం. కేసరీ, పంచానన, మృగరాజ. దీని మాంసము ఉబ్బు, మలమూత్రబద్ధము, మూలవ్యాధి, గ్రహణి రోగము ీనికి పథ్యముగ నుండును. వాతము, కుష్టు, దురద, వ్రణము, స్థూలత్వము, గళరోగము ీనిని బోగొట్టును. దీని చూర్ణము యొక్క ధూపము మూర్ఛరోగమును పోగొట్టును.

సిరకా:-Vinegar. కల్లుపులుసు చూడుడు.

సీకాయి చెట్టు సీకాయి:- Mimosa abstergens, Acacia concinna-poda of,దీనిని షికాయి చెట్టనియు నందురు. దీని కాయల పులుసుతో తల రుద్దుకొనిన తలలో వేడి తగ్గును. మేహశాంతి జేయును. వెండ్రుకలకు మృదుత్వమును. బలమును ఇచ్చును.

సీకాయి పొడుము నీళ్ళలోవేసి పిసికినదానితో గాని, నీళ్ళతో నూరిన దానితోగాని వళ్ళు తోముకొనిన శుభ్రపడును. మృదువు పరచును. కాంతినిచ్చును. ఆరోగ్యముగ నుండును. దీని చిగుళ్ళు పచ్చడి లేక ఆకుల చారు లేక కషాయము పైత్యమును, అరుచిని బోగొట్టును; జఠరదీప్తి నిచ్చును; ిరేచనము జేయును.

సీకాయి గుంజు లేక చూర్ణముతో చేసిన లేహ్యము పుచ్చుకొనిన దేహములోని మలములను వెడలించును, పాండురోగము, పైత్యరోగములు ీనిని హరించును. మోతాదు పూటకు బండి గురిింద గింజంత చొప్పున దినమునకు రెండుపూటలను 3 దినములకు పుచ్చుకొనవలెను.

సీతమ్మ నూలుపోగులు:- పాచితీగె చూడుడు.

సీమ అిసిిత్తులు:- Linum usitatissimum, Eng. Linseed variety of.సం. మసీనా, అతసీ హిం. అలిసీ, తిసీ. దీని చెట్టు ఆవాల చెట్టును బోలియుండును. కాయలు గుండ్రముగా నెల్లికాయలవలె నుండి కాయలోని గింజలు బల్లపరుపుగా మెరుగుగలిగి చిన్నిగానుండును.

యీ గింజలను పండించెదురు. దీనినుండి నూనె తీయుదురు. వేడిజేయును. దీని యాకు కషాయము లేహ చూర్ణము శ్వాస, దగ్గు, వాతమును హరించును. యీ ిత్తుల కషాయము వాతము, కఫము, వాపు, వ్రణము, కడుపునొప్పి, పిత్తము, కుష్టు, వాతరక్తము ీనిని హరించును.

యీ ిత్తులు మెత్తగ చితుకగొట్టి చూర్ణించి నీళ్ళతో నుడకబెట్టి కట్టిన గడ్డలు, వ్రణములు. వాతపు శరీరములోని లోపలి అవయవముల వాపులను హరించును. రెండేసి గంటలు కొకసారి కట్టుిప్పి మరల కట్టు కట్టవలెను. యీ పిండి వుడికించినది(Poultice)కట్టిన ఆమవాతపు వాపులు(Rheumatic swellings), మేహవాతపు నొప్పులు, వాపులు హరించును.

దీని పిండి నీళ్ళలో నానవేసి వడియపోసి ఆ నీళ్ళు కండ్లలో వేసిన కండ్లవాపులు, ఎరుపులు, నయమగును. దీని నూనె సున్నపు నీరు సమభాగము బాగా కలిపినది కాలినపుండ్లకు రాసిన నయమగును. యీ గింజల కషాయములో పాలు పంచదార కలిపిగాని, కలుపకగాని పుచ్చుకొనిన శ్వాసకోశముల యందుగల వాపులు, ఆ నాళముల వాపు(Inflammation)లను హరించును.

శగ జీర్ణంచుట వలెన గలిగిన మూత్రకోశము, మూత్రనాళము, ీని వాపులు, మూత్ర కృఛ్రము, మూత్రబద్ధము నివారణ జేయును. దీని తేలిక కషాయము రక్తిరేచనములను కట్టును. ఋతురక్తమును జారిజేయును. దీని నూనెను 1/2 మొదలు 1 ఔన్సు మోతాదులగ నిచ్చిన మూలవ్యాధి శాంతించును.

దీని నూనెను నొప్పిగలచోటు మర్దనచేసి కాపడము (వేడినీళ్ళతో) పెట్టిన, లేక వేడినీళ్ళతో కడిగిన, వాపులు, వాత మేహ వాత నొప్పులు నయమగును. మరియు యీ నూనెను రంగులు వేయుటలో నుపయోగింతురు.

సీమకర్పూరపు ఆకు :- Meriandra strobilifera- leaves of. ఇది హారతి కర్పూరపు వాసనగలిగి యుండును. దీని యెండిన యాకులతో చేసిన తేలిక కషాయము (Tea)గాని, యెండిన యాకుల చుర్ణముగాని స్వాదుగ నుండును. జ్వరమును నీరసమును పోగొట్టును.

దేహమునకు, పొట్టకు బలిుచ్చును. కడుపులోని వాతమును హరించును. కొద్దిగ ిరేచనబద్ధము జేయును. అతి చెమటను కట్టును. దీని కషాయము గాని, కషాయములో కొద్దిగ తేనెయి, సిరకాను కలిపినది గాని పుక్కిళించిన గొంతుకపుండు నివృత్తించును, చూర్ణపు మోతాదు పూటకు 1 మొదలు 2 అణాల యెత్తు చొప్పున నియ్యనగును.

తేలిక కషాయము ప్రతి 3 గంటల కొకసారి 2 ఔన్సు లియ్యనగును. ఒక పైంటు (Pint)వేడినీళ్ళలో 1 ఔన్సు యెండిన యాకువేసి చేసినది తేలిక కషాయ మగును. దీని పచ్చియాకుల రసమును 5 లేక 6 దినములు ప్రొద్దుట పూటల నిచ్చిన దినము ిడిచి దినము వచ్చెడు జ్వరము నివృత్తించును. మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు.

సీమగోరింట ిత్తులు:- Peganum harmala. Eng. Syrian rue.హిం. హర్మల్. ీనిలో గంజాయనిషావంటి నిషాయున్నది. ీని చెట్టు యొక్క అన్ని భాగములలో ిత్తనములు యెక్కువ పనిజేయును; తత్వమును మంచికి మార్చును. శుభ్రపరచును; ీర్యవృద్ధి జేయును; స్త్రీలకు పాలుబడజేయును;

చెడుపైత్యము వలన బుట్టిన ంకారపు పిచ్చి మొదలగు రోగములు, పక్షవాతము, నడుమునొప్పి ీనిని హరించును, ీని కషాయములో మంచినూనె, తేనె గలిపిగాని, వైను సారాయిలో ీనిని చితుకగొట్టివేసి కాచిగాని యియ్యవచ్చును. ఈ ంత్తుల మసి బిడ్డల బొడ్డుకోత పుండును, ఇతర గాయములను మాన్పును. ీని చెట్టు ఆకుల కషాయము వాతపు, మేహవాతపు నొప్పులను హరించును.

ీని చెట్టు వేరు చూర్ణమును ఆవనూనెలో గలిపి తలవెండ్రుకలకు పూసిన పేలు చచ్చును; ఇతర పురుగులను చంపును; ఈ ంత్తుల తేలిక కషాయముగాని, అరఖు (Tincture) గాని యిచ్చిన సౌమ్యముగ ఋుతురక్తమును జారిచేయును. ీని అరఖును అరడ్రాము మోతాదుగ నిచ్చిన ఋుతుబద్ధమును ంప్పును;

ఋుతురక్తమును ధారాళముగ జారిజేయును; గర్భిణీ స్త్రీల కిచ్చిన గర్భస్రావమును గలిగించును; కడుపులోని క్రిములను జంపును. ఈంత్తులు ఈడ్పుల కట్టును; నిద్రదెచ్చును; నొప్పిని శంంపజేయును; ంకారపెట్టును, వమనము జేయును; జ్వరము, కడుపునొప్పి, ఉబ్బసదగ్గు, ఎక్కిళ్ళు, అపస్మారము (Hysteria), వాతపు, మేహవాతపు నొప్పులు ీనిని హరించును;

మూత్రపుసంచిలోను, చేదు కట్టుసంచి (Gall bladder)లోను పుట్టెడు రాతిని కరగించును; శూల,పాండురోగము, రజోశూల, నరముల సంబంధమయిన నొప్పులు (Neuralgia)ీనిని పోగొట్టును. ీని చూర్ణమును గట్టి బిరడా లేక కార్కు గల సీసాలో పోసి యుంచి వాడవచ్చును.

నొప్పి శంంచుటకై యిచ్చు మోతాదు అరడ్రాము (30 గోధుమ గింజల యెత్తు) మొదలు 2 డ్రాముల వరకు. రెండు డ్రాములు యిచ్చిన ంకారము పెట్టును; నీరస పెట్టును, వ్రణముల కుళ్ళునాపును.

ీని తేలిక కషాయము ఉబ్బసపు దగ్గు నణచును. ీని చెట్లను ంస్తారముగ దెచ్చి కాల్చి పొగలేవజేసిన అచ్చోటనుండి మరిడి జాడ్యము తొలగునని కొన్ని దేశములలో సంమ్మయట్లుచేయుదురు. ఈ ంత్తుల పొగబట్టిన సవాయి పుండ్ల బాధ యణగును. నిద్రదెచ్చును, ీనిని వేసి కాచిన నూనె పుండ్లకు పూసిన దుర్గంధమును హరించును.

గాయములకు పొగబెట్టిన వానికి మేలు జేయును, కాయిలా మనుష్యులు, ముఖ్యముగ గాయములు తగిలిన వారు పుండు గదులలో ీని పొగ వేయుచుండిన దుర్వాసన లేకుండ జేయును.

సీమచిత్రమూలము:-A medicinal shrub. ఈ చెట్టు కాడలవలె 3-4 అడుగుల యెత్తు లేచును. కట్టవలకు వేయుదురు. ఆకులు దళసరిగా నుండును. దీనికి పాలుండును. పువ్వులు ఎర్రగ నుండును; కాయలుండవు. దీని ఆకునూరి కట్టిన వ్రణములు కట్టిన వ్రణములు మానును.

పాము మొదలగు ంషములను హరించును. దీని పాలు కీళ్ళ నొప్పులకు రాసిన నయమగును. ఈ పాలు బొడ్డకు పట్టించి పసుపు అద్దిన ంరేచనములు కట్టును. దీని కాడలు కుమ్ములోబెట్టి దీసిన రసము వాతమును, శ్లేష్మమును హరించును.

వాతశ్లేష్మములకు యిచ్చు ఔషధములు దీని రసములో గలిపియిచ్చిన వెంటనే పనిజేయును, రసపు మోతాదు 1/2 తులము మొదలు 1 తులమెత్తువరకు.

సీమతెగడ:- తెల్ల తెగడ చూడుడు.

సీమనేలతంగేడు:- సునాముఖ చూడుడు.

సీమ నేల వేము:- యిది అరబ్బీ దేశము నుండి వచ్చును. మామూలు నేలవేమువలే నుండక నీటి గొబ్బి ఆకును బోలియుండును. తులసి వెన్నువలె వెన్ను వేయును. నేల వేముకన్న ిక్కిలి చేదు గలిగి యుండును. గుణములకు నేలవేము చూడుడు. దీనిని యూనానీ వైద్యులు ిస్తారము వాడుదురు.

సీమనేపాళము:-Country croton shrub-small variety. దీని చెట్టు పెద్ద నేపాళపు చెట్టుకంటె చిన్నది. ఎర్రని కాడలు గల యాకులు గలది. ిస్తారముగా లేచునది. దీనికి కొన్ని పెద్దనేపాళపు గుణములు గలిగి యుండును.

దీని పాలు వాత మేహ వాపు నొప్పులకు మర్దన చేసిన నయమగును. దీని యాకు దంచి ఆముదము వెచ్చజేసి కట్టిన వాతపునొప్పులు, వాపులు హరించును.

సీమ పెన్నేరు :- Physalis Fleauosa-smaller variety.యీ పెన్నేరు నాగూరు దేశము నుండి వచ్చును. పెన్నేరు కన్న సన్నముగా నుండును. దీనిని అస్గంధ్ నాగూరీ యందురు, యూనానీ వైద్యులు ిస్తారముగా వాడుదురు, పెన్నేరుతో సమానమైన గుణములు గలిగియుండును, పెన్నేరు చూడుడు.

సీమిరుప కాయ :- Very small sort of chillies.ఇ ిక్కిలి చిన్నిగా, ిస్తారము కారముగ నుండును. పైత్యము, కాక జేయును; వాతపు శూల నణచును. పచ్చి కాయలుగాని పండినవానిని గాని నూరి ఇండుప కాయంత ముద్ద గొంతుకలో వేసి ్రింగించిన దారుణమైన శూల వెంటనే నిమ్మళించును.

దీని ఎండనకాయలు అప్పడము చేయు పిండిలో వేసి ిసిరి అప్పడములు జేయుదురు. చాల రుచిగా నుండును.

సీమమెట్టతామర చెట్టు:-Cassia alata. Eng. Ringworm tree.సం. దద్రుఘ్న, హిం. డాడ్ మర్దన్. దీనిని మెట్ట తామరయని యందురు. గాని తామరకయని యందురు. గాని తామరకు దీనికి ఏి సంబంధము లేదు. ఇది పెద్ద చెట్టగును.

దీని ఆకు రాసిన తామర పోవుట వలన మెట్టతామర అనుచున్నారు. దీని చక్క ఆకురసము లేక కషాయము వెగుటగానుండును. శ్లేష్మమును వెడలించును. త్రిదోషహరమైనది, రక్తకాస, అరుచి, వాతము, అడ్డగర్రలు, యితర సుఖవ్యాధులు, వ్రణముల ినిని హరించును.

దీనియాకు నలిపి రాసిన తామర మొదలగు చర్మరోగములను బోగొట్టును. ిషజంతువుల ిషమును ిరుచును. దీని యాకు రసములో నిమ్మ పండ్లరసము గలిపి పూసినను, ఆకు నూరి అందులో పప్పుగలిపి పూసినను.

ఆకు, పప్పు నలిపి రుద్దినను, వేరును పొంగించిన వెలిగారమును నూరి పూసినను, దీని పువ్వులు నూరి యుడికించి పూసినను లేక కట్టినను తామర, చర్మరోగములు మానును, పైన జెప్పిన వానిలో దేనినైనను 10

దినములు పూయనగును. మానిన వెనుక కొన్ని దినములు తామర యుండుచోట ఆకుతో రుద్దుచుండిన తామర తిరిగి లేవదు.

దీని యాకు రసము గాని, కషాయము గాని పుక్కిళించిన నోటిపూత, పుండు (Stomatitis) మానును. దీని ఎండిన యాకుల కషాయము సునాముఖి కషాయమువలె ిరేచనము గాించును.

సీమవంకాయ:- Physalis ackekenji. Eng. Strawlerry, Tomato or love apple. ీనిని టొమేటోయని యందురు. దీని పండ్లు పులుపు, తీపి రుచులు గలిగి యుండును.

దీని కాయలు పుల్లగ రుచిగ నుండును. అనేక ిధములగ కూరలుగా, పప్పులుకూడా వేసి వండుకుందురు. మేహశాంతి, చలువ జేయును; అగ్నిదీప్తినిచ్చును; కాస, శ్వాస, క్షయల నణచును; సెగరోగమును శింపజేయును, ీర్యవృద్ధి, రక్తవృద్ధి, బలము, దేహపుష్టి, ఆరోగ్యము యిచ్చును.

ీని ననేకదేశములలో పండించుచున్నారు. పైనుండి కూడా వచ్చును. ీనిని పడమట దేశములో రాం ములక్కాయలందురు.

సీమసాంబ్రాణి:- కుందురుష్కము చూడుడు.

సీమసున్నము:- Chalk. ఇది వగరుగ నుండును. ిరేచనబద్ధము జేయును; గ్రహణి రోగమును కట్టును; కడుపులోని మంటను నివారించును; దీనిని తరుచుగ నితర మందుదినుసులతో గలిపి వాడుదురు. కడుపులోని మంటలకు వట్టిదే నియ్యవచ్చును. మోతాదు 5 మొదలు 10 చిన్నములయెత్తు నీళ్ళలో గలిపి నియ్యనగును.

సీరమీను:- Small kind of fish. చిన్నమీను చూడుడు.

సీనము:- Lead and its calx.సం. నాగ, సీసక, భుజంగ. దీనిని బిళ్ళలుగ చేసి కట్టిన కంతులు, బిళ్ళలు హరించును. క్రమముగ శుద్ధిచేసి చేసిన సీసభస్మము అనుపాన భేదముతో సేించిన కాస, భగందరము, పాండువు, క్రిిరోగము, క్షయ, గుల్మము, కఫము, మూలవ్యాధి వాతము, శూల, ప్రమేహము ీనిని బోగొట్టును;

ీర్యవృద్ధి, బలము జేయును; ఆయురారోగ్యముల నిచ్చును; మోతాదు పూటకు 1/2 మొదలు 1 గురిగింజ యెత్తువరకు; క్రమముగ శుద్ధి, భస్మముకాని సీసభస్మ సేవవలన కుష్ఠు, గుల్మము, పాండవు, అరుచి, క్షయ, కఫము, రక్తికారము, మూత్రకృఛ్రము, జ్వరము, అశ్మరి, శూల, పక్షవాతము, వాతము ీనిని బుట్టించును.

ఇందుకు ిరుగుడు వస, కరక్కాయ, కలకండ ఒక్కొక్కొటి సుమారు బేడెత్తు చొప్పున నీళ్ళతో నూరి 10-12 దినములు ఉదయపు పూటలను పుచ్చుకొనిన దోషము నివృత్తించును.

సుగంధలేపనము:- Smearing of sandal and their fragment pastes. అనగా మంచి గంధములో సుగంధద్రవ్యములు చేర్చి శరీర తేజస్సు, బలము, సంతోషము, ఆరోగ్యము, ీనిని వృద్ధి పొందించును. చెమట, దుర్గంధము, శ్రమ ీనిని పోగొట్టును.

సుగంధిపాల:- పాలసుగంధి చూడుడు.

సుద్ద:- **White clay.** సం. ఖటికా, పాకశుక్ల, ఖడీ, హిం. ఖడియా, గౌర్‌ఖడీ. ఇది తెల్లని మన్ను. దీనిని గనులలో త్రవ్వి తీయుదురు. యీ సుద్ద తెలుపు, గౌరవర్ణము గల్గిన రెండు విధములు, గోడలకు వెల్లవేయుదురు.

తడిపిన వెన్నవలె మృదువుగ నుండును. ఇది మధుర తిక్తరసములు, గురుగుణము, శీతవీర్యము, మధురవిపకము గలది. దీనిని దొండాకు పసరులో గలిపి రాసిన గజ్జి, చిడుము, కురుపులు, సర్పి వీనిని మాన్పును.

కాలినపుండ్లకు రాసిన మంట, తాపము శాంతించును. నేత్రములకు చుట్టు పట్టువేసిన కండ్ల ఎరుపులు వేడిమి శమించును. నేత్రములకు చుట్టు పట్టువేసిన చలువజేసి మూత్రమును. దీనిని లోపలికి దినిన పాండురోగమును గలుగ జేయును. గర్భిణులును, మరికొన్ని తత్వములు గలవారును మాన్పుటకు ఎంత ప్రయత్నము జేసినను రహస్యముగా తినుచుందురు.

దీనిని నీళ్ళతో తడిపి వడియబోసి నామము కణికెలు చేయుదురు. ఈ నామము ధరించిన నేత్రములకు చలువ, బుద్ధికి స్థిరత్వమును గలుగజేయును.

సున్నపు కాయ :- **Properties of chunam applied to betel leaves according to the metal which the chunam box is made.** తాంబూలములో నుపయోగించెడు సున్నము ఇనుప పాత్రలో నుంచిన చలువజేయును; పైత్యము నణచును; పథ్యమైనది.

వెండిపాత్రలో నుంచిన సున్నము కఫమును హరించును. బంగారపు పాత్రలో నుంచిన సున్నము త్రిదోషములు, అరుచి, కుష్ఠు, మేహము, గళరోగము, కడుపులో బల్ల వీనిని హరించును. కంచుపాత్రలో నుంచిన సున్నము తాపము బుట్టించును; పైత్యమును ప్రకోపింపజేయును.

రాగి, యిత్తడి పాత్రలలో నుంచిన సున్నము పైత్యము, చర్ది మొదలగు దోషములను బుట్టించును.

సున్నము:- **Quick lime.** సున్నము వడ కట్టబడి పది దినములు నీళ్ళలో నానినది శ్రేష్టము; చలువ జేసి యార్చును. సున్నము బట్టకు చమురి యందుంచిద కోడిగ్రుడ్డులోని తెల్లచొనపూసి చుట్టుజుట్టి ముక్కులో నుంచిన ముక్కువెంట రక్తముబడుట కట్టును.

సున్నములో ఆముదమువేసి కలిపి గజ్జికురుపులకు పట్టించిన శీఘ్రముగ పగిలి నయమగును. గడ్డలకు, గాయములకు, నొప్పులకు, తలనొప్పికి, వాపుకు, కవుకు దెబ్బలకు పైనపూసిన నం నిమ్మళించును. సున్నములో తేనె గలిపి పట్టువేసిన రొమ్మునొప్పులు, మేహవాతపు నొప్పులు నిమ్మళించును.

సున్నము బెల్లముగాని, సున్నము చింతపండుగాని కలిపి పట్టువేసిన కవుకదెబ్బలు, నొప్పులు నయమగును, సున్నము వడకట్టిన పెరుగులో కలిపి పట్టువేసిన నడుము నొప్పి, మోకాళ్ళ నొప్పులు, మేహవాతపు నొప్పులు హరించును.

సున్నపు నీళ్ళలో కొద్దిగ మంచినూనేగాని, కొబ్బరినూనెగాని వేసి చేతితో కొట్టిన వెన్నవలె బయలు దేరును. దానిని ఆరారగ పూసిన కాలిన పుండ్లు మానును. 20 తులముల సున్నము 12 పయింట్ల మరగ బెట్టిన మంచి నీళ్ళలోవేసి కలిపి తేరబెట్టిన నీళ్ళలో కొద్దిగ నూనెయును, శర్కరయును గలిపి లోపలికిచ్చిన కఠినమయిన సెగసంగటము నివృత్తించును;

మోతాదు 2 ఔన్సులు మొదలు అరపైంటు వరకు ఈ కూటంలో కొద్దిగ పాలుకూడా కలిపి యియ్యవచ్చును, పైన వ్రాసిన సున్నపు నీళ్ళు లోపలికిచ్చిన నీళ్ళ ురేచనములు, ఆమ ురేచనములు, అతిమూత్రము, కుసుమ రోగము, వాతపైత్యశూల ఇం నివృత్తించును. చెమట బుట్టించును; మోతాదు పూటకు 2 ఔన్సులు మొదలు 5 ఔన్సుల వరకు.

ఇండుపు కాయంత రాతి సున్నముఉసిరికాయంత వెన్నలో గాని, చింతపండులో గాని బెల్లములోగాని పొదిగి స్త్రీలు బహిష్ఠయి యుండు నాలుగు దినములను ప్రొద్దుటిపూటల నిచ్చిన ఋతుశూలలు నిమ్మళించును. సున్నము, కొట్టుపసుపు సమముగ నీళ్ళతో గలిపి ఇండుపకాయలంతేసి మాత్రలు చేసి పూటకు ఒక్కొక్క మాత్ర చొప్పున 3 లేక 5 దినము లిచ్చిన చలిజ్వరము, వరుసజ్వరము నిమ్మళించును.

ఇండుప కాయంత సున్నములో అరచుక్క లేక ఒకచుక్క జీడిగింజలోని చమురు గలిపి యిచ్చిన నీళ్ళురేచనములు, కలరా(cholera)నిమ్మళించును. సున్నము, పసుపు గలిపి పైనకట్టిన తడియారకుండ నీళ్ళతో తడుపుచుండిన గోరుచుట్టు. కణుపుజేష్ట, మడమశూల హరించును.

సున్నము తినిన నోరు పొక్కును; అధికముగ దినిన చంపును. తములపాకులతో సున్నము అంతముగ వాడుక చేసిన ురేచన ద్వారమందు నొప్పిని బుట్టించును; నోరు పొక్కును; ఇంద్రియమును నీరు జేయును;

సున్నమునకు ురుగుళ్ళు 1 తిప్పతీగె, 2 పసుపు, 3 చంద్రనార కషాయము, 4 గురింద ఆకురసము, 5 కొబ్బరి, 6 కొబ్బరినూనె, 7 నువ్వులనూనె, 8 నెయ్యి. కంటిలో సున్నము పడినందుకు ురుగుళ్ళు 1 గురుండాకుపసరు, 2 నువ్వుల నూనె; తాంబూలములో సున్నమెక్కువయినందున ురుగుళ్ళు తాంబూల సేవాక్రమము చూడుడు.

రాతిసున్నము, గుల్లసున్నము రెండుంధములు. ఇందులో మొదటిది ుక్కిలి మేహశాంతి జేయును; లోపలికిచ్చుట ుక్కిలి యనుకూలముగ నుండును.

సునాముఖ:- Cassia lanceolata. C.Angustifolia. Eng. Tinnevelly senna, Indian senna.

సం. స్వర్ణముఖీ, రేచికా, హిం., సున్నాముక్కి, సన్నాకాపత్తా. ఇది సీమనేల తంగేడు ఆకు. దీని చూర్ణము గాని, కషాయము గాని లోపలికి పుచ్చుకొనిన పైత్యము, కాకజేయును; వాతము నణచును; మలబద్ధమును బోగొట్టును, ురేచనము గాంచును.

మలదోషమును బోగొట్టును. వరహాయెత్తు సునాముఖి తేనెతో పుచ్చుకొనిన ధాతుపుష్టి జేయును. పంచదారతో బుచ్చుకొనిన వాతము హరించును; బెల్లముతో బుచ్చుకొనిన శరీరము బాగుపడును. ప్రాతబెల్లముతో బుచ్చుకొనిన జలుబును పోగొట్టును; నేతిలో బుచ్చుకొనిన దేహములోని రుగ్మతల నన్నిటిని నివారించును. వెన్నెతో బుచ్చుకొనిన మెదడు మెత్తబడును.

పెరుగుతో బుచ్చుకొనిన ◌షమెక్కనియ్యదు; మేకపాలతో బుచ్చుకొనిన శరీరమునకు కళకాంతులు వచ్చును; వేడిపాలతో బుచ్చుకొనిన ◌క్కిలి బలము కలుగును; చనుబాలతో బుచ్చుకొనిన యౌవనము తగ్గక యుండును; జాజికాయతో బుచ్చుకొనిన నోటి దుర్గంధమును నివారణమగును.

రాత్రియుంచిన నీళ్ళతో బుచ్చుకొనిన గజ్జిమానును. ఖర్జూరపు కాయతో బుచ్చుకొనిన ప్రేగులలోని దుర్వాసన నివారణమగును; గంటకలగరాకు రసముతో బుచ్చుకొనిన తెల్లవెంద్రుకలు నల్లబడును; ద్రాక్షాపండ్ల రసముతో బుచ్చుకొనిన కండ్లకు తేజస్సు గలుగును; ఉసిరి కాయల రసముతో బుచ్చుకొనిన అనేక రుగ్మతలు నివారణమగును;

అల్లపు రసముతో బుచ్చుకొనిన పైత్యము హరించును; నిమ్మకాయ రసముతో బుచ్చుకొనిన కడుపునొప్పి నిమ్మళించును; భంగు నీళ్ళతో బుచ్చుకొనిన జలుబును పోగొట్టును, మరియు సునాముఖి చూర్ణమునకు సమముగ చీనాపంచదార గాని, పటికి పంచదారగాని గలిపి పూటకు బేడెత్తు మొదలు అరతుల మెత్తువరకు రెండు పూటలను కొన్ని దినములు పుచ్చుకొనిన తలనొప్పి, క్షయ, దగ్గు, వాతపు మేహవాతపు నొప్పులు మొదలగు వానికి మేలుజేయును;

అయినను ప్రేగుల జబ్బు (Irritation)అనగా గ్రహణి, రక్తగ్రహణి యున్నప్పుడు గర్భిణీ స్త్రీలకు సునాముఖి నియ్యముఖి నియ్యగూడదు.

సురపొన్న పువ్వు :- Calophyllum longifolium-flower of.సువసనగ, మనోహరముగ నుండును; చలువ, ◌ర్యవృద్ధి జేయును; వాతపైత్యము, కేశరోగమును బోగొట్టును.

సురగుడి చెట్టు ఎర్రసురుగుడు:-Vayambadam tree. దీని మాను చెక్క చూర్ణము మంచినూనెలో గలిపిపూసిన సర్పి, గజ్జి, చిడుము, పొక్కులు మొదలగు చర్మరోగములు నివృత్తించును. ఎర్రసురుగుడు నీళ్ళతో గంధముతీసి సర్పిలకు, మంత్రపొక్కులకు రాయుచుండిన నయమగును.

సువర్ణమాల:- Wearing gold necklace.సువర్ణ ఆభరణములు మాల ధారణవలన కాంతిని, సంతోషమును, ఆయుస్సును, దార్ఢ్యమును యిచ్చును, భూతగ్రహబాధలు తొలగును. వాతపైత్యములను బోగొట్టును. ఆరోగ్యము నిచ్చును.

సూరేకారము:- Potassium nitras, Eng. Saltpetre or Nitre.సం. సూర్యక్షార, అర్కక్షారా హిం. , సోరా, సూర్యాఖార్. దీనిని పెట్లుప్పు అనియు నందురు. దీనిని లోపలికిచ్చిన, పైనవేసినను చలువ జేయును. మూత్రబద్ధము, మూత్రకృఛ్రము ◌నిని నివారించును.

దేహమునకు ఎక్కియున్న అతివేడి నణచును. 10 లేక 12 గోధుమగింజల యెత్తు మాటి మాటి కిచ్చుచుండిన అతికాకను తగ్గించును, దాహమణచును రక్తప్రవాహ వేగమును తగ్గించును. రేవల్చిన్ని (Rhubarb)ని నీళ్ళతో గంధముదీసి యందులో సూరేకారము గలిపి యాగంధము పొత్తికడుపుపైన పట్టువేసిన మూత్రబద్ధము ◌డును. సూరేకారమును నీళ్ళతో గలిపిన నీళ్ళకు చలువ యెక్కును.

ఆ నీళ్ళతో గుడ్డతడిపి మెదడు పుండయిన (Inflammation of the brain)తల గొరిగించి యాగడ్డను తల◌ద వేసి యానీళ్ళతో తడుపుచుండిన దానిని బాగుజేయును. తలనొప్పికి ఒక పెద్దబుడ్డి

(ముప్పావుసేరు) నీళ్ళతో 2 ఔన్సుల సూరేకారము, 2 ఔన్సుల నవాసారము గలిపి పైన వ్రాసిన ప్రకారము గుడ్డలు తడపి నెత్తిమీద వేయుచుండిన నయమగును.

దాహము గల తీవ్రజ్వరమునకు పెద్దబుడ్డి (Quart bottle)అన్నము వార్చిన గంజిలో రెండు డ్రాముల సూరేకారము గలిపి యాబుడ్డి నీళ్ళు సమాన భాగములుగ విభజించి ఒకదినములో నిచ్చిన నయమగును.

పైనజెప్పిన బుడ్డినీళ్ళలో రుచికొరకు తేనెగాని, పంచదారగాని కలుప వచ్చును. చెమటను బుట్టించును, దాహము నణచును. రక్తములోని యతి వేడినణచును, మూత్రమును అధికపరచును, పైన జెప్పిన పై ప్రకారమిచ్చిన విషపు పడిసెమున (Influenza)కు, స్ఫోటకమునకు, పొంగుకు మేలుజేయును.

పైన జెప్పిన గంజి బిడ్డలకును ఇయ్యవచ్చునుగాని సూరే కారపు మోతాదులో సగముగాని. యంతకధికముగాని తగ్గించి గంజిలో గలిపి నియ్యనగును. గొంతుక పుండు ఆరంభ దశలో కొద్దిగ సూరేకారపు ముక్కను నోటిలో నుంచుకొని కరగించుచుండిన నది నయమగును.

తెల్లదబ్బ(Lungs),పొట్ట(Stomach),గర్భాశయము(Uterus)మొదలగు లోపలి యేయవయవమునుండినైనను రక్తము పడుచుండు నప్పుడును, జ్వరము గలిగి యుండునప్పుడును 10 మొదలు 15 గోధుమగింజలయెత్తు సూరేకరమును 3 ఔన్సుల నీళ్ళలోగాని, గంజిలోగాని కలిపి రోజుకు 4-5 మార్లు ఇచ్చిన నయమగునుగాని, రోగిని నెమ్మదిగ చల్లని ప్రదేశమందుంచవలెను.

ఉబ్బస దగ్గుకు అరపైంటు నీళ్ళలో 4 ఔన్సులు సూరేకారము గలిపి యందులో అద్దుకాగితము (Blotting paper)దడిపి నిప్పుసెగను గాని, గాలిలోగాని ఆరబెట్టి నాల్గుంగుళముల ముక్కలు చేసియుంచి ఉబ్బసపు చిహ్నములు కనుపించిన వెంటనే ఆ ముక్కలలో నొకటిగాని, రెండుగాని నిప్పుల మీదవేసి కాల్చి పొగ పీల్చిన ఉబ్బస మణగును. ఆ పొగ ముక్కుకు దగ్గరగ వేయకూడదు.

సెగరోగమునకు ఒక డ్రాం సూరేకారము ఒకపైంటు అన్నపుగంజిలో గాని 2 బెండకాయలు వేసి కాచిన కషాయములో గాని కలిపి వానిని త్రాగించిన మూత్రము చల్లగ వెడలి శాంతించును. సూరేకారము 10 గోధుమగింజల యెత్తు, పటికి 5 గోధుమగింజలయెత్తు నీళ్ళలో గలిపి రోజునకు 3 పూటలను ఇచ్చిన మొండి కుసుమరోగము మానును.

పైనజెప్పిన కూటమును మునగ చెక్క తేలిక కషాయముతో నిచ్చిన బాగుగ పనిజేయును. ఉబ్బు (Dropsy)రోగపు ప్రథమ దశలో సూరే కారమును పూటకు 10 మొదలు 30 గోధుమగింజల యెత్తుచొప్పున ఉత్తరేణి సమూల కషాయముతో నిచ్చిన మూత్ర మధికముగ వెడలించి ఉబ్బును పోగొట్టును. వాతపు మేహవాతపు నొప్పుల ప్రారంభమందు 40 మొదలు 120 గోధుమగింజల యేత్తు చొప్పున క్రమక్రమముగ వృద్ధిజేసి దినమునకు రెండుపూటల నిచ్చిన నయమగును.

పైనజెప్పిన మోతాదుల సూరేకారము అరపైంటు ఉడుకు అన్నపు గంజిలో గలిపి యియ్యవలెను. నొప్పులు తగ్గినకొలది సూరేకారపు మోతాదు తగ్గించుచు రావలెను. ఒక పైంటు నీళ్ళలో 3 ఔన్సుల సూరేకారము గలిపి ఆ నీళ్ళలో గుడ్డతడిపి నొప్పులు, వాపులు, గల కీళ్ళపైన వేసి యా నీళ్ళతో తడుపుచుండిన కీళ్ళనొప్పులు, వాపులు హరించును.

సూరేకారపు ద్రావకము:- Nitric acid.దీనిని పెట్లుప్పు ద్రావకమందురు. నీళ్ళు కలుపనది దేహముపైన బడిన పొక్కి పుండుగును. లోపలికి పుచ్చుకొనిన చంపును. గావున దీనిలో 17 వంతులు నీళ్ళు గలిపి వాడనగును. అలాగు నీళ్ళు గలిపినదానిని లవంగాలు, నారింజ పండు తొక్కలు మొదలగు చేదు వస్తువుల తేలిక కషాయములో కలిపి లోపలికిచ్చిన మూత్రమును జారిచేయును, బలము జేయును.

పురాణ జ్వరములను పోగొట్టును. వ్రణములు కుళ్ళు నాపును, మరియు గంధకధృతి గుణముల గలిగియుండును. లోపలికిచ్చు మోతాదు నీళ్ళుగలిపినది 1 మొదలు 5 చుక్కల వరకు. నీళ్ళలో కలిపినది 8 మొదలు 30 చుక్కల వరకు లేక 40 చుక్కలవరకు యియ్యవచ్చును.

ఈ పైన వ్రాసినం బలముకొరకును, కుళ్ళు నాపుటకును, ఇచ్చు మోతాదులు, కార్జపు సంబంధమైన జ్వరములకు రొమ్ము పైన పూయుదురు. మూత్రకృఛ్రమునకు బాగుగ నీళ్ళుకలిపినది మూత్ర ద్వారము నుండి లోనికి పిచికారీ కొట్టిన రాతిని హరించును.

సెలయేటి నీరు :- Water of a mountain torrent. కొండ కాలువ నీరు రుచిగా నుండును, ంక్కిలి చలువ జేయును; శ్లేష్మవాతములను వృద్ధిబొందించును; పైత్యము నణచును; శీతపైత్యము జేయును; వాసన, జిడ్డు గలిగించును. దీనికి ంరుగుళ్ళు ఉదకము చూడుడు.

సేంయా లేక సేక్లు:- A kind of pudding. గోధుమపిండితో జేసిన భక్ష్యం శేషము. కొద్దిగ జిగట గలిగి రుచిగా నుండును. పాలలో వేసి వండుదురు. వాత పైత్యమును హరించును, దేహపుష్టి, బలము నిచ్చును, రక్త పైత్యము నణచును.

సైంధవలవణము:- Sodium chloride- impure, Rock salt.సం. శింధూద్భన, లవణోత్తమ హిం., సోందానమ్మక్, సోందానోన్. దీనిని సింధూ దేశమునందు గనులనుండి త్రంవ్వి తీయుదురు. తెల్లగా గోధుమ రంగుకలసిన రంగుగాను, గడ్డలు గడ్డలుగా, పటికి పంచదారవలె మెరుగు గలిగి, పలకలు గలిగి యుండును.

దీనిని వుత్తర దేశస్థులు ఉప్పుకు బదులుగా వాడుదురు. ఇది అన్ని లవణములలో వుత్తమమైనది. రుచిగలది. ఇది వర్షఋతువునందు నీరగును. దీనిని ఇందుప్పు అనియు
నందురు. ఉప్పుగా, చెమ్మగా, మనోహరమైన రుచిగలిగి యుండును. తేలికమైన వేడిజేయును; త్రిదోషములను హరించును.

వ్రణములను శోధించి మాన్పును. ందాహము నణచును. ంరేచనము గాంంచును. శ్లేష్మమును నీరుజేయును. పాలతో కలిపి పుచ్చుకొనిన ననుకూలముగ నుండును. దీనికిని ఉప్పుయొక్క గుణములు గలిగియుండును. గాని ఉప్పుకన్న ననేక ంధముల మంచి గుణములు గలిగియుండును.

దీనిని అంతముగ బుచ్చుకొనిన పైత్యము జేయును. అతిసారమును బుట్టించును. దీనికి ంరుగుడు మొగలి చన్నుల రసము, మోతాదు 3 మొదలు 5 చిన్నముల వరకు. సైంధవ లవణము, చంగల్వకోష్టు, అక్కలకర్ర, యష్టిమధుకము నీళ్ళతో గంధముతీసి నాలుకకు రాయుచుండిన జిహ్వాదోషము అనగా నాలుక రోగమును హరించును.

సొర కాయ :- ఆనబకాయ చూడుడు.

సొరపియ్య:- Shark fish-dung. అనగా సొరచేప మలము, సముద్ర తీరములకు కొట్టుకవచ్చును. యి◌ ◌స్తారముగా దొరకును, 1 మొదలు 3 అంగుళముల వెడల్పు. 5 మొదలు 10 అంగుళముల వరకు పొడవు గలిగి, అడుగున బల్లపరుపుగా పైన కొద్ది గోళాకారముగా, తెల్లగ, తేలికగా నుండును.

దీనితో అద్దములు తో◌న శుభ్రమగును. మరికొన్ని వాటిని పరిశుభ్రము చేయుటకు వాడుదురు. దీనిని సముద్రపు నురుగు (సముద్ర ఫెనము) అని తప్పుగా వాడుదురు. గాని అటుల వాడుట తప్పు. దీని చూర్ణమును శంఖ భస్మమును కొబ్బరినూనె కాచి వడియగట్టి చె◌లోబోసిన చె◌పోటు, చీము కారుట మానును.

సొరచేప:- Squalus carcharius, Eng. Shark-flesh oil.ఇందులో నల్లసొర, తెల్లసొరయని రెండు ◌ధములు. తెల్లసొరను పాలసొర యందురు. దీని మాంసము కాక జేయును. వాతమును, పైత్యమును బోగొట్టును. మూత్ర రోగములను బుట్టించును.

బుద్ధిమాంద్యమును గలుగ జేయును, పాలసొర బాలింతలకు పాలుబడ జేయును. వాతపు నొప్పులు, నడుము నొప్పులు హరించును. పథ్యమైనది. ◌ని కార్జమునుండి తీసిన తైలమును (Shark liver of oil)అందురు. కాడ్‌లివరాయిలుతో సమాన గుణము గలిగియుండును. దానికి బదులు దీనిని వాడతగియుండును.

సోపు:- Pimpinella anisum, Foeniculam vulgare . Eng. Anise. సం. మధురికా, హిం. సోంఫ్. ఇది పెద్ద జీలకర్రవలె నుండును. కాక జేసి ఆర్చును; పొట్టకు, గుండెలకు, కండ్లకు బల◌చ్చును; వాతమును హరించును; గుండెలలో (Chest) ◌కారమును, నొప్పిని, ప్రక్కటెముకలలో నొప్పిని, కడుపుబ్బును, అగ్నిమాంద్యమును బోగొట్టును;

దేహసౌఖ్యమును, మనస్సుకు సౌమ్యమును ఇచ్చును.; రొమ్ము, కార్జము, గురదలు, నల్లదబ్బ, మూత్రపుసంచి ◌నిని శుభ్రపరచును; ◌నినొప్పి నణచును; దేహములోని చెడ్డ వస్తువులను తీసివేయును; వాని దుర్గుణములను హరించును. మలమూత్ర బద్ధమును ◌ప్పును; బిడ్డల కడుపుబ్బును హరించును.

స్త్రీలకు పాలుబుట్టించును. ఋతురక్తమును జారిచేయును; ◌షమును ◌రుచును. కొంచెము బిగదీయును ఎద్దునాలుక చెట్టు యొక్క పువ్వులతో కషాయము పెట్టియిచ్చిన ముంతగుండెయొక్క జబ్బు, దాని అదురు, స్మారకము లేకపోవుట ◌నిని బాగు జేయును. దగ్గును, ఉబ్బసమునకు ఇచ్చు ఔషధములకు అనుపానముగ నిచ్చిన చాల మేలుజేయును. ఔషధము యొక్క సత్తువను త్వరగ దేహమున వ్యాపింప జేయును.

◌రేచన రోగములకు, ◌కారమునకు మంచిది. తేనెతో కలుపుకొని తినిన జ్వరము నణచును, ఇది చూర్ణము జేసి 1 డ్రాం యెత్తును దానికి సమము పంచదారయును కలిపి దినములలో ఉదయపు పూటలను పుచ్చుకొనిన ఆ సంవత్సర మేవ్యాధియును రాదు.

శొంఠియు, సోపును వేరువేరుగ నేతిలో వేయించి సన్నపాటి గుడ్డతో తుడిచి వేరువేరుగా చూర్ణము చేసి సమభాగములుగ కలిపి మూడువ్రేళ్ళకు వచ్చినంత చూర్ణము నోటిలో వేసికొని కొద్దిగ వేడినీళ్ళు పుచ్చుకొనిన నీళ్ళ ◌రేచనములు, కడుపుకుట్ర కట్టును. సోపు, శొంఠి నీళ్ళతో నూరి రసము తీసి కొంచెము తేనె, పటికి పంచదార వేసి పుచ్చుకొనిన గుండెల నొప్పి నిమ్మళించును.

సోపు, శొంఠి నీళ్ళతో నూరి రసముతీసి సన్నమంటను ఉడికించి గట్టి పడునప్పుడు కొంచెము నెయ్యును, పటికి పంచదారయు వేసి ఉక్కిరిచేసి పూటకు పెద్దగచ్చకాయంత చొప్పున దినమునకు మూడుసార్లు పుచ్చుకొనిన గ్రహణి, రక్తగ్రహణి కట్టును. సోపు, పసుపు నీళ్ళతో నూరి రసముదీసి త్రాగిన తుమ్మెదకాటు.

◌కారణమగును. దీని ఆకురసము కండ్లలో వేసిన నేత్రరోగములను హరించును దీని వేరును తేనెతో గంధము తీసి యిచ్చిన వెర్రికుక్క ◌షము ◌రుగును, కాకతత్వము గలవారికి కొద్దిగ జబ్బుజేయును సోపునుండి తీసిన నూనెకు సోపు యొక్క సుగుణముల గలిగి యుండును. సోపురకు (Distilled water)కును సోపు గుణములు గలవు.

సోపు దుర్గుణమునకు ◌రుగుళ్ళు మంచిగంధము, 2 శికింజిబీను. సోపు నీళ్ళతో నూరితీసిన రసము యొక్క మోతాదు 1 మొదలు 4 తులముల యెత్తు, బట్టిలో నుండి తీసిన సోపు నీళ్ళ మోతాదు 3-4 తులముల యెత్తు. ఘాటు సారాయిలో సోపు నూనెవేసి చేసినదాని మోతాదు 30 మొదలు 60 చుక్కల వరకు.

సోపు నూనె మోతాదు 1 మొదలు 4 చుక్కల వరకు నీళ్ళ ◌ీద వేసిగాని, తమలపాకు ◌ీద వేసిగాని నియ్యనగును. నీళ్ళు 2-3 తులముల యెత్తు వుండవచ్చును. రసము దీయుట కుపయోగించుటకు సోపు బేడెత్తు తులమెత్తువరకు నుండవచ్చును.

సోమరాజము:- అనగా బావంచాలు; బావంచాలు చూడుడు. **సోమలత:-**Asclepias acida, Eng. Moon plant.సం. సోమలతా, చంద్రవల్లరీ, మహాగుల్మ హిం, సోమలతా. దీని యాకులు శుక్లపక్షమున రోజునకు ఒక యాకుచొప్పున హెచ్చి, కృష్ణ వృక్షమున ఒక ఆకు చొప్పున పడిపోవును. ఇది హిమవత్పర్వత స◌ీప ప్రదేశములయందు దొరుకెడు చెట్టు. దీని రసము కారముగ, చేదుగ, నుండును.

త్రిదోషములను బోగొట్టును, పూర్ణవయస్సును, ఆయురారోగ్య వృద్ధిని, అధికమయిన పుంసత్వమును యిచ్చును; కాయసిద్ధి గలిగించును.

సో◌ుంత చెట్టు నల్లపువ్వులది:- Coronilla picta.దీని యాకులను అముదముతో వెచ్చజేసి కట్టిన గడ్డలు త్వరగా చీముపట్టి పగులును. రొమ్ము, రెక్కగూడు, మోకాళ్ళు ◌ీనిలోని నొప్పులు మానును. పచ్చపువ్వుల సో◌ుంత చెట్టుకును పైగుణములు గలిగియుండును.

సో◌ుంత కూర :- Curry of the leaves of do.సో◌ుంత యాకు కూర చేదుగ, వెగటుగ, రుచిగ నుండును. వేడిజేయును; క్రి◌ురోగమును, కఫమును, వాతమును బోగొట్టును.

సోయికూర:- Aurthum graveolus.సతాహ్వ, శతపుష్ప, హిం., సోయా, యీ కూర వండుకొని తిందురు. యితర కూరలలోను వేయుదురు. చిరిచేదుగ, కారముగ, లఘువుగ, అగ్నిదీపనకారిగా నుండును.

వేడిజేయును, వాతము, జ్వరము, యోనిశూల, కడుపుబ్బు, నేత్రరోగము, వ్రణము, క్రి◌ు ◌ీనిని హరించును. పైత్యమును, మేధస్సును వృద్ధిజేయును.

సౌవర్చలవణము:- Sochal salt or alkali.సం., సౌవర్చల హిం., కాలానోన్. ఇది బూడిద వర్ణముగా, గడ్డలుగడ్డలుగా యుండును. దీనికి మెరుగే◌ుయూ నుండదు. కొద్దిగ వాసన గలిగి యుండును.

ీర్యమునకు వేడి, పుష్టి జేయును; గుల్మము, శూల, మలబద్ధము, కఫము ీనిని గొట్టును, జఠరాగ్నిని వృద్ధి బొందించును.

కాక జేయును. దీనికి ిరుగుడు మొగలిచన్నుల రసము, మోతాదు 3 మొదలు 5 చిన్నముల యెత్తువరకు.

సౌ ీరాంజనము:- Sulphate of antimony black.అనగా నీలాంజనము, నీలాంజనము చూడుడు.

సౌ ీరము:-Hydrargyri perchloridum. mercuric chloride. దీనిని స ీ్వరమనియు నందురు. దీనిని ఇతర మందు దినుసులలో గలిపిగాని స ీ్వరమైనముగ చేసిగాని వాడుదురు. ిక్కిలి కాక జేయును; స్మస్త వాతములను, శ్లేష్మవాతములను, సవాయి రోగములను, జ్వరములను, సన్నిపాత జ్వరములను హరించును.

ిరేచనము జేయును; మోతాదు ఒక గోధుమ గింజలో 32వ వంతు(1/32) మొదలు (1/16) వరకు, అ ితముగను, శుద్ధిజేయకను బుచ్చుకొనిన ిషతుల్యముగ నుండును. దీనికి ిరుగుళ్ళు 1 కొబ్బరికాయ నీళ్ళుగాచి దానిలో నిమ్మకాయరసము పిండి నియ్యవలెను. 2 మేక పంచితము, 3 గాడిద పంచితము, 4 చంటిపిల్లల మూత్రము.

స ీ్వరము ఒక గోధుమగింజ యెత్తు 2 ఔన్సుల నీటిలో కరగించిన నీరు 30 మొదలు 60 చుక్కల వరకు పుచ్చుకొనిన సమస్త ిధములైన అంటుజాఢ్యములను గలుగజేయును క్రిములను కొన్ని నిముషములలో జంపును. యీ నీటితో కళ్ళు వ్రణములను, మేహ వ్రణములను కడుగుట కుపయోగించును.

పై మోతాదు ప్రకారము పుచ్చుకొనచుండిన సవాయి మేహము వలన గలిగిన కొరుకుపుండ్లు, కీళ్ళలో పట్లు, పోట్లు నివారణమగును. మరియు యీ నీటిని నేలవేము కషాయముతో పుచ్చుకొనిన శ్రేష్ఠము. యీ మందును పరగడుపున పుచ్చుకొన గూడదు. భోజనమైన ఒక ఘంట తర్వాత పుచ్చుకొనవలెను.

సవాయి జీర్ణించి రొమ్ము ీద, మోకాలి యెముక ీద, నుదుటి ీద, చిన్నబిళ్ళలు వలె లేచి కురుపు వలె నలుపుచు ిపరీత బాధ గలుగజేయుచున్న స్థితిలో పై మోతాదు ఒకటి, 5 మొదలు 10 గోధుమ గింజల యెత్తు వరకు పొటాశియం అయోడాయిడు (Potassium iodide) కలిపి యిచ్చిన అద్భుతముగ పనిజేసి బాధనివారణమగును.

జీర్ణించిన సవాయిలకు పుచ్చుకొనెడు యోగము: నేలవేము కషాయము 1 ఔన్సు. స ీ్వరము నీరు 45 చుక్కలు, పొటాషియం అయోడయిడు 10 గోధుమ గింజల యెత్తు కలిపి ఒక మోతాదుగా పుచ్చుకొనవలెను. యీ ిధముగ 2 మాసములు పుచ్చుకుంటూ నెలకు ఒక వారము దినములు పుచ్చుకొనుట మానుచుండవలెను.

స్నానము:- Bathing. దేహమును శుభ్రపరచును; జఠరదీప్తి, ీర్యవృద్ధి, ఆరోగ్యము, ఆయుర్వృద్ధి, బలము, మనో ికాసము ీనిని గలుగజేయును; దురద, శ్రమ, అలసట, ిదాహము, తాపము ీనిని బోగొట్టును. కండ్లకు మంచిది; ఎండపెట్టుట వలన గలిగిన ఆయాసమును, ిషార్తిని హరించును; మేధస్సు నణచును, చన్నీళ్ళ స్నానము చూడుడు.

స్నానము వర్జింపవలసిన కాలములు:-Times or occasions at which bathing should be avoided.భోజనానంతర మందును, భోజనానంతరమందైన యెడల భుజించిన యాహారము చక్కగ జీర్ణముగాక ముందును, గాలివాన కలిగిన దినమందున, దట్టముగ మబ్బు, మంచు గలిగి యున్నప్పుడును, సూర్యాస్తమయ కాలమందును, రాత్రియందును, అభ్యంగనము, శిరస్నానము వర్జింప వలెయును.

స్నానము వర్జింపవలసిన వారు :- Those who should avoid bathing.అజీర్ణము, కడుపుబ్బరము, గ్రహణి, అతిసారము, కడుపు నొప్పి, నీళ్ళుి రేచనములు, వ్రణము, మూర్ఛ, క్షయ, పీనస, నేత్ర, కర్ణ, వక్త్ర, శరోరోగములు, వాతరోగములు, ఒడలు (దేహము) నొప్పులు, నీరసము, బద్ధకము, జ్వరము, శ్లేష్మోద్రేకము, ఉబ్బురోగము, ఈ రోగములు గలవారు అభ్యంగనము, శిరస్నానము మానవలెయును.

వ్యార్ధిక్య దశయందు తరచుగ అభ్యంగన, శిరస్నానములు చేయకూడదు.

స్పాంజి:-Spongia officinalis. Eng. Spunge. ఇది సముద్రములో నుండు రాళ్ళనుబట్టి లేచును. ఇది నీళ్ళలో ముంచి, వ్రణములను, పుండ్లను కడుగుట కుపయోగమగు నుండును. మరియు దీనిని కాల్చిచేసిన మసి లేక భస్మము లోపలికిచ్చిన కడుపులోని మంట, పులిత్రేనువులు నణచును.

దేహమునకు బలము జేయును. దేహములో నుండు మలముల వెడళించును. గండమాల, గొంతుకంద లేచు కంతి (Goitre), సర్పి మొదలగు పొక్కులు, తామర ంనిని మాన్పును. గడ్డకట్టిన వృషణముల బాగుచేయును. మోతాదు లేహ్యముగ జేసినది 1 మొదలు 3 డ్రాములవరకు.

స్పృక్క మొగ్గలు:- Trigonella carniculata, Buds of. సం. స్పృక్కా, కోటివర్షా, మరున్ మాలా హిం., అస్పరక్‌పురి. ఇం పిక్క చెట్టుయొక్క మొగ్గలు. చేదు, తీపి, వగరు రుచులు గలిగి యుండును; దాహము, తాపము, వాతజ్వరము, ఉబ్బురోగము, గుల్మరోగము, ద్రధి యనగా నాభిలో బుట్టెడు పుండు ంనిని హరించును.

ంనిని నీళ్ళతో నూరి తీసిన రసము లేక కషాయము లేక చూర్ణము వాడదగియుండును. రసపు మోతాదు పూటకు 2-3 తులముల యెత్తు, కషాయపు మోతాదు 4-5 తులములయెత్తు, చూర్ణపు మోతాదు 2 చిన్నముల యెత్తువరకు.

స్త్రీ చనుబాల పెరుగు :- Curd of womans milk.త్రిదోషములను, నేత్రరోగములను హరించును, తృప్తి, బలము, అగ్నిదీప్తి ంని నిచ్చును.

స్త్రీ చనుబాలతో తీసిన వెన్న, నెయ్యి :- Butter and clarified butter of do.నేత్రరోగములను, సర్వరోగములను హరించును, అగ్నిదీప్తినిచ్చును, చులకనగ నుండును, పైత్యము జేయును.

స్వర్ణజీవంతి :- Drogia volubillis.సం. స్వర్ణజీవంతికా. హేమవల్లి. హిం. పీలీజీవంతి, సఫన్ హరిజీవంతీ. యీ జీవంతులు 6 ిధములు, 1 జీవంతి (మనుబాల), 2 స్వర్ణజీవంతి, 3 చోటీజీవంతి, 4 తిక్తజీవంతి, 5 అర్కపుష్పి అను జీవంతి, 6 బృహజ్జీవంతి, స్వర్ణ జీవంతి బంగారు ఛాయయు పచ్చని పాలు గలిగి యుండును.

దీని సమూలము నుపయోగించనగును. దీని కషాయము. చూర్ణము తీపిరుచి కలిగి చలువ జేయును; రక్తపిత్తము, వాతరక్తము, శరీరపు మంటలు ిటిని హరించును; నేత్రములకు మేలుజేయును; ిర్యవృద్ధిని, బలమును గలుగ జేయును. దీని కషాయము 2 1/2 -5 తులములు. దీని చూర్ణము 3 మొదలు 5 గురిగింజల యెత్తువరకు.

స్వర్ణ భస్మము :- Calx of gold.మేలిు బంగారమును క్రమముగ శుద్ధిచేసి చేయబడిన భస్మము చేదు, ఒగరు రుచులు గలిగి యుండును. దీనిని సేించుట వలన శరీరకాంతి, బుద్ధిబలము, ిర్యపుష్టి, ఆయుర్వృద్ధి, ఆరోగ్యము, కామము, స్మృతి, వాచాలత్వము ినిని గలుగ జేయును;

జ్వరము, మేహము, రాజయక్ష్మ, ముదిు, శ్వాస, కాసలు, వాతము, శుక్ల నష్టము, పైత్యము, ప్రమేహము, సంగ్రహణి, అతిసారము, కుష్టు, ిషము, ఉన్మాదము ినిని బోగొట్టును; సర్వరోగములు గలుగు ిషపురుగులను జంపెడు మహాత్తర శక్తి (Antidote for all diseases)దీనికి గలదు. జీవశక్తిని కలుగ జేయును. వయస్సును నిలుపును.

హృదయమునకు బలము జేయును. హృద్రోగమును కూడ నివారణజేయును. సంతోష ిచ్చును; సర్వేంద్రియములకు, నరములకు సత్తువను, శరీరసౌఖ్యమును గలుగ జేయును; మేలిు బంగారముకాని బంగారభస్మము సేించిన రోగప్రాబల్యమును, అసౌఖ్యమును, బలిర్య నాశంబును గలిగించును.

దీనికి ిరుగుళ్ళు 1 శుద్ధిజేసిన కరక్కాయల చూర్ణమును ఖండశర్కరయు సమపాళ్ళుగ గలిపి పూటకు బేడెత్తు చొప్పున రెండుపూటలను వారము దినములు పుచ్చుకొనటయు. 2 జటామాంసి కషాయము పూటకు 4-5 తులముల చొప్పున 10 దినములు పుచ్చుకొనటయు, మోతాదు 1/2 మొదలు 2 గుంజాల యెత్తువరకు.

లవంగాది, మహాలవంగాది చూర్ణము, ద్రాక్షాది చూర్ణము మొదలగు చూర్ణములతో పొట్లములు గట్టి ఆయా రోగములకు తగిన అనుపానములతో సేించిన సర్వరోగములను నివారణ జేయుటయే గాక అపుత్రునకు పుత్ర సంతానము సంతానం లేని స్త్రీకి సంతానప్రాప్తి కలుగును.

స్వాతివర్షము:- Rain that falls in swati (about october) గంగానది యుదకము వలె నిర్మలమగును, సమస్తప్రాణులకు హితవుగ నుండును. ఆరోగ్యము నిచ్చును.

హ

హారతికర్పూరము
హింగు పత్రము
హేమసాగర
హేమాక్షికము, తారమాక్షికము
హ్రస్వపంచ మూలములు

వాంస:- Swan-flesh of.సం. , శ్వేత, ధార్తరాష్ట్ర, మనోరమ. దీని మాంసము వాతమును బోగొట్టును; కాంతిని, దేహపుష్టిని, ీర్యమునకు వేడిని, వృద్ధిని యిచ్చును; సుస్వరమును గలుగ జేయును.

హంసతూలిక పాన్పు :- Swans down bed or couch.చలువ జేయును; అత్యంత మృదువునై, త్రిదోషహరమై యుండును; ీర్యవృద్ధి, బలము నిచ్చును; కాంతి, నేత్రములకు చలువ జేయును.

హంసపాది:- Vits Pedata. Cissus pedatus.సం. హంసపాది, గోధాపాదీ, ిశ్వగ్రంధి, హిం., హంసపాదీ. దీని సమూల రసము లేక కషాయము చేదుగ, కారముగ నుండును; శీత పైత్యమును హరించును, రక్త పైత్యమును హరించును; ీర్యమునకు వేడిజేయును; పుండ్లను మాన్పును;

అనేక రోగములను బోగొట్టును; రసము యొక్క మోతాదు 2 మొదలు 3 తులముల యెత్తువరకు, దీని ఆకు నూరి రాయుచుండిన కురుపులు వ్రణములు మానును. దీని ఆకు కొంచం క ిరి ిరియాలు నేస్త లైన పుండులు ఆర్తికర్పూరం కలిపి నూరి రాసినను గజ్జికురుపులు పుర్రెమాదలు, వ్రణములు మొదలగున వన్నియు మాని పోవును.

హంసోదకము:- Water of a tank or pond exposed to suns & moons rays.సం. హంశోదక, హిం. , బోదల్ వక్షలతాదులు చెప్పబడక పగలు సూర్యకిరణముల చేతగ్రాగి రాత్రి చంద్రకిరణములు చేత చలువకెక్కిన తటాకాదుల యుదకమునకు హంసోదక మందురు.

ఈ నీరు త్రిదోషములను గొట్టును; రుచిగలిగి మనోహరముగను, తేలికగను చలువ నిచ్చునదిగ నుండును; బలము కాంతినిచ్చును, ిషమును హరించును. ఔషధతుల్యముగ నుండును, ఆరోగ్యము నిచ్చును.

హరిదళము దీనిభస్మము:- Yellow orpiment & its calx.సం. హరితాళ, నటమండన, హిం. హరితాళ. అనగా పిండతాళకము క్రమముగ
శుద్ధిచేయబడిన హరిదళము లేక దీని భస్మము శ్లేష్మమును, రక్తవతము, కుష్టు, ిషము, ిషమజ్వరము, ఎనుబదివాతములు, కఫ, పిత్తరోగములు, ప్రమేహము, మూలవ్యాధి మొదలగు రోగములను హరించును;

భూతముల పోగొట్టును. గర్భస్రావము గలిగించును; మోతాదు పూటకు 1 మొదలు రెండు గురిగింజలయెత్తు, భస్మమును 1-2 అణాల ఎత్తు పటికి పంచదార చూర్ణములో గలిపి సే ింప వలెయును. అపరిశుద్ధి హరిదళము లేక అపరిశుద్ధ అపక్వహరిదళ భస్మము యొక్క సేవ వలన వాతరోగములు, పైత్యరోగములు, పంగుత్వము, కుష్టు ీనిని గలుగజేయును.

దీనికి ెరుగుళ్ళు 1 బియ్యపుకడుగు, 2 సర్పాక్షిరసములో సమముగ శర్కర గలిపి పుచ్చుకొనుట, 4 దానిమ్మ పండ్ల రసము, 5 వాకుడు వేళ్ళు నేలవేము ెనిని సమముగ గ్రహించిన కషాయము ెనిలో దేనినైనను 5,6 దినములు రెండుపూటలు పుచ్చుకొనవలెను.

హారతికర్పూరము:- కర్పూరము చూడుడు.

హింగు పత్రము:- Ferula Alliacea-leaves of. Eng Leaves of Assafoetida tree.సం హింగుపత్రీ, త్వక్పత్రీ, హిం. హింగుపత్రి. అనగా ఇంగువ చెట్టు ఆకు. దీని చూర్ణము లేక కషాయము కారము, చేదు రుచులు గలది; కాక జేయును; త్రిదోషములను, కడుపులోని బల్ల, ఉదరము, గుల్మము, మూలవ్యాధి, ఆమము, క్రిు, మలబద్ధము ెనిని హరించును;

రుచి బుట్టించును; అగ్నిదీప్తినిచ్చును; జీర్ణము గాంచును; చూర్ణపు మోతాదు పూటకు 1 మొదలు 2 అణాలయెత్తు, కషాయపు మోతాదు పూటకు 2 1/2 మొదలు 5 తులముల యెత్తువరకు.

హేమసాగర:- బీజపత్రము చెట్టుచూడుడు.

హేమాక్షికము, తారమాక్షికము:- Iron pyrites.సం. స్వర్ణమాక్షిక, రజతోపము, హిం. సోనామాఖీ, రూపామాఖీ,(తారామఖీ) హేమాక్షికము సగమువన్నె బంగారమువలె పలకలుగ, గట్టిగాను; తారమాక్షికము సగమువన్నె వెండిరూపముగ, పలకలు గలిపి గట్టిగానుండును. క్రమముగ శుద్ధిచేసి చేయబడిన ెని భస్మములు త్రిదోషహరములై
యుండును.

మూలవ్యాధి, క్రిురోగము, కుష్టు, సన్నిపాతము, జ్వరము, ఉబ్బు, కఫపైత్యము, వ్రణములు, రాజయక్ష్మ, మేహము, నేత్రరోగము, భ్రమ, శ్వాస, కాస, పాండువు, చర్ది, ఊపిరిగొట్టునొప్పి ెనిని బోగొట్టును. ెర్య వృద్ధి, ఆయుర్వృద్ధి ెని నిచ్చును. తేలు, జెర్రి, పాము ిషములను పోగొట్టును.

ుిరియాల రసముతో యివ్వవలెను. దోషయుక్త, హేమాక్షిక సేవవలన గలిగిన ికారము ఉలవకట్టునైనను, దానిమ్మకాయల రసము నైనను ద్రాగిన నివృత్తించును. మోతాదు 2 మొదలు 4 గుంజల యెత్తువరకు.

హ్రస్వపంచ మూలములు:- కనిష్టపంచ మూలములు చూడుడు.

క్ష

క్షారద్వయము, క్షారత్రయము, క్షారపంచకము, క్షారషడ్కము, క్షారసప్తకము, క్షారాష్టకము, క్షారదశకము:- Compound of ashes of 2,3,5,6,7,8,& 10 drugs.

క్షారద్వయమనగా సజ్జా క్షారము, యవ క్షారము .

క్షారత్రయమనగా సజ్జా క్షారము, యవ క్షారము, టంకణ క్షారము .

క్షారపంచకమనగా యవ క్షారము, సజ్జా క్షారము, మొక్కపుచెట్టు, మోదుగ, నువ్వు చెట్టు ◌ని క్షారములు.

క్షారషడ్కమనగా నువ్వుచెట్టు, మోదుగ, వస, ఉత్తరేణి, కొదిశపాల, మొక్కపు చెట్టు ◌నిక్షారములు.

క్షారసప్తమనగా సజ్జా క్షారము , యవ క్షారము , టంకణ (వెలిగర) క్షారము , సౌవర్చలవణము. మోదుగ, సూరేకారము, ఉత్తరేణి ◌ని క్షారసముదాయము.

క్షారాష్టమనగా మోదుగ, మునగ, ఉత్తరేణి, చింతచెట్టు, జిల్లేడు, నువ్వుచెట్టు, యవాక్షారము, సజ్జా క్షారము ◌ని క్షార రసముదాయము.

క్షారదశకమనగా మునగ, ముల్లంగి, మోదుగ, చుక్కకూర, చిత్రమూలము, అల్లము, వేము, చెరుకు, అరటి, ఉత్తరేణి ◌నిక్షారములు. పైన◌వరించిన ఏ సముదాయమునైనను సే◌ంచిన సమస్త శూలలు, గుల్మరోగములు, ఉదరము, ఆమము, వాతము, అజీర్ణములను హరించును. ◌రేచనము జేయును, జఠరాగ్నిని వృద్ధిపరచును.

క్షీరకంచుకి :- కాంచనక్షీరి చూడుడు.

క్షీరకాకోళి :-Gymnema lactiferum. Eng.cylon cow plant.సం. క్షీరకాకోళి, వయస్థ హిం., క్షీరకాకోళి. దీనిదుంప పాలుగలిగియుండును. ఇది సిలోను దేశములో దొరుకును. దీనిని బాలకు బదలుగా వాడుదురు. దీని అకులను కూర వండుకు తిందురు. దీని దుంప స్త్రీల గర్భదోషముల హరించి.

పిండమునకు బలము, ఆయువునిచ్చును. స్త్రీలకు పాలు వృద్ధిచేయును. దీని కషాయము లేక చూర్ణము కఫ పైత్యములు, క్షయ, హృద్రోగము, శ్వాస, కాస, జ్వరము, తాపము ◌నిని బోగొట్టును.

వయస్సును నిలుపును; ◌ర్యవృద్ధి, కాంతి నిచ్చును. కషాయపు మోతాదు 2-3 తులముల యెత్తువరకు, చూర్ణపు మోతాదు 1 అణా మొదలు 2 అణాల యెత్తువరకు.

క్షీర◌త్రములు :- Articles compatible with milk.సైంధవలవణము, శొంఠి, పొట్లకాయ, చెంచలి కూర, గోధుమలు, ◌నుములతో నెయ్యి, శర్కర గలిపి చేసిన పదార్థములును. నెయ్యి, శర్కర, పెద్దఉసిరికాయ, ద్రాక్షాపండ్లు, అరటిపండ్లు, అల్లము, ◌రియము, వెన్న, గంజి, తియ్యనిపండ్లు ఇ◌ పాల కనుకూలించును.

◌నిలో సైంధవలవణము, శొంఠి, శర్కర, ◌రియములు పాలలో గలిపి పుచ్చుకొన దగియుండును. తక్కిన◌ పుచ్చుకొనినప్పుడాపాలు గాని, పాలుపుచ్చుకొనినప్పుడా వస్తువులనుగాని పుచ్చుకొనిన ఆరోగ్యమగును, సౌఖ్యమగనుండును.

క్షీర◌ుత్రమాంసములు :- Flesh of birds and animals compatible with milk.

నెమలి, కౌజు, గువ్వ, పావురము మొదలగు అడ◌పక్షులు, మేక, దుప్పి, కణుజు, లేడి మొదలగు వన్య మృగముల మాంసములు పాల కనుకూలించును.

ఈ మాంసమును పుచ్చుకొననప్పుడు నేత్రశిరోరోగుతప్ప తక్కినవరు పాలు పుచ్చుకొనవచ్చును. అందరును బలమును, కాలమును, దేశమును ఎరిగి పుచ్చుకొనవలెను.

క్షీర◌రుద్ధములు :- Articles incomatible with milk.

పాలలో ఉప్పుగాని, బెల్లముగాని కలిపి ద్రా◌న కుష్ఠురోగమునైనను, మేహరోగమునైనను, మూత్రకృఛ్రరోగమునైనను గలుగ జేయును.

చేపలు, కోడిగ్రుడ్లు, క్రొవ్వుగల పదార్థములు, మాంసము, బెల్లము, ◌నుములు, దుంపలు ఇ◌ పాలు పుచ్చుకొనినప్పుడు పుచ్చుకొనిన కుష్ఠురోగమును బుట్టించును. పాలుద్రా◌ కురగాయలు, నేరేడు పండ్లు, కల్లు, సారాయి పుచ్చుకొనిన సర్ప◌షమువలె హాని జేయును.

మరియు చింతపండు, నిమ్మపండు, తెలకపిండి, ఉలవలు, వెదురుదవ్వ, పెరుగు, చల్ల ఇ◌ పాలకు ◌రోధులు. పాలుద్రా◌నతోడనే తాంబూలము వేయకూడదు.

క్షీర◌శేషగుణములు:- Properties of milk of different animals.

గొర్రెపాలు వాతమును, గేదెపాలు పైత్యమును, ఆవుపాలు వాతమును, పైత్యమును, మేకపాలు త్రిదోషములను బోగొట్టును.

మేక పాలు శిశువులకును, ఆవుపాలు వృద్ధులకును, గేదెపాలు గాయములు తగిలిన వారికిని, ధాతుక్షయమైన వారికిని ◌క్కిలి పథ్యముగ నుండును.

క్షీరాన్నము:- Rice or sago or wheat grits boiled in with sugar.

పాలు అధికమగును, బియ్యము లేక గోధుమనూక లేక సగ్గుబియ్యము తక్కువగును వేసి చేయబడినది రుచిగా మనోహరముగ నుండును; దాహమును బుట్టించును. బలము జేయును.

వాతము, శ్లేష్మము, వాతపైత్యము, పరిణామశూల ◌నిని బోగొట్టును; ◌ర్యవృద్ధినిచ్చును; బాలుంకు, వృద్ధులకు ననుకూలముగ నుండును; కొద్దికాక, పైత్యము జేయును. దీనికి ◌రుగుడు పెసరపప్పు; మరియు పాలు చూడుడు.